

కృతిభర్త

శ్రీ

గోవింద రామాయణము

పాదుకా పట్టాభిషేకము

(అయోధ్యాకాండ)

శ్లో॥ నిఖిల భువన జన్మస్థేమ భంగాది లీలే।
వినత విబుధ భూత వ్రాత రక్షైక దీక్షే।
శ్రుతి శిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే।
భవతు మమ పరస్మిన్ కేపియే భక్తిరూపా॥

—(శ్రీభాష్యము నుండి)

కృతికర్త:
ఆత్మకూరి గోవిందాచార్యులు
హైదరాబాదు.

Rs 1

సత్యాశ్వాసము

	పుట
1. సాకేతము - రామ సందర్శనాభిలాష	61
2. పట్టాభిషేక సంసిద్ధత	63
3. దశరథుని నిద్రావస్థ - సుమంత్రుఁడు	64
4. రామునిఁ దోడ్కొని రాఁ కైక యాన	64
5. సుమంత్రుఁడు రామ మందిరముఁ జేరుట	66
6. రాముఁడు తండ్రి యింటికేగుట	68
7. రాముఁడు రాజునుఁ జూచుట	70
8. కైక రామునకు సత్యమునుఁ దెల్పుట	70
9. రామునకు కైక పూర్వవృత్తాంతము, వనవాసగతిఁ దెల్పుట	72
10. అడవి కేగ రాముఁ డంగీకరించుట	72
11. రాముఁడు వని కేగ నంగీకరించుట	74
12. శ్రీరాముఁడు తల్లిని జూడఁ బోవుట	76
13. కౌసల్య మూర్ఛఁ బొందుట	77
14. లక్ష్మణుఁడు కోపించుట	78
15. రామునకు కౌసల్య హితము	80
16. రాముని సమాధానము	81
17. లక్ష్మణునకు రాముని యుపదేశము	82
18. రాముఁడు తల్లి నాశీర్వదింపఁ గోరుట	83
19. కౌసల్య సంతాపము - ఆత్మానుభూతి	83
20. లక్ష్మణునకు హితవు	85
21. లక్ష్మణ సమాధానము	88
22. మాతాపితృ సేవా ధర్మ నిర్వచనము	92
23. భార్యా ధర్మ నిర్వచనము	93
24. కౌసల్య పరివర్తనము	93
25. కౌసల్య అంగీకారము	94
26. కౌసల్య ఆశీస్సులు	94
27. కౌసల్య ప్రపత్తి	98
28. శ్రీరాముఁడు - జనకజ	100
29. సీతకు రాముని హితము	104
30. జానకి తుది మాట - జ్యోతిషము	106
31. సీత దెప్పుట	110
32. సీత ప్రపత్తి	113
33. రాముఁడు సీతయెడఁ గృపాళుఁడగుట	114
34 భక్త వరదుఁడు భక్తురాలి ననుగ్రహించుట	114
35. జానకి పశ్చాత్తాపము - తుమాపణము	116
36. జానకి వితరణము	117
37. రామ లక్ష్మణులు	117
38. లక్ష్మణుని వేఁడికోలు	118
39. ప్రజల ఆక్రందనము	121
40. రాముఁడు దశరథుని యాజ్ఞఁగోరుట	122
41. దశరథుఁడు రామునకు సత్యముఁ దెప్పుట	123
42. సుమంత్రుని మాటలు	126
43. కైక క్రుద్ధ యగుట	126
44. రాముఁడు భూషణ సైన్యాదుల నిరాకరించుట	128

పుట

45. కైక శ్రీరామాదులకు నారచీర లిచ్చుట 129
46. వసిష్ఠుని హితోపదేశము 130
47. రాముఁడు తల్లినిఒప్పగించుట132
48. దశరథ శోకము 132
49. సీత నగలను ధరించుట 133
50. రాముఁడు తల్లుల సెలవుఁ గొనుట 133
51. లక్ష్మణునకు సుమిత్ర సెలవిచ్చుట 134
52. రాముఁడు అడవికి రథము నెక్కుట 138
53. ఆశ్వాసాంత పద్యములు 138

భక్తాశ్వాసము

1. శ్రీరామ వన ప్రస్థానము - పౌరులు వెంటాడుట 140
2. దశరథుఁ డింటికి మరలుట 143
3. అయోధ్య వివర్ణత 144
4. స్త్రీల విలాపము 147
5. దశరథ విలాపము 148
6. కౌసల్య విలాపము 151
7. సుమిత్ర యోదార్పు 153
8. బ్రాహ్మణుల అనుభూతి - శ్రీరామ వన ప్రస్థానము 156
9. రాముఁడు-తమసా తీరము 158
10. రాముఁడు పౌరులను వీడుట 159
11 పౌరుల విశ్లేషాక్రందనము 161
12. పుర స్త్రీల ఆక్రందనము 165
13. స్త్రీల అనుభూతి 167
14. అయోధ్య రూపఱుట 168
15. జానపదులు 169

పుట

16. జనపదులను మరలించుట 170
17. రాముఁడు జన్మభూమినిఁ జూయుట 170
18. గంగానదీ తీరము 171
19. రాముఁడు - గుహుని భక్తి 172
20. లక్ష్మణుని సపర్యలు 175
21. లక్ష్మణుని గస్తు - గుహుఁడు 176
22. శ్రీరాముని పవళింపు సేవ 177
23. లక్ష్మణ సంతాపము 178
24. శ్రీరాముఁడు గంగను దాఁటుట 179
25. సుమంత్రుఁడు-భక్తి తత్పరత180
26. తల్లిదండ్రులకు రాము లక్ష్మణుల సందేశము 181
27. సుమంత్రుని ప్రార్థన 182
28. రాముని సమాధానము 184
29 గంగా తరణము 185
30. భక్తవత్సలుండు భక్తుని పరీక్షించుట 185
31. లక్ష్మణ ప్రపత్తి 188
32. భరద్వాజాశ్రమము 190
33. భరద్వాజుని స్వాగతము 191
34. రాముని సంతోషము-కోరిక 191
35 భరద్వాజుఁడు రామునకు నివాస స్థానముఁ దెల్పుట 192
36. చిత్రకూట పర్వతమునకు ప్రయాణము 192
37. వాల్మీకి - రాముఁడు 194
38. వాల్మీకి స్వాగతము 195
39. చిత్రకూటము - శ్రీరామాశ్రమము 195
40. సుమంత్రుఁడు ఇంటికి మరలుట 196

పుట

41. సుమంత్రుడు దశరథునకు రాను వృత్తాంతముఁ దెల్పుట 197
42. రామ లక్ష్మణ సందేశము లను దెల్పుట 199
43. ఇంటికి మరలువృత్తాంతము - దారిలో గల దృశ్యములు సుమంత్రుడు దెల్పుట 201
44. దశరథ పశ్చాత్తాపము 203
45. సుమంత్రుడు కౌసల్య నోదార్చుట 205
46. కౌసల్య అనుభూతి 206
47. దశరథుఁడు ముని బాలుని వృత్తాంతముఁ జెప్పుట 210
48. దశరథ విలాపము - అనుసంధానము 212
49. దశరథ మరణము 213
50. భరతుని రాక 216
51. భరతుని కల - దూతలను జేమ మడుగుట 216
52. భరతుని అయోధ్యా ప్రయాణము 217
53. భరతుఁడు తల్లినిఁ జూచుట 219
54. తండ్రికై భరతుని విలాపము 219
55. భరతుఁడు రాముఁడు లేని వార్త విని విలపించుట 221
56. కైక భరతునకు సత్యముఁ జెప్పుట 221
57. భరతుని విలాపము 222
58. కైక తన వాంఛితముఁ దెల్పుట 222
59. భరతుఁడు తల్లిని దూరుట 228
60. భరతుఁడు కౌసల్యనుఁ జూచుట 226
61. భరతుని భేదము-శపథములు 228
62. కౌసల్య భరతుని విశ్వసించుట 232
63. శత్రుఘ్నుని విలాపము 234
64. శత్రుఘ్నుఁడు - కుబ్జ 235
65 ఆశ్వాసాంత పద్యములు 237

ప్రపన్నాశ్వాసము

1. రాజ్యకర్త-భరతుఁడు 239
2. భరతుఁడు రాజ్యము నిరాకరించుట 239
3. ప్రజాపరిషత్తు-భరతుఁడు 240
4. ప్రజల విమర్శ 243
5. భరతుఁడు - ప్రపన్నుఁడు 245
6. భరతుని రామ సందర్శన యాత్ర 246
7. భరతుఁడు - గుహుఁడు 248
8. భరతుఁడు - భక్తియోగము 252
9. సౌమిత్రి సంగతి గుహుఁడు చెప్పుట 254
10. గుహుఁడు - సీతా రాముల శయన వృత్తాంతము 257
11. భరతుఁడు - సీతా రాము శయన ప్రదేశము 258
12. భరతుఁడు - భరద్వాజాశ్రమము 261
13. భరతుఁడు - భరద్వాజుఁడు 262
14. భరద్వాజుని విందు 265
15. భరతుని ప్రపత్తి 267
16. సీతారామ విహారము - చిత్రకూటము 273
17. భరతుని సేన-లక్ష్మణుఁడు 275

	పుట
18. రాముఁడు లక్ష్మణుని శాంతింపఁ జేయుట	277
19. భరతుని సుహృద్భావము రాముఁడు తలంచుట	277
20. భరతుని రామాన్వేషణము	278
21. భరతుని యభిమతము	279
22. ఆశ్రమపు గుర్తులను గాంచుట	280
23. భరతుఁడు రామాశ్రమముఁ జేరుట	281
24. భరతుఁడు – శ్రీరామ దర్శనము	282
25. భరతుఁడు – రామునకు సాష్టాంగ ప్రణామము	283
26. రాముఁడు భరతుని కుశల ప్రశ్నలు వేయుట–రాజనీతి ధర్మము	284
27. భరతుని సమాధానము – దశరథ మరణవార్తఁ దెల్పుట	290
28. రాముఁడు తండ్రికై పరితపించుట	292
29. ఎల్లరు రామునిఁ జూచుట ఎల్లరకు రాముఁడు వాత్సల్యముఁ జూపుట	293
30. తల్లులు – రాముఁడు	294
31. ఆశ్రమము – దశ్యారు	294
32. భరతుని పిల్పు–రాముఁడు	295
33. రాముని సమాధానము	297
34. రాముని వేదాంతోపదేశము	299
35. భరతుని వేడికోలు	301
36. రాముని హితోపదేశము	304
37. రాముఁడు – జాబాలిముని	305
38. రాఘవుని సమాధానము	308
39. వసిష్ఠుఁడు – రాముఁడు	310
40. భరతుఁడు – రాముఁడు	311
41. రాముని కడపటి మాట	316
42. భరతుఁడు – పాదుకలు	316
43. భరతుఁడు పాదుకలను శిరసావహించుట	319
44. వసిష్ఠుఁడు సాముద్రిక లక్షణములఁ దెప్పుట	320
45. కైక రాముని శరణు చొచ్చుట	320
46. రాముఁడు–భక్తవత్సలుఁడు	321
47. భరతుని గృహప్రయాణము	322
48. ఆశ్వాసాంత పద్యములు	323

పాదుకాశ్వాసము

1. భరతుఁడు–భరద్వాజముని	324
2. భరద్వాజ వాక్యము	325
3. అయోధ్య దుస్థితి	328
4. భరతుఁడు–నందిగ్రామము	329
5. పాదుకా పట్టాభిషేకము	330
6. భరతుఁడు–ప్రపత్తి సిద్ధుఁడు	334
7. పాదుకా రాజ్యము–ప్రజలు	334
8. ఫలశ్రుతి	336
9. ఆశ్వాసాంత పద్యములు	336
మంగళము	343

[తప్పొప్పుల పట్టిక - 5వ పేజీ తరువాయి]

పుట	పద్యసంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
3	18	3	నివఁరంబుగ	వివఁరంబుగ
3	18	4	మిమ్ము	మిము
30	69	4	నా వరంబులన్	ఆ వరంబులన్
33	90	1	రథ ఘోషణము	రథ చక్రమును
35	102	3	యౌవ్వనము	యౌవనము
36	110	2	వాంఛితుఁడైన ప్రియుండు	వాంఛకుఁ జిక్కిన వాఁడు
37	113	2	సరసీరుహా సామ్య	సరసీజ సమాన
37	116	4	వాంఛితార్థియై	వాంఛితార్థుఁడై
37	117	1	ఎవరొసీ	ఎవరోసీ
39	127	3	దుర్నితివహించి	దుర్నీతిపరుండు
45	166	2	నాత్మజుఁగంటెను	నాత్మజుకంటెను
52	214	2	సుకృతున్	సుకృతిన్
53	220	2	హితుఁడు, రతుఁడు	రతుఁడు, హితుఁడు
55	235	2	యంతము	యంతయు
58	253	1	హృాది	హృాద్
68	50	4	బదింబదిఁ జూతురు భక్తు లెల్లరున్	తదేకమతిం గనుచుండి రెల్లరున్
69	52	3	ద్యుతున్	ద్యుతిన్

పుట	పద్యసంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
71	65	3	మెఱుంగక	మెఱుంగమి
84	164	4	సంభావింతువే	గూర్పవ్ జూతువే
88	195	3	మహాభయ	భయంకర
93	225	2	దలఁతు నిన్ను	దలఁచుఁ దల్లి
110	334	1	నాఁ	యీ
116	371	1	కనులెత్తి	ఁగనులెత్తి
120	408	1	విహితంబుఁగా	హితంబుగా
129	467	2	నీయ	యీయ
131	482	3	మయోధ్యయగు	మయోధ్యయగ.ను
138	527	3	ఆర్యుఁడ	ఆర్యుఁడ
144	27	2	నిన్	నన్
146	42	3	రంజిత	రంజక
154	96	1	కిరణాల	కిరణాళి
161	140	3	నికటంబున్ విడజేసె	నికటత్వంబును బాపె
164	161	4	నరకాంతుఁడు	మహీకాంతుఁడు
171	207	3	దలంచు మైత్రి	దలంచును మైత్రి
171	209	4	ప్రాజ్ఞుఁడైన	తపసియైన
175	234	1	జలకంబు	సలిలంబు
175	236	1	జలకంబు	సలిలంబు

(మిగతా సమీక్షలు 42వ పేజీలో)

శుభాకాంక్షలు

Dr. S. RADHAKRISHNAN,
(*President of India*)

Dear Sri Govinda Charyulu,

I wish success for your Publication.

New Delhi. 10-4-63.

డాా యస్. రాధాక్రిష్ణన్,
రాష్ట్రపతి.

శ్రీ గోవిందాచార్యులవారికి,

మీ ప్రచురణము విజయవంతమగుగాక.

న్యూఢిల్లీ. 10-4-63

"పద్మభూషణ", "ఆంధ్ర పితామహ"
శ్రీ మూడపాటి హనుమంతరావుగారు
[సభాపతి-లెజిస్లేటివ్ కౌన్సిల్, ఆంధ్ర ప్రదేశ్].

శ్రీ గోవిందాచార్యులవారి సన్నిధికి

తమరు నాకనుగ్రహించిన రామాయణము యొక్క పాదుకా పట్టాభిషేక భాగమును చదివి చాల చాల ఆనందించితిని. మీ విశ్రాంతి కాలమును ఇట్టి ఉద్గ్రంథ రచనమునకు వుపయోగింప గలిగిన మీరు నిజముగా ధన్యులు. అచ్చటచ్చట తమరు యిచ్చిన Foot-notes విజ్ఞానప్రదములైనవని మనవి చేయుచున్నాను. భాష ఎప్పటివలె చాల సులభముగాను, సుబోధకముగను ఉన్నందున సామాన్య భాషా జ్ఞానము కల వారు కూడ చదువుకొని లాభము పొందగలరు.

విధేయుడు,
మా. హనుమంతరావు.
హైదరాబాదు, 29-3-63.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు
అనంతపురము.

ఆర్యా,

మీరు దయతో పంపిన గోవింద రామాయణమందలి పాదుకా పట్టాభిషేక ఖండము ప్రతి అందినది. ధన్యోస్మి.

మీ సహజసిద్ధమైన భక్తి, ధారాళమైన శయ్య, కమనీయముగా నున్నవని, మీ శ్రీరామ కైంకర్యము నభినందించుచున్నాను.

నమస్సులు.

శుభకాంక్షలు,
రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ.
3-5-63.

PREFACE

By

Sri Boorgula Ramakrishna Rao Garu, M. P.
(Ex-Governor, Kerala and Uttara Pradesh)

I am grateful to Shri Atmakuri Govindacharyulu Garu, for having done me the honour of asking me to write a preface to his Telugu Kavya "Govinda Ramaya-namu". He is one of the stalwarts of freedom fighters who worked in close association with leaders like the late Pattabhi Sitharamayya, the late Andhra Kesari Prakasham Pantulu of Andhra Pradesh. He had the benefit of close association also with Bapuji and all other Indian leaders and courted imprisonment several times. After independence, however, he has more or less devoted himself to the pursuit of literary activities for which he had a flair even from his boyhood. His up-bringing in a family which was famous for its learning and culture and his adherence to the principles of Shri Vaishnava sect of Shri Ramanuja, naturally nurtured in him deep feelings of devotion to God and a philosophy of renunciation at the feet of the Almighty. It is this background which evidently and admittedly prompted Shri Govindacharyulu to compose a poetical work on the life of Shri Rama which has been a perennial source of inspiration to several devoted Indian Poets and writers.

The story of Ramayana is of far greater importance to the people of this country than the Greek and Latin epics to the Western countries. Far greater sacredness is attached to the life and story of Shri Rama, than to the heroes of any other world epic that can be thought of. Shri Rama is not only the embodiment of all noble virtues that are associated with the highest beings but he is also

considered to be the incarnation of Vishnu born as a human being in order to destroy Ravana and the other Asuras who were creating havoc on earth. Poets and Writers, in this country, have always held the belief that writing or hearing the story of Ramayana, is a sure step towards salvation or self-realisation. True to this faith, Shri Govindacharyulu has added one more work on Ramayana in Telugu to the several poetic works which already exist on the theme. The story is the same but its treatment differs from poet to poet and writer to writer. The mental outlook, the religious faith, the extent of learning, and the quality of style, differ from one another. With the background that I have mentioned, Shri Acharyulu has for his object the desire to place at the feet of Shri Rama the feelings of devotion which surge in his heart and bow to them in complete renunciation according to Shri Vaishnava faith. I had no doubt that he has succeeded in his object and presented a work which deserves hearty welcome from the Telugu readers.

The treatment of the story of Ramayana by this author differs from many others, in the main religious outlook which characterises the work. While Shri Rama, is depicted as a man-God or a God-man, he always forgets his Divinity. He has to be reminded of it, so also his mother Kausalya, his brothers, Lakshmana and Bharata, and above all his divine consort, Seeta. All of them forget that Shri Rama is Divine. They pour out their natural human love on him and have to be reminded, whenever occasion demands that Shri Rama, is not only a son, a brother, and a husband to them, respectively, but is God incarnate himself and that he has a purpose behind this human life. When they are reminded of this fact they all become devotees and forget their personal relationships. They fall at his feet and pray to him as to God. They place themselves at his feet in complete renunciation, and

become "Prapannas" i. e those who have adopted "Prapatti". This is the main difference in outlook which characterises the work of the present author. He follows the style of the famous Bhakta poet Pothana in many places. His work is not a translation nor does he closely follow the narrative of Valmiki. He has divided "Ayodhyakanda" which is the subject of this preface, into six "Asvasas" or chapters, which indicate the main points which the author desires to stress on his readers. All over there are beautiful stanzas, expressing sentiments of sincere and heartfelt devotion towards Rama, couched in sweet language, containing many appropriate examples of Telugu idioms. The style is flowing and natural and nowhere, has any attempt been made to embellish artificially, the language, at the cost of simplicity and naturalness. I commend this work to Telugu readers and hope that Shri Govindacharyulu will complete the series of the story of Ramayana which he has undertaken to write. May Shri Rama shower all His blessings on him and grant him a healthy and devoted life to complete his mission.

Barkatpura,
Hyderabad.
15-6-'63.

B. Ramakrishna Rao

పీఠిక

డాక్టరు బూర్గుల రామకృష్ణరావు గారు, M. P.

పండితరాజ పంచామృతము - విష్ణుశతకము - సారస్వత వ్యాసావళి

ఇత్యాది గ్రంథకర్తలు;

కేరళ, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నరు.

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు భారత స్వాతంత్ర్య సమర యోధులలో నగ్రశ్రేణికి జెందినవారు. సత్యాగ్రహోద్యమములలో పాల్గొని, యనేక సారులు కృష్ణజన్మస్థానము నలంకరించి, కాంగ్రెసు సంస్థ యొక్క అగ్రనాయకు లందఱకును సుపరిచితులై చేదోడువాదోడుగా వారితోపాటు సమర శంఖారావమును పూరించి యువకుల కనేకులకు మార్గదర్శకులై, త్యాగమయ జీవితమును గడిపిన నాయకులు. అనాసక్తియోగము నాచరణపూర్వకముగా నవలంబించిన కర్మయోగులు, మానధనులు. త్యాగముకోపాటు భక్తి వారికి వెన్నతో బెట్టిన విద్య. అనువంశికముగా లభించిన ఆర్ష విద్యావాసనలు, సాహిత్య సంప్రదాయములు, భగవద్భక్తి ప్రపత్తులు. వారి సుగుణగణములలోని మేలిబంపులు. వారు రచించిన 'గోవింద రామాయణము' నకు తొలిపలుకు వ్రాయ గౌరవ సౌభాగ్యములు నాకు లభింపచేయుటకు కారణము కేవలము వారి వాత్సల్యభావమే. వారికి సప్రశ్రయముగా నా నమోవాకముల నర్పించు చున్నాను.

ఆదికవినాటినుండి నేటి వరకు శ్రీమద్రామాయణ గాథ భారత దేశమునందు సుస్థిరమగు స్థానము నాక్రమించుకొనుటయే కాక సర్వ ప్రపంచమునందును విశ్వ సాహిత్యమందలి పరమోదాత్తమగు మహాకావ్యమనియు, ఇతిహాసమనియు సువిఖ్యాత మైనది.

యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చ మహీతలే,
తావద్రామాయణ కథా లోకేషు ప్రచరిష్యతి॥

అని భగవానుడగు బ్రహ్మ యాశీర్వదించి "కురు రామ కథాం పుణ్యాం, శ్లోకబద్ధాం మనోరమాం" అని ప్రాచేతసుల కాదేశ మొసంగినటులు శ్రీమద్రామాయణములో తెలుపబడి యున్నది. (బాలకాండ సర్గ (2) శ్లో॥ 36-37) కనుక రామ కథామృతము నెందఱెన్నెన్ని రీతుల నెన్నెన్ని పాకములలో నందించినను తక్కువే. పద్య కావ్యములు-ద్విపదలు-పాటలు-గేయములు-సంకీర్తనములు-ఎన్నియో కలవు. ఐనను రామ కథా కథనము ముక్తికారకమనియు, భవతారకమనియు విశ్వసించుచు శ్రీ ఆచార్యుల

వారు 'గోవింద రామాయణ' రచనకు పూనుకొని మూడు కాండములను పూర్తి గావించి యున్నారు. మొట్టమొద లుత్తరకాండ కథా భాగమును రచించి తరువాత బాలకాండమును వ్రాసి అయోధ్యాకాండమును 'పాదుకా పట్టాభిషేక' మను నామాంతరము నొసంగి మూడవ కావ్యముగా రచించియున్నారు. తమ రామాయణ రచనా ప్రయోజనమును రచయితలే ఈ క్రింది పద్యమునందు తెలిపియున్నారు.

చ॥ చదివిన పాండితీగరిమ ◦ సర్వము చాటగ గాదు, కాదహో ;
ముద మలరంగ సత్కవిగ ◦ బూజల నొందగ గాదు, కాదహో ;
సదమల సర్వశాస్త్రముల ◦ సారము శ్రీ రఘురాము పూజగా
హృదయ సమర్పణమ్మున, రచ ◦ రింప దలంచి రచింప నెంచితిఁ.

ఈ పవిత్రోద్దేశమును నెరవేర్చుకొనుటలో నాచార్యులవారు సఫల మనోరథులైరని నిస్సందేహముగా వచింప వచ్చును.

శ్రీమద్రామాయణము శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రకారము పరమోత్కృష్టమైన పారాయణ గ్రంథము. సకల కల్యాణగుణ సంపూర్ణులైన చక్రవర్తి తిరుమగనార్ (శ్రీరామచంద్రుని) యందు మూర్తీభవించిన సుగుణగణములు మానవజాతికే యాదర్శ ప్రాయములు. ప్రాచీన కాలమునుండి వేదోక్త మానవ ధర్మములను భారతీయ ప్రజలందు ప్రగాఢముగా నెలకొల్పి వ్యక్తిగత సాంఘిక జీవనమును కౌటుంబిక వ్యవస్థల నైతికాదర్శములపై మలచుచు వచ్చినది రామాయణగాథ. దుష్ట నిగ్రహము-శిష్ట రక్షణ-సత్య వాక్పరిపాలన-పితృభక్తి-భ్రాతృప్రేమ-ఏకపత్నీవ్రతము-పాతివ్రత్యము-క్షమ-దయ-శౌచము-శరణాగత రక్షణ మున్నగు మహోదాత్త సుగుణముల కాలవాలములైన రామాయణ మహాపాత్రలు మానవజాతి కాదర్శప్రాయములైన ఉత్తమ వ్యక్తులు.

కోన్వస్మిఁ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః ◦
చారిత్రేణ చ కో యుక్తః సర్వభూతేషు కో హితః
విద్వాఁ కిః కః సమర్థశ్చ కశ్చైక ప్రియదర్శనః ॥

'ఏత దిచ్ఛామ్యహం శ్రోతుం' అని నారద మునిపుంగవుని విచారించి వాల్మీకి మహర్షి రామ కథను తెలిసికొనెను. కాబట్టి రామాయణ కథలో మూర్తీభవించిన వ్యక్తులనేక సుగుణముల కాకరములైన మహాపురుషులు.పవిత్రమూర్తులు. వారి చరిత్రల నభివర్ణించుటలో శ్రీ యాచార్యులవారు ఆదికవి ననుసరించియే గొప్ప యౌచిత్యమును ప్రకటించియున్నారు. కరుణారసము పొంగిపొరలుచుండు అయోధ్యకాండలో ననేక సన్నివేశములం దుదాత్తభావ పరిపోషణము చక్కగా గావించియున్నారు.

ఇందుల కుదాహరణములు గ్రంథమున కోకొల్లలుగా గలవు. గ్రంథ విస్తరభీతిచే వానిని పొందుపరచక సహృదయుల యనుభూతికై వదలుచున్నాను. విశిష్టాద్వైత సిదాంత ప్రకారము భక్తి జ్ఞాన వైరాగ్యములలో భక్తి ప్రధానమైనది. 'యామే భక్తఃసమే ప్రియః' ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మాశుచ ॥

అను గీతాంత సమాశ్వాస వచనము భగవద్గీతోపదేశము యొక్క కీలకము - సారాంశము. అందునుండియే 'శరణాగతి' లేక 'ప్రపత్తి'యను ఆత్మ సమర్పణ సిద్ధాంత ముద్ధరింపబడినది. శ్రీమద్రామాయణ మీ సిదాంతములను సోదాహరణముగా నిరూపించుచున్నది. కావుననే యాచార్యుల వారు,

తే॥ భక్తిరసము పునాదిగాఁ బాదుకొలిపి
కట్టెదఁ బ్రపత్తి సౌధమీ కావ్యమందు

యని తమ యుద్దేశ్యమును వెల్లడించినారు. మఱియును

ఉ॥ ధీరమతిన్ఁ, బ్రపత్తినిఁ ద్వదీయ పదాబ్జములందు మ్రొక్కి సం
సార మహోబ్ధితారణము, సర్వశుభాస్పద మంత్ర రాజమౌ
తారకముఁ జపించుచు, సదా హృది విల్పుచు నిన్ను, నీ మహో
దార కదా సుధాలహరిఁ దాండవమాడెద దన్మయుండనై ॥

అని ప్రతిజ్ఞ యొనర్చినారు.

ఆచార్యులవారి రచన యనువాద మసలే కాదుగదా: కేవల మనుసరణమును కాదు. కథా కథనమును, రచనా విధానమును వీరి "స్వేచ్ఛానుగతిని" చాటుచున్నవి. నన్నయ, తిక్కన, పోతనాదుల విధానము ననుసరించి కథా సామగ్రిని రసావిష్కరణమున కనుగుణముగా నుపయోగించి రసవంతమగు స్వతంత్ర కావ్యమనదగునట్లు రచించియున్నారు. మూలమునం దయోధ్య కాండము (119) సర్గలలో పూర్తియైనది. ఆచార్యులవారు కావ్యరచనాపద్ధతి ననుసరించి ఆరాశ్వాసములలో గ్రంథమును విభజించిరి. (1) రాజ్యాశ్వాసము (2) మాయాశ్వాసము (3) సత్యాశ్వాసము (4) భక్త్యాశ్వాసము (5) ప్రపన్నాశ్వాసము (6) పాదుకాశ్వాసము. ఈ యాశ్వాసముల శీర్షికలయోధ్య కాండమందలి కథా విషయములను రచయితలే దృక్పథముతో గమనించిరో చెప్పక చెప్పుచున్నవి. రాజ్యాశ్వాసము మిగుల చిన్నది. వశిష్ఠ నారదులు రాముని సందర్శించి స్తుతించుటతో సంతసగుచున్నది. మంథర జన్మ వృత్తాంతము నుండి దశరథుడు కైకకు వరము లిడువరకు గల కథా భాగము మాయాశ్వాసమను పేరుతో

గ్రథింపబడినది. శ్రీరాముడు మాయామానుష విగ్రహుఁడైన నారాయణుఁడను విషయమును స్పష్టీకరించుటకై ఈ శీర్షిక నొసంగి నట్లాశ్వాసారంభ మందలి క్రింది పద్యమే తెలుపుచున్నది.

మాయను సృష్టించుచు, నా
మాయనె జన్మించి, ప్రకృతి మాయకులోనై
ధ్యేయుఁడవై మసలెడి, నా
రాయణ! త్వ దనంత గుణము, లారయ వశమే॥

ఈ యాశ్వాసమునందు రసవంతములైన ఘట్టము లనేకములు గలవు. సాకేత పౌరుల రామ సందర్శనాభిలాషతో సత్యాశ్వాస మారంభమై శ్రీరామ వన ప్రస్థానము వరకు గల కథలో ముఖ్యభాగమునందు సత్య వాక్పరిపాలనము యొక్క ప్రాధాన్య ముపదేశింప బడినది కనుక నా శీర్షిక యివ్వబడినది. వన ప్రస్థానమునుండి భరత విలాపమువరకు పౌరులు, మునులు, దశరథుడు, మాతలు, సీతా లక్ష్మణులు, గుహుడు మున్నగు వారందఱు శ్రీరాముని యెడలఁ దమకు గల భక్తి విశ్వాసములను వెల్లడించు ఘట్టములు భక్త్యాశ్వాసము క్రింద చేర్చబడినవి. భరతుడు రాజ్యమును నిరాకరించి భరద్వాజాశ్రమ పథమునుఁజేరి పాదుకల గ్రహించి గృహోన్ముఖుడగు వరకు గల కథా భాగమునందు, భరతుడు శరణాగతుడైన ప్రపత్తి ఘట్టము ముఖ్యమైనది. కావున నీ యాశ్వాసము ప్రపన్నాశ్వాసమను పేరఁ బరగినది. మిగత కొలది భాగమున పాదుకా గ్రహణానంతరము భరతుని రాజ్యపాలనా విధాన మభివర్ణింప బడినది కనుక పాదుకాశ్వాసమను శీర్షిక క్రింద గ్రథితమైనది. ఆశ్వాసాంత పద్యములన్నియు శ్రీ ఆచార్యుల వారి పరమ భక్తి ప్రపత్తుల నుద్ఘోషించుచు శ్రీ వైష్ణవ సంప్రదాయమునకు జెందిన యాళ్వారాదుల సూక్తులను స్మరింప జేయుచున్నవి. ఆచార్యులవారిది ధారాళమైన శైలి. ద్రాక్షాపాకము. చంపకోత్పల మాలాది వృత్తములు గంగాఝరులవలెఁ బ్రవహించినవి. అచ్చటచ్చట ద్విపదలు వింత సొబగును సంపాదించినవి. సహజములైన భావములు, సరళమైన భాష. ఎక్కడను అలంకారములను కృతకముగా జోడించలేదు.

"చ. వడిగల ధారతో మధురభావ పరంపరలన్, మృదూక్తులన్
గడగడ నిఱుపానకము గైకొని ద్రావునటుల్ రచింతు"

నని యారంభముననే వచించినారు. మధురభావపరంపరలను వడివడిగా వ్యక్తీకరించునపుడు సహజముగా బహిర్గతమగు భాష యప్రయత్నముగా నే తొడవులు దొడిగికొని ప్రత్యక్షమగునో యవియే యలంకారములు. గ్రంథమునం దామూలాగ్రము ప్రతిపుటయం దాచార్యులవారి 'వడిగల ధారకును' 'మధురభావ పరంపర'కును, 'సహజ మృదూక్తులకును' ఉదాహరణములు కొల్లలుగా కనిపించును.

రామ పట్టాభిషేకవార్త సకలజనులకు సంతసంబు చేకూర్చినను దివిజులకు మాత్ర మది వగ దెచ్చిపెట్టగా వారు వాగ్దేవిని స్మరించి ఈ విధముగా చెప్పుకుంటారు.

ఉ॥ మాకు వరంబునిచ్చి పరిమార్చఁగ రావణు, జన్మ మెత్తియున్ లోక విభుండు, మాయఁబడి, లోకులు మెచ్చ, నయోధ్య రాజ్యమున్ చేకొన నుంచె విస్మృతిని".

చ॥ వనమున కేగకున్న రఘువర్యుఁడు రావణు జంపుపెట్లు? సీతను వని రావ ణుండు తన భారుజికిన్ గొనిపోవు పెట్లు? చార్వినిగల పెక్కు రాక్షసుల పెంపడగించుట యెట్లు? భారతీ!

అని వాపోవుచున్నారు. సహజమైన భావము. సరళమైన భాష. వాగ్దేవియొక్క సమా ధానము నక్కే యున్నది.

ఉ॥ మీపని దీర్ప, రాఘవుని మేదినికిన్ యువరాజు సేయఁ బో భూపుని యత్నమున్, విఫలమున్ బొనరింపఁగ నొక్క కుబ్జయే యోపు, నయోధ్య నాపడతి, యుండెఁగదా యదె మందరాఖ్యతో నాపెయు కక్ష దీర్చికొను, నాతఁడు నేఁ డిల నేలఁజాలునే?—

ఇందులో మంథరా జన్మరహస్యము సహజముగా బైలుపడినది.

దశరథుడు కోపగృహమందు కైకతో 'నీవు కోరిన ఏ వరమునైన నిత్తు'నని శపథము చేయుచున్నాడు.

శా. ఏ రామున్ గనకుండ నేనొక క్షణం, బేనిన్ మనం జాలనో
ఏ రాముండు మదీయ ప్రాణమునకే యెంచన్ గడున్ మిన్నయో,
ఏ రాముండు సదా ప్రియుం "డతనితోడే" నుమ్మిదే బాస; నీ
గారాబం బది యేమొ తెల్పఁగదవే, కంజాక్షి నే తీర్చెదన్.

చక్కని నుడికారము. ప్రియతముడైన రాముని 'తోడు'గా బాసచేసి దానినే మఱింత బలపరచుటకై నొక్కి చెప్పుచున్నాడు.

చ॥ పరమ హితాత్మినిన్ సకల బాంధవులన్, మఱి ప్రాణమేవియున్,
భరతుని వాని తమ్ములను బాసిన బాయఁగవచ్చుగాని, నా
వరగుణ రామచంద్రు నెడఁబాయఁగఁ జాలను, "వానితోడు" నీ
వర మదియేమొ తెల్పు మిఁక, భామకొ! తీర్పఁగ బాస చేసితిన్.

దశరథుని యాజ్ఞగా వనవాస మాదేశింపబడి యంగీకరించిన రాముడు కుపిత డైన లక్ష్మణుని శోకసంతప్తయైన కౌసల్యను సమాధానపరచి, కైకపై వీరికి సహజ ముగా జనించు యాగ్రహమునుఁ దొలగించుటకై కర్మ సిద్ధాంతమును ప్రవచించు

పద్యములు (పుట 86-87 పద్యములు 181-188) రాముని క్షమాగుణమును చక్కగా పరిపోషించుచున్నవి.

ఈ కావ్యమునందు 'భక్తియొక్క పునాదులపై ప్రపత్తి సౌధము' కట్టబడినది. కనుక కౌసల్య, సీత, లక్ష్మణుడు, భరతుడు మున్నగువారు శరీర సంబంధములు కల బంధువులేకాక యాత్మ సంబంధులగు భక్తులు ప్రపన్నులు కూడను. కౌసల్యయందు మానవ సహజమైన మాతృప్రేమ యొకవంక లాగుచు ప్రాకృతములగు సంతాప విలాప భావనల నుద్రిక్త పరచుచుండ, మధ్య మధ్య శ్రీరాముడు మాయామానుష విగ్రహుడైన శ్రీమన్నారాయణుని యవతారమూర్తి యను జ్ఞానోదయమగుటచే, భక్తి ప్రపత్తి భావన లావహించుచు తత్తదుచితములగు చేష్టలందు పరిణతము లగుచున్నవి. కౌసల్య ప్రపత్తి ఈ విధముగా వర్ణితమైనది.

ఉ॥ సకల మంగళరూపంబు స్వాంతమందు
పాదుకొన నిల్పె కౌసల్య భాగ్యమేమొ
పుత్రు తనువున గంధంబు పూసి పూసి
అంబ యంతఁ బ్రదక్షిణ మాచరించు.

అటులనే—

తే॥ భక్తభక్తుడు విడలేడు భక్తురాలి
భక్తురాలును విడలేదు భక్తవరదుఁ
బోవుచుఁ బ్రదక్షిణంబున మూఁడు మార్లు
సేవ సాయించి సేవించు శ్రీవిభుండు.

మఱియు—

తే. రాము విడనాడఁజాల దా రామమాత
మర్కటకిశోరవిధమున మాత యొప్పు
సంతతిని నోటఁ బట్టు మార్జాలగతిని
తల్లి విడనాడి చనలేడు దాశరథియు.

ఈ మర్కటకిశోర మార్జాలకిశోర న్యాయములు ప్రపత్తి సిద్ధాంతము యొక్క అంగములు.

సీతయు 'నేను పతివ్రతయగు భార్యను. భర్త విశ్లేషమును భరింపలేను. వనమునకు వెంటదీసికొని పొండ'ని ప్రేమానురాగములను, ధర్మములను వక్కాణించుచు వేమాఱులు ప్రార్థించినది. పిదప 'నేను భక్తురాలిని. నా సేవలఁగొని కృతార్థురాలినిఁ జేయు'డని బ్రతిమాలినది. తుదకు ప్రపన్నురాలె

తే॥ "అన్యథా శరణం నా స్తి" యనెను సీత
జన్మధర్మార్థ మెఱిగిన జనక పుత్రి
భక్తవత్సలుఁ డా రామభద్రుఁడంత
కరుణ వెడజల్లి కాంచె నా కాంత సతిని ॥

తే॥ స్నేహ మనన ప్రణయ రాగ చిత్తగతిని
కాంత విశ్లేష విరహ దుఃఖంబుఁ బొంది
యంత అనురాగపూర్ణయై అవనిజాత
మధురభావ మహాభావ మగ్నయగుచు.

శ్రీ సహజములైన ప్రేమానురాగములు మధుర భక్తియందు పరిణతిజెంది సీత ప్రపన్నురాలైనది.

భరతుడు శ్రీరాముని వన ప్రస్థానమును దశరథుని మరణమును తెలిసికొనిన తరువాత తల్లియగు కైకను దూరునెడ (224-225) ప్రకటింపబడిన భావములును ఉపయోగింపబడిన భాషయు భరతుని హృదయమునుండి వెలువడు కోప సంతాపాన జ్వాలలు ఒక్కొమ్మడిఁ గ్రక్కుచున్నట్లు రసవంతములుగా నున్నవి. భరతునికి భరద్వాజ మహర్షి విందు నొసంగినప్పటి చిత్రము మనోహరముగా నున్నది. ముని పుంగవుడొక మహా సౌధమును యోగబలముచే సృష్టించి, యందు మహారాజోచిత మైన విందు నేర్పాటు చేసెను. కాని

చ॥ భరతుఁడు విందునందుగల భక్ష్యము లంటడు, గాన నృత్య సం
భరిత వినోదముల్ గనఁడు, ప్రాంజలి రాముఁ దలంచి భక్త్ర చా
మర మహితాసనంబులకు మాన్యతఁ జూపి. ప్రదక్షిణించి, చా
మరమును బూని కేల, నృప, మంత్రులతో నుపవిష్టుడై సభన్

తే॥ "దాస భూతోఽస్మి" యనుచు లోఁదలఁచు వాఁడు
రామ కింకరు గతి చామరంబుఁ బూని
రాఘవుఁడు పెద్ద గద్దియ రాజిలునటు
లాత్మ భావించి కైంకర్య మంతఁబూనె ॥

ఇట్లు భరతుడుకూడ ప్రపత్తినిఁ బొంది కృతార్థుడై పాదుకలను గొనిపోయెను. రాముడు రాజ ధర్మములను వేదాంతమును బోధించి వాత్సల్యపూరిత మనస్కుడై భరతు ననుగ్రహించెను. ఈ సన్నివేశము లందంతటయు శ్రీ ఆచార్యులవారి విశిష్ట దృక్పథము స్పష్టముగా కనుపడుచున్నది.

ఆచార్యులవారు తారక మంత్రోపాసకులు. తారక మంత్రమున కారక్షరములు. ఈ షడక్షర సంఖ్య కనుగుణముగా నీ కావ్యమును ఆరాశ్వాసములంచు విభజించి 2016 పద్యములను రెండు సహస్ర నామార్చనల కిందను 294 పద్యములను దక్షిణ కిందను జమకట్టి మొత్తము (2310) (6) పద్యములను రచించి కావ్యమును పూర్తి చేసిరి. ఈ సంఖ్య యొక్క కలయిక (6). దీనివల్ల తిరిగి షడక్షర తారక మంత్ర సంకేతము సంపాదితమైనది. ఈ కావ్యము నామూలాగ్రముగ పరించి కావ్య దృష్టితో విషయ వివేచన మొనరించి సమీక్షించుటకు తగిన విజ్ఞత నాకు లేదు. ఆ కర్తవ్యము సహృదయులగు పండితులది, కవులది, సాహిత్యకులది. అల్పజ్ఞుడనగు నేను నా తోచినయట్లు కొన్ని యభిప్రాయములను వెల్లడించితిని. శ్రీ ఆచార్యుల వారిచే నందింప బడిన ఈ రామ కథామృతము నాంధ్ర పాఠక లోకము చవులూర నారగించి నవనవా నందము ననుభవించుగాకయని కోరుచున్నాను.

బర్కత్‌పురము,
హైదరాబాద్.
2—6—63.

ఇట్లు,
బుధజన విధేయుడు,
బూర్గుల రామకృష్ణరావు

ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు

కం॥ జనకుని నుడి పాలించిన
అనుజుని శ్రీపాదుకలకు నభిషేకించెఁ
తన రాజ్య చక్ర మఖిల సు
జన నుతుడయి భరతు డెంత సచ్చరితుండో ॥

కం॥ శ్రీ వాల్మీకి ముఖ బ్రా
హ్మీ వైఖరి సంగ్రహించె మేలితెనుగునఁ
గోవిందాచార్య కవి
తా వరివస్య చరితార్థతన్ గని తనియున్ ॥

కం॥ సుందరి జానకి, రాముఁడు
సుందరుఁడు, మహర్షి తల్లజుని గీర్వాణ
చ్ఛందమును సుందరము, గో
విందు ఫణతి సుందరముగ వెల్లువలాయన్ ॥

—రాయప్రోలు సుబ్బారావు.

"ఉపోద్ఘాతం"

—శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు, శతావధాని.

౧

ఈ గోవింద రామాయణం చదివిన తరువాత వేఱు వేఱు రామాయణాలు చదువనక్కఱలేదు. ఆలాగే శ్రీమద్రామాయణానికి ఉన్న వేఱువేఱు వ్యాఖ్యాల లోని విశేషాలుగూడా పరికించే పనిలేదు.

ప్రతిభా వ్యుత్పత్తులు ఈ కవిలో సమంగా కనిపిస్తున్నవి. ఇవి ఎక్కువగా కనిస్తే కవి దుర్బోధుడై పోవడం అక్కడక్కడ చూస్తాం గోవింద రామాయణానికి వ్యాఖ్యతో అమే పని సున్నా.

గోవింద రామాయణంలో రాముడు మనిషికాడు. ఆచార్యులుగారు మనిషినిగా నిలబెట్టాలని అనుకొంటారుగాని ఆ రాముడో ఇట్టే దేముడై కూచుంటాడు. ఈ కవి జన్మతః వైష్ణవుడు. ఇపుడు రామభక్తుడై రామాయణం చెపుతున్నాడు.

రామాయణం దీర్ఘశరణాగతిట: ఇంకేం: కవికి శరణాగతేకాక రామాయణం చెప్పడమనే దీర్ఘశరణాగతి దొరికింది ఆకించన్యం మొదలయిన పంచాంగాలూ, అర్థపంచకమూ మొదలయినవి రామాయణ పాత్రలలో ఉన్నవి. ఇవే కాక ఆచార్యులవారు పంచసంస్కార సంస్కృతులు. ఈ రీతిగా ప్రపన్నుడయినవాడు కవి.

అయితే ఇల్లా భక్తి భక్తి అంటూ శరణాగతి లేక ప్రపత్తి ప్రపత్తి అంటూ వాచ్యంగా కవిత్వం చెపితే కావ్య ప్రయోజనమయిన రససిద్ధి కలుగుతుందా? అనే ప్రశ్న ఎవరయినా వేస్తారేమో! అలవారిని నేను ఈ రామాయణం చదివి ఆనందం కలిగిందో లేదో చెప్పండి అని అంటాను

రెండేసి మూడేసి అక్షరాలు గల మాటలు, చిన్న చిన్న వాక్యాలు, పొంకమయిన పలుకుబళ్లు ఉన్న ఈ గోవింద రామాయణం చదివిన తరువాత పానకం అక్కఱలేదు.

ఇతఁడే పరబ్రహ్మ మిదియె రామకథ
శతకోటి విస్తరము సర్వపుణ్య ఫలము

అన్నమయ్య XI-225

పేరు :

అన్ని భాషలలోనూ శతకోటి ప్రవిస్తరంగా రామకథ పెరుగుతూనే వుంటుంది. ఈ గోవిందరామాయణంతో తెలుగు రామాయణాల బలగం పెరిగింది. గోవిందాచార్యులవారు తమ రామాయణానికి గోవిందరామాయణం అని పేరు పెట్టకపోయినా

లోకులు శృంగగ్రాహికగా దీనిని గోవింద రామాయణమనియే అనేవారు. మంచిదే, పేరు ముద్దుగా వుంది.

రా మా య ణం

కొంచెం పరిశీలించి చూచేవారందరూ రామాయణ కథ నిజంగా జరిగిందేనా అని ఆలోచింపక మానరు, కారణం అందరకూ తెలిసిందే. ఆ రాకాసులూ ఆ రాబందులూ ఆ కోతులూ ఆ కొండమచ్చులు, ఆ ఆయుధాలూ ఆ యుద్ధాలూ ఈ మానవుల కథలో ఎలా ఇముడుతవి? త్రేతాయుగంలో వాళ్ళెవళ్ళయినా వుంటే వాళ్ళకు సందేహం కలుగకపోవచ్చునేమో కాని కలియుగంలో వాళ్ళకు? ఈ మహాయుద్ధంలో మానవులనేవాళ్ళు ఇద్దరంటే ఇద్దరే. ఒకడు రాముడు రెండవవాడు లక్ష్మణుడు, ఎదిరి పక్షం అంతా రాక్షసుల సముదాయం. రామబలం చూదామా కిష్కింధాపురపు అగ్రహారీకులు. రావణుడందామా ఒకపెడ బ్రాహ్మణుడు. ఇంకొకపెడ రాజు. 'అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ రాక్షసానాం గృహే గృహే.' ఒకపెడ శివభక్తుడు ఇంకొకపెడ కామభక్తుడు. ఆంజనేయులను చూదామా ఒకపక్క కిచకిచలూ, ఇంకొకపక్క నవ వ్యాకరణాలే కాక—

సాళంగనాట

"హరికి లంకిణీహంత కంతర మిట్టున్నది
కరుణ నింత మన్నించె కమలా విభుడు. ॥పల్లవి॥

విశ్వరూపు చూపినాడు విష్ణుడు దొల్లియట్టె. విశ్వరూపాంజనేయుడు వీడె చూపెను. శాశ్వతుడై యున్నవాడు సర్వేశ్వరుడు వీడె శాశ్వతుడై యున్నాడు జగములో నితడు.

హరికి ప్రాణవాయు సంబంధి పరమాత్ముడు అట్టె
ప్రాణవాయు మతుడు పవనజుడు।
రాణింప రవివంశ్యుడు రామచంద్రుడు తాను
నాణెపు రవిసుతుని నమ్మిన ప్రధాని ॥హరికి॥

దేవహితార్థము చేసె త్రివిక్రముడు అట్టె
దేవహితార్థమే జలధిలంఘనుడు
శ్రీ వెంకటేశుడు చిన్మయమూర్తి తాను
కోవిదుడు జ్ఞానమూర్తి గొప్ప హనుమంతుడు. ॥హరికి॥

అని అన్నమయ్య చెప్పినట్లు ఈ కపి వట్టి కపియే కాక వృషాకపి అంతవాడు. వాలి చూదామా సగం మృగం. సగం దైవం. జటాయువైతే పిట్టే కాని వేయిమంది పెట్టు.

ఇటువంటి సిబ్బందితో వాల్మీకి రామాయణం అల్లాడు. ఈ కథ ఇట్లా జరిగిందా లేదా అనే సందేహమే ఆయనకు వున్నట్లు తోచదు. పైగా కుశలవులచే పాడించి ఆనాట్ యజ్ఞశాలలోకి వచ్చిన వాళ్ళందరికీ వినిపిస్తాడాయె. ఇంతేకాక ఆయన కథా సమకాలికుడు, భారత కథా సమకాలికుడు వ్యాసుడైనట్లు. ఆ ఆదికవికి సందేహమే ఉంటే—

ఉ॥ సీతయు లేదు రావణుని చెల్లెలు లేదల రాముఁ డబ్బిలో
సేతువు గట్టలే దతనిచే దివిజారులు చావలేదు సా
కేత పురమ్ము లేదచటఁ గేకయ పుత్రియు లేదు సర్వమున్
మాతన సృష్టియే.....

అని కొందరంటారని మా గురుదేవులు తిరుపతి వేంకట కవులన్నట్లు రామాయణం అనే మాటే ఉండకపోయేది.

పురాణకాలంలోనే సందేహం

వ్యాసులవారు రామాయణం చదివినటులున్నారు. వాలి వధ ఘట్టంలో భారతం కొంత గ్రంథం నడిపింది. ఇంతేకాక ఆరణ్యంలో రామాయణ కథను టూకీగా చెప్పింది. విష్ణుపురాణం—

యః కార్తవీర్యో బుభుజే సమస్తాన్
ద్వీపాన్ సమాక్రమ్య హతారి చక్రః
కథా ప్రసంగే ష్వభిధీయ మానః
స ఏవ సంకల్ప వికల్ప హేతుః (४-४ (424146)

× × × ×
× × × ×
భగీర థాద్యా స్సగరః కకుత్స్థో
దశాసనో రాఘవ లక్ష్మణౌ చ
యుధిష్ఠిరాద్యాశ్చ బభూవు రేతే
సత్యం న మిథ్యా క్వను తే న విద్మః (४-२४-IV४८)

శత్రువుల నందరనూ చంపి ద్వీపా లన్నీ ఆక్రమించి కార్తవీర్యుడు పుడమి నంతా ఏలాడు. రాచవారి మాటలు వచ్చినప్పుడు 'ఇంతవాడు, అంతవాడు' అని కీర్తింప బడతాడు. అట్టి కార్తవీర్యుడే 'ఉన్నాడా, లేడా' అని సందేహానికి ఆస్పదం (४४८) 'భగీరథుడు లున్నారు, సగరు డున్నాడు, రావణు డున్నాడు, రామలక్ష్మణు లున్నారు, ధర్మరాజాదు లున్నారు. ఇది నిక్కమే కాని కల్లకాదు. వారు (ఇపుడు) ఎక్కడు

న్నారో తెలియదు' అని అంటుంది. ఈ శ్లోకాలు సందేహాన్ని మేలుకొలిపి అసందేహాన్ని స్థూణానిఖనన న్యాయంగా ప్రకటించినవి.

కవులు సహృదయులు

రామాయణం నాటకభేదాలలో రచింప దలచికొన్న కవులందరు మాత్రమేకాక సహృదయులు కూడా చాలామంది ఏమిటీ పాత్రలు? అని తల తడుముకున్నవారే. తడుముకొన్నా మురారివలె 'యాంతి న్యాయ ప్రవృత్తస్య తిర్యం చోపి సహాయతామ్, అపంథానం తు గచ్ఛం తం సోదరోపి విముంచతీ'.

'న్యాయంగా నడచేవానికి జంతువులు కూడా సాయపడతై. అపమార్గంలో పోయే వాణ్ణి తోబుట్టువుగూడా వదిలిపెడతాడు' అని వాల్మీకం యథాస్థితంగా నమ్మినవారే. త్యాగయ్యగారున్నూ.....కపి వారధి దాటునా? అని అన్నారు. దాపె ననియే ఆయన నమ్మకం.

"ఉమ్మడి కోతులకూట ముదధికి గట్టువచ్చె
తమ్మునిబుద్ధి రావణు తలపోయెను"

అని అన్నమయ్యకున్నూ ఇయ్యెడ సందేహంలేదు.

ఎల్లా అయితేనేమి ఆ కోతులు వారధి కట్టినట్టే వారి నమ్మకం. అవకాశం కలిగినప్పు డెప్పుడో ఒకప్పుడు అందరూ ఇంతో కొంతో సందేహం రాల్చినవారే. నాటక కవులు భాసుడు మొదలుకొని అందరున్నూ అవసరం వచ్చినచోట–'అన్యథా వా ప్రకల్పయేత్' అనుసరించినవారే. ఉత్తర కథలో పూర్వమీమాంసకులు కొంత చోటు చేసుకొన్నారు. ఎందుకంటే తామనుకొన్న ధర్మం రాముని కంటగట్టడానికి. అందుకని ఆయనకు పునర్వివాహం చేశారు. ఇది కాంట్రాక్ట్ వివాహం. అంటే అశ్వమేధం చేయడానికి గాను ప్రక్కన వేసిన పీట నిలపడానికి. ఈలాగే ఐతిహాసికులు కూడా ఉత్తరకథలో తమ సొంతపోది కొంత కలిపారు. ఆలంకారిక పఱిన అభినవ గుప్తులు నాట్యవేద భాష్యంలో—వేదం చెప్పినా ఈ ఉత్తరకథ కొంత మేం నమ్మం అని అన్నారు.

'ఇది త్రేతాయుగంనాటి కథకదా. రావణుడు బ్రాహ్మణుడై పుట్టి రాజ్యం చేయడ మేమిటి? కలిధర్మాలకు కాపు కావలసినవాడు త్రేతలో పుట్టడమేమిటి? పద్మా పిప్పలాద చరిత్ర ధర్మానికి హానివృద్ధులున్నటులు చెప్పినా (ఈ కథ ఏ యుగంలో జరిగిందో) నాలుగుపాదాలలో అన్ని పాదాలకూ లంకలో హానా? ఇంకేదో విశేషకారణం వుందని ఊహించుకోవాలి'అని ఇలాగే కోతులయెడలా కొండలయెడలా (సంజీవి పర్వతంమొద లైనవి) ఖగముల యెడలా మృగములయెడలా (జాంబవంతుడు) సందేహాలు సందోహా

లుగా ప్రతిపాదించినవా రున్నారు. పరదేశీయులు నమ్మనే నమ్మరని (అందరూకాదు) అనుకోండి. పై సందేహాలకూ ఇంకా ఈలాంటి సందేహా లెన్నింటికో ఎందరో ఎన్నో సమాధానాలున్నూ చెప్పుకుంటూనే వస్తున్నారు. కాని సంశయాత్ములంతా విని 'రామునికి సీత ఏమవుతుందని' అడుగుతూనే వస్తున్నారు. భారతదేశంలో అంద రకూ రామాయణం ఉగుపెట్టడంవల్లనేమో కొందరకు సందేహమేరాదు. పైగా అన్ని జాతులవారిలోనూ రామోపాసకులూ, ఆంజనేయోపాసకులూ ఎందరో వున్నారు. రావ ణోపాసకులే ఎక్కువమంది ఉన్నారని అనుకోండి. సహృదయులు కథా శరీరాన్ని తెంకాయలాగా మోచినా తెలియకుండానే లోపలిరసం ఆస్వాదిస్తున్నారు. ఇటీవలి నాటక కవులున్నూ ఔచితిని ఒకకంట కనిపెట్టుకుంటూనే నడక సాగిస్తున్నారు. భవ భూతి శంబుకవధ ఘట్టంలో—

రేహ స్త దక్షిణ మృతస్య శిశోర్ ద్విజస్య
జీవాతవే విసృజ కూద్రమునౌ కృపాణమ్
రామస్య గాత్ర మసి దుర్భర గర్భ ఖిన్న
సీతా వివాసన పటోః కరుణా కుత స్తే ?

"నా దక్షిణ హస్తమా? చనిపోయిన బాపన పిల్లవానిని బ్రతికించడానికి, శూద్ర మునిమీద కత్తి విసురు! నీవు నిండు చూలాలు సీతను అడవిలో పారేసి రమ్మన్న రామన్న చేతివి కావా? నీకేటి కరుణ?" అని రామునిచేత రామబ్రహ్మ తిట్టించి ఔచి త్యాన్ని ఎంతో వంతుకూ వానికీ ఎక్కించాడు.

శ్రీ గోవిందాచార్యులవారున్నూ ఇలా అన్నారు,.....అ

ఆహారము తీరునం బ్రతిభ యబ్బదు ప్రాణులకెల్ల సృష్టిలో
వారవి యోగసిద్ధిగను భవ్యులు మాత్రమె జ్ఞానులౌదు ర
వ్వారల వర్ణభేదమును బట్టి వధింపఁగ జెల్లునే నృపా!

గీ. అంచు గొందఱు దమలోఁ దలంచుచుండ్రు
శంబుకుని చావునందలి సత్యనిరతి
నాత్మ శంకింపవారు.

(ఉత్తర-సుతోదయాశ్వాసము 111)

అని చెప్పి – 'ఈ పీడ నాకెందుకు' అన్నట్లు ఈ శంకను లోకులమీద పారవయిచారు. ఇదంతా ఈలాగుండగా శ్రీమద్రామాయణమంతా గబ్బున బ్రతిచిన మహాత్ము లెవరో—

వేద వేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా.

'వేద వేద్యుడయిన పరమపురుషుడు దశరథునకు కొడుకై పెలయగా వాల్మీకివల్ల వేదం రామాయణంగా పెలసింది' అనే శ్లోకం చెప్పారు. ఈ శ్లోకానికి అర్థం ఎలా పొసగుతుంది? కృష్ణుడు పరమ పురుషుడు కాడా? భాగవతం వోరి భాగోతమేనా? అని కొందరు ప్రశ్నిస్తారు. 'శ్రీకృష్ణః శ్యామలాదేవీ, శ్రీరామో లలితాంబికా' అని కొందరు సమాధానమున్నూ చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ కవి గూడా అచటనచట 'లలిత స్వరూప', 'లలిత రామ' అనన్య పరాత్మ-106 పుట, లలిత వినీల సుందరి 110 పుట, వాసుదేవుండు 112 పుట, కులకాంత 116 పుట, త్రిపురసుందరి-133 (పుంవద్భావం లేదనుకోండి) ఈ మొదలుగానే కాక—

సీ సర్వోపనిషదర్థ, సకల స్వరూపంబు
శ్రీనివాసంబుగా, జెలఁగు దీవ
భక్త శిరస్త్రాణ, పరిఢవ శ్రీ రాజ
రాజేశ్వరీ మంత్ర, రాజ మీవ
భువనైక మోహన, మూర్తి శివంకర
త్రిపుర సుందరి దివ్య, తేజ మీవ

(పాదుకాఖ్యానము-86)

అని చెప్పి వారితో కంఠం కలుపుతున్నాడు.

'నందడిలో సడామియ్యా' అని శివుడీ ప్రకరణంలో చొరబడడానికి ఇష్టపడడు గాబట్టి ఆయన తరపున నుండి వచ్చే ఒత్తిడి ఉండదు. పెద్దలు పై నుదాహరించిన శ్లోకానికి గల సంగతి ఇలా చెపుతారు—

వేదంలో పూర్వకాండ అనిన్నీ ఉత్తరకాండ అనిన్నీ రెండు కాండలున్నాయ్. ఉత్తరకాండకు జ్ఞానకాండ అని నామాంతరం. కర్మకాండ ధర్మాన్ని అనుష్ఠానాదులనూ బోధిస్తుంది. దానికి ఫలం చిత్తశుద్ధి. తన్మూలంగా జ్ఞానసిద్ధి. ఆ జ్ఞానాన్ని చెప్పేదే ఉత్తరకాండ లేక ఉపనిషత్తులు.

అడవికి పోబోయేముందు శ్రీరాముడు తల్లి కౌసల్య కడకు వెళ్ళినప్పుడు ఆ యమ్మ—

'యం పాలయసి ధర్మం త్వం ధృత్వా చ నియమేన చ సవై రాఘవశార్దూల ధర్మస్త్వా మభిరక్షతు'

'నాయనా! ఏ ధర్మాన్ని నీవు ధైర్యంతోటీ నియమంతోటీ కాపాడుకొంటూ వస్తున్నావో ఆ ధర్మమే నిన్ను కాపాడాలి'

అని ఆశీర్వదిస్తుంది: దీనిని బట్టి చూస్తే రాముని పరిసరాలన్నీ ధర్మంచేత గారచేయబడినటులు కనిపిస్తుంది. గోవిందాచార్యుల వారు కూడా ఆ ధర్మాన్ని ఉటంకించారు.

"వెడలి రాదగు రామయ్య విపినమునకు
ధర్మ సంరక్షణార్థమై ధార్మికుండ
నీకు విజయంబె యగు గాక విపిన సీమఁ
గాలము నతిక్రమింపగాఁ గలమె రామ

(233 సత్యాఖ్యానము)

మరలి రా మహీపతి వౌచు వరలు నిన్ను
గాంచి కనులార ముదమునఁ గ్రాలు దాన
ధర్మ విజయుండవౌ నిన్నుఁ గాంచు దాన
మంగళంబగు రామ సుమంగళంబు.

(234 సత్యాఖ్యానము)

ఇంతాచేస్తే శ్రీరామునికి ఇంకా పాతిక నిండలేదు.

ధ ర్మ ం

ఐతే సరేకాని ధర్మం అంటే ఏమిటి? అనే ప్రశ్న ఇపుడు తలయెత్తుతుంది. 'పరోపకారాన్ని మించిన ధర్మం లేదు. పరాపకారాన్ని మించిన అధర్మం లేదు' అని మనం సామాన్యంగా అంటూ ఉంటాం. కానీ విచారించి చూస్తే దీనికి మెరుగు పెట్ట వలసి వస్తుంది. ఏమంటే ఆకొన్న పులికి ఆవుని బలియిస్తే అది పులికి ఉపకారమే అవుతుందిగాని ధర్మం కాదు. బాలుణ్ణి చదువుకొమ్మని శిక్షిస్తే అది వాని చూపులో అపకారమే అవుతుంది కానీ అధర్మం కాదు. అందుకని 'వేదచోదితమై శ్రేయస్సాధన మైనది ధర్మం' అని చెప్పాలి.

'చోదనా లక్షణో ర్థో ధర్మఃి'

అనే జైమిని సూత్రానికి కేవలము వేద చోదితమే కాదు మఱి శ్రేయస్సాధనము కూడా కావాలి అని అర్థం చెప్పారు. అట్టి ధర్మానికి మూలమేమిటి? అని అంటే—

'వేదోఖిలో ధర్మమూలమ్'

వేదమంతా ధర్మమూలమనిన్నీ—

'తద్విదాం చ స్మృతి శీలే'

వేదవేత్తల స్మృతిశీలాలు గూడా ధర్మమూలమనిన్నీ గౌతమ ధర్మ సూత్రాలు చెప్పుతై.

పరమపురుషుడు - ధర్మావతారం

పైఁజెప్పిన ధర్మాన్ని స్వయంగా ఆచరించి లోకులకు చూపి లోకంలో ధర్మాన్ని నెలకొలపడానికి "ధర్మం చర" ఎవరి ధర్మం వానిచేత ఆచరింపజేయడానికి

శ్రీరాములవారు అవతరించినటులు కనబడుతుంది. రాముడు శరీరం తాల్చిన ధర్మం - 'రామో విగ్రహవాన్ ధర్మః'అని శ్రీమద్రామాయణం చెబుతుంది. 'ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అనే గీతావాక్యం గుర్తుపస్తే ఆ పుచ్చేవాడు శ్రీకృష్ణునితో పాటు శ్రీరాముడు కూడా అని స్మృతి పటహం మోతలెత్తుతుంది. కానీ ఏపన్నిద్దరు మహర్షులకో కాని మిగితా వారెవరికీ రాముడవతారమనే మాట తెలియదట. రామజ్జే అడిగి చూడండి. 'నేను మానవుణ్ణే' అని అంటాడు. అందులకే కాబోలు వసిష్ఠుడు శ్రీరామునకు శక్తిపాతం చేయవలసి వచ్చింది (యోగావసిష్ఠం చూచేది). ఇది ఇట్లా ఉండసీండి, వెనుకటి గీతాశ్లోకంలోని 'యుగే యుగే'కు కృతయుగంలో కూడా ఏ విశేష కారణం చేతనయినా ధర్మచ్యుతి కలిగితే ధర్మసంస్థాపన కావలసియే ఉంటుందని కొందరు స్వారస్యం చెప్తారు.

ఇపుడు ధర్మానికీ వేదానికీ, వేదానికీ, రామాయణానికీ, వేదవేద్యత్వానికీ, పరమ పురుషత్వానికీ, పరమ పురుషునకూ శ్రీరామునకూ కల చుట్టరికం తెలుసుకొన్నాం. 'రామునివలె మెలగండి, రావణుని వలె మెలగకండి' అని కబ్బం కాంత సమ్మితంగా చెబుతుంది' అనే మాటలకున్నూ 'వేద వేద్యే' అనే శ్లోకానికిన్నీ ఉన్న చెలిమిన్నీ ఇపుడు గుర్తించగలం.

పై జెప్పిన రీతిగా చిత్తశుద్ధి కలిగించి శ్రీమద్రామాయణం జ్ఞానమునకు ద్వార మయినది. కొందరు దీనిని సాక్షిద్వేదముగానే పరిగణించారు. ఆడవాండ్లకు వేదాధికారంలేదు కాబట్టి శ్రీమద్రామాయణం ఆడంగులకు చదివే అర్హతలేదని అన్నారు. కొందఱు శ్రద్ధాళతులు శ్రీమద్రామాయణం పఠింపరని విన్నాను. ఈ రీతిగా ధర్మోప దేశం చేస్తూ రసవంతమయిన ఆదికావ్యాన్ని ఆదర్శంగా చేసుకొని ఆలంకారికు లందరూ కావ్యం అనగా కావ్యంవల్ల ఆస్వాద్యమైన రసం ధర్మోపదేశంద్వారానే వికసించాలని శాసించారు. విభావాదులచే అధర్మాన్నిగూడా రసావస్థకు రప్పించవచ్చు. దీనికి పురాణాలలో మనస్సును చిందు వందుచేసే చీడకథలు అక్కడక్కడ సముద్రంలో చిన్నపొన్న లంకలవలె కానిపిస్తవి. చిననాటినుండి సరియయిన శిక్షణంలేని వారికి 'రసానికీ, ధర్మానికీ, నీతికి ఏమీ చుట్టరికంలేదు' అని తోచవచ్చును. మరియు అది ఒకవిధముగా నిజమే కావచ్చును. కానీ 'దానివల్ల మనస్సుకు శాంతి ఉండదు. అది విప్లవం తేవచ్చు. సంఘ శాంతి నిర్మూలితం కావచ్చు. అప్పటికి సంతసం కలుగవచ్చు. ఆత్మజ్ఞానానికి అపకారం కలుగవచ్చు' అని చేతులు కాలిపోయిన తరువాత గాని తెలియదు. 'ధర్మాఖ్యాన పురాణేషు వృద్ధాస్తృష్యంతి నిత్యశః' (అశ్వమేధ పర్వ) 'భాషా గానం న గాతవ్యం హరి కీర్తిం వినా నఘ'.

పర దేవత

వాల్మీకి రామాయణం తరువాత సంస్కృతభాషలోనే ఎన్నో రామాయణాలు వచ్చాయ్. వీనిలో కథమాత్రం సంగ్రహంగా చెప్పేవి క్షేమేంద్రుడు రచించిన రామాయణ మంజరి, నడిమింటివారి బాలరామాయణం వంటివి కొన్ని. రాముడు అవతారం అని చెప్పనెంచి తదనుగుణంగా మిగతా పాత్రలనుకూడా తమ తమ అభ్యాత్మచూర్ణాలలో నడిపించినవి కొన్ని. ఏవయినా ఇవి వాల్మీకి రామాయణమంత విపులాలు కావు. కానీ ఏదో చమత్కార సౌరభం వెదజల్లేవే. — అహిరావణ, మహీరావణ వంటి పాత్రలను (తెలుగులో ఐరావణ, మైరావణ) సృజించినవి కొన్ని— 'వాసిష్ఠ' దేశ్యరామాయణాలు (చూ. గోవిందరామాయణం, బాలకాండ, అవతారాఖ్యానం-17) వాల్మీకి రామాయణంలో గాయత్రి పొడుగబడి వున్నది. అది—

"చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతక నాశనమ్."

'రామ చరిత్ర శతకోటిగ్రంథం. దానిలో ప్రతీ ఒక్కొక్క అక్షరమూ పాతకాలను పటాపంచలు చేస్తుంది' అని కీర్తింపబడ్డది. ఇంతేకాక సుందరాకాండలో నవ్త కోటి మహామంత్రాలున్నవి అని మంత్రోపాసకు లంటారు. ఇట్లా అయినా ఇంతవర కెవరున్నూ రామాయణంలోంచి మంత్రోద్ధారం చేసినట్టు నేను వినలేదు. ఎవరయినా చేస్తే చేసివుండవచ్చు. వెనుకటి సాత్వతాదితంత్రాలు శ్రీకృష్ణుని శ్రీరాముని తమ అగ్రపీఠాలమీద నిలబెట్టినై, శైవతంత్రాలు పరశివుని శాక్తతంత్రాలు పరశక్తిని నిలబెట్టినట్లు. ఐతే వైదిక తంత్రాలన్నీ వేదంలోంచే మంత్రోద్ధారం చేసినవి. నేటి ఈ గోవిందరామాయణంలో శ్రీరాముడు ఉభయబ్రహ్మము, లేక పరదేవత—"పరస్యాం దేవతాయామ్" లేక పరశివుడు లేక లలితాంబిక. ఆయితే సీత ఎవరుఁ ఛాయ. 'ఛాయే వానుగతా సదా' (రామాయణమ్) లేక మాయ—'దేవ మాయేన నిర్మితా' ఈలాగే అన్నిటికీ తంత్రభాష (సంధ్యాభాష కాదు) అంతర్వాహినిగా సమన్వయం ఉన్నది. లోఁగడనే పలువురు ఈదారి తొక్కారు. శ్రీ గోవిందాచార్యులవారు ఆదారినే నడిచారు, కొంత స్వాతంత్ర్యం చూపిస్తూ కొంత గూఢంగానూ కొంత అగూఢంగానూ వ్యక్తంచేస్తూ. కొన్ని పట్ల అనగా విశ్వామిత్ర శరణాగతి మొదలగు ఘట్టాలలో వాచ్యంగానే చెప్పారు.

చ. ఇలఁ గల యట్టి మంత్రముల నెన్నిటినో జపియించినాఁడ నేఁ
బలుమఱు మంత్రదేవతలఁ బాల్పడినాఁడఁ దరింపఁ జేయఁగాఁ
గల దొకటేని లేదు, రిపుకాండము త్రుంచఁగలట్టి వానితో
ఫలితము లేదు నాకిఁకను బట్టుము వానిని ధాఁబోనెదన్.

గీ. అన్యు లెవ్వరి శరణమ్ము నడుగ నిన్నె
శరణ మంటి ననుచు మనసారఁ దలఁచి
గాధి సూనుఁడు రాముని కరము వట్టి
ధార వోసెను వివిధ మంత్రముల నొకట

(బాలకాండ-శరణా-139,140)

ఇట్లే—

ఆ. కాది హాది సాది వేవ విద్యల రూపు
రామమూ ర్తి గాఁగ రాత్రి పవలు
పాదుకా ద్వయిపయి భరతుండు గనుచుండు.

(పాదుకాశ్వాసము-55)

ఇట్టి పద్యాలు సంప్రదాయం తెలిసినవారికి ఉబలాటంగా ఉండవచ్చు. పదాలకు ఉన్న అనేకార్థాలు తెలిసిన సాహిత్యపరులకు శ్లేషార్థాలు కల పద్యాలు సంతోషపెట్టినట్లు మంత్రతంత్రాలు తెలిసిన సాహిత్యపరులకు పరశురామ సంవాదం శివ ధనుర్భంగం మొదలయిన ఘట్టాలలోని కొన్ని పద్యాలు సంతోషం కలిగిస్తవి.

అ భి రు చి

భావమూ రసమూ తెలిసి వానితోపా టయిపోయే అంతరమయిన యంత్రానికీ ఈ గోవిందరామాయణమందలి భాషకూ నడుమ ఒక దుబాసీతో పనిలేదు కొన్ని కొలది పట్టులలో తప్ప. కవి ఇట్లా అంటున్నాడు—

చ. వడిగల భాషతో మధుర భావ పరంపరలన్ మృదూక్తులన్
గడగడ నిఱు పానకము గైకొని త్రావునటుల్ రచింతు నల్
గడ రసవత్ ప్రపంచమునఁ గాంచుచు మా రఘురాము నాతఁడే
యెడఁదఁ బ్రతిష్ఠ గైకొనఁగ —(పాదుక-ఇష్టదేవతా ప్రార్థనము-15)

క. ద్రాక్షాపాకము నెక్కు-న
దీక్షను గృపజేయు మమ్మ దేవీ

(సీతారామం 8)

కవి యీ రీతిగా అన్నట్లే గ్రంథమంతా ద్రాక్షాపాకంలోనే పడ్డది. కవుల కంద రకూ ఒక్కొక్క అభిరుచి ఉంటుంది. అదే అలవాటయిపోతుంది. ఆ యభిరుచి తమకు తెలియకుండానే పుట్టుకొస్తుంది. పుష్పదంతుడన్నాడు—

'రుచీనాం వైచిత్ర్యాత్ ఋజుకుటిల నానాపథ జుషామ్' అని. 'పుట్టెకొక బుద్ధిః నాలుక కొక రుచి' అనే సామెత ఈ అర్థమే చెబుతుంది. తిక్కన్నగారు తమ అభిరుచిని—'తెలుఁగుబడి విశేషణంబు తేటపడంగా' అనిన్నీ—

'జాత్యము గామి నొప్పయిన సంస్కృత మెయ్యెడఁ జొన్ప'

అనిన్నీ, — .....అలఁతి యలఁతి తునియలఁగా

హల సంధించిన విధంబు నతుకఁగ వలయున్

అనిన్నీ వెలిబుచ్చారు నన్నయ్యగారు.....

'పేచోషాదిక శబ్దాన్ ప్రవ్యాహరం తు శబ్దశాస్త్రజ్ఞాః
ఇహ తు ప్రవ్యాహార్యం సంకేతిత సుప్రసిద్ధమేవ పదమ్'

అని శాసించారు. (ఇది అభిరుచి కాదు) తిక్కన్నగారి అభిరుచి తెలుగు భాషకు సమ్మసరి. అయితే క్రోధానికీ వీరానికీ ఈ పంచదార పలుకులూ ఈ దూది పింజలూ ఈ ఇతలీ సంగీతాలూ సంగాతం అవుతాయా? "నైకమోజః ప్రసాదో వా రసభావ విదః కవేఃఁ"— రసభావా లెరిగిన కవికి ఒకేఒక ఓజోగుణంగాని, ఒకేఒక ప్రసాద గుణంకాని పనికిరాదు అని మాఘుడంటాడు. అచ్చతెలుగు కబ్బాలు వ్రాసిన తెలగన్న తిమ్మన్నా ప్రభృతులలో ఈ విచారణ చొరబడిన చందం కానరాదు. తిక్కన్నగారు వ్రాసింది అచ్చతెలుగు భారతం కాదుకాబట్టి అవసరమైన చోటులలో ఓజోగుణం కల పద బంధాన్ని 'భీష్మ ద్రోణ కృపాది ధన్వి నికరాభీలంబు' ఇత్యాదిగా వాడుకొన్నారు. శ్రీ శ్రీనాథుని అభిరుచి తిక్కనకు విరుద్ధం—

మ. హర చూడా హరిణాంక వక్రతయుఁగాలాంతస్పురచ్చండికా
పరుషో ద్గాఢ పయోధర ద్వయతటీ పర్యంత కాఠిన్యమున్
సరసత్వంబును సంభవించె ననఁగా సత్కావ్యముల్ దిక్కులన్
జిరకాలంబు నటించుచుండుఁ గవిరాజీ గేహరంగంబులన్.

అని భీమఖండంలో చెప్పుకొన్నాడు. వీరు మూవురూ చెప్పినటులే చేశారు. తిక్కన్నగారు గాఢబంధం ఉండవలసిన చోట్లగూడా కొన్నిపట్ల కప్పురపు పలుకల తనే నెట్టుకొని వెళ్ళారు. నాచన సోమన్న శ్రీనాథుడు మొదలయినవారుగూడా మెత్తటి శయ్య పరచవలసిన చోట చంద్రకాంత శిలలు పఱచుకుంటూ పరుగులెత్తారు. పోతన్నగారు—

క. కొందఱకుఁ దెనుగు గుణమగుఁ
గొందఱకును సంస్కృతంబు ; గుణమగు రెండుం
గొందఱకు గుణములగు నే
నందఱ మెప్పింతు ; గృతుల నయ్యయి యెడలన్

అని చెప్పి అందఱనూ మెప్పించారు. కొందఱకు భక్తి అంటేనూ, గ్రాంధిక భాష అంటేను రుచిగా ఉండదు. అట్టివారు యీ కాలానికి యివి 'నన్నయ' అని అంటారు. నేనూ ఒప్పుకుంటాను. ఏమంటారా? అందఱు మెప్పింప (పోతన్నగారి మాటకాదు) బ్రహ్మకైనను వశమే!

అభిరుచి అనేది జన్మాంతర సంస్కారం ఐయుండాలి. అది కవితా ప్రారంభ దశలో కవిని తన కనుకూలమైనవారి సంపర్కంలోకి తీసుకోపోయి పరిపక్వం చేస్తుంది. కాబట్టి 'నీవు సమాసాలు ఊరకే దొర్లిస్తావేం, డబ్బా వాయిస్తావే?' అని అంటే అది భేరి జోకొట్టినట్లే. కవిత్వం గూడా సంసారం లాటిదే. అదోరకపు సంసారం.

ఆలంకారికులు అగూఢ వ్యంగ్యంగా ప్రసాదగుణంతో చెప్పగలిగిన వాడే మంచి కవి అని అంటారు గాని నన్నెచోడుణ్ణి ఏమనాలి? శ్రీనాథుణ్ణి ఏమనాలి? సోముణ్ణి ఏమనాలి? రాయలను ఏమనాలి? గొప్పవాండ్లే అనక మానరు గాని జుట్టు కూడా లేని వారికేశం అనీ, గూఢవ్యంగ్యం అనీ అంటారు. అన్నా సహృదయులు ఆ ముప్పేట తెంకాయలలోని చిక్కని తియ్యనీటిని రుచి చూడక మానరు. సహృదయులకే కవితాస్వాదం. కాని మూక ఉమ్మడిగా స్వాదావస్థ రప్పించడం ఏ కొలది మందికో చేతనవుతుంది. కాని దానికి ఆమోదం సార్వజనికంగా నూటికి నూటొక్కటో రావు సంకుసాల నరసింహకవి చెప్పినట్లు—

'లోకుల రసనలె యాకలుగా'

అనేది ఏ కొన్ని చాటువులకో ఏకొన్ని రసోత్తరపు పద్యాలకో ఏ చమత్కారాలకో కాని అన్నిటికీ కాదు. పుష్పదంతుడు—

'నృణా మేకో గమ్యస్త్వ మసి పయసా మర్ణవ ఇవ'

'నీరు అనేదాని కంతకూ సముద్రం'వలె నరులందరకూ 'నీవొకడవే ప్రాప్యుడవు' అని అన్నటులు సులభకవనమే కానీండి కఠిన కవనమే కానీండి వీటన్నిటికీ నారాయణునకు మరో పేరయిన రసమే గమ్యం. ఈ రీతిగా కవులందరూ రసోపాసకులే కాని ఎవరి అభిరుచి వారిది. శ్రీ గోవిందాచార్యులవారు 'ఉత్తర రామం' చెప్పి నిలద్రొక్కుకున్నాక పాదుకలో కవితా సంసారం పెంచుకొన్నారు. వారి అభిరుచి యిది—

ఉ. అన్నది కన్నదే అటుగ నౌచితితో రసభావయుక్తమౌ
తిన్నని శయ్యతో, బలుకు తీరు నెఱుంగమిచే సమాధి సం
పన్నుడు కావిరా, డుపమవంటి యలంకృతులన్ బిగించు, కా
దన్న సమాస జాలముల దాగు గదా కవితాప్రకారణన్

(పాదుక-147)

ప్రతి పదార్థం పొసగించి యీ పద్య పరమార్థం చెప్పడానికి కొంచెం పిండి ఉండాలి. అదిలేని వారు– ఏకాగ్రత కలవాడు ఏది అంటే అది రసభావయుక్తంగా తిన్నని శయ్యతో బొచితితో ఉంటుందనిన్నీ ఆ యేకాగ్రత లేనివాడు కావ్యాన్ని కేవలాలంకార ప్రాయంగానో శుష్క– సమాస శరీరంగానో చేస్తాడు అని తాత్పర్యం చెప్పుతారు. కేవల అలంకారాలూ సమాసాలూ లేక; రస భావ ధ్వని కవిత్వమందు వీరికి అభిరుచి అన్నమాట.

ర స ము

తే భక్తిరసము పునాదిగా బలపజేసి
కరుణరస కావ్యసౌధంబు గట్టువాడ
జానకీ రామ లక్ష్మణుల్ దీనియందు
కాపురముఁ జేయుచుండ్రు స్వకర్మఁ జిక్కి–

అని ఉత్తర రామచరిత మందున్నూ—

తే. కరుణ రసవర్తి యీ మహాకావ్యమూర్తి
భవ జలధి దాటు గతిఁ జూప భక్తతతికి
భక్తిరసము పునాదిగా బాదుకొలిపి
కట్టెదఁ బ్రపత్తిసౌధ మీ కావ్యమందు.
తే. 'భక్తిరసము ప్రధానమౌ ఫణితి యిద్ది'

సీతారామ మందున్నూ.

తే. భక్తిరసము పునాదిగా బాదుకొలిపి
కట్టెదఁ బ్రపత్తిసౌధ మీ కావ్యమందు

అని పాదుకా పట్టాభిషేకంలోనూ ఉన్నది.

'భక్తి అనేది రస మవుతుందా?' అని ప్రశ్న. సంకీర్తనకాలంలోనూ భాగవతాది శ్రవణ సమయంలో కొందరకు హర్షం కలుగుతుంది, గగురుపాటు కలుగుతుంది, కన్నీరు కురుస్తుంది, రాపాటు పుడుతుంది. శ్రీ చైతన్యప్రభువు శ్రీ రామకృష్ణులు మొదలయినవారు నామం వినంగానే మైమరచి సమాధి పొందేవారు. 'రోజూ ఏడు సార్లు చచ్చి యేడుసార్లు పుట్టేవాడ'ని పేరేవుంది పరమహంసకు. ఇట్టి స్థితిలో భక్తి రసం కాదు అని ఎట్లా అనగలం? ఇదేమిటి? కబ్బాలలో భక్తి రసం అవుతుందా అనగా కావ్యాలలో కవి వర్ణించిన భక్తి సహృదయుల మనసులలో పడి రసావస్థకు వస్తుందా? ఈ ప్రశ్నకు ఇది సమాధానమా? సాధనచే చైతన్యాదుల మనస్సు చలు

క్కుస తన్మయమై సమాధికి పోగలదుగాని సహృదయులు బ్రహ్మానందసోదరమయిన రసానందం పొందుతారా ?

ఆ! పొందుతారు.

పండితరాయలు

భగవదనురాగరూపమైన భక్తే భక్తిరసానికి స్థాయి. భగవానుడే ఆలంబన విభావం, పులకాదు లనుభావాలు, హర్షాదులు సంచారి భావాలు. ఈలాగా రసానికి ఉండవలసిన సరంజామా యావత్తూ ఉంది. కాబట్టి భక్తిని రసం అని అనవచ్చుగాని భరత ముని మిగులు రసాలను కంతోక్తిగా చెప్పినటులు భక్తివత్సలాలను చెప్పలేదు. పోనీ మన మెందుకు చెప్పరాదు ? పాతదారికి కంపకొట్టి కొత్త పుంత వెయ్యాలి కాబట్టి రసేతరమయిన మరో పేరు పెట్టుకుందాం భక్తికి వాత్సల్యానికీ. పేరులో ఏముంది? 'పేరుకే పేచి' అని పండితరాయలన్నారు.

లోకంలో మహాభక్తు లెందతో ఉన్నారు. రామాయణంలోనే హనుమ ఎవడు? తమ సంతుమీద జీవుల కన్నిటికీ ఎంతోప్రేమ. రామాయణంలోనే చూచాం. దశరథుడు ప్రాణాలెందుకు విడిచాడు ? మొన్న మొన్న మన యీ తెలుగునాడులో తెలింగానాలో గోపన్నగా రెందుకేడేండ్లు చెరలో ఉన్నారు ? దీనివల్ల 'పరాభక్తి' అనేది ఒకటి ఉన్నదనిన్నీ చక్కగా వికసింపజేయగలిగితే రసమవుతుందనిన్నీ అనుకొని కూడా పాతపుంతంతా కంతలు పడిపోతుందని పండిత రాయాదులు భరతముని యెడ భక్తితో వినయం అవలంబించారు.

మధుసూదన సరస్వతి

వీరిమాట ఇట్లా ఉండనిద్దాం. బ్రహ్మానంద సరస్వతిచే—

'మధుసూదన సరస్వత్యాఃపారంవేత్తి సరస్వతీ' అని కొనియాడబడిన అద్వైతాచార్యుడు మధుసూదన సరస్వతి పదహారణాల అద్వైతి. తిరుగవేస్తే మళ్ళా పదహారణాల భక్తుడు. ఆయన రచించిన గ్రంథాలలో భక్తిరసాయనం అనేది ఒకటి. ఆ గ్రంథం-'లోకంలో మెత్తని మనసులూ ఉన్నవి మరి నిబ్బరమయిన గుండెలూ ఉన్నై. ఈ రెంటిలో రెండోరకానికి నిర్వేదమున్నూ మొదటి రకానికి భక్తిన్నీ స్వభావం:...భక్తి అంటే సర్వేశ్వరుని ఆకారంపొందే చిత్తవృత్తి. విషయాలనుండి విముఖులైన మహానుభావులు ఉంటారు. సంకీర్తనము భగవత్కథాశ్రవణము భజనము మొదలగువానివల్ల వారి మనోవృత్తి ద్రవించి భగవదాకారం చేకొంటుంది. అట్టి ఆ మనసులో విభావాది భావసంయోగంవల్ల రసం నిష్పన్నమవుతుంది.'

భక్తిరసం

భక్తిరసానికి భగవంతుడు ఆలంబనం. తులసి చందనాదులు ఉద్దీపనాలు. కనుల మూత, లోజూపు, బయలుచూపు, నిందుచూపు మొదలైనవి అనుభవాలు. నిర్వేదాదులు సంచారులు. వీనిచేత భగవదాకారం వ్యక్తమవుతుంది. రసమని చెప్పబడే స్థాయి భావం అదే. అది పరమానంద సాక్షాత్కారాత్మకం. మరి భక్తియోగమన్నా ఇదే.

బింబాన్నే ప్రతిబింబం అని అంటారు—ఉపాధిలో పడితే, 'పరమానంద స్వరూపుడైన భగవానుడు మనస్సులో ప్రతిబింబించి స్థాయిభావత్వం పొంది రసత్వం ఆపాదిస్తాడు కాబట్టి భక్తిరసం పరమానందరూపం' అని అంటే ఎవరున్నూ కంయ్ కంయ్ మని అనరు. అయితే ఒకటి—'ఆలంబనమయిన భగవత్ ప్రతిబింబమూ స్థాయి యైన భగవదాకారక చిత్తవృత్తీ ఈ రెండూ ఒక్కటంటే ఒక్కటేనే. మిగతారసాలు వేనిలోనూ ఇలా ఉండవే అని ఎవరయినా కయ్యానికి కాలు దువ్వవచ్చు. మంచిదే. జీవునికీ ఈశ్వరునికీ వ్యవహారంలో భేదం వుంది. ఆలాగే బింబానికి ప్రతిబింబానికీ వ్యవహారంలో భేదం ఉంటుంది. కాబట్టి మనకు నెయ్యంతోనే కాని కయ్యంతో పని లేదు. ఈ రీతిగా భక్తిరసం ఎంతో మహనీయమైనది. దీనిముందు మిగతా రసాలన్నీ దివిటీముందటి దీపాలు' అని చెపుతుంది. తరచిచూస్తే యీ రెండు మతాలకూ పెద్ద తేడా లేదనే తేలుతుంది. సరే శక్తిగల కవి భక్తిని రసం చేయగలడు. ఆచార్యుల వారు భక్తిరసం పునాదిగా కరుణరసపు కావ్యం చేస్తానని ఉత్తరరామంలో అన్నారు. అభినవగుప్తులు— 'రామాయణే హి ఉపరచయితా' అని రామాయణం కరుణరస ప్రధానం అని అన్నాడు.

'సీతాత్యంత వియోగ పర్యంత మేవ' (వాల్మీకి రామాయణ రచన అని గ్రహించేది) అని వాల్మీకి రామాయణం కరుణరస ప్రధానం అని అన్నాడు. కరుణరస ప్రధానమైన యీ కావ్యానికి అంతర్భాగమైన సీతారామంలో 'భక్తిరసం పునాదిచేసి ప్రపత్తి అనే మేడ కటతాను; భక్తులు భవజలధి దాటడానికి' అని ఆచార్యులుగారు అన్నారు. పూర్వం అశ్వఘోషుడుకూడా సౌందరనందం చివర—

అశ్వఘోషుడు:

ఇత్యేషా వ్యుపశాంతియే నరతయే మోక్షార్థ గర్భాకృతిః
శ్రోతృణాం గ్రహణార్థ మన్యమనసాం కావ్యోపచారాత్ కృతా
యన్మోక్షాత్ కృతమన్య దత్ర హిమయా తత్ కావ్యధర్మాత్ కృతమ్
పాతుం తిక్త మివౌషధం మధుయుతం హృద్యం కథం స్యా దితి.

'బెల్లంలో చేదుమందు పొదిగి పెట్టినట్లు ఈ కావ్యంలో మోక్షార్థం పొదిగాను' అని అన్నాడు. అయితే యీ కావ్య కథేకాక ఇందులో పొదగబడిన భక్తిగూడా మధురాతిమధురం— పోనీండి, ఆ మాధుర్యం సహృదయులైన ముసలివాళ్లకూ ముక్కాళ్లకే అని అందాం. దేనికి తగినవాళ్లు దానికుంటారు. అయితే ఈ కవి — 'కట్టుదు(బ్రపత్తి సౌధ మీ కావ్యమందు' అని అంటాడే — అది స్థాయిభావ మవుతుందా ? పరమానంద సాక్షాత్కారక మవుతుందా ? అని ప్రశ్నిస్తారేమో. అన్నమయ్య ఇట్లా అంటాడు—

అలౌకికానందం :

'పట్టినదెల్లా పరమానందమే
గట్టిగా శరణాగతునికిని'. (VIII - 137)

'శరణు జొచ్చినవానికి సర్వేశుడు ఆత్మభూతు డౌతాడ'ని (భాగవతం 11-29, 4) చెప్పింది. అయితే 'దాసోహమని' కూచున్నంతమాత్రాన ఆనందం కలుగుతుందిటండీ ?

ఈ మూడక్షరాలన్నర పలికినంతమాత్రాన కలుగదు. ఈ మూడక్షరాలన్నర తమంత తోచాలి. అట్లా తోచడానికి వెనుకముందు 'సాధన' ఉండాలి. ఏమిటా సాధన ?

"భక్తుల సేవా, భక్తుల దయకు పాత్ర మవటమూ, భగవంతుని గుణ కర్మల యెడల శ్రద్ధా, భగవద్ గుణశ్రవణంతోగాని కీర్తన- స్మరణ- పాదసేవన- అర్చన - వందన - దాస్య - సఖ్య - ఆత్మసమర్పణాలతోగాని భక్తి మొలకెత్తుతుంది. పిదప స్వరూపాధిగమమూ, ప్రేమవృద్ధి - పరానంద స్ఫురణమూ - కలుగుతుంది. అటు పిదప భగవద్ధర్మ నిష్ఠ - గుణాభివర్ధనము - ప్రేమ పరాకాష్ఠా - ఏర్పడుతుంది. ఇది: "భక్తియోగం."

శ్రీమద్రామాయణ కావ్యాదులలోని భగనత్ స్వరూప స్వభావాదులను చదవడం వల్లగాని, వినడంవల్లగాని చిత్తం ద్రవిస్తుంది. అట్టి చిత్తవృత్తి విభావాది సంయోగం వల్ల భక్తిరసాన్ని ప్రతీతియోగ్యంగా చేస్తుంది. అది దేశ- కాల- ఉపాధులకు - అతీతమైన అలౌకికానందం.

ప్రతిభ - వ్యుత్పత్తి

కవితాప్రవాహానికి ప్రతిభావ్యుత్పత్తులు రెండూ రెండొద్లు. వ్యుత్పత్తి అంతగా లేకున్నా లేబరం లేదుగాని ప్రతిభలేకుంచే పాడె. వ్యుత్పత్తి గంధంలేని, వేమన్నను కవిగా జేసింది ప్రతిభే. శ్రీ గోవిందాచార్యులవారి కవితలో రెండూ కనిపిస్తవి. ఆ రెంటిలో అత్యావశ్యమయిన ప్రతిభ గ్రంథమంతటా కనిపిస్తుంది. సీతారామంలో లీలా కృపాశ్వాసము, శరణాగతాశ్వాసము; పాదుకలో, మాయా, సత్య, భక్త, ప్రపన్నాశ్వా

సాలు వ్యుత్పత్తి సంగతాలయినా, ఎక్కువగా ప్రతిభచే ఉన్మీలితాలే. ఈ ప్రతిభ భక్తి జ్ఞాన మంత్ర ఉపాసనా వాసితమేకాక భావనోద్దీపితం.

ఉ. ఎందఱు రాములో యిక మఱెందఱు సీతలో యీ వధూవరుల్
వందలుగాఁగఁ దోఁచెడిని బ్రక్కను ముందును వెన్కనెల్ల చో
నిందఱలోన నెవ్వరొకొ యెంచ వధూవరులంచు సభ్యు లా
నందముతోడఁ గాంత్రు రఘునందను జానకి చెంత దిగ్భ్రమన్.

× × × ×

శా. నా చెంతం గలవాఁడు రాముఁ డనుచున్ నాచెంత నాచెంత నే
దోఁచెన్, రాముఁ డిదేయటంచు జనమెంతో ప్రేమ నేకాగ్రతన్
జూచున్ సన్నిధి నున్నవానివలెనే చూపట్టు బింబమ్ము దో
బూచుల్ సల్వెడి రామచంద్రుఁ డనఁగా మోదంబు పెంపొందెడిన్."

శ్రీమద్రామాయణంలోని పదపదార్థాలు రెండూగూడా పైపైకి తేటతెల్లముగా వెలికిలా పడుకున్నట్లుగానూ కానుపించుతూ ఉంటై.

"విశ్వంభరేఁ భరత్వం మామ్" ఇత్యాదులెన్నో. మళ్ళా ఇట్టిపట్ల భారతంలో గూడా, దృష్టిలోనికి మరలించిన కొలదీ, పదపదార్థాలు రెండూ వ్యఞ్జనాశక్తి అనే అద్దాన్ని మన హృదయమ్మీది కెత్తి పరమార్థాన్ని గోచరింపజేస్తవి.

వాల్మీకి తాను నేర్చుకోనివిద్య — ఈ రామాయణంలో చెప్పిందే చెప్పటం. చెప్పిందే చెప్పటం; దీంతో విసుగుపుట్టిస్తాడు. అరణ్యాదికాండలలో అవి ప్రక్షిప్తాలేమో : కాదు, ప్రక్షిప్తాలే అని అంటే 24 వేల శ్లోకసంఖ్య తగ్గవచ్చు.

దానివల్లనే అభినవగుప్తాదులు వాల్మీకికి హారతి యెత్తుతారు. 'ఆదికవేః పురా ధ్వనిః శోకః శ్లోకత్వ మాగతః' అని. ఆ వాల్మీకి భాషాభావాది సౌందర్యమూ చమత్కారమూ చిటిపొటి వ్యంగ్యమూ 'నిశ్వాసాంధ ఇవాదర్శః' మరి 'దర్శయన్తి శరన్నద్యాః పులినాని శనైశనైః నవసంగమ సవ్రీడాజ-ఘనానీ వయోషితః' వంటి ఉపమలు గోవిందరామాయణంలో కనబడతవి. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను యాగరక్షకు తీసుకొని వెళ్ళేటప్పటిది యీ దిగువ పద్దెం—

దొరకరాని దేదొ దొరకిన చందాన
అద్ది విడువ రాని దయిన యటులు
తనువు పొంగ మనసు తత్పరమైయుండ
గాధి సుతుడు నడువఁ గడఁగె ముందు (శరణాగ—59)

× × × ×

అవి యలంకారమే కవితాత్మయంచు
ధనువు నుత్ప్రేక్ష జేసి రాముని దలంతు
రితని చారిత్ర మెంతదోయంత దంచు
నచటి కవులెల్ల నబ్బురమంది యండి.

శరణాగతాశ్వాసంలో వివాహఘట్టం ఒకపట్టాన మరచిపోము. గోవింద రామాయణంలో ఘట్టాలన్నీ తంత్ర సంప్రదాయమునో వైష్ణవ సంప్రదాయమునో వెంటబెట్టుకొని స్ఫుటమైనవి.

గీ. ధాత్రిజావక్త్ర మల్లవిధాతృ పదము
శిష్ట వక్షస్థలము సదా శివపదమ్ము
విమల మధ్యము శ్రీ లసద్విష్ణు పదము
నాతి ధమ్మిల్ల మది సుమనః పదమ్ము

ఈ పద్యం వినంగానే 'బ్రహ్మ విష్ణు శివాత్మికాయై నమః' అనేది గుర్తువస్తుంది.

అధర మరుణధరమ్మునై యలరు వధువు
వాణి మధురా పురమ్ము జవ్వని నితంబి
సీమ కాంచీ ప్రదీప్తము, సిరులపేటి
యంగన శరీర మెల్ల శ్రీరంగభూమి.

అరుణాచలంలో ఉండే అబ్బయే మధురలోను కంచిలోను శ్రీరంగంలోనూ ఉండే అమ్మయే. మాయమ్మ సీతమ్మ యని తోపచేస్తూ సౌందర్య పవిత్రతను ఈ పద్యం వెదజల్లుతూంది. మామూలు శరీర సౌందర్య వర్ణనం కంటె ఈ మార్గము ఎంత దివ్యంగా భాసిస్తూందో!

వాల్మీకి రాముని చూపి జనకుని చేత—

'ఇయం సీతా మమ సుతా, సహధర్మ చరీ తవ,
ప్రతీచ్ఛ చైనాం, భద్రంతే, పాణిం గృహ్ణీష్వ పాణినా'

అని అనిపిస్తాడు. 'ఈయమ నా కూతురు సీతమ్మ. నీవు చెప్పినట్లు వినుకుంటుంది. ఈమెను ఏలుకోవలసింది. శుభమస్తు. పాణిగ్రహణం చెయ్యి!' అని సరళార్థం. దీనికి వ్యాఖ్యాతలు వ్యంగ్యార్థాలెన్నో వక్కాణించారు. ఆచార్యులవారు వానిని ఉటంకిస్తూ ఈ ఒక్క శ్లోకాన్నే ఎనిమిది పద్యాలుగా వివరించారు. ఈ పద్యాలు చదువుతుంటే పాఠకులకు విసుకు వచ్చే సమయానికి—'గ్రహియింపుము పాణి పాణిచే' అనే మకుటం మంత్రం వేసినట్లు విసుగు పోగొట్టుతుంది.

చ. ఇది సహధర్మచారిణి త్వదీప్సిత భోగపదార్థ కర్త్రి నీ
హృదయ సమాన నీదు తను వెంచఁగ భద్రము కల్గఁగాత! నీ
విదిత కటాక్ష వీక్షణము వీడక యేలఁగదయ్య సీత యి
య్యాదియ మదీయ పుత్రిక సుమా గ్రహియింపుము పాణిఁ బాటిచే'

ఈ పద్యంలో-'నీదు తనువు' అనేది సౌందర్య లహరిలోని-శరీరం త్వం శంభోః అనేదే.

గౌతముని తపోవనం గుండా దారి తీశాడు విశ్వామిత్రుడు. అప్పుడు రాయిగా పడివున్న అహల్య దొర్లుకుంటూ దొర్లుకుంటూ రాముని పాదములకు శరణాగతి చెప్పిందని వర్ణించిన ఆచార్యులవారు, సంసార జీర్ణారణ్యంలో నల్ల సేనపురాళ్లుగా పడియున్న మన దెందాలను గూడా ఆ రాముని పాదాలముందుకు దొర్లించి ఆ రాళ్ళచే ఏరులను పాద్యంగా సమర్పింపఁ జేయలేదా? ఓ గోవింద కవీ! "నీ రామనామమే నిరుపమ నిద్రయై మనియుంటి" నన్న నీవు జడాన్ని నిద్రించే చైతన్యంగా చూచి, మాచే భక్తిరసముగా అనుభవింప చేయలేదా? చాలు! "జయంతి తే సుకృతినో రస సిద్ధాః కవీశ్వరాః"

ఉ. జానగు మోముతో విపుల సారస నేత్రుఁడు కూన్యదుర్గ మో
ద్యానవనిన్ బదమ్ము లిడె నంతఁ దదంఘ్రిరజమ్ము రేఁగె రా
రా నలినాక్ష మో యఘవిరామ పవిత్ర పదాబ్జరామ యన్
ధ్యానమునన్ శిలాప్రతిమ తారపిలెన్ భువి దొర్లివచ్చుచున్.

ఆ రాతిబొమ్మ యిలా అంటుంది—

సీ. నీ రామనామమే నిర్మలాహారమై బ్రతికితి నిన్నేండ్లు భక్తవరద!
నీ రామనామమే నిరతపానీయమై జీవమ్ముతోనుంటి దేవదేవ!
నీ రామనామమే నిరుపమ నిద్రయై మనియుంటి నేవేళ వనజ నేత్ర
నీ రామనామమే నిఖిలసౌఖ్యమ్మునై కడపితి నిన్నేండ్లు కమలనాభ!

ఇనకులేశ్వర నీరాక కింతదనుక
భక్తనై వేచియుంటి నీ భస్మమందు
ప్రకృతిఁ జిక్కి విరూపనై పరమపురుష
పడసి యుంటిని స్వస్వరూపంబు వివుడె

వైదిక వైష్ణవ సంప్రదాయంలో 'దీర్ఘ శరణాగతే శ్రీమద్రామాయణం'అని అనుకొనబడే మాటను గోవిందాచార్యులవారు చెప్పి చూపించారు. వీరు 'సీతారామం' అని ముద్దుపేరు పెట్టుకొన్న బాలకాండలో దశరథ శరణాగతి, అహల్యా శరణాగతి,

సీతా శరణాగతి, విశ్వామిత్ర శరణాగతి, పరశురామ శరణాగతి ఉన్నవి. ఈ దశ రథాదులందఱదీ భక్తియోగం. సహృదయులు కూడా ఆయా యీ పాత్రలతోపాటే శరణాగతి చేసినవారై పూర్వార్జితం ఉంటే భక్తియోగులు కాగలరు. ఈ మాదిరిగా కావ్యపరమార్థమైన భక్తిరసం (ధర్మం ద్వారా) భక్తిద్వారా వికసించింది. ఉపేయమైన భక్తే రసరూప పరమానందానుభవానికి ఉపాయంగూడా కొతుంది. భక్తిరసాయనం చూచేది.

మనం సీతారాముల కల్యాణం కన్నుల పండువుగానూ ఆనందంగానూ చూచి అక్షింతలు వేసికొంటాం. పిదప శ్రీరాములవారిని యువరాజులుంగారినిగా చూదామని అయోధ్యకు మళ్ళా పెండ్లినడకలు నడచుకొంటూ వస్తాం. మిథిలలో ఆ ప్రకృతి–పురుషుల పెండ్లి యేర్పాటులలో పెద్దయెత్తున జీవితం సాగించిన మనకు అయోధ్యలో గూడా జీవనప్రమాణం ఏ మాత్రమూ తగ్గకపోగా మొగ్గు చూపుతుంది. అయోధ్యా–ఆయోధ్యా ఒక్కసారిగా అమరావతై పోతుంది—'దేవానాం పూ రయోధ్యా.'

అదిగదిగో కోతి : చూడు : ఆ ఏడంతస్తుల మేడమీద : కోతికాదు. మంథర. ఆ మేడ కైకది. ఈ గూని మంథర ఆమె దాసి. మీకు కోతివలె కనిపించింది. ఆదికవి జ్ఞాతి దాసి అని అన్నా డీ మంథరను. ఇంకొకచోట గంధర్వి అని అన్నాడు. ఒక వ్యాఖ్యాత జ్ఞాతులలో ఒకానొక జ్ఞాతికి దాది అని అర్థం చెప్పాడు. ఇంకొకడు అతి జ్ఞానంకల దాది అని అన్నాడు. వీని యన్నింటిని చూస్తే గోవిందులకు ఇలా కనబడ్డది :

"ఎరుక లే దీమెపుట్టుక యిద్ధరిత్రి
ఎక్కడిదొ: యెప్పు డెచ్చోట నెటుగఁ బెరిగె
నెటుల కైకను జేరెనో యెరుకకాదు
కైకతోడ నయోధ్యలో గాలువెట్టె."

పాదుక – మాయాశ్వాసము 21.

పద్మపురాణకర్త యీమె పూర్వజన్మం తిరగేసి చూచి యిలా చెప్పాడు :— "ఈమె పూర్వజన్మంలో ఒకానొక అచ్చర. రావణ వధకోసం దేవత లీమెను భూలోకంలో పుట్టమన్నారు. ఆమె మంథరగా పుట్టి – నేను మీ రాజీవాసంలో దాదిగా ఉంటానని కేకయమహారాజులుంగారి దగ్గరకు వచ్చి కుదురుకుంది. పిమ్మట ఆ మహారాజు కైకను అత్తింటికి పంపుతూ ఈ మంథరను అరణంగా ఇచ్చాడు." ఇంకో కథ గూడా దీని విషయమై పుట్టింది. ఆ కథనే ఆచార్యులుగారు—

క. గంధర్వీరూపము గొని
మంథర దుందుభి యనంగ మారుచు దపమున్

సంధించెన్ హరిపై గసి
బంధించెన్ గద హృది విధి వరమున్ గోరెన్.

అంటూ ఇంకా కొన్ని పద్యాలలో ఈమె చరిత్రకు మొదలూ తుదలూ తీర్చారు.

వీ రంతా ఎందు కిన్ని పాట్లుపడ్డారు? ప్రపంచానికి వరవడిగా ఒజ్జబంతిగా తీర్పు దిద్దవలయువారుగా ఉండవలసిన మహారాజదంపతులు బుద్ధిపూర్వకంగా అధర్మానికి ఒడిగట్టారని కావ్యంలో ఎవితే ఆ మహారాజదంపతులు కావ్యనాయకునకు జననీజనకులుగా ఉండతగరని వారు ఇన్ని పాట్లుపడ్డారు. వీరిని చూచే కావచ్చు, ఇంకో మెట్టెక్కి ఆనందవర్ధనులు ధ్వన్యాలోకంలో—

"విభావ భావానుభావ సంచా ర్యౌచిత్యచారుణః
విధిః కథా శరీరస్య వృత్త స్యోత్ప్రేక్షితస్య చ
ఇతివృత్తవశా యా తాం త్యక్త్వాననుగుణాం స్థితిమ్
ఉత్ప్రేక్ష్యోవ్యంతరాభీష్ట రసోచితకథోన్నయః. —(3 - 10, 11)

"కల్పితకథలోనయినాసరే నిజకథలోనయినా సరే విభావాద్యౌచిత్యం రసానుగుణంగా చూడాలి. అసలు కథలోనే అననుగుణమయినది ఉంటే తొలగించాలి" అని అన్నారు. ప్రబంధదోషహానమూ అనౌచిత్యపరిహారమూ చేయాలంటూ భోజరాజు—

"తత్ర దోషహాన మనౌచిత్యాదిపరిహారేణ యథా
మాయా కైకేయీ దశరథాభ్యాం రామః
ప్రవాసితో న మాతాపితృభ్యా మితి రాజ
శేఖరస్య బాలరామాయణే".

"రాజశేఖరుడు బాలరామాయణంలో ప్రబంధదోషహానంకోసం మాయా కైకేయీ దశరథులను సృష్టించాడు. వారే రాముణ్ణి అడవికి వెళ్ళగొట్టారు కాని అసలు తలిదండ్రులు వెళ్ళగొట్టలేదు" అని శృంగార ప్రకాశికలో అంటాడు.

శ్రీమద్రామాయణంలో వాల్మీకి కైక స్వభావం చాలా దొడ్డదిగా చెప్పాడు. మంథర చెడుతలంపుతో "రామ పట్టాభిషేకం రేపు జరగబోతుం"దని చెప్పింది. కైక తన సంతోషానికి చిహ్నంగా మంథరకు పసదనాలిస్తుంది. పిదప మంథర దుర్బోధకు లొనై పోతుంది. ఇంతమాత్రం చాలుననే ఆదికవి తలపు.

"ఇది నాటకం కాదు కాబట్టి వాల్మీకి మార్చలేదు" అని ఎవరయినా అంటే అనవచ్చు. అది వేరేసంగతి. మంథర మాటలకు మారిపోయిన కైక మాయాకైక గాక నిజ కైకా? వాల్మీకి రాముని అక్కడక్కడ భగవంతునిగా చూపినా ఉపాధినిబట్టి పొసగే

మానవత్వాన్నే వెనువెంటనే సృష్టిస్తాడు. పాఠకుడు మళ్ళా రామున్ని ఆదర్శమానవునిగా గాని, ప్రమాదానికి పాలుకాగల మానవునిగా గాని,(వాల్మీకి ఘట్టాదులలో) అర్థం చేసుకుంటాడు. అనగా వాల్మీకి రామాయణ కావ్యాన్ని భక్తిరస ప్రధానంగాగాని భక్తి రస ప్రధానంగా భాసించే దానివిగా గాని చేయలేదు. రాముడు భగవంతుడని కొన్నిపట్ల రహస్యంగానూ, వ్యంగ్యంగానూ, కొన్నిపట్ల వాచ్యంగానూ చెప్పాడు. చెప్పినా మానవత్వము మనకు కనబడుతూనే ఉంటుంది. అది వాల్మీకి కౌశలం

శ్రీ గోవిందులు శ్రీరాముణ్ణి ఎడాపెడా వాచ్యంగానూ ('పర్యంక విద్యాప్రకాశ మూర్తి' సత్యాశ్వాస - 43), వ్యంగ్యంగానూ ('రమణీయ హేమపర్యంకమందున' సత్యాశ్వాస-42), అద్వైతుల బ్రహ్మముగానూ, విశిష్టాద్వైతుల విష్ణువుగానూ, శాక్తుల పరశక్తిగానూ, వెరసి భగవానునిగా చిత్రించి (బాలకాండను-అయోధ్యాకాండను)-సీతారామమును పాడుకా పట్టాభిషేకమును భక్తిరసప్రధానంగా చేశారు. దీనితో ఈ కావ్యానికి ఒక నవ్యత్వం వచ్చింది. దానినిబట్టి దాని అంగాలకూ ఉపాంగాలకూ గూడా నవ్యత్వం చేకూర్చవలసివచ్చింది. అలా చేకూరింది. ఈ పట్టున గోవిందాచార్లుగారు ఆ గూనిదాన్నే బాగా అలంకరించి గ్రంథం నడుపుకొన్నారు. కైకను కౌసల్యా సుమిత్రలతోపాటు చిత్రకూటం పంపి—

"ద్వి. అనెడి వసిష్ఠుని వెనువెంట గైక
జని రాము నేకాంతమున జూచి పలుకు."

"మన గురుడౌ వసిష్ఠముని ◆ మాన్యుఁడు నేడె వచింప వింటి నీ
జననవిధమ్ము నాదిపురు ◆ షాఃయవివేకముజేసి ని న్నిటుల్
వనమున కంపితిన్ బతిత ◆ పావనఃదుష్టను గ్రూరురాల నన్
గనవొ కృపన్ దయాపరఃయ ◆ కార్యము చేసినదాన బావనై."

"మాయామోహిత చేతనన్ బతితనున్ ◆ మానాథఃనారాయణాఃమాయామానుష రూప మూని జగతిన్ ◆ మాయం బడంద్రోయుదే
నీ యీ మోహజలాబ్ధి నీదుటకు నిన్నే ◆ దిక్కుగా జూతు నీ
మాయం దాటగ నాకు శక్య మొకొఃరా ◆ మాఃయాపదుద్ధారకా!"

"పొందితి బశ్చాత్తాపము
వందన మిదె కొ మ్మనంత పాపిష్ఠను, బ్రో
వందగు, నన్ను క్షమింపుము
మంథర నుడి వింటి జెడితి మాధవఃరామా!"

"అచ్యుతా: జగన్నాథ: యాద్యంతరహిత:
విశ్వమయ: భక్తవత్సల: ప్రేమమూర్తి:
అమల: నారాయణా: సత్కృపార్ద్రహృదయ:
పాహి మాం పాహి పాహి తుభ్యం నమోస్తు"

అని ఆమెచే శరణాగతి చేయించారు. ఇట్లా చేయగా రాము డంటాడు:

* * * *

"అమ్మ మోక్షంబు నీ వెంచ నంద గలవు
సాధు రక్షణకార్యంబె సలిపి తీవు
దుష్టశిక్షణ దీక్షకు దోడ్పడితివి
సర్వ మీగతి హరిసేవ జేసినావు."

"నీ వానరించితే యిటుగ: • నీ వెపుడున్ ననుగూర్మి జూడవో
నీవు కులీనవున్ సతివి • నేనయి కొంటి సరణ్యవాసమున్
దైవవిధంబునన్ బ్భథివి • ధర్మము శ్రేయము నెంచి, యింతకున్
నీవ నిమిత్తమై జగతి • నింద భరించుచునుంటి వమ్మరో !"

* * * *

ఈ రీతిగా కైక శరణాగతి, శ్రీరాముని అభయప్రదానము—వీనితో కైకమ్మ భక్తురాలుగానూ, శ్రీరాముడు దైవముగానూ మనకు కనబడతారు. పాపం : ఇంతా చేసింది ఆ మంథర. ఆమెమాట ఎవరికీ గుర్తులేదు, ఈ ఘట్టంలో. పోనీండి. ఈ పాదుకాపట్టాభిషేకమంతా పాదుకాంతదీక్షతో, భక్తిలో ఎన్ని భేదా లున్నాయో కొలది గొప్ప అన్నిభేదాలతోనూ ప్రస్ఫుటమై భక్తిరసానికి ఉదాహరణంగా ఉన్నది.

రాముడు అడవికి పోయేముందు కౌసల్య అనుమతి తీసుకోవడానికి వెళ్ళి తన నిశ్చయం చెప్పినప్పుడు ఆమె మూర్ఛిల్లి పేదదేరి కన్నీరు కాలువలుకట్టగా కుమారుని చూచి—

'లలిత స్వరూప నా లావణ్యమూర్తి
కులకాంత నీతల్లి మోషించుదాని
వీడుచు వని కేగువాడవా : యిపుడె
వీడను నిన్నేను వీడగాజాల
తమి నుందు నీ సన్నిధానంబునంచె
అమితమౌ ఆనంద మదియె నాకెంచ' —(సత్యాశ్వాస-160)

చ. అనుచు.....నా ర్తిని గుందుచు సారెసారెకున్
గనుచుఁ ఎదేక దృష్టి రఘుకాంతునిఁ గన్నుల నీరు నింపుచున్
వని జనరాదు పుత్ర యను, బ్రాంజలి నుండిన దివ్యమూ ర్తికిన్
విను విను నిన్ను వీడ వెనువెంటఁ జరించెద నీదు సన్నిధిన్. 161

× × × ×

మ. కనుపాపన్ జరియించువాఁడవగుచున్ గంజాక్ష సంశ్లేషమున్
జననం బాదిగఁ గూర్చి కూర్చి త్రుటిలో సాన్నిధ్య విశ్లేషమున్
గను మంచున్ హిత మాడఁజూచెదవొ : లోకం బెట్లు హర్షించు నీ
పని నిన్నేగతి వీడుదాన వెత సంభాషింతువే మాతకున్. 164

× × × ×

తే. .....అతుల రూపు
కొఁగలించుచు మూర్కొని కొఁగలించి
ఆత్మను నివేదన మొనర్చి యమిత తృప్తి
సేసలను జల్లి చందనసేవఁ జేసి
మంగళంబగుఁగాత సన్మంగళ మను. 249

× × × ×

తే. సకల మంగళ రూపంబు స్వాంత మందు
పాదుకొన నిల్పెఁ గౌసల్య భాగ్యమేమొ
పుత్రు తనువున గంధంబు పూసి పూసి
అంబ యంతఁ బ్రదక్షిణ మాచరించు. 253

తే. రాము జయరాము శుభరాము లలితరాము
మరలుమీ వేగ నిటకు నీ మాతఁదలఁచి
జన్మ ధర్మమ్ము నెఱవేర్పఁ జనుము వనికి
ననుచు నక్షతలను జల్లె నతని తలను. 254

తే. రాము విడనాడఁజాల దా రామమాత
మర్కట కిశోరవిధమున మాత యొప్పు
సంతతిని నోటఁబట్టు మార్జాలగతిని
తల్లి విడనాడి చనలేఁడు దాశరథియు. 260

ఈ పద్యాలలో తల్లీకొడుకు లొకవిధంగా తల్లీకొడుకులుగానూ ఇంకో విధంగా భక్తురాలు భగవంతుఁడుగాను కనఁబడతారు. తల్లి అనే ఉపాధిలోనుండి ఒక భక్తురాలిన్నూ, కొడుకు అనే ఉపాధిలోనుండి భగవంతుడున్నూ పయికి నెట్టుకొనివస్తారు.

ఇచట – "తదేకదృష్టి రఘుకాంతుని" చూడటమూ, కన్నుల నీరు నింపడమూ, "నీ వెనువెంట వత్తును", "కనుపాపం జరియించువాఁడ వ"ని అనటమూ, కౌఁగలించ డమూ, మూర్కొనడమూ, వాత్సల్యానికీ భక్తికీ సాధారణమైన అనుభావాలు, 'ఆత్మను నివేదించడమూ సేనల చల్లడమూ చందనసేవ చేయడమూ సకల కల్యాణగుణ స్వరూ పాన్ని హృదయంలో పాదుకొలపడమూ ప్రదక్షిణం చేయడమూ, ఇవి భక్తికి అను భావాలు (రామాయణ వ్యాఖ్యాతలు ఈ ప్రదక్షిణం పుత్రస్వస్తికరం అని అన్నారు) ఈ రీతిగా కౌసల్యలో వత్సల రస మిశ్రమయిన భక్తిరసము గోచరిస్తూంది. ఈలాగే సీతలో సుంత మధురము కొంత ప్రేయమూ కలిసిన భక్తియున్నూ లక్ష్మణునిలో, గుహునిలో, ప్రేయోరసమిశ్రమైన భక్తియున్నూ, దశరథునిలో వత్సలమిశ్రమయిన భక్తియున్నూ, (సర్వత్ర స్వశబ్దవాచ్యమయినా) చక్కగా కనిపిస్తవి వీరి కందర కున్నూ మకుటంగా భరతుని భక్తి చెప్పుకోదగినది, ఉదాహరింపనూ దగినది.

భరద్వాజ విందు అనేమాట లోకంలో విశ్రుతం. అది ఎందుకు జరిగింది? భరతుని భక్తి తెలిసికోవడానికి: భరద్వాజుని యోగమహిమచే మేడలు మిద్దెలు వీర్ప డినవి. దివ్యములైన శబ్ద స్పర్శ రూప రసగంధాలు ఆవిర్భవించినవి. కర్మేంద్రియ ములను తనియజేసే విషయాలన్నీ వీర్పడినవి. సేనాంగములన్నీ 'ఖాదత మోదతలు' సోడుముట్టగా సుఖం అనుభవిస్తున్నవి. అట్టి సమయంలో—

తే. సచివ పరివేష్ఠితుండు దాశరథి యంత
మౌని కోరుట గనఁదోయె మహితరీతిఁ
జూచుచున్నంత కనుకట్టు చొప్పు దోఁప
తమకుఁ దాఁ బుట్టినట్టి సౌధముల సొగసు. 188

ఉ అందొక సౌధరాజము మ ♦ హారమణీయము సౌఖ్యదాయి, యా
నందమయమ్ము, దివ్యశయ ♦ నమ్ముల నాసన భోజనాదులన్
బొందగు దాని రాజు కొలు ♦ వుండగ నొప్పు సభాగృహంబుతో
నందము చిందుదానిఁ గని ♦ యందునఁ జొచ్చెఁ బురోహితాళితోన్. 189

ఉ. భాసుర సౌధమందున స ♦ భాసదనంబునుఁ జొచ్చి ఛత్రసిం
హాసన చామరద్వయము ♦ నాతఁడు గన్గొని మంత్రియుక్తుఁడై
యాసన మొంటనుండె సచి ♦ వాళి సమేతము గాఁగ గాని సిం
హాసన మెక్కలేదు హృద ♦ యంబున నిల్పుచు రామచంద్రునిన్. 190

తే. రాచకేవి దనర ♦ రాజ్యాధికారులు
చేరి రెల్ల, సభను ♦ శీఘ్రగతిని

రాజొకండె లేడు ; రత్న పీఠంబున
విండు వేడ్క-లన్ని ; వెలయుచుండె. 191

తే. భరతుఁ డుపవిష్టుఁడై యుండ ; వరలఁ జేసె
రత్న సింహాసనము, మౌని ; రాజు, కాని
సచివులు పురోహితాశియు ; సైన్య పతియు
భరతుఁడును నొక్క-వరుసనే ; వరలినారు. 192

తే. మౌని యంతట రావించె ; మహిత గాయ
కులను నారద తుంబుర ; గోపవరుల
రాల గరగించు గానన ; రహిఁ జెలంగు
నృత్యముల మన్ను మిన్నును ; నేకమయ్యె, 193

చ. భరతుఁడొ విందు నందుఁగల ; భక్ష్యము లంటడు, గాన నృత్య సం
భరిత వినోదముల్ గనఁడు ; ప్రాంజలి రాముఁ దలంచి ఛత్రచా
మర మహితాసనంబులకు ; మాన్యతఁ జూపి, ప్రదక్షిణించి, చా
మరమును బూని కేల, నృప ; మంత్రులతో నుపవిష్టుఁడై సభన్. 194

తే. "దాస భూతోస్మి" యనుచు లోఁ ; దలఁచువాఁడు
రామ కింకరుగతి చామ ; రంబుఁ బూని
రాఘవుఁడు పెద్ద గద్దియ ; రాజిలు నటు
లాత్మ భావించి కైంకర్య ; మంతఁ బూనె. 195

—(ప్రపన్నాశ్వాసము).

ఈ పద్యాలలో భరతుని నిగ్గు మనకు ప్రత్యక్షమయింది. మహాభారతంలో అష్టావక్రుని బ్రహ్మచర్య ఋజుత్వం ఈ చందంగానే పరిస్ఫుటమవుతుంది. అనుశాసనికపర్వం చూచేది.

ఇటు తరువాత భరతుని ప్రేయోరసం వడబోతలోపడి శుద్ధభక్తిరసంగా మారుతుంది.

తే. ఇదిగొ రాజ్యంబు గైకొను మినకులేంద్ర ;
లోకముల నెల్లఁ బాలించు నీకు లెక్క-
యొక్కొ కోసలఁ బాలింపఁ దిక్కు నీవె
గావె యని ప్రణమిల్లెఁ గైకమ్మనుతుఁడు. 515

తే. రాము పాదము లంట శిరంబు మోపి
పలు విధంబులఁ బ్రార్థించె భరతుఁ డంత

రాఘవుని పాదయుగ్మంబె రక్ష యనెడి
రీతి నన్యాశ్రయములేని రీతి గాఁగ 516

భరతుఁడు ఇలా చేసినా ఆ రామయ్య అంటాడు— 'చంద్రుడు చలువ విడిచినా, మంచుకొండ, మంచువిడిచినా సముద్రం చెలియలికట్ట దాటినా నేను నాతండ్రి ముందు చేసిన ప్రతిజ్ఞను దాటేదిలేదు' అని.

ఈమాటే భక్తుడైన భరతునకు గుచ్చుకొని సాధన రహస్యం తెలుపుతుంది :

తే. అన్న తుదిమాట వినుచుఁ బ్రపన్నుఁడౌచు
భరతుఁడు స్వయంకృషిని వీడి పారతంత్ర్య
మూని గురు వసిష్ఠునివై పు బూని దృష్టి
నాత్మఁ దలపోయసాగె..... 522

× × × ×

ఉ. పౌరులు కోరినన్ వినఁడు భక్తుని యాచనఁ బాటిసేయఁ డే
తీరున సుప్రపన్నుఁడగు ? తెల్వి సమస్తము జూపి ధర్మపుం
బో రొనరించితిన్ గృహము ముంగల బండితి, మువ్వురమ్ములన్
గోరికికాని యొప్పుకొనకుండె నటం చెద నెంచుచున్ ధృతిన్. 524

మ. కనుచున్ రాఘవునిన్, సఖున్, ప్రియుని భక్తత్రాణ దీక్షాపరున్
తన సర్వస్వము రాఘవుం డతని పాదద్వంద్వ మొండే, యుపా
యనమం చాత్మ, ననన్యభక్తి శరణం బంచున్ విశుద్ధాత్ముఁడై
వినతిన్ సల్పి పదంబులన్, విమలుఁడై పృథ్వీశు నర్చించెడిన్. 525

మ. వరదా దివ్యసువర్ణపాదుకలపైఁ బాదంబులన్ మోపుమీ
భరియించున్ ధర నీకు మాఱుగను భూపా ! పార్థివవ్యంజనం
బరయం దాల్చిన నీదు పాదుకలె నిత్యానందముం జెందుచున్
శరసా దాల్చెద వాని యాజ్ఞ లవి, శాసింపన్ ననున్ రాజ్యమున్. 526

తే. వరద ! నే నల్పుఁడను నిన్ను శరణ మంటి
పాదపద్మమ్ము లంటి నీ పాదయుగళిఁ
గోరుచుంటి నౌదలఁ దాల్పఁ గోరుచుంటి
అన్యథా శరణం నాస్తి యంటి రామ ! 527

ఇహ పర సాధకంగా భరతుడు పాదుకాదీక్ష వహించి అయోధ్యలో అందర మనస్సులలోనూ ఆత్మారాముడైయున్న రామున్ణి పదునాలుగేండ్ల తరువాత అభినవంగా

చూడగలుగుతాడు : ఈ రీతిగా భక్తిరస భరితమై, యీ పాదుకా పట్టాభిషేకం చదువరులను బ్రహ్మానంద భరితులను జేయగలదు.

అయితే ఒక విశేషం ఉన్నది ఆలంబనమయిన భగవంతుడు సిద్ధుడయియే శ్రీరామరూపంలో అయోధ్యలో అందర ఎదెదుటా ఉంటాడు. ప్రహ్లాదుడు మొదలగు భక్తులు కఠోరమైన సాధన చేసి చూడగలిగారు. ఇటీవలి చైతన్యుడూ రామకృష్ణుడూ కన్నప్పా గోపన్నా మొదలయిన వారెందరెందరో కనిపింపని భగవంతుణ్ణి పలువిధములుగా భావించి భావించి కనిపింపజేసికొన్నవారే : అట్టివారి చరిత్రలను కవులు కావ్యాలు చేసినప్పుడు విభావాదుల కలయికవల్ల స్థాయ్యుపహితమయిన చిత్తు రసంగా ఔతుంది. అనగా భగవదనురాగం స్థాయి దానిచే ఏకాగ్రమయిన చిత్తే భక్తిరసం అని జగన్నాథుడుగాని మధుసూదన సరస్వతిగాని అంటారు. భక్తుణ్ణి గురించి చెపుతూ గోవిందరామాయణం, ప్రపన్నాశ్వాసంలో—

క. ప్రేమ తన స్థాయిభావము
గా మది భరతుండు... 47

అని అంటుంది. సహృదయులగు చదువరుల కీయానందం గుత్తకాదా ?

ఇక ఇచ్చట శ్రీరామని వివాసముచే కలుగు ఎడబాటు వలననే అటు తల్లులకూ తండ్రికీ అర్ధాంగికీ తమ్ములకూ స్నేహితులకూ ఒకరేమిటి అయోధ్య కయోధ్యకూ వివిధాకారములుగా ఉన్న ప్రేమ ఉవ్వెత్తుగా ఉబికింది. అదే వారి సాధన. మళ్ళా పన్నెండ్లు ఏండ్లవరకూ చేయవలసిన సాధన. ఎదురుగా ఆ భగవంతుడుంటే మాత్ర మేమయింది ?

'భక్త్యా మా మభిజానాతి యావాన్ య శ్చాస్మి తత్త్వతః
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్'

'నా నిండు రూపును ఉండు రూపును భక్తిచేత సరిగ్గా తెలిసికొన్న బ్రహ్మవేత్త బ్రహ్మమే అయిపోతాడు' అని గీత చెపుతుంది

అట్లాగనుక అయితే 'ఆత్మారాములయిన భరద్వాజాది ఋషులు రాముని ఎందులకు సేవించారు?' అని ప్రశ్నిస్తారేమో :

'ఆత్మారామా శ్చ మునయో
నిర్గ్రం థా అప్యురుక్రమే
వహ న్త్య హైతుకీం భక్తి
మిత్థం భూత గుణో హరిః'

'హృదయగ్రంథి మొదలైన గ్రంథులు విడిపోయినా ఆత్మారాములయినా మునులు అకారణంగా భక్తి నవలంబిస్తారట : ఎందుకు : హరి గుణములు అట్టివి' అని భాగవతం చెబుతుంది.

సహృదయులుకూడా శ్రీమద్రామాయణం చదివి కౌసల్యలో కౌసల్యలై దశరథునిలో దశరథులై సీతలో సీతలై భరతునిలో భరతులై, లేక సాధారణీకరణ వ్యాపారంచేత లేక వ్యంజనాశక్తిచేత వ్యష్టి జీవత్వం పోగొట్టుకొని భక్తిరసమనే ఆనందాన్ని అనుభవించగలరు. సంసార ప్రాబల్యం గనుక ఉంటే అదే భక్తియోగానికి దారితీసి చదువరులను తరింప జేస్తుంది.

య శ్చ రామం న పశ్యేత్తు యం చ రామో న పశ్యతి
నిందిత స్స వసే ల్లోకే స్వాత్మాప్యేనం విగర్హతి.

నిగమనం

ఈ గోవింద రామాయణం వేరు వేరు రామాయణ పోకడలలోని బంగారాన్ని పొదుగుకొన్నది. శ్రీమద్రామాయణానికి గల భిన్న భిన్న వ్యాఖ్యలలోని వెన్న కరగించి పెట్టుకున్నది.

కవిలో ప్రతిభా వ్యుత్పత్తులు మరీ ఎక్కువై చానిని కావ్యంలో జోడింపగల మనుకుంటే ఆ కావ్యం దుర్బోధమైపోతుంది. ఇట్టి అవస్థ తెలుగుభాషలోనూ, సంస్కృత భాషలోనూ కొన్ని కావ్యాలకు పట్టింది. వానికి వ్యాఖ్యాత లెందరితోనో పని ఈ గోవింద రామాయణానికి వ్యాఖ్యాతతో కాగలపని లేదు.

ఈ గోవింద రామాయణంలో ఇంతవరకు ఒక వచనమైనా లేదు. నిర్వచనం చేయడం వీరికి అభిమతమై యుండవచ్చు. వీరికి త్యాగయ్యమీదా గోపయ్యమీదా చాలా ఇష్టం; వీరి ఒకటి రెండు వాక్యాలు అక్కడా ఇక్కడా చక్కగా వాడుకున్నారు.

శ్రీ గోవిందాచార్యులుగారు—

ఉ కష్టచయమ్ము శల్యగతిఁ గన్నది నేటికి నీదు సత్కృపా
విష్టత కాంతిఁ గొంతఁ గని వీడను నీ స్మరణమ్ము కావి, నా
యిష్ట మదేమిఁ నీవె రచియింపఁగ జేయుము నీదు గాథ ను
త్కృష్టగతిన్ బ్రహూర్ణముగఁ దుష్టినిబొంద బుధాళి రాఘవా.

ఉ. చదివిన సంస్కృతాంధ్రముల సాహితి సర్వము నిన్ స్మరింపఁగా
హృది, మది, నా కుపాధి సుమ: యింక మజేమియు నా కలమ్ము
వ్రాయదు సుమీ :.....

అని వ్రాసికొన్నారు. ఇక మిగిలిన కాండలనుగూడా ఇతోధిక భక్తిశ్రద్ధలతో రచించి ఆంధ్రభాషకూ, భక్తులకూ ఉపకరిస్తారని దేముణ్ణి ప్రార్థిస్తాను.

గోవింద రామాయణంలో రాముడు మనిషి కాదు. ఆచార్యులుగారు శ్రీరాముని మనిషిగా నిలబెట్టాలని అనుకున్నట్లు కనపడతారు. కాని ఆ రాముడో ఉపాధి ఊడ దీసుకుని ఇచ్చే దేముడై కూచుంటాడు.

ఈ కవి జన్మతః పూర్వం కూడా శ్రీవైష్ణవుడు. ఇప్పుడు రామభక్తుడై రామాయణం చెబుతున్నాడు. రామాయణం దీర్ఘశరణాగతి కదా: ఇంకేం, కవికి శరణాగతేకాక, రామాయణం చెప్పడమనే దీర్ఘశరణాగతే దొరికింది. ఆకించన్యం మొదలైన పంచాంగాలూ, అర్థపంచకమూ మొదలగునవి రామాయణపాత్రలలో అటనటా ఉన్నవి. ఆచార్యులుకూడా పంచసంస్కార సంస్కృతులు. ఈ రీతిగా ప్రపన్ను డీ కవి. ఈ రామాయణంలో రస మేమిటంటే కరుణరసం అనిన్నీ, దానికి భక్తి, వత్సలము మొదలైన రసాలు అంగాలు అనిన్నీ కవే చెప్పాడు.

పూలవలె గుబాళించే మాటలతోనూ, హృదయాన్ని పులకరింపజేసే భావాలతోనూ, మోడును చిగిరింపజేసే భక్తితోనూ, ఇనుపగుండ్లను కరగించే కరుణంతోనూ పరుగెత్తే గోవిందరామాయణం చదివాక పానకం అక్కరలేదు.

(తప్పొప్పుల పట్టిక— viii పేజీ తరువాయి)

పుట	పద్యసంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
183	296	4	నొక	దృఢ
184	302	2	పాదముల	పాదయుగ
204	448	4	కేకయీ	కైకయీ
204	448	4	కేలితమ్ము	వ్యాకులమ్ము
252	91	3	కానకు	కానకు
259	186	3	సంభవ	సంభృత
270	210	3	భీష్టితంబు	భీప్సితంబు
297	375	3	కైకయె	కైకయె
131	482	3 వ పాదము :-	వన మయోధ్య యగును + వన సీమగాఁ దృటి	
		4 వ పాదము :-	మారదో యయోధ్య + మాడు నిజము	

సమీక్షలు:

డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు,

ఎం. ఎ. (ఆనర్స్) పి హెచ్. డి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

పాదుకా పట్టాభిషేకమను నామాంతరముగల శ్రీ గోవింద రామాయణము నందలి అయోధ్యాకాండమును జదివి యానందపరవశుడనైతిని. శ్రీ గోవిందాచార్యుల వారెంత రాజకీయవేత్తలో అంత భక్తిభావధురంధరులు. ప్రపత్తిగా పరిణమించిన యా భక్తి విశేషమే వారి యీ రామాయణ రచనమునకు మూలసూత్రము. ఆసలు శ్రీరామచంద్రుని గుణగణములను సమగ్రముగా బరిశీలించినవా రెవ్వరుకాని వానిచే నాకర్షింపబడకుండ జాలరు. ఆ యాకర్షణమే లోకమున రామాయణ వస్తుకములైన కావ్యము లసంఖ్యాకముగా వెలువడుటకు గారణము. ఈ విషయమునే జయదేవుడు "స్వసూక్తీనాం పాత్రం రఘుతిలక మేకం కలయతాం కవీనాం కో దోషః న చ గుణగణానా మవగుణః" అని చెప్పియున్నాడు. ఈ యాకర్షణమునకు దోడు సహజమైన ప్రపత్తికూడ నుండుచో నింక వేఱుగా జెప్పవలసిన యక్కఱ యుండదు.

దశరథుడు శ్రీరామునిం బట్టాభిషిక్తునిం గావింపనెంచుట మొదలుకొని భరతుడు శ్రీరాముని దర్శించి తత్పాదుకలను దెచ్చువఱకుగల వృత్తాంత మిందు వాల్మీకి రామాయణ కథాక్రమము ననుసరించి వివరింపబడినది. శ్రీమాన్ గోవిందాచార్యుల వారు వాల్మీకి రామాయణమునందలి కథా పరిపాటి ననుసరించినను రస భావ పాత్ర పోషణాదులయెడ స్వాతంత్ర్యము వహించి తమ ప్రత్యేకత నిల్పుకొన్నారు. ఆశ్వాసాంత పద్యములను జదివినచో వారి హృదయ పరిపక్వతయు, ప్రపత్తి పరాకాష్ఠయు బోధపడును.

రామాయణమునకు వైష్ణవ సంప్రదాయమున దీర్ఘశరణాగతి యని పేరు. బాలకాండమున శ్రీమదాచార్యులవారు విశ్వామిత్రాహల్యాదుల ప్రపత్తిని జక్కగా చిత్రించినారు. ఈ కాండమున ప్రధానముగా భరతుని ప్రపత్తి వైభవము ప్రకటింపబడినది. భరతుని భ్రాతృభక్తి, ధర్మరక్తి నిరుపమానము లైనట్టివి. అతని స్వార్థ రాహిత్య మద్వితీయమై యిట్టివారు లోకమున నెక్కడనైన నుందురా యను ననుమానమును గలిగించుచుండును. అతడు పాదుకలతో దిరిగి వెడలినప్పటినుండియు శ్రీరామునే నిరంతర మెదుట గనుచున్నట్లు వర్ణించుచు "మంగళం బో రామ మంగళం బనుచు, మంగళంబో సీత మంగళం బనుచు" ప్రపత్తిసిద్ధుడై కాలముపుచ్చు మొదలి

డెను. పాటకంకు ప్రతినిధియై యాతఁడు కాంచిన రాజ్యము రామరాజ్యమునకు మాఱుటయై ప్రజల నానందాంబుధి నోలనాడించెను రాముఁడు పరతుని గూర్చి కాంచిన కుశల సంప్రశ్నము రామరాజ్యానంతరము ప్రజాశ్రయములను చక్కగా వెల్లడించుచున్నది

భక్తాశ్వాసమున గుహుఁడు, సుమంత్రుఁడు, లక్ష్మణుఁడు చున్నగువారి ప్రపత్తి విశదీకరింపఁ బడినది. వత్సల్యాశ్వాసమున కౌసల్య ప్రపత్తియు నామె గుణగణములను విపులమనోహరముగా వర్ణింపఁబడినవి శ్రీమదాచార్యులవారు రామాయణస్థ పాత్రలను సుస్పష్టరేఖలతోఁ దీర్చి దిద్దుటయందుఁ జూపిన నేర్పు ప్రశంసనీయమైయున్నది. ఆ యా పాత్రల గుణశీల స్వభావములను వారెంత విశదముగాఁ బరిశీలించి మననము చేసినారో యూహించుట కిదియెంతయు నాధారముగా నుండును.

రసపోషణమున శ్రీమదాచార్యులవారి కౌశలము సాటిలేనిది. వారి భావ మావేశపూరితమగుటచే నే రసమునైన వారు సమగ్రముగాఁ బోషించి పరితల సంపూర్ణానుభవమునకుఁ దెచ్చుచుందురు. దశరథ మరణఘట్టము కరుణరసమునకుఁ బట్టుఁ గొమ్మ. చివరి యాశ్వాసములు రాంతరీనమైన భక్తిరసమున కాలవాలములు. అప్రధాన ఘట్టములను సైతము శ్రద్ధతోఁ దీర్చిదిద్దుట వారి కలవాటు. అట్లే అప్రధానపాత్రల చిత్రించుటయందును వారెంతో తత్పరత ప్రదర్శింతురు. అదియే వారి కావ్య మాద్యంత రమణీయమై యొప్పారుటకు హేతువు.

ఇంక శ్రీమదాచార్యుల వారి శైలినిగూర్చి యొక్కమాట చెప్పెదను. వారి వలెనే అది నిరాడంబరము నిర్మలము నైనట్టిది. అనవసర సమాసాదులకును, అపరిచిత పదప్రయోగమునకును ప్రయత్నింపక వారు సరళసుందరములైన పదములతోఁ గావ్యమునంతను నిరవద్యముగా సాగించిరి. "రామం దశరథం విద్ధి" మున్నగు రమ్యములైన శ్లోకములకును, వసిష్ఠాది పదములకును వారిచ్చిన వ్యాఖ్యానములు వారి పాండిత్యమును వేనోళ్లఁ జాటుచున్నవి. ఎండిపుంవాఁ సామాన్యులను వారి రామాయణమును జదివి యానందింతు రనుటకు సందియములేదు. మిగిలిన కాండములను గూడ వారచిరకాలముననే రచించి యాంధ్రభాషాసోష కమూల్యాలంకారములను సమర్పింతురుగాక యని వేఁడుచున్నాను.

హైదరాబాదు
20-4-63

—నిడుదవోలు వేంకటరావు.

శ్రీమాన్ శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తిగారు

గోవింద రామాయణము (అయోధ్యాకాండము) పాదుకా పట్టాభిషేకము

మాతృదేవోభవ - పితృదేవోభవ - ఆచార్యదేవోభవ అని ఉపనిషత్తు చెప్పుచున్నది. ఒకవిధంగా చూస్తే యిది అవతారమూర్తులను ఉద్దేశించి చెప్పబడినదా అని పిస్తుంది. అందును రామావతారమునకు ఇది మిక్కిలి సమన్వితముగా ఉన్నట్లు కనిపిస్తుంది మాత కౌసల్య, ఆ కౌసల్యకు దేవుడు, తరింపజేసినవాడు రాముడు, తండ్రి దశరథుడు. అతనికి దేవుడు, తరింపజేసినవాడు రాముడు ఆచార్యుడు వసిష్ఠుడు. ఆ వసిష్ఠునికి దేవుడు, తరించుటకు కారణభూతుడు రాముడు. అయితే యిక్కడ ఒక చిన్నవిషయం చెప్పవలసి ఉంది. వైష్ణవుల గురుపరంపర "శ్రీశం, లక్ష్మీం, నైర్యనాథం, శఠాం" అని ఈ విధంగా వుంటుంది. కాగా ఆదిగురువు విష్ణువు. ఆయన శిష్యురాలు లక్ష్మి, ఆమె శిష్యుడు విష్వక్సేనుడు, ఆయన శిష్యుడు శఠకోపుడు. ఈ విధముగా గురుపరంపర వుండగా వసిష్ఠుడు శ్రీరామునికి గురువు అని చెప్పుట, అవతారాన్ని అనుసరించియు, లోకసంగ్రహార్థ మనియు అన్వయించుకోవలెను.

ఒకనాడు శ్రీరాముడు ఈ కులములో అవతరించగలడని ఈ కులమునకు పౌరోహిత్యమును అంగీకరించి వసిష్ఠుడు నిరీక్షిస్తూ ఉన్నట్లు చెప్పబడియున్నది. కృష్ణావతారములో కూడ కృష్ణుడు పై ఉపనిషత్తుకు ఉదాహరణభూతుడయ్యే ఉన్నాడు. సాందీపునియొద్ద విద్యాభ్యాస మొనర్చినట్లు చెప్పబడియున్నది. భగవదంశగలవా రందరికిని యిది అన్వయించియున్నది. రామానుజాచార్యులు కూడ ఆచార్యదేవు డైనట్లు వేదాంత దేశికులు పేర్కొన్నారు. "స్వబలా దుద్ధృత యాదవ ప్రకాశః" యాదవ ప్రకాశులు రామానుజుల గురువులు, తన గురువు తరించుటకు రామానుజుల మహిమయే కారణము.

గోవింద రామాయణమున బాలకాండము జ్ఞానకాండ, అయోధ్యాకాండము భక్తికాండ, ఇందు ప్రపత్తికూడ చూపబడినది. కలియుగమున సగుణోపాసనము, భక్తియోగము తరణమునకు సులభమార్గములు వాల్మీకి త్రేతాయుగమున వ్రాసినను కలియుగమునకు ఉపయుక్త మగునట్టి రచన చేశారు. వాల్మీకి రచనను భక్తితత్త్వము తోనే పరిశీలించిన శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులవారు తమ కావ్యమును ఆ మార్గముననే నిర్వహించినారు.

నన్నయ భట్టారకుడు "ధర్మశాస్త్రజ్ఞులు, ధర్మశాస్త్రంబని" ఏ దృష్టితో పరిశీలించినవారికి ఆ రూపమున సాక్షాత్కరించినట్లు మహాభారతమును గురించి పేర్కొ-

నెను. శ్రీమద్రామాయణము కూడ అన్ని విధముల రాణింపగలదియే. రాజశేఖరుడు తన బాలరామాయణము నాటకమును అర్థశాస్త్ర దృష్టితో నిర్మించినాడు

ఆలంకారికులలో సాహిత్యదర్పణకారుడు విశ్వనాథ కవిరాజు "వాక్యం రసాత్మకం కావ్యం" అని పేర్కొన్నారు. అనగా రసము ఆత్మగాగల వాక్యము కావ్యము. రసశబ్దవాచ్యుడు పరమాత్మ. ఋ. "రసోవైసః" ఏ వాక్యములో పరమాత్మ ప్రతిపాద్యుడవుచున్నాడో ఆ వాక్యమే కావ్యము. తత్రాపి ధ్వనికారుడైన ఆనందవర్ధనుడు పేర్కొన్నట్లు రసధ్వనియే కావ్యోత్కర్ష హేతువని స్వీకరించునప్పుడు కూడ రసశబ్దము పరమాత్మపర మనియే సువచనము. "శృంగార ఏవ మధురః పరమాహ్లాదనో రసః" అనే భోజరాజు నిర్వచనము ప్రకారము శృంగారమే రసమని స్వీకరించినప్పుడు కూడ సహృదయులకు విప్రతిపత్తి కలుగదు. శృంగారమునకు అధిష్ఠానదేవత విష్ణువు. "సహస్ర శీర్షా పురుషః" అన్న శ్రుతి ననుసరించి విషు వొకడే పురుషశబ్ద వాచ్యుడు. జీవాత్మలన్నియు స్త్రీలు. ఈ జీవాత్మలకు ఆ పరమాత్మతోగల భావసంబంధము శృంగారముగానే పర్యవసిస్తుంది. నవవిధభక్తులు గలవు అనే పక్షమున కూడ ఘట్టకుటి ప్రభాతన్యాయము చొప్పున భగవత్ప్రాప్తియే పరమార్థము. అలంకారికులు రసము శృంగారము, దీనికన్న ఒక మెట్టు క్రింద నున్నవి భావములు అని పేర్కొని, మిత్రునకు మిత్రునకు మధ్యగల భావబంధము స్నేహమని, తల్లికి బిడ్డకు మధ్యగల భావబంధము వాత్సల్యమని, భగవంతునకు భక్తునకు గల భావబంధమును భక్తి యని వివరించారు. నవవిధభక్తులలో ఇవి కొన్ని విధములు. మనకు ప్రకృతమైన ఈ గోవిందరామాయణమున కవి భక్తియే రసమనే నిశ్చయమునకు వచ్చి ఈ రచనను ఆ దృష్టితోనే నిర్వహించినాడు. ఇందుకు కారణము మూలగ్రంథమనియే విశదీకరించినారు. అచ్చటచ్చట పద్యపాదములవద్ద రామాయణ సర్గ సంఖ్యయు శ్లోక సంఖ్యయు నీయబడినది. తులనాత్మక దృష్టితో పరిశీలించువారికి అవి ఉపకారములు.

సవాలక్ష గ్రంథమును రచించిన వేదవ్యాసుడు విస్తరించి చెప్పుట చెప్పినసంతయు రసవత్తరముగా ఉండునట్లు చేయుట ఎవరికిని శక్యముకాదని పేర్కొన్నాడు. ఈ గోవింద రామాయణమున "రాముడు - గుహునిభక్తి" రసవత్తరఘట్టము. ఇంకను ఇట్టివి అందందు గలవు. ఇందు భోజరాజకృత రామాయణ చంపూచ్ఛాయలుకూడ కన్పట్టును. పండితులకు, పామరులకు సుబోధకముగా నుండవలయుననియే కవి సులభశైలిలో ఈ రచనను నిర్వహించెను. అది యుక్తముకూడ. "కర్తురేవ హి తజ్జాడ్యం శ్రోతాయన్నివ బుధ్యతే" అని పెద్దలు సెలవిచ్చిరి.

ఈ గ్రంథము ముఖ్యముగా ఈ కలియుగమున ముముక్షులగువారికి తరుణోపాయమును తెలుపుటకును, తమ పరిశీలన తమతోనే అస్తమించకుండ లోకోపకారకమగుటకును కవి వ్యయప్రయాసలకోర్చి ఇట్టి యుద్గ్రంథమును వెలయించెను.

—ఆచార్య రఘునాథ చక్రవర్తి,
హైదరాబాదు.

* * * *

ఆచార్య, విద్వాన్,
శ్రీ గంటి జోగి సోమయాజి
[ప్రొఫెసరు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు, విశాఖపట్టణం.]

శ్రీయుతులు మిత్రులు, భక్తశ్రేష్ఠులు నైన ఆత్మకూరు గోవిందాచార్యులవారు వ్రాసిన గోవింద రామాయణములోని పాదుకా పట్టాభిషేకమును సాంతము చదివితిని.

మా మిత్రులు, సరళ హృదయులు, భక్తిపరులు. తమ హృదయమున నిరంతర ప్రకాశమానముగా వెలుంగుచు దహరాకాశమున స్థిరుడైన సకల కల్యాణగుణ పరిపూర్ణుని ధ్యానించుచు, నా మూర్తినే శ్రీరామచంద్రునిగా భావించి యీ గ్రంథములో కృతికర్తగారు సమన్వయించినారు. తులసీదాసాది భక్తులు శ్రీరామ చరణారవింద మకరందాస్వాదమున మత్తిల్లి రామగానము నొనర్చిన భక్తాళిశేఖరులు. మా మిత్రులు ఆ కోవలోనివారని యీ గ్రంథమును జదివిన వారి కెల్లరకును విశదము కాగలదు. ఇట్టి ప్రధానవిషయము గ్రంథమునందలి ప్రతి ఘట్టమునను గోచరించుచుండుటనుట కేవల స్వభావోక్తి.

గ్రంథ రచనా విశేషములలో నీ క్రిందివి పేర్కొనదగినవి. అయోధ్యాకాండ కథాకాలమును, లౌకిక మార్గమున పరిగణించి వ్యావహారిక చాంద్రమానమున ప్రదర్శించుట చదువరులకు మహోపకారకము. కవితాధార, నిరంతర మాధురీ విలసిత గాంగఝరీ తులితము. భక్తిచే ప్రపుష్టమయిన వీరి రచనాశక్తి అభ్యాసమున ఆరితేరినది.

ఈ గోవింద రామాయణ మంతయును తుదిముట్ట రచియించి ప్రచురింపగల శక్తిని పరమేశ్వరుడు వీరి కొసంగుగాక.

శుభము.

—విద్వాన్ సోమయాజి.
విశాఖపట్టణము,
14-5-63.

కృతికర్తమనవి

అంకితము

శ్రీ శార్వరి సంవత్సర చైత్రశుద్ధ నవమి శ్రీరామ నవమినాడు సీతారాముల (బాలకాండ) కావ్యమును భద్రాద్రిరామున కంకితమీయ నా సంకల్పము. కాని దురదృష్టవశమున భద్రాద్రి పోజాలమి గృహ తిరువారాధనయందలి సీతారామునకే అంకిత మీయగల్గితిని.

శుభకృతు శ్రీరామ నవమినాటి కి కావ్యము వ్రాయుట పూర్తియయినది. ఆనాటికి భద్రాద్రికేగి ఈ కావ్యమును శ్రీరామ పాదారవిందముల సన్నిధినుంచ కృతనిశ్చయుడనయ్యు విఫలమనోరథుడనైతిని.

ఈ సంకల్పము శోభకృత్ శ్రీరామ నవమినాటికి సఫలమైనది. ముద్రణము పూర్తియై శ్రీరామనవమినాడే కావ్యమును భద్రాద్రి శ్రీరామునకు సమర్పింప శోచితిని.

శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు

ఇట్లు నా సంకల్ప మీడేరుటకు చిరకాలమిత్రులగు శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు M. L. C. (ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి) ముఖ్య కారకులు. సకాలమున పుస్తక మచ్చు అగుటకును వీరే ముఖ్యులు. తలవని తలంపుగా శ్రీరామచంద్రుని కృపచే లభించిన వీరి సహకారమునచే భద్రాద్రి వెళ్లి శ్రీరామ నవమినాడు కృతిసమర్పణ మొనరింపగలిగినాడ. ఈ మిత్రుని సహకారము చిరస్మరణీయము. ఇందులకు వీరికెంతయు కృతజ్ఞుడను.

శ్రీ పైడి లక్ష్మయ్యగారు

శ్రీరామనవమి భద్రాద్రియందు యాత్రాదినము. శ్రీ సీతారామ కళ్యాణ సందర్శనార్థులైన ప్రజలు వేలకువేలుగా తండోపతండాలుగా భద్రాద్రియంతటను నిండియుండిరి. దేవాలయ ప్రవేశముకూడ దుర్లభము. అట్టి తరుణమున శ్రీ సీతారాముని కృపచే దేవాదాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్యగారి సహకారము హఠాత్తుగ లభించినది. దైవ సందర్శనమైనది. శాస్త్రోక్తముగా యథావిధిని కృతిసమర్పణ కార్యక్రమము నెరవేరినది. ఇట్లుపకృతి సల్పిన మిత్రులు శ్రీ పైడి లక్ష్మయ్యగారికి కృతజ్ఞుడను.

ఈ కృతి సమర్పణ మహోత్సవమును కార్యక్రమముగా నిర్వహించిన దేవాలయ ముఖ్యాధ్యాపకులగు శ్రీమాన్ అమరవాది రామానుజాచార్యులవారికి నా ధన్యవాదం.

వైద్యులు

ఈ కావ్యము వ్రాయుట ప్రారంభించుట తడవుగా ప్రాణాపాయకరమగు వ్యాధిచే పీడితుడనైతిని. శ్రీ సీతారాముని కృపచే కావ్యమునంతయు వ్రాయ గలిగితిని. ఇందులకు అవసరమైన సమయంలో మిత్రులగు వైద్యుల చికిత్స లభించుటయే దైవికదృష్టితో కారణ మనవలయును. ఆయుర్వేదవైద్య శ్రీ శ్రీరంగం సుబ్బారావుగారు (సికింద్రాబాదు), డాక్టర్ కె. ఎస్. శాస్త్రిగారు (నాంపల్లి), డాక్టర్ కస్తూరి నారాయణమూర్తిగారు (నాంపల్లి), డాక్టర్ కె. రంగాచార్యులుగారు (హిమాయత్‌నగర్) శ్లాఘనీయముగా వైద్యసహాయ మొనగూర్చిరి. వీరందరకు కృతజ్ఞుడను.

వ్రాత ప్రతి

నేను అనారోగ్యముగా నుండుటచే వ్రాతప్రతిని అచ్చువేయుట కనువుగా చక్కని అక్షరములతో యింతవరకే కుస్తీపడితిని వ్రాయించుట తప్పని సరియైనది.

మిత్రులు శ్రీ సిద్ధాంతం సత్యనారాయణగారి కుమార్తె చిరంజీవి జానకి (బేగంపేట), మిత్రులు శ్రీ కాసూరి బాలసుందరంగారి కుమార్తెలు చిరంజీవి సత్యవతి, చిరంజీవి విజయలక్ష్మి, మిత్రులు ఆయుర్వేదవైద్యులు శ్రీ కలగ వెంకట్రామయ్యగారి కుమార్తె చిరంజీవి లక్ష్మి (బొల్లారం) అచ్చునకు శుద్ధప్రతిని వ్రాసిపెట్టిరి. ఈ చిరంజీవులందరును శ్రీ సీతారాము డనుగ్రహించుగాత. ఆది నుండియు ఈ కావ్యము అచ్చు పూర్తియగువరకు అత్యంతశ్రద్ధాభక్తులతో కృషి సల్పి నాకు తోడ్పడిన చిరంజీవి సత్యవతికి నా ప్రత్యేకాభినందనములు.

Proofs – ప్రూఫులు

ఈ కావ్యము ముద్రింపబడునపుడు ప్రూఫులను భక్తిశ్రద్ధలతో శ్రీ పెద్దాడ సరస్వతీదేవిగారు (బి. ఎ., బి.యిడి.) సరిచూచిపెట్టినారు. ఇందుల కామెకు మిక్కిలి కృతజ్ఞుడను.

ఇతర మిత్రులు

చిరంజీవులచే తయారుచేయబడిన వ్రాతప్రతినంతయు మిత్రులు శ్రేయోభిలాషులు డాక్టరు దివాకర్ల వెంకటావధానిగారు, శ్రీమదాచార్య రామనాథ చక్రవర్తిగారు పరిశీలించి తోడ్పడిరి. వీరికెంతయు కృతజ్ఞుడను.

ఈ కావ్యమును వ్రాయ ప్రోత్సహించి పూర్తిగా వ్రాసిన పిమ్మట అమితానందభరితులై నా కండదండగ నిలిచిన శ్రీ కొమ్మవరపు సుబ్బారావుగారును, శ్రీ శ్రీరంగం సుబ్బారావుగారును మరపురాని మిత్రులు.

దాతలు

నా యందున, గోవిందరామాయణ కావ్యములయందున ప్రత్యేకాభిమానము చూపించుచూ నా కమిత్రోత్సాహ మొసంగిన శ్రీ టి. అనంతరెడ్డిగారికి (Advocate) మిక్కిలి కృతజ్ఞుడను. (నేడు రద్దు అయిన) ఆత్మకూరి సంస్థాన పక్షమున ఆదియందు వీరి ధనసహాయమే లభింపకున్నచో ఈ కావ్యము నింతలో ముద్రింపగలిగినవాడనే గాను. నాకు ధన సహాయముచేసిన ఆత్మకూరి సంస్థాన వంశీకులకు నా కృతజ్ఞతాభివందనములు.

ఈ కావ్యము అచ్చు అగుటకు ధన సహాయము చేసిన తదితరదాతల నామములు వేరొకచో ప్రకటింపబడును. ఈ దాతలందరికి కృతజ్ఞుడను.

గోల్కొండ ప్రెస్సు - నాగేంద్ర ప్రింటింగ్ ప్రెస్సు—

ఈ కావ్యమందలి మొదటి 80 పుటలు గోల్కొండప్రెస్సులో ముద్రించ బడినవి. తదుపరి కావ్యమంతయు నాగేంద్ర ప్రింటింగ్ ప్రెస్ (సికిందరాబాదు)లో ముద్రింపబడినది. వ్యవధి చాలకపోయిననూ పరమభక్తితో సకాలమున సర్వాంగ సుందరముగ నా కావ్యమంతయూ ముద్రించిన నాగేంద్ర ముద్రణాలయము యజమానులగు శ్రీ దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు వారికిని, అందలి పనివారలకు నా హృదయపూర్వక అభివందనములు. ఈ ప్రెస్సునందు కార్యనిర్వాహకులుగా నుండిన శ్రీ గరికపాటి దక్షిణామూర్తిగారికి నా ప్రత్యేకాభివందనములు.

కావ్య స్వరూపము

ఈ కావ్యము వాల్మీకమందలి అయోధ్యాకాండ ప్రతిబింబమే. అయినను అయోధ్యాకాండ అనువాదము మాత్రము కాదు. అయోధ్యాకాండమందు నిక్షిప్తముగానున్న వాల్మీకి హృదయమును నా శక్తికొలది సంగ్రహించి యిందు పొందుపరచితిని. వాల్మీకమందలి కథా సంవిధానమునకు దోహద మొనరింపగల విషయముల నచ్చటచ్చట యితర రామాయణములనుండి స్వీకరించితిని. అంతియే. వాల్మీకి కథా విధానమునకుగాని, భావమునకుగాని యిం దిసుమంతయు వ్యతిరేకము లేదు.

బాలకాండమునసే భక్తియోగమునకు - భక్తి రసమునకు - వాల్మీకి బీజములను వెదజల్లినాడు. తదుపరి కాండలలో యీ బీజములే మహావృక్షముతై శాఖోపశాఖలైనవి. వాల్మీకి కోకిల, గానమున కాధారములైనవి. భక్తి ప్రత్యేక మొక రసము. నిర్ణీత పరిణామావస్థలు గలది. ఈ పరిణామావస్థలతో భక్తిరస సంపూర్ణ స్వరూపమును వాల్మీకి చిత్రించినాడు. ఇందుల కయోధ్యాకాండము మూలము. ఇది వాల్మీకమును నే నర్థము చేసుకొనిన రీతి. మా పెద్దలవలన వినిన విషయము. గాన యీ కావ్యమున భక్తియోగమును, భక్తి రసమును పోషింప బడినవి.

ఎల్లరకును రసా స్వాదనమున కనువుగా సులభశైలిలో నీ కావ్యమును వ్రాయ యత్నించితిని. ఈ నా ఆదర్శముల యందెంతవరకు సఫలీకృతుడ నైనదియు నిర్ణయించుటకు పాఠక మహాశయులే అర్హులు.

పండితాభిప్రాయములు

నా కోరికను మన్నించి తీరిక చేసికొని యీ కావ్యమునకు పీఠిక వ్రాసిన శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారికిని, ఉపోద్ఘాతము వ్రాసిన శ్రీ శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారికిని నా నమస్కారములు. తమ తమ పండితాభిప్రాయములను గృహజేసిన పండితులకు, మిత్రులకు నా దాసోహములు.

దోషములు

అటనట కొన్ని దోషములు దొర్లినవి. తప్పు - ఒప్పుల పట్టికతో నిమిత్తము లేకుండగ అచ్చు అగునట్లు విశేష కృషి సల్పియు విఫలుడనైతిని. అయితే యీ దోషములు కావ్య రసాస్వాదన కడ్డు తగులునవి కావు. అయినను పాఠకులు వానిని గుర్తించెదరుగాక. అందునను జేరని తప్పులెటనైన మిగిలియున్నచో తుంతవ్యుడను. పునర్ముద్రణమున సవరించుకొందును.

ఈ కావ్యమును భక్తితో పఠించు పండితులు, కవులు, భక్తులు నా యీ కృషిని మన్నించి నన్నాశీర్వదింతురుగాక.

మా పాదుకా పట్టాభిరాముడు మా పాఠకుల నెల్లర అనుగ్రహించి ఆశీర్వదించుగాక.

తుదిమాట

మ. హరినామ స్తుతిజేయు కావ్యము సువ ర్ణాంభోజ హంసావళీ
సురుచి భ్రాజితమైన మానస సర స్నాతిన్ వెలుంగొందు ఆ

హరినామ స్తుతిలేని కావ్యము విచి ♦ త్రార్థాన్వితంబయ్యు శ్రీ
కరమై యుండ దయోగ్య దుర్మలిన వ ♦ త్కాకోల గర్తాకృతిన్. 96

మ. ఆపశబ్దంబులఁ గూడియున్ హరి చరి ♦ త్రాలాపముల్ సర్వపా
ప పరిత్యాగము సేయుఁ గావున హరిన్ ♦ భావించుచున్ బాడుచున్
జపముల్ సేయుచు వీనులన్ వినుచు న ♦ త్రాంతంబు గీర్తించుచున్
దపసుల్ సాధులు ధన్యులౌదురుగదా ♦ తత్వజ్ఞ చింతింపుమా. 97

—పోతన

(భాగవతము – ప్రథమస్కంధము 96 – 97 పద్యములు)

మకాం 6-3-911/1
శ్రీ సీతారామ నిలయం
ఖైరతాబాదు (పోస్టు)
హైదరాబాదు-4
ఫోన్ నెం. 34233

ఇట్లు,
భక్తభక్తుఁడు,
ఆత్మకూరి గోవిందాచార్యులు

ఓమ్

గోవింద రామాయణము

పాదుకా పట్టాభిషేకము

(అయోధ్యాకాండము;-వివరములు)

(సం. 12-1-10 రోజులు)

(త్రేతాయుగమునం దిరువది నాలుగవ మహాయుగమున

చైత్ర శుద్ధ నవమి శ్రీరామ జననము)

1. 12 విలంబి సంవత్సర చైత్రము మొదలు — సాధారణ సంవత్సర చైత్రమువఱకు బాలకాండ విషయములు.

2. 12 తదుపరి దుందుభి సంవత్సర చైత్రము వఱకు అయోధ్యావాసము.

3. వెరసి 24 సంవత్సరములు — శ్రీరామునకు 24 వ వత్సర ప్రారంభము.

4. దుందుభి సం॥ చైత్ర శు 4 శ్రీరాముఁడు పట్టాభిషేకార్థముపవసించిన వ్రత దినము.

చైత్ర శు 5 పట్టాభిషేక విఘ్నము — వన ప్రయాణ దినము.

చైత్ర శు 5 సాయంతనమున సరయూతీర వాసము.

,,- 6 ,, గంగాతీర వాసము.

,,- 7 ,, జటాధారణ గంగాతరణము.

,,- 8 ,, భరద్వాజాశ్రమ ప్రవేశము.

,,- 9 ,, యమునాతీరము చేరుట.

,,- 10 ,, చిత్రకూట ప్రాప్తి.

సుమంత్ర నివిషయములు

దుందుభి సం॥ చైత్ర శు॥ 7 వఱకు గుహుఁడు సుమంత్రుఁడు కలిసి రామునితో నుండుట.

,, 7 మొదలు 10 ప్రాతఃకాలము వఱకు } గుహుఁడు సుమంత్రుఁడు కలిసి యుండుట.

చైత్ర శు॥ 10 సాయంకాలము	సుమంత్రుఁడయోధ్య—జేరుట.
,, ,, 10 అర్ధరాత్రమున	దశరథుఁడు కాలధర్మము నొందుట అందరు విలపించుట.
,, ,, 12	ప్రముఖుల సభ భరతునికై దూతల నంపుట.
,, ,, 13	దూతలు భరతుని కలియుట.

భరతునిచరితము

దుందుభి సం॥ చైత్ర శు॥ 14	భరతుఁడయోధ్యకు ప్రయాణ మొనర్చుట.
చైత్ర బ॥ 5 రాత్రి	భరతుఁడయోధ్య జేరుట.
,, బ॥ 6	కర్మారంభము.
,, బ॥ 30	కర్మాంశము-దశాహము.
వైశాఖ శు॥ 1	ఆశౌచ నివృత్తి.
,, ,, 2	సాపిండ్యము.
,, ,, 3	భరతుఁడు దుఃఖించుట.
,, ,, 4	భరతుని పట్టాభిషిక్తుని జేయఁ బూనుట.
,, ,, 5	వందిమాగధ స్తోత్రము.
,, ,, 6	భరతుని వన ప్రయాణము.
,, ,, 7	గంగాతీర వాసము — జటా ధారణము.
,, ,, రాత్రి	భరద్వాజాశ్రమ నివాసము.
,, ,, 8	చిత్రకూట ప్రాప్తి - రామ దర్శనము.
,, ,, 9	స్నాన తర్పణ పిండ దానాదులు.
,, ,, 10	పాదుకా దానము. భరతుని అయోధ్యా గమనము.
,, ,, 11	భరతుని నంది గ్రామ ప్రవేశము పాదుకాపట్టాభిషేకము.

శ్రీ గోవింద రామాయణము-

పాదుకా పట్టాభిషేకము

అంకితము- కృతి సమర్పణము



రామా! రఘునందన!

ప్రేరణ సేయంగ నీవు! ప్రేమన్ రావా?
గారాబంబునఁ గృతిఁగొన
రారా వేవేగ దేవ! రాజ లలామా! 1

శా. నీవే దైవముఁగా నిరంతరము నిఁన్నే ఆత్మలో నిల్పి భ
క్త్యావిర్భూత విశేషముల్ గల అయోఁధ్యాకాండమున్ వ్రాసితిన్
జీవాత్మల్ పరమాత్మ వెంటఁబడుటన్ ; జ్ఞప్తించు నీ కావ్యమున్
గోవిందాఖ్యుఁడొసంగు నంకితముగాఁ ; గొమ్మిక్కృపన్ రాఘవా! 2

ఉ. శ్రీ మహనీయమూర్తి! ముని ; సేవిత దివ్య పదారవింద! శ్రీ
రామ! మదీయ కావ్యమిది ; వ్రాసితిఁబుట్టినరోజు కాన్కగా
స్వామి! త్వదీయ దివ్యపద ; పద్మములందు సమర్పితమ్ము కొ
మ్మిక, మధుమాస శుద్ధ నవమిన్ శుభకృద్ భృగువాసరంబునన్. 3

ఉ. ఏ చపలత్వముంగనక ; యీప్సిత మిమ్మనకుండ భక్తిమై
నీ చరితంబుఁ గావ్యముగ ; నే రచియించితి మూఁడుమార్లు నన్
బ్రోచెడివాఁడ వంకితముఁ ; బొందుము మూఁడవ మారుగూడ భ
ద్రాచలరామ! భక్తవర; దా! కరుణాకర! జానకీవరా! 4

ఉ. పట్టినవాఁడ వీవు ననుబట్టిన పట్టును వీడకుండఁ జే
బట్టియె యుంచు మీయిటుగ ; భక్తిఁ ద్వదీయ మహాచరిత్రలో
గుట్టునుదీసి లోకమున; కున్ వెదఁజల్లఁగఁ జేయుదాఁక ఏ
పట్టునఁగాని నే విడువ ; భద్రగిరీశ! త్వదంఘ్రి యుగ్మమున్. 5

ఉ. మూఁడవ కావ్యమిద్ది రఘు ; పుంగవ! సర్వ గుణాభిరామ! నీ
నీడఁ జరించి నీదుకృప ; నీ కథ వ్రాయుచు నున్న వాఁడ, నీ
వాఁడ, మదీయ కావ్యరమ ; భర్తవు, కర్తవు, నీవె. నీవు నా
వాఁడవు, పద్యమాల మెడ ; వైచెద; భద్రగిరీశ! రాఘవా! 6

ఇష్ట దేవతా ప్రార్థనము

శ్రీ బాలా త్రిపుర సుందర్యై నమో నమః

ఉ. శ్రీ నిధియై యనాది చిద ♦ చిన్మయ దివ్య శుభంకరాంబయై
భాను సహస్ర మండల వి♦భా ప్రతిభాసిత మూర్తి గల్గియున్
జానగు మోమునన్ మధుర ♦ శాంతమృదూక్తులఁ బల్కు బాల నా
మానసమందు నిల్చి యభి♦మానముతో సుకవిత్వ మిచ్చుతన్. 1

ఉ. ఎన్నికఁగన్న పూర్వకవు ♦ లేగిన బాటలఁ దప్పకుండ వి
ద్వన్నుతిఁ గాంచురీతి పర♦తత్వ సుబోధనముండు భాతి, రా
మన్న కథా విధానము ర♦సాస్పదమై మృదు శబ్ద భావ సం
పన్నత ప్రాయు దీయునిడు ♦ మాతరొ! బాల! త్రిలోక సుందరీ! 2

తే.గీ. ఆ యరుణ కిరణమ్ములా ♦ శాంత మెగయఁ
జీకటులఁ బాపి సద్విద్యఁ ♦ జేతఁ బెట్టి
భక్తతతి నోట నడయాడు ♦ బాల! త్రిపుర
సుందరి! కుసుమ పేశల ♦ సూక్తు లిమ్ము. 3

గీత లలిత భావ పరంపరా ♦ లాలితముగ
మాలిక పలుకు పలుకెల్లఁ జవులీను ♦ పలుకు గాఁగ
మధుర మధురమ్ము లొమేటి ♦ మాట గాఁగ
శుచి రుచుల తేటతెల్లమౌ ♦ సూక్తిగాఁగ 4
కులుకు లొలికెడు పండు వె♦న్నెలలు గాఁగ
దివ్యగంగా సుధా ధునీ ♦ తీర్థ మనఁగ
భక్తకోటికిఁ దరణమై ♦ వరలునటుగ
రామచంద్రుని సద్గాథ ♦ ప్రాయవలయు
వ్రాసిపెట్టుము బాల చే♦పట్టి నన్ను. 5

ఉ. దార్ఢ్య రసమ్మునన్ మునిఁగి ♦ తద్దయు నిక్కు రసస్రవంతిలో
దీయుఁ జరించి, తేనె దిని, ♦ తెల్లని మీఁగడలన్ మెసంగి, నీ

చతురశేష దృష్టిమయ ♦ శాంతపు వెన్నెలలన్ రహించి, త్వ
ద్రచన నున్న లేఖని మ♦ధ్దంబరో! పూనుము నా నిమిత్తమై. 6

తే.గీ. త్రిపుర సుందరి! యీ కోర్కెఁ ♦ దీర్పవమ్మ
తేట గీతలఁ బాడుచుఁ ♦ దెనుఁగు నుడిని
చంపకోత్పల మాలల ♦ సౌరభమ్ము
తోడఁ బూజించి మారాము ♦ తృప్తిఁగందు. 7

రామాయణ రచనా పరిష్కారము

చ. చదివిన పాండితీ గరిమ ♦ సర్వము చాటఁగఁగాదు కాదహో
ముదమలరంగ సత్కవిగఁ ♦ బూజల నొందఁగఁగాదు కాదహో
సదమల సర్వ శాస్త్రముల ♦ సారము శ్రీరఘు రాము పూజగా
హృదయ సమర్పణమ్ము నఁద♦రింప దలంచి రచింప నెంచితిన్. 8

ఉ. లోక హితార్థ మౌచుఁ బర ♦ లోకమునందు రమేశు సేవయే
చేకురఁ గావ్య సద్గతిని ♦ సిద్ధి లభింపఁగ భక్తియోగమున్
జేకొని మాధురీ భరిత ♦ చిత్తమునన్ రఘు రాము గాథలన్
వాకొనువాఁడ భక్తజన ♦ వత్సలుఁడా రఘు రాముఁడౌటచేన్. 9

ఉ. వ్రానితిఁ దొల్త జానకినిఁ ♦ బాసిన యుత్తర గాథఁ బిమ్మటన్
వ్రానితి బాలకాండము, వి♦వాహ మహోత్సవ దర్పశేముషీ
భాసిత జానకీ చరిత ♦ భక్తుఁడనై, భవదీయ శక్తిచే
వ్రాసి తరింపనెంతు నిక రాజ్యము పాదుక లేలు రీతులన్. 10

మ. రమణీయార్థ తరంగ పంక్తిరసవా ♦ రాశిన్ మహోత్తుంగమై
విమలంబై మృదు శబ్దరత్నభవమై ♦ విశ్వార్థమై యొప్పు, కా
వ్యము, రామా! రచియింపఁబూనితిఁ ద్వదీ ♦ యాశీస్సు మైమోఁతువం
తమురామాయణమంచు మూర్ధమునఁద్వ♦త్పాదంబులన్ దాల్చుచున్.

చ. సకల కళా ప్రశస్తిఁ గాంచ ♦ సాగిన కావ్యము నేనిమెత్తురే
వికల మటంచుఁ బేరొక్కనక ♦ వెంగలులై సమకాలి కాళి; యం
చొక కవి మున్ను వ్రాసెనది ♦ యొప్పదు, నా కృతు లెన్నసాటి వా
రికి రుచియించె నేఁడె సభ♦లీకృత కర్ముఁడనై తి నీ కృపన్. 12

ఉ. నిన్ను జపించి, నీ కృతుల ♦ నే రచియించిన, నీ కథా విశే
షోన్నతినైనఁ బేర్వడరొ♦కో కవు లెప్పుడుఁ గూడ, నింతకున్

సన్నుతి యేల? కాకవుల ♦ సాకులవేల? తరింపవాయ, నా
పన్న శరణ్య! నీ దయకుఁ ♦ బాత్రుఁడఁగానొ అలౌక్య సద్గతిన్.13

ఉ. అన్నది కన్నదే అటుగ ♦ నౌచితితో రసభావ యుక్తమౌ
తిన్నని శయ్యతోఁ బలుకు ♦ తీరు నెఱుంగమిచే, సమాధి సం
పన్నుఁడుగాని వాఁ డుపమ♦వంటి యలంకృతులన్ బిగించు, కా
దన్న సమాసజాలములఁ ♦ దాగుఁగదా కవితా పరిహారణన్. 14

చ. వడిగల ధారతో మధుర ♦ భావపరంపరలన్, మృదూక్తులన్
గడగడ నిఱుపానకముఁ ♦ గై కొని ద్రావునటుల్ రచింతు న
ల్లడ రసవల్పపంచమునఁ ♦ గాంచుచు మా రఘురాము, నాతఁడే
యెడదఁ బ్రతిష్ఠఁ గై కొనఁగ♦నెప్పుడు మాత్రిపురాంబ సత్కృపన్.15

తే గీ. భక్తిరసము పునాదిగాఁ ♦ బాదుకొలిపి
కట్టెదఁ బ్రపత్తి సౌధమి ♦ కావ్యమందు
నవ నవోన్మేష రసముల ♦ నారతంబు
నారగించుచు నిందుండు ♦ మయ్య రామ. 16

శా. ధీరోదాత్తుఁడ వౌచు నా కలముపై ♦ దీపించి దీవింపనన్
రారా! రామ! రమావరా! రఘువరా! ♦ రాజీవ పత్రాక్ష! నీ
గారాబంబునఁ జేసి త్రాయగమదిన్, ♦ గాంక్షించుచున్నాఁడ లో
కారాధ్యంబగు నీ పురాణ కథ, దాఁ♦జూపాకమై యొప్పఁగన్. 17

ఉ. ఆయువొసంగినన్ దినుట ♦ కన్న మొసంగిన బుద్ధి నిల్పినన్
గాయపటుత్వ మిట్లయినఁ ♦ గాచితివేని పరిపూర్తిగాగ రా
మాయణ కావ్య మెల్ల నవమానముగా రచియింపనెంతు రా
మా! యిఁకమీదఁగూడభవ ♦ దాశ్రితుగాఁ జరియింపజేయుచోన్. 18

కం. సఫలుఁడ నౌదునొ; యీ కృతి
విఫలుఁడ నౌదునొ? ముగింప ♦ విచ్చల విడిగా
కథ మలముకొనెడి దాఁకను
సఫలీకృత నిష్ఠతోడ ♦ సాగింతుఁ గృతిన్. 19

తే.గీ. విద్య జీవనోపాధి గాఁ♦బింపలేదు
పుస్తకము లమ్మి జీవించు బుద్ధిలేదు

నీ వొసంగిన విద్యచే ♦ నిన్నె యెంచి
సతము ముక్తినిఁ గనగెంతు, జానకీశ! 20

చ. నరులకు సంకితంబిడఁగ ♦ నా మన సొప్పదు పొట్ట కూటికై
పరుల సమాశ్రయంబుఁ గొను ♦ భావము పుట్టదు భక్తకోటికిన్
దరణముగా భవాబ్ధికిది ♦ దాశరథీ! రచియింప నెంచితిన్,
భరమగునే త్వదీయ గుణ ♦ వర్ణన కావ్యములన్ రచించుటల్. 21

ఉ. ధీరమతిన్ ప్రపత్తినిఁ ద్వదీయ పదాబ్జములందు మ్రొక్కి సం
సార మహోబ్ధి తారణము ♦ సర్వశుభాస్పద మంత్రరాజమౌ
తారకమున్ జపించుచు సదాహృది నిల్పుచు నిన్ను నీ మహో
దారకథాసుధాలహరిఁ ♦ దాండవ మాడెదఁ దన్మయుండనై. 22

వాల్మీకి స్తుతి. తే.గీ. తానుతరియించి భూలోక ♦ తారణముగఁ
గలుషహర రామచరితంబుఁ ♦ గావ్యరీతి
నాదిగాఁ బల్కి మృతజీవి ♦ యైన మునికి
ఆ చిరంజీవి కెపుడు దా♦సోహమందు. 23

ఉ. "రామ" పవిత్ర శబ్దము వి♦రామము లేక జపించి, జానకీ
రామ చరిత్రఁ గావ్యముగ ♦ వ్రాసి తరించిన మౌని సత్తమా
నేమముగా స్మరించి నిను ♦ నీ హృది జొచ్చి త్వదీయ భావజా
లామల సత్యవిస్ఫురణ ♦ మంది, రచింతు మదీయ కావ్యమున్. 24

భక్త సుస్మరణ. తే.గీ. సతము శ్రీరామ నామ సంస్మరణఁజేసి
యనుప మానంద మగ్నుఁడై ♦ య మృత జీవి
యైన, రామభక్తుఁడు శ్రీమ♦దాంజనేయు
నాత్మ నిల్పెద భక్తి దా♦సోహ మనుచు. 25

మ. కవియున్ భక్తుఁడు గాయకుండనగు త్యా♦గయ్యన్ మహాసిద్ధునిన్
గవినిన్ భక్తుని నిత్యసత్య పదవీ ♦ కాంక్షా పరున్ బోతనన్
గవియో భక్తుఁడొ సిద్ధుఁడో రఘువరుం ♦ గన్నట్టి గోపన్ననున్
స్తవమున్ సల్పుచు మ్రొక్కెదన్ సతము నన్♦శాసించిదీవింపగన్. 26

గురుస్మృతి. తే.గీ. రామ భక్తుండు సత్య, ప♦రాక్రముండు
ధార్మికుఁడుగాని సంతత ♦ ధార్మికుండు
భారతీయ స్వరాజ్య సం♦పాదకుండు
గాంధి గురునెంచి మోడ్చెదఁ ♦ గరయుగమ్ము. 27

పూర్వ కవి స్తుతి. ఉ. నన్నయ తిక్కనాదికవి । నాథులకుం బ్రణమిల్లి, భక్తిఁబో
తన్నకు మ్రొక్కి తక్కుఁగల । యాంధ్ర మహాకవి శేఖరాళికి
న్మన్ననఁ జెల్పి సంస్కృతము।నన్ రఘురాముని గాథ వ్రాసి వి
ద్వన్నుతిఁ గన్న సత్కవులఁ । బ్రార్థన సేసెద మంగళార్థినై .28

ఉ. మీవలె వ్రాయఁగాఁ గలనె । మిమ్ములఁ బోలిన వారలెవ్వ రాం
ధ్రావనిఁ? దెన్గుబాసను, మ।హా కవితన్ రససిద్ధులౌ చిరం
జీవులు మీ కవిత్రయము । చిత్తమునన్ దలపోయుచున్ మిమున్
నావలె నే రచింతునిఁక । నా రఘు రాముఁడు చెప్పుచొప్పునన్ .29

మ. లలితామ్నాయ కథావిధాన రచనా।లావణ్య శ్రీభాస్కరున్
విలసత్ శబ్ద సమన్వయ ।పధితు గో।పీనాథునిన్ సత్కవిన్
బొలఁతిన్ మెల్లను, వాసుదాసుఁ దపినిన్। బూజ్యుండు శేషాద్రినిన్
దలతున్ వీరలు భక్త్రివాయుటను సీ।తారామ సత్కావ్యముల్ 30

కృత్యాది మంగళము తే.గీ. నిన్ను యువరాజుగాఁ జేయ । నెన్నినపుడు
అడవులకుఁ బొమ్ము నీవని యన్న యపుడు
సుఖము దుఃఖముఁ గననట్టి । సుగుణమూర్తి
మంగళము మంగళము జయ । మంగళమ్ము. 31

తే.గీ. తండ్రి సత్య ప్రతిజ్ఞను । దలను దాల్చి
ఎలమి కైకమ్మ మాట మ।న్నింపఁ దలఁచి
చిత్ర కూటాద్రిపై నివ।సించు రామ
మంగళము మంగళము జయ । మంగళమ్ము. 32

తే.గీ. భూమిఁ బాలింపఁగా హేమ । భూషితలగు
పాదుకల నిచ్చి భరతునిఁ । బంపినట్టి
దండ కారణ్య వాసి! కో।దండపాణి
మంగళము మంగళము జయ । మంగళమ్ము. 33

తే.గీ. సీతయును లక్ష్మణుండును । జెంతనుండ
ధర్మమును బూని ధర్మార్థ । కర్మనెరప
గహన సీమఁ జరించు లో।కైక నాథ
మంగళము మంగళము జయ । మంగళమ్ము. 34

తే.గీ. రామునకు రామభద్రుకు ♦ రామచంద్రు
నకును రఘునాథునకు నాథు♦నకును వేధ
కు, నల జానకీ పతికి భ♦క్తుండు పలుకు
మంగళము మంగళ్లము జయ ♦ మంగళమ్ము. 25



శ్రీ గోవిందరామాయణము

పాదుకాపట్టాభిషేకము

రాజ్యాశ్వాసము

శ్రీ యోగముఁ గనినాఁడవు
భూ యోగముఁ బొందు మింక ♦ భూశ్రీ దేవుల్
నీయోగ విలక్షణమా
మాయామయ చిద్విహార ♦ మా పతి రామా.

దశరథ సంకల్పము

శ్రీరామున్ సుజనాభిరాము సుగుణున్ ♦ జిత్తంబునంజేర్చి, పెం
పారన్ ప్రేముడి నల్వురన్ సుతులనా ♦ ప్యాయంబుగాఁబెంచుచున్
గారాబంబున రాముఁ జీరు సుగతిన్ ♦ గాంక్షించుచున్ హృష్టుఁడై
ఆరాజన్యలలాముఁ డాఘనుఁడయో ♦ ధ్యాభూపుఁడే వేళలన్. 2

శ్రీలు చెలంగు రాజ్యరమ ♦ చే సుఖయించుచుఁబెక్కు నాళ్లుగా
గాలము పండి పుత్రకుఁడు ♦ గల్గెడి యాశలయింప, యాగముల్
జాలఁగఁ జేసి చేసి తుది ♦ సంతతిఁగాంచి తరింప నున్న భూ
పాలుఁడు మోదముంగనఁడొ ♦ ప్రాజ్ఞుని, జ్యేష్ఠునిఁగాంచినిత్యమున్.

గీ. పుత్ర సంతానమున్నంతఁ ♦ బుడమియందు
సౌఖ్య మబ్బునె యబ్బునె ♦ సంతసంబు!
వర యశోవంతులై చారు ♦ వరలు నపుడె
ధన్యుఁడగుఁ దండ్రి, వంశంబు ♦ ధన్యతఁగను. 4

తే.గీ. రావణ వధార్థమైగాదె ♦ రాము జన్మ
రాఘువుండిక సద్గుణ ♦ రాశి యగుట
వింతయే! అట్టి సుకుమారు ♦ వీరు, ధీరు
నతులముగఁ దండ్రి గనుచుంట ♦ యబ్బురంబె! 5

చం. తన, సుకుమార రాము, నిజ ♦ ధర్మ పరాయణ వీరరాము, పా
లనమున, లోకులెల్ల సుఖ ♦ లాలితులై మన నోతురంచు, స
జ్జనపతి యోచుఁబేర్వడయ ♦ సత్యపరాక్రమ రాముడంచు మం
తన మొనరించె నాదశర ♦ ధిషితినాథుఁడు వృద్ధుఁడౌటచే. 6

తే.గీ. తనకు సరియౌచు మాత్రమే ♦ తనయుడుండ
జనకుఁడెప్పుడు ముదమొంది ♦ తనరుచుండు
తనకు మించిన వాఁడుగాఁ ♦ దనయుడుండఁ
బుడమి నేతండ్రి సంతుష్టిఁ ♦ బొందకుండు? 7

చం. భరతుఁడయోధ్యకున్ మరలి ♦ వచ్చుటకున్ మును పే నృపుండు దా
శరథిని, జ్యేష్ఠపుత్త్రుని వి♦శాంపతిఁగా నొనరించు పూర్వ్కిలో
నరమర యేదియో నృపుని ♦ యాత్మఁగలంచెడి రీతి దోచు మ
మరచిన దేదియో మరల ♦ మానసమందు స్ఫురించుచుండెనో! 8

ఆ.వె. మామ యింటి నుండి ♦ మరలి రాలేదింక
భరతునకును బిలుపుఁ బంపలేదు
జనకుఁగాని కేకయునిఁగాని ♦ పిలువఁడు
దశరథుండు వింత ♦ తలఁపుగాదె! 9

తే.గీ. కాని రాముని యువరాజుఁగా నొనర్పఁ
దనకుదాఁ బూనినొల్లక ♦ దశరథుండు
నిండు పేరోలగంబుండి ♦ నేర్పుమీఱ
ప్రజల హితమెంచఁ బూనె శ్రీ ♦ రాము గూర్చి 10

ఉ. ఆ పరిషన్మ హోస్థలి, నృ ♦ పాదరణమ్మును బొందినారలా
యాపుర వాసులున్, జనప ♦ దాళివసించు జనంబు లెల్లరున్
భూపులు, బ్రాహ్మణుల్, మునులు ♦ పూజ్యులు బిల్వఁగవచ్చిరెందఱో
ఏ పనియో యెఱుంగమియు ♦ నెల్లరు వచ్చి రయోధ్యకత్తఱిన్. 11

చం. జనపతి, యాసభంగల వి।శాంపతులంగని పాలితుల్ వినన్
దన మృదు దుందుభిస్వనము।నన్ దిశలెల్లయు మారుమోగ ని
ట్లనుఁ బ్రజ నేలినారలుగ।దా రఘునంశజు లింతదాఁక కూ
ర్మిని, సుఖులై నిరంతర మ।మేయ ముదంబున వారలుండఁగన్. 12

ఉ. పండిన దీయొడల్ పుడమి । పాలన సేయుటయందు, మానసం
బెండినదన్ని భావముల, । నింకవిధిన్ గమనించుచున్ ధరా
మండలమేల జ్యేష్ఠుఁ నస।మాను మదీయసుపుత్రు రాము ను
ద్దండ పరాక్రమున్ జన ను।తమ్ముగ నే యువరాజుఁ జేసెదన్. 13

ఉ. శ్రీయుతుఁడౌరమా విభుఁడ । శేషజగత్ప్రియుఁడైన యట్లు "రా
మాయనమో" యటన్న జన । మండలినిన్ గృపఁ బ్రోచునెవ్వఁడా
ప్యాయముగా నతండె తమ । పాలకుఁడంచు, వరింపదే జనం
బీ యిల నీయ రాఘవున । కిప్పుడె, సజ్జన సమ్మతంబుగా. 14

చ. ముదుసలి నైతి రాజ్యమికఁ । బూన నొడల్ శ్రమకోర్వలేదు చి
క్కదు ప్రమదంబు, పెద్దయును । గాలము నేలితి, ధర్మపాలనా
హృదిని, జితేంద్రియుఁడెతగు । నీ భువినేల, గుణాన్వితున్ బ్రజల్
ముదమున గోరరే తమ వి।భుండుఁగఁ కీర్తిఁ గ్రహింప కుందురే. 15

ఉ. మీ దొర మాటసేసి ప్రియ । మేయని పల్కఁగరాదు, మీ హితం
బేదొ వచింపఁగాఁ దగు, మ।హీపతిఁగా రఘురాము సేయఁగా
రాదని యెంతురేని, నివ।రంబుగ నన్నెల వచింపఁగాఁ దగున్
కాదని మీరలన్న మిమ్ము । కాదని యే నొనరింప నేదియున్. 16

శా. అమ్మాటన్ వినినంతనే సభ, మహా । హ్లాదంబుతో మేఘ రా
వమ్మున్ విన్న మయూరివోలె, నినద । వ్యాస క్తమై పొంగఁగా
సమ్మోహింపగఁ జేసె రామ పదమే । సర్వమ్ము శ్రీరాముఁడే
సుమ్మాయన్ దలఁపే ప్రవించె నచటన్ । శుద్ధాత్మ సంజాతమై. 17

శా. అంతన్మౌని వసిష్ఠుఁడున్ నృపులు, బ్ర।హ్మజ్ఞాన సంపన్నులు
న్సంతోషంబునఁ గోసలేశు నుడి నం।తన్ యోజనన్ జేసి భూ
కాంతున్ రామునిఁ జేయనెంచి జన సం।ఘంబున్ విచారించి సి
ద్ధాంతమ్మున్ వినుమీనృపా!యని రిటుల్ । ధాత్రీశుఁడుప్పొంగగన్. 18

పరిజనయాచోదము

ఉ. లోకులు పౌర జానపదులన్ నృపముఖ్యులు నెల్లవారలున్
రాకొమరుండు రాఘవుఁడె ♦ రాజ్యము సేయఁగ నర్హుఁడంచిదే
వాకొనుచున్న వారు, తమ ♦ భావములంగడు స్వేచ్ఛతోఁ బ్రభూ!
ఏకమగున్ త్వదీప్సితము ♦ నీ జన వాక్యము, ధర్మమయ్యదే. 19

ఉ. పలితి వీవు రాజ్యము, న హీన బలాన్విత ధర్మ బుద్ధితో
వేల కొలంది యేండ్లు తగు ♦ వేగఁదమిన్ యువరాజు సేయ, నీ
బాలు, గజంబు నెక్కి రథ♦వర్యుడు ఛత్రసమన్వితుండురాఁ
బాలిత లోకమెల్ల కను ♦ పండువుగాఁ గననున్నదో నృపా! 20

చం. అను పలుకుల్ వినంగ హృద♦యమ్మున సమ్మద ముద్భవించియున్
జనపతి నెమ్మదిన్ గలుగు ♦ సంతసమున్ వెలిబుచ్చ కుండ ని
ట్లను నృపులార! రాఘవు ని ♦ లాధిపుగాఁ గనఁ గోరుచుంటకున్
బని యదియేది? నాదు పరి♦పాలన మీ కహితంబొ తెల్పుడీ! 21

ఉ. నల్లనివాఁడు పద్మనయ ♦ నంబులవాఁడు కృపారసమ్ముపైఁ
జల్లెడు వాఁడు సంతతము ♦ సత్యపరాక్రముఁడైన వాఁడు మీ
చల్లని పిల్లవాఁడు జన ♦ సంతతులన్ దయ నేలువాఁడు మే
మెల్లర మాతఁడే తగు సు ♦ మీ యువరాజుగ నంట వింతయే. 22

ఉ. మోహనుఁడా ప్రియంవదుఁడు♦మూఁడు జగమ్ముల నేలువాఁడు సం
దేహము లేదు దాశరథి ♦ నిచ్చలు ధార్మికుఁడైన వాఁడు వై
దేహి విభుండు రాఘవుఁడు ♦ ధీరుఁడు శత్రుభయంకరుండు మే
మా హిమశైల సన్నిభు ని♦రంతర నిశ్చలునిన్ వరింపమే. 23

చం. సకల కళావిశారదుఁడు ♦ సత్పురుషుండు రఘూద్వహుండు రా
ణ్మకరము గొల్వఁగాఁ దగు పు♦నీతుఁడు సర్వ జనమ్ము మెచ్చు పా
లకుఁడు రమావిభుండన ని♦లన్ సిరి నిల్పఁగఁ జాలు మేటి ఏ
లిక, విజయుండు నిత్య సభ♦లి కృతకర్ముఁడు, వానిఁ గోరమే. 24

చం. జనక సుతాభి రాముఁడు వి♦శాల మహీ స్థలికెల్ల రాముఁడై
తనరు. కరమ్ము లాతనికి ♦ ధర్మము సత్యమునున్, సమత్వమున్
గనికరమునే గనుల్, వదయు♦గమ్ము పవిత్రత, నిర్మలా కృతిన్
గన నగు దివ్య తేజము, న్న♦కాండను రాజుగ వాని నెన్నఁదే. 25

చం. అతి మధురంబు లౌనుడుల ♦ నార్తుల మన్ననఁ జేయుఁ బాలనా
గతుల నెఱుంగుఁ బాలిత సుఖంబరయన్ సతతంబు క్రోధసం
గత మొనరింపఁ డెప్పుహృది ♦ కర్మపరుండు జితేంద్రియుండు సు
తతము పరార్థ్యచింతనము♦నన్ మనురాముఁడు వాని నెన్న మే. 26

చం. సురలును మానవాళియు వసుంధరపైఁ గల రామమూర్తినే
వరములఁ గోరుచుండు, జన ♦ వల్లభుఁడౌచు వరప్రదాతయై
వరలెడి కాలముంగనెడి ♦ వాంఛను వేచితిమింత పట్టు, దా
శరథి, మహాగుణోదధి, వి♦శాంపతి సేయ వరంబొసంగుమా. 27

సీ. మునిరాజు వెనువెంట ♦ వనచారియై చని,
తాటకన్ జంపిన ♦ మేటివాఁడు
రక్కసి మూకల ♦ నుక్కడగించుచు
మౌనికాళికునిఁ దిఁ♦కైక్కినవాఁడు
గౌతమ ఋషి పత్నిఁ ♦ బూతఁగాఁజేసిన
మహనీయ పాదప♦ద్మముల వాఁడు
కరచాలనంబునఁ ♦ గరళకంఠుని విల్లు
రెండౌట పేర్వడ్డ ♦ దండి వాఁడు

తే.గీ. పరశురాము జయించిన ♦ వాఁడు వాఁడు
భక్తి శరణన్నఁగా చెడి ♦ వాఁడు వాఁడు
రామచంద్రుండు మాకుండ ♦ రాజు గాఁగ
అన్య నెవ్వరి వరియింతు ♦ మయ్య మేము? 28

చం. ఫలముల కాకరంబు తరువైయల రారునుగాదె; భూవరా!
ఫలముల నారగించి మరు ♦ వంగల మొక్కొ రసాలసాలమున్
సలలిత రామచంద్రుని వి♦శాంపతిగా వరియించు నంత తో
వలగొనియున్న భక్తిమము♦ఖాయునె నీ యెడ, మూలమీవెగా. 29

చం. అనఁగ సభాసదుల్ దశర♦థా వని పాలుఁడు మోదమొంది యా
జనతతి కోర్కెఁ దీర్పఁ దన ♦ సమ్మతినిన్ వెలిబుచ్చి జ్యేష్ఠ పు
త్రుని యువరాజు సేయఁగఁబు♦రోహిత ముఖ్యుల గాంచి పల్కె తో
డనె జయనాదముల్ దివిఁగ♦ డంగె దిశావలయంబు ముట్టఁగన్. 30

యువరాజపట్టాభిషేకము

చం. ఇది మధుమాసమెంచ, నవె ♦ యెల్లవనంబులు పుష్పితంబులై
హృది వికసింపఁ జేయుఁగడు ♦ శ్రీకరమై శుభదాయకమ్ముగా
ముదమొన గూర్చెడిన్ ప్రకృతి; ♦ పుణ్యతమమ్మగు నీనెలన్ దగున్
గద! పనులెల్లఁ దీర్ప రఘు♦కాంతుని, నే యువరాజు నేయగన్. 31

చం. సలలిత వాగ్ఝరీ మధుర ♦ సమ్ము శుభోదయ వాంఛితార్థ మౌ
పలుకులఁ గోసలేశుఁడు స♦భన్ గల వారల కెల్ల విందుగాఁ
జిలికె. వసిష్ఠమౌని తన ♦ చేరువ నుండిన వామదేవునిన్
గలిసి, నృపాజ్ఞఁ దీర్ప సమ♦కట్టెు సుమంత్రుని కెల్లఁజెప్పియున్. 32

చం. సచివులు మౌని సత్తములు ♦ సద్వచనంబుల నెంచి తోడనే
యుచితగతిన్ మహా విభవ ♦ మొప్పఁగఁ దీర్చిరి సర్వ కార్యముల్
ప్రచురితరీతి రాము యువ ♦ రాజుగఁ జేయఁగఁ గోసలేశుఁడున్
శుచిశుభముల్, జెలంగఁ, గడు♦శోభన లీల నొనర్చె సద్విధుల్. 33

తే.గీ. దశదిశల రాజు లెల్లరుఁ ♦ దన్నుఁ గొల్వ
నా, ముని పోక్త విధులెల్ల ♦ నాచరించి
ముద్దుల కుమారు శ్రీరామ ♦ మూర్తినంత
సభకు రావించె దశరథ ♦ చక్రవర్తి. 34

ఉ. సుందర మూర్తి, కోసల వ♦సుంధర నాథుని పుత్రరత్న మా
నంద, నిమగ్నుఁడైన జన♦నాథుని మోములఁ, నయ స్వరూపుఁడై
వందన మాచరించుచు నృ♦పా! భవదాజ్ఞను రామ వర్మ నీ
ముందర, నిల్చినాడనె, న♦పూర్వ ముదంబున జేడు చూడఁగన్. 35

ఉ. ఆ సభయందు, మౌని నిచ ♦ యమ్మును, రాజ్ఞికరమ్ము; సంతత
శ్రీ సహితుండు, రాఘవుఁడు ♦ చేతుల మోడ్చుచు నిల్వఁ జూచియ
వ్వేసకలమ్ము; జిక్కెనని యెంతయు సంతసమందు చుండి, ర
ద్దిదే, సుముహూర్త మన్నటుగ ♦ నెల్ల సభాసదులున్ దలంపఁగన్. 36

తే.గీ. దశరథుండు, రాము ♦ ఁదనివారఁ గని కని
కొఁగిలించి మరలఁ ♦ గొఁగిలించి
యొడలు నిమిరి నిమిరి ♦ యుచితా సనంబిడి
పలుకఁ దొడఁగె నిటుగ ♦ ప్రజలు వినఁగ. 37

రాముఁడు-దశరథ హితోపదేశము.

ఉ. రామ! జనంబులెల్ల యువరాజుగ నిన్నె వరించినార లీ
వో, మహనీయ సద్గుణమ, యుండవు నాతొలి దొల్ల బిడ్డవున్
నామమకారమూర్తివియు, నమ్రుఁడవౌట నయోధ్య, నారమా
రాముఁడవై, వసింప, యువరాజుగఁ జేసెద నిన్ను రేపటన్. 38

తే.గీ పుష్యమీతార వచ్చెడి, పుత్తరిరేపు
అదియె, శుభదంబు యువరాజవగుట కరయ
నీవు సంసిద్ధుఁడవుగమ్ము, నేల నేల
ధర్మ విధులెల్లఁ దెలిసిన, కర్మవీర! 39

ఉ. నీవె,సమస్త ధర్మములు, నేర్చిన వాడవు, కాని మిత్రుఁగా
భావనఁ జేసి నిన్ను మహిపాలన రీతులు గొన్ని చెప్పెదన్
భావనమూర్తి! నీసచివ, వర్గము తోడనె కూడి మంతనం
బీవెపుడున్ బొనర్పఁదగు, నేమరకుండ జితేంద్రియుండవై 40

చం. వ్యసనములన్ ద్యజించి, వినయమ్ము వహించి నిజారి షట్కము
న్వెస విడనాడి నీహృదిని. నిర్మలమైన బ్రిజాను రక్తి తో
గసరక, సైన్య నాథులను, గాంచుచు వారలఁ బ్రేమతో సదా
వసుధకుఁజక్రవర్తివయి, పాలన చాతురధీ! యొనర్పుమా. 41

తే.గీ ధనము, ధాన్యమ్ము సతతమ్ము, తఱుగు లేక
వృద్ధి సేయు నృపాలుండె, పృథ్వినెల్లఁ
గీర్తివడయును బాలితుల్, కీర్తి సేయఁ
గూడుఁ గుడ్డయుఁ బ్రిజకిచ్చు, వాఁడె ఱేఁడు. 42

ఆ.వె అనెడి తండ్రిమాట, కంజలి ఘటియించి
గురున కంతమొక్కి, గూర్మి సుతుఁడు
రామమూర్తి హితులు, రాణి కీశుభవార్తఁ
దడవులేక తెలుపఁ, గడఁగి రపుడె. 43

తే.గీ పుష్యమిని రేపె మనరాఘవుండు మనలఁ
బాలనముసేయ మొదలిడు, భాగ్యమబ్బుఁ
నంచు సభ్యులెల్లరు ముదమంది వెడలు
నంత, సభనెల్ల జాలించె,నాస్థపుండు. 44

తే.గీ సభను జాలించి దశరథ ♦ చక్రవర్తి
తనదు సౌధంబు నందుండి ♦ తనయు రాము
మరల రావించి ముద్దాడి♦ మమత దీర
ఆసనంబిడి యేమొ యి♦ట్లనఁగడంగె. 45

చం. ముదుసలివైతి, నింకఁ గ్రమ♦ బుద్దినిఁ బట్టముఁగట్టనీకు నా
యెద తపియించుచున్న యది ♦ యేకవిధంబున చిత్తవృత్తి ని
ల్వదు గద యేరికైనను? వి♦లంబన మిట్టి సుకర్మమందు గూ
డదు, యువరాజవై సుఖ ♦ పరంపరలన్ మనుమీ సుపుత్రకా! 46

ఉ. ఉండిరి సూర్య రాహు కుజు ♦ లొక్కట నాదగు జన్మ తార, ని
ట్లుండుట, ప్రాణహాని యని♦యున్ గడునాపద కాలమంచునున్
ఖండితరీతి విజ్ఞులనఁ♦గా వినియుంటిని. ఇంతెకాదు భూ
మండలమెల్ల దద్దరిలు ♦ మాడ్కిని దుశ్శకునంబు లయ్యెడిన్. 47

చం. భరతుఁడయోధ్యకున్ మరలి ♦ వచ్చుటకున్ మునుపే మదీయ రా
జ్యరమఁ ద్వదీయహస్తము ప్ర♦శాంతముతో గ్రహియించుగాక నా
భరతుఁడు ధర్మవర్తనుఁడు ♦ ప్రాజ్ఞుఁడు, వాఁడు జితేంద్రియుండు నీ
సరణినిఁ బోవువాఁడు మది ♦ సంతతమున్ దయనిల్పువాఁడెగా 48

ఉ. సందియ మేమిలేదు, కడు♦ సజ్జన మార్గమువాఁడు, కాని యీ
బొందె లశాశ్వతంబులు, సు♦బుద్ధులుఁ గూడననిత్య మెంచ, నే
కొందఱొ ధర్మ తత్పరుల ♦ కుంఠితరీతి చరింతు, వార లా
నందమునన్ మెలంగుచు,న♦ నారతమెంతురు మేలె రాఘవా. 49

తే.గీ ఈవు నియతాత్మనుండు మీ ♦ యీ ఋణమ్ము
మొదలు, దర్భ శయనుఁడవై ♦ పూనఁదగును
భార్యతోఁగూడ నుపవసిం ♦ పంగ వ్రతము
వుష్యమియు వచ్చు రేపె సు♦పుత్రరామ! 50

తే.గీ ఇట్టి ఘనకార్యమునుఁ జేయు ♦ పట్టునందు
జాగరూకత వలయు, నీ ♦ సహచర తతి
నిన్నుఁగాపాడఁగాఁదగు♦ నియతితోడ
సుకృతమొలె విఘ్నపరమౌట♦ ప్రకృతి గుణము. 51

కం. అనుచున్ హితమును బల్కెడి
జనకుని మృదుభాషణమ్ము ♦ చక్కగ వినయం
బున విని, ప్రణమిల్లి సెలవుఁ
గొని తన, మేడకుఁజనె రఘు ♦కుంజరుఁ డెలమిన్. 52

రాముఁడు-కౌసల్య-ఆశీస్సులు.

ఆ.వె తన సుపుత్రుడింక ♦ ధాత్రీశుఁ డగునని
సంతసించుచున్న ♦ జనని కడకుఁ
దడవు సేయకంత ♦ దశరథ సుతుఁడేగి
మ్రొక్కి దీవనలను ♦ బొందుచుండె. 53

ఆ.వె అత్త పిలువనంప ♦ నటకేగె సీతయు
వినయ మొప్ప రాణి ♦ విధులఁ దీర్చ
::"వత్సరాముఁ" గాంచి ♦ వర్ధిల్ల దీవింప
నా సుమిత్రగూడ, ♦ నచట నుండె, 54

ఆ.వె అన్నఁగాంచి మ్రొక్కి ♦ ఆశీస్సు లందుచుఁ
దనదు విధులఁ దీర్పఁ♦ దడవు, లేక
లక్ష్మణుండు కడు వి♦ లక్షణయుక్తుఁడు
రామ చంద్రుఁగూఁడె ♦ రహిచెలంగ. 55

తే.గీ శ్రీకి మ్రొక్కి జనార్దనుఁ♦ జేర్చి హృదిని
రాజ్యలక్ష్మిఁ దలంచుచు ♦ రాఘవునకు
దీవనలొసంగు నామాతృ ♦ దేవికిట్లు
పలుకఁ దొడఁగెను రాముండు ♦ భక్తి తోడ 56

తే.గీ తండ్రి నియమించె నంబ; యీ ♦ ధాత్రిఁ బూని
నే,ప్రజా పాలనాకర్మ ♦ నెఱప, రేపె
జరుగుఁ బట్టాభిషేకమ్ము ♦ జరుపు మింక
ధర్మపీఠి మంగళప్రద ♦ కర్మ మెల్ల 57

తే.గీ నేను జానకియుంగూడ ♦ నేటి రాత్రి
నుపవసింప విధించి రా ♦ యుర్వి పతియు

(వత్సరాము-వత్సేన-వత్సమునందు; రామా యన్యస్యః వత్సరామః
వత్సమునందు లక్ష్మీగల వాడు;)

గురుఁడు ఋత్విజులునుఁ గడు ♦ కూర్మితోడఁ
దల్లి దీవింపుమీ మమ్ము ♦ దంపతులను. 58

ఆ.వె అనెడి రాముఁగాంచి ♦ యా యమ్మ కౌసల్య
హర్ష బాష్పకణము ♦ లల్లె రాలఁ
దాను చాల ఏండ్లు ♦ తలపోయుచున్నట్టి
వాంఛితంబు దీరు ♦ నంచు నెంచి. 59

ఆ.వె ఆసుమిత్ర హితుల, ♦ నటుగ,నా హితతతి
జ్ఞాతి వారి సమతఁ ♦ గనుము సతము
రాజ్య మూని సుత! చిరంజీవి వగుమయ్య
అనుచు నుడువసాగె ♦ నా సుశీల 60

ఆ.వె.+"వత్సరామ" యనుచు ♦ "వైరులు నశియింత్రు
గాక"యనుచు "దీర్ఘ కాల జీవి"
వౌదుగాక యనుచు ♦ నాశీర్వదించెను
(శీ) సమేతుఁడౌచుఁ ♦ జెలఁగ సుతుఁడు 61

ఆ.వె. నాదు బాంధవులకు ♦ మోదంబుఁ గూర్చు మీ
యనుచుఁ బలుకసాగె ♦ నది యదేమొ!
ఆ సుశీల యపుడె ♦ ఆత్మజు భవితవ్య
తనుదలంచి స్వస్తిఁయనెడు రీతి. 62

ఆ.వె పురిటియింటఁ గన్న ♦ మూర్తి స్ఫురించి యొ
"వత్సరామ"యనుచు ♦ వత్సలతను
గర్భ వతిగనున్న ♦ కాలంపుఁగలలన్ని
యెంచి యో,రిపులు నఁశించు దురను 63

ఉ. పుట్టినవాడవీవు కడుఁ బూజ్యతమంబగు తారయందుఁజే
పట్టుము రాజ్యలక్ష్మినయ ♦ భావములన్ గురుపూజ సల్పుచున్
దిట్టరివౌచు, నాకడుపు ♦ తీపి ఫలించెఁ గదా సుపుత్ర! యి
ప్పట్టున ధన్యనై తి సుమ ♦ పండెను నోచిన నోములన్నియున్ 64

తే.గీ అనుచు దీవించు తల్లికి ♦ నా సుమిత్ర
కంత "దాసోహ" మని మ్రొక్కె ♦ నమితభక్తిఁ

+("వత్సరాముచిరంజీవ, వాశాస్తే. పరివంధివఁ" ర వ వర్గ శ్లో 88. అ)

గనుచుఁ గైమోడ్పుతో నున్న ♦ నసుజుఁ బ్రీమఁ
బలుకు నగుమోముతో రామ♦భద్రుఁడంత 65

తే.గీ ఈవె రెండవ ప్రాణ మూ♦ హించ నాకు
నాదు రాజ్యమ్ము సర్వమ్ము ♦ నీదె సుమ్ము
అనుభవింపుము రాజ్య సౌ♦ఖ్యమ్ములన్ని
అస్మదీయాంత రాత్మ యీ ♦ యవని నీదె 66

చం. అనిచనె స్వీయ సౌ ధమున♦కారఘుకుంజరుఁడాత్మ పత్నితో
జనపతి యాటకున్ విహిత♦ శాస్త్రవిధుల్ నెరవేర్చి, నాటి, రే
యిని గురుఁడౌ వసిష్ఠముని ♦ యింటికి వచ్చెడినంచు వేచియుం
డెను నుపవాస దీక్షుఁగొన ♦ శీవిగఁ జుక్కల జూనిఁ జూచుచున్ 67

రాముఁడు-వసిష్ఠుఁడు

మ. మరునాడే యువరాజుఁ జేసెడిదినం ♦ బై యుంట, రాజేంద్రుఁడా
గురునింగాంచి సమస్త వస్తుచయముల్ ♦ గూర్చన్‌విధించెన్ ముషీ
శ్వరు డచ్చే నెలవిచ్చి మంత్రులకు, కౌ♦సల్యా సుతున్ జేరి; శ్రీ
కరమౌ సద్విధులెల్ల సక్రమముగాఁ♦ గావింప నేగెన్ వెసన్ 68

తే.గీ ఎన్ని ప్రాకారములు గల్గి♦యున్న, నేమి?
ఎట్టి యాటంకములు లేక♦ యే,గురుండు
జానకీరాఘవులఁ జేరె♦లోని కరిగి.
సంతసిలివారు మునికిఁ "దా♦ సౌస్వ" యనిరి 69

తే.గీ ఆతఁ డిక్ష్వాకుకులగురుఁ♦ డౌట వలన
రాఘవుల కెల్ల సంప్రీతిఁ♦ గ్రాలుచుండె
నంతెకాదు మహామని♦యై, యనంత
సిద్ధిఁ గని నట్టి శిష్ట వి♦శిష్టుఁ డతఁడు 70
మునిమాన్యంగని ♦ మోదముతో
వినుతింజేసిరి ♦ ప్రేమ మెయిన్
తనువుల్ నాడమా ♦ ధన్యములం
చని పాదంబుల ♦ నంబువుతో 71

తే గీ కడిగి, శిరసావహించి యా ♦ కంకణముల
వంశగురు వైన మునివరు ♦ పాదతీర్థ

మబ్బె "ధన్యోస్వ"యనిరంత ♦ నమితభక్తి
జానకీరాఘవులు ♦ నమస్కారమిడుచు. 72

ద్వి. చిరునవ్వు మొలకెత్తఁ♦ జేమోడ్పుతోడ
నరవింద పత్రాక్షు♦ నాముని కాంచి
పరమేళ! లక్ష్మీశ!♦ ప్రభవించినావు
ధరపైన రావణుఁ♦ దలలఁ గొట్టంగ. 73

సీ. ఏ పాద జలములఁ♦నీకుండు తలఁ చాల్చిఁ
శివుఁడౌచు దేవ వి♦శిష్టుఁడా యె
ఏ పాదతీర్థంబు♦పాపహరంబుగాఁ
దమిఁ జేసి మా×తాత♦ధన్యుఁడా యె
ఏ పాద యుగళమ్ము♦ప్రాపాట సంసార
సాగర తరణియౌ♦సాధుతతికి
ఏ పాదపద్మమ్ము♦ లెంచిన మాత్రాన
సంచితవాసనల్♦ సమసి పోవ

తే.గీ అట్టి మహనీయ దివ్య ప ♦ దాబ్జ సీమ
నిలిచిఁయుంటిని ధన్యుఁ డ♦నేన సుమ్ము
నినుఁ బఁరంధాము, వై కుంఠ ♦ నిలయ వాసుఁ
గాంచి పూజించి తరియింపఁ♦ గలిగినాఁడ. 74

కం. నీవే గురుఁడవు, సృష్టికి
నీవే కర్తవును, భర్త♦ వీవే సుమ్మా
దేవతల కిడిన వరమున
నీ వీటు భువిఁ బుట్టినావు ♦ నిజ మిది రామా! 75

ఉ. యోగవిశిష్ట దృష్టి నిను ♦ యోగులు గాంతురుగాని నీదు సం
యోగముఁబొంది సత్కృతుల♦నొందుచు నీ గురుపూజలంద నౌ
యోగముగల్గె నాకె, భువి♦నుంటిని దేహముతోడ నిర్గనన్
సాగర కన్యకాపతి! ని♦ శాచర శిక్షక! సాధు రక్షకా! 76

శా. మాయామేయ జగత్పితామహుఁడవై ♦ మానాథ!లోకార్థమై
మాయాచ్ఛాదిత మానవాకృతిఁ జరిం♦ పన్ జానకీ లక్ష్మితో

× తాత - తండ్రియగు బ్రహ్మ

ఆయా ధర్మనిరోధి రాక్షసుల సంహారార్థమై పుట్టి నా
వోయీ! మీదు పురోహితుండనయినేనుంటిన్ నినున్ గాంచఁగా. 77

ఉ నాయన! రామచంద్ర! రఘునాయక! అచ్యుత! జానకీవరా!
నీయవతారముందెలియ, నేర్చిన, తాపసినేను, బ్రహ్మమున్
నాయెడ కూర్మి మైతెలిపె, నాకనివాసుల, సజ్జనావళిన్
బాయక ధర్మరక్షకుఁడ, వై యిలఁ బుట్టెద వంచు నీ వితన్, 78

శా. పౌరోహిత్యము పాపమంచెరిగియున్, బాయన్ గదాదాని నే,
శ్రీరాముండొక కాలమందు పుడమిన్, శ్రీరామతోఁగూడ,లో
కారాధ్యుండయి పుట్టునంచు విని ధ్యేయంబైన యామూర్తి, నా
త్మారామున్ గనవేచియుంటి నిటుగన్, "ధన్యోస్మి"నారాయణా! 89

తే.గీ నేనె గురువుగఁ జరియింతు, నీ స్వరూప
మేరికినిఁజెప్పదలఁపఁ,రఁ, మేళ! రామ!
భూమి నవతార మెత్తిన, ::"పూర్వసంధ్య"
విజయ మగుగాక దుష్టులు వీగిపోవ. 80

శా. మాయామేయ జగన్నియామకుఁడవై, మౌనీంద్రులంగూడ, నీ
మాయన్ ద్రోయఁగఁ జూచెదో? ఎరుగుదున్, మాదేవిగాజానకిన్
కాయంబూని నృపాత్మజుండవగుచున్, కౌసల్య సంతానమై
ప్రీయంబంది భవిష్య దర్థము నటింపన్ జూచు నిన్నెంచెదన్. 81

తే.గీ ×ఆది నారాయణాయ తు, భ్యం నమోస్తు
భక్త సంరక్షకాయ తు, భ్యం నమోస్తు
పతిత జన పావనాయ తు, భ్యం నమోస్తు
అమల భక్త భక్తాయ తు, భ్యం నమోస్తు. 82

ద్వి. అనిపెప్ప వాల్మీక, యారాముఁగాంచి
చనినాడు సిద్ధుఁడు, ముని తల్లజుండు 83

తే.గీ పాహి మాం, పాహిమాం, ప్రణవ స్వరూప
పాహి మాం, పాహిమాం, రఘువంశరామ

::(పూర్వసంధ్య = పూర్వప్రతిజ్ఞ)
×(అధ్యాత్మ రామాయణం సర్గ-2)

పాహిమాం, పాహిమాం, వట ◦ పత్రశాయి
పాహిమాం, పాహిమాం, పాహి◦పాహి పాహి 84

తే.గీ అనుచు నిశ్వాకు కులగురు◦డంత వెడలె
వేద విధులన్ని దీర్చి దీ◦వించి రాము
జన్మసాఫల్య మొందిన ◦ సరణి నెంచి
ధాశరధి భావి కార్యంబు◦ దలంచి తలంచి. 85

:: నారదుడు శ్రీరాముని సందర్శించుట

మ. లలితశ్యామల దేహవల్లి వెదజ◦ల్లం గాంతి పుంజంబులన్
విలసత్ కౌస్తుభరత్న భూషణరుచుల్ ◦ పెంపొంది మైదీవ రా
జిల, సీతాసతి వీవ చామరముతో ◦ సింహాస నా సీను◦డై
లలినుండెన్ జిలువెన్నెలన్ ముదమునన్ ◦ రాముండులీలాహృదిన్. 86

ఉ. కాలము వేళయున్ మరువ◦గాంగల రీతిగ, మేళవించి, తం
త్రీ లయ బద్ధ గీతఫణి◦తిన్ ×మహతిన్, మృదు నాద సంప్లుత
శ్రీలు మనోహరంబుగ, న◦శేష జగన్మయ మౌచు, రాఘవుం
డాలనసేయ షడ్జము; మ◦హాగతి భక్తుడొకండు పాడెడిన్. 87

ఉ. హాయిగ వీణ మీటుచు, వి◦హంగ పథమ్మున, రామనామ, సం
ధాయక భక్తి తత్పరత ◦దాళము రాగము మేళవించుచున్
మోయ్యగ, గజ్జలున్, జిఱుత◦లున్ భువికిన్ దిగివచ్చు చుండె నా
ప్యాయముగాగ నారద మ◦హాముని, నృత్యముసేసి పాడుచున్. 88

తే.గీ అతడు శుద్ధ స్ఫటిక కాంతి◦నలరు వాడు
మౌని కుల శేఖరుడు సిద్ధు◦డైన వాడు

:: నారదఃనారదేతి:-నరస్యేదంనారం. అజ్ఞానం. తత్ద్యతి ఖండయతీతి నారదః. దో అవఖండనే ఇతి ధాతోః యద్వా నరతి సద్గతిం పాప్నియతీతి నరః పరమాత్మా. శ్లో. నరతీతి నర◦పోక్తః పరమాత్మా సనాతనః. ఇతి భారత వచనాత్. త్వదిషయక జ్ఞానం నారం తద్దదా త్యుపదిశ తీతి నారదః

నారదుడు:- మనుష్య సంబంధ అజ్ఞానమును ఖండించువాడు. నరుడనగా పరమాత్మ. ఆ పరమాత్మ జ్ఞానము నిచ్చువాడు నారదుడు:-

×(మహతి:- నారదుని వీణ పేరు. సరస్వతి వీణపేరు కచ్ఛపి. తుంబురుని వీణ పేరు కళావతి)

దివిని భూమినిఁ దిరుగాడు, తేజు వాఁడు
లోకహిత మెంచువాఁడు త్రిలోకచారి. 89

వాసుదేవ! ముకుంద! కేశవ! భక్తవరదా! నమోనమో
ఆసురాంతక! శిష్టరక్షక! ఆదిపురుషా! నమోనమో
కోసలేశ్వర! జానకీప్రియ! గూఢచరితా! నమోనమో
భా సమాన యశో విశాంపతి! వైరిహారణా! నమోనమఃు 90

క. అనుచున్ బాటను మహతీ
స్వనమున మేళంబుఁజేసి, చదలు ధ్వనింపన్
జనము కనంగ నయోధ్య కుఁ
జనుదెంచెను ఋషివరుండు, చంద్రుఁడు వెలుగన్ 91

తోవక వృత్తము శ్రీరఘురాముని, సేవను బొందన్
నారదుఁడంతట, నమ్రితఁజొచ్చెన్
సారస నేత్రుని, సాధములోనన్
గౌరవ మొప్పఁగ, గాంచెను రామున్. 92

పాదవ వృత్తము సాగిలి మ్రొక్కుచు, జానకి తోడన్
వేగమ రాముఁడు, విశ్రుత మౌనిన్,
యోగ విశిష్ట! సు, యోగము గల్గెన్
స్వాగత మంచనె, సంతస మొప్పన్. 93

ఉ. నారద మౌని సత్తమ! య, నారత లోక హితాభిలాషి! సం
సారులమైన మా కెటుగ, సాధ్యము నిన్నన! నీదు దర్శనం
బారయ పూర్వ పుణ్యము క, దా! సఫలీ కృతమాయె జన్మ, సం
సారులుఁగూడ నొక్కతరి, సాధు సమాగమ మొందకుందురే! 94

ద్వి అనునంత రాఘవుం, డామౌని పలికె
వినుమంచుఁ జిరునవ్వు, వెలయంగ వేడ్క. 95

ఉ. ఆరయ సర్వలోకముల, కంబవు నబ్బవుఁ నీవ, నీదు సం
సారము పెద్దదే! నిజము సత్యము, సృష్టి కనాది భూతమౌ
ధీరుఁడవీవ! దానికి నతీతుఁడవై చరియించు వాఁడ నీ
దారయ మాయయే కద? న, దా కను నామెయె లోకసంతతిన్. 96

తే.గీ. కట్టి సంసార మీ దంగ ♦ నేరి తరము!
ఆధ్యునకుఁ దప్ప, లోక హి ♦ తాభి లాష!
సర్వము, నశింప, వట పత్ర ♦ శాయి, వగుచు
విశ్వ లీలల, ఘటియించు♦వేద వేద్య! 97

ఉ॥ నే నహా! నీకుఁ జెప్పఁగల♦నేర్పరినా? భువన♦తయంబు, నీ
లోనఁ, గలట్టిదేకద! యె♦ఱుంగుదు. నన్నిటు మోస పుచ్చెదో!
కానని, వాని నూతఁగొని♦కానఁగ నెంచెడి ప్రాకృతుండు నా
గానఁగ నెంతువే? భువన♦ కర్తవు భర్తవు నీవు రాఘవా! 98

తర అరయ నీ భువన త్రయంబు మ♦హా గృహంబగు నీకె పో!
ఱము పర మెఱుంగని యట్టి మాయయె♦పాయకుండెడి జాయ యౌ
వారణముం గనలేని సృష్టికి♦ ఆది భూతము మాయె, పో
పరుఁడవై యిది ఎల్లఁగాంచెడి♦పృచ్ఛ నీ దగు నిత్యమై. 99

తే.గీ. నీవెగా విష్ణుమూ ర్తివి ♦ నీదు సీత
లక్ష్మియే కాదె? శివుఁడవు ♦ రామ నీవు
ఈశ్వరియె సీత, పద్మజుం ♦ డీవె, వాణి
సీత, సూర్యుండ వీవెదు ♦ సీత ఛాయ 100

తే.గీ. ఇంద్రుఁడవు నీవు, శచి సీత♦ యింతి నీకు
అగ్ని వీవు, స్వాహా దేవి ♦ యవని జాత,
రుద్రుఁడవు. సీత రుద్రాణి, ♦ లోకమందు
చెల్పు స్త్రీ వాచకంబు నీ ♦ దేవి సీత 101

తే.గీ. పురుష వాచక మీ వెదు ♦ పరమ పురుష
"నా స్తి" మిము మించి లోక త్ర ♦ యంబు నందు
"నా స్తి" రూప మాకారము ♦ నాయుధమ్ము
"నా స్తి" నెలవొండు! పురుషుండ ♦ వెాట నీవు. 102

తే.గీ. ≒ భక్తులకుఁ గోచరింతువు ♦ భక్త భక్త!
అంతరిక్షంబు విస్తృత ♦ మయ్యు విడువ
బాణములు లేని విలుకాండ్ర ♦ పగిది సుమ్ము
బుద్ధి నశియింప గోవిందు ♦ సుద్దు లనరు 103

≒ (రామోప నిషత్తు నుండి)

తే.గీ. నీదు సద్గుణ రాశి వ ♦ ర్ణింప నగు నె
శబ్దములు లేమి భక్తుఁడు ♦ స్తబ్ధుఁడగును.
తావకీన పదంబులఁ ♦ దగులు వాఁడు
నీదు పద పద్మములుఁగొల్చు ♦ నియతి వాఁడు 104

తే.గీ. గాంచి జ్ఞానంబు ముక్తినిఁ ♦ గాంచుఁదుదకు
అరయ త్వద్భక్త భక్త కిం ♦ కరుఁడ నేను
మోసపుచ్చక నన్నింకఁ ♦ బోరివు మయ్య
రామ! సర్వజ్ఞుఁడవు నీకె ♦ ప్రణుతిఁ జేతు
బ్రహ్మ నిను గూఱ్చి చెప్పెనో ♦ పరమ పురుష! 105

తే.గీ. దివ్య మంగళ విగ్రహా! ♦ దేవ దేవ!
భవ్య చరితాత్మకా! రామ! ♦ పార్థివేంద్ర!
రమ్య గుణధామ! జానకీ ♦ రామ! రామ
పాహిమాం, పాహి, రామ తు♦భ్యం నమోస్తు 106

చం. దరవాసితాన నుండగుచు ♦ ధాత్రిజ భర్త రమా విభుండు, సా
దరమున బల్కు- మౌనికి య♦థా విధి, నా శపథంబు, దీరు, నే
ధర నవతార మెత్తిన క♦థా స్మృతి దప్ప దు, నారదా! హృదిన్
స్థిరమది, రావణాసురు వ♦ధించెద నిల్వెద ధర్మ మీ యిలన్. 107

చం. దివిజుల కిచ్చినట్టి నుడిఁ♦దీర్చెదఁ, గాలము కూడి రావలెన్
భువి, జనియించు జీవులకు♦పుణ్యము పాపము పండఁ గావలెన్
అవగుణ రాక్షసావళి వ♦ధార్థమె పుట్టితి ధర్మ మూనెదన్
భువిజ, నెపంబునన్ దునుమ♦ఁబూనెద దుష్టుల ధర్మరక్షకై. 108

చం. తెలియని దేది లేదు ప్రకృ♦తిన్ సకలంబును నే నెఱుంగనే
యిల జనియించినట్టి పని♦కేగెద రేపె, ధరా తనూజ తో
గలసి వనీస్థలిన్ దిరుగఁ♦గా యతివేషముఁ బూని, రావణున్
బలిమిని జంపి రక్కసుల♦వర్తనమున్ సరి చేయ నెంచెదన్. 109

తే.గీ. పదియు నాలుగేండ్లు♦వనవాసముంజేసి
నేలఁగూల్తు రావ ♦ణీయ బలము
సురలు ముదముఁ గాంచఁ ♦ బరిమార్తు నసురుల
ధర్మ రక్షఁజేసి ♦ ధాత్రి యందు. 110

చం. అనిన ప్రతిజ్ఞ వించు సుర ∘ లందఱు సంతస మంది రాదివిన్
మునివరుఁడో కరంబులను ∘ మోడ్చి శిరంబున రామ పాదముల్
గనుచుఁ బ్రదక్షణించి రఘు ∘ కాంతుని భక్తిని మూడు మారు లా
తని హృదినిల్పుచున్ మహితతత్రులమీటుచుఁ బాడుచుంజనెన్.111

మాలిని. జయము, జయము దేవా ∘ శాశ్వతానంద ధామా
జయము జయము రామా ∘ సత్య సౌందర్య రూపా
జయము, జయము శ్రీశా ∘ సద్గుణోపేత వీరా
జయము. జయము విష్ణూ ∘ సర్వలోకైక జిష్ణూ 112

చం. అనుచు విహంగ వీధిఁజను ∘ నామునిఁ గాంచి రయోధ్యలో జనుల్
వినతు లొనర్చుచున్ సురలు ∘ వింటిమి నీనుడి రాము మాటయున్
బని యిక దీరునంచనిరి ∘ స్వాగత మిచ్చిరి హృష్ట చిత్తు లై
మునియు నదృశ్యుఁడై చనెఁబ్రి∘మోదముతోడఁ ద్రిలోకచారియై.113

ఆశ్వాసాంతపద్యములు

ఏమిది రాఘవా! కలము∘నెత్తినవాఁడ నయోధ్య కాండమున్
నీమముతోడ వ్రాయఁగరు ∘ ణింపవ? వాసిముగింప నోప నా?
"రామ" యటంచు సంస్తుతిని∘ వ్రాసితి నంతట వామ పార్శ్వ మం
తా మెయిఁబఱ్ఱువాత రుజ∘దాఁకెను మాటయు రాదు నోటికిన్. 114

చం. గ్రహములు నీదు సృష్టికద ∘ రాహువు కేతువు గూడ స్వేచ్ఛమై
నిహపరదాయకంబులు, త్వ ∘ దిచ్ఛమెయిన్ గ్రహచారముండుఁగా
గ్రహము లొనర్చు బాధలను ∘ రాగల కీడుల నాపఁజాలవో
రహి నినుఁగొల్చువార ల పు∘రాకృత కర్మ నశింపఁజేయుచున్. 115

ఉ. ధర్మముఁబూని కారడవి ∘ ధాత్రిజఁగూడి సలక్ష్మణుండవై
మర్మములేక జొచ్చితి వ∘ మాయికులన్ దయఁజోచు దీక్ష, నా
కర్మఫలంబదేమొ? ననుఁ∘గావఁగరావు త్వదంఘ్రి యుగ్మమున్
బేర్మినిఁ గొల్చువాఁడ కద? ∘ వేగముగా రుజఁబాపు రాఘవా. 116

మ. కుశిచేతన్ లిఖియింపఁగాఁ గలిగితిన్ గోదండ పాణీ! రుజన్
మడియుంజేయఁగ రమ్మురమ్మనిన నా మాటల్ చెవిన్ సోకె, నీ
యెడ, సంజీవిని దెచ్చియిచ్చి తివో, వే రీతిఁ గావించి తో
వడిగా మూఁడవనాఁడె నోరు చెయికాల్ వచ్చెంగదా రాఘవా! 117

ఉ. నీ దయ యెట్టిదో? యెటుగఁ నెయ్యముఁ జూపెదో నీగతిన్ గనన్
రాదు, కనంగలేమి చెడు రాదు, నితాంతము భక్త సంతతిన్
సాందరదృష్టితోఁ గనెడి స్వామివి, నిన్నిల, నమ్మువారలన్
గాదనఁ జుమ సత్యము దిగంతములంటఁగఁ జాటి చెప్పెదన్. 118

చ. ఇక కలముం గ్రహించెద, మఁ రే విధమౌ నవరోధమింకఁ, గాం
చక, భవదీయ సత్కృపను శ్లాతలనాథ! అయోధ్యగాధఁ బూ
నిక రచియింపఁ జేతువని నిశ్చల నిర్మల బుద్ధి నీదు. పా
దుకలు లభించుదాఁక విన తుల్ గడుఁ జేయుచు వెంటనుండెదన్. 119

శా. పూజా పుష్పముగా నొనర్చి తి నొడల్ పూజింప నీ పాదముల్
రోజూ రోజును, గాని యీ తను వహో రోగంబుచే మగ్గిగాఁ
వ్యాజంబేమి? పరీక్షయా? వపువు దేవా! తేజుఁ గోల్పోయి, నీ
పూజార్హంబగు నొక్కొ? వాడిన సుమంబున్ బోలదే? రాఘవా. 120

శా. కాలాం భోధర కాంతి కాంతమగు నీ కాయంబు సేవించెదన్
హేలన్ నిత్యము కాని యీ మెయికి సుంతేనిన్ భవత్తేజ మే
లా లాభింపదు? చూచి తృప్తిల వదేలా యందువా? జూచుచున్
బాలాకాలము దేహమున్నిలుపుమా, సత్యా? శివా? సుందరా? 121

తే. ధర్మసాధన భూత మీతనువె యగుట
బ్రతికి యున్నంత కాలంబు భద్ర గతిని
రుజ విహీనంబుగా నైన తేజు గలిగి
నిన్ను సేవించుటకె మేను నిలువ వలయు. 122

శా. మాయా మానుష రూపముంగనిన నీమాయా విలాసంబులే
ధ్యేయంబై మనుచుంటయే సుకృతమై యీ జన్మ సాఫల్య మౌ
కాయం బెంచగఁ రోగపీడితముగాఁ గాకున్నచో మాతర్మే
వ్రాయం జాడఁగఁగల్గుదేహి? రఘు వీరా నీదుసత్కావ్యముల్. 123

శా. కొమరులు లేరటంచు భువిఁ గొందఱు దుఃఖదచాగ్ని దగ్ధు లౌ
సముచిత భాగ్యభోగ్యములుఁ చాలవటం చని కొందఱార్తు లా
అమలుని, శాశ్వతున్ సకలుఁ నాద్యుని నిత్యసుఖ ప్రదాత, నా
అమృతమయున్ బరాత్పరునిఁ ఆప్తునిఁ జూడఁ దపింప రేలకో. 124

శా, ధనమునుఁ దోడఁబుట్టువునుఁ దల్లియుఁ దండ్రియు నాలి బిడ్డలున్
జన నుతిఁగన్న కీర్తియు, విఁశాల ధరా స్థలి పాలనంబునున్
జనక సుతాఖి రామ! భవఁసాగర మీదఁగ నావ యౌనె, నిన్
గనఁగఁ దపంబు సల్పుట సుఁఖంబగు సత్పథ మౌను జీవికిన్. 125

గోవింద రామాయణము — పాదుకా పట్టాభిషేకము-అను
కావ్యమునందు పరిధమాశ్వాసమగు రాజ్యాశ్వాసము
స మా ప్త ము.
శ్రీ శ్రీ శ్రీ

ఓమ్

శ్రీ గోవిందరామాయణము

మాయాశ్వాసము

మాయను సృష్టించుచు, నా
మాయనె జన్మించి ప్రకృతి, మాయకు లోనై
శ్రేయుఁడవై మసలెడి నా
రాయణ! త్వ దనంత గుణము, లారయ వశమే. 1

అయోధ్యానగరము - కోలాహలము

కం. ఎచ్చటఁ జూచినఁ బ్రజలే
వెచ్చిన మోదంబు తోడ, హేలాగతి నా
రచ్చల నిండిరి రాఘవు
మెచ్చుచుఁ గాంచుచు నయోధ్య, మేలగు సొబగున్. 2

ఉ. ఆ పురపాలకుండు బహు, ళా ధ్వర సంచయ ధర్మ కర్మ దీ
క్షా పరుఁడై న వృద్ధుఁడు వి, శాంపతిఁ గా సుతు జ్యేష్ఠు, సత్య ని
ష్ఠా పరతంత్రు రాఘవుని, సల్పఁ దలంచె, నయోధ్య యింక, శో
భా పర దేవ లోకముగ, నంతనె మారుట గొప్ప వింతయే. 3

ఉ. శ్రీయుత రాజ్య వైభవము, చేకుర మౌని వసిష్ఠు నాజ్ఞ, నా
రాయణుఁ బూజ సేసె రఘు, రాముఁడు జానకితోడఁ గూడి, నా
రాయణ మంత్ర రాజము వి, రామము లేక జపించి, వెన్నెలన్
హాయిగ రత్న పీఠి జన, కాత్మజ తోడుత నుండె వేడుకన్. 4

తే గీ. రాముఁ డుపవాస మున్న తె, అంగు నెల్ల
నా వసిష్ఠుండు తెల్పఁగా, నాలకించి
దశరథ నృపుండు చేరె నం, తఃపురంబు
కుశల వార్తఁ బ్రశాంతిమై, కునుక రేయి. 5

కం. రామాయను శబ్దం బే
ధీ మంతులు పండితాళి। తెలియని వారల్
వ్యామోహాంబునఁ బల్కుచుఁ
గామింతురు గద అలౌక్య। కర్మల రామున్. 6

తే.గీ. మంచి చెడ్డలు రెండును। మహిఁ జెలంగు
నొకట, నొక దాని వెను వెంట। నొకటి పరఁగు
నీ డ రాముని గూడ వె।న్నాడ దొక్కొ!
ప్రకృతి నై జము వీడ, దె।ప్పటికి నైన 7

తే.గీ. అతి మనోజ్ఞమై యొప్పెడి। నయ్య యోధ్యఁ
గనుచు ముదమొందు వారు రా।ఘవుని జనము
లో, న సూయతో మ్రిగ్గెడి। లోకు లుండ్రె
పుట్ట లే దట్టి వారలా। భూమి యందు 8

తే గీ అందఱొక రీతి భావించి। యుందు రొక్కొ!
భరతుఁడే డిటి? రా లేదొ। పట్టణంబు
మా మ యిలు వీడి ఏలకో!। మరలఁ? డనుచు
గుస గుసలు సల్పు చుండిరి। కొందరాండ్రి. 9

మంథర జన్మ వృత్తాంతము

తే.గీ. () జ్ఞాతి దానినిఁ గుబ్జను। జనకుఁ డిచ్చెఁ
నైక కరణంబుఁగాఁ బెండ్లి। కాలమందు
రాఘవుని యెడ మది పగ। రాజు చుంట
కోప ఘూర్ణిత యై యుండెఁ। గుబ్జ యొకతె. 10

తే.గీ. శ్రీ రఘూద్వహ పట్టాభి।షేక వార్త
సకల జనులకు సమకూర్చె। సంతసంబు
దివిజులకు మాత్ర మది వగఁ। దెచ్చి పెట్టె
త్వరగఁ జనినారు వాగ్దే వి।దరికి వారు. 11

ఉ. మాకు వరంబు నిచ్చి పరి।మార్పఁగ రావణు, జన్మమె త్తియున్
లోకవిభుండు, మాయఁబడి। లోకులు మెచ్చ, నయోధ్య రాజ్యమున్

() జ్ఞాతిదాసి-వాల్మీకము) 10 వ సర్గము జ్ఞాతుల దాని

జేకొనునుండె విస్మృతిని; చేయగలట్టిది లేదొ రావణున్
డీకొని చంపగాఁ గల, కఁడింది మగండు నరుండు రాముఁడే. 12

చం. వనమున కేగ కున్న, రఘుఁవర్యుఁడు రావణుఁ జంపు శెట్లు? సై
తను వని రావణుండు తనఁధారుణికిన్ గొనిపోవు శెట్లు? లు
ర్వినిఁగల వెక్కు రాక్షసులఁ బెంపడగించుట యెట్లు? భారతీ!
పనివడి రాఘవున్ వనికిఁబంపుటయే తగు కార్యమిత్తఱిన్. 13

చం. పలుకు పొలం తి!మమ్ములఁ గృఁపామతి నేలఁ దలంతు వేని సై
విల కిపు డేగి మంధర మెఁయిన్ నివసించి, వచింపఁజేయు మీ
చెలిమినిఁ గైకకున్, హిత వుఁశ్రీవరుఁబంప నరణ్య భూమికిన్
దొలి, మలి కైకఁజొచ్చి, నృపుఁతోఁ బలికింపుము కార్యసిద్ధిగాన్. 14

తే.గీ. అటుగఁ గావించి మరలి రాఁవమ్మ దివికి
ననుచు మొర్రిక్కగ దివిజు, లాఁయమ్మ వల్లె
యనుచు భువి కేగు మంధరఁనావ హింప
బిదపఁ గైకనుఁ జేరఁగాఁమదిఁ దలంచి 15

ద్వి. అని పల్కు దివిజుల, కా బ్రహ్మ పత్ని
కనుడంచు నిటనుఁగాఁగల గతుల. 16

ఉ. మీ పని దీర్ప రాఘవుని, మేదినికిన్ యువరాజు నేయఁబో
భూపుని యత్నమున్, విఫలమున్ బొనరింపఁగ నొక్కకుబ్జయే
యోపు, నయోధ్య నాపడతి, యుండెఁగదా, యటె మంథరాఖ్యతో
నాపెయె కతుఁదీర్చికొను, నాతఁడు నేఁడిల నేలఁ జాలునే. 17

తే.గీ. ఆ సురాసుర సంగ్రామమందు మును, వి
రోచన సుత, మంధర సదాఁకాచి కాచి
సురల వేధించె, మాయలఁ బొక్కి చొక్కి
స్త్రీ యనుచు నింపుడుఁ సంహరింపఁడాయె, 18

తే గీ. అంత విష్ణువు పురికొల్పఁనతివ వైన
విసిరె వజ్రాయుధమ్ము నాఁసురవైరి
దాన మంధర కుబ్జయైఁపూనెఁ దపము
హరిని సాధింపఁ గడు నిశ్చలాత్మ యగుచు. 19

ద్వి. పగఁ బూనితా నంతఁ బ్రతిపఱు మూని
వగవోవ విధిఁ గోరెఁ వర మొండు గుబ్జ
తే.గీ. ఎఱుక లే దీమె పుట్టుక, యీ ధరిత్రి
ఎక్కడిదో! యెప్పు డెచ్చోట, నెటుగఁ బెరిగె
నెటుల కైకను జేరెనో, ఎరుక కాదు
కైక తోడ నయోధ్య లోఁ, గాలు పెట్టె. 21

కం.× గంధర్వీ రూపముఁ గొని
మంథర దుంధుభి యనంగ, మారుచుఁ దపమున్
సంధించెన్, వారిపై కసి
బంధించెన్, గద హృదిని, విధి, వరమున్ గోరెన్. 22

ద్వి. దశరథ సూనుఁడై, ధాత్రి జనించు
యశ మొందు నా విష్ణు, వా నాడు నీవు. 23

ద్వి. కసిదీర్చు కొనెదవు, పసికట్టి యదను
వసియింపఁ జేతువు, వన భూము లందు 24

ద్వి. కైకమ్మ చాని వై, గార్యిలు దీవిలను
లోకంబు తపియించు, పోకడన్ గలిగి. 25

ద్వి. అని తాత వర మీయ, ఆ కుబ్జ యటుగఁ
బనిఁ జేయనున్నది, భయ మేమి లేక 26

ద్వి. సురలంత సంతోష, భరితులై రారు
పరమాత్మ దీర్చును, వర మించు వారు

ద్వి. భువి వైపు చూతురు, దివిజు లౌ వారు
అవతార మూర్తిని, ఆత్మలన్ నిలిపి. 27

కుబ్జ - అయోధ్య - శృంగారమును జూచుట

తే.గీ. రామ చంద్రుని లోకైక, రాము నపుడు
కాదనెడి వారు భువి నేరుఁగాన రారు
కుబ్జ యొక్కతె కైకమ్మ, కూర్మి చాసి
కలతఁ జెందె నయోధ్య లోఁ, గాంచి సొబగు. 28

× గంధర్వి: మంథర = వాల్మీకము; 25 వ సర్గలో విశ్వామిత్రుఁడు, రాముఁతో చెప్పిన విషయము; పూర్వమింద్రుఁడు, మంథరయను విరోచన సుతను నుక్కఁ గనించెను.)

తే.గీ. సౌధ రాజంబు పైకెక్కి, సకల దిశల
గలయఁ జూచి, యయోధ్య శృంగారమెల్లఁ
దోటి దానిఁ బ్రశ్నించి యా, బోటి వినెను
రాము యువరాజు సేయు కార్యక్రమమ్ము, 29

తే.గీ. తలను బంకించి యా కుబ్జ, తలచి యేదొ
రివ్వు రివ్వున కైకమ్మ, దవ్వుఁ జేరి
కని ప్రశాంతిమై నిదురించు, కైక కంత
నిను మఁడించిన కలతమై, ననగ సాగె. 30

కైకసి - మంథర - హితోపదేశము

చం. ఒక పరి, చూడవమ్మ, పరి, యెప్పెడి నేడె, విసూత్న కాంతి, నీ
కిక నిటు తావు లేదు, భువి, నేలెడు కోసల పుత్రిసూనుఁడే
సకలము, రేపె నీదు చెయిఁజారెడుగా యువరాజు రాముఁడై
వికలతఁ గూర్పఁడే, సవతి, బిడ్డఁడు నీ కెటు, కూర్మిఁ జూపెడిన్. 31

సీ. దాసివై కౌసల్య, దాసివై మననగు;
కైకమ్మ నీ కర్మ, గాంచవమ్మ
భరతుండు నీ పట్టి, చరియింపఁ దప్పదు;
రామ కింకరుడై ని, శ్చితరమ్ము
రాజ్యలక్ష్మీ కర, గ్రహణ మన్నకు రాగ,
భరతుఁ డన్నకుఁ, గాళ్లు పట్టునమ్మ
లక్ష్మణుం డన్న చ, త్రంబుఁ బూనంగ; నీ
భరతుండు తలఁదాల్చుఁ, జామకలను.

తే.గీ. ఇంతి యే సుమ్మ మీ గతి, యింక నమ్మ
కాంచు భరతునిఁ బదిపంథిఁ, గాఁగ, నతఁడు
వనికిఁ బంపునో చంపునో, భరతు నెపుడొ
ఏమి సేయునొ రఘు రాముఁ, డేరి కెఱుక? 32

తే.గీ. మేల్కొనుము తల్లి యిక నైన, మేలు కొనుము
సల్పి తవ మాన మెపుడుఁ గౌసల్య కీవు
రాజు నీ మాట వాఁడను, మోజు చేత
ఆమె మఱచునె నీ కింకఁ, బాము లె కద! 33

ఉ॥ వీడగదే పరాకుఁ బృథి॥ వీతల నాథుఁడు నీదు భ ర్తయే
కిడొనరింప నుండె, మఱి॥కేల్ మొగిడించెదొ, నిన్ను నీవు కా
చాడుకొనంగఁ జూనెదవొ॥ పైఁబడనున్న దురంత దుఃఖమున్
జూడవొ! రే పె, నీ సవతి॥ సూనున కిచ్చెడి రాజు రాజ్యమున్, 84

అ.వె. అందకత్తె నంచు॥ నా రాజు వలపుల
కుప్పనంచు ముదముఁ॥ గొందు వెపుడు
రామ మూ ర్తి తల్లి॥ రా రాణి నేటికి
రాజ మాత యగును॥ రాణి రేపు 85

కం. వలపుల మేటులు మగ వా
రలు వారల నమ్మ, రాదు॥ రాణీ విను మీ
లలి, నీ యంకపు శయ్యను
పలుకాడదె దశరథుండు॥ పలు వేర్మొక్తుల్. 86

కం. తుదకెట్టులఁ జేసెను పో
పుదిఁ బుట్టదొ భరతుని కిడ॥మహినిన్ బ్రేమన్
విదితంబే కద నీ ప్రియు
హృదయం బిక? కైక నేని॥ నెంచడు క్రియలన్ 87

అ.వె. అనెడి దాసిఁ గాంచి॥ యామె గాంచదు తృప్తిఁ
జెవినిఁ బట్ట లేదు॥ చెప్పిన నుడి
అపుడె తాను వింట॥ నభిషేక వా ర్తను
కొమరు రాముఁదలచి॥ కోరు శుభము. 88

కం. ఈ సంతోషపు వా ర్తను
దాసీ! చెప్పితివి తొ ల్లి॥దానన్ గొను మీ
వాసింగను భూషణ మిదె
యా సీతా పతికి శుభ మె॥ యా కాంక్షింతున్. 89

తే.గీ. జ్యేష్ఠ పుత్రుండు యువరాజు॥ నేయఁ దగఁడొ
అదియె సంతోష వా ర్త; యెట్లా ర్తి యగును?
దాన బహుమతి యిదె కొమ్ము॥ దాసి యనుచు
స్వర్ణ నూపుర రత్న భూ॥షణము నిచ్చె 40

. ఏమిటు లాడెదవో నీ
రాముండే నాదు బిడ్డ, రాజై, నన్నుం
బ్రేమంబున గను సుమ్మీ
రాముడె కదా జనాథి, రాముఁడు కుబ్జా! 41

పరహిత మెంచువాఁడు తన, ప్రాభల బ్రేముడిఁ జూచువాఁడు నె
ల్లర దయఁ గాంచువాఁడు జన, పాలితుఁడా రఘు రామచంద్రుఁడే
యర మర, లేక చూచు, ముగు, రమ్ముల నొక్క తెఱంగునన్ జుటి
స్థిరమగు భక్తివాఁడు గుణ, సింధుపు, నేనెటు నేఁతు దుష్కీయన్.42

ఏ యపకారమున్ రఘు వ, రేశుఁడు సల్పెను నీకు మున్ను, రే
ప్రాయమువాఁడు, వాఁడు, పర, భామల మాతృ సమాన భావ ముం
జాయకఁ జూచువాఁడు కుల, వర్ధనుఁడై భువి నేలు వాఁడు కు
బ్జా! యిటులాడెదేల? గుణ, వంతుని గూర్చియె, దుష్ప్రలాపముల్.43

ఆనతి నేయుఁ దల్లుల క, హార్నిశలున్, గురుఁగొల్చు భక్తి మై
మానము వీడఁడెన్నఁడును, మాయల మారియుఁగాడు తమ్ములన్
దానుగఁ దన్నుఁదమ్ములుగఁ, జూఁ దలపోయు ప్రియం వదుండు నే
నా నయనాభి రామునకు, నడ్డము వచ్చుట యేల చెప్పుమా. 44

ం. తలఁపఁగ రాని దా పని! కు, తంత్రముఁ బూనఁగ రానివేళ, యీ
యిల శత వత్సరంబులు న, రేశుఁడుగా రఘు రాము.డుండి యా
వల తన తమ్ముినిన్ భరతుఁ, బట్టము గట్టఁడె రామచంద్రుఁడే
వలగొను ప్రేమ, నే నిపుడు, భాగ్యితిఁ జిక్కి యశంబు వీడనా?45

ఖ. అని పల్కు కైకేయి, నా దాసి గాంచి
కనులెఱ్ఱ జేయుచుఁ, గను బొమల్ ముడిచి 46

ఘ. పలుకాడ సాగించె, బహు రీతి నంత
నలుకతో ముట్ట దా, యా భరణమ్ము 47

ం. నీ క్షేమం బే కోరెడి
పతము నా ది, భవదీయ, భాగ్య మదేమో
యీ క్షణమే తగు గతి గని
రక్షింపవె నీ తనయుఁ బ, రాకిక యేలా 48

ఆ. వె వేయిమాటలేల, వినుమింకనామాట-మించిపోవుసుమ్మి, మంచియదను
నీకుఁ గీడుగల్గ, నాకునుఁ గీడగు-నీ శుభంబె యెంచ, నాశుభమ్ము43

చం. భరతుని మేన మామ కడ, బాంధవ మొందగఁ బంపు లేల? యి
క్కి రణినిఁ బిల్వ నంపక యె, ట్లైకరొ! రాముని రాజు సేయఁగా
దొరకొను లేల? మర్మమని, తోచదొ నీకికఁ గూడ? దేవి! యీ
సరణి సహింతువే? యిదె వి, శాంపతికిన్ దగు ధర్మ బుద్ధియా? 50

చం. దొరకిది చెల్లు నొక్కొ కడు, దొడ్డగ మాటలఁ జెప్పునంతనే
యర మర లేక మూఢ వయి, ఆదరణంబున జూతువే పతిన్
పరమ పవిత్ర భావమునఁ, బాలిడి శీతల బాధఁ దేర్చినన్
బరగునె శిష్టయై, కఱచి, ప్రాణము దీయదె పాము పెంచినన్. 51

ఉ. పుట్టవె రాజ వంశమునఁ, బుట్ట వొ కేకయ రాజ పుత్రి వై!
యిట్టుల నేర్పు మై కన వి, నీ! నృపుఁ డాడెడి నేర్పు మాటలన్
గుట్టును, జెట్టఁబట్టియు నృ, కుంజరు, నెంతటి బేల వమ్మ రో!
కట్టడి ధాత నీకు కడ, గండ్ల నె గూర్చెకొ జీవితాంతమున్. 52

ఉ. మాయల మారియై భరతు, మామ కడన్ బడవై చి యెంతొ ఆ
ప్యాయముగాఁగ నిన్నుఁ దన, యంకమునన్ దగఁ జేర్చి చేర్చి ఏ
మో యనుచున్ గడున్ మురిపె, మున్ నటియించెడి, నాధుఁగొల్చి నీ
వాయన మాట నమ్మెదవొ!, అంతకు నింతకు నీకె దుఃఖమౌ. 53

తే.గీ. ఇన్ని యేలను తనలోని, యాప్తితంబు
రాము యువరాజు సేయు, గా, రాము తలఁపు
తెలుపఁ డేలకొ ముందుగా, దేవి నీకు
రాముఁడే శ్రేష్ఠుఁడని యెంచు, రాణి వి, గద! 54

తే.గీ. లక్ష్మణుఁడుండు శ్రీరామ, రక్షణమున
భరతునే రాము డెంచెడి, యరి విధంబు
భరతు వెంటాడు సౌమిత్రి, భయము వడడు
రాజ్య మే రీతిగను రాని, భీత యతఁడు 55

కం. నీకును నీ కొమరున కే
పార్థికటముగఁ దోచుఁ బ్రాణ భయమే సుమ్మీ
కాక వసంబున కంపు నో
కైక రో! నీదు సుతుని నరి కడ ముట్టుటకై 56

చం. చాలును బాలు నీ పతి, విశాంపతి నీ కొనరించినట్టి యీ
మేలు. బలే తలంపులు సుమీ, యిక సిగ్గిల వేల? చాదులే
లా, లలి తాంగి! నేడె నిను లాలనఁ జేయఁగ రాగఁ బొమ్మనన్
జాల వొ? చూపవే యలుక జాగిక జేయక గోపగింపుమా. 57

ఉ. తోయ జనేత్ర! నీదు భరతుం డొక కింకరుఁడై మెలంగుబో?
ఆయతమైన రాజ్య రమనాథని కబ్బిడి రీతిఁ జూచుబో?
ఆ యమ కోస లాత్మజ, నరాధి పు మాతగ నుండ, దానివై
కాయముఁ బాయు దాక మనఁగాఁ దలపోయుటో? రాజమాతవై
ధీయుత వై చెలంగుట యొ తేల్చుకొనన్ సమయం బిదే కదా. 58

కం. పుక్కిలిఁ బట్టెదొ యమృతం
బెక్కువ యని యుమ్మి వేయ నెంతువొ! నీవే
దిక్కను నా మాటలఁ జెవి
కెక్కఁగ నీయ వ? యివే చు మీ చెడు బుద్ధుల్. 59

ఆ.వె. చేత కాని తనము చెప్పక చెప్పెడి
వీత రాగ బుద్ధి వెలయు కతము,
కలదు మార్గ మొండు కాంక్షింపఁ బనిదీరఁ
దెల్పు మంటి వేని దెల్పు దాన. 60

ద్వి. బ్రతికెడి తెరవును బ్రతిమాలి చెప్పితి
శ్రుతి కింపు గాకున్న జెడెదవు చుమ్మి. 61

ద్వి. అను దాసి మాటల కంత మై మరచి
కనుగండ్ల రోషంబు గ్రక్కుచుఁ గైక 62

ది. విని యుంటి సర్వమ్ము, విని యున్న దాన
పనిఁ బూని భరతునిఁ, బార్ధివుం జేతు 65

ద్వి. చేత కాదందు వా? చేసి, చూపింతు
ఘాతు కుండన రాజు, కాదన లేను 64

ద్వి. కాని తోచదు యుక్తి, కాంత దీరంగ
ఏ నేమి చేయఁగా, నెంచఁగాఁ దగునొ. 65

ద్వి. తెలుపు మీ మంధర, తేట తెల్లముగ
చెలియరో! యిదె, దీక్ష, చేసి తీరెదను 66

ద్వి. అనునంతఁ గైకమ్మ, ఆ కుబ్జ పొంగి
మనసున నుప్పొంగి, మాటాడఁ దొడఁగె 67

ఉ. సంతస మమ్మ, నీ పలుకు, చక్కగ నున్నది, నిశ్చితాత్మవై
పంతముఁ బూని తేని, నిను, పార్ధివు డెట్టుగఁ గాద నంగ నౌ
వంతలు సేరవింక నినుఁ, బార్శ్వస్థతఁ బొందిన దాన వౌట నీ
కంతయుఁ చేటతెల్లము క, దా! స్మరియింపఁగఁ జే వరమ్ములన్. 68

ఉ. తెల్పవొ! మున్ను నీవె, భవదీయ విభుండు వరమ్ము లిచ్చి సం
కల్పముఁ దీర్పఁ జెప్పెనని, కాయము చేడ్పడ దేవ దానవుల్
నల్పిన యుద్ధమందు, నుపచారము లెన్నియొ చేసి ప్రాణముల్
గోల్పడకుండఁ జేయుటను, గోరఁ దగుం గద. నా వరంబులన్. 69

ఉ. మున్నటు నీకు రెండు వర ముల్ దయ సేయఁడె జోడు వాని నా
పన్నత, నున్న వానిఁ బరి పంథుల చేతికిఁ జిక్కఁ వాని నీ
వెన్నఁగఁ గావవే! యవి యొ, యిప్పుడు దీర్పఁగఁ గోరు మీ, త్వ దీ
యొన్నతి, నెంచుచున్, ఫలిత మొందఁగ వేడుము నాటిమాటలన్. 70

చ. పదియును నాలుగేండ్లు వన ◆ వాసము చేయఁగ రాముఁ బంపుటే
మొదటి వరంబుఁగా ననుము ◆ మోడముతో యువరాజుఁగాఁగ నీ
సదమల మూర్తి, నీ సుతుని, ◆ సల్పుట, రెండవ కోర్కెగాదగుం
గద; ఱీతి నాథుఁ డేమనును? గైక? వరంబులఁ దీర్పకుండునా? 72

ఉ. నేలఁ బరుండి యొంటిగ, న ◆ నిర్మలవస్త్రమునఁ బూని, కోపముం
జాలఁగఁ జూపుచున్, మగని ◆ చాయకుఁ బోవక శోక మూనుచున్
బలుకక, మేల్ముసుంగున, వి◆భాసుర దివ్యముభారపింపమున్
దొలఁగకయుంచ, నా దశర ◆ థుండు వగన్ నెఱవేర్చు కోరికన్. 73

ఉ. ముందుగ నీ మనంబు వెలి ◆ బుచ్చుకు కోర్కెలు దీర్తునంచు, రా
జేంద్రుఁడు పల్కుచున్ సుగతిఁ ◆ జేరుఁగదా, నిను నర్మభాషణన్
విందొనరించుచున్ విభుని ◆ పీనుల కప్పుడు ముద్దుమాటలన్
సుందరి! ఱేఁడు కాదనని ◆ చొప్పునఁ గోరుము నీ వరంబులన్. 74

ఉ. ఆనతి నేయుమమ్మ విభుఁ ◆ డాజ్ఞ నొసంగుచుఁ బెప్పుమన్న వీ
మానసమందునున్న యది ◆ మానక చెప్పఁ దొడంగి, ముందు వా
గ్దానము పొందు, నీ తలఁచు ◆ కార్యము "తప్పక" చేతునంచు, నా
పైన, నసత్యముం, బలుకు ◆ వాఁడను, గానని, నీదు భర్తచే. 75

తే. అతని వాగ్దానముం బట్టి ◆ యంత చెప్రమ
నీ యభీష్టంబు, నెరవేర్చు ◆ నియతిఁ బూన
ఆడు మాటకుఁ దిరుగాడఁ ◆ డవని విభుఁడు
కాన, ఱేని ముమ్మారు వా ◆ గ్దాన మడుగు. 76

ఉ. జంకును గొంకులేక మదిఁ, ◆ జంచలతన్ హృదిచేరనీక ఏ
*పంకము నెంచకుండ దృఢ ◆ భావమునన్ విభుఁడేమియన్న నా
టంకములేక యన్నది, వి ◆ డంబనఁజేయకఁ జేయఁగోరుమీ
పంకజనేత్ర యంతట, ఋ ◆ ణమ్ము జయమ్మును గూడ నీకగున్. 77

క. తిట్టిన, భూషించిన, నే
పట్టునఁగాని విడవకుము ◆ ప్రతినన్ రాణీ
గుట్టునుఁ జెప్పిన పిమ్మటఁ
బట్టిన నీ పట్టువిడువ ◆ బ్రతుకే భరమౌ. 78

*పంకము – పాపము.

చ. ప్రజలు, సహింపపరంచనెద ♦ వా? భయమొందగరాదు, రాముఁ, డా
విజన, వనీ, నివాసుఁడయి ♦ వీటికి వచ్చున? వచ్చునంతనే
నిజరమ చేతఁజిక్కునొకొ? ♦ నీతిమెయిన్, భరతుండు భూమి నే
ల, జనులె కోరువారతఁ డి ♦ లాపతిఁ గాఁదగునంచు నా పయిన్. 79

ఆ. పదియు నాలుగేండ్లు ♦ వనవాస మొనరించి
రాముఁడిటకు మరలి ♦ రాడొ! అప్పుడు
రాజ్య మతని కీయ ♦ రాదనఁ జెల్లునె
అనుచు సంశయింప ♦ కమ్మ వినుము. 80

ఆ. పాదుకొనునుగాదె ♦ భరతుని రాజ్యంబు
వాఁడు మరలివచ్చు ♦ వరకు, మరియుఁ
గాలగతిని నేరు ♦ గనఁజాలఁగా నగు
నెవ్వఁ డెట్టులగునొ ♦ యేరికెఱుక. 81

ఆ. అనెడి కుబ్జ పలుకు ♦ లత్యంతహితమాయె
నైక కంత రాజ్య ♦ కాంక్ష వొడమి
కుబ్జఁ దనదు హితమె ♦ కోరెడిదానిగా
విశ్వసించి పలుకు ♦ వేడ్క నామె. 82

ఆ. మంచివారుఁగూడ ♦ మాటల నేర్పునఁ
దారుమారుగారొ ♦ దానివలన
సంతసంబుఁ బొరు ♦ షంబును జనియింపఁ
నైక యుబ్బి పలుకఁ ♦ గడఁగె నిట్టుల. 83

చ. వినుమిదె నా ప్రతిజ్ఞ, పృథి ♦ వీ పతి నానుడిఁ దీర్పకున్నఁ గా
దని, విభుఁడాడునంతఁ దను ♦ వంతముఁజేసెద వేరుమాట లే
దని దృఢచిత్తనై పలికి ♦ యల్లి యొనర్చెద సిగ్గుమాలి నే
మన, నటుపైన, భర్తకు స ♦ మ స్త మెఱుంగఁగ విప్పిచెప్పెదఁ. 84

చ. ఎంతటిదానవోసి, నిను ♦ నింతటిదానిగ నెంచలేదు ర
వ్వంతయు,మున్ను, నా, హితమె ♦ ప్రాణముగాఁ దలపోయు నిన్ను నా
చెంత వసించుచుఁ సతము ♦ శ్రేయమెగోరెడి శ్రేష్ఠవైన ని
న్నెంతగ మెచ్చికొందు ననుఁ ♦ నిట్టుగ మార్చఁగలట్టి కుబ్జకో. 85

చ. ఎందఱు లేరు మంథర? య ♦ హీనకురూపలు, కుబ్జ లెంచ, వా
రందఱి దొక్కయెత్తు నిను ♦ నట్టుగఁ బోల్పఁగరాదు సుందరీ !
అందము విందొనర్చు భవ ♦ దద్భుతదేహము, కుబ్జయయ్యు నీ
చందము వేఱు రూపసుల ♦ చక్కదనమ్మున శ్రేష్ఠమే సుమీ. 86

తే. మోము తీరెంచ, చక్కగా ♦ ముద్దులొలుకు
మచ్చలేనట్టి, శశియె, స ♦ మానమగునొ
దానివేయయ్యు నాపాలి ♦ దైవతమవు
కోమలాంగిరో ! కొదువేమి ♦ కుబ్జవైన. 87

ఆ. తెల్ల పట్టు బట్ట ♦ దీపించె నీమేనఁ
గ్రొత్తశోభఁగలిగి ♦ కుబ్జ, దాన
రాజహంసవోలె ♦ రాణించుచున్నావు
నాదముందుఁ దిరుగ ♦ మోదమలర. 88

ఆ. అసురరాజు శంబ ♦ రాసురమాయలు
అంతకంటె మిన్న ♦ యైనవాని
మాటుపరచియున్న ♦ మాయలమారివి
నీదు గూను గొప్ప ♦ నేర్పుగూను. 89

ఆ. అహహా ! రథఘోషణముఁ బోలు ♦ నట్టి గూను
ఎన్నిబుద్ధులఁ దాచెనో ! ♦ యెట్టి రాజ
నీతికి నిలయమో ! కుబ్జ ? ♦ పాతుకొనిన
మాయలకుఁ గుట్టయై గూను ♦ మహితమాయె. 90

సీ. రత్నాలఁ బొదిగిన ♦ రంగైన తిలకంబు
నిడుదు నీ నొసటిపై ♦ నింతి వినుము
మేలైన బంగారు ♦ మాల నుద్దీపింపఁ
జేతు నీ గూనుపై ♦ నాతి వినుము
స్వర్ణకవచమున ♦ సొంతంబుగా గూను
రహినొప్పఁ గప్పింతు ♦ రమణి వినుము
శుభదుకూలంబుల ♦ శోభాయమానమై
తనువొప్ప నిచ్చెదఁ ♦ దరుణి వినుము.

తే. పలుతెఱంగుల తొడవులు ♦ ప్రమద మొప్ప
బహుమతులనీయఁ గలదాన ♦ భరతుఁ డిలకు
రాజుగానైన నేఁడు; నే ♦ రాజమాత
నైన, హితురాల!, మంథర! ♦ యనుఁగు దాసి! 91

క. సుందర భూషణముల్ గొని ♦
యందముగా వెలయుదాన ♦ వంతన్ గుబ్జా
అందఱు కుబ్జలలోఁ గడు
సుందరివై వారి రాణి ♦ చొప్పుఁ దలర్పన్. 92

చ. గతజల సేతుబంధనము ♦ గా నగు కైకరొ ఆలసించినన్
పతి, భవదీయ మందిరము ♦ మానక చొచ్చెడి వేళయిద్దె, నీ
వతిరయమొప్ప వీడఁ దగు ♦ నంతిపురంబుఁ, జొరంగఁ గోపసం
గత గృహమున్ సునిశ్చితము ♦ గా గురిఁ దప్పని కార్యసిద్ధికై. 93

చ. దశరథుఁ డెంచ టక్కరిగ ♦ దా! గమనించితి మిన్నినాళ్లు, నిన్
వశమొనరించుకోఁ దలఁచి ♦ బంగరుకాన్కలు రత్నహారముల్
శశివలె వెల్గు నిఁ గనుచు ♦ సారెకుసారెకు నీయఁబోవు నీ
యశము నశించి కోర్కె లడు ♦ గంటు సుమా యవి స్వీకరించినన్.

తే. ఒక్కచేమాట, వేరొక్క ♦ దిక్కులేదు
వరము లీడేర్పఁ బట్టును ♦ బట్టవలయు
విడువఁగారాదు రాముఁడు ♦ విపినసీమ
కరుగు నందాక, నేమర ♦ కమ్మ పట్టు. 95

తే. చెడుగు, చెవికెక్కు ఋణమాత్ర ♦ చెప్పినంత
దాని నుడువులు తలకెక్కి ♦ దానఁ గైక
వీడి సుఖశయ్య సౌధంబు ♦ వెడలి యంతఁ
గోపగృహముఁ బ్రవేశించెఁ ♦ గుబ్జఁగూడి. 96

చ. తొడవులు రత్నహారములు ♦ తోడ భువిన్ బడవైచి, క్రుద్ధయై
పుడమిపయిన్ బరుండె, యొక ♦ పుత్తడిబొమ్మగ చంద్రమండలిన్
విడి, యిలఁగూలు తారవలె ♦ వెల్గుచు మాసినబట్టఁ గట్టియున్
జడ సవరింపకుండ, సుమ ♦ నంబులఁ బూనక వాలుమోమునన్. 97

తే. భరతునకు రాజ్యమీవలె ♦ పంప వలయు
రాము వనసీమ నివసింప ♦ రాజు బుద్ధి
అర్ధమాయెను గద నాకు, ♦ నట్లు కాని
బ్రతుక, దీజీవి, బ్రతుకదు ♦ బ్రతుకు చెట్లు. 98

ద్వి. ప్రాకటంబుగఁ గుబ్జ ♦ పరితుష్టిఁ గొనఁగ
నైకమ్మ శపథంబుఁ ♦ గావించి యంత. 99

ఉ. మానెప తిండి నిద్దురయు ♦ మాసినచీర ధరించి నేలపై
మేను విదిల్చి కర్మగతి ♦ మేల్నగలన్నియు దీయుదాన, భూ
జాని తిరస్కృతిన్ సలుపఁ ♦ జచ్చుట కిద్దియె మార్గమౌ కదా!
నేను వచించుచుంటి నిదె ♦ నిశ్చితమైన మదీయదీక్షగా. 100

ఉ. ధీరుఁడు సర్వవిద్యల తు ♦ దింగను నా సుగుణాత్ముఁడున్ సదా
చారుఁడు సద్గురూ త్తముని ♦ ఛాత్రుఁడు, ధర్మవిదుండునున్ దురా
చారుల స్నేహితుండయిన ♦ సత్వరమే చెడు, వారె వీరలా
చేరగరాదు దుష్టులనుఁ ♦ జేరినఁ బో నగుఁ గైకరీతిగా. 101

తే. దుష్టచిత్తురాలు ♦ దుష్టబుద్ధిని నేర్పి
కుబ్జ యంత తనదు ♦ కొంప కరిగె;
రూప యౌవ్వనముల ♦ రూపొంది గర్విత
కైక యీర్ష్యవలనఁ ♦ గనల సాగె. 102

కైక — క్రోధగృహము — దశరథునిపోక

ఉ. ఆతఁ డయోధ్యనేత, ప్రజ ♦ లందఱు సౌఖ్యపరంపరాగతిన్
భూతలిఁ బెంపుగాంచ సత ♦ మున్ గృషిఁజేయుచు ధర్మపాలనన్
శ్రీతనరార ధర్మగుణ ♦ శేముషి, శాంతియు, దాంతి వర్ధిలన్
ఖ్యాతిఁ గడించె నే కొఱఁతఁ ♦ గాని కనన్, వినలేని రీతిగా. 103

శా. శ్రీరాముం డుపవాసమున్న తెఱఁగున్ ♦ సీతాసమేతంబుగా
సారాచార విధిన్, వసిష్ఠమునిచే ♦ సర్వంబు నాలించి, సం
భారంబుల్ తగఁగూర్ప నాజ్ఞనిడి, భూ ♦ పాలుండు సంహృష్టుఁడై
చేరెం గైక నివాసముఁ దెలుప రా ♦ జీవాక్షి కీ వార్తలన్. 104

చ. శుక పిక శారికా మధుర ♦ సుస్వనగీతపరీతముఁ లతా
నికర నికుంజ పుష్పచయ ♦ నిర్మిత సుందరకేళికా గృహా
ప్రకరయుతంబునుఁ రజిత ♦ రాజిత దివ్యసువర్ణ వేదికా
సుకరమునున్ వనాంతరముఁ ♦ జొచ్చె ధరాధవనాథుఁ డంతటన్. 105

క. ఒప్పగు ఫలహారంబులు
కుప్పలు కుప్పలుగనుండెఁ ♦ గోరిక లూరన్
గొప్పగు మృష్టాన్నంబుల
చొప్పులు గల వెన్నో కైక ♦ సొంపగు వనిలోన్. 106

క. గూనులవారలు, వామను
లైన, కురూపులు, సువర్ణ ♦ రాజిత భూషల్
మేన ధరించిన సొంపగు
చానలు, గలరందు కైక ♦ సద్మమునందుఁ. 107

తే. కాముకుల వాడయో సుర ♦ కాంత నెలవో
అనగ నొప్పెడి కైకమ్మ ♦ మనెడి తావు
మన్మథుని మందిరమొ, రతీ ♦ మందిరమ్మొ
అనగ నలరారు కైక, యు ♦ ద్యానవనము. 108

ఆ. కైక పరమసాధ్వి ♦ కానున్న శుభవార్త
వినుచు మోదమందు ♦ విహితరీతి
నని తలంచి నృపతి ♦ యామె గృహంబును
జేరి కానఁ డచట ♦ నారి నతఁడు. 109

ఉ. కైకను బ్రేయసిఁ గనఁడు ♦ కాముకుఁడైన నృపుండు పాన్పునన్
వ్యాకులచిత్తుఁడాయె ! రతి ♦ వాంఛితుఁడైన ప్రియుండు, మన్మథో
ద్రేకమునఁ; నృపున్ గనుచు ♦ దెల్పెను దాసి యొకర్తు రాణిఁ గ్రో
ధాకరమందిరాంతరము ♦ నందుఁ గనఁ దగునంచుఁ జయ్యనఁ. 110

ఉ. కోరికలూరి మీరఁ దన ♦ కూరిమి ప్రేయసిఁ జేరి, కాము, క్రీ
డారతిఁ దృప్తిఁ జెందగఁ ద ♦ లంచి కృతార్థుఁడుగాక యుంటయే
భారముగాఁగఁ గ్రోధగృహ ♦ వాసమువింట మఱెంత భారమో
తీరని కోర్కె జేఁడరిగెఁ ♦ దిన్నగఁ గ్రోధగృహంబు లోనికిఁ. 111

తే. వెల్లమబ్బుల మఱుఁగున ♦ వేచియున్న
రాహువును డాయఁ జను నిశా ♦ రాజు పగిది
క్రుద్ధయైయున్న కైకమ్మఁ ♦ గూడఁబోయె
విధిని, జవదాటఁ గోసల ♦ విభుని వశమె. 112

రాజు కైకను బ్రతిమాలుట

చ. తన ప్రియురాలు, భూపతిత ♦ తారవలెఁ బుడమిం బరుండె, మా
సిన వసనంబుగట్టి, సర ♦ సీరుహసామ్యముఖంబువాడి, నే
లను, గది, స్వర్ణభూషణము ♦ లన్ నలుమూలలఁ బారవైచె, ఆ
మెనుగని కామకుండయిన ♦ మేదినినాథుఁడు దుఃఖతాత్మ్యఁడౌ. 113

మత్తకోకిల. మెల్లమెల్లనఁ గైకఁజేరుచు ♦ మేదినీ విభుఁడంత, సం
పుల్ల పద్మసమానమౌ, ముఖ ♦ ముఁ గనఁ దలపోసియుఁ
వెల్లనౌ బహుదుఃఖపూరిత ♦ భీతదృక్కుల కైకనే
యుల్లమెల్లను బ్రద్దలౌనటు ♦ లున్నదానినిఁ గాంచుచుఁ. 114

ద్వి. సోకెనా దయ్యంబు ♦ సుందరీ యనుచుఁ
బ్రాకటంబుగ రాజు ♦ పలుకాడఁ గడఁగి. 115

చ. తన మృదుపద్మహస్తములఁ ♦ దన్వినిఁ, మై నిమురున్, ముసుంగుఁ దీ
యును, శిరమెత్తి, యంకమున ♦ నుంచికొనున్, బ్రతిమాలు, సుందరీ
తనువు, రుజాప్రకోపమునఁ ♦ దాపముఁగాంచెనో, తెల్పుమీ యనుఁ
జనపతి కోసలేంద్రుఁడు వి ♦ షాదపరీతుఁడు వాంఛితార్థియై. 116

మ. ఎవరొసీ యపకారముఁ సలిపి రీ ♦ వీరీతి దుఃఖింప, వా
రెవరో తెల్పఁగదే ప్రియా, యిపుడె ♦ శిక్షింతుఁగదా వారలఁ
భవదీయుండను సుమ్మి, నీ నుడినిఁ దీ ♦ ర్పంబూననే, యింతిరో!
అవరోధం బొనరింప నేరికగు? నీ ♦ యాంతర్యముం దెల్పవే. 117

చ. లలితమృణాలతుల్యము, వి ♦ లాసిని నీ మెయిదీవ, రమ్యకో
మలతనువుఁ, ధరాస్థలి య ♦ మంగళరీతిగఁ ద్రోసియుంటివే!
యిల కఠినత్వ మీవెటు, స ♦ హించితివో! సుమశయ్య వీడి? నీ
తలఁపు నెఱుంగఁజెప్పు మికఁ ♦ దాని నొనర్తుసుమీ, ప్రియంవదా! 118

ఆ. చంపఁదగనివాని ♦ చంపింతు, విడిచెదఁ
జంపఁదగినవానిఁ ♦ జంపకుండ
అదియె నీదుకోర్కె ♦ యైనచోఁ జెప్పుము
తడవదేల? తలఁపు నుడువ వేల? 119

తే. ధనవిహీనుని భాగ్యవం ♦ తునిగఁ జేతు
భాగ్యవంతుని ధనహీనుఁ ♦ బగిదిఁజేతు
గలరొ యేరైన సీమది ♦ కాంత చెపుమ!
అల్లె యొనరింతు నీ కోర్కె ♦ ననుసరించి. 120

ఉ. ఏయది నీదుకోర్కె? యది ♦ యెట్టిదియేని, ఫలింపఁజేసెదన్
నా, యవనీతలంబె, దిన ♦ నాథుఁడువెల్గు పదేశమంతయున్
జాయరొ! యీ స్థలాంతరము ♦ నంగల దేనినిఁగాని, కోరినన్
బాయకఁ గూర్చువాఁడ నది, ♦ ప్రాణము నొడ్డిద నీసమిత్తమై. 121

ఆ. అస్మదీయ జీవ ♦ మర్దింతువా? తెల్పు
మదియుఁగూడ నీయ ♦ దెదరిపోను
అతివ, నాదు, ప్రేమ ♦ యందసుమానమా?
ఎఱుఁగవొకొర్కె? వలపు ♦ మఱచినావొ? 122

మ. లలనా! సూర్యుఁడు పోవుమేర భువి నా ♦ రాజ్యంబు; పాటించు నా
సెలవున్; వంగ, కళింగ, మత్స్య, కురు, కా ♦ శ్మీరాది దేశంబులన్
గలవేరైన లభింపఁ జేయఁగల, నా ♦ జ్ఞానాధు లేవేళ, నా
పలుకెల్లన్ శిరసావహింపఁగల, రా ♦ ప్యాయంబుగా నమ్రులై. 123

ఉ. నేల బరుండి యుంట తగు ♦ నే! సతి మంగళరూపిణీ యిటుల్!
జాలి జనింప, వంతకు వ ♦ శం వదవొట నెఱుంగనెప్డు, నా
పాలిట ప్రేమమూర్తి, వ్యథ ♦ పాలయి కుంద సహింపలేను, నా,
జాలిన యంతవట్టు నిడఁ ♦ జాలుదు లెమ్మిక కోర్కెఁదీర్పుమీ! 124

మ. అను నాకోసలనాథు, కాముకుని వా ♦ క్యార్థంబు గుర్తించి "నా
మనసున్ విప్పెఱఁ గొరెవన్ వరము సం ♦ భావించుచున్ మారు మా
టన, నంచున్ శపథంబు సేయు నెడ, రో ♦ గార్తిన్ లవంజేని, గుం
దను, లేరెవ్వరు వైరులున్, బసిడియున్ ♦ నాకేల ప్రాణేశ్వరా! 125

ఉ. భూతము సోకలేదు! రుజ పొంతకుఁ జేరుటకాదు, భాగ్యమున్
జేతముగోరఁబోవ, దవ । నీపతి పత్నికి నెగ్గుసేయఁగా
జూతురె యేరుకాని, హృది । స్రుక్కెడి నొండు తలంపుగూర్చి, నీ
చేతఁగలట్టిదే, యదియ । నేయఁగ బాస నొనగ్తువే నృపా!" 126

దశరథశపథము

తే. ఏమనిననేమి? కామకుం । డెంచ జేఁడు
దాని నూతగఁ గొని పల్కెఁ । దన్ని కైక
కామకుఁడు కామినీహస్త । కంకణమ్ము
సార్వభౌముఁడె యగుఁగాక । సకలగతుల. 127

ఉ. చేతము కామదీప్తికి వ । శీకృతమౌచుఁ బ్రసన్నుఁడాయెఁ, గా
మాతురుఁడైన జేఁడు, విను । మాసఖ! ఆడినమాటఁ దప్పు దు
ర్నీతివహించు జేఁడెపుడు । లేడు రఘూత్తమవంశమందు, సం
జాతుఁడు కాఁడు, నా నుడి ని । జంబు త్వదర్థము ప్రాణమిచ్చెదఁ.!28

చ. పురుషులలోఁ బ్రియుండు, నర । ముఖ్యుఁడు రాముఁడె; స్త్రీసమూహమం
దరయఁగ, ప్రేమమూర్తి వి క । దా; సరి యెవ్వతె నీకు? నా హృదం
తరమునఁ బాదుకొంటివి, క । దా? నినుఁ ప్రేముడిఁ జూతునంచు, నీ
వెరిగియు నీగతిన్ మెలఁగ । నేల! హృదీశ్వరి! మూర్ఖురాలవై. 129

ఉ. రాముఁడు సర్వలోకనుత । రాముఁడు శ్రేష్ఠుఁడు, రాఘవుండు, నా
రాముఁ డజయ్యుఁడుఁ, సత మ । రాతి భయంకర సద్గుణాత్ముఁడో
రామ! మహోత్ముఁ డాతఁడు స । రాసరి "యాతని తోడు" కోరుమీ
ఏమొ త్వదీప్సితమ్ము, విను । మీ! యిదె తీర్పఁగ బాసనేసెదన్. 130

శా. ఏ రామున్ గనకుండ నేనొక ఘణం । బేనిఁ మనంజాలనో
ఏ రాముండు మదీయప్రాణమునకే । యెంచఁ గడుఁ మిన్నయో
ఏ రాముండు సదా ప్రియుం "డతనితో । డే" సుమ్మిదే బాస; నీ
గారాబంబది, యేమొ తెల్పఁగదవే । కంజాక్షి నే తీర్చెదన్. 131

చ. పరమహితాత్మినిఁ, సకల । బాంధవులన్, మఱి ప్రాణమేనియుఁ
భరతుని వానితమ్ములను । బాసినఁ బాయఁగవచ్చుఁగాని నా
వరగుణు రామచంద్రు నెడఁ । బాయఁగఁజాలను "వానితోడు" నీ
వర మదియేమొ, తెల్పుమిఁక । భామరొ! తీర్పఁగ బాసచేసితిఁ. 132

ఉ. చేసిన పుణ్యసంచయము ♦ చేడ్పడు నీ కిడు మాటఁ దప్పినఁ
బాస యొనర్చినాఁడ రఘు ♦ వర్యుఁడు రామునిమీఁదఁగూడ వ్య
త్యాసము చేయఁబోను, శప ♦ థంబిదె పూనితి, నాదుప్రాణమై
భాసిలు జ్యేష్ఠపుత్రకుని ♦ పై, భవదీప్సిత మిచ్చెదఁ సఖీ. 133

చ. మును సభలోనఁ గౌశికుఁ డ♦ పూర్వముగా నని యున్న వాక్యముల్
తన హృది నిల్చియుండెనొకో ♦ ధాత్రిజ ధర్మముఁ ద్రుంపియుంటయుఁ
మనమున నిల్చియుండె నొకో ♦ మార్గమునందునఁ గ్రూరతాటకన్
దునుముట యాగరక్షణము ♦ నుఁ స్మృతియందు వసించుచుండెనో.

తే. గౌతమసతి యహల్యను ♦ గాచు ప్రజ్ఞ
పరశురాము జయించిన ♦ ప్రతిభఁగూడ
దశరథుని యాత్మరాముని ♦ తత్త్వమెఱుఁగఁ
దోడుపడె; వాని స్మృతిదప్పి ♦ లేఁడు జేఁడు. 135

ఉ. ఆతఁడు ముఖ్యుఁడంచనె, మ ♦ హాత్ముఁడు రాఘవుఁడం చనెన్ సతీ
చేతముఁ జొచ్చురీతిఁ గడుఁ ♦ జెప్పెను రామునిగూర్చి; ధర్మసం
పాతముఁబూనెఁ గైక యను ♦ భావము, ముందుగనే ఘటించెనా ?
భూతలనాథుఁ డేమి కత ♦ మో శపథం బొనరింప రాముపై. 136

తే. తనదు ప్రేమమూర్తి ♦ తనయులలోఁ బెద్ద
ప్రథితదివ్యమూర్తి ♦ రామమూర్తి
అతని "తోడ"నంగ ♦ ఆ కైక వినరాని
వరము లడుగదని నృపుని ♦ భావమేమొ ? 137

కైక వరంబు లడుగుట

సీ. కౌశికు యజ్ఞంబుఁ ♦ గాపాడి దైత్య సం
హారణార్థియైన మ ♦ హాత్ముఁ డతఁడు
పదధూళిమాత్రాన ♦ పాపంబు విదళించు
పూజింపఁదగు రాము ♦ వుం డతండు

వీరు లెత్తఁగలేని ♦ వింటినిఁద్రుంచి; య
జయ్యుఁడై భువివెల్లు ♦ సకలుఁ డతఁడు
మునికోటు లెల్లరు ♦ మోదంబుతోఁగను
వేదవేద్యుఁడు, సదా ♦ ప్రియుఁ డతండు

తే. జ్యేష్ఠపుత్రుండు, తానెపు ♦ డెవనిఁబాసి
ఒక ముహూర్తంబయేనైన ♦ నుండలేడొ
అట్టి రామునితోడని ♦ యనినమాత్రఁ
దొలి స్మృతినిఁ గైక గనునని ♦ తలఁచె నేము! 138

తే. సత్యరూపుండు రాముఁడు ♦ సత్యవేత్త
సత్యవాక్పాలకుండు కౌ ♦ సల్యవిభుఁడు
సత్యమునుఁబాసి యెట్లుండు ♦ ఋణమె యైన
నీడ పాయునె సూర్యుని ♦ నేడనైన. 139

మ. పరుఁడున్ సత్యపరాక్రముండు సుతుఁడై ♦ ప్రాదుర్భవింపంగ, ఆ
పరమార్థంబు సభన్ మునీశ్వరులు సం ♦ భాషింప నాలించియున్
ధరపై రాముని దివ్య సత్కృతుల సం ♦ ధానంబు వీఱించియున్
మఱపుం, గాంచునె, కోసలేశుఁడు సదా ♦ మాయావశుండయ్యునున్.

తే. అతనిపై నొట్టుఁబెట్టిన ♦ యంత మాత్ర
కైక నమ్మిట విధియని ♦ కానిపోని
వరము లాశింపదనుచు ♦ భూవరుని తలఁపొ!
కైకయునుఁగూడఁ బ్రేమించు ♦ కతన రాము. 141

ఆ. కాని యీని మాట ♦ కైకమ్మ హృదిఁజొచ్చె
అగ్నికణ మనంగ ♦ నాహుతిఁ గొన
రామునియెడ రాజు ♦ రాగంబు నెంచుచు
అతివ మదిని మిగుల ♦ నాగ్రహించి. 142

తే. తనదు కోర్కెను దెల్పెడి ♦ తరుణమంచు
ఈని బంధించి సత్యవా ♦ క్యాన కైక
ములుకులనఁ జెల్లు పలుకుల ♦ ముంచ విభుని
శంక, దక్కదు; కాని, ని ♦ శ్శంకఁ గనదు. 143

తే. ఘోరతర వరమ్ముల నాధు ♦ గోరనుంట
రాము నెడ ఱేనికింగల ♦ రాగమెంచి
వరమిడుదు నన్నమాట సు ♦ స్థిరము గాఁగ
మరలఁ బలుకాడు కైకమ్మ ♦ మగనిఁ గాంచి. 144

ఉ. కామిని, మానవేశ్వరుని ♦ గై వశముంగొని "ప్రాణనాథ" ని
న్నేమని మెచ్చుదాన, నిజ ♦ మే పలుకాడెడి ధర్మమూ ర్తివై
ఈమెయి నొట్టుఁబెట్టితి వి ♦ దే కృతకృత్యను, సంతసంబు, నీ
"రామునితోడు" మాట విని ♦ రా, దివిజుల్ మఱి అగ్నిహోత్రుఁడున్.

ఉ. రాముని 'తోడు'ఁ బెట్టుచుఁ బు♦రాకృత, పుణ్యము;'తోడు'ఁగూడ, నా
స్వామి! వచించినావు, రవి ♦ చంద్రులు, నాకసమున్ గ్రహంబులున్
భూమియు రేల్, బవల్, దిశలు ♦ భూతములున్ సురరాక్షసాదు లా
యా మహనీయ లోకతతి♦యన్నియు సాక్షులు నీ ప్రతిజ్ఞకున్. 146

ఉ. ఓ సురలార! ధార్మికుఁడు ♦ నుత్తమవీరుఁడు సత్యసంధుఁడున్
ధాసురమూ ర్తి, సాధుపథ ♦ వర్తి, సమాహిత చిత్తుఁడున్, గుణో
ల్లాసి, విలాసవంతుఁడు, ని ♦ లాపతి, నా ప్రియనాథుఁడీ, మహా
కోసలరాజు నా కిడిన ♦ కోర్కెలదీర్చు వరంబు వింటిరే. 147

మ. అనుచున్ ధీరుఁడు కామమోహితుఁడు ధ ♦ ర్మాయత్త చిత్తుండు నౌ,
తన భర్తం గను, దేవదానవుల యు ♦ ద్ధంబందు రక్షించితిన్
నిను; నాఁడీయవె నాకు రెండువరముల్ ♦ నేఁడా వరంబుల్ సుమా!
పనిగల్గెన్ గృపసేయు, మిప్పుడనుచున్ ♦ ప్రార్థింతుఁ ప్రాణేశ్వరా!

ఉ. ఓపికతోడ నావరము ♦ లుంచితి నీకడనే; నిగూఢ, ని
ష్కపమువోలె; నేనడుగ ♦ కే యవి, రాజును, భర్తవున్ నిజం
బే పలుకాడు వాఁడవని. ♦ యే నెపుడెట్టుగఁ గోరినన్ వెనన్
భూపుఁడొసంగు వాని నను ♦ బుద్ధిని, నేఁడవె కోరుచుంటిఁగా. 149

చ. పదిలము సేయవే వివిధ ♦ వస్తువులన్, యువరాజు సేతకై
యిదె, సుమూహూర్తమౌ, భరతు ♦ నే యువరాజుగఁ జేయుమిప్డు నా
మొదటివరంబు నిచ్చి, రఘు ♦ పుంగవు రాము వనీ నివాసిగా
పదియను నాలుగేండ్లు పను ♦ పందగు రెండగు నావరంబునన్. 150

తే. దండకారణ్యమున రాముఁ ♦ డుండ వలయుఁ
గానన నివాసముం జేయు ♦ కాలమందు
పరగి మునివేషమున జటా ♦ వల్కలములఁ
గంద మూలాదులను దిని ♦ గడపవలయు. 151

దశరథుని విలాపము - కైకను తిట్టుట

ఉ. దారుణ వాక్యశూలములఁ ♦ దాడనమై హృది, శోకమగ్నుఁడై
భూరమణుండు నేలఁబడె ♦ మూర్ఛమెయిన్ స్మృతిడప్పి; సంస్మృతిన్
భోరున నేడ్చుచున్ మరల ♦ పొందుచు మూర్ఛను విస్మృతిన్ గనున్
సారెకు సారెకున్ దలఁచు ♦ శాంతుని దాంతుని రామునిన్ స్మృతిన్.

శా. ఈ మాటల్ సుదతీ లలామ సతియే ♦ యెట్లాడెనో? ఆడెనా?
రామున్ కాననసీమ కంపుమని, ఘో ♦ రమ్మిద్ది నా కైకయే!
బామల్ రామున కెంచునా? ని ♦ ర్భాగ్యుండుగా జేయునా?
స్వామిన్, జ్యేష్ఠుని ప్రేమమూ ర్తిని విడన్ ♦ శాసించి భాషించెనా! 153

ఉ. బెబ్బులిఁగన్న లేడిగ, వి ♦ భీతమనంబునఁ జించలాత్మఁడై
అబ్బురపాటుఁ జెందుచు, మ ♦ హా విషసర్పము బుస్సుకొట్టుచున్
గబ్బున మంత్రకుండలినిఁ ♦ గట్టున నుండిన భాతి కైకకున్
దబ్బరమాడలేక, వసు ♦ ధాపతి, చేష్టలఁ దక్కియుండెడిన్. 154

తే. కొంతవడి యిట్టులుండియుఁ ♦ గూరుచుండి
అశ్రుధారలఁ దడఁబడు ♦ నంతరాత్మఁ
బొక్కుచుండెఁ గర్తవ్యతా ♦ మూఢుఁడగుచు
పలుకనేరక విభ్రాంతిఁ ♦ బడుచుఁ బడుచు. 155

మ. కలయో, నిక్కువమో, పురాకృతమొ, నేఁ♦గన్నాడనో, భ్రాంతియో;
చలితాత్ముండనొ, రోగపీడితుఁడనో ♦ చాంచల్యయుక్తుండనో,
కలదానిం గనలేక మూతవడెనో ♦ కన్నట్టు, మున్నెన్నఁడీ
ఫలితంబున్‌గన, జీవితాంత్య దళలోఁ ♦ బ్రారబ్ధమెట్లుండునో! 156

చ. కనులవె యగ్నిగోళములు ♦ కాల్చున కైకను వీతపాపగా
ననుగతి నెట్టనై కనలు ♦ నగ్నికణంబుల భీకరాకృతిన్
గనుచు, దురాత్మురాల! రఘు ♦ కాంతుని వంశవినాశినీ! నినున్
జనువున, నేలితిన్ దులువ, ♦ సర్పముగాఁ దలపోయ నైతిఁగా. 157

చ. సుగుణవు, రాజవంశ, భవ ♦ సుందరివిఁ సతివంచుఁ బత్నిఁ గాఁ
దెగవరినై వివాహమునఁ ♦ దెచ్చితి వృద్ధుఁడనయ్యు నిన్ను, మో
హగతిఁ జరించితిన్ హృదయ ♦ మంతయు, నీకిడి మృత్యుదేవతా !
వగఁ జనియింపఁ జేసితివి ♦ వంశము నాశము నొందునట్లుగా. 158

శా. రామున్ బంపి యరణ్యసీమలకుఁ గ్రూ ♦ రా ! నేను జీవింతునే ?
స్వామిన్ సోదరు వెంటనంటు వనికిన్ ♦ సౌమిత్రియున్, భక్తితో,
ఆ మాన్యుల్ సతులిర్వురున్ సుతులఁ బా ♦ యన్‌రోసి యేమౌదురో!
ఈ భూమిన్ బతిభూతినీ విధవవై ♦ యేలింతువే పుత్రుచేన్. 159

ఉ. రాముఁడు సర్వలోకనుత ♦ రాముఁడు జ్యేష్ఠుఁడు భూపుఁడౌటయే
నీమది కిష్టమంచు మును ♦ నెయ్యమునన్, బలుకాడవే యతం
డేమి యొనర్చె ? నీవిటుగ ♦ నింతగమార ? నరిష్టమెట్టిదో !
నీమము నీతియుంగల పు ♦ నీతుఁడు, మువ్వురతల్లులన్, సదా
ప్రేముడి నొక్కభంగిఁ గను ♦ విందుగ నెంచుచు సేవసేయఁడే. 160

ఉ. అందము చందముం గనుచు ♦ నాత్మ నినున్ ప్రియురాలివంచు, ఓ
సుందరి నీహితం బెపుడుఁ ♦ జూరగొనన్ దలపోయు నన్నె, నీ
వెందుల కీగతిన్ వెత ల ♦ యింపఁగఁజేసెదు, నేరమేమి ? నా
బొందిని జీవుఁడుండఁడీఁక ♦ పో రఘురాముని జూడకున్నచో. 161

చ. మృగములు పశులున్, జనము ♦ లీ ప్రకృతింగల సర్వజీవముల్
జగమున రామచంద్రు గుణ ♦ సంస్తవమే తగఁ జేయుచుండ నే
వగ విడనాడుదున్ సుతునిఁ ♦ ప్రాణసమానుని నిష్ఠమూర్తినిన్
పగతునివోలె నేనెటుగఁ ♦ బాయుదు నమ్ము, మదీయ భక్తునిన్. 162

ఉ. కోసలపుత్రినేని సుమ ♦ కోమలి నాదుసుమిత్ర పత్నినేన్
బాసినఁ బాయఁగానగును ♦ బాయఁగవచ్చును జీవమేని, ఏ
దోసములేని రాము విను ♦ తుఁ రఘురాము మదాత్మలో, సదా
భాసిలురాము నేనె యెడఁ ♦ బాయుదునే ! పితృవత్సలుండహో. 163

ఉ. లోకము ప్రాణిలోకమును ♦ లోక సుబాంధవు సూర్యమూర్తినిఁ
వీక త్యజించుచున్ ప్రతుక ♦ వీలగు నేమొ ! జలంబులేక యే
ప్రాకటరీతి సస్యము ళు ♦ భాస్పదమై ప్రతుకంగ నౌను ! నే
నేకతమైన రాము జగ ♦ దీశ్వరు వీడి లయింప కుందునే ? 164

మ. అరరే ఘోరవిషాహి నిన్ బడసి నే ♦ నాత్మీయగేహంబునన్
జొరఁగాఁ దెచ్చితిఁ బ్రాణసంకటముగాఁ ♦ జోద్యంబహో! కైక! ఏ
పరమార్థంబు ఘటించు మౌని నుతునిన్ ♦ భక్తిన్ త్వదీయాంఘ్రులన్
నిరతమ్మున్ దగు పూజసల్పెడి సుతున్ ♦ నివిట్లు ద్వేషింపఁగన్. 165

చ. అనవరతంబు నీనుడి, నహా ♦ ర్నిశలున్ శిరసావహించి, నీ
కనుపమ సమ్మదంబిడుచు ♦ నాత్మజుఁగంటెను మిన్నయైన, పు
త్రుని సకలావనీ విభుతు ♦ దోర్బలవంతుని రామచంద్రునిన్
గినుకవహించి యేల వని ♦ కిన్ జనుమీ యనె దీవు కైకరొ! 166

చ. విమలుఁడు దానధర్మముల ♦ వీరుఁడు, వీరుఁడుగా దయన్ సదా
సముచిత కార్య తత్పరుఁడు ♦ సత్యపరాక్రమ వీరుఁడున్, గదా
ప్రమదమునన్ గురున్ హితులఁ ♦ బాలితులన్ మిముఁ దల్లులన్ గడున్
సమతవహించి కాంచు రఘు ♦ చంద్రునిపైఁ గృపఁ జూపుమీ దయన్.

చ. ముదుసలిపైతి చావు కడు ♦ ముందుగనున్నది దుఃఖమూర్తిపై
తుదిఁ గననుంటి; దిక్కగు సు ♦ తున్ వనికంపుట పాడియౌనె? నీ
కిది ఘనమే? బుధుల్ నగరె? ♦ యీర్ష్య వహింతువె? తల్లివీవ, నా
హృదయవిదారణమ్ముఁ గను♦మీ కరుణార్ద్రుఁడఁ గావుమీ కృపన్. 168

చ. భరతునిపట్ల నాకుఁగల ♦ భావము నీ వెఱుగంగ నెంచియా
దొరకొనినావు నీ విటుగ ♦ దుర్భర దారుణ కర్మమూనఁగా!
వరములపేర నిట్లడుగ ♦ వచ్చునె? దుర్మతివైతి వీవు నీ
చరణము లంటువాఁడ శిర ♦ సా, నతి నల్పెడివాఁడఁ బ్రోవుమీ. 169

కైక సమాధానము

చ. పలుమా రీగతిఁ బల్కుచుఁ బరుషముల్, ♦ ప్రార్థించుచుఁ దిట్టుచుఁ
జెలివంచుఁ బ్రియురాలవంచు గనుచుఁ ♦ జేడ్పాటుఁ జేమోడ్పుతో
నిలవైఁగూలుచు మూర్ఛలోఁబడెడి ధా ♦ త్రీశుండు, కైకమ్మయుఁ
దలఁ బంకించెడి తోకఁ ద్రొక్కినగతిఁ ♦ ద్రాచో యనఁ గ్రుద్ధయై.

ద్వి. అను వాక్యజాలంబు ♦ లాలించు కైక
మనమున జాలినిం ♦ గనదుగా సుంత. 171

చ. మును పల దేవదానవుల ◆ పోరున నా పరిరక్షణంబునన్
మనిన దినంబులన్ మిగుల ◆ మాన్యను! నాకు వరంబులిచ్చి దీ
వనలిడువేళ ప్రేయసిని, ◆ పాణి గ్రహించెడినాఁడు నా సుతున్
జనపతి సేయ నియ్యకొనఁ ◆ జక్కని సుందరినై తి నీ కహో! 172

చ. వరములనిచ్చి ప్రేముడిని ◆ బాసల సేసియుఁ దీర్పనేఁడు నా
వరముల గోరునంతటనె ◆ పార్థివ! క్రూరను దుష్టనై తినా ?
వరగుణహీననై తినొకొ ◆ బాసల సేసియు వాని మీరఁగా
దొరకొనువారు ధార్మికులొ ◆ దోషులు గారొకొ! నీవె చెప్పుమా.

చ. నరవరు లెందఱో యెఱుఁగ ◆ నాకు వరంబుల నిచ్చియుంటి, వా
వరములఁ గైక కోరె నొకొ ◆ పార్థివ! కోరిన నేమికోరె? నీ
వరమరవీడి దీర్చితివె? ◆ యంచు నినుఁ దమిఁ బ్రశ్న వేయుచో
ధరణిపులేరుగాని, సము ◆ దంబున మారుగ నేమి చెప్పెదో? 174

చ. వరము లొసంగలేదనుచుఁ ◆ బల్కెదొ? కోరదు కైక వాని నం
చరమరవీడి పల్కెదవొ? ◆ ఆర్తిని గుందుచుఁ ద్రోసిపుచ్చితిన్
వరముల నందువో? యెటుగఁ ◆ బల్కిన కీర్తి గడింతువో? కదా!
స్థిరమగు బుద్ధియోజనను ◆ దేల్చుకొనం దగు నీవె భూవరా! 175

చ. మరచితివొక్కొ మున్ను శిబి ◆ మాంసము డేగ కొసంగడొక్కొ? ముఁ
శరణముఁ గొంట పావురము ◆ సత్యవిదుండు నలర్కుఁడుఁ గనుల్
వరమిడి గ్రుడ్డివాని కిడెఁ! ◆ బాయఁడు సాగరమూ ర్తి పారముఁ
సురల కొసంగినట్టి వర ◆ శుద్ధి గణించి స్మరింపు వీరలఁ. 176

చ. కులము సముద్ధరింపఁబడు ◆ గోత్రము వన్నెకు వచ్చు శీలమే
నిలచెడి శాశ్వతంబుగ బు ◆ నీత మనంబున స్వర్గధామమున్
గలుగు యశస్సు పెంపుగనుఁ ◆ గాంచిన సత్యము, సత్యసంగర
స్థలి విజయంబుపొంద నృప! ◆ జన్మము సార్థకమయ్యెడిఁ జుమీ. 177

తే. సత్యధర్మ పరిత్యాగ ◆ సరణి తగునె
కైక నెట్లొప్పోసి రాముని ◆ కరముఁబూని
రాజ్యరమ నిచ్చి కౌసల్య ◆ రాగమొంది
కులుక నుంటివె యామెతోఁ ◆ బలుకులేల ? 178

చ. తలఁచినరీతిఁ గోరితిని ♦ ధర్మమొ లేక యధర్మమో నృపా
పలికితి మంచియో చెడుగో ♦ పల్కితి సత్యమసత్యమో వరం
బుల నిచ్చె యిచ్చువాఁడ ననుఁ ♦ భూపుని నమ్ముచు, నీ ప్రతిజ్ఞ నీ
విల నిలఁబెట్టుకొందువో చ ♦ లించెదొ? నేను చలింపఁ గోరికన్. 179

శా. రామున్ రాజుగఁజేసితేని వినుమీ ♦ రాజన్య! కౌసల్యయే
సోమున్ భాతిగ పెద్దదై వెలుఁగు దా ♦ సోహమ్మనం బాలితుల్
రామున్ మాతనుగాంచి యోర్వగలనే ♦ ప్రాణంబులన్ వీడెదన్
స్వామీ! వేరొకమాట, లే దిడుము రా ♦ జ్యంబిచ్చె నాబిడ్డకున్. 180

తే. రామచంద్రుండు రాజైన ♦ రాజమాత
కాదె సవతి? కౌసల్య న ♦ క్కరణిఁ గాంచి
బ్రతికి యుండుట కంటె జీ ♦ వంబుఁబాయు
టొప్పుఁ బరలోకమందేని ♦ ఒనరు సుగతి. 181

చ. విషము లభింపదా? ఉరికి ♦ వీలగు తాడొక యింతలేదె? ఏ
మిషనొ త్యజింతు, జీవమును ♦ మేదినినాథ! సునిశ్చయంబ, కి
ల్బిషమున రామచంద్రుఁ బృథి ♦ వీపతిఁ జేయఁగ నిశ్చయించితే
విషమునుమ్రింగి యీ తనువు ♦ వీడెద నిప్పుడె, నీదు సన్నిధిన్. 182

చ. భరతునిమీద నొట్టు మటి ♦ ప్రాణము మీదను గూడ నొట్టు నా
భరతుఁడె రాజ్యమేలవలెఁ ♦ బంపవలెన్ వనికిప్డు రామునిఁ
స్థిరమిది మార్పుఁజెందదిఁక ♦ చిత్తము వేరగు మార్గమేమియుఁ
సరిపడదో జనాధిప! ప్ర ♦ శాంతిఁ గనన్ హృది మార్గ మియ్యదే? 183

శిఖరిణి. ధరానాథా! రామున్ వనికిఁ బనుపన్ ♦ తథ్య మనుమీ
స్థిరుండై సత్యంబున్ దశరథుఁడు సా ♦ ధించె ననఁగన్
వరంబీడేర్పంగా, భరతుఁ డిపుడే ♦ పార్థివుఁడుఁగా
మరే మార్గంబెంచఁ, దుది పలుకు సు ♦ మ్మా రఘుపతీ! 184

దశరథుని విలాపము

మ. అవనీనాథుఁడు *దుఃఖశోకమయుఁడై ♦ ఆ ఘోరవాక్యంబులఁ
విని, పత్నీ శపథంబు నెంచు, సుతుతో ♦ విశ్లేషమూహించు, రా
ముని రాజ్యచ్యుతియున్, వనీగతియు సం ♦ బోధాత్ముఁడై వ్యాకులం
బున, నిశ్చేష్టితుఁడై భువింబడుచు నొ♦ప్పుఁ ఖిన్న భూజంబనఁ. 185

చ. జనపతి పిచ్చివాని గతిఁ ♦ జంచల చిత్తుని రీతి వ్యాధిచేఁ
దనువుకృశించు వానివలె ♦ చాల్మి నశించిన చొప్పు, తేజముఁ
మనమును గోలుపోయిన, స ♦ మాహిత చిత్తము లేనివాని భం
గిని బొరలాడుచున్ బలుకు ♦ గీడ్పడు సర్పమువోలె కట్టునఁ. 186

ఉ. చిన్నతనంబునందు, ననుఁ ♦ జేరిననాటను నీ విలక్షణం
బెన్నికఁగన్న దీవిటుగ ♦ నిప్పుడు లజ్జ పరిత్యజించి నా
మున్నెవచింప సాగితి వ ♦ పూర్వముగా, విపరీత భాషణల్
సన్నుతిఁగన్ననీకు సహా ♦ జంబిదియా ? తలక్రిందులౌటకున్. 187

ఉ. భూతమొ యేమొ నిన్ను, వశ ♦ ముంగొని నాలుక పై నటించెడిఁ
భూతుక వాక్యములు పలుకు ♦ కారణమయ్యెది యేమొ ! కానిచో
వీతభయానురాగములఁ ♦ బ్రేయసి నీవిటు కోరనెంచ, వీ
రీతి యపూర్వమేకద ! వి ♦ రించి విధమ్ము నెఱుంగ శక్యమే. 188

ఉ. కారణమేమి ? నీ విటు ల ♦ కారణ వైరముఁ బూన రాముపై
నేరొకొ యీహితంబును వ ♦ చించిరి ? మేలని నీకు నెవ్వరే
గారడిఁ జేసినార లిటు ♦ గా, భయమేమి ? త్వదీయ సూనుఁడే
భూరమణుండు గాఁగఁ దల ♦ పోయఁడు రాముని వీడి కైకరో !

చ. అవగుణమెంచఁ డా భరతుఁ ♦ డన్నకుఁజోడగు తమ్ముఁడేసుమా
చివరకు నీకు దక్కునవి ♦ సీ ! యపవాదము లోకనింద, నీ
ధవు మరణంబు, నియ్యదియ ♦ దక్క మఱొండు ఫలంబులేదు, రా
ఘవునకు మిన్న నీ సుతుఁడు ♦ కర్మల ధర్మగుణ ప్రధానుఁడై. 190

*వాల్మీకిప్రయోగము.

ఉ. రాముఁడు *రాఘవుండు సుమి ♦ రామరొ! కారణజన్ముడుంగదా!
కాముకులై నవారలకుఁ ♦ గానఁగరాని మహోత్ముఁడున్ సుమా!
నీమము నీతియుంగల పు ♦ నీతుఁడు దివ్యగుణాకరుండు, నా
రాముని బంపుటా వనికి? ♦ రాగల లాభము లేదు నమ్ముమీ. 191

ఉ. ఏమని చెప్పువాఁడ వని ♦ కేగుము రామ యటంచు! కల్మషం
బేమియు లేని రాము, ముఖ ♦ మేగతిఁ జూడఁ గలాఁడ? దోషినై
యేమియుఁ జెప్పకుండఁగనె ♦ యేగును రాముఁడు వన్యభూమికిఁ
నామది యిట్టిదంచు విని ♦ నఁ, గడు వీరుఁడతండు ధీరుఁడై. 192

తే. తండ్రిమాటను జవదాటఁ ♦ దలఁపఁబోడు
నీదు కోరిక వినునంత ♦ నే యయోధ్య
వీడు, తల్లి హితముఁ దీర్చు ♦ వాఁడు, వాఁడు
వినయ సంపన్నుఁ బంపుదే ♦ విపినములకు. 193

చ. తలఁచినచో నతండొకఁడె ♦ ధాత్రిని సర్వముఁ గేలఁ బట్టఁగా
గల, వర ధార్మికుం డటుగఁ ♦ గర్తగనై నిజరాజ్య మూనుచున్
వెలసి, మదాజ్ఞ మీరుటయె ♦ ప్రీతియ, నాకని రాముఁడాత్మలో
దలపఁడు క్షుద్రవర్తనుఁడుఁ ♦ దామది నెంచఁడు లోకరీతులన్. 194

తే. రాము నడవికిఁబంపి యా ♦ రాము సతిని
జానకినిఁ జూడఁగలనె? య ♦ శాంతి మయుఁడఁ
బ్రతికియుండునె ఋణమైనఁ ♦ బతినిఁ బాసి
మామ, మరణంబు వినియును ♦ మహిజ, యింక. 195

తే. ప్రాణసముఁడైన రామునే ♦ పంపె వనికి
నాదు లక్ష్మణు గతి యిఁక ♦ నేదియగునొ
అని సుమిత్రయు, భయమొంది ♦ ఆర్తిఁగనదొ
చంచలాత్ముఁడు రాజని ♦ యెంచదొక్కొ. 196

తే. సకలగుణధాము శ్రీరామ ♦ సార్వభౌము
జనని, రాఘవుంగాంచిన ♦ సాధ్వి, యమల,
మునితతుల గౌరవాస్పద ♦ పూతచరిత
నెప్పుడును గాని నీవలె ♦ నెలమిఁ గనము. 197

---

*రాఘవుఁడు = సర్వజ్ఞుఁడు.

తే. అకట కౌసల్య కేమని ∘ యనఁగ నోతు
ప్రియ ప్రియంవద, భార్యయుఁ ∘ బ్రేమమూ ర్తి
దాసియనుఁగాఁగ మెలఁగెడి ∘ తన్వి యామె
సర్వ సుఖముల నొనఁగూర్చు ∘ జనని వోలె. 198

తే. కైక కోపించు ననుభయ ∘ కారణమున
సత్కరింపను కౌసల్య, ∘ సరసిజాక్షి
కేమిచెప్పుదు రాఘవుం ∘ డేడి యనిన!
కట్టి కుడుపదో! నాపాప ∘ కర్మ నన్నె. 199

తే. రాముపిడి లక్ష్మణుండును ∘ రాముమాత,
ఆ సుమిత్రయు వేవేగఁ ∘ నమరపురికి
ఒకరి వెనువెంట నొకరుగా ∘ నుర్విపీడి
చనరో? ఆ పైన విధవవై ∘ సాకు మిలను. 200

తే. ఎందఱెందఱో హితులును ∘ బందుగులును
రామవిశ్లేష దుఃఖ భా ∘ రమ్ము కతనఁ
గుంది గుందుచు మరణింప ∘ కుందురొక్కొ
జీవతతి సర్వమును వెతఁ ∘ జెంది కుందు. 201

ఉ. బాలుఁడు జ్ఞాన హీనుఁ డహిఁ ∘ బాణినిఁ బట్టినరీతి నిన్ను నే
లీలగఁ బూనినాను, పురు ∘ డించెడి పు త్తడిబొమ్మవంచు, నా
కేల, మహోరగంబవని ∘ *కింజుఁడనై తలపోయనైతి, నీ
మూలమునన్, గుటుంబము స ∘ మూలముగా నళియించు నక్కటా.

ఉ. మౌనులు సర్వలోకనుత ∘ మాన్యులు, రాజులు సాధు సజ్జనుల్
కానగ రామచంద్రునకుఁ ∘ గల్గెదఁ బట్టమునంచుఁ బల్కియు
గానకు రాజుగాఁగ రఘు ∘ కాంతుని బంపిన సాటివారిలో
న్యూనతగాదె! సత్యపద ∘ మూనక వీడిన గేలి సేయరే. 203

ఉ. లోకము తిట్టిపోయదొకొ ∘ లోలుఁడనై సతి చెప్పుచేతలఁ
జేకొని యాచరింప, నెటు ∘ చెప్పెద? నేర మొకింతలేకయే
నీకిక రాజ్యమీయనని, నిండు ∘ సభన్ యువరాజు నేయగా
వాకొని, రామమూ ర్తి కటు ∘ పల్కగనొనె యసత్యవాదినై. 204

*కింజుఁడు = నిరర్థకజన్మ కలవాఁడు.

ఉ. ఏమని చెప్పువాఁడ మను ♦ జేష్వరులందఱు ప్రశ్న వేయుచో
రాముని కేల యీయవని ♦ రాజ్యము? నేరము మోపుచెట్లు? శ్రీ
రాముఁడు నిండ్యుఁ డందున? ప ♦ రాజితుఁ డందునా? దోషియందునా?
కామినికిఁ వశంవదుఁడ ♦ కాంతయె దీనికి హేతువందునా? 205

ఉ. గోతికి నూతికిఁ నడుమఁ ♦ గుందుచునుంటిని నెట్లుపోయినఁ
జాతము నిశ్చయంబు, వన ♦ వాసిగఁ బంపినఁ బంపకున్న, నా
సేత, వరంబు లిచ్చుటకుఁ ♦ జేతము వెన్కకుదీసె నేనియుఁ
ఘాతకురీతి, రాఘవునిఁ ♦ గాననసీమకుఁ బంపినన్ సుమా. 206

తే. అన్యతదోషంబు వాటిల్లు ♦ నటుగ నిటుగ
సత్యవాదిగ మననగు ♦ సరణి లేదు
సత్యమునువీడి బ్రతుకఁగాఁ ♦ జాల నిలను
వంశ మిల అపయశమును ♦ బడయదొక్కొ ! 207

తే. రాజవీధుల మొగమెత్త ♦ రాదు రాదు
ప్రజలు ననుఁజూచి నవ్వరా? ♦ పడతికొరకు
జ్యేష్ఠపుత్రుని వనికంపె ♦ సిగ్గుమాలి
యనుచు, దుష్టుండు స్త్రీలోలుఁ ♦ డనుచు నన్ను. 208

చ. అతఁడు మహాత్ముఁడంచని దు ♦ రాత్ముఁడు తండ్రియటంచు కోవిదుల్
సతతముఁ బల్కుచుందు రిఁక ♦ చచ్చిన చావకయున్న నేమి? యీ
బ్రతు కిఁక దూషితంబగును ♦ రాఘవ, వంశము కీర్తిఁ బాసెడిన్
సుతుఁడొ! చరించు, ఘోరవని, ♦ స్రుక్కెఁడి నాదగు సత్యనిష్ఠయున్.

ఉ. కైకరొ! నీకతంబున, వి ♦ కావికలై చను వంశకీర్తి, నా
ప్రాకటశుద్ధవర్తనము ♦ జాయుదుఁ జాయుదు సత్యసంధతన్
లోకవిశిష్టులై న జను ♦ లున్, నిను, నన్నును దిట్టిపోయరే
ఏకరణిన్ మనంగనగు! ♦ నీగతిఁ బాపు మివే ప్రణామముల్. 210

ఉ. ముందెపుడో, వరద్వయము ♦ ముద్దులకైక కొసంగియుంటి, నేఁ
డందున రామునిన్ వనికి ♦ నంప, విధించె వరంబొకండు నన్
సుందరమూర్తినిన్ విడిచి ♦ స్రుక్కుచునుంటి, సతీవశుండనై
యందున? శిష్టరక్షకుఁడ ♦ నయ్యుఁ దృజించితి ధర్మమందునా? 211

ఉ. దుష్టుల శిక్షకుండనయి ◆ దోర్బలవంతుఁడనై నృపుండనై
యిష్టములేని దుష్కృతి స ◆ హించితి సూనృతమూని యందునా?
కష్టపరంపరాగతికిఁ ◆ గాయము ద్రెళ్లఁగ నొప్పగించి, ని
శ్చేష్టితుఁడై నృపాలుఁడు వ ◆ శీకృతుఁ డాయెను గర్మకందునా?

ఉ. ఏమనువాఁడ? దుష్టకు వి ◆ ధింపక శిక్షను, ప్రాలుమాలి, మా
భూమిధవుండు, రాఘవునిఁ ◆ బొమ్మనెఁ గానకునన్న నాప్రజల్?
ఏమనువాఁడ? మున్ సభ వ ◆ ంచియు రామునకీయ రాజ్య, మీ
వేమని త్రోసిపుచ్చితివ ◆ నే ప్రజ కేమని మారుపల్కెదన్? 213

శా. నోరెట్లాడెనో కైకకున్! దనదు సూ ◆ నున్ రాజుగాఁ జేయఁగా
గోరం గోరగవచ్చుఁగాని సుకృతున్ ◆ గోదండపాణిన్ మహా
ఘోరారణ్యములన్ జరింపుమనుచున్ ◆ భూపింపఁగానేలనన్
మారాడంగల మాట యేమొ చెపుమా ◆ మాన్యాళికిన్ సుందరీ. 214

ఉ. హా! యెటువంటి దుఃఖము! మ ◆ హా శుభితాత్ముఁడనై తి సత్యముం
బాయఁగవచ్చె రాఘవునిఁ ◆ బాయఁగవచ్చె, మహోత్మ పుత్రునిన్
బాయఁగవచ్చె, వంశమును ◆ బాయఁగవచ్చె సుకీర్తి, సద్గతుల్
బాయఁగవచ్చెఁ ద్రాణమిఁకఁ ◆ బాయుదు! బ్రోవగదే సతీమణీ. 215

ఉ. సాగర సంవృతాఖిల వి ◆ శాల ధరాస్థలి నాది, సర్వమున్
రాగమువీడి యిచ్చెద, వి ◆ రాముఁలేని మదీయదుఃఖమున్
వీడఁగఁజేయుమీ శరణు ◆ వేడెద నీ చరణంబు లంచెదన్
వేగ శుమించి బ్రోచి రఘువీరునిఁ, ◆ గీర్తిని నాకు నిల్పుమీ. 216

ఉ. స్త్రీ లహా! స్వార్థమే తలతు ◆ రేపని నైనను, దుష్టబుద్ధులౌ
స్త్రీలె గణింప, మెక్కురు స ◆ తీ తిలకంబులుఁ గూడ లేరనం
జాల, సతీమతల్లులకు ◆ సాగిలి మ్రొక్కఁగ వచ్చుకాని, నిన్
బోలెడి కైకలందఱను ◆ బ్రువ్వగదిట్టినఁ బాపముండునే? 217

ఉ. నాదు సమస్త రాజ్యముఁ గొ ◆ నందగుఁ గైకరొ, నీవ యిప్పుడే,
సాదరరీతి, నే శరణ ◆ మంటిఁ గృపామతిఁ బ్రోవుమంటిఁగాఁ;
నీదగు రాజ్యముం దిరిగి ◆ నీవె దయన్ శుమియించి రామునిన్
గాదనకుండ నిచ్చి కల ◆ కాలము కీర్తి వహింపుమీ సఖీ! 218

ఉ. హా! సుకుమార బాల! విపి ♦ నాంతరమందుఁ జరింపనోపుదే!
వాసియు వన్నెయుం గనిన ♦ వంశమునం దుదయించి, రాజువై
బాసిల నొప్పు నీవు వన ♦ రాజుగ నుందువె? యెట్టికర్మమో!
దాసుఁడు నిన్నువీడి, యిక ♦ తాల్మి నశించి కృశించి పోవఁడే! 219

తే. సర్వ సుఖముల కాణాచి ♦ సకల విదుఁడు
అతులమృష్టాన్న భోజన ♦ హితుఁడు, రతుఁడు
కందమూలంబులం, దినఁ ♦ గలుగు నొక్కొ
వెదకి, వెదకుచుఁ గని వాని ♦ విపిన మందు. 220

తే. హయ గజ రథమ్ము, లే వాహ ♦ నాళి గాఁగ
సరళమగు బాటఁ దిరుగాడు ♦ పరహితుండు,
పుట్టగుట్టలఁ బట్టుచుఁ ♦ బోవుచుండి
అడుగులను వేయఁగలఁడొకొ! ♦ అడవియందు. 221

తే. సౌధరాజమ్ము లందున ♦ సతత ముండు
చారుతరమూర్తి యా తరు ♦ చ్ఛాయ లందు
అలపులను వాయఁ బవళింపఁ ♦ గలుగు నొక్కొ
కఠినతర భూమియే పాన్పు ♦ గాఁగ, నింక. 222

తే. దాశరథి వౌటఁ గష్టంబు ♦ దాపరించె
శ్యామ సుందర రామ వి ♦ శాల నేత్ర!
దండకాటవి వసియింపఁ ♦ దరమె నీకు
కఠిన చిత్తయుఁ గడు దుష్ట ♦ కైక నిజము. 223

మ. ముని వేషంబున నారచీరల మెయిన్ ♦ బూనంగ నీ కౌనొకో!
కొని కృష్ణాజనమున్ జరింపనగునే ♦ ఘోరాటవిన్, దండకన్
దినఁగా నోపుదె కందమూలముల ధా ♦ త్రిన్ శయ్యగాఁ గొందువే
తనువెల్లం గనలుంగదా? యెటుగ నా ♦ తండ్రీ మనంగల్గుదో. 224

ఉ. కైకరొ! వీడు వాఁడ నిను ♦ కాంతను పత్నిని; నాదు భార్యవై
నా కపచారమూనఁ దగు ♦ నా? నిను వీడిన పాప మేమియున్
సోకదు నన్ను; లోఁపునిఁ ♦ జూడక నుండఁగలాడ నొక్కొ? నీ
కొకో, కఠినాత్మ! పాసినడఁ ♦ గుందగఁ జేతువె భర్త నీగతిన్. 225

తే. ధాత్రిజా భర్త వని కేగ ♦ దశరథుండు
చచ్చుటయె నిక్కువంబగుఁ ♦ జనిన పిదపఁ
జేయు కర్మాల భరతుండు ♦ సేయరాదు
మీర లిర్వురు విడనాడు ♦ వారు గాన. 226

మ. అనుచున్ భూమికిఁ గ్రుంగునట్టి విభు నా ♦ అజ్ఞాకి కైకమ్మ గాం
చును, మోముం బెడవైపు ద్రిప్పు నలుకన్, ♦ జోద్యంబుగాఁ జూపు; వే
తన పాదంబుల వెన్క కీడ్చు పతిచే ♦ తన్ దాఁకగానీక అం
తన గొంతెత్తుచు, నిశ్చితాభిమతమున్ ♦ ధాత్రీశుతోఁ బల్కెడిన్.

కైక దెప్పుడు

చ. వరము లొసంగునాఁడు, మరి ♦ శాసలఁ జేసిననాఁడు, నేఁడు నీ
వరములఁ దీర్చువాఁడ నను ♦ బ్రజ్ఞలఁ గొట్టకముందు నీ కహో
కొరవడెనా వివేకము? న ♦ కుంఠిత సత్యపరాయణత్వమున్
విరమణమూన, నంచనిన ♦ విశ్రుత వాక్యము లన్ని విడితో. 228

ఉ. ఏమిటు లంగలార్చఁ దగు ♦ నే, నృపసత్తమ! అన్నమాటనే
నీతియు నీమముం గలిగి ♦ నిల్పుకొనందగు నంట పాపమా?
రాముఁడు గీముఁ డంచు, విన ♦ రాదిక నాదు వరంబు లీయుమీ
శాములు గీము లన్నియనుఁ♦ బాయును సత్యముపీడ నొల్లవేన్. 229

ఉ. ఆడినమాటఁ దప్పఁడు ధ ♦ రాధిప ముఖ్యుఁడు రాజరాజు నా
వాఁడు నృపాలుఁడంచు బహు ♦ భంగులఁ బ్రేముడిఁ జూచు నంచు, నీ
నీడఁ జరించితిన్ మనసు ♦ నిల్పఁ గలట్టి వదాన్యుఁ డెంచ నా
ఱేఁడని విశ్వసించితి న ♦ రే! మగవారల నమ్మరాదొకో. 230

చ. వరము లొసంగుమీ యనుచుఁ ♦ బ్రార్థనఁ జేసినదానఁగాను మున్,
స్థిరమతి లేనివానిగ, ని ♦ నీ! విభు నెంచిన దానఁ గాను, నే
పరముఁ దలంచియే మును న ♦ పర్యలఁ జేసినదాన భర్తకున్
వరగుణ సత్యసంధుఁడను ♦ భావమునన్, సరి, తేలె నేటికిన్. 231

ఉ. ఇచ్చితి నీ వరద్వయము ♦ నిచ్చ మెయిన్ నెరవేర్చ నెంచి; ఏ
పొచ్చెముగాని లేనియెడ ♦ పో, నని ముందుగఁ జెప్పవైతివే
యిచ్చెద కోరుమీ శపథ ♦ మియ్యది యంచని యిప్పుడే గదా
యిచ్చక మాడినావు నృపుఁ ♦ డేమన, నయ్యదె సత్యమౌనొకో. 232

ఆ. వరము లీయనేల ? ♦ పదపడి యీ రీతి
ఆడితప్ప నేల ? ♦ యతివతోడ
దశరథుండు ప్రకృతి ♦ వశుఁడౌచు సత్కీర్తి
నేలఁ ద్రోయుచుంట ♦ నే సహింప. 233

ఆ. నీదు ధర్మపత్ని ♦ ని సుమ; స్మము మదియ
దాన నీ యశమ్ముఁ ♦ దలఁచి తలఁచి
సత్యసంధుఁడవను ♦ శాశ్వత కీర్తిని
పాదు కొల్పెడి విధి ♦ నాది కాదె ! 234

చ. అతఁడు మహోత్ముఁ డంచనవె ♦ ఆతఁ డజయ్యుఁడు నంచు బల్కవే
అతఁ డిలఁ బుట్టినట్టి పని ♦ యంతముఁ దీరెడి రీతి నాతఁడే
సతముఁ జరింపఁ గాఁగలఁడు ♦ సత్యము వీడఁగ నేల నీకు, నీ
సుతుఁడను భావమున్ మఱచి ♦ ప్రుక్కుట వీడుము సత్యసంధుఁడా.

తే. ఇది అపథ్యంబుఁగా నెంచు ♦ దే, నృపాల ?
కర్మ మెఱుఁగును మఱతువే ♦ కర్మవీర ?
వరములను దీర్చుటయె, నీదు ♦ పరమ హితము !
అడిగి విడుచుట సూనృత ♦ మగునె నాకు ? 236

తే. అనుచు ధ్రువమొనర్చె ♦ నా కైక తన కోర్కె
ఆమె నోట వాణి ♦ అమరిన గతి
మారు మాటలేక ♦ మమతలోఁ బడి రాజు
తనయు నెంచి శోక ♦ తప్తుఁ డగుచు. 237

దశరథుని దుర్భరావస్థ

తే. కుపితుఁడై కొంత తడవుండి ♦ కోప ముడుగఁ
గైక కనసాగె రాజు దుఃఖమ్ము పొంగ
మనుజపుంగవ రాముఁడు ♦ వనికి నేగ
నేను మరణింతు సుఖముల ♦ నీవె గనుము. 238

తే. హాసమును, లజ్జ రాగంబు ♦ నభినయమ్ము
వెడమొగము, చూచి, చూడని ♦ వీక్షణములు
లలితమధురోక్తి నీర్ష్య వి ♦ లాసములును

బ్రణయ కలహమ్ములును జవ ♦ రాండ్ర చైదు
లివి ప్రయోగించి పురుషుల ♦ నేలుఁ బడఁతి. 239

తే. స్త్రీల హావభావంబులు ♦ లీల లెంచఁ
బురుషులకు బంధనమ్ములే ♦ పొలఁతి కనులె
పురుషు నాడించుఁ, గోతిఁ జేఁ ♦ బూనినట్లు
కీలుబొమ్మలు మగవారు ♦ స్త్రీల కెపుడు. 240

తే. చేయఁగా రాదు స్నేహంబు ♦ స్త్రీలతోడ
వలదు వైరంబుఁగూడ జ ♦ వ్వనులతోడ
మోదమో ఖేదమో యెట్టి ♦ పొందుఁగాని
స్త్రీలతో సల్ప, మగవారు ♦ చెడుట నిజము. 241

ఉ. బిడ్డలు లేక లేక పృథివిం ♦ గల జన్నము లెన్నొచేసి యీ
దొడ్డ కుమారునిన్ గనితి ♦ దోర్బలవంతుని దీర్ఘబాహు, నీ
*గడ్డ ఖవాబ్ధిఁ ద్రోవఁ గను ♦ గడ్డ సుమా "మహిమోన్నతుండు" నీ
†జడ్డు త్యజించి ప్రోవుమిక ♦ సారసనేత్రుని రాము సత్కృపన్. 242

తే. అనుచుఁ గోసలేశుఁ ♦ డవనిపైఁ బడె మూర్ఛఁ
దెల్లవారవచ్చె ♦ నెల్ల దిశలు
కైక తమా, తమాఁ బడెఁ ♦ గర్తవ్య మరయక
చదలఁ జుక్క గూడ ♦ వదలుచుంట. 243

ఉ. చుక్కలగుంపు, భూధవుని ♦ శోక దవానల దగ్ధుఁ గాంచుచున్
బక్కున నవ్వుచుండె నన ♦ భానిలి, వీడుచు వీడుచున్ జిగిన్
గ్రక్కునఁ బోవసాగె, రఘు ♦ రాముఁడు కారణజన్ముఁ డంచుఁ దా
నిక్కరణిన్ వెతంబడగ నేల ♦ నృపుండని లోఁదలంచుచున్. 244

కైక కడపటిమాట

తే. తెల్లవారునంత ♦ కల్లయౌ తన వాంఛ
రామచంద్రుఁ డగును ♦ రాజరాజు
అనుచుఁ గైక దలఁచి ♦ యవనీశునకుఁ జెప్పు
సత్యసంధ కనుము ♦ సత్య నిరతి. 245

*గడ్డ = దీపము, †జడ్డు = జాడ్యము.

తే. నిత్య సత్యదీక్ష • నింగిని సూర్యుండు
పొడువనుండెఁ గనుము • పూజ్యుఁ డతఁడు
సూర్యవంశజుండ ! • సూర్యునిఁ గనియైన
ఆడి తప్పఁ దలఁప • కమలచరిత ! 246

ఉ. ఆడిన, నాడవచ్చు వివి • ధార్థములం దలపోసి కల్లలన్
ఱేఁడు; సతీలలామ యర • రే యటుపల్కుదు రెండు మాటలన్
గూడునె సత్యసంధునకుఁ • గుందగ? సత్యపథానువర్తియో
వాఁడవు ధర్మవీరుఁడవుఁ • బ్రాజ్ఞుఁడవున్ విలపింపఁ జెల్లునే ? 247

ఆ. ఆడఁ దలఁచితేని • ఆడుమీ యొక కల్ల !
శోక మేల ? యిటుగ • స్రుక్కనేల ?
ఆడి తప్పఁజాల • నడిగిన వరముల
మార్పు లేదను, మాట, ము • మ్మాటికందు. 248

ఉ. నీ కవా! కల్ల లాడుటకు • నె మ్మది యొప్పదుగాని నన్ను నీ
కై కనుఁ బల్కియున్న నుడి • కాదని పల్కఁగ బ్రోత్సహించెదే
సోఁకును నాకు పాప మటు • స్రుక్కఁగఁ జేసిన సత్యవాక్కు, నే
నా కరణిన్ సహింప విను • మా! విడుమా! యిక దీన వృత్తినిన్.

చ. అడిగిన, నాదు మాటయును • నల్లె యొనర్చెదనన్న నీ నుడిన్
దడయకఁ దీర్ప నిర్వురముఁ • దప్పిన వారముఁగాము సత్యమున్
విడువుము పుత్రమైత్రి నని • వీడఁగ రాముని గౌశికుండు మున్
నుడివిన సత్యమెల్ల స్మృతి • నుండి తొలంగెనో ధర్మతత్పరా ! 250

ఉ. చాలును జాలు శోక మిఁక • చయ్యనఁ జెప్పవో ఒక్కమాట వే
యేల? యధర్మమార్గము, వ • హింతువో? ధర్మమె పొంద నెంతువో
కాలము మీరకుండఁ గల • కాలము నిల్చెడిమాట యేదో, భూ
పాల! త్రిలోకబాంధవుఁడు • ప్రాగ్దిశఁ దోఁచెడి యంతలోపునన్. 251

తే. అనుచు నేమేమొ కైకమ్మ • అవని విభుని
స్మృతి విహీనుని మూర్ఛలో • నేడ్చువాని
కఠినవాక్కుల ములుకోలఁ • గాంతి యుడుగఁ
తాడనము సేయసాగె, ని • ష్కాంత వృత్తి. 252

తే. హృది విదారణమైన, యా ♦ సుదతి చెయిది
కమిత వృద్ధుండు రాజు 'హా ♦ తోస్మి' యనుచు
దానవృత్తికిఁ బలియైన ♦ వాని బలిని
నాత్మఁ దలపోసి దుఃఖించు ♦ నమితముగను. 253

చ. అడుగులు మూఁడె కోరుటను ♦ నంతెకదా యని దాన మిచ్చుటన్
మడియఁగఁ జేసె వామనుఁడు ♦ మాయ మెయిన్ బలిచక్రవర్తినిన్
పడతి! అధర్మవర్తనకుఁ ♦ బాల్పడకుండమి యెప్పుఁ డెప్పుడో
నుడివిన, నీ వరద్వయము ♦ నున్ బలివేదికయయ్యె నాకహో. 254

దశరథుని వర ప్రదానము

తే. కనుల నీరు నిండఁ ♦ గాంచుచుఁ గైకను
కుంటువడగ మాట ♦ గొంతునెత్తి
పలుకఁ దొడఁగె కైక ♦ బద్ధుండనై తిని
ధర్మగతికి సత్య ♦ తత్పరుండ. 255

ఉ. చిక్కితి ధర్మపాశమునఁ ♦ జిక్కితి నీదు వివేకహీనతన్
జిక్కితి సంచితార్థమునఁ ♦ జిక్కితి ఆగమకర్మ కీగతిన్
జిక్కితి కామ మోహములఁ ♦ జిక్కితిఁ జేడియ పల్కులన్ గడున్
ప్రుక్కెద లోకబాంధవునిఁ ♦ జూచిన పిమ్మటఁ దెల్ల వారగన్. 256

ఉ. ఓ యుడులార! మీరయిన ♦ నుండరె? మీకును జాలి లేదొకో!
పోయెదరేల? రేపె రఘు ♦ పుంగవునిన్ వనికంపు నీమె, నేఁ
బాయుదు శుద్ధవర్తనునిఁ ♦ బ్రాజ్ఞుని జ్యేష్ఠుఁ బ్రభాతమైన, నా
కాయతమౌను దుష్కృతి, ని ♦ శా, కరుణింపుము కొంతవేళ యేన్.

ఉ. ఈ యపరాధిఁ గాంచనగు ♦ నే యని పోవఁ దలంతువేని నే
నీయమఁ జూచు దుర్గతియు ♦ నేగెడి; నా కనుగండ్లఁ జూడఁ గై
కా! యిక నిన్ నృశంస! రఘు ♦ కాంతుని మాత్రమె కాంచ నెంచెదన్
నాయన! రామ! నిన్ను విడ ♦ నాడి మరేనినిఁ గాంచ వీ కనుల్.

చ. అవిగొ! ప్రభాతరేఖలు, ది ♦ శాంతరముల్ కడు నెల్లవాఱె, భూ
ధవుఁడగు నాపయిన్ గినుక ♦ దాల్చెనొ వంశకరుండు; లోకబాం
ధవుఁ డదె తోఁచు స్వీయకుల ♦ ధార్మికు వర్తనఁ జూడనెంచి; ఓ
రవికుల సార్వభౌమ! రఘు ♦ రామ! మనోహర! రమ్ము చెంతకున్.

తే. అనుచు రాముండు తన చెంత ♦ నలరినట్లు
పలుకు పలుకున విభ్రాంతిఁ ♦ బడుచు రాజు
వందిమాగధ, సంస్తుతి ♦ వలదటంచుఁ
గైకఁ గని పల్కె రప్పింపఁ ♦ గమలనేత్రు. 260

తే. కర్మవశ కైక; దశరథ ♦ క్ష్మా విభుండు
కాముకుండు; సురవార ♦ కాంతఁ జిక్కి
మాయ సుడిఁ బడి యీదు, ర ♦ మా విభుండు
విధిని జవదాటఁ గలఁడె ♦ పృథ్వీశుఁ డైన. 261

ఆశ్వాసాంత పద్యములు

చ. లలిత మనోజ్ఞ సత్కవిత ♦ లాలనఁ జేయుచుఁ బాటఁ బాడఁగాఁ
గలిగినవాఁడ గానుగద ♦ గాత్రమె శ్రావ్యముగాదు, జంత్రమో
అలవడలేదు, తాళగతి ♦ యీ యిసుమంతయు రాదు నీ చెవుల్
వలపుఁ గొనన్ సునాదమునఁ ♦ బ్రార్థనసేయమి మెచ్చకుంటివో. 262

తే. భక్తి వైరాగ్యముల జ్ఞాన ♦ పరిణతిఁ గని
సరస సాహిత్య సంగీత ♦ సకలగతుల
నిన్నుఁ దనియించి నీ కృప ♦ నే వహింప
త్యాగరాజునుఁ గానుఁగా ♦ దశరథసుత. 263

శా. నాదోపాసనఁ జేసి షణ్ముఖుని "ఓం" ♦ నాదంబు నాలించియున్
నీ దారిం గనఁజాలమిన్, హఠము నెం ♦ తే దీక్షమై పూని, నిన్
సాధింపం దలపోసినాడ నదియున్ ♦ సాఫల్యముం గూర్పమిన్
'నాథా' యంచుఁ బ్రణామమున్ సలిపి కా ♦ నం జూతు నిన్ భక్తిమై.

మ. తిరువారాధన, నిత్యమున్, సలిపి, నీ ♦ తీర్థంబు సేవింపకే
పరమాన్నం బగుగాక యేది యయినన్ ♦ భక్షింప నే నాఁడు నీ
తిరుపాదద్వయి నారగింపిడక ♦ నేదేనిన్ గ్రహింపన్, గదా!
పరమాత్మా! రఘునందనా! వరద ♦ భక్తున్ కృపన్ జూడుమీ. 265

శా. సాలగ్రామముఁ జేరె నన్వెదకుచున్ ♦ షట్చక్రరామంబు, నా
యుల్లాసం బహా శబ్ద జాలములతో ♦ నుత్పేతుగాఁ జెప్పఁగాఁ
జాలన్ రాఘవుఁ డిట్లయాచితముగా ♦ సంప్రాప్త మంచెంచి నీ
లీలామాయకు మ్రొక్కుచుంటి నిదె నీ ♦ లీలన్ గనన్ శక్యమా. 266

శా. కాలం బొక్క తెఱంగునన్ గడుపఁగన్ , గామింపగా నౌనె నీ
వే లీలన్ భవదీయులన్ గనుదువో! , ఏ కాలమం దెప్పుడో
జాలిం జెందక యుందువే? కృప మెయిన్ , సాకంగ రాకుందువే?
ఏలా జీవి వృథా ప్రలాపములు! నీ , వే దిక్కనం జాలదో? 287

గోవింద రామాయణము—పాదుకా పట్టాభిషేకము అను కావ్యమున—
ద్వితీయాశ్వాసమగు మాయాశ్వాసము—సమాప్తము.

గోవింద రామాయణము

పాదుకా పట్టాభిషేకము

సత్యాశ్వాసము

క. (శ్రీ) కారణ జన్ముండవు
నీ కొక్కో చిఱుతగద్దె ♦ నీ గతి యేదో
ఏ కాలజ్ఞుఁడు గనఁగు
లోకాధిప! నిత్య సత్య ♦ లోకాతీతా!

సాకేతము - రామ సందర్శనాభిలాష

ఉ. బాలురు వృద్ధులున్ బడుచు ♦ వారలు స్త్రీ పురుషాదు లెందఱో
కాలము మీఱకుండ రఘు ♦ కాంతుని రాము మదేభ వాహనున్
బాలకుఁ గాంచ నెంచి కడు ♦ భక్తిని జేరి రయోధ్యకున్, బ్రజల్,
పాలిత వారముల్, విడిది ♦ పట్టులుగాఁ గొని రెల్ల రథ్యలన్. 2

చ. వినఁదగు మేళతాళములె ♦ వీథుల, వీథుల, రథ్య లన్నిటన్
గననగు మూఁగియున్న జన ♦ కాండములన్, రఘురాము కీర్తనన్
మునిఁగిన భక్త సంఘములు ♦ మోద మొకండె నయోధ్య నెల్లెడన్
దనరెడి పండువో యనఁగ ♦ చాళరథిన్ గన వేచి రెల్లరున్. 3

తే. మల్లె మొగ్గల తీరున ♦ వెల్లనగుచు
రామ పట్టాభిషేకంబు ♦ రండి యనుచు
దివిజులం బిల్వఁ బోయిన ♦ దెరఁగు నొప్పు
నా, అయోధ్య సౌధ వితతి ♦ యంచె మిన్ను. 4

తే. తుడువఁబడి రథ్య లన్నియుఁ ♦ దడుపఁ బడుట
బహుజనంబులుఁ గూడియు ♦ బాటలందు
అపరిశుభ్రత యను మాట ♦ యచట లేదు
చోటు లేకుండుటయును లేదు ♦ బాటలందు. 5

తే. వేడుకలు పండువో యన ♦ వెలయుచుండె
గృహము గృహమెల్ల సొబఁ ♦ గుల నీనుచుండె
ఎచటఁ జూచిన భూపులె ♦ యింట నింటఁ
బురము పురమెల్ల నొక పెద్ద ♦ పూలతోఁట. 6

తే. జానపదులును బౌరులు ♦ వేనవేలు
గూడి రీనాఁడు రామునిఁ ♦ జూడఁ గోరి
ముదుసలులుఁ గూడ ఆ రామ ♦ మూర్తిఁ జూడ
వచ్చియుండిరి పురమెల్లఁ ♦ బ్రజల మయము. 7

తే. భూసు రాశీస్సు లవి మిన్ను ♦ ముట్టఁ గడఁగెఁ
బ్రజల కోలాహలం బదె ♦ పర్వె దిశల
రథ్యలన్ని, యలంకార ♦ రాసులయ్యెఁ
బండుగను మించె నీనాఁడు ♦ పట్టణంబు. 8

చ. కులసతు లెందఱో పురినిఁ ♦ గూరిమితోఁ దులదూఁగినారు, 'వా
రల కొమరుండె నేఁడు యువ ♦ రాజుగ నౌనని'; బాల బాలికల్
లలిత మనోజ్ఞ రీతులఁ జె ♦ లంగఁ గడంగిరి సోదరుండె మా
యిల కధినాథుఁ డంచు; జన ♦ మెంచిరి రాఘవు వారి వానిగా. 9

తే. లోక బాంధవుఁ డనుపేర ♦ లోకమెల్లఁ
బాలనము సేయు నా కీవు ♦ ప్రతిగరాగ
మిన్నకుందునె యను నట్లు ♦ మింటియందుఁ
బ్రజ్వరిల సాగె మహిత మా ♦ ర్తాండుఁ డంత. 10

సీ. పూలబంతులు పూని ♦ పురుషావతంసుని
మూర్ధంబుపై వేయ ♦ మురియువారు
పుష్పమాలలఁ గొని ♦ పూజ్యుండు రఘురాము
మెడ వైచి తరియింపఁ ♦ గడఁగువారు
కుంకు మగరుబొట్టుఁ ♦ గూర్మితో శ్రీరాము
నెమ్మోము నుంచఁ జిం ♦ తించువారు
పలు తెఱంగుల నొప్పు ♦ బంగారు భూషల
యువరాజున కొసంగ ♦ నున్నవారు

తే. చెలిమి రామునిఁ గన నెంచు ♦ చిఱుకవారు
కులుకు లొలుకఁగఁ బలుకాడఁ ♦ గూడువారు
లలిత రాముని హృది భక్తిఁ ♦ దలఁచువారు
రథ్య రథ్యల నిండిరి ♦ రాము కొఱకు. 11

తే. మనుజ సంఘమ్ములే మార్గ ♦ మార్గ మందు
సంఘ సంఘమ్మునన్ రాము ♦ సంస్తుతు లవె
తన్మయత్వమ్ము సంస్మృతిఁ ♦ దనరుఁ, బరఁగు
సచ్చిదానంద భావమే ♦ సకల గతుల. 12

ఉ. పచ్చని తోరణంబుల వి ♦ భాసిలు సౌధ గృహాంగణంబులున్.
పెచ్చిన భక్తిమై మెలఁగు ♦ నింతులు వారల నృత్యగీతముల్
మెచ్చగు బ్రహ్మాణో త్తము, ల ♦ మేయ ముదంబున జెప్పు స్వస్తులున్
రచ్చల నన్ని తావుల వి ♦ రాజిలు చున్న వయోధ్య యందునన్. 13

క. "రామా" యను శబ్దంబే
ధీమంతులు, పండితాళి ♦ తెలియని వారల్
వ్యామోహంబునఁ బలుకుచుఁ
గామింతురు కద అలౌక్య ♦ కర్మల రామున్. 14

తే. రామ నామముఁ జపియించు ♦ రాజధాని
అంద చందాల నిలయమై ♦ యలరు నేఁడు
రాముఁ డింకను రాడేల ♦ రాజ వీధి
మద గజం బెక్కి యధికార ♦ మాన్యతఁ గన. 15

పట్టాభిషేక సంసిద్ధత

ఉ. ఏమి ? ముహూర్త మీ యుదయ♦మే కద ! యింకను రాఘవుండు రా
డేమి ? యటంచుఁ గోట దరి ♦ కేగిరి రాజులు మౌనులున్ బ్రజల్
భూమిధవుండు వృద్ధుఁ గనఁ ♦ బూజ్యుఁడు మౌని వసిష్ఠుఁడున్ వెసన్
నీమము లన్నియున్ నెరపి ♦ నిల్చెను వేచుచుఁ గోట వాకిటన్. 16

ఆ. తనదు రాకఁ దెలుప ♦ దశరథ నృపునకు
మౌని కోరె నా సు ♦ మ్రతు నంత
వర; ముహూర్త వేళ ♦ పట్టాభిషేకంబు
జరుప, మేల్కొలుపుము ♦ సార్వభౌము. 17

చ. వలసిన వస్తు సంపదయు ♦ వార్ధి నీరము గంగ తోయమున్
విలసిత రత్న సంచయము ♦ వేదవిధిన్ సమకూర్చినాఁడ రా
జులు మునులున్ ప్రజాళియును ♦ జూపఱు లెందఱొ గూడినారు వీ
రలఁ గనుమీ సుమంత్ర! మన ♦ రాజున కీ వెఱుఁగంగఁ జెప్పుమీ. 18

చ. అనెడి వసిష్ఠు వాక్యముల ♦ నాలనఁ జేసి సుమంత్రుఁ డంత రా
జును గనఁ గోట లోపలికిఁ ♦ జొచ్చి వినమ్రతఁ బల్కు, దేవరా!
యినుఁ డుదయించె రాఘవు మ ♦ హీపతిఁగా నొనరింప వేళకున్
మునివరులున్ వసిష్ఠుఁడును ♦ బూనిరి నిల్చిరి కోట ముంగలన్. 19

దశరథుని నిద్రావస్థ - సుమంత్రుఁడు

చ. ఇనకుల సత్యసంధ! ధర ♦ ణీశ్వర పుంగవ! కోసలాధిపా!
జను లరుదెంచి నారలు వి ♦ శాంపతిఁగా రఘురాముఁ జూడఁ బ
త్తన మది మేళ తాళములఁ ♦ దాండవ మాడెడి పండువో యనన్
జనపతు లెన్నో కానుకల ♦ సాదరణంబునఁ దెచ్చినారహో. 20

తే. మేలుకొను మిఁక దశరథ ♦ మేలుకొనుము
అవని ఆఁబోతు లేనట్టి ♦ యావుల గతి
కాపరియె లేని పశువుల ♦ కరణి; శశినిఁ
గాంచని నిశగ, నాయకుఁడు లేని సై ♦ న్యంబు వోలెఁ
బరగు నే రాజ్యమైన భూ ♦ పాలుఁ గనమి. 21

చ. మతిమంతుండు సుమంత్రుఁ డా దాశరథ ♦ శ్మానాథు కీర్తించుచున్
స్తుతి వాక్యంబుల మేలుకొల్పెడిని, సం ♦ క్షోభించి శోకించి దుఃఖితుఁ డౌచున్ గను లెట్టిబారిన తరిన్, ♦ కీర్తించు వాక్యంబు, లా
క్షితినాథుం డతి దీనుఁడై వినఁడు హె ♦ చ్చెన్ శోకమే కీర్తనన్.

ద్వి. కైకేయి మాటలఁ ♦ గడు దుఃఖితుండ
నా కేల సంస్తుతుల్ ♦ నా కేల యనుచు 22

రామునిఁ దోడ్కొనిరా కైక యాన

తే. శోక సాగర మగ్నుఁడై ♦ తుఖిత హృదిని
మాట లాడు నృపుఁ గని సు ♦ మంత్రుఁ డంతఁ

జింతలోఁ బడి నిలిచె ని ♦ శ్చేష్టుఁ డగుచు
నా సుమంత్రుని కంతఁ గై ♦ కమ్మ చెప్పు. 24

తే. "రామ హార్షోత్సు" కుం డౌట ♦ రాజు రేయి
లేశమైనను నిదురింప ♦ లేదు సుమ్ము
దాన నిదురించు చున్నాఁడు ♦ దశరథుండు
రాము నికఁ దోడికొని రమ్ము ♦ రాజ మంత్రి. 25

తే. రామ పట్టాభిషేకంబె ♦ రాజు సలుప
నిర్ణయించిన యెడఁ గుంద ♦ నేల ఱేఁడు
అతని మాటగఁ గైకమ్మ ♦ యనఁగ నేల
అని సుమంత్రుఁడు దలఁచెనా ♦ యిపు డదేమొ ! 26

ఉ. కుందుచు నున్న వానిని ది ♦ గుల్‌పడి దీనతఁ బల్కువాని, రా
జేంద్రునిఁ, గాంచి యీతఁ డెద ♦ నెంచడు సత్యము; కైక మాట కా
నందము నొందెగాని రఘు ♦ నందనుఁ బిల్వఁగ బోడు సంశయం
బొందెనో, రాముఁ బిల్వఁగ, నృ ♦ పుండు దలంచెనో లేదో యంచెదన్.

తే. కోట లైటను బ్రాహ్మణుల్ ♦ గూడినారు
రాజవరు లెల్ల గూడిరి ♦ రాజుఁ గనఁగ
నైనికాధ్యక్షులా వీరు ♦ లైన వారు
పౌర ముఖ్యులుఁ జేరి ర ♦ ప్పట్టు నందు. 28

తే. రాజు రాడేల ? కనమేల ? ♦ రాజు సుఖుఁడె ?
చేయునే నేఁడు పట్టాభి ♦ షేక మరయ ?
అన్నియును సిద్ధమై యుండె ♦ యతఁడె రాడు
అనెడి పలుకు సుమంత్రుండు ♦ వినుచు నచట. 29

తే. రాజు సుఖుఁడు, నే నిపుడెపో ♦ రాజుఁ గాంచి
లేపి వచ్చెద రారాజు ♦ లేచి వచ్చు
నని సుమంత్రుండు నృపుఁ గాంచఁ ♦ జనెను మరలఁ
జేరె శయన మందిర సీమ ♦ శీఘ్ర గతిని. 30

తే. శయన మందిరముం జేరి ♦ జయ మటంచు
ఆ సుమంత్రుండు రఘు వంశ ♦ మంతఁ బొగడి

సకల దిక్పాలకులు నిన్ను సాఁకుఁ గాఁత
యనుచు మేలుకొలిపెడి నా ♦ యవని విభుని. 31

ఆ. నిదుర లేచి జేఁడు ♦ నీ వేలఁ బోలేదు
రాముఁ బిలువ నింక ♦ రాముఁ దెమ్మి
గణన సేయవైతి ♦ వైకమ్మ మాటల
నృపతి యాన మీఱి ♦ తేల యిట్లు. 32

క. అనుచున్ బలుకాడెడి నృపుఁ
గనుచున్ సెల వొంది రాజ ♦ కార్యార్థముగా
జననుతుఁడు సుమంత్రుం డే
గెను రఘు రామునిఁ గనంగఁ ♦ గెరలుచు దోడన్. 33

సుమంత్రుఁడు రామ మందిరముఁ జేరుట

చ. అటు సని కాంచె సూతుఁడు మ ♦ హోద్యుతి మంతము సౌధ రాజమున్
బటుతర బాహు విక్రమ వి ♦ భాసుర సైనిక రక్షితంబునున్
జటుల మణి ప్రభాసితము ♦ చారు మృగాంచిత పక్షి యుక్తమున్
నటనిచయాభి రామ సుమ ♦ నఃప్రకరాన్విత రామ సౌధమున్. 34

తే. అంతఁ జారుల నంపి రా ♦ మాజ్ఞఁ బొంది
మూఁడు ప్రాకారముల దాఁటి ♦ పోయి యచట
మందిరాంతర సీమ సు ♦ మంత్రుఁడు గనె
రామచంద్రుని స్వర్ణ ప ♦ ర్యంక మందు. 35

ద్వి. జనపతి యాజ్ఞమై ♦ తన విధిఁ దీర్చి
మని చనె గత రాత్రి ♦ మోదంబుతోడ. 36

ఇన వంశ జాతుండు ♦ తన పనిఁ దలఁచి
జనకజాయుతుఁడౌచు ♦ సలిపె సద్విధుల. 37

మధుసూదనునిఁ గొల్చె ♦ మహిజయుం దాను
నిదురించె దర్భల ♦ విధి విధానమున. 38

నియతాత్మ నుపవాస ♦ నిరతితో నుండి
ప్రియురాలితోఁ గూడ ♦ లేచి వేకువనె 39

తే. పూర్వ సంధ్య నుపాసించు ♦ పూన్కితోడ
వీర రాముండు నెరవేర్చి ♦ విహిత కర్మ
భక్తి నారాయణునిఁ గొల్చి ♦ భార్యతోడ
వేచియుండెను జనకుని ♦ పిలుపు కొఱకు. 40

తే. తండ్రి యాన కెదురు చూచు ♦ తనయుఁ గాంచి
వృద్ధ మంత్రి సుమంత్రుండు ♦ విమల భక్తి
మ్రొక్కి సాష్టాంగముగ రామ ♦ మూర్తి నల్లె
జూచు నేకైక దృష్టి వి ♦ శుద్ధ వృత్తి. 41

సీ. రమణీయ స్వర్ణ ప ♦ ర్యంక మందున సుఖా
సీనుండు నీలంపు ♦ మేనివాఁడు
రక్తవర్ణపు సుగంధ ♦ లిప్త తనూ దీప్తి
ఘమఘమ వాసనన్ ♦ గ్రాలువాఁడు
వెడద యురంబున ♦ విలసిల్లు తెల్లని
స్వచ్ఛమౌ ముత్యాల ♦ సరమువాఁడు
జానకీదేవి విం ♦ జామరన్ వీచుచు
ప్రక్క నిల్చిన కృపా ♦ పరమువాఁడు

తే. చిత్ర వెలుగొందు శశివోలె ♦ చెలఁగువాఁడు
సతత వరదుండు సహజ తే ♦ జంబువాఁడు
రశ్మిమంతుని సరికాంతి ♦ రగులువాఁడు
సర్వలోకైక విభుఁడు సా ♦ క్షాత్కరించె. 42

తే. కట్టెదుటఁ గాంచుచుండి లో ♦ కైక విభుని
గనుచుఁ బర్యంక విద్యా ప్ర ♦ కాశమూర్తి
నమిత భక్తిని కుశలంబు ♦ నడిగి తెలిపెఁ
బ్రాకటంబుగఁ గేకయీ ♦ భర్త పిలుపు. 43

ఉ. రామునిఁ జేరి సూతుఁడు ధ ♦ రాపతి యాన నెఱుంగఁ జెప్పఁగా
రాముఁడు సీతకుం దెలిపి ♦ రాజును గైకయుఁ బిల్వనంపుటన్
రాముఁడు సద్గుణాన్వితుఁడు ♦ రాజ గృహంబును జేరెఁ ద్రోవలో
రామ "నమో నమో" యనుచుఁ ♦ బ్రాంజలినున్నజనమ్ముఁ గాంచుచున్.

ఆ. రామ! కౌసల్య సుప్రజా ◦ రామ, వరద
నిన్ను గొనిరాగఁ, గైకయు ◦ నీ గురుండు
నన్ను బంపిరి పోదమ ◦ యన్న నుడి
జాగు సేయక పాలించె ◦ జన నుతుండు. 45

రాముఁడు తండ్రియింటి కేగుట

ఆ. ఛత్ర చామరముల ◦ సంతోషమునఁ బూనె
లక్ష్మణుండు కడు వి ◦ లక్షణుండు
రథము నెక్కి, యన్న ◦ రాజునుఁ, గైకేయిఁ
జూడఁ బోవువేళ ◦ శుద్ధబుద్ధి. 46

తే. సీత, విభునకుఁ బట్టాభి ◦ షేక మగుటఁ
తథ్యమే యని తలపోసి ◦ తనివినొంది
సాగనంపె భర్తకు నాళి ◦ పంబు లిడుచు
రథముపై రాముఁ డేగుట ◦ రమణు అరసి
విరుల వానలు గురియించి ◦ మురిసినారు. 47

తే. కైక తనపట్లఁ బ్రేమతోఁ ◦ గ్రాలునంచుఁ
దాన కబురంపె ననుచు ము ◦ దమ్మునఁ గాంచుఁ
దనదు పట్టాభిషేకంబు ◦ తథ్య మనుచుఁ
బ్రజలు విశ్వసింపఁగఁ దోఁచు ◦ రాఘవుండు. 48

తే. అగరు ధూపావృతంబుగా ◦ నా యయోధ్య
యింద్రలోకమ! కైలాస ◦ మిదియ! యనఁగఁ
బ్రమద మూర్తిగఁ దోఁచె నా ◦ పట్టనంబు
మురియుచుండెను బ్రజ, రామ ◦ మూర్తి నెంచి. 49

ఉ. మాయలమారి గారడి సు ◦ మా యిది యంచుఁ దలంప్రతు మౌను లా
ప్యాయముఁ గాగ, రాము రఘు ◦ వర్యునిఁ గాంచుచు, వ్యాప్తచిత్తులై
ఆ యమరుల్ కథా విధిని, ◦ నారయ, నిశ్చిరి యంబరస్థలిన్
ధ్యేయుని నిర్వికారునిఁ బ ◦ దింబదిఁ జూతురు భక్తు లెల్లరున్. 50

తే. ఆమె కౌసల్య నోచిన ◦ నోము పండె
ఎట్టి పూతాత్మయో కాంచె ◦ నిట్టి పుత్రు

ధరణిజాదేవి మున్నెట్టి ∘ తప మొనర్చెఁ
బొందెఁ బతిఁగాఁగ రఘురాముఁ ∘ బురుషసింహు. 51

మ .మనముం గూడఁ దపస్సునై సుమ,యిటుల్ ∘ మానాథుతోఁ దుల్యునిన్
జనవంద్యున్ సుగుణాలవాలుఁ డిల రా ∘ జ్యంబూను కాలంబునన్
జననంబంది కనంగ నోచితి మహో ∘ శ్యామ ద్యుతున్ సుందరున్
మునిసంస్తుత్యుని మోహనాంగు, వరదున్ ∘ ఫుల్లాబ్జ పత్రాక్షునిన్. 52

తే. అనుచుఁ దమలోనఁ దా మెంచు ∘ కొనుచుఁ బ్రజలు
నశ్వ గజ వాహనాసీను ∘ లైన వారు
రథ్యలం దున్న వారలు ∘ రథము వెంటఁ
బరువులెత్తిరి రాజమం ∘ దిరము వఱకు. 53

తే. తేరు సాగిపోవఁ ∘ దెల్లఁ బోయెడివారు
రథము వెంటఁ జనఁగ ∘ రానివారుఁ
గాంచఁ గలుగువఱకుఁ ∘ గను రెప్పవేయకఁ
జూచుచున్న వారు ∘ సుందరాంగు. 54

ఆ. తన్నుఁ జూడకుంటఁ ∘ దానును జూడని
పరమపురుషు దృష్టిఁ ∘ బడయనట్టి
వారి జన్మమేల? ∘ వ్యర్థజీవులు కారె
చూడవలయు నేఁడె ∘ సుందరాంగు. 55

ఆ. ఆత్మ నెంచుచుఁ గీర్తించి ∘ యతనిఁగాంచు
వారె ధన్యాత్ములౌ, వారు ∘ పరమభక్తి
త్రికరణంబుల రాముని ∘ దివ్యతేజుఁ
దలఁచి కీర్తించి సేవింప ∘ వలను పడునె! 56

క. అనుచున్ జూడని వారలుఁ
గనుచున్ సంతృప్తి నంతఁ ∘ గాంచని వారల్
మనములఁ దల పోయుదు రహా
జనవంద్యునిఁ బ్రేమమూర్తి ∘ సారసనేత్రున్. 57

రాముఁడు రాజునుఁ జూచుట

తే. రాజమందిరముం జేరి ♦ రామమూర్తి
కైక కడనున్న తండ్రినిఁ ♦ గనుచు మ్రొక్కి
పిదపఁ గైకమ్మ పదముల ♦ వినతిఁ జేసి
కనులఁ దడిఁబెట్టు తండ్రినిఁ ♦ గాంచి కాంచి. 58

తే. ప్రశ్న సేసెను గురుని య ♦ వస్థ నెంచి
'ఏమి? నా తండ్రి కెపుడైన ♦ నెట్టిదైన
అపకృతినిఁ జేసి యుంటీనా? ♦ అమ్మ చెపుమ
ఏల? నా తండ్రి దుఃఖించు ♦ నిటుగఁ దల్లి. 59

ఉ. ఏమిటు దుఃఖితుండు గురుఁ ♦ డేల ననున్ ప్రియమారఁ బిల్వఁ, 'డో
రామ' యటంచుఁ, బల్కి మరి ♦ రాగముఁ జూపఁడు మున్నవోలె, నా
నామమె దుఃఖ కారణమ ♦ నాయనకున్ మఱి హేతువేమి? సు
త్రాముని తుల్యుఁ డీతఁడు వె ♦ తంబడు లేల? తపింప నేటికిన్. 60

ఉ. మేరు సమాన ధీరుఁడు న ♦ మేయ బలాన్విత రాజరాజె, యీ
తీరున దుఃఖవార్ధి ని ♦ దే తలమున్కలుగాగనుండె ఏ
కారణమో, త్వదీయుఁడను ♦ గాదె, నివృత్తినిఁ జేయనెంతు, నా
కారయఁ దెల్పుమీవ, కృప ♦ నంబరొ నా సుముఖుండు ఱేఁడు గాన్.

తే. తమ్ము లందఱు సుఖులొక్కొ, ♦ తల్లు లరయ
సౌఖ్యమున నున్న వారలె? ♦ సార్వభౌముఁ
డెన్న వ్యాధి పీడితఁ డొకొ? ♦ కన్న తల్లి !
తెల్పుమీ నివె దుర్భాషఁ ♦ బల్కినావొ. 62

తే. జనని మున్నెన్నఁడును దండ్రి ♦ గనఁడు వంత
నన్నుఁ గను నంత ముద మొందు ♦ చున్న వాఁడు
అంకమునఁ జేర్చి ప్రియ మాడు ♦ నట్టివాఁడు
ఏల, నేఁడు మౌనమ్ము వ ♦ హించినాఁడు ?' 63

కైక రామునకు సత్యమునుఁ దెల్పుట

ఉ. ఏమని చెప్పుదాన విభుఁ ♦ డేమియుఁ జెప్పఁగలేక నీ కహో
రామ ! వ్యథాంబురాశిఁ బడె ♦ రా జిసుమంతయుఁ గోపిగాఁడు నిన్

బ్రేముడిఁ జూచువాఁ డగుట ; వేఱొక అప్రియవార్త ఁ జెప్పి, శ్రీ
రాముని, శాయలేక వెత ; రాజు కృశించెడి ప్రాకృతుండనన్. 64

ఉ. మున్నొకనాఁడు నాకు వర ; ముల్ గృప సేసిన వాఁడు బ్రేముడిన్,
సన్నుత సత్యసంధుఁడు వి ; శాంపతి నేఁ డవి దీర్పనౌట నా
పన్నతఁ బొందుచుండెడి, ను ; పాయ మెఱుంగక గల్లలాడ, ఏ
మన్న ఫలంబికేమి? వర ; మర్థి కొసంగి కృశించు పిమ్మటన్. 65

తే. రామ సత్యమె ధర్మ్మ కా ; రణము గాదె
నీకుగా సత్యమును వీడ ; నీదు తండ్రి
తలఁచి దుఃఖించుచున్నాఁడు, ; దాశరథివి
నీవె నీ తండ్రి సత్యంబు ; నిలుప వలయు. 66

తే. శుభమొ అశుభమో నీ తండ్రి ; చొప్పు నరసి
సఫల మొనరింతునందువా, ; సకల మిపుడె
చెప్పుదానను, నది నీకు ; చెడుగె యైన
దండ్రి శపథంబు నెరవేర్పఁ ; దలఁతువేని. 67

చ. జనకుని మాటఁ దప్పక వి ; శాంపతినిన్ గడు సత్యవాదిగా
నొనరుప నెంతువేని, యిపు ఁ డూనెద వేని ప్రతిజ్ఞ దానికిన్,
జనవునఁ జెప్పుదాన, రఘు ; చంద్రమ, నీ కిపుడే సమస్తమున్
గనఁదగు నీవె ధర్మ్మమును ; గర్మ్ము సత్య మసత్యమున్ దగన్. 68

ఆ. తండ్రిమాట దాఁటు ; తనయుండ కానంచు
నెఱిఁగియుండి సంశ ; యించు నేఁడు
తల్లి యనుచు వంతఁ ; దగులుచు రాముండు
వాకొనంగసాగెఁ ; గైక కంత. 69

శా. తల్లీ నాల్కలు రెండు లేవు సుమ, నా ; తండ్రేది శాసించునో
యుల్లం బేవిధి సంతసించు నది నే ; నుత్సాహవంతుండనై
చెల్లంజేయుదు సుమ్ము, నే శపథముం ; జేతున్ గదా నమ్ముమీ
కల్లో లాబ్ధిని గ్రుంకెదన్ జితిని దూ ; కం జాలుదున్ దండ్రికై. 70

ఆ. విసము నైనఁ దినఁగ ; వెరవను గురు నాజ్ఞ
తండ్రి మాట మీరు ; తనయుఁ డేల!

బ్రతికి యుండనేల ? ♦ పలుమాట లేటికి
తల్లి చెప్పు మింక ♦ తండ్రి హితము. 71

రామునకు కైక పూర్వవృత్తాంతము, వనవాసగతిఁ దెల్పుట

చ. అను రఘునందనున్ గనుచు ♦ నాబిడ కైక రవంతయేని శం
కను గనకుండఁ బల్కు భువి ♦ కాంతుని సన్నిధి నిల్చి, రాఘవా!
మును విను దేవ దానవుల ♦ పోరున ప్రక్కెడి నీదు తండ్రికిన్
మనదగు నట్లు చేసితిని ♦ మాన్యత నన్ గణియించె నాధుఁడున్. 72

ఉ. నాయెడఁ దృప్తుఁడైన జన ♦ నాధుఁడు రెండు వరంబులిచ్చె నా
కా యెడ; నేను కోరకయె; ♦ ఆ వరముల్ గృపసేయఁ గోర, నే
డీ యవనీవిభుం డిటుగ ♦ నెంతయొ దుఃఖితుఁడాయె, రామ? ము
న్నీయఁగ నేల? యిప్పు డవి ♦ యే, నెరవేర్పఁగ గుందనేలకో. 73

చ. భరతున కిచ్చి రాజ్యరమఁ ♦ బట్టముఁ గట్టఁగ నేఁడె, కోరితిన్,
వరగుణు రాఘవున్ విపిన ♦ వాసము సేయఁగఁ బంపుమంటి, నీ
వరమర వీడి తండ్రి హిత ♦ మారసి సత్యము నిల్పఁగోరుదే
గురువును నీవు సత్యమున ♦ కున్ దలలొగ్గెడి వార లౌటచే. 74

చ. పదియును నాలుగేండ్లు వన ♦ వాసమునందు జటాజినమ్ములన్
ముదమునఁ దాల్చి యుండఁదగు ♦ భూసుతనాథ, త్వదీయ ధర్మమే
గద యిది, నేఁడె పోవలయుఁ, ♦ గాదనకుండఁగ; దీనిఁ జెప్పి, నిన్
వదలగలేక దుఃఖపడు ♦ పార్థివ ముఖ్యుఁడు సత్య సంధుఁడై. 75

చ. హృదయము నీకె యర్పణము ♦ వృద్ధుఁడు కోసల ఱేఁడు చేసి, కో
విదుఁడును నీ తెఱంగుల వి ♦ వేకియునయ్యు సుతేచ్ఛ జిక్కి సం
పదఁ దలపోసి కారడవిఁ ♦ బట్టు మటంచు వచింపలేక, నె
మ్మది దిగులొంది, ని స్టనఁడు ♦ మాన్యుఁడు, సంతత సత్యసంధుఁడై

అడవి కేగ రాముఁ డంగీకరించుట

తే. మరణ వార్తకు సరియగు ♦ మాత మాట
చెవికి సోఁక రాముని హృది ♦ చెదరలేదు
సుఖము దుఃఖము నొకటిగాఁ ♦ జూచు వాఁడు
నిశ్చలుఁడు నిర్మలుఁడు తెల్పు ♦ నిశ్చయంబు. 77

తే. తల్లి దండకారణ్యమున కేగఁ ♦ దలఁతు నేఁడె
జటల గృష్ణాజినముఁ బూన ♦ జాగుఁ జేయ
భరతుఁడే నేఁడు రాజ్యంబుఁ ♦ బడయుఁగాక
దండ్రి యానకు మించిన ♦ ధర్మమేది ? 78

ఆ. హితుఁడు గురుఁడు నృపతి ♦ యేది చెప్పినఁగూడఁ
జేయువాడ వెనుక ♦ దీయ నెపుడు
నే నొనర్చు మంచి ♦ యిసుమంతయే నైన
బరమతుష్టిఁ గనెడి ♦ వాఁడు ఱేఁడు. 79

తే. తల్లి కోపంబు వలదు; నీ ♦ యుల్ల మిపుడె
సంతసింపంగ నీ ముందె ♦ జటలఁ దాల్చి
నారచీరల ధరియించి ♦ కారడవికిఁ
బోవు చున్నాఁడ సంప్రీతి ♦ బొందు మమ్మ. 80

చ. భరతుని రాజుసేయఁ దగు ♦ భావము నేరును జెప్పకుండ నా
దరమున నేనె యీయాఁగల ♦ ధాత్రిని; ధాత్రియెకాదు ప్రాణమేన్
సరకుగొనం జుమా, యిడఁగ, ♦ జానకిసిన్ భరతాజ్ఞ చొప్పునన్
బరఁగ, నొసంగఁ గల్గుదును, ♦ భ్రాతకు సంతసమొంది తల్లిరో. 81

చ. అది యటులుండ నిమ్మిపుడె ♦ అమ్మరొ నీకుఁ బ్రతిజ్ఞ సేయనే,
విదితముఁ గాఁగ, నీ నుడిని ♦ వీడొనరింపగఁ దల్లి తండ్రులే
యది యన దానిఁ జేయుటయె ♦ ఆత్మజు ధర్మము జన్మకారకుల్
గద! ఋణ మిట్ల దీర్పఁ దగుఁ ♦ గా? నపుడేగద పుత్రుఁ డాతఁడౌ.

చ. వనమున కీవు పొమ్మనుచు ♦ వాకొన నప్పుఁడుగాడె తండ్రి యా
ననమును వంచి భూమిఁ గను, ♦ నన్ గన నొల్లఁడు కోపమేమి? యా
తని యనుకంపనే గొనఁగఁ ♦ దాలిమి నుండిన వానికిన్ ప్రియం
బును బలుకాడఁ డేల యిదె ♦ పో యిక పొక్కఁగ నాకు హేతువౌ.

చ. భరతుని రాజుసేయు తన ♦ భావము ముందుగఁ జెప్పియున్నచో
నరమరలేక వల్లె యన ♦ నా? యిటు-దుఃఖముఁ బొందనేల, నే
స్థిరమతిఁ గల్గువాఁడ నని ♦ సిద్ధుఁడఁ దీర్పఁగ దండ్రి యాన నం
చరసియు మున్నె నాకు హిత ♦ మారయఁ జెప్పఁ డదే విచారమౌ.

చ. ఎగ్గును జెప్పలేక శిర ♦ మీ గతి వంచి తపించు చుండెపో
సిగ్గున, నంతె రామ, కడు ♦ శీఘ్రముగా వనికేగు మింక, నీ
దగ్గర నెంతకాల మిటు ♦ తండ్రి చరించునొ, అంత కాలమున్
మ్రగ్గెడి వేధచేఁ గుడువ ♦ మానెడి త్రాగడు నీరమేనియున్. 85

తే. అనుచుఁ దొందరఁ బెట్టు, కై ♦ కమ్మ మాట
హృదయమున శూలమై చొచ్చి ♦ పడ్చి మూర్ఛ
నపుడె పడె జోడు హేమ ప ♦ ర్యంకమందు
నేను దహియింపఁ బడుగాక ♦ నేఁడె యనుచు. 86

రాముఁడు వనికేగ నంగీకరించుట

తే. మూర్ఛకుం జిక్కి పడు తండ్రి ♦ ముందుఁ జేరి
యెత్తి పట్టుచు జనకుని ♦ బత్తితోడ
త్వరితగతి వని కేగగాఁ ♦ దలఁచి యంత
కైకతో బల్కు దుఃఖంబుఁ ♦ గాంచకుండ. 87

ఉ. పుట్టినవాఁడఁ గాను ధన ♦ ముం దరిఁ జేర్పఁగ, భాగ్య భోగముల్
గుట్టగఁ బెట్టఁ జూచు కృషి ♦ కుండనుగాను, జనంబు నేలఁగా
దిట్టరిఁగాను, నేమియు మ ♦ దిం దలపోయను, ధర్మ మొక్కచే
పట్టి చరించువాఁడ, ఋషి ♦ భావమునన్ మనువాఁడ దల్లిరో. 88

చ. జనకుని సేవఁ జేయుటకుఁ ♦ జాలిన ధర్మము లేదు లేదహో
తనకుఁ దనంతఁడాను, వగ ♦ దండకకున్ జను మంచు పల్కకు
న్నను జనకుండు, నే, నిదె, జ ♦ నం దలపోసితి తల్లివైన నీ
వనుటయె చాలు, నీ నుడిని ♦ యాచరణన్ శిరసావహించెదన్. 89

చ. ఇనకులు నీప్సితార్థ మది ♦ యే యగుచో శిరసావహింతు నో
జనని త్వదాజ్ఞ యేనియును ♦ జాలుఁగదా? శిరసావహింప, నే
జనెదను దండకాటవికిఁ ♦ జయ్యన వే రవరోధ మేమియుం
గన నిది స్వల్పకార్యమగుఁ ♦ గా పితృవాక్య సుపాలనంబునన్. 90

తే. కాని నీదు హృదయ ♦ కాంత నా కెఱిఁగింప
వేల? మున్నె జెప్పి ♦ తేని, యిలను
భరతున కిడి వనికి ♦ నరిగెడి వాఁడను
వాదు హృదయ మింత ♦ నమ్మవైతి. 91

చ. వరములఁ గోరనేల నృప ♦ వర్యుని? మాన్యుఁడు సత్యసంధుఁడున్
వరదుఁడు ధార్మికుం డిటుగ ♦ బంధుర దుఃఖముఁ బొంపనేల? నే
బరుగున బోవువాఁడ వనిఁ ♦ బట్టుచు నేఁ డిదె పోయి వచ్చెదన్
జరిపెడి వాఁడ నీ హితము ♦ చయ్యన మున్నె యెఱింగి యున్నచో.

ఉ. చెప్పిన రీతిఁ జేసెద, ని ♦ సీ యది కష్టమ! వన్యసీమలో
నొప్పుగ శాంతిమై మనుట; ♦ నూనితి వీవహా పశుపాతమే
యిప్పుడు నా యెడన్, జనుల ♦ నేలెడి భారము కుట్టువానిపై
ఒప్పులకుప్ప మూర్ధమున ♦ నుంచితి వమ్మరొ, నేనె ధన్యుఁడన్. 93

ఆ. సకల భువన భార ♦ సంహృతుఁ జేయవే
భరతుఁ దమ్ముఁ గుఱ్ఱు ♦ వాని, నన్నుఁ
బశుపాతమూని ♦ వనికి మాత్రమె యేగ
మనవొ పరమ శాంతిఁ ♦ గనఁగ నచట. 94

చ. ఏమనుకొందు నీ దయకు ♦ నింతగఁ బాత్రుఁడనై తిఁగా, వనీ
భూమి ప్రశాంతిమై తపసుఁ ♦ బొందఁగ నౌగద యన్యచింతతో
నేమరకుండు సాధన ల ♦ ఖించుఁ, జరాచర జీవరాశితో
నీ మెయి లీనమై హృదయ ♦ మెప్పుడు పొందు నలౌక్యసద్రతిన్. 95

ఆ. భరతుఁడు రాజ్య పాలనము ♦ భారముగాఁ దలపోసి పల్కెనా ?
కర మనురక్తిఁ దండ్రి నుడిఁ ♦ గానకుఁ బోనని పల్కియుంటినా?
పరమ పతివ్రతామణివి ♦ భర్తకు సేవ లొనర్చుచుండ నీ
ధరణి విభుండు నేఁ డిటుగ ♦ దారుణ దుఃఖము బొంద నేటికో. 96

తే. భరతు రావింపవమ్మ భూ ♦ పాలనమ్ముఁ
గొనఁగఁ దండ్రికి శుశ్రూషఁ ♦ గూర్చుచుండ
ననుచుఁ దలిదండ్రులకు మ్రొక్కి ♦ యరిగె నంత
నంతి పురమును వీడి రా ♦ మయ్య వెలికి. 97

ఆ. సర్వ జీవ రాశి ♦ సాఁకెడి రాముని
బుద్ధిహీనుఁ డగుచుఁ ♦ బుడమి ఱేఁడు
సకల భూతచయము ♦ సంక్షోభ మొందంగ
పంపుచుండె వనికిఁ ♦ బ్రాలు మాలి. 98

తే. ఎవఁడు నిత్యమ్ము మమ్ము ర । క్షించుచుండు
ఎట్టి యాపేశమును విభుం । డీయకుండ
ఎవఁడు ప్రేమానురూపుఁడు । నెపుడుఁ గాని
కోప మనుమాట లేనట్టి । కోవిదుండు. 99

తే. అట్టి రఘురాము నడవికి । నెట్టు చుండె
పట్టముం గట్టకుండంగఁ । బ్రభు వటంచు
బిట్టుగా నేడ్వసాగిరి । ప్రేమ మయులు
రాజ మహిషులు నంతి పు । రంబువారు. 100

తే. దశరథుండును రాముండుఁ । దక్కిన ప్రజ
యెల్లరు వినంగ ఘోషించి । యేడ్చువారు
సర్వమును రాముఁ డాలించి । శాంతి నుండు
పొంగి పొరలెను దుఃఖంబు । భూమి పతికి. 101

తే. తండ్రి మాటను బాటించు । ధర్మ మతినొ
జన్మకారణ ధర్మమ్ము । సలుపు హృదినొ
అంతరాత్మ ప్రవృత్తియే । యదియొ కాని
రాఘవుఁడు హృష్ట చిత్త వి । రాజితుండు. 102

శ్రీరాముఁడు తల్లిని జూడఁబోవుట

చ. తన యభిషేక భాండముఁ బ్ర । దక్షణఁ జేసి సలక్ష్మణుండుగా
జనము రథంబునున్ విడిచి । ఛత్రము చామరమున్ త్యజించి మా
తనుఁ గనఁబోయెఁ గైకయను । తండ్రియుఁ జెప్పిన యాన తెల్పఁగా
మనసున కించలేని ముఖ । మండల దీప్తులు ప్రజ్వలింపగాన్. 103

చ. తన యభిషేచనమ్మును ము । దంబునఁ గాంచఁగ నున్న పౌరులున్
జనములు మిత్రులున్ గడు వి । చారము నొందుటఁ జూచి లక్ష్మణుం
డునుఁ గుపితాత్ముఁ డౌటయుఁ గ । డుంగని చూపడు సుంతయేని వం
తను సకలేంద్రియంబులను । తాల్మి వళంబుగఁగొన్న మౌనిగా. 104

చ. తన సుకుమార రాఘవుఁడు । ధారుణి భర్తగ నౌనటంచు నె
మ్మనమున విశ్వసించుచు ర । మాధవు పూజల సల్పి సుప్రతం
బును నెరవేర్చుచుండె రఘు । పుంగవుఁ డామెను జూడ వచ్చుటన్
విని యెదురేగి తల్లి కను । విందుగఁ గౌఁగిటఁజేర్చుఁ బుత్రునిన్.

తే. శిరము మూర్కొను సవరించుఁ ♦ జెక్కిళులను
సత్యసంధుఁడు నీ తండ్రి ♦ జన విభుండు
చేయు నభిషేచనఁబును ♦ జెప్పిన గతిఁ
దాని గనులారఁ జూచెడి ♦ దాన నేను. 106

తే. వ్రత సమాప్తియు నాయెను ♦ వచ్చినావు
కొమరు బంగారు పీటపైఁ ♦ గూరుచుండు
మదిగొ భుజియించు తరియాయె ♦ ననుచు నామె
యాత్మ సంతోషమగ్నమౌ ♦ అంత కంత. 107

ఉ. ఆ మమకార మూర్తికి, ని ♦ జాత్మజుఁ గౌఁగిటఁ జేర్చు తల్లికిన్
నీమము లన్ని సల్పి యవ ♦ నీపతి గాఁగ సుతుండు, ప్రేముడిన్
రామ భుజింపుమీ యనుచు ♦ రాగమునన్ బలుకాడు మాతకున్
రాముఁడు చెప్పనోపునె వ ♦ నంబునకున్ జననున్న యత్నమున్. 108

ఆ. మనసుఁ గూడఁదీసి ♦ మమకారమును వీడి
తల్లి కంత మ్రొక్కి ♦ తనయుఁ డనును
హేమపీఠ మేల? ♦ యిఁక నాకు తల్లిరో
విందు భోజనమ్ము ♦ వీడవలయు. 109

ఉ. నీకు సుమిత్ర సూతి కవ ♦ నీజకు ముప్పు ఘటిల్లు, రాజ్యమున్
నా కిడకుండఁ బొమ్మనె, వ ♦ నంబునకుం ననుు, దండ్రియాన, నే
నాకుల కంద మూలముల ♦ నాఁకటికిం గొని దండకాటవిన్
ప్రాకటమౌ జటాజిన వి ♦ రాజిత మౌనిగ నుండఁ దల్లిరో. 110

తే. పదియు నాలుగేండ్లు ♦ వనవాస మొనరించి
బ్రతికి మరలి వచ్చు ♦ వాఁడఁ దల్లి
భరతుఁ డేలు భువినిఁ ♦ బాలించు మిమ్మెల్ల
సమతఁబూని తనదు ♦ జనని వోలె. 111

కౌసల్య మూర్ఛఁ బొందుట

క. అను సుతు వాక్యంబుల నా
జనని వినఁగ జాలదాయెఁ ♦ జయ్యనఁ బడె, పృ
థ్వీని నరికిన ఘన వృతుం
బన హో రఘు రామ యనుచు ♦ నార్తికి లోనై. 112

ఆ. తల్లి లేవ నెత్తి ◆ తనయుండు రాముండు
నొడలి దుమ్ము దుడిచి ◆ యొప్పు గాఁగ
కమలనేత్ర తల్లి ◆ కౌసల్య కన్నిటఁ
బలుక దొడఁగె సుతుని ◆ వైపుఁ గాంచి. 113

ఆ. నిన్నుఁగాంచి యుంట ◆ నేనిట్టి భాములఁ
బొందుచుంటి రామ ◆ పుడమి యందు
నీవు పుట్టకున్న ◆ నేనొక గొడ్రాల
ననెడి తలపు మాత్ర ◆ మనెడి దాన. 114

చ. వయసునఁ బ్రేముడిం గనఁడు ◆ పార్థివుఁ డెంచఁగ నన్నుఁ గైకకున్
ప్రియుఁడయి కైక దానివలె ◆ రేపును మాపును బ్రొద్దు పుచ్చుచున్
భయమున నుంటి జ్యేష్ఠుఁడగు ◆ భార్గవ పుత్రుఁడు నాదు బిడ్డ రా
జయి వెతఁబాపు నెప్డొయని ◆ ఆ దినముం గన వేచి యుంటిఁగా. 115

ఉ. నేఁడు ఫలించు గోర్కె యనిఁ ◆ నెమ్మది సంతస మొందుచుంటి నీ
నాఁడిటు లాయె, దైవ విధి, ◆ నన్నిక హీనఁగ జూచుఁ గైక ఎ
వ్వాఁడిక రక్ష నీయఁగల ◆ వాఁడిట, నీవు వనంబుకేగ, బల్
దాఁడి యొనర్చుఁగా సవతి ◆ దాని భరింప వశంబె రాఘవా. 116

లక్ష్మణుఁడు కోపించుట

ఉ. అంత మొనర్తు నింకఁ జెడు ◆ గాడిన వారల రాఘవేయ, వే
దాంతము కట్టిపెట్టఁ దగు, ◆ ధారుణి నేతకుఁ జెల్లునే, యిటుల్
సుంతయు నీతి లేక నినుఁ ◆ జోద్యముగా వని కేగుమఁట! గో
రంతయు ధర్మముం గనని ◆ యానను మన్నన సేయు మందువే. 117

మ. ధరణీ రాజ్యము నీది నీకిడుటకే ◆ తానెంచెఁగాఁ దొల్త నే
కరణిన్ ధర్మము గాదనంగ నగు నీ కార్యంబు నిప్పట్టునన్
స్థిర బుద్ధింగని యోజనన్ సలుపుమీ తీవ్రంబుగా, ధర్మమే
ధరపై ధర్మము నిల్పుఁ దండ్రి నుడిలో ◆ ధర్మంబు లేదేమియున్.

మ. అనుచున్ బల్కెడి లక్ష్మణుండు కడు, రో ◆ షాయత్త చిత్తంబునన్
గను దోయెఱ్ఱగనై మహా కుపితుఁడై ◆ కౌసల్యనుం జూచుచున్,
వనితా కాముకుఁడైన వాఁ డెటుగనేన్ ◆ బల్కాడ వెన్ దీయునే
మన మా మాటల లెక్క సేసి వనికిం ◆ భారంగ ధర్మమ్ముకో! 119

ఆ. పూనలేక యింటఁ ♦ బొరు గిటఁ బూనుదే
ధర్మ మీవు రామ? ♦ ధర్మ విదుఁడ
ధీర వృత్తి వీడి ♦ భీరువు చందాన
అడవి కేగు దొక్కొ ♦ అమల వీర. 120

మ. భవదీయంబగు రాజ్యమెల్లను బ్రదుటిన్ ♦ బాణిన్ గ్రహింపంగనౌ
జవముం జూపఁగ ధర్మ రక్షణకుఁగా ♦ జంకేల? నెవ్వారు ని
న్నవరోధింపఁ గలారు? లక్ష్మణుఁడు నీ ♦ యండన్ విలుం బూని శా
త్రవ వారంబుల దున్మచుండ; రఘు నా ♦ ధా! పూనుమీ ధర్మమున్.

చ. భరతుఁడు వాని బందుగులు ♦ వాని హితుల్ నృపుడున్ మరె
వ్వరయిన, నడ్డు రాఁగలుగు ♦ వా రెవరుందురు? వచ్చిచేని, చ
త్తురు, కఠినత్వమూనఁ దగుఁ ♦ దొయ్యలి మాటను లెక్క సేసి భూ
వరుఁ డనిఁ జొచ్చెనేని పను ♦ పందగుఁ గాలుని యింటి, కాతనిన్.

ఉ. కాదని యందు వేని విను ♦ కైక విభున్ జెరసాల కంపి, వే,
నీదగు రాజ్య మీవు గొను ♦ నేర్పరివై, తరుణంబు, మించఁగా
రాదిక, దుష్టబుద్ధి యగు ♦ రాజ వరుండును దండనార్హుఁడే
వాదము సేయఁబోను రఘు ♦ వీర, యిదే సుమి ధర్మమౌ సదా.

ఉ. అపకారంబను మాటయే యెఱుఁగ వా ♦ ర్యా! దుష్టుఁడై రాజు నీ
కపచారం బొనరించె, స్వీయ వచన ♦ వ్యాఘాతముం జేసి, నీ
కపకారుల్ భువి నేరు, లేరు, పరిశు ♦ ద్ధాత్మా! త్రిలోకంబులన్
గృప నేలంగల ధర్మ రూపుఁడ వహో ♦ కాండింపవే ధర్మమున్. 124

చ. సుతుని మహా పరాక్రమని ♦ శుద్ధ చరిత్రుని యోగి వంద్యునిన్
పితరుల నిత్యముం గొలుచు ♦ వీరుని నింద్రియ నిగ్రహున్ సదా
హితమతి యైన వాని నెవఁ ♦ డీ గతి వీడు! నధర్మ వృత్తివై
యతని నుడిన్ వినంగఁ దగు ♦ నా? అదె ధర్మమ? ధర్మపాలకా!

ఉ. రాముని గొల్చువాఁడ ననుఁ ♦ రాగమునన్ భవదీయ పుత్రుఁ డే
ధామమునన్ వసించినను ♦ దాన వసించుచు నుందు నేను, నే
కామినిఁ గాను కాని నృప ♦ కర్మఁ ద్యజింపఁ దలంప ధార్మికుం
డే మనునో! సరే యనిన ♦ నిప్పుడె తెచ్చెద రాజ్య మన్నకున్. 126

తే. తల్లిరో జ్ఞాతి నని నన్నుఁ ♦ దలఁప కమ్మ
అగ్ని గుండమునం బడ ♦ మన్న యన్న
నటుగ నొనరించు వాఁడ స ♦ త్యమ్ము సుమ్మ
అన్న యాజ్ఞనుఁ దలఁ దాల్చు ♦ చున్న వాఁడ. 127

మ. విలు సారించి గుణధ్వనుల్ సలుపుచున్ ♦ విశ్వంభరా మూర్తియౌ
లలిత శ్యాముఁడు రాఘవుండు సుజనో ♦ ల్లాసుండు ధర్మార్థమై
నిలువన్; శాత్రవమూని ఎవ్వఁ డెదురౌ ♦ నిర్మూలమై పోవఁడే
బల ధర్మంబుల రెంటికిన్ జెడిన భూ ♦ పాలుండు చే మోడ్చఁడే. 128

తే. దినకరుం జూచి పరువెత్తు ♦ తిమిర మట్లు
బాణముం గొని నే నిల్వఁ ♦ బారి పోవు
వైరి వర్గంబు రాజ్యంబు ♦ వదలి యెటకో
తల్లి కౌసల్య! నీ వంత ♦ డుల్లు నంత. 129

తే. అన్న జను త్రోవయే నాదు ♦ తెన్నుఁ గూడఁ
నడవికో అగ్నికో ఆతఁ ♦ డరుఁగు గతియె
నాదు ధర్మంబు కర్మంబు ♦ నమ్ము మమ్మ
సత్య దాన ధర్మంబులె ♦ సాఁటి సుమ్మ. 130

రామునకు కౌసల్య హితము

తే. అనుచు రామానుజుఁడు పలు ♦ కాడు నంత
ముదము నొందుచు రాముని ♦ మోముఁ గాంచి
రామ వినఁదగు లక్ష్మణు ♦ రాజ నీతి
అదియ ధర్మంబు సత్యంబు ♦ నాచరింప. 131

ద్వి. తగు నంచుఁ గౌసల్య ♦ తనయున కనెను
జగడంబుఁ బూనంగ ♦ జంకదా రాణి. 132

తండ్రి మాటను దప్పు ♦ ధర్మంబు చెడిన
తండ్రితో సమ కాదె ♦ తల్లియుం బుత్ర. 133

వనమున కేగుట ♦ వలదంటి నేను
గనవోక్కొ నామాట ♦ గౌరవం బెసఁగ 134

మాత మాటకు మారు ♦ మాటాడఁ దగునె
నీతియా? ధర్మమా? ♦ నీ కది పుత్ర? 135

మాతృ సేవకు సాటి ♦ మహిత ధర్మంబు
మాతృ శుశ్రూషయే ♦ మరి వేరు లేదు. 136

వినవొక్కొ కాశ్యపు ♦ విహిత చరిత్ర
జనని సేవించియే ♦ స్వర్గంబుఁ గనెను 137

తనయింటఁ దానుండి ♦ తపసు ఫలంబు
గనలేదె గావించి ♦ జనని శుశ్రూష. 138

నీవు లేకున్నచో ♦ నేనింకఁ బ్రతుక
కావుమీ నాయింటఁ ♦ గాపాడు నన్ను. 139

నీకుఁగా దుఃఖించి ♦ నే చావుఁ గనిన
తాఁకదే పాపంబు ♦ తనయ నీకెంతొ. 140

నీరుఁ బ్రాగక దిండి ♦ నే విడు దాన
మారు లోకంబున ♦ మన నేగుదాన. 141

ఎట్టి దుర్గతి నిన్ను ♦ బట్టునో రామ
యిట్టి దాననుఁ దల్లి ♦ నీగతి పీడ. 142

రాముని సమాధానము

తే. అనుచు విలపించు కౌసల్య ♦ నంబఁ గాంచి
ధర్మ హృదయాను రక్తుండు ♦ తమినిఁ బలుకు
అడవి కేగియు మరలి రాఁ ♦ బుడమి నేల
అమ్మ దీవింపు మమ్మ దా ♦ సోహా మమ్మ. 143

తే. తండ్రి మాట దాఁటు ♦ తనయుండఁ గానమ్మ
వెడలనిమ్ము తల్లి ♦ యడవి కిపుడె
చంపె గోమాతఁ గండుండు ♦ జనకు నాన
మౌనియునుఁ బండింతుండు నా ♦ మనెడి వాఁడు. 144

తే. వన్నె కెక్కెను మున్నె మ ♦ ద్వంశ మెల్ల
తండ్రి యాననుఁ దలఁదాల్చు ♦ ధర్మమందు

సాగరముఁ ద్రవ్వి మడియఁజే ♦ జనకు నాన
సగర సుతు లెంచ వారు ప్ర ♦ శ స్తిఁ గనరొ! 145

తే. పరశురాముండు మును తండ్రి ♦ వాక్య సరణిఁ
దల్లి యగు రేణుకం జంపి ♦ ధర్మముఁ గనె
తండ్రి మాటను దలఁదాల్చు ♦ ధర్మ మరయ
ధర్మముల యందు నుత్తమ ♦ ధర్మ మగును. 146

తే. విధి వళంబునఁ ద్రిప్తించె ♦ విపిన సీమ
తండ్రి యాననుఁ దలఁ దాల్చు ♦ ధర్మ మబ్బె
పూర్వులగు నాదు పెద్దలు ♦ పూనిన గతి
నే గ్రహించితి దోషం బ ♦ దేమి జనని ? 147

తే. నాకు ప్రాప్యంబె, శోకఁబు ♦ నీకుఁ దెచ్చె
ఇందులకు కర్త జనకుఁడు ♦ నేను గాను
దోసమేమిక నాకు ని ♦ ర్దోషి నమ్మ
ఎట్టి దుష్కృతి నీకుఁ గా ♦ వింప లేదు. 148

లక్ష్మణునకు రాముని యుపదేశము

ద్వి. అని తల్లి నోదార్చి ♦ యా రాఘవుండు
వినుమోయి లక్ష్మణా ♦ వినుమంచుఁ బలుకు. 149

చ. అతుల పరాక్రమాన్వితుఁడు ♦ నంచిత తేజుఁడు లక్ష్మణుండు నా
హితుఁడనియే నెఱుంగుదు మ ♦ హింగల ధర్మవిదుండ వీవ స
న్మతి ధృతి శాంతి దాంతులఁ గ ♦ నందగుఁ గౌర్యముపీడి సత్య సం
ధత పరమార్థ ధర్మము గ ♦ దా? విడనాడఁగ నౌనె సోదరా?

తే. తల్లి! కౌసల్య; స్త్రీ, సత్య ♦ ధర్మ నిర్వ
చన మరయ నొక్కొ, పుత్ర వా ♦ త్సల్య గరిమ,
ఆమె భక్తికిఁ ద్రిమకు ♦ నంతు గలదె
అమ్మ దుఃఖాబ్ధిలోఁ బడ ♦ నగునె మనకు. 151

ఆ. తండ్రి యాజ్ఞఁ జేసి ♦ తాఁ జెప్పె కైకమ్మ
నీవు చెప్పు దాని ♦ నే నొనర్తు

నంచు జనని కంటి, ♦ నబ్బయు నమ్మయు
బ్రాహ్మణ సములై న, ♦ వార లవని. 152

ఆ. మాట దాఁటఁ దగదు ♦ మాన్యంబు గాదది
ధర్మ మెల్ల దటుగ ♦ ధర్మ వేత్త
క్షాత్ర మిపుడు వలదు ♦ సత్య ధర్మంబులె
పూను మీవ యరసి ♦ ముందు గతుల. 153

రాముఁడు తల్లి నాశీర్వదింపఁ గోరుట

తే. అనుచు లక్ష్మణునకుఁ జెప్పి ♦ అమ్మను గని
ప్రణతి సల్పుచుఁ బ్రాంజలిఁ ♦ బలుకఁ దొడఁగె
రాముఁ డామెకు గద్గద ♦ రావమునను
తల్లి యాశీర్వదింపుమీ ♦ తనయు నింక. 154

మ. వనికిం బోవఁగ నిశ్చయించితిని నిన్ ♦ బ్రార్థింతు ధర్మంబె నే
కొనసాగింపఁగ నాశిషంబు లిడుమీ ♦ కూర్మిన్ వనిం బట్టి నా
జనకుం డాడిన రీతిమై మరలి రా, ♦ ధాత్రీశు నాజ్ఞన్ శిరం
బునఁ దాల్చందగు దీవు లక్ష్మణుఁడు భూ ♦ పుత్రీ సుమిత్రాంబయున్.

కౌసల్య సంతాపము - ఆత్మానుభూతి

ద్వి. అని రాముఁ డాడంగ ♦ నమిత దుఃఖంబు
గని తల్లి మూర్ఛిల్లె ♦ కర్తవ్య మేమి? 156

కన్నీరు గాల్వలై ♦ కౌసల్య మరల
తిన్నగా రఘురాముఁ ♦ దేరి జూచుచును 157

లలిత స్వరూప నా ♦ లావణ్యమూర్తి
కులకాంత నీ తల్లి ♦ ఘోషించు దాని 158

విడుచు వని కేగు ♦ వాఁడవా యిపుడె
పిడను ని న్నేను ♦ వీడగాఁ జాల. 159

తమి నుందు నీ సన్ని ♦ ధానంబు నందె
అమితమౌ ఆనంద ♦ మదియె నా కెంచ. 160

చ. అనుచుఁ బ్రపత్తిలోఁ బడుచు, ♦ నార్తిని గుందుచు, సారె సారెకున్
గనుచుఁ దదేక దృష్టి రఘు ♦ కాంతునిఁ, గన్నుల నీరు నింపుచున్
వని జనరాదు పుత్ర యను, ♦ బ్రాంజలి నుండిన దివ్యమూర్తికిన్
విను విను నిన్ను వీడ వెను ♦ వెంటఁ జరించెద నీదు సన్నిధిన్. 161

శా. ధర్మాధర్మ విచక్షణన్ సలుపుదే ♦ తండ్రీ ననున్ వీడ నా
కర్మం బింతదె! నిన్నుఁ గాంచితికదా! ♦ కన్నార నిన్ జూచుచున్!
మర్మం బేమియులేక నీదరి వసిం ♦ పన్ నోచనా రామ? ఏ
ధర్మార్థంబును గాంతునోయి రఘునా ♦ థా నీ వియోగంబునన్.

తే. ప్రాణి లోకంబు రామునిఁ ♦ బాయఁ గలదె
క్షణమె యైనను నీ పజ్ఞ ♦ శాంతి గలుగు
విడువ నొల్లను రఘురామ ♦ వీరరామ
కంటికిని రెప్పవలె నను ♦ గాచు రామ. 163

మ. కను పాపన్ జరియించు వాఁడ వగుచున్ ♦ గంజాత సంశ్లేషమున్
జననం బాదిగఁ గూర్చి గూర్చి త్రుటిలో ♦ సాన్నిధ్య విశ్లేషమున్
గను మంచున్ హితమాడఁ జూచెదవొ! లో ♦ కం బెట్లు వర్షించు నీ
వని! నిన్నే గతి వీడుదాన! వెత సం ♦ భావింతువే మాతకున్. 164

తే. దుఃఖ పరవశులగు మాతఁ ♦ దోడుఁ గాంచి
నడు గిడఁగ లేడు వారల ♦ నచట విడిచి,
భక్తవశుఁ డైన పరమాత్మ ♦ భంగి నిలిచె
ధర్మవరుఁ డైన రాముండు ♦ తల్లి ముందు. 165

తే. అశ్రువులు కాల్వలై పారు ♦ నట్టి వారి
సోదరునిఁ దల్లినిం గాంచి ♦ సాదరమున
ధర్మ ముపదేశ మొనరింపఁ ♦ దలఁచినాడు
రాఘవుఁడు ధర్మవేద్యుండు ♦ రామమూర్తి. 166

మ. జనకుండున్ స్తవనీయ పాలకుఁడు నా ♦ చార్యుండు వృద్ధుండునున్
మన కెద్దానిని నానతిచ్చినను, కా ♦ మంబో మహాకోపమో
మన ఉల్లాసమొ, యేది హేతు వయినన్ ♦ మన్నించి యీడేర్చుచే
ఘన ధర్మంబగు నాకు నీకు సతికిన్ ♦ గాధందువే లక్ష్మణా! 167

తే. సతిగఁ గౌసల్య, మన మెంచ ♦ సుతులము గను
దశరథుని మాటఁ దలఁ దాల్చఁ ♦ దప్పదు గద
పతిని విడనాడ ధర్మమ్మె ♦ సతికి నెందు
వనికి నావెంట రారాదు ♦ వలదు తల్లి. 168

తే. రాజు జీవించి యుండఁగా ♦ రాణి యెటుగ
విధవ వలె పుత్రు వెనువెంట ♦ వెడలు వనికి
భర్తయే సర్వధర్మంబు ♦ భార్య కెంచ
భర్తృ శుశ్రూషయే భార్య ♦ పరమ సుగతి. 169

మ. జననం బందిన ప్రాణికిన్ సహజమౌ ♦ సంశ్లేష విశ్లేషముల్
తనువుం బొందిన వాని కిట్టి గతి, ని ♦ త్యంబే సుమా, తల్లి ప్రే
మనుఁ, గూడన్ విడి, ధర్మ మూనఁదగు ద ♦ మ్మా దైవ సాన్నిధ్యమున్
గాన; విశ్లేషముఁ గోరి పోవుటకు నే ♦ క్రూరుండఁ గా నమ్మరో. 170

ఆ. పదియు నాలుగేండ్లు ♦ ప్రకృతి చక్రంబునఁ
రెప్పపాటు మాత ♦ తెప్పరిలుము
విష్ణుదేవుఁ దలఁచి ♦ వీడుమీ యీ వగ
మరలి వత్తు నమ్మ ♦ మాతఁ జేర. 171

తే. ధర్మము యశమ్ము వీడి య ♦ ధర్మ వృత్తి
రాజ్యముం గొన బుద్ధుద ♦ ప్రాయమైన
జీవిత సుఖంబులం గోరు ♦ చెనఁటిఁ గాను
మాత దీవింపు మమ్మ నే ♦ మరలి రాగ. 172

లక్ష్మణునకు హితవు

ఉ. నా కిటు కష్టమాయె నని ♦ నాయనపైఁ బగఁ బూనరాదు, నే
లౌకిక వృత్తి నొల్లను, వి ♦ లఱుణ లక్ష్మణ నీ వెరుంగవే?
ప్రాకట రాజ్య మెంచి ఱుణ ♦ భంగుర జీవితకాల మెంచవే?
నాకిఁక గూర్చుమీ చన వ ♦ నంబునకున్ దగు నారచీరలన్. 173

తే. తల్లి, శోకంబు విడనాడు ♦ ధర్మ గతులఁ
జెప్పఁగాఁ దగు నామెకుఁ, ♦ జెప్పి భయము
వాపుట మనకు ధర్మంబు ♦ వన నివాస
కాల మరయంగఁ ద్రుటిగాఁగఁ ♦ గడచి పోదె. 174

ఉ. పుట్టినదాది తల్లులకుఁ ♦ బూజ్యుఁడు తండ్రికి సేవసేయు నె
ప్పట్టునగాని వారియెడ♦వైరముఁ బూనఁడు నిస్పృహా లేనివాఁడు,బల్
దిట్ట పరాక్రమంబున, మ ♦ దిన్ దలపోయఁ డసత్య మెప్పుడున్
దప్పెట భయంబు నేఁడె తన ♦ తండ్రియె సత్యము బాసి నవ్వెదన్. 175

తే. దానిని నివృత్తిఁ జేయ నే ♦ తలఁచినాడ
తండ్రి దుఃఖమ్ము వాపుట ♦ ధర్మ మగుట
సత్యసంధుని సత్కీర్తి ♦ సమయకుండ
వనికిఁ జనుటయె నావిధి ♦ జనకుని యెడ. 176

తే. కైక కిడినట్టి వరములు ♦ కాదనంగ
రాదు, మన తండ్రి వాని దీ ♦ ర్ఘంగవలయు
'నయ్యొ అడిఁ దప్పితిని నే' ♦ ననెడి బాధ
బొందఁగా రాదు జనకుండు ♦ పుత్ర మైత్రి. 177

తే. దాన నేఁ జేరఁగా వలె ♦ కాననమ్ము
నిపుడె యిట నుండియే వని ♦ కేగువాఁడ
భరతునకు బుత్రునకు నడ్డు ♦ జరుగకుండఁ
జేయు కైకమ్మ పట్టాభి ♦ షేక మంత. 178

తే. కైక శాంతించుఁ దండ్రికిఁ ♦ గలుగు సుఖము
ధర్మవిధి దీర్చి సంతుష్టిఁ ♦ దనరు వాఁడ
నార చీర జటాజిన ♦ ధారి నగుచు
గూర్చుమీ వాని శాంతించి ♦ కూర్చు మింక. 179

తే. అతిగ దుఃఖించి దుఃఖించి ♦ యార్తిఁ దగిలి
సత్య సంరక్షణార్థంబు ♦ జనకుఁ డిపుడు
నన్ను వనికంప స్థిరబుద్ధి ♦ నున్నవాఁడు
అతని వెఱఁదీర్ప వనమున ♦ కరుగు వాఁడ. 180

తే. అమితముగఁ బ్రేమ నున్న కై ♦ కమ్మ, నేఁడె
నా ప్రవాసమ్ము సౌఖ్య మి ♦ నాశములకు
కారణం బందునా కాదు ♦ కాదు కైక,
దైవ విధి మాత్రమే యిది; ♦ తప్ప దింక. 181

తే. తమిని వాత్సల్యమునఁ జూచు ; తల్లి కైక
ఒక్క తృటి మాత్ర శత్రుత్వ ; మూను నొక్కొ
నన్ను బాధింపఁ దలఁచునే ; తెన్ను మీఱి
దైవ విధి యిది; కైకమ్మ ; తప్పు గాదు. 182

తే. తల్లు లందఱు నొక బుద్ధిఁ ; దలఁతు నేను
కైక తన పుత్రు ననునొక ; కరణిఁ గాంచు
అట్టి కైకకుఁ బుట్టునే ; యిట్టి తలఁపు
దైవ విధి యిది; కైకమ్మ ; తప్పు గాదు. 183

తే. రాకుమార్తెయు రారాజు ; రాణి కైక
అతుల గుణవతి దుర్భాష ; లాడఁగలదె
ప్రాకృతాంగన గతిఁ దన ; భర్త యెదుట
దైవ విధి యిది; కైకమ్మ ; తప్పు గాదు. 184

తే. సిగ్గు భయమును విడి భర్త ; చెంత నిలిచి
పుత్రకుని నన్నుఁ బీడించు ; బుద్ధిఁ జెపునె
మున్నిటుగఁ జెప్పెనా, లే ద ; పూర్వ మిద్ది
దైవ విధి యిది; కైకమ్మ ; తప్పుగాదు. 185

తే. దైవ మెట నుండె? నేఁ డని ; తలఁతు వేని
కర్మ ఫలమందె నాతఁడుఁ ; గనఁగ నౌను
పురుష యత్నంబు విఫలంబుఁ ; బొందు కర్మఁ
గోచరింపఁడె దైవంబు; ; గోచరించు. 186

తే. ఒప్పుఁ జేసిన నొకపట్ల ; తప్పె యగును
తప్పుఁ జేసినఁ గూడను ; నొప్పె యగును
సఫల విఫలంబులకుఁ గర్త ; సన్నిహితుఁడు
దైవ మొక్కండెగా యని ; తలఁప వలయు. 187

తే. పుట్టుకయుఁ జావు; సుఖ దుఃఖ ; ములు భయమ్ము
క్రోధమును లాభము నలాభ ; కూటములును
కారణముఁ దేల్చ లేనట్టి ; కర్మలన్ని
దైవకృత కర్మలని యెంచఁ ; దగును జుమ్మి. 188

తే. దైవ విధివల్ల దపసులు ◆ తన్వి వలలఁ
బడుచు భవితవ్య మెఱుఁగక ◆ భ్రష్టులై రి
కామమునఁ గ్రోధమునఁ జిక్కి ◆ కాంచలేరు
దైవ విధి, దాని నెవ్వారు ◆ దాఁటఁ గలరు? 189

ఉ. దైవబలంబె యప్రతి హ ◆ తంబుగ నా కెదురైన దిప్డు, నే
నా విధి నెంచియే యిదె వ ◆ నంబునకుం జన నుంటిఁ, గానలో
దైవ విధం బదెట్టిదియొ ◆ కాఁగల కార్య మదెట్టిదో వనీ
జీవిత మేలకో యెఱుక ◆ శ్రీహరికే యగుగాని తప్పునే. 190

ఉ. దైవ కృతంబు సర్వము వి ◆ ధాత రచించెడి ఫాలసీమపై
జీవి జనింప గర్భమునఁ ◆ జేరెడి నాఁడె పురాకృతంబు; నే
జీవియెగాని దానికి వ ◆ శీ కృతుఁడై మను, జీవ యాత్రలో
దైవగతిన్ గ్రహించి విది ◆ తంబగు దానినిఁ బట్టి పోదగున్. 191

చ. ఎడద విచార మేమియును ◆ నేఁ గనకుంటిని దానఁ జేసి, కా
రడవి నివాస కాలమున ◆ నబ్బు తపంబు, స్వరాజ్య మేలుచో
నెడతెగనట్టి భారము వ ◆ హింప వలెన్; పితృవాక్య పాలనన్
గడఁగుట యొండు; పెచ్చయిన ◆ కార్యము నా సుకృతం బిదే వనిన్.

ఉ. ఏలికగా నయోధ్య వసి ◆ యింపక పోవుట కెంతమాత్రమున్
జాలి వహింపఁగాఁ దగదు ◆ సర్వ గుణాన్విత లక్ష్మణా! వనీ
పాలన ధర్మపాలనము ◆ పాటిలె దైవ విధంబునన్ గతం
బేల? ప్రశాంతమై భగవ ◆ దిచ్ఛగ సర్వము నెంచగాఁ దగున్. 193

శా. దైవ ప్రేరణఁ జేసి కైక పలికెన్ ◆ ధర్మార్థమున్ లక్ష్మణా
నీవున్ దాని గ్రహింపుమీ పరమ శాం ◆ తిన్ బొందుమీ, జేనిపై
లావుం జూపకుమీ యిదే యగు నిగూ ◆ ఢం బంచు, లో నెంచుమీ
దైవాయత్త ఫలంబులం గనుచుఁ జిం ◆ తన్ వీడుమీ సోదరా. 194

లక్ష్మణ సమాధానము

చ. అచలిత రామభద్రుఁడు మ ◆ హాత్ముఁడు తమ్మునిఁ గాంచి ధర్మ ని
ర్వచనము సేయఁ, దాన, నని ◆ వారణ రోషకషాయ నేత్రుఁడై
అచల బిలస్థ రోషిత మ ◆ హాభయ పన్నగ రీతిఁ గ్రుద్ధుఁడై
రుచిర విహీనుఁడై పలుకు ◆ రోయుచు లక్ష్మణమూ ర్తి యన్నకున్.

తే. ధర్మ తత్పరు రాము సో ♦ దరునిఁ గాంచి
ఆత్మ నొక వంక మెచ్చు; రా ♦ జ్యంబు వీడి
వనికిఁ బోనుంట కొక వంక ♦ వనటఁ గుందు
ఆ సుమిత్రాత్మజుఁడు కుపి ♦ తాత్మ్యఁ డగుచు. 196

ఉ. అన్న తలంపెరింగి కడు ♦ నార్తికి లోనయి, దైవ తత్వ సం
పన్నతఁ గూడి పల్కు రఘు ♦ వర్యుని మాటల నీసడించు; రా
మన్న ! స్వకీయ బాహు బల ♦ మారయ లేనటువంటివాఁడె దై
వోన్నతి నెంచి దీనుఁడగు ♦ నొందఁడుపో విజయంబు నెప్పుడేన్.

తే. తండ్రి మాటను బాలించు ♦ ధర్మము విడ
జనముఁగూడ ధర్మము వీడు ♦ ననెడి తలఁపు
భ్రాంతియే సుమ్ము, కాకున్న ♦ పగఱ గెలువఁ
గలుగు వాఁడిట్టి మాటలఁ ♦ బలుకఁ బోడు. 198

ఉ. ధీరుఁడు శూరుఁడంచుఁ గుల ♦ దీపకుఁ డీ రఘువర్యుఁ డంచు నో
రారగఁ బల్కుచుండెఁ, బ్రజ, ♦ రాజ్యము వీడి పరాజితుండనన్
భారఁగ నౌనె కాదవిఁ ♦ బట్టఁగఁ; జేయునె క్షత్రియుం డిటుల్
వీర ! స్వకీయ బాహుబల ♦ వీర్యములన్ దలపోయ వేలకో. 199

ఉ. దైవమె సర్వమంచు విధి ♦ తప్పదటంచును బల్కెదే నృపా ?
దేవుఁడె సర్వమంచుఁ గడు ♦ దీనుఁడెపో పలుకాడు చుండెడిన్
జేవయుఁ దేజముం గలుగు ♦ శ్రేష్ఠుఁడు పౌరుషమూను సర్వదా
నీవొకొ వీడి రాజ్యము వ ♦ నిం, దిరుగాడెదో, సిగ్గు చేటుగా. 200

ఉ. సంచిత కర్మ మున్న, విధి ♦ శాసన మన్నది యున్న, స్వీయపౌరుషం
బంచిత మెన్న, ధీర హృద ♦ యాంతర సీమ చలింపకున్న వే
రెంచునె యన్న ! ధీరువె చ ♦ రించెడి దైవమటన్న పేర, ఆ
*కించులు మాత్రమిట్లు విధి ♦ కిన్ దల యొగ్గెద నెన్న వ్యర్థులే.

ఉ. దేవుని పేర స్వీయబల ♦ ధీగుణ సంపదలన్ ధ్వజించి ఓ
దేవ, పరాత్పరా, యనుచు ♦ దేబలవోలె కృశించు వారికిన్
దేవుఁ డెవండొ, యున్నను, ప ♦ దింబది తోడుగ రాడు వాఁడు, న
గ్గావు మటంచు వేడఁదగు ♦ నా పరుఁ బౌరుషమున్ ధ్వజించుచున్.

---

*కించులు = అల్పులు

ఉ. కేకయి ఆమెకుం బ్రియుఁడు ♦ గీడెఁ తలంచుచుఁ గుబ్జఁ బన్న; లో
కైక విభుండు తత్కపట ♦ కామిని కుబ్జకు మోసపోయి, నీ
లోకము మెచ్చు నంచుఁ బర ♦ లోకమునన్ సుకృతిన్ గణింపనౌ
పోకడ యంచు ధర్మగతి ♦ పో యిది యంచు వనీ నివాసుఁడౌ. 203

చ. భరతుని స్వీయ పుత్రకు నృ ♦ పాలకుఁ జేయు తలంపుతో మహీ
వరు నెటొ కూడఁ గట్టుకొని ♦ పన్నెఁ గదా యొక పెద్దయెత్తు దా
శరథినిఁ బంపఁగా వనికిఁ ♦ జయ్యన ధర్మ మిషంబుఁ జేసి, ఎ
వ్వరు సహియింపఁగా గలుగు ♦ వారలు, చూడవ కుబ్జ రాఘవా.

చ. వరము లొసంగె నంట! మును ♦ పార్థివుఁ డెప్పుడొ, కైక నేటికిన్
స్థిరముగ వాని నుంచె నఁట! ♦ జెల్లఁగ లేదఁట! యింతదాఁక! ఆ
వరములఁ దీర్ప భర్తను నృ ♦ పాలునిఁ గోరిన దంట! రాజు తా
వరదుఁడు దీర్పఁగా బ్రతికిన ♦ వాకొనె నంట! యిదెంత వింతయో.

ఉ. ఇచ్చెను పో వరంబుల, మ ♦ హీపతి, తీర్పడె నేఁటిదాక, దా
నిచ్చిన వాని, సత్య పరుఁ ♦ డిట్టుగ నేఁటికిఁ దీర్పకుంట, ఏ
పొచ్చెము లేక రాఘవుని ♦ భూపునిఁ జేయు దినంబనాఁడె ము
న్నిచ్చిన వాని నేయఁ దమ ♦ కించుట యన్నియుఁ గుబ్జ కావలెన్.

తే. కైకయు దశరథుండును ♦ గలసి మెలసి
లోకమును మోసపుచ్చెడి ♦ పోకడ నిటు
పూని నారలు; వారల ♦ పూన్క నీవు
విజయ మొనరించు చున్నావు ♦ వీర రామ. 207

ఆ. తండ్రి యానఁ జెప్పఁ ♦ దలదాల్తు వీవని
వార లెఱిఁగి కుబ్జఁ ♦ బన్నినారు
ధర్మమన్న నీదు ♦ తనువెల్లఁ బులకించు
నంచుఁ గుబ్జ నిటుగ ♦ నెంచినారు. 208

తే. దుష్టులగు రాజుఁ గైకేయి ♦ యిష్టు లనుచు
మోసపోయెద వేలకో ♦ పురుష సింహ
కష్ట మొనరింప నుంకించు ♦ దుష్టు లెపుడు
నిజముఁ గప్పి పుచ్చెద రహా ♦ నిర్మలాత్మ. 209

ఉ. కొండలు ధర్మమూర్తులుగఁ ◆ గొంఁతలు దీయ నటించుచుండ్రు వీ
రందలు ప్రేమనే యఖిన ◆ యం బొనరింతురు గట్టి వారె నీ
ముందు నటించుచుండిన ప్ర ◆ భుండును గైకయు, వారి యాజ్ఞ నా,
సుందరమూర్తి నీవు వనిఁ ◆ బొచ్చుట యియ్యదియే సుధర్మమా.

తే. నీవు ధర్మార్థ మెఱిఁగిన ◆ నిశ్చలుఁడవు
కాని మమకారమును వీడ ◆ లేని గతిగ
తండ్రియని తల్లియని వారిఁ ◆ దలఁతు వీవు
వారు పాపులు వినరాదు ◆ వారి మాట. 211

తే. పాప మిసుమంతయును రాదు ◆ పార్థివేయ
దశరథుని మాటఁ దప్పిన ◆ ధర్మవీర
కామ వశవర్తి నాజ్ఞను ◆ గాదటన్న
కిల్బిషం బేమి? రామన్న ◆ కీర్తి మూర్తి. 212

తే. బాహువుల శోభకై గాదు ◆ ప్రథిత ధనువు
భూషణార్థంబె యెఱఁగ త్తి ◆ పోదు నిదుర
అమ్ము పొది బాణములు గాంచ ◆ నగునె త్రుప్పు?
నరులఁ బరిమార్చుటకుఁ గాదె ◆ వరలు నివియ. 213

తే. చేసికొనఁ దగుఁ బట్టాభి ◆ షేక మింక
పూను మిక రామ! రాజ్యంబుఁ ◆ బూను తెఱఁగు
విఘ్ను మొనరింపఁగాఁ గల ◆ వీరుఁ డెవఁడు
దైవ విధి యెండె నెదురంచుఁ ◆ దలఁతు వీవు. 214

తే. పురుష యత్నంబుఁ బూని య ◆ ప్పరమ పురుషు
విధిని వెడలఁ గొట్టెద నిదె ◆ వీర గనుము
ధనువు చేఁబూన లోకముల్ ◆ దద్దరిల్లు
మనుజులైనను సురలైన ◆ మడియ రొక్కొ! 215

మ. భవదీయాంఘ్రుల నిత్యమున్ గొలుచు నే వా సక్తుఁడున్ రామ, నీ
కవరోధం బొనరించు శాత్రవులఁ గ◆ య్యంబందు నిర్జించి నీ
కవనిన్ బట్టముఁ గట్టు యత్నమున సి ◆ ద్ధాత్ముండనై వేఁడెదన్
జవమున్ జూపెద ధర్మమూని యిక నా ◆ జ్ఞాపింపుమీ కింకరున్.

మాతా పితృ సేవా ధర్మ నిర్వచనము

తే. అనుచు నశ్రుధార ♦ ననుజుఁడు పదములఁ
గడుగఁ దొడఁగె నన్న ♦ కాళ్లు పట్టి
తమ్ము లేవనెత్తి ♦ తమి దీర రాముండు
కంట నీరుఁ దుడిచి ♦ కౌఁగిలించి. 217

తే. కాంచి రామానుజునిఁ గాంచి ♦ కన్నతల్లిఁ
బలుకు వేదాంతమంత సు ♦ వ్యక్తముగను
కర్మ తెఱఁగుల సంచిత ♦ కర్మ గతుల
దేహమును జీవి వేఱించుఁ ♦ దేట పరుప. 218

తే. పాము నోటను సగముండి ♦ ప్రక్క నున్న
జలచరంబులఁ దిను కప్ప ♦ సరణి జీవి
కాల సర్పంబు నోటిలోఁ గాలు పడిన
గతి నెఱుంగక భోగ భా ♦ గ్యంబు లెంచు. 219

ఆ. కంట నీరు నింపు ♦ కమలాక్షిఁ గౌసల్యఁ
గాంచి వినయ పూర్వ ♦ కంబుఁ గాఁగ
మనవి సేయ గడఁగె ♦ మాతతో రాముండు
ధర్మ విధులఁ దీర్చ ♦ దశరథునకు. 220

చ. భరతుఁడు ధర్మమూర్తి, యను ♦ వర్తనతో ననుఁ గొల్చు నిత్యమున్
పరహితమే తలంచెడి వి ♦ ఖ్యాసుర దివ్య గుణాకరుండు, స
త్వరతుఁడు సర్వభూత హిత ♦ ధర్మపరుండు ప్రియంవదుండు, సు
స్థిర మతి ధైర్యమూని పతి ♦ సేవలఁ జేయుచు నుండుమీ పురిన్.

తే. శ్రేష్ఠుఁడు, గురుండు విద్యోప ♦ దేష్ట యగుట;
జ్ఞాన మిడుచుంట, నాచార్యుఁ ♦ డైనవాఁడు
గురుని కంటెను బదిరెట్లు ♦ గొప్పవాఁడు;
ఈతనికి నూరు రెట్లగు ♦ నెంచ తండ్రి. 222

తే. తనువు నిడు కర్త యౌటచే ♦ తండ్రి కంటె
తల్లి వేయిరెట్లను బుధ ♦ తతి నిజంబు
కనియుఁ బెంచియుఁ బెద్దగా ♦ మనుచు కతన
అనెడి శాస్త్రోక్తి దెలియదే ♦ అమ్మ నాకు. 223

భార్యా ధర్మ నిర్వచనము

తే. కాని తండ్రి యాన ♦ కాదంటి వివమ్మ
భర్త యాన మీర ♦ భార్య కగునె
దాన నీదు మాట ♦ ధర్మంబు కాదాయె
నైన నీ యనుజ్ఞ ♦ నభిలషింతు. 224

తే. తల్లి మాటను జవదాటు ♦ తలఁపు లేదు
తండ్రి కంచెను మిన్నగాఁ ♦ దలఁతు నిన్ను
నెవరి యానను మీఱగా ♦ నెంచ లేని
రాఘవుఁడు తల్లి పదముల ♦ వ్రాలె నంత. 225

ఆ. ఆవు వెంట దూడ ♦ అంబా యనుచు నుండు
దూడ నెపుడు గోవు ♦ వీడ కుండు
తల్లి వీడ లేడు ♦ తనయుండు రాముండు
తనయు వీడి యుండఁ ♦ దలఁప దామె. 226

తే. ప్రేమమై వీడఁగా లేదు ♦ ప్రియుని సుతుని
వీడకుండిన ధర్మంబు ♦ వీఁగిపోవు
తాను వెనువెంటఁ జననుంటఁ ♦ దగదటంచు
పుత్రకుఁడుఁ జెప్పు ప్రణమిల్లి ♦ పుణ్యవతికి. 227

కౌసల్య పరివర్తనము

తే. ధార్మికుఁడు తల్లి పదములఁ ♦ దాఁకి తాఁకి
అమ్మ నాశీస్సు లిడుమని ♦ యడుగు నంత
మార్పు జనియించె కౌసల్య ♦ మనమునందు
పూర్వ సంస్మృతి పుట్టె నా ♦ పుణ్యవతికి. 228

చ. కొమరుని సద్గుణాన్వితునిఁ ♦ గోమలు ధర్మవచో విలాసు శ్రీ
రమణునిఁ గాంచి కాంచి హృది♦ రంజితమై యొడిఁజేర్చి మూర్కొనున్
దమి శిరమున్ గరంబుల, య ♦ హా విధి; మెత్తగ నొత్తు, మేను,మో
దము దళుకొత్త రాఘవ సు ♦ ధామయ దృష్టిని దృష్టిఁ జేర్చుచున్.

ఆ. ఒడలు పులకరింప ; నెడద యుప్పొంగఁగ
పరమ దృష్టినంతఁ ; బడసె నామె
కాంచి పెంచి పెద్దఁ ; గా నొనర్చిన తల్లి
త్రుటి నలోక్య తృప్తి ; తోఁ జెలంగె. 230

తే. పాదధూళి సోఁకిన మాత్ర ; పతిత వనిత
పూతయై మించె మును, రామ ; మాత పూత
పుత్రు సంశ్లేషమున మాయ ; వోయి పరమ
సంస్మృతిఁ దగిలె విస్మృతి ; చనఁగ నంత. 231

కౌసల్య అంగీకారము

తే. రాఘవా! దైవ బల మెంచ ; రాని దదియ
నిన్ను బ్రిరేపణము సేయు ; చున్న దిపుడు
కాల గర్భంబు నందేమి ; కలదొ నీకె
యెఱుక సుమ్మి మహాత్మ పొ ; మ్మింక వనికి. 232

తే. వెడలి రాఁదగు రామయ్య ; విపినమునకు
ధర్మ సంరక్షణార్థమై ; ధార్మికుండ
వీకు విజయంబె యగుఁగాక ; విపిన సీమఁ
గాలము నతిక్రమింపఁగాఁ ; గలమె రామ. 233

తే. మరలి రా, మహీపతి వోచు ; వరలు నిన్నుఁ
గాంచి కనులార ముదమునఁ ; బ్రాలు దాన
ధర్మ విజయుండవౌ నిన్నుఁ ; గాంచు దాన
మంగళంబగు రామ సు ; మంగళంబు. 234

కౌసల్య ఆశీస్సులు

ఉ. ఓ మునివర్యులార! పురు ; షోత్తముఁడున్ రఘురామచంద్రుఁడున్
నా ఘనకార సింధువు వ ; నంబులకుం జనుదేర నుండె, మీ
రాముఁడు వీఁడు సర్వ గుణ ; రంజిత రాముఁడు వీఁడు మీ వనీ
భూముల మౌనిఁగాఁ దిరుగుఁ ; బూనుచు ధర్మము *స్వస్తిఁ జెప్పరే.

---

* స్వస్తి = మూఁడులోకములలో వ్యాధి, వ్యసనములు లేక లభించు సుఖము. కోరికలు ఫలించుచుండుట- దీనినే 'స్వస్తి' యందురు.

.ురలార మీ హితుఁ డ ♦ హో రఘురాముఁడు నేఁడె కానకున్
వాసము సేయఁ బోయెడి ♦ భాస్పద మీతని పోక మీకు; కా
దే? సహవాసులై మెలఁగ ♦ రే నిరతంబు, జయ ప్రధానుఁడై
వాసికి వన్నె కెక్కు రఘు ♦ వర్యుఁడు చెప్పరె, స్వస్తి వానికిన్. 236

. ఓ దిక్పాలకులార! మీ ప్రభువు ధ ♦ ర్మై పాసనాసక్తుఁడై
భూదేవీ పరిపాలన వ్రత మహా ♦ త్ముండై వనీ వాసియౌ
ఆ దాంతున్ మహనీయ వర్తనుని మా ♦ యామానుషాగేసరున్
మీ దిక్కుం గనువాని రాఘవుని స్వా ♦ మిన్ గావరే సర్వదా. 237

. ఒకనాఁడు మీరూప ♦ ముదకంబులం బొంది
చెలిమిమై నున్న మీ ♦ స్నేహితుండు
ఆనాఁడు మీరూప ♦ మందుచుఁ గనె కీర్తి
నీనాఁడు మీ వాడ ♦ నెలమి నుండు
మీవలె నిల నింగి ♦ మీపైన నిరతంబు
తిరుగాడుచుండు మీ ♦ వర సఖుండు
గాలి మేతరి పాన్పు ♦ శీలగాఁ గొనువాఁడు
నిరతంబు మిముఁ గను ♦ నిర్మలుండు

. జలచరంబులార! ♦ జంతు సంతతులార
పశులార! యెల్ల ♦ పాములార
మిమ్ముఁ జేరనుండె ♦ మీ రామ భద్రుండు
రక్ష నీయ రొక్కొ ♦ రక్షకునకు. 238

. అరయ నదీనదంబులును ♦ నబ్ధులుఁ గొండలుఁ జెట్లు చాములున్
ధరణియు నింగియున్ దిశలు ♦ ధర్మము తప్పని కాలమానమున్
వరుస విరామముం గనని ♦ వత్సరముల్ నెలలున్ దినంబులున్
బరహిత మూర్తి రాఘవుని ♦ భద్రముగా దయఁబ్రోచుఁ గావుతన్.

. రవియును దారకల్ శశియు ♦ రాత్రియునున్ బవలున్ త్రిసంధ్యలున్
రవి సుతుఁడున్ గురుండు బుధ ♦ రాహు కుజుల్ కవి కేతువుల్ ద్విజుల్
దివిజ విభుండు వాయువు న ♦ క్షితీ శిలక్షంబులు వీథిహోత్రుఁడున్
శివుఁడు విధాతయున్ సతముఁ ♦ జెప్పుచు నుందురు గాత స్వస్తినిన్.

తే. తల్లి దండ్రుల శిక్షూష ◆ ధర్మ శక్తి
సత్య వాక్పరిపాలన ◆ సత్య శక్తి
సర్వభూత హితంబగు ◆ సకల శక్తి
'స్వస్తి'ఁ జేసెడి గావుత ◆ స్వస్తి రామ. 241

తే. నీవు పోయెడి దారులు ◆ నిత్య సుఖము
సర్వసంపద లిడి నిన్ను ◆ సాఁకుఁగాక
అనవరతము పరాక్రమ ◆ మధిక మగుచు
వైరుల జయించుఁ గావుత ◆ స్వస్తి రామ. 242

క. శ్రీమన్నారాయణుఁడే
రాముం డనఁగాఁ జరా చ ◆ రంబుల నెల్లన్
బ్రేమన్ స్వస్తినిఁ జెప్పగఁ
జేమోడ్పున వేడెఁ దల్లి ◆ చిలుకుచు భక్తిన్. 243

తే. దశరథాత్మజ రామ భ ◆ ద్రాయ స్వస్తి
రామ కౌసల్య సుప్రజా ◆ రామ స్వస్తి
జానకీరామ శ్రీరామ ◆ స్వస్తి స్వస్తి
అనుఁ బ్రపత్తిమై కౌసల్య ◆ అంత కంత. 244

తే. సప్త ఋషి గణమ్ము ◆ స్వస్తిఁ జెప్పుచు నిన్ను
సాఁకుఁ గాత, రామ ◆ స్వస్తి యనుచు
నారదుండు నీకు ◆ నారదుం డగుగాక
'వత్స రామ' నీకు ◆ స్వస్తి యనుచు. 245

తే. రాక్షసాళి పిశాచాళి ◆ రాత్రి పవలు
భయముఁ గలిగింప కుండంగ ◆ భద్రమగుత
క్రూర కర్ములు నిను జేర ◆ కుండ్రు గాక
సతము విజయం బ గుంగాక ◆ స్వస్తి రామ. 246

ఆ. కాంచి ముదు గతులఁ ◆ గౌసల్య శుద్ధాత్మ
తన్మయత్వ మొందు ◆ తనయు నెంచి
పూర్వ రూప సేవఁ ◆ బొంది ప్రపత్తిమై
పలుకు మంగళంబుఁ ◆ గులుకు చిలుక. 247

దండకము (1): శ్రీరామ! నారాయణా! భూమి జన్మింపవే, లీలమై, దుష్టు
లంగొట్టఁ దత్కార్య సాఫల్యమౌ, మంగళంబౌఁ జుమా రామ
సన్మంగళం బౌ సదా

(2) శత్రుండు వృత్రుండు చావంగ నింద్రుండు మున్నెట్టి
సన్మంగళం బొందెనో అట్టి సన్మంగళంబే య
గున్‌గాత నీకున్ సదా

(3) దాస్యంబు నందున్న తల్లిన్ విముక్తిన్ గనంజేయు దీక్షన్ సు
పర్ణుండు తేఁ బో, సుధన్, దల్లి దీవించె నద్దాన వాఁడెట్టి
సన్మంగళం బొందెనో అట్టి సన్మంగళంబే య
గున్‌గాత నీకున్ సదా

(4) దుస్సాధమౌ కార్యముం బూని సాధించి వారించెఁగా తల్లి
కష్టంబు నంతన్ సుపర్ణుండు; తానే సుధన్ దెచ్చి; యా
రీతి నా కష్టమున్; బిడ్డ; వారింపగా, దివ్య సన్మంగ
ళంబే యగున్‌గాత నీకున్ సదా

(5) క్షీరోదధిన్ జిల్కు కాలంబునన్, *దల్లి, దీవింప, దేవేంద్రుఁ డే మంగళం
బొందెనో; అట్టి సన్మంగళంబే యగున్‌గాత నీకున్ సదా

(6) ఇష్టార్థముం బొందె నింద్రుండు దివ్యామృతంబుం గొనెన్,
నీవునున్, నీ యభీష్టంబు నే పొంద
సన్మంగళంబే యగున్ గాత నీకున్ సదా

(7) మున్నా బలిన్ దాన మర్దించి పాదత్రయిన్ లోక మెల్లన్
గొనన్ గల్గు నాఁడా మహా విష్ణు వే మంగళం బొందెనో
అట్టి సన్మంగళంబే యగున్‌గాత నీకున్ సదా.

(8) ఏ సర్వ లోకాధిపత్యంబు సాధించెనో వామ నుండిప్పు డాసర్వ
లోకాధిపత్యంబు నీకున్ లభించున్ గదా అట్టి, సన్మంగ
ళంబే యగున్ గాత నీకున్ సదా.

---

*తల్లి = అదితిదేవి

తే. దివ్య మంగళ విగ్రహా ! దీప్తి మంత
సకల లోకంబు 'స్వస్తి' వా ! చకము పలుకు
దీర్ఘ బాహుండ ! సంతత ! దివ్య తేజ
అనుచు స్మృతిఁ దెచ్చు ! జన్మ వృత్తాంత మెల్ల. 248

తే. అంతఁ దా ప్రపత్తినిఁబడి ! అతుల రూపు
కొఁగలించుచు మూర్కొని ! కొఁగలించి
ఆత్మను నివేదన మొనర్చి ! అమిత తృప్తి
సేసలను జల్లి చందన ! సేవఁ జేసి
మంగళంబగు గాత స ! న్మంగళ మను. 249

తే. రఘుఁ గన్నెద శ్రీరామ ! రఘు యనుచు
మంత్రమున విశల్య కరణి ! మాత కన్నె
లోక రాముని కరమూని, ! లోక వినుత
మంగళం బగు శ్రీరామ ! మంగళ మను. 250

ద్వి. బ్రాహ్మణుల్ మంత్రముల్ ! పఠియించినారు
బ్రహ్మాది దేవతల్ ! స్వస్తి యనంగ 251
వేదవిహిత కర్మ ! విప్రులుఁ దీర్చి
మోదంబుతో వారు ! పొందిరి ధనము. 252

కౌసల్య ప్రపత్తి

తే. సకల మంగళ రూపంబు ! స్వాంత మందు
పాదుకొన నిల్పె కౌసల్య ! భాగ్య మేమొ
పుత్రు తనువున గంధంబు ! పూసి పూసి
అంబ యంతఁ బ్రదక్షిణ ! మాచరించు. 253

తే. రామ జయరామ శుభరామ ! లలిత రామ
మరలుమీ వేగ నిటకు నీ మాతఁ ! దలఁచి
జన్మ ధర్మమ్ము నెరవేర్చ ! జనుము వనికి
ననుచు నతతలను జల్లె ! నతని తలను. 254

తే. తల్లి తనివార దీవింప ! నుల్ల మలరి
తనయుఁ డెలమినిఁ బ్రణమిల్లి ! తల్లి కంత

మొక్కి మొక్కుచు విడనాడి ◆ పోవలేక
చేయును ప్రదక్షిణంబు స్వ ◆ శ్రీ చెలంగ. 255

తే. *మూఁడు తాపంబులను దాటు ◆ పూన్కి యనఁగ
మాత కంతట మ్రొక్కి ము ◆ మ్మారు సుతుఁడు
మాయలోఁ బడు రీతి ర ◆ మా విభుఁడు
ప్రకృతిని, నిసర్గమన రామ ◆ భద్రుఁ డపుడు. 256

తే. భక్త భక్తుఁడు విడలేడు ◆ భక్తురాలి
భక్తురాలును విడలేదు ◆ భక్త వరదుఁ
బోవుచుఁ ప్రదక్షిణంబున ◆ మూఁడుమార్లు
సేవ సాయించి సేవించు ◆ శ్రీ విభుండు. 257

ఉ. ఓయి! కుమార నీ వరుగు ◆ మోయి, మహోత్ముఁడవై, పరార్ధమై
పోయి, వనీ నివాసమునఁ ◆ బూనఁ గదోయి స్వకీయ ధర్మమున్
ధ్యేయము నీ స్వరూపమె సు ◆ మీ భవదాగమనాభిలాషిణిన్
నీ యభిషేకముం గనఁగ, ◆ ని న్నగన, రాఘవ, రాజ రాజుఁగా. 258

క. అనుచున్ మాయకు లోఁబడు
వనితా రత్నంబు మరల ◆ వత్సను తమియై
కనులన్ నీరము నింపుచుఁ
గను, మాయాతీతు లెవరు ◆ కాఁగల, రవనిన్. 259

తే. రాము విడనాడఁ జాల దా ◆ రామ మాత
మర్కట కిశోర విధమున ◆ మాత యొప్పు
సంతతిని నోటఁబట్టు మా ◆ ర్జాల గతిని
తల్లి విడనాడి చనలేదు ◆ దాశరథియు. 260

తే. కృపను ప్రబరింప నగు మోము; ◆ కెరలు హృదిని
రాఘవుండు, పరావృత్తి ◆ రాగ మొప్పఁ
దల్లి దృక్కులఁ దన దృష్టిఁ ◆ దమిని నిల్పు
జనకజ గృహంబుఁ జేరఁగాఁ ◆ జనుచుఁ జనుచు. 261

---

* తాపత్రయము = ఆధ్యాత్మిక - ఆధిభౌతిక - ఆధిదైవికములు. ఇవి మానవ సహజములు.

శ్రీరాముఁడు - జనకజ

చ. జనని గృహంబు వీడి నిజ ♦ సౌధముఁ జేరఁగఁ బాదచారియై
చనుము రథమ్ము సైన్యతతి ♦ చ్ఛత్ర చామరముల్ త్యజించి వెం
టను భటు లేరు లేకయె హుటాహుటి బోయెడి రామచంద్రునిన్
జనములు రథ్యలందుఁ గని ♦ చాలఁ దపించి కృశించి రత్తటిన్. 262

చ జనకజ కేమి చెప్పెద! వి ♦ శాంపతిగా ననుఁ గాంచ వేచి యుం
డును గద, యంచు రాముఁడు క♦డుంగడు లోఁ దలపోయుచున్ సతిన్
గనె, దన ముందు; మైథిలియుఁ ♦ గాంతు వివర్ణముఖంబుఁ గాంచి యా
తనిఁ దెలుపంగఁ వేఁడెను వె ♦ తంబడి కందెడి హేతు వంయున్.

చ. ఇదిగద వేళ? రాజ్యరమ ♦ నీవు గ్రహింపఁగఁ; బుష్య మెంతో సం
పదకరమౌ ముహూర్తమని ♦ పల్కరి శిష్టులు పండితోత్తముల్,
ముదమును వీడెనేల నగు ♦ మోము? రఘూద్వహులు వందిమాగధుల్
వదలఁగ నేల? వీర! రఘు ♦ వంశ నరోత్తమ! పూరుషోత్తమా!

ద్వి. అని పలుకాడెడి ♦ జనకజ కపుడు
వినుమంచు రాముండు ♦ విశదంబు నేయు. 265

చ. జనకజ! కర్మవీర సుత! ♦ సర్వము నెప్పెద నాలకింపుమా
జనకుఁడు సత్యసంధుఁడు వి ♦ శాంపతి నన్నడవిన్ జరింపఁ బో
మ్మనె; భరతుం డయోధ్యను జ ♦ నాధిపుఁడై పరిపాలన క్రమం
బును గొను; దండ్రి యాన వన ♦ భూమికి నిప్పుడె పోవఁగా వలెన్.

చ. భరతుఁడు రాజ్యమేల; వన ♦ వాసిగ, నేఁ జన, నేఁడె; కైక యీ
వరములఁ గోరె రెండిటిని, ♦ పార్థివ ముఖ్యుఁడు సత్యసంధుఁడై
వరదుఁడుఁ గాఁగ; నే నటవి ♦ వాస మొనర్చెడి నిశ్చయాత్మతో
బరఁగుము నిన్నుఁ జూడ నిటు ♦ వచ్చితి నీ కిది చెప్పి పోవఁగన్. 267

ఆ. పదియు నాలు గేండ్లు ♦ వనవాస కాలంబు
ఋణము గాగఁ జరుగు ♦ కాల గతిని
నన్నుఁ బోవడ వలదు ♦ నా భరతుని కడ
రా జతండు మనుము ♦ రాజ గతుల. 268

తే. భరత శత్రుఘ్నులఁ గను సో ♦ దరుల భంగి
ఎన్నఁ డాత్మలో నపకార ♦ మెంచ వలదు
అత్త మామల పరిచర్య ♦ నత్తి యిచట
కాలమును బుచ్చుమా, సీత ♦ కలిసి మెలసి. 269

తే. భామినివి నీవు; కొంపోవ ♦ వనికి నిన్ను,
యిట నయోధ్యనె యుండుమీ ♦ యెవరికేని
కోపతాపంబు లుదయింప ♦ కుండ నెపుడు
నిదియ నా మాట వని కింక ♦ నేగు వాఁడ. 270

మ. అనుచున్ బల్కు ప్రియంవదున్ గనుచు నా ♦ యజ్ఞాశి సీతమ్మ; కా
నన మేగన్ దలపెట్టు నాథు నుడిఁ గా ♦ నంబోదు, విభ్రాంతి భీ
తిని, లేశం బయినన్ దలంప దెద; ధా ♦ త్రీ పాలనా లక్ష్మిఁ జే
కొన లేదంచు రవంత యేని వెత సం ♦ క్షోభింప దెప్పట్టునన్. 271

ఆ. కాని స్త్రీవి నీవు ♦ కానకు రారాదు
వెంట నంటు తలఁపు ♦ వీడు మనిన
విభుని మాట సీత ♦ వినలొల్ల కంతటఁ
గోప తాపములను ♦ గూడి పలుకు. 272

తే. భర్త విడనాడ నెపుడేని ♦ భార్య కగునె
భార్య అర్ధాంగి కాదెపో ♦ భర్త కెపుడు
నిన్ను నీ తండ్రి వని కేగు ♦ మన్న యాన
యిర్వురకుఁ గూడ వర్తించు ♦ నినకులేశ! 273

ఉ. ఏ మిటు మాటలాడఁ దగు ♦ నే! లఘు వాక్యములన్ నృపాత్మజా
రాముఁడె యీ గతిం బలుక ♦ రాములఁ గూడ మాసింప కుందురే
భామకుఁ దల్లి తండ్రి సుత ♦ బంధుపు లందఱు భర్తయే కదా
భూమిని, స్వర్గమందు, గతి, ♦ పూతకు భర్తయె కాదె రాఘవా. 274

ఉ. నే నిదె ముందు పోవుచు వ ♦ నిన్ గుళ కంటక మార్గ శుద్ధిఁ జే
బూనెద; తావకీన పద ♦ ముల్ గడు సున్నితముల్ గదా; మవో
కానన సీమ నీ చరణ ♦ కంజము లెప్పుడు వాడకుండ నే
మానెఁద భావనాంఘ్రుల మ ♦ హోత్తమ సేవ సతంబు రాఘవా!

ఉ. పావన తావకీన పద ♦ పద్మ నిరంతర సేవ లభ్యమౌ
తావలమౌ గదా వనము; ♦ దానికి మించిన దెద్ది నా కిఁక్
దేవర! సౌధ రాజములు ♦ నింగిఁ జరించు విమాన యానముల్
కావు గదా సమానములు ♦ కాంతు పదార్చన కెంచ రాఘవా. 276

ఉ. నీవు పరాక్రమాన్వితుఁడ ♦ వెందు భయం బొక యింతలేదు, న
న్నీవు త్యజించి పోవఁ దగు ♦ నే, ననుఁ బోలెడి, పెక్కు స్త్రీల, వే
గావఁగఁ జాలువాఁడవు, మృ ♦ గంబులకున్, వెరపొందు వాఁడవే
దేవర వారి సత్కృప, యి ♦ దే యొకో! న న్విడనాడ రాఘవా.

ఉ. కోపము, నీర్ష్యయున్ గనక, ♦ కోమలి మాటల నాలకింపుమీ
పాప మొకింతయున్ గనని ♦ భార్యను న న్విడనాడఁ జెల్లునా
నీ పరమైన స్వాంతమున ♦ నీ, కుపకారమె సేయుఁదాన, నే
నోప వియోగమున్ వినుమ ♦ యోధ్య వసింపఁ, దలంప, రాఘవా.

ఉ. చెప్పిరి శాస్త్రకోవిదులు ♦ చిన్నతనంబున ధర్మరీతి, నా
అప్పయు, నమ్మయున్ దెలిపి ♦ రార్యుల వర్తన మింటి యండె, నే
నిప్పుడు, మున్నె ఱింగి నది ♦ యే, యగు ధర్మముఁ బూన నెంతు, ఏ
ముప్పు ఘటించు ధర్మమును ♦ బూనుము నీ దరినుండ రాఘవా. 279

ఉ. దుర్గమ కాననాంతరము ♦ దుష్ట మృగాకుల వన్య భూమి, నై
సర్గిక పుణ్య తీర్థమగు ♦ శాంతిమెయిన్ వసియింప; భర్తృ స
న్మార్గమునం జరింపఁ గల ♦ తన్వికి, నీ దరిఁ బాసి యుందునే
స్వర్గము నందెయైనఁ బ్రియ ♦ సన్నిధి వీడను వీడ రాఘవా. 280

చ. ఫలముల వన్య మూలముల ♦ భక్షణముం గొని బ్రహ్మ చర్యమున్
సలుపుచు భూస్థలిన్ గొనుచు ♦ శయ్యగ, నీ వశవర్తినై సదా
మెలఁగుచు నీదు ధర్మమె సు ♦ మీ ఫలియింపఁగఁ జేయు దాన; నే
నిలువ గృహమ్ము నందు, నను ♦ నిల్పఁగ శక్యముగాదు రాఘవా. 281

ఉ. నీ వెనువెంట నుండఁగ వ ♦ నీస్థలి నెయ్యది గాని సౌఖ్యమే
ధీవర! శూర! వీర! యొక ♦ స్త్రీ కథా రతణ మీయఁ జాలవే
భూ వలయంబు నెల్లఁ ద్రుటిఁ ♦ బ్రోవఁగఁ జాలెడి వాఁడ వీవెగా
చావది మేలు నీదు పద ♦ సన్నిధిఁ బాయుట కంటె రాఘవా. 282

చ. జనకుని యింట నున్న గతి ♦ సంతస మొందుచు నుందు వెంట; నే
వనిని, అనన్య చిత్తను ఁ ♦ వత్పద పద్మ సముద్భ వామృతం
బును గొను పూన్కి దానఁ గృపఁ ♦ బూనుము నేలుము భక్తురాలి నీ
పని కెటువంటి కష్టమును ♦ బాల్పడఁ జేయను జుమ్ము రాఘవా. 283

మ. వివిధానేక లతా నికుంజ తరులన్ ♦ వీడించుచున్ శైల సం
భవ దివ్యోరు నదీ నదంబులఁ జరిం ♦ పం గల్గుచున్ మున్గుచున్
స్తవనీయంబగు పద్మినీ విభవ కా ♦ సారంబులన్ జుంటమై
అవనీశా! యభిషేకమున్ సలిపి య ♦ త్యంతంబు నిన్ గొల్చెదన్.

చ. సలలిత సుందరాకృతుల ♦ చారు వసంత సుగంధ పుష్పమా
లల మెడ వైచి కాంతు నిను; ♦ సర్వ రసాత్మక దివ్యమైన నే
నెలఁ గొని యారగింపిడుదు ♦ నిచ్చలుఁ దృప్తినిఁ జెంద నీవు నిన్
గొలిచెద స్వస్తి వాక్యము ల ♦ కుంఠిత భక్తినిఁ బల్కి రాఘవా. 285

చ. [1]కుశలను గూర్చెదన్ [2]సమిధఁ ♦ గూర్చెద నీ నిరతాగ్నిహోత్రమే
దిశలకు వెల్గుఁ జూపు; భవ ♦ దీయ శివంకర దివ్య మూర్తికిన్
కుశలము గాఁగ తద్ద్యుతిని ♦ కొమ్మని హారతిఁ బట్టుదాన, నీ
యశము గణించి, నీ పద స ♦ మార్చనఁ జేసెడి దాన రాఘవా. 286

తే. నిన్ను, జలకమాడఁగ వేడి ♦ నీటిఁ గోర
షడ్రసోపేత భోజన ♦ సరణిఁ గోర
పండుకొనుచుండుటకుఁ బట్టు ♦ పాన్పుఁ గోర
కట్టుకొనుటకుగాఁ బట్టు ♦ బట్టఁ గోర. 287

తే. దాస దాసీ జనంబుల ♦ కాస లేదు
బంధు మిత్రుల చెలిమికై ♦ భ్రాంతి లేదు
పూలతోఁటల విహరించు ♦ బుద్ధి లేదు
హర్మ్యముల యందు వసియించు ♦ నాస లేదు. 289

తే. సర్వమును రామచంద్రుండె; ♦ సకల విభుని
సన్నిధానంబె సకలంబు; ♦ సమసి పోవు

1. కుశలు = దర్భలు. 2. సమిధ = చిరుగు - వంటచెఱకు.

నఖల దుఃఖమ్ము నీ యంఘ్రు ♦ లంటు నంత;
వనమె నీపాద సేవమై ♦ స్వర్గ మగును. 289

మ. అని మోదంబు వనీ ప్రయాణమున కా ♦ అబ్జాక్షి అర్ధాంగి చూ
పెను; దానిన్ గ్రహియింపఁ డా విభుఁడు; పృ♦థ్వీ జాత కైంకర్యమున్
గోన నొల్లండొ! వనీస్థలిన్; భయదమున్ ♦ గ్రూరంబునౌ వన్య భూ
మిని స్త్రీ యుండఁగ రాదటంచు సతికిన్ ♦ మేలెంచుచున్ బల్కెడిన్.

సీతకు రాముని హితము

తే. పరమ ధర్మజ్ఞుఁడును ధర్మ ♦ వత్సలుండు
సీత కుపదేశ మొనరింపఁ ♦ జెలఁగి నాడు
వనమునం గల దుర్భర ♦ బాధ లెంచి
వెంటఁ గొని పోవ నొల్లఁడు ♦ విపినమునకు. 291

తే. బాష్పదూషిత లోచన! ♦ పరమ సాధ్వి!
జనకపుత్రి!, కులీన!, వి ♦ చార మేల?
ధర్మ మాచరింపనగు స్వ ♦ ధర్మ మూని
నాకుగాఁ జేయు ధర్మంబు ♦ నాకె చెందు. 292

తే. ఇట వసించుచు ధర్మంబు ♦ నేల లేవొ
వనము నందెన్నొ బాములు ♦ ప్రాప్తమగును
నాదు మాటను కాదన ♦ రాదు నీవు
వనికి పుత్తెంచు యత్నంబు ♦ వలదు వలదు. 293

తే. నిన్ను భరియింప శక్తుండ ♦ నే, నిజంబు
నీదు హిత మెంచి చెప్పెద ♦ నెలఁత వినుము
దుఃఖమే ప్రాప్తమగు వని ♦ దుఃఖమె సుమ
సౌఖ్యమను మాట సున్న ని ♦ శ్చయము వనిని. 294

సీ. నెలయేళ్ల నాదంబు ♦ సింహగర్జనలును
గూబ బ్రద్దలుఁ గొట్టు ♦ కోమలాంగి
శార్దూల మత్తేభ ♦ సహజ దుష్టత్వంబు
నరులఁ జంపెడి గద ♦ హరిణ నయన

సంకిల మగ్నమౌ ♦ వాహినీ జలముల
జలక మాడఁగ నౌనె ♦ జలరుహాక్షి
కంట కావృత మార్గ ♦ గహనాంతరంబుల
నడుగిడ నేర్తువే ♦ అలరుబోడి

లే. తలలఁ దాఁకెడి కొమ్మల ♦ ములుకులైన
మోడులను దాటఁ గల వొక్కొ ♦ మోహనాంగి
భయద నాదంబు, భీకర ♦ లయ విధంబె
వినఁగఁ గానఁగ నయ్యెడి ♦ విపిన మందు. 295

సీ. పూలఁ గోయఁగరాదు ♦ పూజల కొఱకైన
భువి రాలు పూలనే ♦ పొంద వలయు
పండ్లైన తుద్బాధఁ ♦ బాపఁగా నోపవు
భువిరాలు పండ్లనే ♦ పొంద వలయు
ఆకు పాన్పునకైన ♦ ఆకులు కొఱవడు
భువి రాలు నాకులఁ ♦ బొంద వలయు
మధువుఁ గైకొని తృప్తి ♦ మనఁ జూచినఁ గూడ
భువిరాలు కణములఁ ♦ బొంద వలయు

తే. తేనెటీఁగలు, దోమలు ♦ పూని కుట్టుఁ
గుట్టుఁ గ్రిమి కీటకాదులు, ♦ పుట్ట విడిచి
విచ్చల విడిగ దిరుగాడు ♦ విపినమందు
కొండ చిలువలుఁ బ్రాచులు ♦ మెండుగాఁగ. 296

తే. భీకరార్భట సంతతుల్ ♦ వినుచు చెవులఁ
గష్టతర దుఃఖ దృశ్యముల్ ♦ గనుచుఁ గనుల
నల్లి బిల్లిగఁ బెరిగెడి ♦ అడవి లతలుఁ
దనువుఁ బెనఁగొన నడుగిడ ♦ తరమె సీత. 297

ఆ. విపుల విపిన సీమ ♦ వేసారి పోయెదు
కష్ట గతులె సతము ♦ గడలు కొనును
దుఃఖ కష్టము లవి ♦ తుల తూగు నొండొంట
ఏల నీకు సకియ ? ♦ యిట్టి గతులు. 298

తే. అన్నిటిని మించు యమ నియ ♦ మాది విధులు
పూనఁగా వలె నుపవాస ♦ ముల వెలంది
నారచీరలఁ గట్టఁగఁ ♦ గోరు దేల ?
దుఃఖమయమగు వనియందుఁ ♦ దుష్టిఁ గనుదు. 299

తే. నీటి కోళ్లును నక్రముల్ ♦ నీటి యందు
కొండ చిలువలు తేళ్లునుఁ ♦ గూడ నేల
పడి మృగ సంకులంబులు ♦ వనము నెల్ల
భయముఁ జేకూర్ప శాంతి, వి ♦ భ్రాంతి కాదె. 300

ఉ. ఎంతని చెప్పువాఁడ వని ♦ నింతకు నింతకు మించి మించియే
వంతలు గల్గు, నమ్మ్ము సఖ ♦ పార్థివు నాజ్ఞ వనిన్ వసించి, నే
నింతట వచ్చువాఁడ నిను ♦ నిచ్చటఁ గూడెడివాఁడ శాంతిమై
చింత వహింపకుండఁగ, వ ♦ సింపు, మయోధ్య నభీత చిత్తవై. 301

జానకి తుది మాట - జ్యోతిషము

ద్వి. అని రాముఁ డాడంగ ♦ నా సీత పలుకు
కనుల నింపిన నీరు ♦ కాల్వలై పార 302

తే. కష్ట సుఖములు కావటి ♦ కడవ లరయ
శాశ్వతం బేదియును గాదు ♦ సకల విదుఁడ
ఏవి కష్టంబులని యిపు ♦ డెంచి నావో
అవియ సుఖతరమ్ముగ మారు ♦ నాత్మ వృత్తి. 303

ఉ. నీవు ప్రసన్న బుద్ధిఁ గమ ♦ నించితివేని, త్వదుక్త కష్టముల్
రావు; సమస్తమున్ సుఖత ♦ రంబుగఁ దోఁచెడి నీకె యిప్పుడే,
నీ వహా; అప్రసన్న మతి ♦ నే కన, నెల్ల సుఖంబులున్ త్రుటిన్
లేవు, ప్రసన్నతన్ గనుము ♦ లీల; ననన్య పరాత్మనౌ సతిన్. 304

తే. నీదు సహవాసమున నుందు ♦ నియత బుద్ధి
నిన్నుఁ గనుచుందు నీ సేవ ♦ నే, చరింతు
సతత మేకాంత సేవ సం ♦ సక్త నగుదు
ఇంక కష్టంబు భయము నే ♦ నెట్లుఁ గందు. 305

ఉ. ఈ *యపురూప సేవ లభి • యించినఁ గష్టము దుష్ట ముండునే
వాయు, [1]నదృష్ట రూపుఁ గని • వన్య మృగంబులు సర్వదుష్టమున్,
ధ్యేయ [2]మదృష్ట పూర్వ నిజ • తేజము, తొల్లి [3]యదృష్ట రూప మా
ప్యాయముగాఁ గనన్ భయము • పారదె పారు [4]నదృష్ట సంతతుల్.

శా. ఘోరారణ్య నివాస దుష్ట మృగముల్ • ఘూర్ణిల్లునే, †రాఘవున్
మారాకార వినూత్న సత్పురుషు; స • న్మానించునే, కాని; ప్రే
మారాధ్యుండు జనింపఁ జేసెడిని, ప్రే • మంబే సదా; ప్రాణులన్;
శ్రీరామా కనినావొ విస్మృతిని స్వ • శ్రీ శేముషిన్ బుట్టవే. 307

ఆ. కాల గతినిఁ బట్టి • కారాని దేమొకో
కాల గతిని మీఱఁ • గలమె మనము
భావి కష్టములను • భావింతు నా పట్ల
కనవు నీదు భావి • కర్మ మేమొ. 308

తే. పూజ్య! యిపుఁ డీవు ననుఁ గొని • పోవకున్న
నాకుఁ బ్రతికెడి పనియేమి, • నాథు వీడి
మనను; సంశ్లేషమున, మన • మహిత కర్మఁ
దీర్పనగు నిర్వరముఁ గూడ • దివ్యతేజ. 309

తే. భర్త భరియింప నోపని • భార్య పుడమి
బ్రతుకఁగా నేల బ్రతికిన • బాములె గద!
నీదు విశ్లేష మే నోర్వ, • నిన్ను విడిచి
జీవముల, నుండఁ జాలను • జీవితేశ. 310

తే. నేను నీ సమీపము నందె • నిలిచి యున్న;
నమర విభుఁడైనఁ దన పరా • క్రమము వలన
నెంచఁ డవమాన మొనరింప • నెప్పుఁడేని
భర్త విడనాడ, నిల్లాలు • బ్రతుక నేల? 311

---

*యపురూపము = పూర్వములేనిది, అపూర్వమైనది.

1. చూడని ఆకారము. 2. చూడనటువంటి అనాది సహజ తేజము.
3. సంపత్కరమైన రూపము. 4. జలాదులవల్ల కలుగు కష్టములు.

† రాఘవుఁడు = సర్వజ్ఞుఁడు.

(వినయవృత్తము) అని నీ - వనవే - మును నే - వినఁగా 312
(బింబవృత్తము) కాననమున్ - జానకిరో - కానఁగ నీ - కో, ననఁ జే. 313

(భద్రకవృత్తము) జ్యోతిషంబుఁ గని బ్రాహ్మణుల్
తాత యింట మనుఁచుండగన్
చేతియందుఁ గల రేఖలున్
జ్యోతిషమ్ము ధ్రువమే యనెన్. 314

ద్వి. పండితుల్ ప్రాజ్ఞులున్ ♦ బలికిన రీతి
దండ కాటవి నుంట ♦ తప్పునే రామ. 315

ఏనాఁడు వింటినో ♦ యీ మాట రామ
ఆనాఁటి నుండియు ♦ నడవిఁ జూడంగ 316

కోరిక యుదయింపఁ ♦ గోర నే మున్ను
గారామునన్ నీవు ♦ కాదన లేదు. 317

విధి యిట్టు లుండఁగా ♦ వే యేల ? మనకు
ప్రథితుండ ! తప్పునే ♦ వనవాస మెంచ. 318

వనవాస మందున ♦ భాములు గలుగు
నని నాకుఁ దెలియదే ♦ యైన దప్పు నొకొ. 319

వెరచునే పురుషుండు ♦ విధినెంచి రామ
స్థిరబుద్ధిఁ బ్రాప్తంబుఁ ♦ జేఁ బూన వలయు. 320

కన్యగా నుండిన ♦ కాలంబు నందె
వన్య నివాసంబు ♦ ప్రాప్తించు ననుచు 321

సాధు వృత్తిని నున్న ♦ సచ్ఛీల యొకతె
బోధించె విన తల్లి ♦ పూర్వమే సుమ్మ. 322

తే. కొన్ని జన్మల నుండియుఁ ♦ గూడి యున్న
సంచిత విధంబు దాంపత్య ♦ సరణి గాదె
నేఁటి సంసర్గమే కాదు ♦ నీవు నేను
దాశరథి జన్మ జన్మల ♦ దంపతులము. 323

తే. నీకు నాకును నొక్కఁ డే ♦ నియతి సుమ్ము
ధర్మ మొక్కటి దీర్ఘంగ ♦ ధాత్రి యందు
జన్మ మెత్తితి మా ధర్మ ♦ సరణి మనము
విడి వడఁగ నిర్వహింపంగ ♦ వీలు పడదు. 324

తే. నేను పతితోడ ననురాగ ♦ మూని మెలఁగుఁ
దానను బతివ్రతను, వీడి ♦ కాన కరుగఁ
జెల్లునే ? సుఖ దుఃఖములను ♦ జెరి సగమ్ము
ననుభవింపఁగ వలయుఁగా ♦ మనము రామ. 325

తే. సహజ ధర్మము వీడుచు ♦ సతినిఁ బాసి
అడవి కీ వేగ భువి వీడ ♦ నగును నాకు
విషమొ జలములో అనలమో ♦ విధి యదేమొ
చావునకు మార్గముల్ గనఁ ♦ జాలఁ గలవు. 326

తే. అనుచు దుఃఖాక్రు పూర్ణయై ♦ యవని జాత
ఎంతొ మొరవెట్టు కొనుచుండఁ ♦ గాంతుఁ డామె
నూరడింపంగఁ జేయఁగా ♦ నుద్యమించు
విజన సీమకుఁ దానొండె ♦ వెడల నెంచు. 327

ఉ. ఆ యమ భక్తురాలు సతి ♦ ఆత్మపతిన్ విడనాడ నెంచ, దా
ప్యాయముఁగా వసిష్ఠులి, ని ♦ వాసమొనర్పఁగ నిశ్చితాత్మయై
ధీయుత చెప్పె, శాస్త్రవిధి ♦ తెల్ల మొనర్చియు, జన్మ ధర్మమున్,
గాయముఁ గూడ వీడనగు ♦ కర్మగతిన్ వివరించి యంతటన్. 328

తే. కుపిత యై నిష్ఠురంబులఁ ♦ గూడఁ బలికె
వినమి రాముండు గొనిపోవ ♦ విపినమునకు
విసివి వేసారి భక్తులు ♦ వేయినోళ్ల
దిట్టుటయుఁ గూడ సహజమే ♦ గుట్టు విడిచి. 329

తే. ![1]"వినవొ ? రామాయణంబుల ♦ వీర రామ
పూర్వ రామాయణంబుల ♦ పోకడఁ గన
సీత విడనాడి రాముండు ♦ చెలఁగె నొక్కొ
స్వీయ ధర్మంబు నెరవేర్ప ♦ సీత వలదె". 330

(1 ఆధ్యాత్మ రామాయణమునుండి)

సీత దెప్పుట

ఆ. సకల విదుఁడ రామ ♦ *శైలూషుని విధాన;
యౌవనవతి భార్య ♦ నబల సతిని
ఎవని కప్పగించి ♦ యేగె దీ వడవికి
వెంటఁ గొనుము సీత♦ వెంట నంటు. 181

తే. ప్రకృతి మాయను దాఁజెడి ♦ వాఁడు గలఁడొ
పూర్వ సంస్మృతిఁ బుట్టు ♦ టపూర్వమె సుమ
నీకుఁగా జెప్పుచుంటిని, ♦ నీదు ఘనత
వన్నెయుఁ దొలఁగు సీతను ♦ వదలితేని. 182

ఉ. సీతను వీడుచున్ వనికిఁ ♦ జేరిన; సత్యపరాక్రముం డొకో
శ్రీ పూత చరిత్రుఁ డొక్కొ, రఘు ♦ పుంగవుఁ డంచును లోక మెంచి నీ
ఖ్యాతికి మచ్చఁబెట్టు ననుఁ ♦ గాంచిన నా జనకుండు వీరుఁడే
సీతను వీడెనా యితఁ డి ♦ సీ! పురుషాకృతి వాఁడె పో యనున్. 183

చ. లలిత వినీల సుందర వి ♦ లాస తనూ విభవంబు పేర్మి నా
లలన నొసంగితిన్ ద్రిపుర ♦ లాలిత సుందరి మోహనాకృతిన్
వలపులఁ జూపి పొందెఁ దన ♦ భార్యగఁ బూరుష వేషమూని యీ
యిలఁ గల దెంతొ మోసమని♦ యెంచఁడొ నా జనకుండు రాఘవా!

చ. జనకుఁడు కర్మయోగి జన ♦ స త్తముఁ డెప్పుడుఁ బత్ని వీడఁ డా
జనకుఁడు నల్లు వాని, సహ ♦ చారిణినిన్ విడనాడు వాని నిన్
గని, మది నెంత కుందు నొకొ ♦ శ్మా తనయన్ విడి వన్య భూమికిన్
జన, మగవాని వేషమునఁ ♦ జూన లఖించె, నటంచు, రాఘవా! 185

(* వాల్మీకము) శ్లో. 8; స. 30– స్వయంతు భార్యాం కామారిం చిర మధ్యుషితాం సతీమ్ । శైలూష ఇవ మాం రామ పరేభ్యో దాతు మిచ్ఛసి,

శ్లో. 9; స.–30– కిం త్వా మన్యత వై దేహః పితా మే మిథిలాధిపః
రామ జామాతరం ప్రాప్య స్త్రియం పురుష విగ్రహమ్.

ఈ శ్లోకమునకు వివిధార్థములు గలవు. ఈ అర్థముల వివరణమే 181 నుంచి 343 వఱకు గల పద్యములు.

చ. అతులిత నైష్ఠికుండు మిథి ♦ లాధిపుఁడున్ ప్రజ కెంతమందికో
సతతము రక్షణం బొసఁగు ♦ సాధు వతంసుఁడు నాదు తండ్రి, ఒ
క్కఁ తె సతి నేలలేక విడి, ♦ కానకు నల్లుఁడు పోవ, నాతనిన్
వెతఁ దలపోయఁడే పురుష ♦ వేషమునం గల, స్త్రీగ రాఘవా! 336

ఉ. జనకుఁడు పాలితావళికి ♦ సార్థక నాముఁడు నాదు తండ్రి, నన్
బెనిచిన వాఁడు; భర్త నను ♦ వీడి వనీ గతుఁ డాయె నంచు; నిన్
గనిన గురుండె పుత్రకునిఁ ♦ గానన సీమకుఁ బంపఁ గారకుం
డనుచు వినంగ, నెంతగ వ్యా ♦ దంతర మందుఁ దపించు రాఘవా!

ఉ. రామ "అయోనిజన్ సుగుణ ♦ రాజిత నుంచితి రాము పాణిలో
రాముఁడు, నామమాత్ర మగు ♦ రాముఁడు, కోసల పుత్రి సూనుఁడున్
గామము నర్థ ధర్మములఁ ♦ గైకొని 'నాతి చరామి' యంచు, నే
డామెను వీడి పోయె; వని" ♦ కంచను, నా జనకుండు రాఘవా!

ఆ. కన్నతల్లి గాని ♦ కైకమ్మ కతమున
నింత ముప్పు దాప ♦ రించు ననుచు
జనకుఁ డెఱుఁగఁ డాయె ♦ జనకజ నీ కిడ
ధర్మ వీరుఁడ వని, ♦ తలఁచె నతఁడు. 339

ఆ. ఆడు దొకతె సుంద ♦ రాకృతిఁ జూపించి
పురుష వేషమూనిఁ ♦ బొందె సీత
జనక చక్రవర్తి ♦ జామాత, యొక, రామ
అనరె ప్రజలు రామ ♦ అబల వీడ. 340

తే. రామ! జామాత పురుష వి ♦ గ్రహము రామ
ప్రాప్తమాయె నంచు జనక ♦ పార్థివుండు
ఆత్మఁ దలపోయు న స్వీడి ♦ యరుగ నిన్ను
స్త్రీగ నెఱిఁగిన నన్ను నీ ♦ చేతి కిడునె? 341

ఆ. నేతి బీరకాయ ♦ నీ నామ మనరొక్కొ
రామ! వీడి చనెను ♦ రామ నంచు
నన్ను వీడుదే? య ♦ న్యా పరాయణ
వంశ యశము వెల్లఁ ♦ బా డొనర్చి. 342

తే. వాసుదేవుండె పురుషుండు ♦ వాస్తవముగ
వాసుదేవాన్య మెల్లను ♦ ప్రకృతి కన్య
యనుచుఁ దత్త్వంబు నెఱిఁగిన ♦ జనక విభుఁడు
నిన్నుఁ గని మోహమున నాదు ♦ తెన్ను మఱచె. 343

తే. తల్లిఁ దలపెట్టఁ దండ్రినిఁ ♦ దలఁపఁ బోను
ఇంటి మాటనె యెత్త నే ♦ నినకులేశ
ఫలమొ మూలమొ పుష్పమో ♦ ప్రతుకఁ దినుచు
మనెద నీ పాదముల చెంత ♦ మానవతిని. 344

తే. ఇంత విశ్లేష కాలంబు ♦ నెటుగ నుందు!
పదియు రెండును రెండేండ్లుఁ ♦ బాయఁ గలనె!
ఒక్క ఋణమైన నినుఁ బాసి ♦ యుండఁ గలనె!
కృప వహింపుము రాఘవ! ♦ కృప వహింపు. 345

తే. లోక బాంధవుఁడో యన ♦ కీర్తిఁ గనుము
రామచంద్రుండుఁ గోలోయె ♦ రశ్మి నంచు
జనులు పల్కఁగ విన నొల్ల ♦ జానకీశ!
దీప్తి రహితుండ వౌదువే ♦ దీన వరద! 346

తే. నేను కుల పాంసనను గాను ♦ నిశ్చితాత్మ
ధర్మ నిర్వహణార్థంబు ♦ ధర జనించి
యుండిన పతివ్రత నెఱుఁగు ♦ మోయి రామ!
అనుచు నిజ భక్తి రాముండు ♦ వినఁగఁ బలికి. 347

ఉ. లోకులు నిన్ దలంచి యిటు ♦ లోటులఁ బల్కుచు మాటలాడఁగా
నాకు వినంగ శక్యమొకొ ♦ నాథుని కీర్తి గణించు దాన, నన్
జేకొని పోవుమీ వనికిఁ ♦ జేడ్వడకుండ యశంబు ధర్మమున్
సాఁకులు చెప్పుదేని యికఁ ♦ జచ్చెద నీ మునుముందె రాఘవా!

తే. *పురుష †విగ్రహా! అచ్యుత! ♦ పరమ పురుష
రామ! జామాతగాఁ గొని ♦ రహిఁ జెలంగె
మిథ్య యని యైహికం బెంచి ♦ మిథిల విభుఁడు
నీవ నన్వేతఁ బెట్టుదే ♦ నిరుపమాన. 349

---

*పురుష = శక్తులను; †విగ్రహ = గ్రహించువాఁడ.

క. అని రాముని శ్రీ పాదము
లను బడి కన్నీటను, గడిగి ♦ లలిత పదంబుల్
వెనగొను భక్తిని హృదయే
శునిఁ గట్టిగఁ గౌఁగిలించి ♦ శోకించు వ్యథన్. 350

తే. *మున్ను సావిత్రి వెనిమిటి ♦ తెమ్మఁ బట్టి
30/8 చనిన చందాన నీ వెంట ♦ మనెడి దాన
నీదు వశవర్తినిని గాదె ♦ సీరజాక్ష
మంగళమగుఁ దాన శ్రీరామ ♦ మంగళమగు. 351

సీత ప్రపత్తి

తే. "అన్యథా శరణం నాస్తి" ♦ యనెను సీత
జన్మ ధర్మార్థ మెఱిఁగిన ♦ జనక పుత్రి
భక్త వత్సలుఁ డా రామ ♦ భద్రుఁ డంత
కరుణ వెదజల్లి కాంచె నా ♦ కాంత సతిని. 352

తే. స్నేహ మనన ప్రణయ రాగ ♦ చిత్త గతిని
కాంత విశ్లేష విరహ దుఃఖంబుఁ బొంది
యంత అనురాగ పూర్ణయై ♦ అవనిజాత
మధురభావ మహాభావ ♦ మగ్న యగుచు. 353

తే. హృదిని హృది నుంచి కౌఁగిలి ♦ నదిమి పట్టి
కాంతు, దృష్టిని లీనమౌ ♦ గతిని నిలిపె
శుద్ధ కంజాత నేత్ర వి ♦ శుద్ధ దృష్టిఁ
గనుల కాటుకఁ గన్నీరు ♦ కడిగి వైవ. 354

తే. పరమ దుఃఖితయై సీత ♦ పట్టు వదలి
చేష్టలను దక్కి పతి పాద ♦ సీమఁ బడెను
పొంగి దిగ ప్రమింగు దుఃఖంబు ♦ పొరలి రాగ,
సీతఁ గరములఁ గౌఁగిటం ♦ జేర్చు విభుఁడు. 355

---

*వాల్మీకము-ళ్లో. ద్యుమత్సేన సుతం వీర ! సత్యవంత మనువ్రతామ్ |
సావిత్రీ మివ మాం విద్ధి త్వ మాత్మ వశవర్తినీమ్ ॥

రాముఁడు సీతయెడఁ గృపాళుఁ డగుట

తే. సతిని మాధుర్య భావ సం ∘ స క్త నంత
మహిత రాముండు మన్మథ ∘ మన్మథుండు
ముదిత మాధుర్య భావ సం ∘ పూర్ణ మూ ర్తి
కొఁగిలించుచుఁ బ్రేమంబుఁ ∘ గనుల నించె. 356

తే. నే, ననన్య పరాయణ ∘ నిన్ను వీడ
నని ప్రపత్తిఁ దన్మయతమై ∘ ఆత్మ విభుని
కాత్మ నిడి కొఁగిలించిన ∘ యంత సీత
ప్రేమ రూపంబుఁ దాల్చిన ∘ విధము దోఁచె. 357

తే. పరమ భ క్తినిఁ బ్రార్థించె ∘ భ క్త సీత
సఖ్య భ క్తినిఁ బ్రకటించె ∘ సకియ సీత
మధుర భ క్తిని వెదజల్లె ∘ మగువ సీత
అతుల విశ్లేష దుఃఖంబు ∘ నందె సీత. 358

తే. ధర్మ కర్మాగ్ధములఁ బల్కె ∘ ధాత్రి తనయ
జన్మ గతిఁ దెచ్చె స్ఫురణకు ∘ జనక పుత్రి
నిత్య సంసర్గ విధిఁ దెల్పె ∘ నిర్మలాత్మ
సంతతానందుఁ డంత ప్ర ∘ సన్నుఁ డాయె. 359

భ క్త వరదుఁడు భ క్తురాలి ననుగ్రహించుట

తే. భ క్త వరదుండు వరదుండు ∘ భార్య కపుడె
హృదయ సీమయె నీయది ∘ ఎలమి నందె
రాజిలుచు నుండు దానవే, ∘ రామ నీవు
నిన్ను విడనాడు పెట్టనె ∘ విమల వృ త్తి. 360

ఆ. నీ మనంబు నెఱుఁగ ∘ నే నింత యంటిని
వేఱు గాదు సీత ∘ వీడు భయము
ఎట్టి కష్టమేని ∘ ఏ నిన్ను బాయను
యభము వీడి యుండ ∘ నట్టు లబల. 361

తే. ఈవు సహాధర్మ చారిణి ♦ వెటుగ విడిచి
వనికిఁ జనువాఁడ రమ్మింక ♦ వనికి వెంట
నీదు నిశ్చితాభిమతము ♦ నే నెటింగి
యియ్య కొంటిని వనికి ♦ నిందువచన. 362

తే. నన్నుఁ గవఁ గూడి విపినంబు ♦ నందు మెలఁగ
అస్మ దర్థమ్ము నిన్ను నా ♦ యబ్జ భవుఁడు
సృష్టిఁ జేసెను విడఁజాల ♦ సీత, యిపుడె
వెంటఁ గొని యేగువాఁడ నిన్ ♦ విపినమునకు. 363

తే. స్వర్గమున నేని నీదు సం ♦ సర్గము విడి
మనఁగఁ జాలను జానకీ ♦ మనఁగఁ జాల
వనికిఁ గొంపోదు జానకీ ♦ వనికి రమ్ము
దీర్ప సహాధర్మమున్ ధర్మ ♦ దీప్తి వీవు. 364

ఆ. తండ్రి యాన మీఱఁ ♦ దలపెట్ట నెప్పుడు
గురుని కంటె దైవ ♦ మరయ లేఁడు
దాన వనికిఁ జనుట ♦ తథ్యంబు వెడలంగ
జాగు సేయ నేల ♦ జనక పుత్రి! 365

తే. సుప్రసన్నుండు రాముండు ♦ చూడఁగలఁడె
భక్త, దుఃఖించి, విలపించు ♦ ప్రాణసఖిని
నీవు శోకింప స్వర్గమ్ము ♦ నే వరింప
ననుచుఁ బలుకాడి యేలె సీ ♦ తమ్మ నంత. 366

తే. పూర్వ సంధ్య రాముఁడు మర ♦ పూనలేదు
వనములోఁ గల్గు భాములు ♦ ప్రకటితముగ
జనకజకుఁ జెప్పి తో ♦ డ్కొని పోఁ దలంచె
పూర్వ సంస్మృతిఁ బుట్టించి ♦ పురుష వరుఁడు. 367

తే. జానకీ రాము లిర్వురు ♦ జన్మగతుల
మఱవకుండియు మఱచిన ♦ మనుజుల వలె
నొండొరులకుఁ జెప్పిన మాడ్కి ♦ నొప్పి రపుడె
కలసి మెలసియె వని కేగఁ ♦ దలఁచినారు. 368

కవిరాజవిరాజితము :-

జనకజ వేగమె సల్పగ నౌ గద ♦ శాస్త్రవిధిన్ దగు దానములన్
గనకము భూసురకాంతల కీదగు ♦ కాదనకే మరి లేదనకన్
పనివడి భిక్షుక పంక్తులఁ దేల్పుము ♦ పావనమౌ గద జన్మ మిఁకన్
పను లొనరించెడి వారికి నింటను ♦ వాడెడి వస్తువు లీయఁ దగున్.

జానకి పశ్చాత్తాపము - క్షమాపణము

ద్వి. అని పల్కు ప్రాడేశు ♦ కనులెత్తి చూచి
తనలోన నిగ్గుఁ దా ♦ గనుచుండి యంత 370

పలుకాడె సీతమ్మ ♦ భర్తతో నిటుగ
లలిత స్వరూప! ♦ రాఘవా వినుము. 371

క. నిష్ఠురమ. ల నంటిని మది
కష్టముఁ గలిగించినానో? ♦ గ్రక్కున, ధర్మా
విష్ట మనంబున బుట్టుక
భ్రష్ఠము గాకుండు కొఱకు ♦ రాఘవ రామా. 372

ఆ. జన్మ కర్మగతిని ♦ సాఫల్య మొందింప
నీదువెంట వనికి ♦ నాదు రాక
తప్పదంచు దాని ♦ దశరథపుత్రకా
మఱచితేమొ యంచు ♦ మాట లంటి. 373

తే. నీవు రాఘవ! సత్ప్రేమ ♦ నిలయ మంచు
ధర్మరూపుండ వీవని ♦ ధాత్రియందు
మఱచి ప్రాకృతభావాన ♦ మాటలంటి
నైన ఱుమియించినావు నీ ♦ యంత నీవె. 374

తే. రామ ఱుమియించి సర్వాప ♦ రాధను ననుఁ
నిటుగ నవ్యాజ కృపఁ జూపి ♦ పిలినావు
యీప్సితార్థంబు ఘటియించె ♦ నింక ధన్య
రాలను సతము నీ సేవ ♦ లభ్య మగును. 375

ద్వి. నీ మాటమై యిప్పై ♦ నే నాచరింతు
రామ, దానాది ధ ♦ ర్మార్థ విధుల 376

జానకి వితరణము

మేఘవిస్ఫూర్జితవృత్తము :-

ధరానాథుం డా రాఘవుఁడు పలుకన్ ♦ ధాత్రిజారామ యెంతో
పరాకాష్ఠన్ దానప్రతతి సలిపెన్ ♦ భర్త సంప్రీతిఁ బొందన్
వరానే కామూల్యాభరణచయముల్ ♦ బ్రాహ్మణుల్ తృప్తిఁ బెందన్
గరంబా సాకేతంబునఁ గల జనుల్ ♦ గాంచి మెచ్చంగ నిచ్చెన్. 877

రామ లక్ష్మణులు

సుంగధివృత్తము :-

సీత వాదు సేయ భర్త ♦ చెప్పియున్న మాటలన్
పూతుఁ డైన లక్ష్మణుండు ♦ పొంత నుండి వింటచేఁ
జేత మెల్లఁ బొక్కి భ్రాతఁ ♦ జేరి మ్రొక్కి కోరెడిన్
ప్రీతి తోడఁ దానుగూడ ♦ వెంటరా ననుజ్ఞ నిచ్చె. 878

ద్వి. మునుముందుఁ జనువాఁడఁ ♦ బూనుచున్ విల్లు
$\frac{3}{4}$ వనమందు భయమేమి ♦ ప్రాప్తింప కుండ 879

$\frac{3}{4}$ సహచారినై యుందు ♦ సర్వకాలంబు
మహనీయ నీసేవ ♦ మనుచుండి సతము. 880

$\frac{3}{5}$ అమరత్వమే యైన ♦ నైశ్వర్యమైన
భ్రమియింపఁ బోను, నే ♦ రామానుజుండ. 881

నీ వెట నుండిన ♦ నే నట నుందు
నీవహో సర్వంబు ♦ నీ వెంట నుందు. 882

నీ వెంట నుండ ము ♦ న్నీ విడి యాన
నీ విట్లు వలదందు ♦ వేలకో యిపుడు. 883

అను లక్ష్మణుం గాంచి ♦ యనురాగ మొప్ప
వినుమంచు రాముండు ♦ ననుజుని కనును 884

చ. ప్రియుఁడవుఁ బ్రాణతుల్యుఁడవు ♦ వీరుఁడ! సత్పధవర్తనుండ ధ
ర్మయుతుఁడ! నీవు స్నిగ్ధుఁడవు ♦ భ్రాతవు వశ్యుఁడవున్ సఖుండవున్
బాయఁగలాడ నొక్కొ నిను; ♦ వచ్చితివా వని నాకె సౌఖ్యమౌ
ధీయుత యోజనన్ సలుపు ♦ దే గురుఁ డెప్పుడు కామబద్ధుఁడే. 885

ద్వి. సవతియొ కై కమ్మ ♦ చాటున బ్రతుక
భవదీయ మాతయు ♦ భయ మొందుచుండు. 386

కౌసల్య నాతల్లి ♦ కంపించు చుండె
వేసారి సవతితో ♦ విలపించు చుండె. 387

భరతుండు రాజ్యాధి ♦ పత్యంబుఁ బూన
బెరుగు బాధ లటంచు ♦ భీతిల్లు వారి 388

రక్షింప నుండుమీ ♦ దీక్ష నయోధ్య
దక్షుండ నీవౌదు ♦ తల్లుల కింట. 389

మన తండ్రి సేవించి ♦ మనఁగనొ నిచట
వనికి రాఁ బనియేమి ♦ జనకుని పీడి. 390

తల్లుల సేవించు ♦ ధర్మంబు గలుగు
నుల్లంబు సతము రం ♦ జిల్లుగా నీకు. 391

నామాట విని భక్తి ♦ నాయెడఁ జూపు
వే మాట లేల సం ♦ ప్రీతిమై మనుము. 392

లక్ష్మణుని వేఁడికోలు

తే. దివ్య తేజుండ నీవు నీ ♦ తేజమునకె
భయము నొందుచు, మాతల ♦ భద్ర గతిని
భరతుఁ డెప్పుడుఁ బూజించు ♦ భయము వలదు
అరయ కౌసల్య కెట్టి భ ♦ యంబు లేదు. 393

తే. వేయి గ్రామాదు లున్నవి ♦ వేనవేల
ప్రజల నను బోలు వారల ♦ పట్టు కొమ్మ
ఆమె నా తల్లినిం గూడ ♦ నాదుకొనును
వారి రక్షింపఁ బరుఁలేల ♦ వనజ నేత్ర. 394

తే. న న్ననుచరునిఁగాఁ గొమ్ము ♦ నిన్నుఁ గొల్చి
$\frac{31}{32}$ నే కృతార్థుండ నౌదు, వ ♦ నీ నివాస
మం దుపకరించెద సుమ రా ♦ ణుయ్య వినుము
గొనము నను గూడ నీతోడ ♦ వనికి నేఁడె. 395

ఆ. తవ్వుగోల గంపఁ ♦ దగఁ దాల్చి నీముందు
$\frac{31}{33}$ చనెడి వాఁడఁ ద్రోవఁ ♦ జక్కఁ జేయ
$\frac{31}{34}$ తెచ్చి యిచ్చువాఁడఁ ♦ దిన మూల ఫలములఁ
దాపసులకుఁ దిండి ♦ తగిన రీతి. 396

తే. కొండ నెత్తమ్ములన్ సీతఁ ♦ గూడ నీవు
$\frac{31}{35}$ సర్వ కార్యంబుల సమ స్త ♦ సమయములను
నియతమై నేనె చేతు పు ♦ నీత రామ
చేసి నీ సేవ సంతృప్తిఁ ♦ జెలఁగు వాఁడ. 397

ఆ. సఖ్య దాస్య భావ ♦ సంకలితాత్మతో
నన్న వేఁడెఁ దోడ ♦ నరుగ వనికి
శాంత భావమూర్తి; ♦ శరణాగతుల ప్రాపు
సమ్మతించెఁ దోడు ♦ చనఁగ వెంట. 398

ఉ. నీవిఁక బోయి నీ హితుల ♦ నెమ్మినిఁ గూడుము దాన ధర్మముల్
వావిరిగా నొనర్చి గురు ♦ వర్యుని చెంత సురక్షితంబులౌ
నా వివిధాయుధంబులఁ గొ ♦ నందగు, మున్ జనకాధ్వరంబునం
దా వరుణుండు తండ్రి కిడె ♦ నవ్వి వసిష్ఠుని చెంత నుంచితిన్. 399

ద్వి. అని రాఘవుం డను ♦ నంత లక్ష్మణుఁడు
గని మోదముం జనె ♦ గావింప విధుల 400

రాముని యాన స ♦ రాసరి సల్పి
సౌమిత్రి యాతని ♦ సన్నిధి నిలిచె. 401

ఉ. పూజ లొనర్చినారు రఘు ♦ పుంగవుఁడున్, సతి, లక్ష్మణుండు న
వ్యాజ కృపామతిన్ ధనము ♦ స్వర్ణము గోవులు వాహనంబులున్
వాజులు దాన మిచ్చిరి శు ♦ భంబని బ్రాహ్మణకోటి కెల్ల ఆ
రోజున వీద సాదలు సి ♦ రుల్ గని దృప్తినిఁ గాంచి రెల్లరున్. 402

చ. గురు సుతుఁడౌ సుయజ్ఞకుఁ ♦ గూరిమి నిచ్చిరి రామ దంపతుల్
వర మణులున్ సవాహ గజ ♦ వారము రత్న మయంపు పాన్పులున్
స్థిరమగు భూమి దానములఁ ♦ జేసిరి వస్త్రములున్ విభూషలున్
గర మనురక్తి సేవక ని ♦ కాయముఁ బొందెను నోడు వేడుకన్.

తే. ద్విజుఁడు బీద బాధఁ డ ర్థించు నంత
కట్టి విసిరిన మేఱకుఁ గలుగు నేల
నుండు గో, గణంబుల నిచ్చె మెండు గాగ
బ్రాహ్మణుఁడు భార్యయుఁ దృప్తి వరలు నట్లు. 404

తే. దాత యన రాఘవుఁడె దాత దాత సుమ్ము
బీదవారల పాలిటి పెన్నిధి యన
రాముఁ డా నాఁడు దాన వి రాజితుండు
సలిపె గోదాన భూదాన సంచయమ్ము. 405

తే. గౌరవమె గోవులో డబ్బొ కాంచనంబొ
పౌరులును జానపదులును బడసినారు
ద్విజుఁడు హితుఁడు భృత్యుండు, న ర్థియును లేరు
లేరు దానముల్ పొందని వారు నాఁడు. 406

తే. పూర్వ యుగ మందు శిబి నృప పుంగవుండు
తగునుఁ బోల్చఁగ రాఘవు దాన మందు
నని యయోధ్యను గొనియాడి రర్థు లెల్లఁ
గరముఁ జాచంగ మిగులఁ డొ కండుఁ గూడ. 407

ఆ. సకల ధర్మవిదుఁడు శాస్త్ర విహితంబుగా
నిర్వహించినాడు సర్వవిధుల
*తాత యాత్మఁ బొంది తరలంగ వని కంత
వెడలినాడు తండ్రి వీటి కపుడు. 408

సి. మదగజా రూఢుఁడౌ మార్తాండ తేజుఁడా
పాదచారిగఁ బోవుఁ బాట లందు
ప్రథిత ఛత్రాన్విత పట్టాభి రాముఁడా
భటవర్గ రహితుఁడై బరఁగుచుండె
సర్వారి జయవీర సామ్రాజ్య దక్షుఁడా
రాజ్యంబు విడనాడు రాజు నాజ్ఞ
సకల జగత్పిత సజ్జనావనమూర్తి
కాన కేగెడు నేఁడు కర్మ వశత

* తాత = తండ్రి.

తే. స్త్రీ వశుండగు జనకుఁడు ♦ చెప్పు మాటఁ
దలను దాల్చుచు వని కేగు ♦ ధర్మమూ ర్తి
అఖిల లోకైక సత్య ప ♦ రాక్రముండు
ధర్మ వీరుండు వని కేగుఁ ♦ దాత నుడిని. 409

ప్రజల ఆక్రందనము

తే. రాము పట్టాభిషేక వి ♦ రాజ మానుఁ
గాంచ నుండిన జనములు ♦ కనుల నీరు
నింపుచుఁ గనిరి రథ్యల ♦ నిలిచి యుండి
నడచి చనుచున్న లోకాధి ♦ నాథు రాము. 410

ఉ. జిందర వందరై ప్రజలు ♦ చేరిరి, చేరిరి గుంపు గుంపులై
కొందఱు సౌధ రాజములఁ ♦ గొందఱు చెట్లను గోపురంబులన్
గొందఱు రాజ వీథులనుఁ ♦ గొందల మందుచు బాదచారినిన్
సుందరమూ ర్తి రాఘవునిఁ ♦ జూడఁగఁ గన్నుల నీరుఁ గార్చుచున్.

ఉ. ప్రాకట *షడ్గుణాన్వితుని ♦ రాముని వీరునిఁ బూరుషో త్తమున్
గైక కతాన వీడు నహా; ♦ ఱ్ఱాపతి యెంతటి దుష్టచిత్తుఁడో
లోకము బ్రువ్వ దిట్టునని ♦ లోఁ దలపోయఁడొ సుంత యేనియం
చాకుల పాటునం బ్రజలు ♦ నా ర్తిని నొండొరుతోడఁ బల్కిడిన్. 412

తే. జలము లింకిన చెరువున ♦ జల చరములు
వేసవిని పీడ నొందెడి ♦ విధము గాగ
సర్వ సద్గుణ సంపన్న ♦ సకలవిదుఁడు
రాఘవుఁడు పీడ నొందుట ♦ ప్రజయుఁ గందు. 413

తే. పుష్ప ఫల పత్ర శోభిత ♦ భూజములను
మూలవిచ్ఛేద మొనరింపఁ ♦ గూలు రీతి
సర్వ జగతి జగత్పతి ♦ సకలవిదుఁడు
రాము నెడఁబాయఁ జాలక ♦ ప్రజయుఁ గుందు. 414

---

*షడ్గుణములు :— 1. అహింస 2. దయ 3. విద్య 4. సత్యభావము (శీలము) 5. దమము (ఇంద్రియ నిగ్రహము) 6. శమము (కోపము లేకుండుట)

తే. పుష్ప ఫల పత్ర శాఖలే ♦ పడమి జనులు
మూలమగు రాఘవుండె యా ♦ భూజమునకు
మానవుల కెల్ల మూలమౌ ♦ మా విభుండు
భూములకు జిక్కెనంచని ♦ ప్రజయుఁ గుందు. 415

తే. సిరిని సర్వంబు నర్థులఁ ♦ జేతఁ బెట్టి
సర్వ ధర్మ సారంబు, ర ♦ సజ్ఞమూ ర్తి
రామచంద్రుండు, వీడునే ♦ రాజు వీనిఁ
దయ్యమేదియొ సోఁకెనో ♦ దశరథునకు. 416

తే. ఆ యతివ "అసూర్యం పశ్య" ♦ అడుగు లిడుచు
రాచబాటల వెడలెడి ♦ రాము వెంటఁ
గర్మగతి యెంత గట్టిదో ♦ కాంచలేము
కాని నేఁడవా *మా మాతఁ ♦ గాంచినాము. 417

చ. మన జనరాము వీడి మన ♦ మా మనజాఁము, కాని, తండ్రియా
నను జవదాటుమోయి రఘు ♦ నాయక యంచనఁ బాటిసేయఁ డా
అనుపమ రామచంద్రుఁ డక ♦ టా! యిక చేసెడి, దేమి? యీ యయో
ధ్యను విడనాడి రాఘవు ప ♦ దంబుల వెంబడి పోవనౌ గదా. 418

చ. జనము త్యజింపఁ బాడయి శ్మ ♦ శానముగా నగు నీ యయోధ్యలో
వనచరముల్ చొరంగ నగుఁ ♦ భూములు స్వైర విహారమూను దీ
నిని భరతుండు కైక సుతు ♦ నిన్ బరిపాలన సేయనిమ్మహో
మనకు వనీ నివాసము స ♦ మంచితమౌ మన రాము వెంబడిన్. 419

క. అనుచున్ బౌరులు నిశ్చల
మనమునఁ జనినారు రాము ♦ మార్గము వెంటన్
జన విభు సౌధముఁ జేరిరి
మనసుల దుఃఖించి వేరు ♦ మార్గము గనమిన్. 420

రాముఁడు దశరథుని యాజ్ఞఁ గోరుట

తే. రాజ సౌధంబుఁ డాసిన ♦ రామచంద్రుఁ
గాంచుచు సుమంత్రుఁ డంత శో ♦ కంబు నొంది

---

*మా మాత = మా తల్లిని = లక్ష్మీదేవియగు తల్లిని. (మా = లక్ష్మి)

యశ్రుధారల వర్షించు ◆ నతఁడు, తోడ
దశరథ నృపాలునకుఁ జెప్పెఁ ◆ దనయు రాక. 421

ఆ. గ్రహణ మందు నున్న ◆ రవిబింబ మాయన
నీరులేని చెరువు ◆ తీరువోలె
భస్మమందు నున్న ◆ పావకు చందాన
దశరథుండు కాంతిఁ ◆ దక్కియుండె. 422

తే. రాముఁడు సలక్ష్మణుండయి ◆ రామఁ గూడి
తన్నుఁ గన వచ్చెనంచును ◆ దశరథుఁడు
వినిన తోడ్తొన భార్యలఁ ◆ బిలువనంపె
వారు మున్నూరులకు మించి ◆ వచ్చినారు. 423

తే. హస్తముల మోడ్చి నమ్రుఁడై ◆ అడుగు లిడుచు
దన్నుఁ దరిఁజేరుచుండిన ◆ తనయుఁ జూచి
దశరథుం డంత నెదురేగి ◆ దారి యందు
మూర్ఛకుం జిక్కి దుఃఖ ప్ర ◆ పూర్ణుఁ డగుచు. 424

తే. జానకీ రామ లక్ష్మణుల్ ◆ చయ్యన జని
జేని నెత్తి సుఖాసనా ◆ సీనుఁ జేయఁ
గొంతవడిఁ, దెప్పరిలి నీరు ◆ గార్చు కనుల
రెప్పవేయకఁ గనసాగె ◆ జేఁడు సుతుల. 425

చ. జనక ! త్వదాజ్ఞమై యిపుడె సాంద్ర ◆ మహా వనవాస యాత్రకున్
జనుచుఁ ద్వదీయ పాదజల ◆ జంబుల సన్నిధి మ్రొక్క వచ్చితిన్
జనకజ ! లక్ష్మణుండు మన ◆ సారగ వెంబడి వచ్చువారు వా
రిని గొనిపో ననుజ్ఞ నిడ ◆ జేనిని వేడెడి వాఁడ రాజ్ఞీ. 426

దశరథుఁడు రామునకు సత్యముఁ జెప్పుట

ఉ. పోయదొ పుత్రకా వనికి ! ◆ మోసమునం బడినాను కైకచే,
నా యభిమాన సూనుఁడ వ ◆ నారత మీవెగ, వన్య భూమికిన్
ద్రోయఁ దలంపు లేదు, విధి ◆ ద్రోసుక వచ్చె వరాల పేరిటన్
నీయది రాజ్యమెల్లఁ గొను ◆ నేర్పున నన్నిక, నిగ్రహించుచున్. 427

ఉ. పోయదొ పుత్రకా! వనికిఁ ♦ బొయెదొ బాములఁ గుంద, సత్యమున్
బాయని కీర్తి నాకిడగఁ ♦ బాసెదొ రాజ్యము సర్వసౌఖ్యముల్
నీయది కాదె రాజ్యరమ ♦ నేనొక వ్యర్థుఁడ, నిగ్రహించి, నన్
ధీయుత! రాజ్యముం గొనుట ♦ తేఁకువ, ధర్మపరాక్రమాన్వితా. 428

ఉ. నీ మతిఁ ద్రిప్ప నేర్వ, యవ ♦ నీ స్థలి సత్య పరాక్రముండవౌ
రామ! సుధర్మ తత్పర! ప ♦ రమ్ము నిహంబుల కీర్తి మంతమౌ
నీమము వీడ కుండుట వ ♦ నిం జరియింపగఁ బోయి రమ్మహో
నా మమకార మూర్తి రఘు ♦ నందన నిత్య శుభ ప్రదమ్ముగాన్. 429

తే. సత్య మిది నమ్ము శ్రీరామ ♦ చంద్ర! కైక
ఎప్పుడొ అన్న వరముల ♦ నిప్పు డడిగి;
బాస చేయించి వంచనఁ ♦ జేసె నన్ను
సత్యమే నీకు వనవాస ♦ సరణి యయ్యె. 430

తే. కైక వంచన మది కేను ♦ కైవశుండ
నైతి, నీవును రాఘవా ♦ ఆమె హితమె
సఫల మొనరించుచుంటి వా ♦ శ్చర్య మదియె
వంశ గౌరవ నాశిని ♦ వనిత యీ మె. 431

తే. మంగళకరంబు క్షేమమౌ ♦ మార్గ మరసి
పోయి రాదగు నాయనా ♦ పోయి రమ్ము
కాని యీ రేయి నా యొద్దఁ ♦ గడుపు మిచటఁ
గాంతు కనులార నిశనైనఁ ♦ గలిసి యుండి. 432

తే. నేను నీ తల్లియుం గూడ ♦ నిన్నుఁ గలిసి
గడుప నెంచెద మీ నిశఁ ♦ గన్న తండ్రి
కామ్యములఁ దీర్చి కడతేరఁ ♦ గలము రామ
యనెడి వాత్సల్య భక్తిమై ♦ నవని విభుఁడు. 433

ఉ. నాయన నీ వొసంగు మృదు ♦ నవ్య పదార్థములన్ గ్రహించుచోఁ
బాయఁగఁ జాల నా మధుర ♦ భక్షణ సంస్మృతిఁ; గాననంబు నం
దీ యభిమాన మెట్లు లభి ♦ యించెడి రేపటి నుండి; తండ్రి! నేఁ
బోయెదఁ గామ్య మెంచు తలఁ ♦ పుల్ కడు వ్యర్థములే కదా యిఁకన్.

మ. ధన ధాన్యంబులు రాజ్య మంతయును దా, తా! యిమ్ము కైకమ్మ సూ
నునకున్, దావక సత్య వాక్య గతి సం, తోషించుఁ గైకమ్మ; నే
వనవాసంబున కేగు నిర్ణయమునే, పాటించెదన్; మాతకున్
మనవిం జేసిన రీతి, యీ మె హితమే, మన్నింతు సత్యార్థినై. 435

ఉ. కోరను రాజ్యమున్ సుఖముఁ, గోరను, మైథిలినైనఁ గోర, నేఁ
గోరను కామ్య మేదియునుఁ, గోరను స్వర్గము నేని, ప్రాణమున్
గోరను, నిన్ను సత్యమునె, గోరెద, నంచిదె బాసఁ జేసెదన్
మారదు నా ప్రతిజ్ఞ తుద, మైనను, నిల్వఁ దలంప, నిచ్చటన్. 436

తే. శాంతి గను మింక, దుఃఖంబు, సమసి పోవ,
నీదు సత్య వ్రతంబు, నే, నిల్పువాఁడ
ప్రకృతి సౌందర్య సీమలోఁ, బరఁగు వాఁడ
బరగి పదు నాలుగేండ్లును, మఱలు వాఁడ. 437

తే. అనెడి రాముని మాటల, నాలకించి
పుత్రకుని గౌరవించుచు, మూర్ఛ నొందెఁ
బరమ వాత్సల్య రతుఁడగు, దశరథుండు
ధర్మ సత్య రతుండగు, దశరథుండు. 438

తే. అంతి పురమునఁ గల కాంత, లంద ఱపుడు
గొల్లుమని యేడ్వ సాగిరి, గొంతు లెత్తి
అచటి పరివార జనములు, నార్తిఁ బడిరి
రోదన మయంబు ఱేని పే, రోలగంబు. 439

తే. వృద్ధుఁడు సుమంత్రుఁడుం గూడ, వెతకుఁ జిక్కి
మూర్ఛ వోయెను నెల్లరు, మూర్ఛఁ గనిరి
రోష భీషణ రోదన, భాషణములఁ
గైక మాత్రము ధీరయై, గ్రాలు చుండె. 440

తే. కొంత వడి సుమంత్రుండు మహో, కుపితుఁ డగుచుఁ
గఠిన వాక్కులఁ బల్కెను, గైకఁ గాంచి
ఆమెయును ఆమె తల్లియు, ననుచితముగ
భర్తృ మరణ కారణములౌ, భార్య లనుచు. 441

తే. భరతుఁ డేలెడి గాక యీ ♦ పట్టణంబు
రాముఁ డుండని పరిసర ♦ ప్రాంత భూమి
బ్రాహ్మణుం డొక్కఁ డేనియు ♦ వరలఁడు సుమ
నేనునుం గూడఁ బోయెదఁ ♦ గాన కిపుడె. 442

తే. పరుల మాటల నిటు సేయఁ ♦ బాడి యగునె
రామ పట్టాభిషేకంబు ♦ గ్రాలఁ జేసి
యశము గనుమమ్మ; యపయశ ♦ మంద కమ్మ!
రాణి; రారాజు భార్యవై ♦ గ్రాలు చుండి. 443

తే. జ్యేష్ఠ పుత్రుండు ధర్మ వి ♦ శిష్ట మూర్తి
కి॥ సర్వ జీవైక రక్షణ ♦ సకల విదుఁడు
రాఘవుఁడు రాజుగా ♦ నుంట ప్రజల హితము
కానియెడ యోగ్యు నెవ్వనిఁ ♦ గాన మిచట. 444

సుమంత్రుని మాటలు

ద్వి. అనెడి సుమంత్రుని ♦ హాకార వాక్కు
విని కైక మనసేమి ♦ వెతనొందదాయె. 445

తే. మంచి మాటల కైకమ్మ ♦ యెంచఁ బోదు
కఠిన వాక్కుల హృది క్షోభ ♦ కలుఁగ లేదు
వాడ లేదామె మొగమైన ♦ వర్ణ ముడిగి
అచటఁ గల యెల్ల జనతతి ♦ యామెఁ గాంచు. 446

ఉ. మానవ నాథుఁ డంతట సు ♦ మంత్రునిఁ గాంచి పదార్థ సంతతుల్
సైనిక బృందముల్ భటులు ♦ సర్వసుఖాస్పదమౌ గతిన్ వసిన్;
బూనికఁ జేసి పంపు రఘు ♦ పుంగవు వెంబడినంచుఁ బల్కగాఁ,
గాననసీమ కేగుట సు ♦ ఖంబునకా యనె కైక క్రుద్ధయై. 447

కైక క్రుద్ధ యగుట

ఆ. సగర చక్రవర్తి ♦ జాలి బొందెనొ మున్ను
జ్యేష్ఠపుత్రు వని వ ♦ సింపఁ బంపఁ
ద్రవ్యగోల మాత్ర ♦ తనయున కిడలేదె
ఫల సంఫద వని ♦ నేల సేన? 448

తే. సగరుఁ డెంచగ మీదు వం ♦ శంబు వాఁడె
ఆతఁ డెటుగ నసమంజు ♦ నడవి కంపె
నటుగ శ్రీరాముఁ బంపుమీ ♦ అడవి కిపుడె
సత్యసంధుండ నను కీర్తి ♦ సత్య మగుత. 449

ఆ. వరము లిచ్చినట్లు; ♦ భాసిల్ల నెంతువు
ఫలిత రహితమైన ♦ వరము లేల?
భరతుఁ డెట్లు శాంతిఁ ♦ బాలించు రాజ్యంబు
ధనము నేన రాఘు ♦ వుని కొసంగ. 450

ఆ. రాముఁ డూరకున్నె ♦ రాజ్యంబుఁ జేకొను
సైన్య బలముఁ బూని ♦ సంగరమున
అదియ నీ యభీష్ట ♦ మరయంగ దశరథ!
సత్యసంధుని కగు ♦ సరణి యిదియ! 451

చ. అడవి నయోధ్య నేయ జను ♦ లందఱఁ బంపఁ దలంచితొక్కొ యి
క్కడఁ బురి పాడొనర్చు వి ♦ కావికలై చనురీతి సైన్య మీ
విడఁ దలపోయనేల? రఘు ♦ వీరుఁడు సైన్య బలంబుతోఁ బురిన్
విడిచియు స్వేచ్ఛమై మరల ♦ వీడు జయింపగఁ గోరుచుంటివా? 452

ఆ. జన విహీనమైన ♦ సాకేత నగరంబు
భరతుఁ డేలఁబోడు ♦ పార్థివేంద్ర
వరము లిచ్చి వాని ♦ ఫలితంబు నశియింపఁ
జేయఁ దలఁపొ? యైనఁ ♦ జెప్పు మట్లు. 453

ద్వి. అను కైక మాట కా ♦ అవనీశుఁ డంత
విని దుఃఖభరితుఁడై ♦ వేసారి పలుకు. 454

మును కోర వీరీతి ♦ వని కేగు వానిఁ
బనిఁబూని దుష్టవై ♦ బాధింపనేల. 455

చనువాఁడ శ్రీరాము ♦ వెనువెంట నేనుఁ
గనుమింక మోదంబు ♦ కాంతరో యిటను. 456

భరతుండు నీవునుఁ ♦ బాలింపవచ్చు
ధర నేల నడ్డేమి ♦ దగులకుండంగ 457

తే. భరతుఁ డేలెడి గాక యీ ♦ పట్టణంబు
రాముఁ డుండని పరిసర ♦ ప్రాంత భూమి
బ్రాహ్మణుం డొక్కఁ డేనియు ♦ వరలఁడు సుమ
నేనునుం గూడఁ బోయెదఁ ♦ గాన కిపుడె. 442

తే. పరుల మాటల నిటు సేయఁ ♦ జాడి యగునె
రామ పట్టాభిషేకంబు ♦ గ్రాలఁ జేసి
యశము గనుమమ్మ; యపయశ ♦ మంద కమ్మ!
రాణి; రారాజు భార్యవై ♦ గ్రాలు చుండి. 443

తే. జ్యేష్ఠ పుత్రుండు ధర్మ వి ♦ శిష్ట మూర్తి
సర్వ జీవైక రక్షణ ♦ సకల విదుఁడు
రాఘవుఁడు రాజుగా ♦ నుంట ప్రజల హితము
కానియెడ యోగ్యు నెవ్వనిఁ ♦ గాన మిచట. 444

సుమంత్రుని మాటలు

ద్వి. అనెడి సుమంత్రుని ♦ హాకార వాక్కు
విని కైక మనసేమి ♦ వెతనొందదాయె. 445

తే. మంచి మాటల కైకమ్మ ♦ యెంచఁ బోదు
కఠిన వాక్కుల హృది ఖోభ ♦ కలుఁగ లేదు
వాడ లేదామె మొగమైన ♦ వర్ణ ముడిగి
అచటఁ గల యెల్ల జనతతి ♦ యామెఁ గాంచు. 446

ఉ. మానవ నాథుఁ డంతట సు ♦ మంత్రునిఁ గాంచి పదార్థ సంతతుల్
సైనిక బృందముల్ భటులు ♦ సర్వసుఖాస్పదమౌ గతిన్ వసిన్;
బూనికఁ జేసి పంపు రఘు ♦ పుంగవు వెంబడినంచుఁ బల్కగా,
గాననసీమ కేగుట సు ♦ ఖంబునకా యనె కైక క్రుద్ధయై. 447

కైక క్రుద్ధ యగుట

ఆ. సగర చక్రవర్తి ♦ జాలి బొందెనొ మున్ను
జ్యేష్ఠపుత్రు వని వ ♦ సింపఁ బంపఁ
ద్రవ్వుగోల మాత్ర ♦ తనయున కిడలేదె
ఫల సంఫద వని ♦ నేల సేన? 448

తే. నగరుఁ డెంచగ మీదు వం ♦ శంబు వాఁడె
ఆతఁ డెటుగ నసమంజు ♦ నడవి కంపె
నటుగ శ్రీరాముఁ బంపుమీ ♦ అడవి కిపుడె
సత్యసంధుండ నను కీర్తి ♦ సత్య మగుత. 449

ఆ. వరము లిచ్చినట్లు; ♦ భాసిల్ల నెంతువు
ఫలిత రహితమైన ♦ వరము లేల ?
భరతుఁ డెట్లు శాంతిఁ ♦ బాలించు రాజ్యంబు
ధనము సేన రాఘ ♦ వుని కొసంగ. 450

ఆ. రాముఁ డూరకున్నె ♦ రాజ్యంబుఁ జేకొను
సైన్య బలముఁ బూని ♦ సంగరమున
అదియ నీ యభీష్ట ♦ మరయంగ దశరథ !
సత్యసంధుని కగు ♦ సరణి యిదియ ! 451

చ. అడవి నయోధ్య సేయ జను ♦ లందఱఁ బంపఁ దలంచితొక్కొ యి
క్కడఁ బురి పాడొనర్చుచు వి ♦ కావికలై చనురీతి సైన్య మీ
విడఁ దలపోయనేల? రఘు ♦ వీరుఁడు సైన్య బలంబుతోఁ బురిన్
విడిచియు స్వేచ్ఛమై మరల ♦ వీడు జయింపగఁ గోరుచుంటివా ? 452

ఆ. జన విహీనమైన ♦ సాకేత నగరంబు
భరతుఁ డేలఁబోడు ♦ పార్థివేంద్ర
వరము లిచ్చి వాని ♦ ఫలితంబు నశియింపఁ
జేయఁ దలఁపొ? యైనఁ ♦ జెప్పు మట్లు. 453

ద్వి. అను కైక మాట కా ♦ అవనీశుఁ డంత
విని దుఃఖభరితుఁడై ♦ వేసారి పలుకు. 454

మును కోర వీరీతి ♦ వని కేగు వానిఁ
బనిఁబూని దుష్టవై ♦ బాధింపనేల. 455

చనువాఁడ శ్రీరాము ♦ వెనువెంట నేనుఁ
గనుమింక మోదంబు ♦ కాంతరో యిటను. 456

భరతుండు నీవునుఁ ♦ బాలింపవచ్చు
ధర నేల నడ్డేమి ♦ దగులకుండంగ 457

ద్వి. మాటలు దడబడ ♦ మౌనంబు చాల్చు
మేటియౌ రారాజు ♦ మేదినీ విభుఁడు. 458

అటనున్న సిద్ధార్థుఁ ♦ డను వృద్ధ మంత్రి
కటువైన మాటల ♦ కైకమ్మ పలుక 459

నెలుగెత్తి కోపించి ♦ పలుకాడఁ దొడఁగె
కులవంశ విఖ్యాతి ♦ కూలద్రోసెదవో ! 460

తే. రాము నెడ; కైక! క్రోధ కా ♦ రణ మదేమొ
అడవినిం గూడ సౌఖ్యంబుఁ ♦ బడయరాదో
రాజ్యమును బాసి వని కేగు ♦ రామునిఁ గనఁ
గనులు చల్లగ లేవో ! కై ♦ కమ్మ యింక ? 461

తే. పురుష పుంగవు మన రాముఁ ♦ బోల్చె దొక్కొ
బాల భూతుకు నసమంజ ♦ పాపి తోడ
రాముఁ డొనరించె నే తప్పు ♦ రాణి చెపుమ !
సత్య పరిపాలనార్థమై ♦ చనఁడొ వనికి. 462

ఉ. రాముఁడు లేని చో టడవి, ♦ రాఘవుఁ డుండెడి తా వయోధ్యయౌ,
ప్రేమయె చిందులాడు రఘు ♦ వీరుఁ డహో ! చరియించు చోట శ్రీ
రామునిఁ జూడ నోచెడి చ ♦ రాచర జీవచయంబు ధన్యమౌ,
మేమును రాము వెంటఁ జన ♦ మే యిట సజ్జను లుండ నెంతురే. 463

రాముఁడు భూషణ సైన్యాదుల నిరాకరించుట

క. తనకై విలపించెడి ఆ
జనకునిఁ గని రాఘవుండు ♦ చయ్యనఁ బలుకున్
వినఁగా కైకయు మాతలు
జనమును, సచివుల్; వెతఁ గొన ♦ సర్వ జనంబుల్. 464

ఉ. భోగము లన్నియున్ విడిచి ♦ పోయెడి నాకు, వనీ నివాసమున్
రాగ విహీనమై గడుప ♦ రామను దొడ్కొని పోవు నాకు, సం
యోగ మదేల యైహిక సు ♦ ఖోద్భవ వస్తు చయంబుతోడ ? నే
భోగ పరాయణత్వమునఁ ♦ బోయెద నొక్కొ వనీ నివాసిఁగా. 465

చ. భరతున కిమ్ము సర్వము, వి ♦ భాసుర రాజ్య రమా ప్రదీపుఁడై
ధర నీక నేలగాఁ దగిన ♦ తమ్మున కిమ్ము సమస్త భోగముల్
వరద! మదీయ వాంఛితముఁ ♦ బల్కెద, నిమ్మిక నారచీరలన్
ధరఁ బెకలించి మూలములఁ ♦ ద్రవ్వెడి గుద్దలిఁ బెటికన్ నృపా. 466

తే. కంద మూలంబులం దినఁ ♦ గాననమున
నివ్వియే జాలు వేరేల ♦ నీయ వలయు
సైన్య నివహంబు నాకేల ♦ వన్య భూమి
వివిధ వస్తువు లెల్ల న ♦ ప్రియమె నాకు. 467

తే. దుఃఖముఁ ద్యజింపుమీ తండ్రి ♦ దుఃఖ మేల
కర్మ వీరుండ! సత్య వా ♦ గ్ధరిత ధీర
సత్యమునుఁ బాలనం జేయు ♦ సమయ మందు
వెతకుఁ దావుండఁ దగునె? పృ ♦ థ్వీశ! తండ్రి! 468

ఉ. కొండలఁ గుట్టలన్ దరు ని ♦ కుంజ లతా సుమ సుందరాంగి, కో
ల్వుండ, విహంగ సంతతి మ ♦ హోద్ధతిఁ జారుమృతంబు సల్పు, ను
ద్దండ మృగ ప్రకాండము, స ♦ తంబుఁ జరింపఁగ నాట్య రీతి, నే
నుండఁ దలంతుఁ గానన మ ♦ హోజ్జ్వల సుందరిఁ బూజ సేయుచున్.

ద్వి. అని రాముఁ డను నంత ♦ నచ్చటి వారు
వినలేక పోయిరి ♦ వీరుని మాట. 470

హారామ హారామ ♦ యనుచు దుఃఖించు
హారామ హారామ ♦ యనుచు శోకించు 471

హారామ నామమే ♦ యచట వ్యాపించె
శ్రీరామ నాదమే ♦ యందెల్ల నిండె. 472

కైక శ్రీరామాదులకు నారచీర లిచ్చుట

తే. కాని నారచీరలఁ దెచ్చి ♦ కైక యంత
రామ లక్ష్మణ జానకీ ♦ రాముల కిడె
ఎంచ కేమియు వాని ధ ♦ రించినారు
సోదరులు మౌను లైనారు ♦ చూచు నంత. 473

తే. కట్ట దలపెట్టి యత్నించి ♦ కట్టలేక
నారచీరను సీతమ్మ ♦ తేరి చూచుఁ
బతిని, రాముండు తాఁ గట్టెఁ ♦ బత్ని కంత
నచటఁ గలవార లెల్లరు ♦ నా ర్తిఁ గుంద. 474

తే. కైక యిడ నారచీరను ♦ గట్టునంతఁ
దశరథ నరేశు కోడలు ♦ ధాత్రి జాత
జనకు పుత్రిక కోమలి ♦ సాధ్వి సీతఁ
జూచి సహియింపఁ ♦ జాలరు చూచువారు. 475

ఆ. అంతిపురము వార ♦ లాత్మాభి రాముని
రాముఁ గాంచి; వనికి ♦ రాదు సీత
వరములందు లేదు ♦ భార్యతో వని కేగ
విడుము సీత ననిరి ♦ వెతకుఁ జిక్కి. 476

*వసిష్ఠుని హితోపదేశము

తే. దశరథు గురుండు వృద్ధుండు ♦ తాపసియును
నగు వసిష్ఠుండు కైకమ్మ ♦ నంతఁ గాంచి
కఠిన వాక్కులఁ బలుకాడఁ ♦ గడఁగె నృపుఁడు,
నమ్రులై యెల్లవారు వి ♦ నంగ వెతను. 477

తే. అధికముగ మాటలాడఁగా ♦ నగునె కైక
పల దుర్బుద్ధి? యిఁక వీడ ♦ వే? నృపాలు
వంచన మొనర్చి వరములఁ ♦ బడసినావు
అంతతోఁ దృప్తిఁ గనవొకొ, ♦ అవనిజాత 478

తే. కేల నారచీరల నిడి ♦ తీవు చెపుమ
రాఘవున కెంచ వారసు ♦ రాలు సీత

---

*వసిష్ఠుఁడు: శబ్దార్థము:—"వసుమంతుల యందు నేను శ్రేష్ఠుఁడను గావున వసిష్ఠుఁడను. గృహస్థాశ్రమ మందుండు వారిలో నెల్ల నేను శ్రేష్ఠుఁడను గావున వసిష్ఠుఁడను"— అని వసిష్ఠుఁడే వసిష్ఠ శబ్దార్థము నిర్వచించెను. భారతము: అను., 147 అధ్యా :— వాయువు పృథివి మొదలగునవి స్వాధీనమందు గలవాఁడు వసుమంతుఁడు.

రాముఁ డడవికి నేగిన ♦ రాజ్యమూని
పాలనము సేయఁగా దగు ♦ ప్రభ్వి యీమె
వనికిఁ జనరాదు సీతమ్మ ♦ వనికి రాదు. 479

చ. వినుమిదె చెప్పుచుంటి రఘు ♦ వీరుఁడు సీతయు లేని యీ పురిన్
జనము వసింపఁ బోదు సుమ ♦ సైనిక యోధులుఁ గూడఁ బోవు రా
ముని వెను వెంట; నీ ప్రియత ♦ ముండగు, పుత్రుఁడు గూడఁ, బోవఁడే
వనికి, నయోధ్య వీడి తన ♦ భ్రాతను వీడి చరింపఁ డాతఁడున్. 480

తే. దశరథుఁడుఁ గూడ వని కేగఁ ♦ దలఁచుచుండె
దాస దాసీ జనంబులు తరలి ♦ రాగ
ఏనునుం గూడఁ బోయెదఁ ♦ గాన కిపుడె
యిట నయోధ్య వసింపఁ బో ♦ రెవరు గాని. 481

ఆ. పాడువడు నయోధ్యఁ ♦ బాలింపుమీ కైక
చెట్లు చేమల జతఁ ♦ జేరి నీవ
వన మయోధ్య యగు కా ♦ నన సీమగా తృటి
మారదో యయోధ్య వినుఁ నా ♦ మాట నిజము. 482

తే. దశరథ సుతుండు భరతుండు, ♦ తండ్రి ప్రీతి
తో నొసంగని రాజ్యంబుఁ ♦ బూను నొక్కొ
తల్లి మాటల హిత మెంచి ♦ ధర్మ గతిని
మీఱు వాఁడొకొ భరతుండు ♦ మీఱఁ డెపుడు. 483

తే. వంశ విఖ్యాతిఁ గనువాఁడు ♦ భరతుఁ డీవు
గగన సీమకు నెగిరిన ♦ గంతు లిడిన
మాత్ర తల్లినిఁ బాటించి ♦ మహినిఁ గొనఁడు
నిన్నె యరిఁగాగఁ దలపోయ ♦ కున్నె సుతుఁడు. 484

చ. కను మిఁక ఆల మందలు మృ ♦ గంబులు పశులు పాదపంబులున్
జనము చరాచరంబులు వ ♦ నంబున కేగెడి రాము వెంటనే;
చనియెడు నా యయోనిజకు ♦ జానకి కిత్తువె నారచీరలన్
బనుపఁ దగున్ దుకూలముల ♦ స్వర్ణ విభూషణ లిచ్చి మైథిలిన్. 485

తే. భర్త వెనువెంటఁ జననున్న ♦ భార్య యీమె
జానకి చలింప దిసుమంత ♦ మౌని నుడిని
ఈర్ష్య బూనిన కైక యో ♦ యింత యేని
జాటి సేయదు కులగురు ♦ పరమ హితము. 486

రాముఁడు తల్లిని ఒప్పగించుట

తే. ఎవరు చెప్పిన నేమి? సుం ♦ తేని వినదు
విడువ దా కైక తన పట్టు; ♦ ప్రియ సుతుండు
అడవి కేగుట తథ్యంబ ♦ యనుచు నెంచి
దశరథుండు దుఃఖితుఁ డయి ♦ ధాత్రిఁ బడియె. 487

తే. భూమిపైఁ బడి తలవంచి ♦ పుత్ర శోక
మనుభవించెడి తండ్రికి ♦ నప్పగించెఁ
దనదు తల్లినిఁ, ప్రియపుత్రు ♦ వనికిఁ బంపు
భర్త, నొకమాట నన నట్టి ♦ భార్య యనుచు. 488

తే. ముసలి సతి, యీమె పుత్రుండు ♦ పోవ వనికి
పరమ దుఃఖితయౌ సుమ ♦ పార్థి వేంద్ర
ఎటుగ మన్నించి కాపాడు ♦ దీవొ రాజ!
మరలి వచ్చెడి దాక నా ♦ మాత నిచట. 489

దశరథ శోకము

ద్వి. అనెడి పల్కులు విని ♦ యా రాజరాజు 490
కనులెత్తి కాంచుచు ♦ ముని వేషధారి
వెనగొను కూర్మినిఁ ♦ బెద్దగా నేడ్చి
కనె మూర్ఛ; స్మృతిఁ గాంచి; ♦ కన్నీటఁ బలుకు. 491

ఉ. ఎంతటి ఘోరకృత్యముల ♦ నే నొనరించితి! నేరి పాపలన్
సుంతయుఁ జాలిలేక మును ♦ స్రుక్కుగఁ జేసితినో కదా! రమా
కాంతునిఁ బోలు నీ సుతునిఁ ♦ గానకుఁ బంపుచు దుఃఖితాత్మతో
వంతల పాలు కావలసి ♦ వచ్చెనుగా! విధిదాఁట శక్యమే. 492

ఉ. కాయముఁ జాసి చచ్చుటకుఁ ♦ గాంత జనించిన నేమి? ప్రాణమున్
బాయఁగనొనె కాల మని ♦ వార్యము; నయ్యది రాకమున్నె? యీ

కాయ మికేల! సత్య మహా! ∘ కారణమై వని కంపుచుంటి లే.
బ్రాయపు వారలన్ సుగుణ ∘ వర్గమె వంతకు దారిఁ దీసెఁగా. 493

చ. వరదుఁడనై వరంబులనె ∘ ప్రాపిల దుఃఖముఁ గుందుచుంటి నా
వరములుఁ గైకయుం గలిసి ∘ బాములఁ గూర్చిరి బ్రజాళి కెల్ల, దా
శరథిఁ దలంచి వీరలు వి ∘ చారమునం బడియున్నవార లే
కరణిఁ ద్యజింపనౌ విధి వి ∘ కావిక లౌ పురుష ప్రయత్నముల్. 494

తే. అనుచుఁ దనలోన దా నార్తి ∘ నమము కొనుచుఁ
దన ధనాధ్యక్షునకుఁ జెప్పెఁ ∘ దగిన రీతి
వస్త్రములు స్వర్ణ భూషణ ∘ ప్రతతిఁ దెచ్చి
జానకి కొసంగ నా రీతి ∘ సలిపె నతఁడు. 495

సీత నగలను ధరించుట

ద్వి. వనజాక్షి సీతకు ∘ పదునాలు గేండ్లు
సనఁ జాలు భూషణ ∘ సంచయం బొసఁగె. 496

తే. వాని ధరియించి వెలుగొందెఁ ∘ బ్రథిత దీప్తి
చంద్రికాభాతి శ్రీరామ ∘ చంద్రు భార్య
కర్మయోగ పరాయణ ∘ ధర్మమూర్తి
సుందర తనూద్యుతిఁ ద్రిపుర ∘ సుందరి యన. 497

తే. అత్త కౌసల్యఁ దరిఁ జేర ∘ ఆమె యపుడు
తెలుప సాగె సతీ ధర్మ ∘ ముల తెఱంగు
జానకియు వాని విని యల్లె ∘ సలుఁ నెంచి
నత్తకుఁ బ్రణామ మొనరించె ∘ నమిత భక్తి. 498

రాముఁడు తల్లుల సెలవుఁ గొనుట

తే. ధీరయై తన్ను వని కంపు ∘ వీర మాత
పాద పద్మము లంటుచుఁ ∘ బరమ భక్తి
సలుపుచుఁ బ్రదక్షిణంబును ∘ సకల విదుఁడు
రాఘవుఁడు పల్కుఁ దల్లికి ∘ రాజ్ఞి కంత. 499

చ. పదియును నాలుగేండ్లు ఋణ ∘ భంగురమై చన, నే నయోధ్యకున్
సుదతినిఁ గూడి వచ్చెద వ ∘ సుంధర నేలెడివానిఁ జూడ వో

చెదవు, ప్రశాంతమై నిదురఁ ♦ జెంది తటాలున లేచునంతలో
బదియను నాలుగేండ్లు వన ♦ వాసము తీరెడిఁ జుమ్ము తల్లిరో. 500

తే. అనుచు నోదార్చు మాటల ♦ నంబల కని
ఎల్లరకు మ్రొక్కు; వీడ్కోలు ♦ నీయ వేడు
వినయ మొప్పంగ నిజ ధర్మ ♦ వీరుఁ డపుడు
తల్లు లందఱు శోక సం ♦ తప్త లైరి. 501

తే. పుత్ర విశ్లేష దుఃఖంబుఁ ♦ బొంది యుండు
తండ్రి, సేవించుచుండు మీ ♦ తల్లి, సతము
వెడలి వచ్చెద వనికిఁ దీ ♦ వింపు మమ్మ
అనుచు రాముండు సెల ♦ వొందె అంబల కడ. 502

లక్ష్మణునకు సుమిత్ర సెలవిచ్చుట

తే. లక్ష్మణుండుఁ గూడ ♦ లతుణ యుక్తుండు
తల్లిఁ జేరి మ్రొక్కెఁ ♦ దన్నుఁ బంప
నన్నతోడ వనికి, ♦ నంత సుమిత్రయుఁ
గొమరు నెంచి పలికెఁ ♦ గూర్మి మీఱ. 503

చ. పటుతర బాహు విక్రమ వి ♦ భాసుర రాఘవ రాముఁ గొల్వఁగా
నటవికిఁ బోయి రమ్ము సుత, ♦ అన్ననుఁ గొల్చుట సర్వధర్మమౌ
నటవి నయోధ్యగా; దశర ♦ థా వని పాలునిగాఁగ రాము, ని
చ్చటఁగల నన్నుఁగా, సతము ♦ జానకినిన్, గనుమీ, కుమారకా. 504

చ. *దశరథుఁడౌ గురుం డనుచు ♦ దాశరథిన్ గనుమీ, వనీస్థలిన్,
యశముఁ దలంచి యెంచుము సు ♦ మా, ననుఁ బోలిన మాత సీతఁగా

శ్లో. 9:— స.40— రామం దశరథం విద్ధి మాం విద్ధి జన కాత్మజామ్।
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛ తాత యథా సుఖమ్॥

503మొ॥ 520వఅకుఁగల పద్యములు పై శ్లోకమునకుఁగల వివిధార్థసంపుటి.

*దశరథుఁడు = కన్న తండ్రియగు దశరథుఁడు.

దశరథుఁడు: దశ = పక్షి; (దశ: "పక్షీవిహంగమ" అని నిఘంటువు) రథుఁడు = వాహనముగా గలవాఁడు-విష్ణువు; పదియవతారముల నెత్తిన వాఁడు; దశ = పది: రథ = దేహము. ["దధ్రోదేహేపి" (నానా.) "దాశార్హో దశరూప భృత్" అని అమరుఁడు.] దశరథుఁడు = పది యవతారముల నెత్తిన విష్ణువు.

నళన నివాస సౌఖ్యములఁ ♦ గానన మెంచు మయోధ్యగా, సదా
శృళ తప ముండి గొల్వఁ దగుఁ ♦ జ్యేష్ఠుని లక్ష్మణ పోయి రాదగున్.

ఉ. రాముని పట్టివాహన వి ♦ రాజిత విష్ణువుగా నెఱుంగుమీ
ఆ మహిజన్ రమా సతిగ ♦ నాత్మ నెఱుంగు, *మయోధ్యయే పరం
ధామముఁగా నెఱుంగుము, వ ♦ నస్థలి; రాఘవ దంపతుల్, వనీ
భూమిఁ జరింప వారి బరు ♦ పూజలఁ దన్పి తరింపుమీ సుతా. 506

సీ. దశరథు స్మరియించి ♦ తమిఁ జూచి రాముని;
ఘనుఁ డెంచ రాముఁడే ♦ యనెద వీవు
జననిని నన్నెంచి ♦ జానకి సేవించి
అర్చింపఁ దగు సీత ♦ ననెద వీవు
ఈ అయోధ్యను వీడి ♦ ఆ అటవిఁ జరించి
అడవియే సుఖమని ♦ యనెద వీవు
పరిపాలనము కంఁటె ♦ పురికంఁటె వన భూమి
అర్హమౌ శాంతి కం ♦ చనెద వీవు

తే. స్వీయ బుద్ధిని రాముని ♦ చెంత వనిని
కాపురము సేయఁ బుట్టితో ♦ కమల సేవ
జన్మ తరియింపఁ బుట్టితో ♦ సకల మూర్తి
పోయిరా! లక్ష్మణా! సుత ♦ పోయి రమ్ము. 507

శా. "శ్రీరామ శ్శరణ మ్మ"టంచు బలుకన్ ♦ జెల్వొందు నష్టాక్షరిన్
నోరారన్ జపియించుచున్; హృదిని ము♦న్ను న్నెఁడు, శ్రీ రాఘవున్
ధీరోదాత్తుఁడ వౌచు నిల్పిన నినున్ ♦ దివ్యాత్మునిన్ గంటి నో
శ్రీరామానుజ! పోయి రమ్ము వనికిన్ ♦ సేవించుచున్ రాఘవున్.

శా. తల్లిన్ భార్యను దండ్రినిన్ బురిని మి ♦ త్ర శ్రేణినిన్, వీడఁగా
జెల్లున్; రాఘవ పాద పద్మయుగళిన్ ♦ సేవింపఁగా నెంచి; నీ
యుల్లం బొల్లదు రామునిన్ విడువ, సం ♦ క్షోభింపదే, వీడుచో;
దెల్లం బెల్లయుఁ బోయి రాఁదగు సుతా ♦ దీవించెదన్ బేర్మిమై. 509

ఉ. ఏమఱపాటు లేక త్రుటి ♦ యేనియు, రాముఁడు వన్య సుందరీ
కాముకుఁ డైనచోఁ, బ్రకృతిఁ ♦ గాంచుచు నందు విలీనుఁ డైనచో,

---

*"దేవానాం పూరయోధ్యా" – ఈ శ్రుతి అయోధ్యయే వైకుంఠ మనుచున్నది.

రాముని జానకీ సహితు ♦ రక్షణ సేయఁగ వారి సన్నిధిన్
నీమముతోడ వీడక, వ ♦ నిన్, వసియించెడి దీక్ష నుండుమీ. 510

తే. దశరథుండు †సోపాధిక ♦ తాత యయ్యు
బుత్రులకుఁ గష్టములఁ గూర్చె ♦ పుత్ర; రామ
చంద్రుఁడు *నిరుపాధికుఁడై న ♦ జనకుఁ డయ్యుఁ
బ్రేమమై ప్రోచు నతని నే ♦ వింపు మయ్య. 511

తే. నే జననిని సోపాధిక ♦ మైన దాన
నిన్ను రక్షింపఁగాఁ గల ♦ తెన్నుఁ గనను
జానకియొ స్వభావమునఁ నే ♦ జనని నీకు
సల్పి నంతనె ప్రణతిఁ ♦ బ్రసన్న యగును. 512

తే. అరయ వైకుంఠ ధామమే ♦ యగు నయోధ్య;
వని యయోధ్యయొ రాముని ♦ యునికి నచట
తల్లి దండ్రులఁ బురిఁ బాసి ♦ తరలి పొమ్ము
జానకీ రాఘవుల సేవ ♦ సలుప వనిని. 513

తే. జానకీ రాఘవులఁ జూచు ♦ చందమునఁనె
నన్ను దశరథుఁ గనుమయ్య ♦ నందనుండ
రాఘవుని యోలె *గురుని మ ♦ ర్యాదఁ గనుము
తండ్రి యెడ దోష మెంచుట ♦ తగదు తనయ. 514

తే. సకల భువనైక మోహన ♦ చక్రవర్తి
పార్థి వాత్మజుఁ డిప్పుడు ♦ పాదచారి
మరల రాజాధి రాజుగ ♦ మరలు వాఁడు
వివిధ వాహనారూఢుఁడై ♦ వెలయు వాఁడు. 515

చ. స్థిరమగు భాగ్య భోగములు ♦ చెందని వాఁడని యెంచ బోకు, దా
శరథిని; వీటికిన్ మరలి ♦ శశ్వ దనంత సుఖానుభూతులన్
వరలెడి వాఁడు, వీడె రఘు ♦ వర్యుఁడు, కావటి కుండలో యనం
బరఁగెడి కల్మిలేముల ప్ర ♦ మాణము నెంచకు రాము సేవలో. 516

---

†సోపాధికతాత = అతనికి జన్మించుట వలన తండ్రి
*నిరుపాధికము = అతనికి జన్మించక పోయినను స్వాభావికమైన తండ్రి
*గురుఁడు = తండ్రి

తే. ఎచట కరిగిన రాఘవుఁ ♦ డెచట నున్న
నెట్టి ప్రతీవను జనుచున్న ♦ నట్టిప్రతీవఁ
దోడు నీడగఁ బొమ్ము సం ♦ తుష్టి తోడ
వీడకుము నీదు కైంకర్య ♦ వృత్తి నెపుడు. 517

తే. కూర్చుమీ యథా సుఖమ్ము న ♦ కుంఠితముగ
భావమునఁ గర్మమున నీదు ♦ పలుకు లందు
ఏగతి వహింప సుఖము ల ♦ భింపఁ గలదొ
రామునకు, నాగతిఁ జరించి ♦ రమ్ము తనయ. 518

తే. కైక పుత్రేచ్ఛ నపకీర్తిఁ ♦ గాంచెను గద
పుత్ర! నేనట్టి యపకీర్తిఁ ♦ బొందఁ దలఁప
భాగవతునకుఁ దల్లినౌ ♦ భాగ్య మబ్బె
తాత! నీ గతి వర్తించి ♦ ధన్య నౌదు. 519

తే. †దశరథాంశను బుట్టిన ♦ ధర్మమూర్తి
రాఘవుని సఖ్య భావ పు ♦ రస్సరముగ
దాస్య భావ సంబంధ వి ♦ ధంబు నొంది
నిరత మడవిని సేవించి ♦ మరలి రమ్ము. 520

తే. కంటఁ దడిఁ బెట్ట దా తల్లి ♦ కాన కరుగు
సుతుని దీవించుఁ బోయి రా ♦ సుత యటంచు
రాఘవ పరాత్మఁడౌ పుత్రు ♦ రామ భక్తుఁ
గాంచి తరియించితి నటంచు ♦ నెంచు హృదిని. 521

ఉ. ఎంతటి పుణ్య మూర్తి యొకొ ♦ యీ పరిపూత సుమిత్ర? పల్క దొ
క్కింతయుఁ జెడ్డ మాట, హృది ♦ నెంచదు భర్తనుఁ గైకఁ గూర్చి, కా
సంతయు వైర భావము, ప్రియంవద యౌచుఁ ప్రసన్నయయ్యె లో
కాంతమునన్ వెలింగిడె మహా మహుఁగాఁ గ్రహియించి రాఘవున్.

తే. వనికిఁ బోవు మాట ♦ విని నంత రాముండు
జననిఁ గాంచి, కాంచె ♦ సతినిఁ గూడ
నీ సుమిత్ర సుతుఁడొ ♦ ఏగ డేడకుఁ గాని
అన్న యాన లేని ♦ తెన్నుఁ గనఁడు. 523

---

†దశరథాంశ = పదియవతారముల నెత్తినవాని యంశ

ఆ. హితులఁ జూచి రాగ ♦ నేగుమీ యని పల్కి
జనని సతినిఁ జూడఁ ♦ బనుపఁ దలఁప
డన్న రాముఁ డనుజు ♦ నది యేమి హేతువో
అన్న సర్వ మతని ♦ కరయ జగతి. 524

రాముఁడు అడవికి రథము నెక్కుట

తే. మహిపుఁ డాన నిడుట నా సు ♦ మంత్రుఁ డపుడు
రథము నాయత్త పరచె నా ♦ రాఘవునకు
జానకీ రామ లక్ష్మణుల్ ♦ చయ్యన రథ
మెక్కి రంత బ్రజాఘోష ♦ దిక్కులఁ గన 525

ద్వి. ఎటనున్న జనవార ♦ మట నిల్చియుండె
నటవికిఁ జనుచున్న ♦ యా రాముఁ గనుచు. 526

ఆశ్వాసాంత పద్యములు

క. నీవే సత్యము శివమును
నీవే సుందరము నీవె ♦ నిఖలుం డవునున్
నీవే ఆర్యుఁడ వమలుఁడ
వీవే మూలంబ సృష్టి ♦ కెల్లను రామా! 527

క. సత్య పరాక్రమ రామా
సత్య పరుండవును, సత్య ♦ సంధానమునన్
నిత్య పరాక్రముఁ ♦ డవు గద
సత్యమె, నీ విక్రమంబు ♦ జగతి నియంతా! 528

ఉ. మాయ సృజించి నీ వితుగ ♦ మానవులన్ బడఁద్రోసి దాన, దా
దా యను ఖేదమూ ర్తులగు ♦ దాసుల శాముల వేడ్కఁ జూతువే
న్యాయమ? యైన వారి కిటు ♦ నాకులఁ, గంచము కాని వారి కీ
వీయఁ దలంతువే, అదియ ♦ యెంచుట నా పని గాదు రాఘవా. 529

తే. బండబారిన హృదయ, ము ♦ ద్దండ గతిని
గష్ట సుఖములఁ బెనఁగొనఁ ♦ గలుగుఁ గాదె
మానవుఁడు చేయఁగల దెద్ది? ♦ మహితు నెంచి
కరముఁ జోడించి కాలమ్మునఁ ♦ గడుప వలయు. 530

ఉ. *"శ్రీయుతమైన దివ్యమణి ◆ చేతికిఁ జిక్కఁగఁ బారవై చి, త
చ్ఛాయ యొకింత యున్కిఁ గని◆ చాలఁ" గృశించురు గాజు పూసకై
ధీయుతులైన వారును వి ◆ ధిం జవదాటఁగ లేరు, సృష్టిలో
మాయకుఁ జిక్కుచున్ మమత ◆ మ్రగ్గెడి జీవులఁ గావ నీవెకా. 531

ఆ. సత్యసంధుఁడయ్యు ◆ చక్రవర్తి యొకండు
కాటి కాపరి యగు ◆ కర్మగతిని
గరిటఁ జేతఁ బూనె ◆ శ్మాతలీంద్రుఁ డొకండు
సతిని వీడి కర్మ ◆ గతినిఁ బట్టి. 532

తే. ధర్మమూర్తియయ్యుఁ ◆ దమ్ములఁ దన్వినిఁ
గూడి యడవి కేగె ◆ ఱేఁడొకండు
కర్మ గతిని మీఱి ◆ గలుగునె యెవఁడైన
కాలమొక్కరీతిఁ ◆ గడువఁబోదు. 533

తే. నీకు అవ్యాజకరుణయే ◆ లేకయున్న
సంచితాగామి ప్రారబ్ధ ◆ సర్వకర్మ
లేనికిలఁ బోవు ? కర్మార్ధ ◆ మెటుల సమయు
అనుభవింపక తప్పునే ◆ హరి ! రమేశ ! 534

ఉ. అన్యుల మాటయేల ! జల ◆ జాతు ? భవాబ్ధినిఁ దాటఁ జేయు సా
జన్యుఁడ వయ్యుఁ గర్మగతి ◆ సాంద్ర మహాటవి సంచరింపవే
వన్య మృగాళిఁగూడి సతి ◆ భార్య చరింపఁగ వెంటనంటి సా
మాన్యుల మాటయేల? అస ◆ మాన్య కృపన్ హరి ! బ్రోవఁగా వలెన్.

గోవింద రామాయణము—పాదుకా పట్టాభిషేకము అను కావ్యమున—
తృతీయాశ్వాసమగు సత్యాశ్వాసము — సమాప్తము.

---

*కళాపూర్ణోదయం.

గోవింద రామాయణము

పాదుకా పట్టాభిషేకము

భక్తాశ్వాసము

క. నీవే నారాయణుఁడవు
నీవే శ్రీకుండ వరయ ; నీవే హరివిన్
నీవే గురుఁడవు హితుఁడవు
నీవే మా తోడు నీడ ; నిజముగ రామా. 1

శ్రీరామ వన ప్రస్థానము - పౌరులు వెంటాడుట

ఆ. తేరు పార సాగెఁ ; దెల్ల పోవుచుఁ బ్రజ
చేతు లెత్తి ప్రణతి ; చేయు చుండి
స్యందనమ్ము వెంటఁ ; జనుచున్న వారహా
తల్లి వెంటఁ బడెడి ; పిల్లలట్లు. 2

ఆ. గోవు లేగ వెంటఁ ; బోవు విధంబున
పరువు లెత్తు రథముఁ ; బట్టి జనము
పైకి లేచి ధూళి ; యాకసం బంటెడి
త్రోవఁ గనక రథము ; తొట్రు వడఁగ. 3

తే. వృద్ధులు తలలు నెరసిన ; బ్రాహ్మణ తతి
తలలు కంపింప, వణఁకెడి ; తనువు తోడ
తేరు వెంబడి పరువెత్తు ; వార లెట్లో
కరములు మొగిడ్చి శిరములఁ, ; గనఁగ రాము. 4

చ. ఏ యపకారమున్ సలిపె ; నీ రఘురాముఁడు మీ కహో, వడిన్
బోయెడి; కాన మార్గమునఁ ; బోవఁగ నింక తిరస్కరింపరే!
యీయన సర్వ భూత హితుఁ ; డే, యనుకంపఁ గలాడు మీపయిన్
బాయఁ దలంతురే, ప్రభుని ; వాసము, గుట్టము లార మీఱలున్. 5

క. అనుచున్ బరువిడి వచ్చెడి
జనతతిఁ గని రాఘవుండు ♦ సంప్రీతి ననున్
చనుడీ మీర లయోధ్యకు
మనఁగా నిజ ధర్మ సత్య ♦ మార్గము నందున్. 6

ఉ. వీడుచు నగ్నిహోత్రముల ♦ వీడఁగ నౌ నాకొ తల్లి దండ్రులన్
వీడుట న్యాయమా సతుల ♦ వీడఁగఁజెల్లునె పుత్ర పౌత్రులన్
వీడుట ధర్మమా హితుల ♦ వీడుచు స్వీయ గృహాంగణంబులన్
బాడియె నన్నుఁ బట్టి వనిఁ ♦ బట్టుట మీరలు బ్రాహ్మణోత్తముల్. 7

చ. భరతుఁడు ధర్మ తత్పరుఁడు ♦ పాలన జేసెడి మిమ్ము మీ కికన్
బరఁగు విభుండుఁగా, సుజన ♦ వర్గము భీతిల నేల? పౌరు లా
దరమున వానిఁ గొల్వఁ దగు ♦ ధర్మము మీ కది, చేరు డిండ్ల కం
చరమర లేక రాముఁడు ద♦యామయుఁ డయ్యును బల్కె వారికిన్. 8

తే. దాశరథి పల్కు పల్కులఁ ♦ దాము వినియు
మరలి వెడల రయోధ్యకు, ♦ మానరైరి
పరువు లెత్తుచుఁ దేరు వెం ♦ బడినిఁ బోవ,
పౌర సంతతి బ్రాహ్మణ ♦ వర్గ మెలమి. 9

తే. తమకు సర్వస్వ మా రామ ♦ ధరణి విభుఁడె
యనుచు శరణార్థులై యున్న ♦ జనము వారు
వీడఁగా లేక రామునిఁ ♦ బ్రేమ మీఱి
పలుకరింపంగ రథము వెం ♦ బడినిఁ బడిరి. 10

క. వడి వడి పోయెడి తేరును
పుడమి యొడయఁ డరసి యరసి ♦ పొక్కుచు మదిలోన్
వెడలకు నిలు నిలు మని పో
యెడి త్వరితంబుగ రథంబు ♦ నేగెడి రథ్యన్. 11

శా. ఓ రామా! రఘు నందనా! ప్రియతమా! ♦ ఓ సత్యవాక్పాలకా!
ధీరోదాత్త! సమస్త లోక విభవా! ♦ దివ్య స్వరూపా! మమున్
వీరా! యీ గతి వీడిపోదువె యిటన్ ♦ వేరెవ్వ రొక్కో? కృపా
పారీణా! యిక దిక్కు మాకు ప్రజలన్ ♦ బాటింపవా? రాఘవా! 12

ఉ. అను ఘోషన్ వెను వెంటనే చనిరి, లో ♦ కారాధ్యునిన్ జూడఁగా
జనములో కొందఱు, కొందఱల్లె భువి మూ♦ర్ఛంగూలి రా ర్తిన్ వ్యథన్
వనికిన్ బోకుము రామచంద్ర యనుచున్ ♦ వారించుచున్ గొంద ఱా
ననముల్ పైకెగయంగఁ జూచెదరు సం♦తాపంబునన్ గ్రుంగుచున్. 13

ఉ. ఆపుము సారథీ! రథము ♦ నాపుము వాజులఁ దోలకుండ, మా
ప్రాపగు రామచంద్రుఁడు ని ♦ వాస మొనర్చునో వన్య భూమిలో
ఆపుము చూచి పోదు మిపు ♦ డా ర్త శరణ్యు మరొక్క మారు, సం
తాప మహాగ్ని దగ్ధులము ♦ దాశరథీ కృపఁ జూడవో మమున్. 14

క. అటు పలుకాడెడి తండ్రిని
నిటు వెంబడి వచ్చు జనుల ♦ నీక్షించుచునే,
దిటవరియై చను వని కహా
కటకట! రాముండు ధర్మ ♦ కర్మమె తలఁచున్. 15

ఉ. సారథియౌ సుమంత్రుఁడు వి ♦ శాంపతి కోర్కెను దీర్ప నెంచియున్
దేరు వడిం జనంగ నగు ♦ తీరున వాజులఁ దోలు, రాముఁడే
కోరిన రీతి, నెల్ల ప్రజ ♦ కుయ్యిడి కుందుచుఁ జూపు మేరగా
దూరము నుండి కాంచె గడుఁ♦దొందరగాఁ జను, స్యందనంబునున్. 16

తే. తేరు కనుమేర దాఁకె పృ ♦ థ్వీశుఁ డంతఁ
జేష్టలను దక్కి రాముపై ♦ దృష్టి నిలిపె
రాఘవుం డోర కంటను ♦ రాజుఁ గాంచుఁ
దన్ను వెంటాడు తండ్రినిఁ ♦ దాల్మి తోడ. 17

తే. తేరు సాగఁగ వెడలుచు ♦ నోర గంట
తల్లి దండ్రులఁ గాంచెడి ♦ దాశరథియు
వత్స రాముండు వాత్సల్య ♦ వంతుఁ డగుచుఁ
గాంచి జననీ జనకుల క ♦ గమ్యుఁ డయ్యె. 18

తే. తన్ను వెంటాడు చుండు నా ♦ పన్నులఁ గని
ప్రజను మాతా పితల స్త్రీల ♦ బాంధవులను
నెల్లరను బాసి రాఘవుం ♦ డేగు వనికిఁ
దనను గొండాడు మాటల ♦ వినియు వినక. 19

తే. ఆ రథోద్ధూతమౌ దుమ్ము ; నల్లె చూచుఁ
జూచు చున్నంత నంతలో ; జూపు మేర
నదియుఁ గనిపించ లేదు ఖూ ; న్యమ్ము గాగ
జగతి సర్వమ్ముఁ దోచె ఖూ ; జూని కపుడు. 20

తే. తనకుఁ దా నాత్మ శంకించుఁ ; దన యకృతికిఁ
బ్రకృతి కోపించి దారుణ ; రక్త వర్ణ
యయ్యెనా యన దుమ్ముచే ; నలము కొనిన
అతల కుతలంబులే చూడ ; నాయె ఱేఁడు. 21

ఉ. కన్నుల నీరుఁ గార్చెడిని, ; కాల్వలుగాఁ జెలరేగు ధూళి యా
తెన్నును గూడఁ గప్పెను, స ; తీమణు లెల్లరు నేయు ఘోష, హృ
ద్భిన్నము గాదె, కోపమునఁ ; దేజముఁ బాసి చనంగ నుండెనా
యన్న తెఱంగుఁ దోచు రవి, ; యంత నృపాలున కేమి కన్పడున్. 22

తే. రాముని రథంబు వోయిన ; రథ్య వైపుఁ
గాంచి రారాజు రజమైనఁ ; గాన రాక
నిస్పృహుండయి క్రుంగెను ; నేల కంతఁ
గాల్వలై కారఁ గన్నీరు ; కడవ పోత. 23

తే. నేలఁబడి యేడ్చు రారాజు, ; కాల మహిమ!
అంత కౌసల్యయును గైక ; నతని ముట్టి
పట్టి యెత్తుచుఁ జేర్చఁగాఁ ; బ్రభుఁ గృహంబు
పూని నంతనె కోపించి ; పుడమి ఱేఁడు. 24

తే. కైక తను ముట్ట నొల్లక ; కసరి భర్త;
ఇహ పరంబుల రెండింట ; నేను నిన్ను
విడిచి పుచ్చితి నాత్మీయు ; వీడ హేతు
వైన నిన్నింక నొల్ల న ; టంచుఁ బలికె. 25

తే. కేవలార్ధమ్మె కోరు కై ; కేయి నిన్ను
ధర్మమును వీడి యుండిన ; దాన నిన్ను
వీడుచున్నాఁడ నిన్నిదే ; వీడువాఁడ
కైక ! దుస్సహమాయె నీ ; కరము నాకు. 26

ఉ. ఎంచవు ధర్మ మార్గము, వ । రింతువు స్వార్థము, దుష్ట చిత్త! నిన్
గాంచఁ దలంచఁ బోను, దరిఁ । గానఁగ నొల్లను, ముట్టఁ బోను, నిన్
వంచనఁ జేసి ఆత్మ విభు । బాలుని వీడఁగఁ జేసినావు, నీ
పంచ ఋణంబయేని నిలు । వన్ భూమి యొప్పదు ప్రాణ ఘాతుకీ. 27

తే. రాజ్య మేలు మింక విధవ । రాలి వగుచు
జానకీ రామ లక్ష్మణుల్ । గాన రారు
బ్రతుకఁ జాలను ఋణమేని । బ్రతుకఁ జాల
నిలువఁ జాలను నీ చెంత । నిమిషమేని. 28

తే. నీదు కోరిక నెరవేరె । నేల నేల,
భరతుఁడే సంతసంబున । బాలనంబు
సేయఁ బూనిన, నాతఁడు । సేయు నపర
కర్మ, చెంద కుండెడి గాత । కైక నాకు. 29

తే. అనుచు మంత్రుల హితమెంచి । యవని విభుఁడు
మరలె శూన్యమ్ముగాఁ దోఁచు । పురికి, సతులు
తోడుగా రాగఁ బుత్రులు । వీడి చనిన
వీటి కేగెను నిర్జన । వాటి కపుడు. 30

అయోధ్య వివర్ణత

శా. హాహాకార విజృంభమాణ భయ శో । కార్తుల్ దివంబంట, వ్యా
మోహత్ముల్ రథు నందనున్ దలఁచుచున్ । మూర్ఛిల్లి రెల్లన్ దిశల్
స్వాహా నాదము లెల్ల మాటు మడగెన్ । సంక్షోభ సంకీర్ణమై
దేహంబుల్ దిరుగాడు దత్పురములో । దేజో విహీనంబుగన్. 31

ఉ. రాముఁ డయోధ్య వీడి చన । రథ్యల రాములు బాల బాలికా
స్తోమము వృద్ధులున్ హాయ త । తుల్ గజముల్ తిరుగాడు చుండె వే
రేమి తలంపు లేక పృథి । వీశుఁడు రాముఁ దలంచు చుండె ఆ
రామము లన్ని పాడు పడె । రమ్యత పోయె, నయోధ్య కత్తరిన్. 32

సీ. పాపలు పాలకై । ప్రాకులాడఁగఁ బోరు
తల్లులు పాలీయ । నొల్లరై రి
బోరు వెట్టిన భంగి । పొర్లాడు పొత్తిళ్ల
పసి కూనలును । శాంతిఁ బడయరై రి

చరియింపఁ జాలని ♦ ధరణీజములుఁ గూడ
ఉరవడి బోవగా ♦ నూగులాడు
హృదిఁ గల తలఁపుల ♦ నెఱుక సేయఁగ లేక
పశులు రోద సేయుఁ ♦ బాటి పాటి

తే. మోర లెత్తుచు గోవులు ♦ పారి పోవు
తల్లులను వీడి లేగలు ♦ తరలు నెటకొ
కలగుచుఁ జరాచరావళి ♦ గతులఁ బాసె
జానకీ రామ విశ్లేష ♦ జలధి మునిగి. 33

ఉ. మాయలమారి కుబ్జ తన ♦ మాయకు లోఁబడఁ జేసి, మార్చె కై
కేయిని దుష్ట చిత్తగఁ, బ్ర ♦ కీర్ణ తమోమయ మూర్తిగా, మమున్
బాయఁగఁ జేసె రాఘవుని ♦ భక్త జనావను భక్త భక్తునిన్
ధ్యేయుని, నీదు సన్నిధి వి ♦ ధిన్ విడ నాడఁగ వచ్చె రాఘవా. 34

ఉ. హీన గతిన్ జరింపనగు ♦ నే, రఘు రాముని పట్ల రాజ్యముం
బూనఁ దలంచి కైక, తన ♦ పుత్రుఁడు రాముని కంచె మేటియా?
యైన రమా విభూతిఁ బడ ♦ యం దలపోయఁగ వచ్చు, నంతతో
మానక, కాన కంపుటొకొ ♦ మాన్యుని మా రఘురామ సద్విభున్. 35

ఉ. రామ! ప్రియంవదా! సుజన ♦ రామ! త్వదీయ మనోహరాకృతిన్
నీమము తోడఁ గాంచుచు, బు ♦ నీతులమై చరియించుచున్న, మ
మ్మో మహితాత్మ! వీడి చను♦దో! మరి యెన్నడు నిన్ను జూతు
మో మమకార మూర్తి యిట ♦ నుందుము ప్రాణము బట్టి యెట్టులో

తే. సీత కృత కృత్య రామునిఁ ♦ జెట్టఁ బట్టి
40/4 వనికి నేగెడు విశ్లేష ♦ భయము లేక
పూర్వ సంధ్యను విస్మృతిఁ ♦ బొంద లేదొ
మాయకుం జిక్కి యుండి మా ♦ మాత సీత. 37

తే. లక్ష్మణుం డెంత సుగుణ వి ♦ లక్షణుండు
దాశరథి పరిచర్య ని ♦ శాంత మూను
నతఁడె సిద్ధార్థి తాపసి ♦ యతఁడె యతఁడె
స్వర్గమని యెంచు రాఘవు ♦ సన్నిధి నెద.

తే. సఖ్య భక్తిని రాఘవు ♦ సహచరుండు
దాస్య భక్తిని శ్రీరాము ♦ దాస వరుఁడు
ప్రథిత రాఘవ సేవా ప్ర ♦ పన్నుఁ డతఁడు
లక్ష్మణుండు తరించు వి ♦ లక్షణుండు. 39

తే. కఠిన హృదయురాలు ♦ కౌసల్య; కొమరుండు
కానకేగ హృదయ ♦ గహ్వరమ్ము
భిన్న భిన్న మౌచు ♦ బ్రీగదొ; అటు కాదు
ఆమె సుప్రసన్న ♦ అనఘు, మాత. 40

తే. కామునకు దుర్గతినిఁ బొంది ♦ కంట నీట
మూర్ఛిలుచు దేలుచున్నాఁడు ♦ భూ విభుండు
రాహు నోటను బడియున్న ♦ రవి విధంబుఁ
బ్రభల గోల్పోయి జీవళ్ళ ♦ వంబు వోలె. 41

ఉ. రామ ! జయంబు నీ కగుఁ; బ ♦ రాత్పర! మౌని మనో విహార! శ్రీ
రామ ! జయంబు; దుర్జన వి ♦ రామ జయంబు; సుధర్మ పాలనా
రామ జయంబు; భక్త జన ♦ రంజిత సర్వ గుణాభిరామ, మా
రామ జయంబు; మంగళక♦రా! జయ మంగళ మౌత; రాఘవా. 42

క. అనుచున్ బలు రీతుల రా
మునిఁ దలపోయుచు నయోధ్య ♦ పురజన మెల్లన్
మనముల శ్రీరామార్పణ
మొనరించిరి వానిఁ; గన న ♦ యోధ్యన్ మరలన్. 43

తే. గ్రహణమున నున్న శశివోలె ♦ రవియు వోలె
యోగమును వీడి యొప్పు న ♦ యోధ్య యెల్ల
నడవి యందలి జంతు వి ♦ హార సరణి
యోజ విడనాడి యొప్పు న ♦ యోధ్య జనము. 44

తే. తన్వి తొలి చూలు నందు బు ♦ త్రకునిఁ గాంచి
సంతసింపదు రాఘవు ♦ సరణి నెంచి
గృహిణులుం గూడ వంటల ♦ నెంచఁ బోరు
రాము నెడబాటు సహియింప ♦ రానిదగుట. 45

తే. లోక బాంధవుఁ డస్తాద్రి ♦ లో మునింగె
చీకటులు గ్రమ్మెఁ బురి వీడ ♦ శ్రీ కరుండు
కాంతి విడనాడి చుక్కల ♦ గమియు నుండె
భూ-నభోంతర మెల్ల వా ♦ పోవఁ గడఁగె. 46

స్త్రీల విలాపము

తే. అంతిపుర మెల్ల రోదనా ♦ క్రాంత మయ్యె
స్వీయ పుత్రకుఁ బాసిన ♦ విధము గాగ
నేడ్వ సాగిరి దశరథు ♦ నింతు లపుడు
భూధవుఁడు వించు నా ఘోషఁ ♦ బొక్కి పొక్కు. 47

ఉ. వ్రతముల సల్పి సల్పి హరిఁ ♦ బ్రార్థనఁ జేసియుఁ జేసి చేసి స
ద్వ్రతు రఘురామ చంద్రుఁ గని♦ భక్తిని, ప్రేమను బెంచి పెంచి యీ
గతి నెడబాటుఁ బొంది కడుఁ ♦ గాసిల దొక్కొ సతీలలామ, ఏ
గతి యొనఁగూడునో సుతుని ♦ గాంచితి నేనని తల్లి యెంచెడిన్. 48

తే. చిఱుతఁడగు రామచంద్రుని ♦ జేర్చి యొడిని
ముద్దు లాడితిఁ దల్లిగా ♦ మున్ను ప్రేమ
వీడు విడనాడి వనికేగి ♦ నాఁడె నేఁడు
ఉద్ధరించునె యీ పాపఁ ♦ డుర్వి నన్ను. 49

ఉ. ఎచ్చటి కేగెదో రఘుప ♦ తీ! పర దుఃఖమె నీకు దుఃఖమౌ
హెచ్చుగఁ, గోపమూనక స ♦ హింతువు నిందల మోపువారలన్
బొచ్చెము లేక కోపమును ♦ బొందిన వారల నూఱడింపవో
సచ్చరితా! మహాత్మ!, మము♦సంతత మెంతువు స్వీయ మాతగా. 50

ఉ. రాముఁ డనాథ నాథుఁడు శ ♦ రణ్యుఁడు దుర్బల కోటి కెల్ల; మా
4½రాముఁడె తాపసాళికి శ ♦ రణ్యుఁడు గూడ జన ప్రకాండమే
రాము సతమ్ము నెమ్మది వి ♦ రాముము లేక తలంచుఁ బాప్య సం
ధామము గాఁగ సద్గతికి, ♦ దాశరథీ యెటకేగ నుంటివో. 51

తే. సర్వ జనులకు జగతికి ♦ సత మెవం డ
హో పరిత్రాత అవ్వాఁ డ ♦ యోధ్య వీడి
అడవి కేగెడు కైకమ్మ ♦ యభిమతమ్ము
తలను దాల్చిన ఱేని హి ♦ తంబు నెంచి. 52

తే. అనుచు నెలుగెత్తి యేడ్చిరా ♦ అవని నాథు
భార్య లెల్లరు శ్రీరాము ♦ వత్స నెంచి
వారి రోదనమ్మును విని ♦ వల్లభుండు
కనులు చిల్లులు వోయెడి ♦ కరణి నేడ్చె. 53

దశరథ విలాపము

ఉ. నా సుకుమార పుత్ర! సుమ ♦ న స్థలి నిత్య విహార! వన్య భూ
వాసము సేయు దొక్కొ పరి ♦ వార జనావృత సేవ్య మూర్తివై
భాసిలు నీవు, ఘోర మృగ ♦ వార పరీవృత కాన నంబునన్
గాసిలు చుందు వొక్కొ, రఘు ♦ కాంతుఁ డహో వనవాసి యయ్యెనా.

సీ. సౌధ రాజ విహార ♦ సామ్రాజ్య నాథుఁడే
వనవాసియై నేఁడు ♦ పరఁగు నొక్కొ
మృష్టాన్న సంతృప్తి ♦ మెలఁగు భూమీశుఁడే
కంద మూలంబులఁ ♦ గ్రహిశుఁ డొక్కొ
సుకుమార పర్యంక ♦ శోభిత లలితుఁడే
ఇల నింతితో పవ ♦ ళించు నొక్కొ
మద గజాశ్వ రథాధ్య ♦ మహనీయ మహితుఁడే
ఘోరాట విని భీత ♦ చారి యొక్కొ

తే. సుఖము దుఃఖమ్ము ♦ సమముగాఁ ♦ జూచు వాఁడు
ధర్మ సత్య పరాక్రమ ♦ కర్మ పరుఁడు
సతము భార్యా సమేతుండు ♦ సానుజుండు
జీవలోక ప్రియుండు వ ♦ సించునె వని. 55

తే. చందన మలందికొని సువా ♦ సనలఁ గూర్చు
సుందరాంగన లెందఱో ♦ సురటి వీవ
హాయిగాఁ బవ్వళించు లో ♦ కాధినేత
ఎట్లు తరుమూలమున నిదు ♦ రించు వాఁడొ. 56

తే. కరమె రాయియె రప్పయో ♦ శిరముఁ జేర్చి
దిండుగాఁ బవ్వళించెడి ♦ దీనుఁ డగుచు
లోక నాథుం డనాథుఁడై ♦ లోకముఁగన
నేటి రేయిని నతఁ డేడ ♦ నిద్రపోవు. 57

తే. అనుచు గద్గద స్వరమున ♦ నవని విభుఁడు
తనదు పరివారమునుఁ జేరి ♦ తన్నుఁ జేర్పు
మనియెఁ గౌసల్య చెంతకు, ♦ నంత వారు
మహిపుఁ జేర్చి నారలు రాము ♦ మాత కడకు. 58

తే. కనులు గానరావు ♦ కౌసల్య విభునకు
కనులు మూసి రాముఁ ♦ గాంచు నెదుటఁ
గనగఁ నొల్లఁడేరిఁ; ♦ గాంక్షించు రామునే
యింద్రియంబు లైదు ♦ నేకగతిని. 59

తే. కాంచుఁ గాంచు నెదుటఁ ♦ గమలాతు రూపంబు
దశరథుండు రామ ♦ తత్పరుండు
కనగఁ జాలఁడంత ♦ గౌసల్య సతిఁ గూడ
గనఁ డనన్య పరాయణ ♦ గాంత నొరుల. 60

మ. నిదురం జెందఁడు రాజ రాజు మది నుం ♦ జేనిన్ ప్రశాంతంబుగా
కుదురుం జెందదు రామ రామ యని సం♦క్షోభించు హా రామ యం
చెదురన్ రామునిఁ గాంచుచున్న గతి నెం ♦ తే బిట్టుగా నేడ్చెడిన్
హృదయాంతర్గత శోక వహ్ని వశుఁడై ♦ యే రీతి నిద్రించెడిన్. 61

ఉ. కన్నులు కానరావు రఘు ♦ కాంతుఁడు రాముని వెంబడించె నా
కన్నులఁ జూపు నిన్నయినఁ ♦ గానఁగఁ జాలవు; నీ స్వరంబు రా
మన్నకుఁ దల్లి వంచు గుఱు ♦ తయ్యెడి; రాదిక నాదు దృష్టి ఓ
సన్నుత శీల నాదరికిఁ ♦ జయ్యన రమ్మిక మేను దట్టఁగా. 62

తే. రమ్ము దరి రమ్ము పరిపూత ♦ రాము మాత
సర్వ లోకైక రంజితు ♦ జనని వీవు
నీదు చల్లని కరమున ♦ నాదు మేను
దట్టుమీ తాప మంతటఁ ♦ దగ్గునేమొ. 63

చ. సతతము రామచంద్రుఁ గని ♦ శాంతి మెయిన్ రహిఁ జెందు దృష్టి నేఁ
డతనిని వీడి యుండఁ గల ♦ దా! పరుగెత్తెను దేరు వెంట సం
తత గుణరామ సింధువునఁ ♦ దన్మయమైన మదీయ దృష్టి ఏ
కతమున వేరు గాఁగలదు! ♦ కన్నుల చూపిక రాదు వెన్కకున్. 64

తే. కోటి చంద్రులు సరిరాని ◆ కోమలుండు
సుందరాంగుండు నఖిరాముఁ ◆ జొచ్చె దృష్టి
నాదు చూడ్కులు మఱి రావు ◆ నాకు, రాఘు
వుని మనోహర రూపమే ◆ పొందె వాని. 65

తే. సురతతికి మానవాళికిఁ ◆ జూడ్కి యైన
రాముఁ డేగఁగ వెను వెంటఁ ◆ బోమె మేము
అనెడి గతి దృష్టి యేగె రా ◆ మయ్య వెంట
సుందరాకృతి మఱిగిన ◆ చోటు విడదు. 66

తే. ఆరు వే లేండ్లు పుత్రార్థి ◆ యైన దృష్టి
నిత్యమును రాముఁ గాంచెడి ◆ నియత దృష్టి
చూచి నంతనె యుప్పొంగు ◆ చుండు దృష్టి
స్థిరముగాఁ బొందె రాముని ◆ స్నేహ మిపుడు. 67

తే. పృథివి నధిపులు నూతన ◆ ప్రియులు గారె
ఋణము ఋణమునఁ గ్రొత్తయై ◆ క్రాలు రాము
దివ్య సౌందర్య లహరిలోఁ ◆ దేలి యాడు
దృక్కు లిక రావు మరలి నా ◆ దిక్కు రావు. 68

తే. నా యదియె దృష్టి యని, తల ◆ పోయ రాదు
నాది నాకడ నుండుఁగా, ◆ నాది కాదు
రాఘవుని దైన దృష్టి యా ◆ రాముఁ జేరె
దాని మమకారమునఁ జేసి ◆ తలఁచు చుంటి. 69

తే. దుష్ట, ధర్మ విహీన, ని ◆ కృష్ట జీవ,
కైక, నికఁ జూడ నొల్లక ◆ కదలి పోయె
మరలి రాదింక నా దృష్టి ◆ మరలి రాదు
జన్మ రహితంబుఁగా రాము ◆ సంక్రమించె. 70

తే. దానఁ జేసియె నిన్నైనఁ ◆ గాన కుంటి
లోక భర్తను గనినట్టి ◆ నీకు నేనె
దుఃఖ మొనఁ గూర్చి యుంటిని ◆ దోషి నౌట
నన్ను ముట్టఁగ రాదని ◆ యెన్న వలదు. 71

తే. రాముఁడే వచ్చి తాఁకినఁ ♦ ప్రాణ ముండు
రాడుగా వాఁడు నిలువదు ♦ ప్రాణ మింక
కొంత తడవైన నిలచెడి, ♦ కూర్మి నీవు
రాము మాతరో తను వంట, ♦ రమ్ము రమ్ము. 72

తే. భాగవతులు స్పృశించిన ♦ భార ముడుగు
ననుచు నడిరేయి విలపించు ♦ నతివఁ బిలుచు
కాళ రాత్రిగ నుండిన ♦ కాల గతిని
దశరథ నృపుండు శ్రీరామ ♦ తత్పరుండు. 73

తే. అంత కౌసల్య భర్తప ♦ ర్యంక మూని
రాము నెడఁ బాటు సహియింప ♦ రానిదయ్యె
విభుని సంతాప మగ్ను నే ♦ వించు చుండి
తగిన యుపచర్య నొనరించుఁ ♦ దాప ముడుగ. 74

తే. ఆమె యిల్లాలు తన మృదు ♦ హస్త యుగళి
భర్తను స్పృశించుఁ ♦ బరితాప భారముడుపఁ
దానుఁగూడ విలాపించు ♦ తరుణ మందు
భర్త దరిఁజేరి నడిరేయి ♦ భార్య యగుట. 75

కౌసల్య విలాపము

తే. పుత్ర శోకార్త కౌసల్య ♦ పుడమి ఱేని
దుఃఖితునిఁ గాంచి పలుకాడఁ దొడఁగె నంత
రాజ! కైక చేసెను జేయ ♦ రాని కీడు
పురుష సింహంబు శ్రీరామ ♦ నర వరునకు. 76

తే. కుబుసమును వీడి పన్నగి ♦ కూడె నింట
ఎట్టి యిక్కట్టులను నన్నుఁ ♦ బెట్టునో కద!
వనికిఁ బంపుట కంఱె నా ♦ వత్స రాము
భరతునకు సేవ సేయుచుఁ ♦ బురము నందె 77

తే. బిచ్చ మెత్తుచు బ్రతుకంగ ♦ నిచ్చ గించి
యుండ నిచ్చిన నాముందె ♦ యుండు వాఁడు
కైక వర మట్టిదే యైనఁ ♦ గన్న బిడ్డ
కనులు కెడఁబాటు గాకుండ ♦ మనెడి వాఁడు. 78

ఉ. *సవ్వడి లేదు యీవనులు ♦ జానకియున్ రఘురామ లక్ష్మణుల్
జవ్వన మందుఁ బొందు సుఖ ♦ సంపదలన్ విడనాడి యెట్లహో
అవ్వని కంద మూలము, ల ♦ హార్నిశలున్ భుజియించి యుందురో
నొవ్వక; దండ్రి చేతకుఁ ద ♦ నూ విభవంబులఁ గోలి పోదురో. 79

ఉ. ఎన్నఁడు చూతునో రఘు వ ♦ రేశుని మోము, మనోజ్ఞ కాంతి సం
పన్నము, నంబుజాతుని, శు ♦ భ ప్రద బింబము, సుప్రసన్న భా
వోన్నతి సంప్రయుక్తము, ప ♦ యోధర నీల విలాస వంతమున్
సన్నుతమున్ శివంకరము ♦ స్వర్ణ విభూషణ దీప్య మానమున్. 80

శా. రారా! నా సుకుమార సుందర తనూ ♦ లావణ్య విభ్రాజితా
ఈ రాజుం గనుమోయి; విహ్వలుఁడు, పో ♦ నీ నన్ను జూడంగ రా;
నీ రాజ్యంబున నున్న నీ ప్రజల నే ♦ నిం, జూడఁగా, రమ్ము; వీ
రా! రాముండవు; వేరు సార్ధకముగా♦ రారా కృపా మూర్తివై. 81

ఉ. నిన్నెడఁబాసి రామ! జన ♦ నీ జనకుల్ కడుఁ గుందుచుండి రా
పన్న శరణ్య! జీవతతి ♦ పాయఁగ నొల్లదు నీదు పొందు; నీ
వెన్నఁడు వచ్చి నా యెడి ర ♦ హించెదో! బాలకు రీతి నుండెదో
మన్నన ముద్దు లిచ్చెదవో ♦ మాతకు? మా పతి వీవ రాఘవా. 82

ఉ. రాముఁడు లక్ష్మణుండును ధ ♦ రాసుతయున్ దన వెంట రా వనీ
సీమకుఁ బోవుచుండె ననుఁ ♦ జేర నయోధ్యకు వచ్చు నెన్నఁడో
సామజ యానుఁడై; సతత ♦ సర్వ శుభంకర మూర్తిగాఁగ రా
రాములు రామ రాయల, శి ♦ రంబున నేసలఁ జల్లు నెన్నఁడో. 83

ఉ. ధీరుఁడు వీరుఁడయ్యుఁ గడ ♦ తేరఁడు రాజ్య రమా విభూతి, గం
భీరుఁడు లక్ష్మణాన్వితుఁడుఁ ♦ వీడెను రాజ్యము సర్వమున్; ధను
ర్ధారి! సతీ సమేతుఁడయి ♦ తాత నుడిన్ వని కేగుచుండె; నా
మార సమాన కాంతి సుకు♦మారుఁడు రాముఁడు పాదచారియా. 84

తే. సర్వ శాస్త్ర విశారద ♦ సద్గుణుండు
దీర్ఘ బాహుండు, వీరుండు ♦ ధీయుతుండు
రాముఁ, డేనాఁడు వచ్చునో ♦ రామునిఁ గన
భ్రతికి యుందున యీ దుఃఖ ♦ భార గరిమ. 85

---

* సవ్వడి = జాడ

తే. ఏక పుత్రుని విశ్లేష ◆ శోక వహ్ని;
మండు వేసవి సూర్యుని ◆ యెండ వలన
దగ్ధమౌ భూమి వోలె హృ ◆ దంతరమ్ము
కాల్చి వేసెడి భరియింపఁ ◆ గలిగి బ్రతుక. 86

ఉ. అంకమునన్ మెలంగి తమ ◆ యమ్మల పాలను ద్రావు పాపలన్
గొంకక వేటు చేసితి నొ ◆ కో! ఋధ బాధను వార లేడ్చినన్
జంకక పాలగుబ్బలనె ◆ శస్త్రమునన్ బెకలించి యుంటినో
యింక మఱేమి చేసితినొ ◆ యే భవమందునఁ, బుత్రుఁ బాయగన్. 87

ఉ. వారలు పుణ్యవంతులు ఋ ◆ ష్ర ప్రద రాఘవ రాముఁ డీ పురిన్
జేరి, వనాంతరంబు విడి, ◆ శ్రీకర రాజ్యరమా కరంబుఁ, జేఁ
జాటిన దానిఁ గైకొనఁగఁ ◆ జాలిన, పర్వ దినంబుఁ జూచు, న
వ్వారలు; నేను జీవములఁ◆బాయక యుందునె యంత కాలమున్. 88

ఉ. మంగళమో ఋభాకర! సు ◆ మంగళ మో యఖిలావనీ విభూ!
మంగళమో మునీంద్ర నుత ◆ మంగళ మో సుకుమార రాఘవా!
మంగళమో మహాత్మ జన ◆ మాన్య, సుమంగళమో నృపాల యన్
మంగళ వాక్యముల్ బలుకు◆మాతగ నెన్నఁ డయోధ్య నుందునో. 89

మ. అనుచున్ ధారణ సేయ సాఁగె రమణున్; ◆ ధ్యానించు గౌసల్య రా
ముని, ఛత్రాన్వితు, రాజ రాజు సుతునిన్, ◆ పుత్రున్, సతీయుక్తునిన్
వనవాసం బొక రేయి యందుఁ గలయై ◆ ప్రాణేశ్వరిన్ లక్ష్మణున్
గొని రాముం డరుదెంచు దృశ్యము గనున్ ◆ ఘోషన్ విలాపించుచున్.

సుమిత్ర యోదార్పు

తే. అనుచు విలపించు కౌసల్య ◆ కా సుమిత్ర
పలుకఁ దొడఁగెను మధుర సం ◆ భాషణములఁ
పూర్వ జన్మ సుకృతమె! యే ◆ పుణ్య ఫలమె
రామ తత్త్వం బెఱిఁగిన ◆ రామ యామె. 91

ఉ. ఏల? విలాప మీ పగిది, ◆ నే నెడఁ బాయనె లక్ష్మణున్ సుతున్
బాలురు రామ లక్ష్మణులు ◆ పాయని కూర్మి వనీ నివాసులై
లీలఁ జరించి వత్తు రవ ◆ లీల నయోధ్యకు, రాజ మాత కాఁ
జాలుదు వమ్మ నీవు, రఘు ◆ చంద్రుఁడు క్షేమముగాఁగ వచ్చెడిన్.

తే. దోర్బలుండయ్యుఁ దాను ని ♦ ర్దోషి యయ్యు
దశరథుని బాస సత్యమై ♦ తనర, వనికి
ధర్మ మార్గ చరుండు నీ ♦ తనయుఁ డేగె
నతని వెంటాడె లక్ష్మణుం ♦ డనఘ మతిని. 93

తే. స్వీయ ధర్మంబు నెఱవేర్చు ♦ శ్రేష్ఠుఁ డతఁడు
అతని వెంటాడి నిజ ధర్మ ♦ మాచరించు
లోకులకు మార్గ దర్శియై ♦ నా కుమారుఁ
డనఘుఁ డదె, లాభమో వాని ♦ కనవరతము. 94

ఉ. కానన సీమ యందుఁ గడ ♦ గండ్లఁ దలంపక పోదు సీతయున్,
గాని స్వకీయ ధర్మమె సు ♦ ఖంబుగ నెంచిన దౌట భర్తతో
డానుఁ జరింపఁగా వనికి ♦ ధర్మ గతిం జనె, వీరు మువ్వురున్
బూనిన వారు ధర్మమునె ♦ పొక్కఁగఁ జెల్లునె వారి నెంచుచున్. 95

ఉ. ఎంతటి వాఁడొ రాఘవు డ ♦ హీన గుణుం డపరాజితుండు నీ
4½ వింతగ నేడ్చెదేల? యతఁ ♦ డే పురుషోత్తముఁడైన వాఁడు, లో
కాంతము ధర్మ సత్యములె ♦ యాతనికిన్ ధనమైన వాఁడు, సృ
ష్ట్యంతమునన్ వెలుంగు పర ♦ మాత్ముఁడు రాముఁ డనంతుఁ డాద్యుఁడున్.

సీ. తన తీవ్ర కిరణాలఁ ♦ దపియింపఁ జేయఁడు
రవి యెన్నఁడేని శ్రీ ♦ రామ విభుని
శశి శీత కిరణాల ♦ శైత్యోపచారియై
రహిఁ గాఁగిలించు శ్రీ ♦ రామ విభుని
యుక్త శీతోష్ణ సం ♦ యుక్తుఁడౌ ననిలుండు
సోమెడి వాఁడు శ్రీ ♦ రామ విభుని
ధర్మ రక్షణ దీక్ష ♦ ధర్మంబు తోడయి
రక్షించు చుండు శ్రీ ♦ రామ విభుని

తే. అడవిఁ బెరిగిన వృక్షంబు ♦ లాకుల గమి
తరుణ కిసలయ మిళిత శీ ♦ తాంశు తతియు
గంధ వాహను మందమౌ ♦ గతియు సతము
రంజితునిఁ జేయు ధార్మికు ♦ రామ విభుని. 97

మ. పురుష వ్యాఘ్రము,స్వీయ భావు బల దర్పోపేతుఁడున్, శూరుఁడున్
వరదుండున్, రిపు సూదనుండు, బహు ది ర్వ్యాప్తాన్వితుండున్, వనీ
చరుఁడౌచున్ బదు నాలుగేండ్లు గడుపున్ ర సంపత్కరుండౌచు నీ
ధర శాసించెడి వాఁడు రాఘవుఁడు స ర త్యంబిద్ధి కౌసల్యరో. 98

తే. పంచ భూతాత్మకుండైన ర ప్రభు వరుండు
సకల లోకైక దైవంబు ర సర్వ విదుఁడు
నఖలుఁడు ననంతుఁ డాది నా ర రాయణుండు
రాఘవునిఁ గంటి వీవు శ్రీ ర రామ జనని. 99

తే. వనికి వెంటాడి జానకి ర చనిన యట్లు
$\frac{44}{15-16}$రాజ్య లక్ష్మీయు వెంటాడె ర రామ విభుని
దుర్లభం బేమి లేని యీ ర దోర్బలుండు
మా విభుం డయోధ్యా పతి, ర మరలి వచ్చు. 100

చ. *రవికిఁ ప్రభాకరుండు, సుర ర రాజునకున్, సురరాజు, భూమికిన్
$\frac{44}{15-16}$భువి, యనలుండు వహ్నికిఁ, ప్ర ర భుండు నియంతకుఁ, గీర్తి కీర్తికిన్,
దివికి దివంబు, శ్రీకి సిరి, ర దివ్యుఁడు, దైవత దైవతంబు, రా
ఘవుఁ డపరాజితుండు కడ ర గండ్లను గాంచునె? యెప్పుఁడేనియున్.

ఉ. వచ్చెడి వాఁడయోనిజయు ర ఖ్యాతయు వెంబడి రా, నయోధ్యకున్,
సచ్చరితుండు, నీదు పద ర సన్నిధి, గేల్ మొగిడించు వాఁడు; రా
లచ్చి, ధరా, ధరాత్మజలు, ర లాలన చేయఁగ నేలువాఁడు, నీ
మెచ్చిన కూర్మి పుత్రకు, న ర మేయునిఁ, గాంతువు రాము మాతరో.

తే. కనుల పండువుగాఁ, గనఁ ర గలుగు దీవు
రామ నరపాలు రాజ్య వి ర భ్రాజమాను
సర్వ లోకైక రంజిత ర సార్వభౌము
వగవఁ దగు నొక్కొ నీ విటు ర పరమ శీల. 103

చ. అనుచు సుమిత్ర పల్కిన, మ ర వో వచనంబుల నాలకించి, నె
మ్మనమున శాంతిఁ బొంది, వ్యధ ర మానుచుఁ గంటను నీరు, గార్చ దా

---

*"తస్య నామ మహద్యశా", "తం దైవతానాం పరమం చ దైవతం" "యస్మిన్ ద్యౌ: పృథివీ చాంతరిక్షంచ" "ఏకోవిష్ణు ర్మహాభూతం ప్రథగ్భూ తాన్య నేకశ" అను శ్రుత్యర్థము లిట సుమిత్ర నోటి నుండి వాల్మీకి చెప్పించెను.

జనుత రాము మాత, అల ♦ శంబర మీయని శారదాభ్రమో
యను గతి దుఃఖవర్జిత, ము ♦ ఖాబ్జమునన్, హృది నిల్పు రాఘవున్.

బ్రాహ్మణుల అనుభూతి - శ్రీరామ వన ప్రస్థానము

తే. తల్లి దండ్రులు తనయునిఁ ♦ దలఁచి తలఁచి
యిట్టుగ విలపించుట సహజ ♦ మెంచఁ బ్రకృతిఁ
గాని యా అయోధ్యను వ్యథఁ ♦ గననివార
లెవ్వరును లేరు రాఘవు ♦ హృదిఁ దలంచి. 105

చ. పుర జను లెందఱో విమలుఁ ♦ బూజ్యుని వీడఁగ లేరు, వెంబడిన్
బరు విడుచున్న వారు కని ♦ బ్రాహ్మణ వృద్ధుల నాగు మాగు మం
చఱచుచు వచ్చువారి రథ ♦ మంతట డిగ్గియు వారు మువ్వురున్
మరలరు వెన్కకున్ వనము ♦ మార్గమునం జను పాదచారులై. 106

తే. సత్త్వగుణ మూర్తులా ద్విజ ♦ సత్తమాళి
పరువు లెత్తుచుఁ దన వెంటఁ ♦ బడుచు రాగ
రథముపై నుంట తప్పని ♦ రాముఁ డెంచెఁ
గాని వ్రత భంగ మనుచు వె ♦ న్కకుఁ జనండు. 107

తే. దూర మందున్న బ్రాహ్మణ ♦ వార మెల్ల
తన్నుఁ జేరంగ మెల్లఁగాఁ ♦ దరలు చుండె
వృద్ధులును జ్ఞాన మూర్తులుఁ ♦ బెద్దలు నగు
వారు కలిసెడి గతి భక్త ♦ వత్సలుండు. 108

తే. రాముఁ జేరంగ గబ గబ ♦ బ్రాహ్మణ తతి
నడువ నుంకించి పదముల ♦ నిడుచు వేగ
దాశరథి సద్గుణంబుల ♦ దలఁచి తలఁచి
పొందు నాత్మానుభూతినిఁ ♦ బొక్కు మిగుల. 109

ఆ. *నిన్నుఁ బాయ మాకు ♦ తెన్నేది రాఘవ
కన్న తండ్రి మమ్ము ♦ కరుణఁ జూడు

---

*80-85 $\frac{45}{15\text{-}17}$ (నాయమాత్మా ప్రవచనేన లభ్యః నమేధయాన బహు నాశ్రుతేన "యమే వైష వృణుతే తేనలభ్యః." ఇతి శ్రుతి వాక్యము–ఆత్మ వేదాధ్యయనమున లభింపదు. బుద్ధి బలమునను, విశేషశ్రుతి వలనను లభించునదికాదు. ఎవరు తన్ను వరింతురో వారికే లభ్యము.)

మరలి రాగదయ్య ; మమ్మేల రామయ్య
నీవు లేని చోట ; నిలువలేము. 110

ఆ. బ్రాహ్మణులము మేము ; బ్రహ్మణ్యుఁడవు నీవు
జీవితాశయంబు ; చేడ్పడంగ
నిన్ను వీడఁ గలమె ; నీవుండు వని మాకు
సౌఖ్యధామము గద ; సత్యశీల. 111

ఉ. ఎవ్వని నామ సంస్మరణ ; మెప్పుడు జ్ఞానులు సేయు చుందురో
ఎవ్వని పాద పూజలఁ ద ; రింప భవాబ్ధిని భక్తులెంతురో
ఎవ్వని సేవకై సత మ ; హీన తపంబున మౌనులుందురో
అవ్వనజాక్షు వీడఁ గల ; మా? నిను వీడఁగలేము రాఘవా! 112

ఆ. అఖిల కర్మ తతియు ; యజ్ఞంబు యాగంబు
అగ్నిహోత్రములును ; నా యనంతుఁ
గనఁగ గాదె, నిన్నుఁ ; గాంచి యీ జన్మనె
పూర్వ సుకృతి; వీడి ; పోవఁ గలమె? 113

తే. వాజపేయంబు సల్పిన ; పరమ చత్ర
ములివె, తగుల కుండఁగ నెండ ; పూజ్య మేము
పట్టఁగా వెంట నున్నవి; ; పరమ పురుష
నీదు సంశ్లేషమును వీడ ; రాదు రామ. 114

తే. వృద్ధులము మాదు మాటల ; వినుము రామ
మరలి రమ్మయోధ్యకు రామ ; మరలు మింక
బ్రాహ్మణుల, మమ్ము, నీ యను ; రక్తుల మము,
పౌర జనముల వీడుట ; పాడి యగునె? 115

చ. నిగమము లన్నియున్ బలుకు ; నిత్యు డనంతుఁడు సృష్టిమూలమౌ
సగుణుఁడ వీవ నిన్ వలచి ; సంతసమున్ నినుఁ బాయకుంటయే
సుగతిగనెంచు భక్తులము ; చూపుము నీ యనురాగ మింక, మా
కగు గతి వీవ కర్మముల ; కందవుగా శరణన్నఁ జాలుఁగా. 116

చ. భువిజము లేడ్చుచున్న యవి ; బోరున, ఘోషవినంగ నెంచవో
యవి చరియింపఁ జాలక, త్వ ; దాశ్రయముం గొని వెంట నుండ అ

వ్వె వివాఁగముల్ చరింప వహా ♦ వీటికి రమ్మని పిల్చుచున్న వా
రవము వినంగ నోఁగద చ ♦ రాచర రక్తక దీనరక్తకా ! 117

తే. సర్వ భూతానుకంప య ♦ శఃప్రకాశ !
వత్స ! విను, మా విలాపంబు, ♦ వనికిఁ బోవ
వలదు వలదింక రమ్మింక ♦ పట్టణమున
కనుచు రాఘవు వెంటాడి ♦ రా, జనమ్ము. 118

తే. బ్రాహ్మణుల నూరడింపకఁ ♦ బరగనొనె
ఆగు మాగుము రామన్న ♦ యన్న తెఱఁగు
నంత తమసా నదీ తీర ♦ మడ్డు వచ్చె
రవియు రాఘవు గతి నెంచి ♦ భువిని వీడె. 119

ఆ. తనదు విధులఁ దీర్చి ♦ తమసా నదీతటి
విశ్రమించె రామ ♦ విభుఁడు నాఁడు
రథము దారిఁ బట్టి ♦ బ్రాహ్మణ వర్గము
పౌర తతియుఁ జేరి ♦ నారు రామ. 120

రాముఁడు - తమసా తీరము

ద్వి. వనవాస దీక్షకుఁ ♦ బ్రారంభ దినము
జన రాముఁ డా లేయి ♦ జలకంబె త్రావి 121

తన తమ్మునిం గాంచి ♦ తగు రీతిఁ బల్కెఁ
బెనగొను వాత్సల్య ♦ మును బొంది యంత 122

చ. వనమున కేగి యుంటి నని ♦ వార్తక మందున తండ్రి దుఃఖమున్
గను, మితిమీరు శోకమునఁ ♦ గన్నులు చిల్లులు పోయి దృష్టిఁ బా
యును గద ! తల్లి ఖేదమున ♦ కుందునె యంతు; తలంప వారి, నీ
కును వ్యథ గల్గు; నా భరతు ♦ కూర్మి శమింపగఁ జేయు వారలన్.

ఉ. ఇంటిఁ దలంపఁ బోకు మిక ♦ నీ పదునాలుగు వత్సరంబులున్
జంటగ నుండఁగాఁ గలుగు ♦ సౌఖ్యము నీ వొనఁగూర్చి నావు నే
నొంటరినై చరింపఁగల ♦ నొక్కొ ! ధరాత్మజ రక్తుణార్ద్ర మీ
వుంటివి తోడు రాగ వని ♦ నుంటిని ధైర్యముఁ బూని లక్ష్మణా.

చ. అని నయ వాక్యముల్ పలుకు ♦ నా రఘురాముని కంత లక్ష్మణుం
డనుపమ భక్తి గూర్చె నపు ♦ డాకుల ప్రక్కలు మంత్రిఁ గూడి పా
వన *తమసా నదీ తటిని ♦ భద్రగతిన్ జనకాత్మజాయుతుం
డినకుల వంశజుండు పవ ♦ ళించె సుఖాస్పద నిద్ర పొందుచున్. 125

తే. లక్ష్మణుండు సుమంత్రి వి ♦ లక్షణముగ
ధాత్రి నిదురించు శ్రీరామ ♦ దంపతులను
కఱవు దీరంగఁ గనులార ♦ గాంచి రాము
శయన సీమ విభూతిఁ బ్ర ♦ శాంతిఁ గనిరి. 126

తే. తనివి దీరక యొక మారు ♦ దాశరథిని
జానకీదేవి నొక మారు ♦ సంభ్రమమునఁ
గాంచి, నిర్వుర నొక్కటఁ ♦ గనెడి వారు
పూర్ణ సౌందర్య విభవాను ♦ భూతిఁ బొంద. 127

ఉ. శ్యామల దేహకాంతులు ది ♦ గంతములన్ ప్రతిబింబితంబుఁగా
వ్యోమతలానఁ జుక్కలకు ♦ నుజ్జ్వల కీర్తినిఁ జక్కఁజేయుచున్
రామను గూడియున్న రఘు ♦ రాముని దివ్యతనూ విలాసినిన్
భూమిని పవ్వళించిన వి ♦ భున్ గని కాంతు రలొక్య సద్రతిన్. 128

ఉ. సీత పదాబ్జ మంజుల రు ♦ చిన్ గనుచున్, హృదయానుభూతిమై
చేతము పల్లవింపగ, ని ♦ శన్ దిరుగాడుచు గస్తి, రాము వి
ఖ్యాత గుణానుభూతియును ♦ గాంచెడి లక్ష్మణుఁ డా సుమంత్రుతో
పూత చరిత్రు రాఘవు న ♦ పూర్వ గుణంబులఁ జెప్పి చెప్పుచున్.

రాముఁడు పౌరులను వీడుట

ఆ. తెల్లవారు జాము ♦ తెలివొంది రాముండు
చెట్ల క్రింద నిదుర ♦ చెందు ప్రజలఁ
దన్ను వీడలేక ♦ వెన్నంటి వచ్చిన
పౌర తతినిఁ గాంచి ♦ పల్కు నంత. 130

---

*తమసానది గంగ కుపనది. ఇపుడది Toas అని పిలువఁబడు చున్నది.

చ. మనలఁ ద్యజింప లేక యిటు ♦ మానక వచ్చిరి, నాదు మాటలన్
వినక, వనీ నివాసమునఁ ♦ బెద్దయుఁ గాలము పెక్కు చిక్కులన్
గనుట సమంజసంబె మన ♦ కర్మము వెంబడి వచ్చి పీరలున్;
గను మదె వృత్తు మూలములఁ ♦ గాంచిరి నిద్దుర, వీడి వాడలన్. 131

ఉ. బత్తిని వచ్చువారి విడి ♦ పాఱుట ధర్మమె! వీరి రక్షణా
యత్తుల మౌచు నిత్యము వ ♦ నాంతర సీమఁ జరించు నెట్లు? వీ
రిత్తరి వారి పట్టు విడ ♦ నెంచ రయోధ్యకు రమ్ము రమ్మటం
చొత్తిడి సేయు వార లహా ♦ హా, నిరపేక్షులు వీర లెల్లరున్. 132

ఉ. తల్లులుఁ దండ్రులున్ సతులు ♦ తమ్ములు నిండ్లును మిత్ర వర్గమున్
గల్ల యటంచు నన్ను విడఁ ♦ గా మది నొల్లక వెంట నంటు వీ
రెల్లరు, స్వీయ గేహముల ♦ కేగుట కేయది మార్గ మెంచ? నే
నొల్ల, నయోధ్య కేగుట క ♦ హా! మరలించుట యెట్లు వీరలన్. 133

ఉ. వారలు గాంచకుండ జన ♦ వాసము లన్నియు దాఁటిపోఁ దగున్
దారి గ్రహింప లేని గతిఁ ♦ దాఁటఁగ నౌను నదీ నదంబులన్
వేరగు రథ్య తేరు నడి ♦ పించుచుఁ జూపుచు నన్య మార్గమున్
బోరుల వెంటఁ గొంట తగు ♦ నా! యది ధర్మముగాదు లక్ష్మణా.

ఉ. పుర జను లెల్ల సౌఖ్యమును ♦ బొందెడి రీతిఁ జరింపఁగాఁ దగున్
ధరణి విభుండు, వీర లెటు ♦ ధారుణిపై శయనించి వారహో
శిరముల క్రిందఁ జేతు లిడి, ♦ చెచ్చెర నిండ్లకు వీరి బంపుచే
పరమ పవిత్ర ధర్మము, శు ♦ భ ప్రదమౌ, మనకున్, జనాళికిన్. 135

ఆ. నిదుర లేవకుండ ♦ నిదురించు వారలు
గానకుండ, మనము ♦ గడఁగ వలయు,
ననిన వెంటఁ దేరుఁ ♦ బనిచె సుమంత్రుండు
నుత్తర దిశ కరిగి ♦ యున్న తెఱఁగు. 136

తే. అడవి కేగిన ధర్మంబు ♦ విడువ లేక
భక్త తతి మోహనార్ధంబు ♦ భక్త భక్తుఁ
డయ్యు దక్షిణ దిశఁ బట్టిఁ ♦ యరుగఁ బూనె
రాఘవుఁడు తేరుపై వెల్గు ♦ రాక మున్నె. 137

తే. భక్త కోటి సురలు ♦ వడసిన వరమును
జన్మ కారణమును ♦ సఫల పరుప
రాముఁ డరిగె వనికి ♦ రాకుండ వెలుతురు
పౌర జనుల కాంక్ష ♦ భంగ పఱచి. 138

పౌరుల విశ్లేషాక్రందనము

ఆ. తెల్లవారె నంతఁ ♦ దెలి వొందె దిక్కులు
పౌర జనము గూడఁ ♦ బాసె నిదుర
రాత్రి యందుఁ గనిన ♦ రాఘవు నిప్పుడు
గాన లేక జనులు ♦ దీనులై రి. 139

మ. అకటా! నిద్రను జోగియున్న మము భ ♦ క్తాళిన్ విసర్జించి పో
సుకరం బయ్యెన రామ! మా నిదుర యే ♦ శుద్ధాత్ము సంశ్లేషమున్
నికటంబున్ విడఁ జేసె, దుర్గతిని సుం ♦ తేనిన్ గనఁ జాలమే
యికఁ జూడం గల మొక్కొ! చూడక ఋణం ♦ బే యైన జీవింతుమా.

ఉ. కానగ రాదు నీదు రథ ♦ గమ్యము ధూళియుఁ గానరాదుగా
కానన సీమ నిన్నెటుగ ♦ గాంతుమొ? ఎచ్చటఁ గాంతుమయ్య! నీ
యానన సుందరామృత మ ♦ హోబ్ధి మునుంగుచుఁ దేలు మా కికన్
దీనుల మోములన్ గన, ని ♦ దే చననౌ గద! నీ యయోధ్యకున్.

ఉ. ఏటికి పాడు నిద్దుర? అ ♦ రే! మము నిట్టుగఁ బాడుసేసె, ఏ
నాటికి దీర్ప్ము బాహు, రఘు ♦ నాథుని మే మికఁ గాంచ నోతుమో
మాటలు వేయు నేల, రఘు ♦ మాన్యునిఁ గానక, యింటి కేగుటా?
నీటనొ మంటనో దుముక ♦ నేరమొ ఎట్టులొ చచ్చుచో తగున్. 142

ఉ. భూజములార! మీ దరి వి ♦ భుం డొరిగెన్ గద రాత్రి నిద్రకై,
వ్యాజము లేక మమ్ము విడి, ♦ భక్త జనావన రక్షకుండు, న
వ్యాజ కృపాంతరంగుఁడు, ప్ర ♦ భాకర తేజుఁడు, రామచంద్రుఁ డా
రాజ కులావతంసుఁడు ప ♦ రారిగ పోయిన దారిఁ దెల్పరే. 143

శా. మోమున్ జూడక పోయినన్ సరె, సరే ♦ పూజార్హ పాద ద్వయీ
ధామంబందున నిల్వకున్నను, సరే ♦ త్వద్భక్త బృందమ్ములన్
స్వామీ ప్రోవ దలంప వేనియును, నీ ♦ పాదాబ్జ చిహ్నంబులేన్
రామా చూడఁగ నోచమైతిమి కదా ♦ రామయ్య చూపింపుమా. 144

తే. గగన మందున్న ఓ విహం ♦ గమ్ములార
దాశరథి పోవుచున్నట్టి ♦ దారిఁ గనరొ
చూపుడీ మాకు మా రామ ♦ భూపు నెలవు
పోయి వత్తుము కొనిపోవఁ ♦ బురికి వాని. 145

ఉ. పూత నదీ నదంబు లవి, ♦ పుణ్యము నెంతఁగఁ జేసి యున్నవో
స్నాతుఁడు కాగలండు రఘు ♦ నాథుఁడు వాని జలంబులందు, వి
ఖ్యాత నగాగ్రముల్ పసిడి ♦ కాంతుల నీనుచు నాకశయంబులౌ
సీతకు, రామ భద్రునకుఁ, ♦ జేసినవో యవియుం దపంబులన్. 146

తే. అడుగు నడుగున వేయుచు ♦ నడవి నెంత
దూర మేగితివో యంత ♦ మేర పుడమి
పూతమై ధన్యతను గాంచు ♦ పో! పురాణ
పురుష! నీవె మమ్ముల వీడి ♦ పోవఁ దగునె! 147

ఉ. మోస మెఱుంగ నేర్పు న ♦ మో యను వారల బ్రోవువాఁడ, హ్యా
ద్వాసముసేయు వాఁడ, యిటుఁ ♦ బాయఁగ నీకెటులాయె మమ్ము నీ
దాసుల; నీ గుణంబులు, స ♦ దా యనుభుక్తములే స్వరూపమున్
వాసము దూర మాయె పుర ♦ వాసుల కేమని పల్కఁగాఁ దగున్.

తే. నిర్వికల్ప సమాధి, ని ♦ ర్నిద్రుఁ గాంచు
యోగి; యేమరి నిద్రలో ♦ జోగి చెడును
నీదు సాన్నిధ్య మందుండి ♦ నిన్నుఁ గనక
నిదురఁ జెందిన మాగతి ♦ యదియ కాదె. 149

తే. దీర్ఘకాల సంశ్లేష సం ♦ తృప్తి పెచ్చు
పెరిగి, నిర్లక్ష్యమున నిద్ర ♦ మరగి నారు
భక్తులంచని నీమోహ ♦ వశులుగాఁ బ్ర
ప్రత్తి స్థిరముగా విశ్లేష ♦ బాధ నిడితొ! 150

తే. నిన్ను నిర్లక్ష్య మొనరించి ♦ నిదురఁ బోవ!
వారి నిర్లక్ష్య మొనరించి ♦ పాటి నావు
భక్తులము తుమార్తులమును ♦ భక్త భక్త
పడనున్నావు? తుమియించి ♦ జాడఁ జెపుమ. 151

ఉ. మాయలమారి వై తివొకొ ♦ మత్తునకున్ గురిసేసి మమ్ము వే
ఱాయఁ దలంచితో నిదురఁ ♦ ఱాయడు పొరు డొకండుగూడ మా
దాయల వీడి వీడి ధన ♦ ధాన్యములన్ బురి నిండ్ల సర్వ మీ
వేయని మేము రా వనికి ♦ నీ విటు మమ్ము బరిత్యజించెదే! 152

తే. లేదు మోసంబు, నీ యెడ ♦ లేదు లేదు
నిన్నుఁ గనకుండ నిదురించి, ♦ నిన్ను మేమె
వీడి నారము, మము నీవు ♦ వీడలేదు
ఏమరిన దోషమునఁ గల్గె ♦ నీ యవస్థ. 153

ఉ. ఏడి రఘూద్వహుం డనుచు ♦ నేడ్చెడి ఆంఁడ్రకుఁ బిల్లవాంఁడ్రకున్
వీడితి మాతనిన్ వనిలొ ♦ వేడుకతో జనినాము వెంట, నం
చాడగ నోరు రాదు, నిజ ♦ మాడిన వారు సహింతురే మమున్
వీ డెటఁ బోవు?, రాము వని♦వీడుచు వచ్చిరె యంచు దెప్పరే. 154

తే. రాము విశ్లేష దుఃఖంబు ♦ రామల కహా
ఇంతయని చెప్పఁ గల వార ♦ లెవరు లేరు
ఏడి రాముం డనంగ మే ♦ మేమి యనుట
ఎటుగ నోదార్చఁగాఁ గల ♦ మేము వారి. 155

తే. మున్ను విరజా నదిని దాఁటి ♦ పుడమిఁ బుట్టి,
యిపుడు తమసా నదిని దాఁటి ♦ యేగి నావొ
ఘోర కానన సీమ వై ♦ కుంఠ మనఁగ
మా సతీ నాథ? జానకీ ♦ మాతఁ గూడి. 156

మ. అనుచున్ బౌరులు భక్తి తత్పరులు స ♦ ఖ్య స్ఫూర్తి భావింఁప్రు రా
ముని, విశ్లేషము నోర్వ లేక యపుడే ♦ మూర్ఛిల్లుచున్ లేచుచున్
గనలేమిం దమ రాము సత్పురుషునిన్ ♦ గాంతాయుతున్ రాఘవున్
వనజాతున్ భువనైక సుందరుని ది ♦ వ్యానంద సంధాయినిన్. 157

ఉ. దైవము దూరి కొంత వడి ♦ దైవ విధిం తలపోసి పోసి, వా
పోవుచుఁ, దేరు జాడల న ♦ పూర్వగతిన్ గమనింప లేక, స
ర్వావయ పీడకున్, దగిలి ♦ అంతకు మించి చరింప లేక, "దే
వా! వరదా! కృపా పర! ద♦యన్ గనుమీ కరుణాపయోనిధీ" 158

ద్వి. అని యిట్లు దుఃఖించి ♦ యా పౌరు లెల్ల
చనినారు మరలుచు ♦ సాకేత పురికి. 159

చ. వెల వెల లాడుచున్న పుర ♦ వీధులు, నిర్జన రథ్య లెల్ల వ్యా
కులతను జాటు చుండెఁ దమ ♦ కొంపల కేగఁ దలంపరై రి పౌ
రులు కడు వాడి పోయిన న ♦ రోరుహమా; శశి లేని రాత్రియా?
జల రహితాబ్ధియా? యనఁగ ♦ జాలు నయోధ్యను జూచి యేడ్చుచున్.

చ. ధనమున కాట పట్టులు, ని ♦ శాంత సుఖాస్పద స్వీయ వేశ్మముల్
కని కని యెట్టులో తుదకుఁ ♦ గాంతలఁ బుత్రులఁ జేరిరా ప్రజల్
మనముల కెక్కు రాఘవుని ♦ మాన్య గుణంబులు, సంస్మరించుచున్
గనులకుఁ గట్టు రామ నర ♦ కాంతుని బింబము నందు లగ్నులై. 161

సీ. వనమును విడనాడి ♦ భవనంబులం జొచ్చి
ప్రమదంబు నొంద రీ ♦ పౌర జనులు
ఇండ్ల కేగియుఁ దమ ♦ యిల్లాండ్ర గురుతించి
పలుకాడఁ జాల రీ ♦ పౌర జనులు
బంధు మిత్రుల తోడఁ ♦ బరిచయ వాక్యముల్
నోరార పలుక రీ ♦ పౌర జనులు
4 7/19 ధన ధాన్యములు సంప ♦ దలు గల్గినను వాని
భరియింప నెంచ రీ ♦ పౌర జనులు

తే. దాశరథి లేని పురము, సీ ♦ తమ్మ లేని
యిల్లు, సౌమిత్రి లేనట్టి ♦ యీ పురాన
రాఘవుఁడె సర్వముగ నెంచు ♦ ప్రజకు నీ ప్ర
పన్నుల కెటుగ శాంతి సం ♦ ప్రాప్త మగును? 162

ఉ. రామ పదాబ్జ మంజుల ప ♦ రాగ పరీవృత చిత్త బంభర
4 7/19 స్తోమము లీ పురీ జనులు, ♦ చూడరు, చూచియు గుర్తు పట్ట రా
ఖామల స్వీయ పత్నులను, ♦ బంధువులన్, సుత మిత్ర వర్గమున్
ప్రేమను, బిల్వ రెవ్వరిని, బెన్నిధి ముట్టరుగా విరక్తులై. 163

తే. ఎటుగ రాఘవేతర మాత్మ ♦ కెక్కు నొక్కొ
4 8/1-4-5 ఆత్మ నాథుని విశ్లేష ♦ మతిశయించె

శ్రీ అంతకును మించి భార్యలు ♦ నా ర్తి గుందు
చుండిరి రఘు రాముఁ దలఁచి ♦ చూడ లేమి. 164

పురస్త్రీల ఆక్రందనము

ఉ. వంటలు లేవు భార్య లహా ♦ వండరు పెట్టరు భోజనమ్ము, వెన్
వెంటను బోయి రాఘవుని ♦ వీటికిఁ దోడ్కొని రాక ఊరకే
ఒంటరిగా నిటుల్ మరలు ♦ టొప్పునె? ఓ మగవారలార! ఎ
ట్లింటికి వచ్చినారు? తగు ♦ నే? యెటు వీడిరి రామచంద్రునిన్. 165

తే. ఇల్లు నిల్లాండ్రు సిరియు వే ♦ రెటకుఁ బోవు?
మరలి నారొకో రాముండు ♦ మరల కుండ?
నెట్టి దురదృష్ట మని పల్కి ♦ యేడ్చు సతుల
మాటలు ములుకు లైనవి ♦ మానసముల. 166

ఉ. రాముని వెంట భర్తలు స ♦ రాసరి వెళ్ళిన వారలౌట నా శ్రీ
రాముని వెంటఁ దోడ్కొనుచు ♦ రాఁగల రంచని వేచియున్న ఆ
రామ లయోనిజాపతి ప ♦ రాయణ చిత్తలు, నిస్పృహోత్కులై,
వేమరు, ప్రశ్న *వేళు రెటు ♦ వీడిరి రాఘవు నంచు భర్తలన్. 167

తే. అన్న వెనువెంట వనికేగి ♦ యచట సతము
జానకీరాము పదసేవ ♦ సలుపఁ గలుగు
అతఁ డొండె సత్పురుషుఁ డీ ♦ యవని యందు
ధన్యుఁ డా లక్ష్మణుం డిల ♦ ధన్యతముఁడు. 168

ఉ. కానన సీమ యందు తరు ♦ కాండములున్ గడు పుణ్యవంతముల్
జానగు మోము రాముఁ దమ ♦ ఛాయల ఛత్రము వట్టు పూలతో
వాని పదార్చనన్ సలుపుఁ ♦ బండ్ల నివేదన మూను, దావి సం
ధాన మొనర్చు ధూపమును, ♦ దాల్మి వసించుచు జానకీశుతో. 169

తే. పద్మినీ కన్య యెంతటి ♦ ప్రమద వతియొ
జానకీ రాఘవులఁ గూడి ♦ జలక మాడు
ఆ వనీ నదీ నదముల ♦ యందపూర్వ
గతిని, మును జన్మనాటి స ♦ త్కర్మ ఫలమొ. 170

(* ఉ. ఆంధ్ర భాషానుశాసనము. పే. 297)

ఉ. రాముఁడు స్నాన మాడెడి పు ♦ రాణ నదీ నద వారి పూరముల్
నోముల నెన్ని నోచిన, వ ♦ నూన గతిన్ భువనైక సుందరీ
రాముఁ డరణ్య వాసుఁ డయి ♦ రాఁ దమ చెంతకు, జన్మమూలమౌ
ఆ మహనీయ రాఘవ ప ♦ దాబ్జము లంటదె గంగ నేఁడిటుల్ ? 171

ఉ. కొండలు లోయలున్ గుహలు ♦ కొండకొనల్ ఫల పుష్ప శోభితా
ఖండల సుందరాకృతులఁ ♦ గానన మందున, విందు సేయు, వే
దండ చయంబులున్ నెమలి ♦ తండములున్ విహగంబు లెల్ల రా
ముండు లభించె నంచు ముద ♦ మొందుచు, వానికిఁ, గూర్చు మోదమున్.

ఆ. ఇవియు నవియు ననఁగ ♦ నేల ప్రకృతి యెల్ల
'రామ! రామ! రమ్ము ♦ రామ! రామ!'
$\frac{48}{11}$ యనుచుఁ బిలిచి కెరలి ♦ అర్చన సల్పెడి
అతిథి గాగ నెంచి ♦ యమలు రాము. 173

తే. ఎచట రాముండు వసియించు ♦ నచట భయము
$\frac{48}{13}$ లేదు, లేదు పరాభవ ♦ మేది గాని
అతఁడు పీరుండు శూరుండు ♦ నతుల మూర్తి
అతని చెంతనె నివసింప ♦ నగును మనకు. 174

తే. జాగు సేసిన బహు దూర ♦ మేగు నతఁడు
$\frac{48}{18}$ శీఘ్ర గతిఁ బోయి రామునిఁ ♦ జేర వలయు
ఆ మహాత్ముని పదసేవ ♦ అఖిల సుఖ క
రమ్ము నాతండె నాధుండు ♦ సుమ్ము ప్రజకు. 175

తే. అతఁడె గతి, పరమగతియు, ♦ నతఁ[illegible] సుమ్ము
$\frac{48}{18}$ జనకజా సేవ సేయుచు ♦ మన[illegible] మేము
జనకజా పతి సేవించి ♦ మనుడు మీరు
జనకజా రాఘవులఁ గాంచ ♦ జనఁగ నౌను. 176

తే. అడవియం దుండియును, రాముఁ ♦ డనవరతము
$\frac{48}{19}$ మిమ్ము దీవించు మీ క్షేమ ♦ మే తలంచు
సీతయును మమ్ము దీవించి ♦ క్షేమ మెంచు
భక్త భక్తుండు మరచునే ♦ భక తతుల. 177

ఉ. రాముఁడు లేని రాజ్యమున ♦ రా దిక సౌఖ్యము, పోదు దుఃఖమున్,
రామునిఁ బంపెఁ గైక వన ♦ రాజ్యము నేలఁగ దుష్ట బుద్ధియై
మేమిక నుండ జాల మిట ♦ మీరును మేమును బోవఁగాఁదగున్
సోమ నిభాననున్ గలియ, ♦ స్రుక్కఁగ నౌనె యయోధ్య నీగతిన్. 178

తే. రాము లక్ష్మణు సీతను ♦ రాజు వనికి
నక్రమంబుగఁ బంపించి ♦ వక్రగతిని
అవును గసాయి వానికి ♦ నప్పగించి
నటుగ భరతుని చేఁ బెట్టె ♦ నిటుగ మనల. 179

స్త్రీల అనుభూతి

తే. పూర్ణ చంద్ర నిభాస్యుఁడు ♦ పూజ్యతముఁడు
శ్యామ వర్ణుండు శత్రు సం ♦ హారకుండు
పద్మ పత్రాక్షుఁ డాజాను ♦ బాహు బలుఁడు
సత్య సంధుఁడు మధుర సు ♦ భాషణుండు 180

తే. విమల పూర్వాభిభాషియు ♦ విక్రముండు
సౌమ్యుఁడును సర్వజనులకు ♦ చంద్ర సముఁడు
పురుష సింహుండు లోకైక ♦ పురుష మూర్తి
ఆ మహా రథుఁ డటవీ వి ♦ హారుఁ డగుట
నెంతొ కాంతార సీమ శో ♦ భించుఁ గాదె! 181

తే. ననుచు రాముని వనవాస ♦ మాత్మ నెంచి
కొంత వడిఁ గుందు చుందురు ♦ కొమ్మ లెల్ల
సఖ్య వాత్సల్య భావ సం ♦ స్మరణ మూని
పరితపింతురు విశ్లేష ♦ భావ గరిమ. 182

తే. రాఘవు గుణానుసంధాన ♦ రంజితాత్మ
లగుచు నుందురు కొంద రా ♦ యతివ లపుడు
రామ సంశ్లేషమునె కోరు ♦ రామ లతని
మోము సౌందర్య మాత్మాను ♦ భూతి బొంది. 183

తే. కైక దుర్బుద్ధిఁ దలపోసి ♦ కైకఁ దిట్టి
దశరథునిఁ దూలి నిరసించి ♦ తమ్ముఁ దాము

రాము విశ్లేషమున దుఃఖ ♦ రాశులై రి
రాఘవుఁ దలంచి వా రను ♦ రాగమయులు. 184

తే. రాము విశ్లేష వహ్నా యే ♦ రాజి రాజి
దిక్కు-లకుఁ బ్రాకె, దివి, ర క్త ♦ దీప్తిఁ గాంచె
ననఁగ, సాంధ్య రాగంబు సు ♦ వ్యాప్త మా యె
దినకరుం డంతలోఁ జనె ♦ తేజుఁ బాసి. 185

చ. తన కుల గౌరవంబు సత ♦ తంబు వహించిన రాఘువాన్వయం
బున కిపు డెట్టి చే టొదవె ♦ పో యని, సర్వ గుణాభి రామునిన్
జనకజ నెంచి వారిఁ గనఁ ♦ జయ్యనఁ గానన సీమ కేగెనా
యన రవియుం, జనెన్, విడిచి♦యంత, నయోధ్యను, నుగ్రమూ ర్తియై. 186

ఉ. పొంగిన శోక వాహిని, న ♦ పూర్వముగాఁ దలమున్క వేయుచున్
భంగ హృదంతరంగ బహు ♦ భారమునన్ విలపించు చుండె నె
బ్బంగిని, రామచం♦ద్రు వన ♦ వాసమునన్ విడియుంట యంచు వే
భంగుల, నాయ యోధ్యఁ గల♦ ప్రాణి సమూహము దుఃఖరూపమై. 187

తే. దినకరునిఁ గాంచనట్టి దు ♦ ర్దిన మనంగ
శశియు నక్షత్రములు లేని, ♦ నిశ యనంగ
చివరవర కెండిపోయిన ♦ చెట్టనంగ
పాడు గుడివో లె నుండె నా ♦ పట్టణంబు. 188

తే. రెండవ దినంబు వనికేగి ♦ ఱేని సుతుఁడు
కాని విశ్లేష దుఃఖమ్ము, ♦ పోను పోను
వృద్ధి యగుచుండెఁ బ్రజలకు ♦ వెనుక కింక
రాఁడుగా, రాముఁడని తోఁచెఁ ♦ బ్రజకు నేఁడె. 189

అయోధ్య రూపఱుట

తే. రాము జగతీ పతినిఁ బాసి ♦ రా, యయోధ్య
పౌరులు, హృదయ వేదనఁ ♦ బాయఁగలరె
మరలఁడా రాముఁ డని విని, ♦ మరులు గొన్న
ప్రజలు తిరుగాడు చుండిరా ♦ రథ్యలందు. 190

చ. వెలవెల లాడు నల్దిశలు, ♦ వేడి వెలుంగును దీప్తిఁ బాసె, చు
క్కలు గ్రహముల్, త్యజించినవి ♦ కాంతిని, చీఁకటియే ప్రకోపమై
కలకల లాడుచుండు పురి ♦ కాంతునిఁ బాయుట, శోక సాగరం
బిలను, నయోధ్యయే యనఁగఁ ♦ బెంపటి రూపటియుండె నెంతయో.

తే. శశ్వ దిక్ష్వాకు వంశ్రతి ♦ శంకుతార
బుధుఁడు గురుఁడు కుజుండును ♦ మొదలుగాగ
గ్రహము లన్నియుఁ జంద్ర సం ♦ గతిని బొందె
గలసియో దృష్టినో వక్ర ♦ గతినో యిపుడు. 192

తే. సకల కోసల తార వి ♦ శాఖ, దివిని
ఉండెగా, విధి నటుగ, న ♦ యోధ్య కరయ;
దశరథుండైన గ్రహ గతి ♦ చాఁటఁ గలఁడె
రాజరాజైనఁ గాకున్నె ♦ గ్రహ వశుండు? 193

తే. అటవికిం జనె రఘు రాము ♦ నంటి వెంట
ఆ అయోధ్య యందుండెడి ♦ యతుల శోభ
వనినిఁ గల, వృక్ష, మృగ పక్షి ♦ వర్గ మెల్ల
సలిపెనా తపమును బూర్వ ♦ జన్మలందు? 194

జాన పదులు

ఆ. కోడి కూఁత వేళ ♦ వీడుచుఁ బ్రజలను
వెడలి నారు వార ♦ లడవి త్రోవ
జనపదంబు లెన్నొ ♦ చర చర చాఁటిరి
ఆల మంద ధూళి ♦ యలము చుండ. 195

ఉ. కోమలుఁ డీ ధరాధిపుని ♦ కూరిమి పుత్రుఁ డతుల్యుఁ డెంచఁ చా
నీమము నీతియుంగల పు ♦ నీతుఁడు, ధార్మికుఁడున్ జితేంద్రియుం
డీ మహి కెల్లఁ బ్రాజ్ఞుఁడు, న ♦ హీన పరాక్రమశాలి రామునిన్
గామ వశుండు, తండ్రి యిటు ♦ కానన సీమకుఁ బంపు టొప్పునే. 196

మ. అనుచున్ నీల తనూ విలాసు, గుణ రూ ♦ పానంద మూర్తిన్ మహా
ఘనునిన్ వీరుని జానకీ యుతుని లో ♦ క త్రాణ దతున్ మహా
త్ముని సంసర్గము గోరు జానపదు లెం ♦ తో కూర్మిమై రామునిన్
గనుచున్ బోవుచు నున్న వారు, రథ మా ♦ ర్గంబందు, వెంటాడుచున్.

ఆ. దుష్ట చిత్త కైక ♦ దుర్బుద్ధిఁ గోరెఁ బో;
యిటు ప్రవాస మంప ♦ నేల నృపుఁడు
ఎవఁడు వీడుఁ బుత్తు? ♦ నీ దృశుఁ బుడమిపై
దశరథుండు కాము ♦ వశుఁడు కాక! 198

చ. జనక తనూజ, సాధ్వి, సతి, ♦ సౌధనివాసిని, సుందరాంగి హా
వనమున కేగు చుండె, సుఖ ♦ వంతముగా మను సీత కష్ట జీ
వన మిక నే విధిన్ గడుపు? ♦ భర్తను వీడక వెంటనంపె; పూ
తను వని కీగతిన్ బనుప ♦ ధర్మమె, కైక కతాన భూపుఁడేన్. 199

జనపదులను మరలించుట

ద్వి. అని జనపదముల ♦ జనులాడు చుండ
వినుచుండి రథముపై ♦ వెడలు రాముండు 200

పల్లె పట్టుల నెన్నో ♦ పట్టణంబులను
మెల్ల మెల్లగ దాఁటు ♦ మేదినీశుండు. 201

ఆకు మళ్ళను దాఁటు ♦ నందందు జనము
రా కుమారుని గాంచి ♦ రథము వెంటాడు. 202

రాముండు ప్రజలట్లు ♦ రాకుండ వెంట
పలుకాడు సత్ప్రేమ ♦ చిలుకరించుచును. 203

చ. నా యెడ నాదు రాజ్యమున ♦ నా ప్రజ చూపు మహానురాగమున్
బాయఁగఁ జాల! నే తలఁతు ♦ పాలిత లోక సుఖంబె సర్వదా
నా యటవీ, ప్రవాసము చ ♦ నన్, మిము నేల నయోధ్య జేరెదన్
ఖాయము మీర లిండ్ల కరు ♦ గందగు నింక సుఖాభిలాషులై. 204

రాముఁడు జన్మభూమినిఁ బాయుట

ఉ. పౌరుల వీడి జానపద ♦ వర్గములన్ మరలింపఁ జేయుచున్
తేరునఁ బోవు కానన గ ♦ తిన్, వడి, దాఁటు నదీ నదంబులన్
వీరవరుండు రాఘవుఁడు ♦ పేర్మి దలంచుచుఁ దండ్రి యానతిన్
భూరమణీశు నాజ్ఞఁ దన ♦ పూర్వుల నెల్లర, సత్యసంధులన్. 205

ఉ. కోసలరాజ్యమున్ సుమ ని ◆ కుంజ, లతా రమణీయదేశమున్
భూసురకోటియుక్తము ప్ర ◆ పూతము గోకులసేవితంబునున్
దాసజన, ప్రకీర్ణ ధన ◆ ధాన్య సుమంచిత దానపూర్ణమున్
వాసిని గన్న స్వీయధరఁ ◆ జూసెను, రాముఁడు దాఁటి యెల్లలన్.

ఉ. పాయుచు జన్మభూమి హృది, ◆ భారమునొంద, నయోధ్యవంక కా
ప్యాయముగాగఁ జూచు, సుమ ◆ వాటికలన్ దలపోయు, ప్రేముడిన్
రాయలనెంచు, భక్తి; హిత ◆ రాజిఁ దలంచు మైత్రి; కానకున్
బోయెద వచ్చెదన్ మరల◆మొక్కెద నీకిదె నా యయోధ్యరో. 207

తే. అని అయోధ్యకు ప్రొక్కుచు ◆ నట వసించు
దేవతతిఁ దలంచుచు ప్రొక్కు ◆ ధీరవృత్తి
మానవాకార మూనిన ◆ మహితమూర్తి
లోకవిధి గాఁగ, మానవ ◆ లోకసరణి. 208

ఆ. జనని జన్మభూమి ◆ స్వర్గతుల్యము గద
ఎంతవారికైన ◆ నీ ధరిత్రి
వాని వీడ నెవఁడు ◆ వంతకు గుటికాఁడు
తనువు దాల్చువాఁడు ◆ ప్రాజ్ఞుఁడైన. 209

తే. పసిఁడి వన్నె చీరను దాల్చి ◆ భక్తిఁ దూర్పు
కన్నెపట్టిన హారతి ◆ గాగ నుదయ
కాంతి చూపట్టు పొలములఁ ◆ గాంచి కాంచి
పల్లెపట్టుల దాఁటెను ◆ ప్రభువరుండు. 210

గంగా నదీతీరము

తే. దాఁటి, తమస, వేదశ్రుతిని ◆ దాఁటి, దాఁటి
గోమతిని, స్యందికను దాఁటి ◆ కూర్మిఁ గనిరి
పూత గంగానదీతీర ◆ పుణ్యభూమి
శృంగిబేర పుర సమీప ◆ గంగవాటి. 211

మ. హరి పాదోద్భవమై మహోశివుని మూ ◆ ర్ధాలంకృతంబై సదా
సుర సంసేవితమై మునిప్రకర సం ◆ స్తుత్యంబునై శుద్ధమై
పరమానందకరమ్మునై ధవళమై ◆ పాపఘ్నమై పారు శ్రీ
కర గంగాతటి విశ్రమింపఁ దలఁచెన్ ◆ శ్మానాధుఁ డారేయికిన్. 212

తే. గంగ ఒడ్డున విపులమై ♦ క్రాలుదాని
ఇంగుదీ వృక్షమూలంబు ♦ నెంచినారు
అలపులను వాయ విశ్రమ ♦ స్థలముగాగ
తేరు దిగి చెట్టు క్రిందకుఁ ♦ జేరినారు. 213

రాముఁడు - గుహుని భక్తి

ఉ. ఆ వనరాజు, రాఘవుని ♦ యాత్మసఖుండు, గుహుండు, వించు స్వీ
యావని గంగయొడ్డునఁ బ్రి ♦ యాన్వితుఁడై రఘురాముఁడుంట, వే
త్రోవనుబట్టె మంత్రితతి ♦ తోడ సబాంధవ సేవకుండునై
పావన జానకీశు, భవ ♦ బంధ విమోచను, రాముఁ గాంచఁగన్. 214

చ. కరములఁ జేర్చి యాదల నె ♦ కాయకి వచ్చెడి పాదచారినిన్
చిరసఖు నా నిషాదకుల ♦ సేవితుఁ గాంచుచు, దూరమందు, సో
దర సహితుండు రాఘవుఁడు ♦ తా నెదురేగుచు, భక్తభక్తుఁడై
యరమర వీడి వేగఁ జని ♦ యా గుహుసన్నిధి నిల్చు నంతటన్. 215

మ. తన ముందుం గల రామచంద్రుఁ గని చిం ♦ తం జిక్కి వెన్వెంటనే
*మనసారన్ దమిఁ గౌఁగిలించి పలుకున్, ♦ మా పట్టణం బేను నా
జనముల్ సర్వము నీ యధీనమె చుమా ♦ సాగింప నీయాజ్ఞలన్
వినుమీ భక్తుఁడ కింకరుండ నిను నే ♦ ప్రేమింతు రామప్రభూ! 216

మ. అకళంకా! భవదీయమూర్తి కిటఁ దా ♦ సోహమ్మునన్ గల్గి నీ
నికటం బందున నిల్పి ని న్నతిథిగా ♦ నేఁ గొల్వఁ గాఁ జేన, నా
సుకృతం బెట్టిదో! పూర్వజన్మమున దా ♦ సుం డెంతొ పుణ్యంబు చే
యక, లభ్యంబగునే మదీయ వని ని ♦ న్నర్చింపఁగా రాఘవా! 217

ఉ. స్వాగత మో రఘూత్తమ, వి ♦ శాంపతి సత్తమ! లోకనేత! సు
స్వాగత మయ్య, మా విభుఁడ ♦ వై, మము నేలగదయ్య రామ నా
స్వాగతమున్ గ్రహింపు మిదె ♦ సర్వము నాయది నీదికాదె, అ
భ్యాగతి వోలెనై న గొను ♦ మయ్య, మదీయ సపర్యలన్ ప్రభూ! 218

---

*"స్నేహపూర్వ మనుధ్యానం భక్తి రిత్యభిధీయతే." స్నేహపూర్వకధ్యాన మునకే భక్తి యని పేరు.

తే. ఆరయు మయోధ్యఁగా శృంగి ◆ బేరపురము
నేనొ నీ కింకరుండను ◆ స్నేహితుండ
అర్ఘ్య మిదె గొమ్ము పడసా ◆ హారము లివె
రాజ రాజేంద్ర ! కొనుమయ్య ◆ రామచంద్ర ! 219

తే. ఆరగింపుము దేవరా ◆ ఆరగింపు
హృదయ నైవేద్యమున వీని ◆ నిచ్చుచుంటిఁ
దెచ్చియుంటిని సుఖళయ్య, ◆ దెచ్చినాఁడ
వాజులకు మేఁతయునుఁగూడ ◆ భక్తితోడ. 220

ఉ. భక్తుఁడ, కింకరుండ, భవ ◆ బంధ విమోచక రామ, త్వత్పదా
సక్తుఁడ, నాదు రాజ్య రమ ◆ సర్వము నీకిదె యిచ్చినాఁడ సం
సక్తుఁడ రామనామమున, ◆ జానకినిన్, గనఁబోవునాఁడు, నిన్
రక్తిని నాదు నావను స ◆ రాసరి గంగను దాఁటఁ జేయనే. 221

ఉ. నాఁటికి నేఁటికిన్; నిను మ ◆ నంబున నిచ్చలు నిల్పుచుంటి, నే
పూటఁ ద్వదీయ పాదముల ◆ మోపితివో, దయ నాదు నావలోఁ
దాఁటఁగ గంగ, నేను వన ◆ ధాత్రికి రాజుగనైతి నంత, నీ
పాటి యెవండవహో భువి కృ ◆ పాపర ! ప్రాణసఖుండు బంధువున్. 222

ఉ. నావికుఁడన్ నిషాదుఁడ, వ ◆ నంబున, గంగదరిన్, వసించుచున్
నావ యుపాధిగాగ మని ◆ నాఁడను మున్నొక కాలమందు, నా
నావలో గంగ దాఁటితివి ◆ నాఁడు మునీశ్వరుఁ గూడి సీతకై
యీవు, తదాది గాఁగ నిట ◆ నీ వన రాజుగ నైతి నీ కృపన్. 223

ఉ. నీదు కృపా విశేషమున ◆ నే, లభియించిన రాజ్య సర్వమున్
నాదగునే? త్వ దర్చనము ◆ నన్ మనుచుండిన నాకదేల ! నీ
పాద సమాశ్రితుండ, నిదె ◆ భారము వీడితి, భోజనార్థమై
నీదగు సంపదే యిపుడు ◆ నే గొని దెచ్చితి నారగింపుమా ! 224

ద్వి. అని యా గుహుం డన ◆ నానంద మొంది
జనకజా ప్రియుఁ డంత ◆ సరసోక్తిఁ బలుకు. 225

ఉ. ఓ వనరాజ! నీ పలుకు ♦ లొల్లమి సేతునె! పాదచారివై
నీ విటు మమ్ముఁ జూడఁగ వ ♦ నిన్ దయ చేసిన వాఁడ వౌట, సం
భావన సేతు నీ హితము; ♦ పార్థివ ముఖ్యుఁడు తండ్రి యానచే
నే, వని కంద మూలముల ♦ నే తిని యుండఁగనౌ తపస్విగన్. 226

తే. వాజు లవి, దశరథ రాజ ♦ రాజ వరుని
ప్రేమ పాత్రంబు లెంచగా, ♦ వేయఁదగును
మేఁత; వచ్చిన వెంతయో ♦ మేర యిటకు
నిదియ నినుఁ గోరువాఁడ నా ♦ కిదియ చాలు. 227

తే. తురగములు మేయు నంతనే ♦ తుష్టిఁ గందు
అంతియే చాలు వేఱు నే ♦ నభిలషింప
దాన నే సుపూజితుఁడ న ♦ ద్దాన నర్చి
తుండ నౌదు నిజముగ, హి ♦ తుండ వినుము. 228

ఉ. నీదు సపర్య లన్నియును ♦ నే గ్రహియించితి నంచు నెంచుమీ
మోద మొసంగె నీ పలుకు ♦ ముఖ్య సఖా! భవదీయ పాలితుల్
భేదము నొందరంచు విని ♦ క్లేశము లేని నినున్ ద్వదాప్తులన్
నీ ధర గాంచి తృప్తి గని♦నాడ, నివే కడుఁ దృప్తి హేతువుల్. 229

ఉ. నిన్ను మదీయ ప్రాణ సఖు ♦ నే వన రాజుఁగ గాంచఁ గల్గుటే
సన్నుతి నాకు, నీ ధరయు ♦ సంపద, కోశము, సైన్యముల్, సదా
తిన్నగ నుంచి కొమ్ము విను ♦ తిం గనుమీ పరిపాలనంబునన్
మన్ననఁ జూచు వాఁడ, నిటు ♦ మామక రాజ్యముగాఁ, ద్వదీయమున్.

మ. అనుచున్ గౌఁగిటఁ జేర్చు వా గుహు నలౌ ♦ క్యా నందునిన్ భక్తునిన్
ఘనుఁడా రాజ కులీనుఁడా సుగుణుఁడా ♦ కంజాతుఁడా రాఘవుం
డిన వంశోద్భవ రామచంద్రుఁడు నిషా ♦ దేశుండొ భక్తిన్ ప్రభ
క్తిని ధన్యోస్మి యనున్ విభున్ గనుచుఁ దృ♦ప్తిన్ రాము సేవించుచున్.

ఉ. పావన మైతిమో పతిత ♦ పావన, నేను, మదీయ, వంశమున్
భూవలయంబు నందొరులు ♦ పొందని రీతిఁ ద్వదీయ సత్కృపన్
నీ విటు చిక్కినావు, నను ♦ నెయ్యమునన్ గని, కౌఁగిలించి, రా
జీవ దళాక్ష! కింకరుఁడఁ, ♦ జేయఁ గలట్టిది, యానతీగదే. 232

తే. అనుచు గుట్టములకు మేఁత ♦ నపుడె వెట్ట
5/8 గుహుఁడు తెల్పుట పరిచార ♦ కులు ఱణాన
మేఁత నిడి పాలు పోసిరి ♦ మిగులఁ బ్రీతి
భక్తవత్సల రాముండు ♦ ప్రమద మొంద. 233

లక్ష్మణుని సపర్యలు

ద్వి. సౌమిత్రి జాహ్నవీ ♦ జలకంబు దెచ్చి
రాముని పదములఁ ♦ బ్రేమతో కడిగి 234

తడి యొత్తె నంతట ♦ ధర్మ తత్పరుఁడు
వడి వడిఁ జనుచున్న ♦ భాస్కరున్ గనుచు 235

సౌమిత్రి దెచ్చిన ♦ జలకంబుఁ బూని
రాముండు నెఱవేర్చె ♦ సాంధ్య సద్విధుల 236

దివి జాప్తుఁ డా గంగ ♦ తీర్థంబుఁ ద్రావి
రవి యస్తమింపంగ ♦ రాత్రి, తా రాఁగ 237

భూజా సమేతుఁడై ♦ భూ తల్పమందు
పవళించి సుఖ నిద్ర ♦ పడయ యత్నించు. 238

తే. దివ్య మంగళ విగ్రహ ♦ దీప్తి తోడ
పవ్వళించిరి రామ దం ♦ పతు లయోధ్య
స్వీయ సౌధ రాజంబుగా ♦ వృతు మెంచి
సుఖము దుఃఖమ్ము ♦ నొకటియౌ చొప్పు దోప. 239

ఉ. ఎంత మహాత్ముఁడైన నిదు ♦ రింపఁ గలాఁడె తృణాళిశయ్య, గో
5/1 రంత శరీర కష్టము ధ ♦ రం గనఁజాలని రాచబిడ్డ! భూ
కాంతుఁడు కార్య తత్పరుఁడు ♦ కర్మ మెఱిగిన వాఁడు గాన, ముం
దెంతయొ, కార్య భారము వ ♦ హింపఁగ నుండుట, నిద్రపట్టునా! 240

తే. నాఁటి నుండియు వని గమ ♦ నంబు గాన
జన్మ కారణ మాత్మ సం ♦ స్మరణ గలుగు
నా మహాత్మునకు దశర ♦ థాత్మజునకు
నిశ వెడలె చాల నని తోఁచు ♦ నిదుర లేక. 241

ఉ. ధర్మముఁ బూని లక్ష్మణుఁడు ♦ తా నిదురింపక రేయి యెల్ల, స
త్కర్మఁ జరింపనున్న రఘు ♦ కాంతునకున్ జనకాత్మ జాతకున్
దుర్మతు లౌచు నెవ్వరును ♦ దుష్కృతి సేయఁగ రాని రీతిగా
సర్వ జగత్పితన్ మమత ♦ సా రెకు సా రెకుఁ గాంచు గస్తుగా. 242

తే. గస్తు తిరిగెడి లక్ష్మణుఁ ♦ గాంచి కాంచి
వికలతను బొంది గుహుఁ ♦ డంత విన్న వించె
లక్ష్మణా ! సుఖనిద్ర వి ♦ లక్షణముగఁ
బొందఁ దగు నయ్య యిదె, శయ్య ♦ పొందుమయ్య. 243

తే. నిదురఁ జెందుము లక్ష్మణా ! ♦ నేనె రాము
$\frac{5}{4}$ కాచి యుండెద, మేల్కొని ♦ కాచువాఁడ
ఏరి నైనను నెదిరించి ♦ పోరఁ గలను
కలదు నా సైన్య మీవనిఁ ♦ గాపుకాయ. 244

తే. నమ్ముమీ నమ్ముమీ లక్ష్మ ♦ ణా ! నిజంబు
దాశరథి కంటె వేఱుగాఁ ♦ దలపఁ బోను
అతని కంటెను బ్రియతముం ♦ డవని లేఁడు
బాస సల్పెద సత్యమే ♦ బాస సుమ్ము. 245

తే. ఆతని ప్రసాద మొక యింత ♦ అబ్బె నేని
$\frac{51}{4\cdot5\cdot6}$ యశము నర్థంబు ధర్మమ్ము ♦ లలము కొనును
ఆ ప్రియ సఖుని ఆ రాము ♦ నమిత నియతి
ఆ ప్తతతిఁ గూడి కాపాడ ♦ నగును నాకె. 246

తే. జానకీ రాఘవుల ధను ♦ ష్పాణి నగుచు
నేనె నేవించి రక్షింపఁ ♦ బూను వాఁడ
వన నివాసిని, నే వన ♦ పాలకుండ
నిట రహస్యంబు లన్నియు ♦ నెఱుక నాకు. 247

ద్వి. నాస్వామి రక్షింప ♦ నాదు ధర్మంబు
ఆ స్వామి రక్షించు ♦ నర్చించు; జనుల. 248

శ్రీరాముని పవళింపు సేవ

ఉ. ఎవ్వరు నోచి యుండిరి, ర । మేశుని రామునిఁ గొఁగిలింపఁగా!,
నెవ్వరు దేవ దేవుని మ । హేశ్వరు కొఁగిట నుండ నోచ, నౌ
అ వ్యనజాక్షి జానకియె । అట్టి మహా మహితాత్మ; అన్య లిం
కెవ్వరు కాని యీ సుకృతి । నీగతిఁ బొందిరె? నేనె పొందితిన్.

చ. అతులిత రామచంద్రుని, మ । హాత్ముని కోసల పుత్రి పొ త్తిటన్
సతి, తన కొఁగిటన్ బడయఁ । జాలె, మదీయ మదెట్టి పుణ్యమో
అతనిని కొఁగిలించితిని । నాతఁడు నన్నును గొఁగిలించె, శా
శ్వత సుఖదాయకం బిదియ । సర్వ సుఖంబులు నిర్వికల్పమై. 250

ఉ. ఈ పవళింపు సేవఁ గన । నేరికి లభ్యమగున్ గృతార్థుఁడన్
నాపయిఁ గూర్మి నా సఖుఁడు । నా వని, నిట్టుగఁ బవ్వళించె, నా
పాపము వోయి నా సుకృతి । పండిన దిప్పుడు, ధర్మమూనుచున్
గాపరి నౌచు రఘుకునిఁ । గా జరియింపగ నిమ్ము లక్ష్మణా. 251

తే. అని ప్రపన్నుండు గుహుఁ డాడి । యమిత భక్తి
లక్ష్మణుని గూడి విల్లూని, । సూక్ష్మ దృష్టి
నతులితానందకర సుంద । రాకృతులను
జానకీ రాఘవులఁ గావఁ । బూను భక్తి. 252

తే. దివ్య సుందర విగ్రహ । దీప్తిఁ గనుచు
తనివిఁ దీరక సౌమిత్రి । వినఁగఁ బలుకు
జానకీ పతి సద్గుణ । సరణి గుహుఁడు
రాఘవ గుణాను సంధాన । రంజితుండు. 253

తే. లక్ష్మణుండు విని వి । లక్షణ గుణములఁ
బరితపించు, నేలఁ । బాన్పుఁ గొనిన
కర్మవీరు రాముఁ । గాంచుచుఁ గాంచుచు
మాఱు పలికె గుహుని । మాట కంత. 254

తే. అనఘ! ధార్మిక మూర్తి వీ । యటవి మమ్ము
రక్షణము సేయఁ బూనుదె । రాదు భయము
లేదు భీతి యొకింతయు । నీదు చెంతఁ
బరమ పావన మా కిటఁ । బరగు సుఖమె. 255

ఉ. సంతస మందినాడ సుఖ ♦ శయ్య నమర్చితి వెంతొ కూర్మి, భూ
కాంతుఁ డజేయ వీరుఁ డిటు ♦ కానన వృత్తము చెంత నేల వై
నింతినిఁ గూడి పండుకొన ♦ నేనెటు జీవిత సౌఖ్య నిద్రలన్
గాంతు నహో! సపర్యలకుఁ ♦ గా నొక కింకరుఁడన్ తదీయుఁడన్. 256

తే. సంతత పరార్థ రతులకు ♦ సత్య వాక్కె
యబ్బు; వారలే చుమ సుమ్ ♦ హోత్ము లరయ
ఆత్మ సంబోధనము సేయ ♦ ననవరతము
కాల విజ్ఞానముం బొందఁ ♦ గలరు వారు. 257

మ. ఒక వంకన్, రఘు రామ దంపతుల, నెం ♦ తో ఖేదముం బొందుచున్
వికలాత్మన్ గను; భూమి తల్పమున; బృ ♦ థ్వీనాథుఁడౌ తండ్రి జ్యే
ష్ఠ కుమారున్, సుకుమార రాము విడుటన్ ♦ సంక్షోభితాత్ముండుగా
సకలంబున్ ద్యజియించినాఁడొ యనుచున్ ♦ సౌమిత్రి దుఃఖాత్ముఁడౌ.

ఉ. ఎంతటి దుర్దశన్ బడె న ♦ రే, నృపుఁడెంచ! నయోధ్య పట్టణం
బెంత కృశించి పోయెనొ! న ♦ రేశుఁడు ప్రాణము వీడకుండునే
వంతల పాలు చేసి రఘు ♦ వర్యుని రాముని జానకీ సతిన్;
సుంతయు నోచ లేదు, దివిఁ ♦ జొచ్చెడి తండ్రికి చెంతనుండఁగన్. 259

తే. తండ్రి గతియింప, బ్రతుకునా ♦ తల్లు లరయ?
వర పతివ్రత కౌసల్య ♦ బ్రతుకఁ గలదె?
వదలి పుత్రుని భర్తను ♦ బాసి పుడమి
ప్రాణములు వీడకుండునా ♦ పరమ సాధ్వి? 260

తే. తనదు కడ వేరు సుతుఁడొండు ♦ దనరు చుంట
నాదు జనని సుమిత్ర వి ♦ నాశ మొంద
దేమొ! రామ లక్ష్మణులకై ♦ యెద ప్రశాంత
మూని యున్నను బతిఁ బాసి ♦ యుండ గలదె? 261

తే. విభుని దశరథుఁ గోల్పోయి ♦ విధవ యగును
గాదె, యీ భువి సతులెల్ల ♦ కాంతుఁ బాసి
విధవలై దుఃఖితలు గారె ♦ వేడ్క దొలఁగి
మా, యయోధ్యా పురము మాటు ♦ మడఁగి పోవు. 262

తే. తండ్రి కపర కర్మలఁ జేయు ♦ ధర్మ గతికి
నోచి యుండమొ! ఏమొ! మా ♦ నోము లింతె
దూరమున నుండి విలపించు ♦ దుఃస్థితి యిది
ఎట్టి వారికి లభియించు ♦ నట్టి సుకృతి ? 263

తే. వనిని పదు నాలు గేండ్లు ని ♦ వాసముండి
మఱలి అయోధ్యకు వెడలుట ♦ జరుగు నొక్కొ
తండ్రిఁ గని భక్తి మ్రొక్కెడి ♦ ధన్యులమొకొ!
కన్న తల్లుల సంప్రీతిఁ ♦ గాంచఁ గలమె ! 264

శ్రీరాముఁడు గంగను దాఁటుట

ద్వి. అని యిట్లు సౌమిత్రి ♦ అమిత దుఃఖమ్ము
గనుచుండు నంతలో ♦ గడిచె నారేయి 265

కానన ప్రస్థానఁ ♦ గతుని శ్రీరాము
గానంగ వచ్చిన ♦ కరణిగా నినుఁడు 266

పూర్వ దిక్కున కాంతి ♦ మొదలిడునంత
పూర్వ సంధ్యను గర్మ ♦ మున్ నెర వేర్చ 267

మొదలిడు సమయమే ♦ యుదయించె నపుడు
అదె కోకిలా రావ ♦ మధుర గానమ్ము 268

అదె బర్హి నిర్ఘోష ♦ మది యెంత యింపొ
హృదయంబు రంజించు ♦ నీ దృశ్యమునను 269

వడి వడి జాహ్నవి ♦ పాఱెడి గనఁగ
తడయక దీనిని ♦ చాఁటఁగ వలయు 270

అని పల్క శ్రీరాముఁ ♦ డనుజున కపుడు
విని దాని గుహునకు ♦ విశదంబు సేసి 271

వినుచుండ సూతుండు; ♦ వేవేగ మరలి
గనె లక్ష్మణుం డంత ♦ కాకుస్థ వరుని. 272

తే. దేవ నీయాజ్ఞ నెరవేర్చి, ♦ తీర్చి దిద్ది
నావ సమకూర్చినాడ జా ♦ హ్నవిని దాఁట

దృఢతమంబగు నందంపు ♦ పడవ యిదిగొ
సెల వొసంగుము మరియేమి ♦ సేయ వలయు. 273

ద్వి. అని కోరు గుహునకు ♦ వన జాతుఁడంత
పని దెల్పె నావలో ♦ పని ముట్లుఁ బెట్ట. 274

తే. బిగియఁ గట్టిన సీతమ్మ ♦ నగల మూట
దిట్టమగు నాయుధమ్ముల ♦ కట్ట నంత
నావ కెక్కించి గుహుఁ డంత ♦ దేవ దేవు
సన్నిధిని నిల్చె దాసుఁడై ♦ సఖ్య భక్తి. 275

తే. నావ రప్పించి దీర్చితి ♦ వీవు కోర్కె
నైతి కృతకృత్యుఁడను నింక ♦ అవలి కేగు
వాఁడనని, రాజ్య పాలన ♦ గూఢ విధుల
దెలిపె రాముండు గుహునకు ♦ లలిత రీతి. 276

చ. స్ఫటిక నిభాంబు గంగ దరి ♦ చారు తరాంగులు దివ్య సుందరుల్
పటుతర బాహు విక్రమ వి ♦ భాసుర మూర్తులు రామ లక్ష్మణుల్
కటువగు నార చీరలను ♦ గ్రాలుచుఁ బూనిరి మజ్జి పాలతో
జటల, వనిన్ జరింప; ముని ♦ చందము రూపముఁ బొంది రంతటన్.

తే. రాజ్యమును, వీడి సామంత ♦ రాజ్య తతిని
దాఁటి వన రాజధానిని ♦ దాఁటనుండెఁ
గింకరుఁడు గాగ వనరాజు ♦ కెరలి కెరలి;
రాఘవుఁడు నిల్పె రామ సా ♦ మ్రాజ్యము వని. 278

సుమంత్రుఁడు-భక్తి తత్పరత

తే. జాహ్నవిని దాఁటి యి ♦ క పాదచారి యగుచు
విజనమగు చోట నడవిలో ♦ విశ్రమింపఁ
దలఁచు రాము, సుమంత్రుండు ♦ ప్రేమ తోడఁ
జేరి, సెలవేమి, యనుచు కై ♦ జేర్చి మ్రొక్కు. 279

ఉ. మాన్యతముండు సారథి సు ♦ మంత్రుఁడు వృద్ధుఁడు బద్ధ హస్తుఁడై
అన్యుల గొల్వ లేని హృద ♦ యంబున సన్నిధి నిల్చు నంతనే,

వన్య తలంబునన్ విజన ◆ వాటిక నుండెద నింక, నీవు సా
మాన్యుఁడ వయ్య పెద్దవగు◆మంత్రి, వయోధ్యకుఁ బోయి రాఁదగున్.

తే. తేరుతో బని లేదు నా ◆ తీరున కీక
పాదచారిగ నుందు నే ◆ వనము నందు
రాజు గడు మెచ్చు వాఁడవు ◆ రాజ హితమె
కోరు వాఁడవు పురి కింక ◆ జేరఁదగును. 281

తల్లి దండ్రులకు రామ లక్ష్మణుల సందేశము

తే. అనుచు దక్షిణ పాణితో ◆ నతని భుజముఁ
దట్టి సఖ్య భావానంద ◆ ముట్టి పడఁగ
భక్త వరు ముట్టి రాముండు ◆ భక్త భక్తుఁ
డౌచుఁ, దన నిశ్చితార్థంబు ◆ నన గడంగె. 282

మ. తొలిగాఁ బుట్టిన నన్నువీడి యెటుగన్ ◆ దుఃఖించునో తండ్రి, మం
త్రులలో వృద్ధుఁడవున్ హితుండవును సం ◆ తుష్టిన్ నృపుండుండు రీ
తుల, నోదార్చుము జేని, నీ పలుకు లెం◆తో మోదముంగూర్చు, భూ
తలనాథాగ్రణి కంద జేయుము సు◆మంత్రా! నా ప్రణామంబులన్. 283

చ. అమ్మల కీవు మా, వినతు ◆ లందఁగఁ జేయుము; భక్తి తోడఁ గై
కమ్మకు మ్రొక్కి యుంటిమని◆యా మెకుఁ దెల్పుము, దెల్పుమయ్య కే
మమ్మని యా సుమిత్రకును ◆ నంబకు; జెప్పుము పౌర ధర్మముల్
వమ్మొనరింప రాదనుచుఁ ◆ బౌరులకున్ హిత మందజేయుచున్. 284

చ. అడవికిఁ బంపెఁ దండ్రి యని ◆ యీరట బొందుట లేదు, రాజ్యమున్
విడువగ నాయెనంచు విల ◆ పించుట లేదు, పగన్ వహింప బోన్,
గడిపెద మీవనిన్ సుఖము ◆ గా త్రుటిఁగాఁ బదునాలుగేండ్లు, పై
దడయ కయోధ్యలో గురుని◆దల్లులఁ జూతుమటంచుఁ దెల్పుమీ! 285

చ. భరతునిఁ బిల్చి కూర్మి మెయిఁ ◆ బట్టముఁ గట్టుట నాదు కోర్కెగా
గురునకుఁ దెల్పుమీ, కినుక ◆ కున్ బని లేదని యంటినంచు నీ
వెఱుక యొనర్పుమీ, సుఖము ◆ నే, వనిఁ బొందఁగలారమంచు, నా
కొఱకు హృదిన్ వెతన్ గనుట ◆ కున్, ఫలముండ దటంచుఁ జెప్పుమీ.

ఉ. కైక నిమిత్తమై యెటుగ ♦ ఱ్ఱా పతి యాజ్ఞ లొసంగినన్ సరే
నీ కహితంబులైన నవి ♦ నేర్పునఁ జేయుచు ఱేనికిన్ హితం
బే కలిగింపుమీ సఖుఁడ ♦ వీవు నృపాలుని కెప్పు డెంచ, ని
ఱ్ఱాకుల జేమమే తలఁచు ♦ స్వామి పరుండవు నీవ, యీటచే. 287

ఉ. తమ్ముఁడు కైక సూనుఁడు స ♦ ధర్ముఁడు ప్రాజ్ఞుఁడు సత్యసంధుఁడై
యిమ్మహి నేలు వాని కను ♦ మీ జనకున్ గనురీతి భక్తితో
నమ్మల నందటిన్ సమత ♦ నాదరణమ్మునఁ జూడు మంచు, మో
దమ్మున రాజ్య మేలఁదగు ♦ దంచు సుమంత్ర మదీయ వాక్కుగా.

సుమంత్రుని ప్రార్థన

చ. అని పలుకాడు రాఘవుని ♦ నంచిత మూర్తిని గాంచి కాంచుచున్
గనుగవ నీరు నిల్పి యను ♦ కంపయు దుఃఖము పొంగి పొర్లఁ, భ
క్తుని నుడి యాలకింపుము, ర ♦ ఘూత్తమ! నిన్నెదిరించి పల్కు వాఁ
డన? అని యా సుమంత్రుఁడు విఁడన్ దలపోయఁడు రామచంద్రునిన్.

మ. వనవాసంబె సుధర్మ మంచనెడి, నీ ♦ భావంబు మార్పంగఁ జా
లను, నిన్నీ వని వీడి నే మరలఁ జా ♦ లన్, బ్రహ్మ చర్యాది స
ద్గుణ జాలంబు వృథా ప్రయోజనము ♦ గాఁ దోచున్ గదా! నీకె పో
వనవాసంబు ఘటిల్ల సద్గుణచయ ♦ ప్రాప్యంబులా కష్టముల్. 290

ఉ. నిన్నెటు వీడి నట్టడవి, ♦ నే పురికిన్ జనువాఁడ, నీవు లే
కున్న నయోధ్యలో మనుట ♦ యొప్పునె, కైకను గొల్చు వాఁడనై
తిన్నగ నీ హయంబు లికఁ ♦ దేరు, నయోధ్యకుఁ జేర్చు నొక్కొ! రా
మన్నను వీడి! వానిఁ గను ♦ మా యెటులున్నవొ భక్తవత్సలా! 291

ఉ. నీవు రథంబు నెక్క నవి ♦ ని న్నెడబాయఁగ లేక ప్రేముడిన్
ద్రోవను దెచ్చె నిన్నిటకుఁ, ♦ ద్రోసి వనిన్ నిను; నీవు లేక యే
పోవునె తేరు నీడ్చుకొని; ♦ పొమ్మని నన్ దయమాలి మమ్ము, నీ
త్రోవఁ జరించుచున్ బర గ ♦ తుల్ గన నున్నవి భక్తవత్సలా! 292

ఉ. నేను హయంబులున్ రథము ♦ నిన్నెడ బాయక వన్య వాసమున్
బూనఁగ నాజ్ఞ నిమ్ము, రథ ♦ మున్ నడిపించుచు నీదు వెంట నీ
కానన సీమ, దుష్టులు, మృ ♦ గంబులు, దుష్కృతి సేయకుండ వి
ల్లూని, యయోధ్య కేగఁ దుది; ♦ నుందును వెంబడి భక్తవత్సలా! 293

ఉ. పౌరులఁ జూడవో, రథము ♦ పారుచు నుండగఁ బర్వులెత్తుచున్
జేరిరి నిన్ను దుఃఖమునఁ, ♦ జేరిన వారల వీడి యెట్టు లీ
తీరముఁ జేరి యుంటి మవా! ♦ తెరువ నిన్నుఁ గనంగ లేక నీ
వారలు దుఃఖ మగ్నులయి ♦ బాధపుఁ బొందరె భక్తవత్సలా! 294

ఉ. రాముఁడు లేక యుండిన, పు ♦ రం బిక నుండదో భీకరాకృతిన్
సోమునిఁ జుక్కలన్ గనక ♦ సొంపఱి యుండెడి కాల రాత్రిగా
నేమని పోవుదున్ బురికి ♦ నేనెటుఁ జూడఁగలాఁడ దాని, నే
నేమను వాఁడ నిన్ను విడి ♦ యేడ్చెడి వారికి భక్త వత్సలా! 295

చ. బ్రతికితి నిన్నినాళ్ళు బహు ♦ వత్సరముల్ భవదీయ సేవకై
పతితులఁ గావఁగాఁ బతిత ♦ పావన నీ విలఁ బుట్టుదంచు, స
ద్గతులఁ దలంచి తావక ప ♦ దాంబుజ పూజ లొనర్చు చుండి నీ
జత మెలఁగన్ దలంచు నొక ♦ సఖ్యుఁడ భక్తుఁడ భక్తవత్సలా! 296

ఉ. నీ సహవాస మొందితిని ♦ నిన్ను రథంబునఁ దెచ్చి కానకున్;
నీ సరి వారు లేరనఁగ ♦ నెయ్యముఁ జూపితి వింతదాఁక, నిన్
బాసి మనంగ జాలుదునె! ♦ భక్తుఁడ నన్ విడనాడఁ జెల్లునే
దాసుఁడ నీ వియోగ మెటు ♦ తాళగఁ జాలుదు భక్తవత్సలా! 297

శా. రామున్ బుత్రుని వెంటఁ గొంటివి కదా ♦ రాజీవ నేత్రుండు నా
రాముం డేడని నీదు తల్లి యడుగన్ ♦ రాగంబునన్, మారుగా
నేమందున్, నిను మేనమామ గృహ మం ♦ దేడించినా నందునా?
స్వామీ! నిన్ వనమంపు వీడి యటులన్ ♦ సత్యేతరం బందునా? 298

తే. కానఁగ, నగోచరుండవై ♦ కాననమున
దూర మందున్న నినుఁ గాంచు ♦ వారు జనులు
ధ్యేయ మూర్తివి భ్రూకుటి ♦ లేజమందు
నిన్నుఁ గాంచుచు విలపించు ♦ చుంద్రు వారు. 299

తే. నిన్ను విడనాడి పోవ వా ♦ రెన్నో గతుల
మన్ను మిన్నును ముట్టెడి ♦ మహిత రీతి
శోక తప్తులు గారొ; య ♦ శో విశాల?
భక్తవత్సల సత్పరి ♦ పాలకుండ. 300

ఆ. ఇంద్ర లోకమైన, నే నుండఁ దలపెట్ట
నీవు లేని చోట, దేవ దేవ
నీదు సేవ దప్ప, నే నేదియుం గోర
బ్రతికియుంటి, దానిఁ బడయు కొఱకె. 301

శా. ఆర్తత్రాణ పరాయణా! అఘ విదూ, రా! రామచంద్ర ప్రభూ!
5/8 ఆర్తుండన్ భవదీయ పాదముల నే, వా సక్తుఁడన్ భృత్యుఁడన్
గీర్తింతున్ భవదీయ నామమె సదా, క్లేశంబు వోవన్ దయా
మూర్తీ నన్ను రథంబు గుఱ్ఱముల గొంపొమ్మిచ్చి సంశ్లేషమున్. 302

ఆ. పదియు నాలు గేండ్ల, వనవాస కాలంబు
ఋణము గాగ దేవ, సమసి పోవు
కాక వేయి యేండ్ల, గానైన గణియింప
నీదు సేవ కంపె, లేదు సుఖము. 303

రాముని సమాధానము

చ. అనుచుఁ గరద్వయిన్ గలిపి, యార్తిని సత్కృపఁ గోరు భక్తునిన్
దన కడ సేవ సేయఁగ స, దా నృపు నాజ్ఞను గోరు భృత్యునిన్
జన పతి సఖ్యునిన్ హితుని, సత్యవచోనిరతున్ సుమంత్రునిన్
గని యనుకంప పూని రఘు, కాంతుఁడు దెల్పు సుధామృదూక్తులన్.

తే. పరమ భక్తుండవున్ భృత్య, వరుఁడ వంచు
నెఱుకయే నాకు నిన్వీడ, నెంచఁబోను
కాని నాకును దశరథ, క్ష్మా విభునకు
హితము నొక దానిఁ దలఁచి ని, న్నేగ మంటి. 305

ఉ. అంతయు వింటి, నీ వనిన, దంతయు హృద్యమె, కాని యెట్లు భూ
5/2 కాంతుని కైక నమ్మి నొకొ, కానకు వచ్చితి నంచు, సర్వ వృ
త్తాంతము నీ వయోధ్య విశ, దం బొనరింపనిచో, సుమంత్రుఁడా
వంతఁ ద్యజించి పొమ్మిక నృ, పాలునిఁ గొల్వఁగ భర్తృవత్సలా. 306

ఆ. కడచి పోవు త్రుటిని, కానన వాసంబు
మరలి వచ్చి మిమ్ము, పురము నందె
కలసి మెలసి యుందుఁ, గైకొని రాజ్యంబు

గంగా తరణము

ఆ. అనుచుఁ గవచ మూని ♦ అంబుల పొదిఁ దాల్చి
దాల్చి వింటి, ఖడ్గ ♦ ధారు లగుచు
గంగఁ జేరినారు ♦ కాకుస్థవరు లంత
ధాత్రిజాతఁగూడి ♦ దాఁట నదిని. 308

తే. సీతఁ దొలు దొల్త నావ నా ♦ సీనఁ జేసి
లక్ష్మణుం డెక్కి నావ, వి ♦ లక్షణుండు
గుహునకు, సుమంత్రునకు వీడి ♦ కోలు సలిపి
నావలోఁ జేరె రాముఁడా ♦ నదిని దాఁట. 309

తే. తెడ్డు వేయుట తడవుగా ♦ నొడ్డు వీడి
పొంగి పొరలుచుఁ బ్రవహించు ♦ గంగ యందు
చెలగి చెలగాట లాడెడి ♦ లలిత రీతి
కెరటముల మీదఁ బోవ సా ♦ గించె నావ. 310

ద్వి. వనవాస కాలంబు ♦ జనఁగ క్షేమముగ
జనకజ పూజించె ♦ జాహ్నవీ నదిని 311

గంగకు మ్రొవ్వురు ♦ కై మోడ్చి రంత
భంగమ్మ్ము కాకుండ ♦ వనవాస దీక్ష. 312

తే. భద్ర గతి నావ దిగి నారు ♦ పయనమైరి
జనకజకు ముందు సౌమిత్రి ♦ వెనుక భర్త
నడువ సాగిరి సీతమ్మ ♦ అడలకుండ
భాస్కరుఁడు దీప్తి విడనాడు ♦ వఱకు వనిని. 313

తే. రాత్రి వచ్చు నంత ♦ రాచ బిడ్డలు వారు
వృక్ష మూల మందు ♦ విడిసి నారు
విజన భూమి యందు ♦ విపిన మధ్యంబున
తోడు గాన నట్టి ♦ తొలి దినంబు. 314

భక్త వత్సలుండు భక్తుని పరీక్షించుట

ఆ. లక్ష్మణుండు వినఁగ ♦ రాముండు పలుకాడు
మానవుండు వోలె ♦ మాయ నేమొ!

భక్త తతిని దఱచు ♦ వరదుని గతినేమొ
యైహిక గతిఁ దలఁచు ♦ నతఁడదేమొ! 315

తే. మనల రక్షించు వారేరు ♦ గనఁగ లేరు
మనకు మనమే గదా రక్ష ♦ మనఁగ వలయు
తనకుఁదా సీత రక్షించు ♦ కొనఁగ లేదు
కనుక రేల మన మిఁక మే ♦ లొక్కనఁగఁ దగును. 316

తే. పర్ణశయ్యలఁ గూర్పంగఁ ♦ బవలు కాదు
పండుటాకుల పవళింప ♦ వలయు మనము
ఎట్లో యీ రాత్రి యిట నుండి ♦ యేగ వలయు
నంచు రాముండు సౌమిత్రి ♦ కపుడు పలుకు. 317

చ. జనకుఁడు దుఃఖ మగ్నుఁడయి ♦ చక్కగ నిద్దురఁ జెందు వాఁడొకో
మన గతి నిద్రఁ బొందఁడు సుమా! యిఁక కైకయె యొక్కతే కడుం
గను సుఖ నిద్రఁ బుత్రకుఁడు ♦ గాంచెడి రాజ్యము నంచుఁ, దృప్తిమై
తన పతి ప్రాణ సంకట వి ♦ ధానము మాను నటంచు నెంచెదన్. 318

చ. గురుఁడు దివంగతుం డగుట ♦ కున్ మన మీ గతి వన్య భూమిలో
దిరుగుటకున్ బురీ జనులు ♦ తీరని యార్తిని ప్రమగ్నులుంటకున్
భరతుఁడు రాజ్య మేలుటకుఁ ♦ బార్థివ పత్నులు శోక వార్నిధిన్
బరగుటకున్ గతంబు; గురు ♦ పత్నిగఁ గైక యయోధ్యఁ జేరుఁ జే. 319

ఆ. కనక కనక సుతులఁ ♦ గాంచి వృద్ధుఁడు ఱేఁడు
పంచె మనల నిటులు ♦ వనికి నేఁడు
దాన కామ మొండె ♦ ధర్మార్థముల కంచె
దృఢతరమ్ముగుటయె ♦ తెల్లము గద! 320

తే. తండ్రి మాటనుఁ దలఁదాల్చు ♦ తనయు నెవఁడు
మూర్ఖుఁడైనను వనికంపఁ ♦ బూను నొక్కొ
మతి, భ్రమించినదని యెంతు ♦ మనుజ పతికి
కాక మన కిట్టి కష్టముల్ ♦ గలుగు నొక్కొ. 321

ఉ. కైకకు చిక్కి యుండె గద ♦ క్ష్మాతల నాథుఁడు; భూతలేశుఁడై
చేకొనుటన్ సుతుండు ధరఁ; ♦ జెడ్డ తలంపు వహించు నేమొ! ఆ

కైకయె, నాదు తల్లి యెడ ! ♦ కీ డొనరించునొ నీదు తల్లికిన్
నాకును నీకు మేలుగఁ జ ♦ నందగు వెన్కకు నీ వయోధ్యకున్. 322

ఉ. కామిక వృద్ధ రాజు సతి ♦ కైకకు లోఁబడి యుంట వింతయే
రాముఁడు లక్ష్మణుండు మఱి ♦ రారిక నం, చధికార దుష్టయై
యేమి యొనర్చునో సవతు ♦ లిర్వురకున్ భరతాంబ, మాతలన్
జేమము గాగఁ జూడ నతి ♦ శీఘ్రగతిన్ బురిఁ జేరు లక్ష్మణా. 323

చ. భరతుఁడు ధర్మ వర్తనుఁడు ♦ ప్రాజ్ఞుఁడు చూచు మదీయ మాతనున్
కరమనురక్తి నా జననిఁ ♦ గైక సుతుం గని యొప్పగింపుమీ
పరమ సుఖంబుగా భువికిఁ ♦ బాలకుఁ డౌచు సతీ సమేతుఁడై
స్థిర యశముం గడింపుమని ♦ చెప్పుము లక్ష్మణ ! నాదు మాటగా. 324

తే. ఎంత కష్టించి కని పెంచు ♦ నింతి సుతుల
ముసలితనమున వారలు ♦ పుత్రు లగుచు
సౌఖ్య మొనగూర్తురని కాదె ♦ జనని తలఁచు
ఏనొ, తల్లిని విడనాడి ♦ యిటుగ నుంటి. 325

తే. పండిన ఫలంబు చేతిలోఁ ♦ బడెడి వేళ
కాకులో గద్దలో దానిఁ ♦ గైకొను గతి
తల్లి కౌసల్య సుఖమునఁ ♦ దనర నుండ
నడవి ప్రాప్తించె నాకిటు ♦ లామె కుంద. 326

తే. గొడ్డురాలికిఁ గలిగెడు ♦ దొడ్డ బాధ
పుత్రు లుదయించ లేదను ♦ బుద్ధి యొకటె
జనని నను గాంచి పొందిన ♦ సౌఖ్య మేమి ?
సతము నన్నెంచి దుఃఖించు ♦ సరణిఁ దప్ప. 327

చ. విడిచి భయమ్ము నన్ను వని ♦ వీడుము లక్ష్మణ; నాదు రక్షకై
యడవిని నీవు గూడ కడు ♦ నార్తినిఁ బొంద నగత్య మేమి? నే
నెడద నొకింత భీతిఁ గన ♦ నెప్పుడు, క్రుద్ధుఁడనై తినా, త్రుటిన్
బుడమి సమస్తమున్ గెలుతుఁ♦బో యొకరుండ; నయోధ్య లెక్కయా.

ఉ. కాని యధర్మ మార్గమునఁ ♦ గాలిడ నొల్లక వీడి శౌర్యమున్
గానకు వచ్చి నాఁడ మనఁ ♦ గల్గియు రాజ్య రమా విభూతిమై
లోనఁ దలంచుచున్ బరము, ♦ లోకము సాటిఁ జరింప లేదు, నే
బూనఁగ లేదు కోసలకు ♦ భూపతిగా నభిషేక మొందఁగన్. 329

ద్వి. వని నుండఁగా నేల ♦ ననుఁ బట్టి నీవు !
జననికి దుఃఖంబు ♦ సమకూర్ప నేల? 330

జనకజతోఁ గూడి ♦ మనువాఁడ వనిని
జను మయోధ్యకు నీవు ♦ జనకు సేవింప. 331

లక్ష్మణ ప్రపత్తి

ఉ. అన్న తలం పెటింగి కడు ♦ నా ర్తినిఁ గుందుచు లక్ష్మణుండు; రా
మన్న, ఋణంబు వీడము, సు ♦ మా; నిను నేను ధరాత్మ జాత, నీ
సన్నిధి వీడి నీదు పద ♦ సారస సేవ త్యజించి పోవుచో
తెన్నిక నేది యీ, వసుమతిన్ మనఁ జాలమటంచుఁ బల్కెడిన్. 332

ఉ. కాలము దేశ మేల! కల ♦ కాలము నిన్నెడఁ బాయకుంటయే
చాలును మాకు, నీదు పద ♦ సంస్మృతి, సేవలె చాలు మాకు, నీ
లీల లవెట్టి వైన, నెట ♦ లీలఁగ నీవు వసించి యుండినన్
మేలగు మాకు నీదరి, న ♦ మేయ ముదంబున నుంట రాఘవా! 333

మ. వనమైనన్ బురియైనఁ జిచ్చయిన, దే ♦ వా! వార్ధియేయైనఁ గా
ని, నినున్ వీడము, స్వర్గమే అయిన కా ♦ నీ పాప లోకంబె కా
ని, నినున్ బాయగలారమే యెట నహో ♦ నీ వుందు వచ్చోటనే
మనఁగా నెంతుము, నీ పదార్చనమునన్ ♦ మా కయ్యదే సౌఖ్యమౌ.

తే. జలము విడనాడి మత్స్యంబు ♦ చచ్చెడి గతి
రాఘవుని వీడి మేమును ♦ బ్రతుక లేము
తల్లి దండ్రులఁ జూడఁగా ♦ దలఁపు లేదు
భ్రాంతిఁ గనఁ, జూడ శత్రుఘ్ను ♦ స్వర్గమైన. 335

ఆ. నీవు లేని శావు । నిజమగు శర్వరి
యిపు డయోధ్య నిశయె । యెటుల పోదు
శశి విహీనమైన । నిశయందు వసియింప,
నిపు డయోధ్య మాట । యేల నాకు. 336

తే. నీదు అర్ధాంగి వై దేహి । నిన్ను విడునె
$\frac{53}{37-34}$ జనకజకు ఎోలె ననుఁ గూడఁ । గనుము రామ
వేడు చున్నాఁడ విశ్లేష । *భీరువనయి
యిడుము సంశ్లేష సౌఖ్యంబె । యెపుడు నాకు. 337

తే. "అన్యథా శరణం నా స్తి" । యని సుమిత్ర
పుత్రుఁడు ప్రపత్తి సిద్ధుఁడు । పూత చరితుఁ
డనుట తడవుగ మోదఁబు । నందె నంత
భక్త భక్తుండు మఱి యేమి । పలుకఁ గలఁడు? 338

తే. రాఘవు పరీక్ష నిచ్చిన । రామదాసు
మర్కట కిశోర రీతిగా । మసలు వానిఁ
దనదు విశ్లేష దుఃఖమ్ముఁ । గనెడు వాని
రహిఁ జెలంగుచుఁ గాంచె †ప । రంతపుండు. 339

ఉ. శ్రీ రఘురామ! ఓ పురుష । సింహ! మహోత్మ! పరంతపా! విడన్
దీరునె నాకు ప్రాకృతుని । తీరున, కించ సహింప, నంచు నో
దారపు మాటలన్ బలుకు । తమ్ముని రాముఁడు మెచ్చునంత స్తాం
ద్రారుణ దీప్తి వైభవము । నం గనఁగల్గిరి వారు సూర్యునిన్. 340

---

*"పునర్విశ్లేష భీరుత్వం పరమా భక్తి రుచ్యతే"— పరమేశ్వర విశ్లేష భీరుత్వమే పరమభక్తి. "భక్త్యా పరమయావాపి, ప్రపత్త్యా వా మహామునే ప్రాప్యోహం, నాన్యథా ప్రాప్యః మమ కైంకర్య లిప్సభిః"—పరమభక్తిచే గాని, ప్రపత్తిచే గాని, నా కైంకర్యపరులకు నేను ప్రాప్యుఁడను. ఇతరమార్గముల నేను లభింపను.

†పరంతపుఁడు = పరులనుఁ దపింపఁ జేయువాఁడు- శత్రువులను జయించువాఁడు- భక్తులను దఱచువాఁడు.

తే. అరుణ కిరణుండు దీపించు ♦ నంత వార
లడవి మార్గాన పయనమై ♦ యరిగి యరిగి
యమున గంగను గూడు ప్ర ♦ యాగఁ జేరి
యట *భరద్వాజ ఋషి వాటి ♦ కటిగి నారు. 341

భరద్వాజాశ్రమము

తే. బ్రహ్మచర్య వ్రతావలం ♦ బకుని మౌని
పఱి మృగ శిష్య ముని యుత ♦ పరమ ఋషిని
రాగలుఁగు కాల మెఱిఁగిన ♦ యోగి వరునిఁ
గనుచు రాచ బిడ్డలు వారు ♦ కై మొగిడ్చి 342

ఉ. కోసల రాజ పుత్రులము ♦ కూరిమి తండ్రి, యనుజ్ఞఁ గానలో
వాసము సేయ వచ్చితిమి ♦ బ్రహ్మమునీశ్వర! రామ లక్ష్మణుల్
దాసులు వీరు యోగులకు, ♦ ధాత్రిజ యీమె మదీయ భార్య! మీ
వాసము మిమ్ముఁ జూడ నిటు ♦ వచ్చిన వార మివే ప్రణామముల్.

చ. జనకజ, పూత, సీత, విడఁ ♦ జాలమి నా వెనువెంట వచ్చె, ని
వ్వని విజన ప్రదేశమె ని ♦ వాస మటంచు నెఱింగి యుండి, ల
క్ష్మణుఁ డనుజ ప్రియుండు దృఢ ♦ సద్వ్రతుఁ డీతఁడు సోదరుండు తో
డనఁ జనుదెంచె, ధర్మము ని ♦ రంతర మూనుచు నుండ నీవనిన్. 344

---

* భరద్వాజుఁడు :—జనన కారణంబగు రేతస్సును బదిలముగా భరించిన వాఁడగుట భరద్వాజుఁ డన బడుచున్నాఁడు.

వాజము = వీర్యము. భరద్వాజుఁడు- అక్షలిత బ్రహ్మచారి. "భరద్వాజోహ వై త్రిభిరా యద్ధి ర్బహ్మచర్య ముషాస". శ్రుతి- ఋగ్వేదారణ్యకము.
శ్లో॥ భరేసుతాన్, భరే శిష్యా, న్భరే దేవాన్, భరే ద్విజాన్, భరే భార్యా మమం వ్యాజా, ద్భారద్వాజోస్మి శోభనే. (అను. 142వ అధ్యా.)

నా పుత్రులు గానివారిని- మదాసీనులను- దీనులను- ద్విజులను- భార్యను - భరింతును; దాన నా పేరు భరద్వాజుఁడు అని ఆయనయే తన నామార్థ నిర్వచన - మొనరించినాడు.

భరద్వాజుని స్వాగతము

తే. అనఁగ రాముండు వారలఁ ♦ గనుచు మౌని
ఉచిత మర్యాదలం జేసి ♦ యొప్పిదముగ
నర్ఘ్య మిడి యర్చనం జేసి ♦ 'యతుల గతిని
కంద మూల ఫలాదుల ♦ విం దొనర్చె. 345

తే. నిదురకై వారి కొక చోటు ♦ నిర్ణయించి
అతిథుల సుఖోపవిష్టుల ♦ నంతఁ గాంచి
పఱి మృగ శిష్య ముని బృంద ♦ పరివృతుండు
స్వాగతము పల్కె రాఘవ ♦ స్వామి కపుడు. 346

ఉ. వింటిని, రామచంద్రుఁడు ప ♦ విత్రుఁడు, జానకి, లక్ష్మణుండు, రా
వెంటఁ, జరించు నంచు నట ♦ విన్, గురు నాజ్ఞ నకారణమ్ముగన్
గంటిని దానఁ జేసి చిర ♦ కాలము నాఁటికి నేఁటి కిచ్చటన్
జంటగ మీ సతీపతులఁ ♦ జూలఁగ వేచితి మిమ్ముఁ జూడగన్. 347

ఉ. రోజును జ్ఞాన చక్షువు ప ♦ రుంగను, మాంసపు కన్నుదోయి, వి
భ్రాజిత దివ్య సుందరుని ♦ రామునిఁ గాంచగ నోచె నేఁడె, అ
వ్యాజ కృపాపరుండవయి ♦ వచ్చుట నిచ్చటి కీవు రామ, శ్రీ
రాజిల వెంట నిన్ను, గన ♦ రాఘవ, వేచితి, నింత కాలమున్. 348

మ. యమునా గంగల సంగమ స్థలము పు ♦ ణ్యంబున్ మహా రమ్యమున్
గమనీయంబును, గాన నావృతము, సౌ ♦ ఖ్యం బొందఁగా, మీ ప్రవా
సము, నిచ్చోటనె, వెళ్ళఁ బుచ్చనగు, వి ♦ శ్రాంతిన్ సదా, నా మహా
శ్రమమే వాసము గాగ, రాఘవ వరా ♦ సన్మౌనులం గూడుచున్.

రాముని సంతోషము - కోరిక

ద్వి. ఈ మాట లాలించి ♦ యిన వంశజుండు
తా మాట మారాడెఁ ♦ దపసి మెచ్చంగ 350

ఉ. పొందితి నీ సపర్యల సు ♦ పూజల స్వాగతమున్ మునీంద్ర! ఆ
నందముఁ బొందితిన్, సతము ♦ వన్నన పొరులు గ్రామ వాసులున్
వందలు గాఁగ రాఁగలుగు ♦ పట్టున నుండెఁ ద్వదాశ్రమంబు నే
బొందఁగఁ జాల శాంతి నిటఁ♦బోయెద దూరము గాఁగ నేడకో. 351

చ. మునివర తెల్పుమీ యెచట ∘ మువ్వురమున్ వన మందు శాంతిమై
మనఁగల వారమో; విజన ∘ మై ముని వాడగ నుండు తావు, నీ
జనక నృపాత్మజాత రహి ∘ సౌఖ్యము సంతసమున్ గనంగ నే
యునికి, రహస్యమౌ నెలవు, ∘నొప్పిదమున్, గడు వాస యోగ్యమున్.

భరద్వాజుఁడు రామునకు నివాస స్థానముఁ దెల్పుట

ద్వి. సర్వ కాలజ్ఞుఁడా ∘ సంయమీంద్రుండు
సర్వ హితరతుండు ∘ జానకీ విభుఁడు 353

ఒండొరు గ్రహియించి ∘ యుండుటం జేసి
నిండు మనంబుల ∘ నెమ్మి మీఱంగ 354

ముని భరద్వాజుండు ∘ మోదంబు తోడ
ఉనికి గాఁదగు తావు ∘ మనసారఁ జెప్పె. 355

తే. గంధమాదన సన్నిభ ∘ ఖ్యాతిఁ గనిన
చిత్రకూటం బనే కొండఁ ∘ జేరు మయ్య
ఇటకు పది కోసులు సుమ నీ ∘ వేగ వలయు
దాని గను నంత నఘ చింత ∘ తరలి పోవు. 356

తే. చిత్రకూటమ్ము సౌందర్య ∘ చిత్రితమ్ము
పక్షి మృగ వృక్ష ఫల పుష్ప ∘ వర్ధనమ్ము
సిద్ధ యోగీంద్ర ముని బృంద ∘ సేవితమ్ము
వాన రావళి నివసించు ∘ పర్వతమ్ము. 357

తే. అందు మును మౌను లెందఱో ∘ అమిత తపము
పూని శీర్ణాసనంబుల ∘ మేని తోడ
స్వర్గమున కేగి యుండిరి ∘ సకల గతుల
వాస యోగ్యంబు నీకుఁ బ్ర ∘ వాస మందు. 358

చిత్రకూట పర్వతమునకు ప్రయాణము

తే. అనుచు సరోపచారంబు ∘ లన్ని చేయ
ధర్మ విదుఁడు భరద్వాజ ∘ తపసి; వార
లాశ్రమంబున నారేయి ∘ యంతఁ బుచ్చి
ప్రొద్దు పొడుచుట తడవుగా ∘ మునికి మ్రొక్కి 359

తే. సెలవుఁ గైకొని పయనంబుఁ ♦ జేసి రంత
తనయులను వీడఁ జాలని ♦ తండ్రి వోలె
వారి వెన్నాడి యా మౌని ♦ దారి వెంటఁ
బ్రతికూటంబునకు దారిఁ ♦ జెప్పి మరలె. 360

తే. మౌని నుడి నెంచి వారలు ♦ కాననమున
పడమరగఁ బోయి యమునా ♦ నదిఁ బట్టి,
కొంత దవ్వున నొక తెప్పఁ ♦ గూర్చి కొనిరి
యమున దాఁటిరి వట వృక్ష ♦ మచటఁ గనిరి. 361

తే. చెట్టు చుట్టుఁ బ్రదక్షిణఁ ♦ జేసి సీత
వనిఁ బ్రవాసమ్ము సుఖముగాఁ ♦ బరగు రీతి
చెట్టు నాశీర్వదింపఁగాఁ ♦ జే మొగిడ్చె
అమల యమునా నదీ మాత ♦ నడిగి నటుగ. 362

మ. వట వృక్షంబును వీడి వారు చనఁ ♦ బ్రో ♦ వన్ ముందు సౌమిత్రిఁ బి
మ్మట సీతమ్మను నామె వెన్క రఘు రా ♦ మయ్యన్ గనన్ దోచు నా
తటి వెంటన్; నిజ భక్త తత్పరుఁడు భ ♦ క్త త్రాణ సంసిద్ధుఁడై
యటవిన్ వారల వెంబడించె నన, ర ♦ ఘూ యత్త చిత్తంబునన్. 363

ద్వి. యమునా నదీ తటి ♦ నా రేయిఁ గడిపి
సుమనో మనోహరుల్ ♦ సూర్యుండు రాఁగ 364

వడి వడి నడచుచు ♦ వాసమ్ముఁ జేర
నడవి సౌందర్యమ్ము ♦ నంత చూచుదురు. 365

పూల గుత్తుల సొంపు ♦ పొదరిండ్ల సొబగు
ప్రేలాడు ఫలముల ♦ ప్రియమైన తీరు 366

కొండతో ఢీకొనఁ ♦ గొండెక్కు చెట్లు
మెండుగాఁ దరు లెక్కు ♦ మేలైన లతలు 367

మత్త గజంబుల ♦ మంద యానములు
పుత్తెంచి పరుగెత్తు ♦ మురిపెంపు లేళ్ళు 368

శారికా శుక పిక ♦ శ్రావ్య సుస్వనము
కేరించు చుండు మ ♦ యూర నృత్యములు 369

కొమ్మ కొమ్మకు దూఁకు ♦ కోఁతుల గములు
అమ్మెయిఁ గనుచు వా ♦ రా వనంబునను 370

చిత్రకూటాద్రిని ♦ జేరిరి వారు
చిత్ర విచిత్రమౌ ♦ సిరి కల దాని. 371

వాల్మీకి - రాముఁడు

తే. చిత్రకూట సమీపంబుఁ ♦ జేరు నంత
రామ శబ్దంబు విన వచ్చె ♦ రాఘవునకు
ఏరొ, తన్ను రమ్మని నట్టి ♦ తీరు వినుచుఁ
గనఁగ నుంకించు నవ్వారిఁ ♦ గాననమున. 372

తే. అడు గిడఁగఁ జుట్టు శ్రీరామ ♦ యనెడి రవమె
చెట్టు పుట్టలఁ గుట్టలఁ ♦ జెవికి సోకు
మంద మారుత తుందిల ♦ మధుర రామ
రవమె విన నయ్యె నతఁడె, నా ♦ రాయణుఁ డన. 373

ఉ. ఏడ జనించె, నీ రవ మ ♦ దే, నలు మూలలు నిండి యుండె, ఎ
వ్వారు జపించుఁ దారకము ♦ వ్యాప్తముగాఁగఁ జరాచరంబులన్
నేఁడు మదర్థమై, యొక, ము ♦ నీశ్వరుఁ డుండవలెన్ దపస్వియై
చూడఁగ వచ్చు నంచుఁ దలఁ ♦ చున్ మది రాఘవుఁ డాతనిన్ వనిన్.

క. తన భావం బొరు లేరును
గనఁ జాలని రీతిఁ జనుచుఁ ♦ గాంచెన్ జెంతన్
ముని వాల్మీకుని యాశ్రమ
మును భక్త పరాయణుండు ♦ మోదము తోడన్. 375

తే. ఆ వసంత సాయం సమ ♦ యమ్ము నందు
ప్రకృతి సౌందర్య, మనుభూతిఁ ♦ బడసి వారు
చనిరి వాల్మీకి యాశ్రమ ♦ స్థలికి; నచట
ముని పదములకు మ్రొక్కిరి ♦ మోద మలర. 376

తే. కనుచు వాల్మీకి రఘు రాము ♦ కమల విభుని
సుందర తనూ విలాసు వి ♦ శుద్ధ చరితు
జానకీ లక్ష్మణాన్వితు ♦ జటలధారిఁ
నాత్మఁ దలపోయు "ధన్యోస్మి" ♦ యనుచు నంత. 377

చ. అతిథుల పూజఁ జేసి ముని ♦ హర్షముఁ దెల్పుచు వారి కంత స్వా
గత మిడుచున్ ముదంబుఁ గనెఁ ♦ గానకు వచ్చిన గాధ, జానకీ
పతి వివరించి తెల్పి సుఖ ♦ వంతముఁగా వని వాస యోగ్యమౌ
గతిఁ గల వాడఁ దెల్పుమనఁ ♦ గా, ముని వల్కెఁడి మందహాసుఁడై.

చ. సకల జనావనుండ హరి! ♦ సర్వ జగత్పిత! రామచంద్ర! నీ
కొక నిలయంబు గావలయు ♦ నోయి! విచిత్రము నీదు మాట! నే
నొకొ! భువనత్రయీ మయున♦కొక్కొ! నివాసముఁ దెల్పువాఁడ, సృ
ష్టికిఁ గతివైన నీవహా! వ ♦ సింపవె సర్వ చరాచరంబులన్. (అ) 379

ఉ. ఎవ్వఁడు రామ నామము ర ♦ హిన్ జపియించుచు వీత రాగియౌ
ఎవ్వఁడు నీవె దిక్కనునొ ♦ ఎవ్వఁడు ద్వంద్వము దాఁటి యుండునో
అ వ్వరణీయు సద్మృది, ని ♦ రంతరమున్ భవదీయ వాసమౌ
ని వ్వనిఁ గూడ నుండఁ దగు ♦ దీవు ముని ప్రకరాత్మ వాసివై. (ఆ)
(అ. ఆ. ఆధ్యా. రా. సర్గ 6)

ఉ. రామ జపంబు సేయుచు వి ♦ రామము లేక మహర్షినై తిఁ, ద
ఆధ్యా. రా. న్నామ మహత్త్వ మెట్టిదొ, వి ♦ ధాతకునైన పంపనౌనె! (శ్రీ
స.2-6 రామ, కిరాత వృత్తి మెయి♦ రాత్రుల దారులఁ గొట్టు దొంగనై
నీ మహిమన్ఁ దరింప నయి ♦ నేఁ డిట ని న్గన వేచి యుంటిఁగా. 381

ద్వి. ముని మాటలన్ విని ♦ వినతశ్లె యుండి
జనకజా ప్రియుఁ డంత ♦ చల్లగఁ బలుకు. 382

చ. జల ఫల జంతు సంతతుల ♦ సర్వ సమృద్ధిగఁ గూడి యుండి, మౌ
నుల కిరవైన వాడగ, న ♦ నూన లతా సుమ శోభితంబునై
చెలఁగెడి చిత్రకూటము, వ ♦ సించెడి తావుగ స్వీకరింపఁగా
వలదో! ప్రశాంతమై నిటఁ బ్ర ♦ వాసముఁ బుచ్చగనౌనె సన్మునీ.

చిత్రకూటము - శ్రీరామాశ్రమము

ద్వి. అనెడి రాముని కంత ♦ నా, నాకుజుండు
వనిఁ జూపె నొక చోటు ♦ భద్రమౌ దాని. (అధ్యా. సర్గ 6) 384

ఆ. సకల శాస్త్ర విదుఁడు ; సౌమిత్రి యంతట
నన్న యానఁ జేసి ; అమరిచె నొక
పర్ణశాల రామ ; భద్రుండు సతిఁ గూఁడి
నలిపె వాస్తు పూజ ; శాస్త్ర రీతి. 384

ద్వి. మాల్యవతీ తటి ; మహనీయ వనము
మాల్యవతీ తీర ; మహాశ్రమంబు. 385

ఉ. కోసలరాజ పుత్రకుఁడ ; కుంఠిత తేజుఁడు రాఘవుండు, స
న్న్యాసి యనంగ నుండిన మ ; హాత్ముఁడు కారణ జన్ముఁ డౌటచే
వాసము సేయ నీ వనికి ; వచ్చినవాఁడు, స్వరాజ్య సౌఖ్యముల్,
దాసుల, భక్తులన్ విడిచి ; దాస జనావనుఁ డుండె నేఁ డిటన్. 387

తే. జనన మరణంబు లెన్నియో ; గనుఁగ గనుఁగ
యోగ మూనియెు, తప మూని ; యో, కనంగ
నైన రాఘవుం డిచటనే ; గాన నయ్యె
నంచుఁ గెరలుచు మునివరు ; లతనిఁ గాంత్రు. 388

తే. చిత్రకూటమ్ము ముని జన ; సేవితమ్ము
సహజ వాసంబుగా రామ ; చంద్రుఁ డెంచి
వీడియు నయోధ్య, యీ క్రొత్త ; వీటి యందు
దివ్య సంతుష్టిఁ గనెడి వై ; దేహిఁ గూడి. 389

తే. కష్ట సుఖములు రెండు నొ ; క్కటిగ నెంచి
ధర్మపరు లౌచు మనరె వే ; దాంతు లెపుడు
కష్ట సుఖములు మఱచుచు ; కార్య పరులు
సర్వమును శివంకరమ్మని ; శాంతిఁ గనరె. 390

సుమంత్రుఁడు ఇంటికి మరలుట

చ. బిర బిర నావ సాగినది ; బిక్కమొగంబుల వైచి యొడ్డునన్
బరఁగు నిషాదరాట్ గుహుఁడు, ; భక్తజనాళి, సుమంత్ర సూతుఁడున్
కర మనురక్తి గాంచెదరు ; గంగను దాఁటెడి నావ, వే, యగో
చర మగుదాఁక నొండొరులఁ ; జయ్యనఁ బాయఁగలారె సత్ప్రియుల్.

తే. జన్మకారణ దీక్షమై ♦ చనెడి విభుని
గాంచలేమిని కన్నీరుఁ ♦ గార్చుచుండి
మరల రండను, నేమొ, యన్ ♦ మమతఁ దగిలి
మరలి పోలేరు, గుహుఁడు సు ♦ మంత్రుఁ డపుడు. 392

ఆ. అవ్వలి దరి నావ ♦ నవ్వారు దిగుదాఁక
చూపు మేర గాంచి ♦ చూడలేక
మరలి చని గుహుఁడు సు ♦ మంత్రియు నిర్వురు
వేచియుండిరి గుహు ♦ వీటియందు. 393

ఉ. మూఁడుదినంబు లేగ వన ♦ భూపుని చారులు వచ్చి రాముఁడున్
దోడును సీతయున్ జనిన ♦ ద్రోవయు, వారలు మౌనివర్యులం
గూడి సపర్య లందుటయుఁ ♦ గోమలమూర్తులు చిత్రకూటమున్
వీడుగఁ గొంచు నచ్చటనె ♦ ప్రీతిగ నుండి రటంచుఁ దెల్పఁగన్. 394

ద్వి. ఆ మాట లాలించి ♦ యా సుమంత్రుండు
రాముండు తన్నింక ♦ రమ్మను ననెడి 395

ఆశల విడనాడి ♦ ఆ గుహు వీడి
దేశంబునకుఁ బోవఁ ♦ దేరు సాగించె. 396

పల్లెపట్టుల నెన్నో ♦ పట్టణంబులను
మెల్లగా దాఁటుచుఁ ♦ గల్లోలవ్యాదిని 397

జేరె నయోధ్యకుఁ ♦ దేరుతోఁ గూడ
మారాము సేయుచు ♦ మరల గుఱ్ఱములు. 398

ఉ. చొప్పఱియున్న పట్టణముఁ ♦ జూచియుఁ జూడఁగలేక మంత్రి వెన్
ముప్పు ఘటిల్లె నే నెటుగ ♦ భూపతిఁ గాంచి, యుదంత మెల్లనున్,
జెప్పెద! దుఃఖితాత్ముఁడ, న ♦ శేష జగత్ప్రీత, రామచంద్రు, మా
యప్పను వీడితిన్ వని న ♦ టం చని పల్కగ, నోరు వచ్చునే. 399

సుమంత్రుఁడు దశరథునకు రామ వృత్తాంతముఁ దెల్పుట

మ. అని దుఃఖించుచు నా సుమంత్రుఁడును సా ♦ యంవేళ భూపాలునిన్
గని "రాముండు వనీ నివాసుఁడు గదా ♦ కాంతారసీమన్ మహా

మును లాతిథ్య మొసంగి కొల్చిరి సుమా । పూజించి సేవించె నా
వన పాలుండును, జిత్రకూటము వసిం । పన్ దావనెన్ ఖన్నఁడై.

ఉ. సూతుని మాటలన్ వినుచు । స్రుక్కుచు మూర్ఛిలె ఱేడు, తోడనే
చేతుల లేవనె త్తి రటఁ । జెంతనె నిల్చిన పత్ను లిర్వురున్
జేతము గూడఁదీసికొని । శీఘ్రముగా, నరనాథుఁ డేడ్చెడిన్,
పూతచరిత్రుఁడే యడవిఁ । బొందె నటంచుఁ దలంచి మాటికిన్. 401

ఉ. ఎగ్గొనరించి రాఘవున । కీ విటు గుందఁగ నేల, కైక నీ
దగ్గరలేదు పుత్త్రుని యు । దంతము సర్వము నాలకింపుమీ
సిగ్గిల నేల! చేత మిటు । చేడ్పడ నేల! భయమ్ము వీడుమీ
మొగ్గగు సత్య సత్ఫలము । పుత్త్రుని పీడిన నేమి భూవరా! 402

తే. అనుచు కౌసల్యయును గాంచు । నంత మూర్ఛ
అంతిపురమందు స్త్రీలెల్ల । నయ్యో అయ్యో
అని విలాపింప, నా రావ । మలముకొనియె
పురము పుర మెల్ల శోక సం । ప్లుతముగాఁగ. 403

ద్వి. సూతు సుమంత్రునిఁ । జూచుచు నేడ్చు
భూతలనాథుండు । పొక్కుచు వ్యాదిని. 404

ఉ. హా! రఘురామ! హా! జనక । జా! అబలామణి! లక్ష్మణా వనిన్
జేరుచు చిత్రకూటగిరిఁ । జెట్టుల గుట్టల నుండ నెంతురో
చారుతర ప్రశాంత సుఖ । సౌధము లాయెనె వన్యభూములే
కారడవిన్ వసింతురొకొ । కాంతను లక్ష్మణుఁ గూడి పుత్త్రకా. 405

మ. జనశూన్యంబగు నా వనాంతరము నే । ష్ట్రాత సంచార కా
నన భూమిన్ బహుఘోర జంతుమయ కాం । తారంబునన్ నేలపై
తనువున్ మోపుచు నిద్రఁ జెందెనొకొ, నా।ధర్మాత్ముఁ, డే మూలముల్
దినుచుండెన్ సుకుమారుఁ డే యడవిలో । దీక్షించి యున్నాఁడహో.

ఉ. మా రఘురాముఁ డేమనియె? । మా జనకాత్మజ యేమి చెప్పె? ఏ
తీరునఁ బల్కె లక్ష్మణుఁడు । తెల్లముగా వివరింపుమీ, వినన్
గోరుదు నో సుమంత్ర, రఘు । కుంజరుఁ జూచినరీతి నుండు న
వ్వారల భాటలన్ వినినఁ । బ్రాణము నిల్చెడి కొంతకాలమేన్. 407

ఉ. చేతము దుఃఖభాజన వి ♦ శీర్ణముగాఁ దలపోయుచున్ సుతున్
భూతచరిత్రునిన్ బురుష ♦ పుంగవు సుందరమూ ర్తి రాఘవున్
సూతుని దెల్పఁ గోరెడి, వ ♦ సుంధరనాథుఁడు, పుత్త్రువా ర్త సా
కేత పురంబువీడి వని ♦ కిన్ జనియుండిన రీతు లన్నియున్. 408

శా. పద విన్యాస పవిత్రతాఖిల జగ ♦ త్పాలుండు రాముండు స
త్పథముంబట్టి వనీ తలంబునకుఁ బో ♦ దారిన్ జనానీకముల్
ప్రథితున్, శ్యామవపు ర్విలాస విభవున్ ♦ భార్యాయుతున్, సానుజున్
గని "ధన్యాస్స్మ" యటంచు వారని, రలో♦క్యానందముం బొందుచున్.

ఉ. వేనకువేలు పౌరు లహ ♦ వెంబడి రా, రఘురామచంద్రునిన్
గానకు, వారుఁగూడ నటఁ ♦ గాలముఁ బుచ్చఁగ, వారి నెల్లరన్
మానధనుండు తప్పికొని ♦ మారుతవేగముతో రథమ్ము గం
గానదిఁ జేర నచ్చట సు ♦ ఖంబుగ నుండిరి మువ్వు రా నిశన్. 410

ఆ. వీరి రాక వినుచు ♦ విపిన భూనాథుండు
గుహుఁడు బంధు మిత్ర ♦ కోటితోడ
వచ్చి దాశరథికిఁ ♦ ప్రణమిల్లి భక్తిమై
విందు సేయనెంచె ♦ విహితరీతి. 411

ఆ. విందుఁ గుడువలేదు ♦ వీరుండు రాముండు
గంగ జలము ద్రావి ♦ గడిపె రేయి
తెల్ల వార గుహుఁడు ♦ తెప్ప సమర్పంగ
గంగదాఁటి చనుచుఁ ♦ గాంచి నన్ను 412

రామ లక్ష్మణ సందేశములను దెల్పుట

ద్వి. నీ సుతు లాడిరి ♦ నీ తోడఁ జెప్ప
బాసల కొన్నింటి ♦ పార్థివా వినుము. 413

క. జననీ జనకుల కెఱుఁగితి
ననుమీ కుశలంబె యంచు ♦ నటవిన్ మేమున్
మనవి యొనర్పుము మఱి మఱి
వినతు లొనర్చితి నటంచు ♦ వివరింపఁ దగున్. 414

ఉ. అమ్మలకెల్ల నా వినతు ♦ లందఁగఁ జేయుము వారికెల్ల నే
మమ్ముగ నుంటి మంచు వన ♦ మందున దెల్పుము భర్తృ సేవయే
చుమ్ము మహో సుధర్మమని ♦ స్రుక్కెడి తల్లికిఁ జెప్పు, కైకతో
నిమ్ముగ నుండఁ గోరితిని ♦ నే నని యామె కెఱుంగఁ జెప్పుమీ. 415

చ. భరతు కుమారకున్ సతము ♦ భద్రముఁగాఁ గని పెట్టి యుండుమీ
వరలగఁ గీర్తి మంతుఁడయి ♦ పట్టపు చేలికగా సతమ్ము, నా
కొఱకు దిగుల్ పడం దగదు, ♦ కూరిమిమై కను సాటి వారి, నే
యఱమర లేక నెల్లయెడ ♦ నంచని, నా నుడి, దెల్పు మమ్మకున్.

చ. భరతుని తోడ నా నుడిగఁ ♦ బల్కుము, రాజ్యము నూని, ధర్మమున్
నెరపుచు నెప్డు తాత నుడి ♦ నే పరిపాలన సేయఁగాఁ దగున్
బరమ హితంబు నా కదియ, ♦ భద్రముగా మువురమ్ములన్, సదా
గురుతర భక్తిఁ జూడుమను ♦ కోరికఁ గోరితి నంచుఁ దెల్పుమీ. 417

తే. పుత్రవిశ్లేష దుఃఖమ్ము ♦ పొందు జననిఁ
జూడుమీ నీదు తల్లినిఁ ♦ జూచురీతి
ననెను రాముండు భరతున ♦ కశ్రుధార,
విన్నవించితి నీ రాముఁ ♦ డన్న నుడుల. 418

తే. ఇంక సౌమిత్రి మాటల ♦ నెల్ల వినుము
వేడి నిట్టూర్పులన్ వీడి ♦ విడుచుచుండి
అమిత సంక్రుద్ధుఁ డౌచు తా ♦ ననఁ, గడంగె
నెఱ్ఱవాఱఁగఁ గను గవ ♦ యెల్లరు విన. 419

ఉ. రాముఁ డొనర్చినట్టి యప ♦ రాధ మదేమి? ప్రవాస శిక్షకున్!
భూమిధవుండు పుత్ర నిటు ♦ పొమ్మను కారణమేమి? కైకయీ
రామ యనుజ్ఞమై నిటుగ ♦ రాజె యొనర్చె నకృత్యమున్ మమున్
బాములపాలు సేయుచు నృ ♦ పాలుఁడు దుష్కృత మాచరింపఁడే.

చ. దశరథు నింక నేఁ దలఁపఁ ♦ దండ్రిగ బుద్ధి విహీనుఁ డౌటయే
విశదము, యోజనన్ విడిచి ♦ వీరునిఁ గానకుఁ బంపి, పిమ్మటన్
యశము నశించు నంచు నన ♦ యంబు కృశించుచు నున్నవాఁడు, దు
ర్దశ నధికార గర్వమునఁ ♦ దప్పొనరించిన వాఁడు ఱేఁడె పో! 421

తే. రాజ్య లోభమ్మె హేతువు, ♦ రాజు, సుతుని
అడవి కంపుట కందుమా ♦ అదియుఁ దప్పు
కైక కిడి నట్టి వరములే ♦ కారణ మన
అంతకంటెను దుష్కృత ♦ మసలె లేదు. 422

ఉ. అన్నయు, భర్తయున్, గురుఁడు,♦నాప్తుఁడు, సర్వము నాకు రాముఁడే
అన్ని జగంబులన్ ప్రియుఁడు ♦ నందఱికున్ హిత మూనువాఁడు, నా
పన్నశరణ్యుఁడున్ ప్రజల ♦ బాంధవుఁడున్ రఘురాము వీడి, ఏ
తెన్నున రాజ్య మేలెదు, ప ♦ దే పదె లోకము దిట్టి పోయదే! 423

ఉ. మాట యొకింతఁ బల్కదు సు ♦ మా జనకాత్మజ సీత, దుఃఖమే
మూటగఁ గట్టి బ్రహ్మ భువిఁ ♦ బుట్టగఁ జేసెనొ! ఆ తపస్వినిన్,
గాటుక కంటి నీరు కడుఁ ♦ గార్చుచు దయ్యము సోఁకెనా యనన్
మాటయు మంతి లేక యస ♦ మానముగాఁ బతి చెంత నుండెఁగా.

చ. జటల ధరించి రాఘవులు ♦ చయ్యన నావనుఁ జేరి జాహ్నవీ
తటమును వీడి దివ్యనది ♦ దాఁటిరి, పోయిరి పాదచారులై
యటవినిఁ బోయి పోవుచుఁ బ్ర ♦ యాగను జేరిరి ప్రొద్దుగ్రుంక నే
నట గుహుఁ జేరి యాతని గృ ♦ హంబున నుంటిని మూఁడునాళ్ళుగా.

ఉ. ముందుగ లక్ష్మణుండు విలు ♦ పూనుచుఁ బోవగ దారిదీయుచున్
సుందరి జానకీ తనయ ♦ శుద్ధ యశస్విని-వెన్కఁ బోవు, సా
నందుఁడు రామచంద్రుఁడు వ ♦ నంబున నిర్వురఁ గాచు రీతిఁ గన్
విందుగ వెంటనుండ ముని ♦ వీటికిఁ జేరిరి మువ్వు రా నిశన్. 426

ఇంటికి మరలు వృత్తాంతము - దారిలోఁ గల దృశ్యములు
సుమంత్రుఁడు చెప్పుట

తే. రామచంద్రుండు కానన ♦ సీమలోన
అడుగిడుటఁ జూచుచుండియు ♦ నతని తోడ
వెడలఁ జాలక వచ్చితి ♦ వీటి కిటుఁగ
నే పరాధీనుఁడున్ గాదె ♦ భూపవర్య. 427

తే. రాముఁ డేమైన, మరల రా ♦ రమ్మను నని
కబురు పంపునా యను నాళఁ ♦ గలిగియుంటి

బహు దినంబులు గుహు నింటఁ ♦ బాముఁగ గతి
ఆళ లడుగంట మరలితి ♦ అవనినాథ. 428

ద్వి. అదలించినను, లాగ ♦ వశ్వముల్ రథము
బెదరవు పాఱవు ♦ విడుచు కన్నీరు 429

సీతమ్మఁ దలపోసి ♦ శ్రీరాము నెంచి
చేతమ్మునన్ మ్రొక్కి ♦ చేరితి నిటకు. 430

తే. రామ విశ్లేష వహ్ని, లో ♦ రాజుచుండ,
నెంత అదలించుచున్నను ♦ సుంతయైన
బెదరలే దా, హయమ్ములు ♦ వేచి వేచి
వేడి కన్నీరు గార్చెను ♦ వీడుఁ జేర. 431

తే. దశరథ నృపాల! తెల్పెద ♦ దారియందు
గనిన దంతయు, రామునిఁ ♦ గాన లేక
నీదు రాజ్యంబు సర్వంబు ♦ నెగడుచుండెఁ
బాసి సౌందర్య మంత వి ♦ వర్ణతఁ గని. 432

తే. రామ విశ్లేష దుఃఖ ప ♦ రమ్మె యగుట
వృక్షములుఁ గూడ మొదలంట ♦ నెండుచుండె
మొలకలును మొగ్గలును నెండి ♦ పుష్పచయము
గానఁగా, రాదు, నీ మహో ♦ ద్యాన వనుల. 433

తే. ఇఁక నదీ నదంబుల నీర ♦ మింకె నకట
వేడి నీరంబె యెటనైన ♦ జూడనగును
ఎండి చెల్లెల్ల మ్రోడులై ♦ యుండె రాజ
ప్రకృతి త్యజియించె సౌందర్య ♦ పరిఢవమ్ము. 434

చ. వనతతులందు క్రూరమృగ ♦ వర్గముకూడ త్యజించె హారమున్
దన కెదురౌచు వచ్చినను ♦ దాఁకదు వేరు మృగంబు నేదియున్,
ధ్వని వినిపించ దింతయు, ని ♦ తాంతము కాననసీమయందు, రా
ముని విడనాడుటన్ విపిన ♦ ముల్ కృశియించెడి శోభ వీడుచున్.

ఉ. చూడు మయోధ్య యెల్లెడల ♦ సొంపటియున్నది, ఒక్కఁడేనియున్
జూడఁగరాఁడు సంతసముఁ ♦ జూపెడివాఁడు, రఘూత్తముం డహో

పడఁ జరించువాఁ డనచు ♦ నేడ్చెడి వారలె తేరుఁ జూచుచున్
మేడల మిద్దెలన్ నిలిచి ♦ మిక్కిలి యేడ్చి రహో వధూతతుల్. 436

తే. సకలజీవులు సంతాప ♦ జలధియందు
మునిగి తేలుచునున్నారు ♦ జనవిభుండ!
పట్టణంబెల్లఁ గాంచుమీ ♦ ప్రమదము విడి
పుత్త్రుఁ బాసిన కౌసల్య ♦ పోలిక్క నుండె. 437

క. వినుచున్ సూతుని మాటల
జననాథుఁడు దీనుఁడౌచు ♦ సరసిజ నయనున్
వనచారిని రామునిఁ బు
త్త్రుని లోఁ దలపోసి సూతు ♦ తోడన్ బలుకున్. 438

దశరథ పశ్చాత్తాపము

ఉ. యోజన సేయనైతి, నవ ♦ యోగమునన్ సుతు నంపువేళ, వి
ఖ్యాజిత ధర్మతత్పరత వి ♦ రాగులు మౌనులతోడ, మిత్రులా
రాజుల పౌరులన్, సచివ ♦ రాజినిఁ బిల్చియు, రామచంద్రు న
వ్యాజ కృపాంతరంగు వనిఁ ♦ బట్టగఁజేసితి బుద్ధిహీనతన్. 439

ఉ. కామినికిన్ వశం వదుఁడఁ, ♦ గాముకుఁడన్ వని కంపియుంటి శ్రీ
రాముని స్త్రీ నిమిత్తముగ ♦ రక్కసి కైక కతమ్మునన్, బరం
ధాముఁడె స్వేచ్ఛతోడ, భవి ♦ తవ్యము నెంచియె, యిట్లు చేసెనా?
నా మహనీయవంశము వి ♦ నాశన మొందునొ కర్మ మెట్టిదో! 440

ఉ. నీ కుపకార మేదయిన ♦ నే నొనరించినవాఁడ నేని మున్,
నా కిపు డొండు సత్కృతి నొ ♦ నర్పఁగఁ గోరెడివాఁడ, రాఘవుం
డే కడనుండెనో యటకె ♦ యీ కడుపృద్దునిఁగూడ జేర్చుమీ
నే కనులార నాదు సుతు ♦ నిన్ గనకుండిన ప్రాణముండునే. 441

ఉ. శ్యామల దివ్యదేహ, రుచి ♦ రాస్పదు, పద్మదళాయతాక్షునిన్
శ్రీ గోమలు వృత్త దంష్ట్ర మణి ♦ కుండల మండితమోహనాననున్
22-23 ప్రేమమయున్ గృపాపరు, న ♦ భీతమహాబల దీర్ఘబాహు, కాం
24-26 తామణి జానకీ సహితు ♦ రాఘవుఁ గన నోచనా యిఁకన్. 442

చ. బ్రతుకఁగఁజాల నొక్క త్రుటి ♦ రాముని, *రాఘవుఁ జూడకున్నచో
$\frac{59}{25\text{-}26}$ బ్రతుకు లయింపఁ, జూడకయె ♦ రాముని నేను, యమఱయంబునన్
బతితుఁడ నౌదు; రాఘవ! ఋ ♦ భాకర! తావక దర్శనార్థినిన్
న్మతి చెడినట్టి వృద్ధుఁ గరు ♦ ణామతిఁ గానఁగ రావదేలకో! 443

ద్వి. హా రామ; రామాను ♦ జా! ధాత్రిజాత!
ఘోరాటవీవాస ♦ కారకుండ నొకొ 444

పొమ్మని వని కంపి ♦ పొక్కుచు నుంటి
మిమ్మెట్లుఁ గన నెంతు ♦ మేనితో నింక. 445

తే. "ఏ ననాథునివోలె దుఃఖించుచుంటి
చచ్చుచున్నాఁడ నయ్యో! యీ ♦ చావువార్త
మీ రెఱుంగరుగద" అని ♦ మితిఁ దొలంగి
పరమ శోకాబ్ధి మునిఁగెడి ♦ పార్థివుండు. 446

తే. రామ విశ్లేష శోక నీ ♦ రధిని బడితి
సీత విరహంబె పారమౌ ♦ సింధు విదియ
సతము శ్వసితోర్మి కావర్త ♦ సంకులంబు
బాష్ప ఫేన జలా విల ♦ ప్రకటితమ్ము. 447

తే. బాహువిక్షేప మీనౌఘ ♦ వర్ధితమ్ము
దుర్భరాక్రందన స్వన ♦ తుందిలమ్ము
ఆ ప్రకీర్ణకైశిక శైవ ♦ లాన్వితమ్ము
కేకయీ బడబాముఖ ♦ కీలితమ్ము. 448

తే. కుబ్జవాక్య మహా గ్రహ ♦ కూటయుతము
కైక యీ వరద్వయ జలా ♦ కరము కరము
రామ వనవాస భీతి దై ♦ ర్ఘ్యంబు వనధి
మామ కీయాశు వేగ సం ♦ భవ మహోబ్ధిఁ
బడితి తరియించి నే నింకఁ ♦ బ్రతుకఁ గలనె. 449

తే. ఈ మహా శోక సాగర ♦ మెవరితరము
తరణముం గాంచ దిక్కొక్క ♦ దాశరథియె

---

*రాఘవుఁడు = సర్వజ్ఞుఁడు. (యది రామం న పశ్యేయం.)

ఆతనిం గాంచ కుండిన ♦ నంత మొంద
దొక్కొ నా బ్రతుకింతతో ♦ దిక్కు లేక. 450

తే. రాము నిఁకఁ జూడకున్నచో ♦ బ్రాణము లివె
పోక నిలుచుట దుస్తర ♦ ము గద! దేవి
రామ లక్ష్మణులనుఁ జూడ ♦ రాని బ్రతుకు
ఇంతకంటెఁ, నశోభన ♦ మేమిగలదు! 451

సుమంత్రుఁడు కౌసల్య నోదార్చుట

తే. అనుచు విలపించి విలపించి ♦ యా నృపుండు
మూర్ఛితుండాయెఁ; కౌసల్య ♦ పుత్త్రు నెంచి
ఖేద మొందుటయే కాక ♦ మోదముడిగి
భర్త కేమి గల్గునో యను ♦ బాధ నొంది 452

తే. మూర్ఛకుం జిక్కి తెలివొంది ♦ మోమునెత్తి
కాంచుచు, సుమంత్రుఁ గన్నిరు ♦ గార్చుచుండి
రామ లక్ష్మణ జానకీ ♦ రామ లున్న
వనకి ననుఁ గూడఁ జేర్పుమీ ♦ యనుచుఁ బలికె. 453

తే. వారి విడనాడి తృణమేని ♦ బ్రతుకఁ జాల
రథము మరలించి దండకా ♦ పథముఁ బట్టి
రాముకడఁ జేర్పుమీ నన్ను ♦ రయము తోడ
అతనిఁ గనకున్నఁ జనెద, య ♦ మాలయంబు. 454

చ. కనుగవ నీరు గ్రమ్మఁ గడు ♦ గద్గదికంబున, సూతుఁడంత, రా
ణిని గని కైమొగుడ్చుచు, వ ♦ నీస్థలి జేమము గాఁగ నుండె నీ
తనయుఁడు, వీడు మోహమునుఁ ♦ దల్లిరొ దుఃఖము సంభ్రమంబును
గనఁ బనిలేదు, రాఘవుఁడు ♦ గాంచెడి సౌఖ్యమె వన్యభూములన్.

మ. అనుగుం దమ్ముఁడు లక్ష్మణుం డెపుడు ధ ♦ ర్మాయత్త చిత్తుండు రా
ముని పాదంబులఁ గొల్చుచుండు సతమున్ ♦ మోక్షంబు కాంక్షించి యా
వనమే యిల్లుగ నెంచి, సీత విజనం ♦ బైనన్ భయంబొందకే
మను రామున్ హృది నిల్పి, నిల్పి హృదయం ♦ బా రాము పాదద్వయిన్.

మ. వనవాసం బొక యింతయేని గణియిం ♦ పం బోదు వై దేహి, లో,
మనమంచేనియ దుఃఖమొంద దహా! రా ♦ మా ధీన చిత్తంబునన్
వని యుద్యాన వనంబు భాతి విహారిం ♦ పం జాలి సీతమ్మ తు
ష్టినిఁ గాంచున్ సతతంబు శాలిక గతిన్ ♦ సేవించుచున్ రామునిన్.

తే. రాము విడిచి, యయోధ్య నా ♦ రామ యున్న
అడవి పాలైన రీతిగా ♦ నార్తిఁ గనదో
రాముఁడే, హృది ప్రాణ మా ♦ రామ కెపుడు
రాఘవుని వీడి యుండ దా ♦ రమణి యెపుడు. 458

తే. అనుచు నేమేమొ సీత వా ♦ క్యాను సరణిఁ
జెప్పఁ బోవుచు మానుచుఁ ♦ జెప్పకుండ
మధుర వచనంబులం బల్కి ♦ మంత్రి యపుఁడు
వారి నోదార్చి యూఱడిం ♦ పంగఁ దలఁచు. 459

చ. పులుగులు వచ్చుఁ గాక గజ ♦ ముల్ కనిపించెడి గాక సింహముల్
పలుమరు డాయుఁ గాక పెను ♦ భాములు దారుల నుండుఁ గాక, ఆ
అలికులవేణి మోమున, భ ♦ యం బొక యింతయుఁ దోఁపదెప్డు, కాం
తిని, లవమైన వీడదు ప ♦ తివ్రత రాఘవ సంశ్లితాత్మయై. 460

చ. తగదు విచారముం గనఁగ ♦ దాశరథిన్ దలపోసి, లక్ష్మణున్,
సుగుణవతీ లలామఁ గడు ♦ సుందరినిన్ మదినెంచి, యీ, కథా
నిగమము శాశ్వతం బగుచు ♦ నిల్చెడి ధాత్రిని, దండ్రి యానకున్
వగవక పుత్ర లిట్లు వనిఁ ♦ బట్టుట వింటిమె యెన్నఁ డేనియున్.

తే. జానకీ రామ లక్ష్మణుల్ ♦ కాననమునఁ
బ్రకృతి సౌందర్య సీమలోఁ ♦ బరఁగు వారు
దుఃఖ వర్జితులై వారు ♦ తుష్టిఁ గనుచు
ధర్మ తత్పరులై యున్న ♦ ధర్మ యుతులు. 462

కౌసల్య అనుభూతి

తే. అను సుమంత్రుని మాట లా ♦ యమ్మ వినుచుఁ
గొంత తనివొందియును గూడ ♦ వంత విడదు
పుత్ర విశ్లేష శోకార్తి ♦ పోవు నొక్కొ
సకల గుణధాముఁ గనియుఁ ♦ గౌసల్య యేడ్చు. 463

తే. రామ! రఘురామ! ధర్మ ప ♦ రా! సుపుత్ర!
వనము నందుంటివోయి నా ♦ వరకుమార!
చిన్ననాఁటను సుఖములఁ ♦ గన్న నీవు
అనుచు నేడ్చుచుఁ బతిఁ గని ♦ యబల పలుకు. 464

ఉ. ఎంతయొ కీర్తి పొందిన, మ ♦ హీపతివై, యపకీర్తిఁ బొందినా
వెంతయొ, అంతెగాక వెత ♦ కీ గతిఁ జిక్కితి వీవు, జానకీ
కాంతయు లక్ష్మణుండు రఘు ♦ కాంతుఁడు ఘోర వనిన్ వసింపఁగా
వంతల పాలుచేసి యప ♦ వాదము నొందవె? శాశ్వతంబుగన్. 465

ఉ. శ్యామల కోమలాంగి, జన ♦ కాత్మజ, ఆ తరుణీ లలామ, ఆ
రామ విహారమున్ సలుపు ♦ రామ, సుఖోచిత, సీతయే, వనీ
భూమిఁ జరించుచున్న దొకొ! ♦ భూపుని కోడలు, భూపు పుత్త్రియున్
భూమిజ, కందమూలముల ♦ భోగ్యతతో, మనుచుండెనా వనిన్! 466

ఉ. వీనుల విందుగా విమల ♦ విశ్రుత గీతము లాలకించుచున్
జానగు మోమునన్ గులుకు ♦ జానకి పద్మదళాయతాక్షియే
కాననసీమ భీకర మృ ♦ గంబుల ఘోర నినాదమే వినున్
దీనగ, సౌధరాజమె స ♦ తీ తిలకంబునకా, వనం బహో. 467

తే. పద్మ వర్ణంబు పద్మాక్షి ♦ బంధురమ్ము
పద్మ నిశ్వాస సహితంబు ♦ పద్మ ముఖము
ఆ సుకేశాంతముల గ్రాలు ♦ నట్టి రాము
మోము నేనాఁడు చూచెడి ♦ భాగ్య మబ్బు. 468

ఉ. కరుణ యొకింత లేక కడ ♦ గండ్లకుఁ బాలొనరించి తీవు దా
శరథిని లక్ష్మణున్ జనక ♦ జన్, బదునాలుగు వత్సరంబులున్
జరిగిన, వారు, రా, మరలి ♦ చయ్యన రాజ్యము నిచ్చువాఁడె, యీ
భరతుఁడు రామచంద్రునకుఁ! ♦ బాయునె రాజ్యము కోశ మెవ్వఁడేన్.

ఉ. ఇచ్చెడుఁ గాక రాజ్య రమ ♦ నిచ్చిన యంతనె రాఘవుం డహో
మెచ్చి, పరిగ్రహించునొకొ ♦ మేదిని? బెబ్బులివంటి వాఁడు, తా
స్వేచ్ఛ మృగంబుఁ జంపి తిను ♦ బెబ్బులి యొండు మృగావశిష్టమున్
మెచ్చునె! ముట్టునే! దరికిఁ ♦ బోవునె! యొంగిలి నారగ్గించునే!

౩. కోపము రాదు రాఘవున ◆ కున్ మరి వచ్చిన యేని తోడనే
భూప కులంబె కాదహ ! న ◆ భోమణి చంద్రుఁడు తారకావళుల్
భూపతనంబు నొందు, భువి ◆ భోరునఁ గ్రుంగఁడె వార్నిధిన్, మహా
తాపము నొంది స్వర్గమును ◆ దప్పక కూలెడి భిన్న భిన్నమై. 471

౪. ఏ యవమాన మేనియు స ◆ హింపఁడు రాముఁడు కాని సత్య వా
క్యాయిత ధర్మమున్ గురుని ◆ యాజ్ఞను మన్ననఁ జేసి భూమివై
న్యాయము ధర్మమున్ నిలుప ◆ నాత్మఁ దలంచిన వాఁడు, దాననే
పోయె వనీ స్థలంబునకుఁ ◆ బుత్రుని నెంతటి వాని వీడితో! 472

౫. మానవనాథ! స్త్రీకిఁ బ్రభ ◆ మంబగు భర్తయె, రెండు పుత్త్రుఁడౌ
మానక మూఁడు జ్ఞాతులగు ◆ మారొక నాల్గవదేది లే దిలన్
గానఁగ మూఁడిటన్ సవతి ◆ కైక పరం బయినావు నీవు నా
కే, నొక దానినే మిగిలి ◆ యీ గతి నుంటిని రాము వీడుటన్. 473

౬. నిన్ను వీడి వనికి ◆ నేఁ జన ధర్మంబె
పుత్త్రు విడిచి భర్త ◆ పొంత లేక
జ్ఞాతి యింటనుంట ◆ సరియగు పని యొక్కొ
62/14-25 సర్వగతుల నన్నుఁ ◆ జంప వొక్కొ ! 474

౭. హత మొనరించినావు సక ◆ లావని రాజ్యము రాష్ట్ర యుక్తమున్,
హత మొనరించినావుగద! ◆ అందటి మంత్రులఁ నాత్మహత్యమై,
హత మొనరించినా వహ ని ◆ జాత్మజు పుత్త్రుని, బౌర సంతతిన్
హత మొనరించి కైకకుఁ బ్ర ◆ హృష్టమతిన్; విలపింతు వేలకో!

౮. అనెడి కౌసల్య మాటల ◆ కవని విభుఁడు
నమిత దుఃఖార్తిఁ గుందుచు ◆ నతివఁ జూచి
పలికెడి పతివ్రతా ధర్మ ◆ ములను సతికిఁ,
దనకుఁ దానాత్మఁ గ్రుంగుచు ◆ ధర్మ విధిని. 476

౯. సూటిగ బోటు గాఁగ సతి ◆ సూక్తులు నాటుటచే హృదిన్ గడున్
మాటలఁ బల్క లేక యవ ◆ మానితుఁడో యనఁ, గైమొగుడ్చుచున్
పాటవ మెల్ల వీడిన నృ ◆ పాలుఁడు పల్కెడి యంత, లోపమున్
బాటి యొనర్ప రాదనుచు ◆ భార్యకు కన్నుల నీరు నింపుచున్. 477

తే. భర్త కైమోడ్పుఁ గనుచు నా ♦ పరమ సాధ్వి
కోపమును బాసి క్షమియింపఁ ♦ గోరె పతిని
పుత్ర శోకార్తి నంటి, న ♦ పూర్వ గతిని
ధైర్యము నళించె దుఃఖాన ♦ దశరథ నృప. 478

తే. విద్యయును ధైర్యమును గూడ ♦ వీగి పోవు
సర్వ సద్గుణ రాశియు ♦ సమసి పోవు
శోక సమమగు నది లేదు ♦ చూడ భువిని
ఇంతయే, యైన నార్తి స ♦ హింప లేము. 479

తే. శత్రు వొక దెబ్బఁ గొట్టిన ♦ సాహసమున
గొంత వడి బాధ పెట్టెడి ♦ నంత పోవు
దుఃఖ మొనఁగూడ, నయ్యది ♦ తొలగు టరిది
మునియు దుఃఖాన మూఢుఁడై ♦ మనుట నిజము. 480

తే. రాము నెడఁ బాసి పంచ రా ♦ త్రంబులైన
పంచ వర్షంబులుగ నెడ ♦ బాటు దోఁచెఁ
దలఁచినంతనె దుఃఖమ్ము ♦ తరగల గతి
నెడతెరిపి లేక నను సోఁకి ♦ యేచుచుండె. 481

తే. అనుచు కౌసల్య పలికెడి ♦ యంతలోన
రాత్రి యరుదెంచె దశరథ ♦ రాజరాజు
ఆర్తి నలయుట నిద్రించె, ♦ నపుడె మరల
మేలుకొని పూర్వ సంస్మృతి ♦ పాలఁ బడెను. 482

తే. ఆఱవ దినంబు నడిరేయి ♦ నాన్నపుండు
తా నొనర్చిన దుష్కృతిఁ ♦ దలఁచి తలఁచి
పుత్ర శోకంబునం జొక్కి ♦ పొక్కుచుండి
దుఃఖమయ యగు కౌసల్య ♦ తోడఁ బలుకు. 483

ఉ. మంచియొ, చెడ్డయో యెటుగ ♦ మానవుఁ డీ భువి కర్మ నేయునో
ఎంచగ నట్టిదే ఫలిత ♦ మెప్పుడొ పొందెడి వాఁడు కర్మ, గా[illegible]
వించెడి పట్ల నేరు తల ♦ [illegible]
[illegible]గొంచెముఁ గాని వారలనె[illegible] ♦ [illegible]

ఆ. పూవు చిన్నదయ్యు ♦ భూరి ఫలంబుల
నీయదొక్కొ మామి ♦ డెంచ మనకు!
పూవు పెద్దదయ్యు ♦ మోదుగ యొసగునే
తినగ నొప్పు పెద్ద ♦ తీపి పండు. 485

తే. సుందరాకృతి పుష్పంబుఁ ♦ జూచునంతఁ
ఫలముఁ నాశించి మామిడిఁ ♦ బగులఁ గొట్టి
మోదుగును పెంచి ఫల మెంచు ♦ మూర్ఖుని గతి
కర్మల విచక్షణము లేకఁ ♦ గడఁగు వాఁడు, 486

తే. కర్మ ఫలములఁ దుదిని దుఃఖమ్ము నొందు
ఆత్రములఁ గొట్టి మోదుగు ♦ నమిత శ్రద్ధ
పెంచి యుండిన మూర్ఖుని ♦ విధమె నేను
వేటకుం జని మృగముల ♦ వేఁటఁ గొనక, 487

తే. వాని శబ్దంబు గురి గాగ ♦ వేటఁ జనితి
ఫలిత కాలాన దుఃఖమ్మె ♦ ప్రాప్తమాయె
రాముని త్యజించి శోకించు ♦ బ్రతుకు వచ్చె
ఆ ధనుష్మంతుఁ డను పేరె ♦ ఆపద లిడె. 488

తే. పిన్నతనమైనఁ దెలియక ♦ విషము ద్రావ
చంపకుండునె! బాలుండుఁ ♦ జచ్చెడి గతి
బాల్యమునఁ జేసి యుండిన ♦ పాప మిదియ
కట్టి కుడుపదొ కర్మ భూ ♦ కాంతునైన! 489

దశరథుఁడు ముని బాలుని వృత్తాంతముఁ జెప్పుట

ఉ. పాపుఁడఁ జంపినాఁడ ముని ♦ బాలకునిన్ సరయూ నదీ తటిన్
మాపటివేళ దుర్భ్రమను ♦ మత్తగజ ధ్వని యంచు, నీటికిన్
బ్రాపగు రేవునందు జల ♦ భాండము ముంచెడి ఘోషవించు నే
తూపును వీడినాడ నటు, ♦ తూలె భువిన్ ముని బాలుఁ డంతతో. 490

తే. అయ్యయ్యో అయ్యో అన ముని ♦ యాత్మజుండు
వినుచు నా కుయ్యి నట కేగి ♦ కనితిఁ, బాలు
దేహమున గుచ్చఁబడి తూపు ♦ తీవ్ర బాధఁ
బొందుచును నేల కొరిగిన ♦ కందు నతని. 914

ఉ. ఆ ముని సూతుఁ డంతట భ । యంబగు చూపులఁ జూచి పల్కె నీ
కేమి, యసత్కృతిన్ సలుప । నెప్పుడు నీటినిఁ బట్టునన్ వనీ
సీమ తపస్వినైన నను । జెడ్డ తలంపొక యింతలేని న
న్నేమని చంపినావు ఫల । మేమి లభించు దయావిహీనుఁడా. 492

ఉ. కన్నులు గానరావు గద । కాటికి కాళ్ళను జాచియున్న మా
నాన్నకు నమ్మకున్ హితులు । నందనులున్ మఱి యేరు లేరు, నన్
గన్న ఋణంబుఁ దీర్చు దగు । కాలమునన్ మరణించుచుంటి, నా
పన్నులు వారి కెవ్వరు స । పర్యలఁ జేతురు! దిక్కులేదుగా! 493

తే. నన్నుఁ జంపిన కతమున । నన్నుఁ గన్న
కన్నుఁ గనరాని వార లే । తెన్నులేని
వారు మాతా పితలుఁ జంపఁ । బడిన యట్లె
ఎట్టి దుష్కృతి కీ వొడి । గట్టినావు! 494

ఉ. తల్లియుఁ దండ్రి వృద్ధులు, వె । తన్ గడుఁ గుందెడివారు, నా గతిన్
దెల్లము గాఁగ వారలకుఁ । దెల్పుము, చావముఁ దీర నీటికై
అల్లదె వేచియుందు రహ । అంతయు సత్యముఁ జెప్పి వారలన్
మెల్లగ వేడికొమ్ము నిను । మేదిని నాథ ఱమింత్రు సత్కృపన్. 495

ఆ. శరము నూడఁ బెఱికి । శాశ్వత శాంతిని
గాంచనిమ్ము వెత స । హించలేను
ఎంత విద్యయున్న । నేమి ఫలంబగు
కర్మ తెఱఁగుఁ బట్టు । కాల గతులు. 496

క. అని పల్కెడి ముని బాలుని
గనుచున్ మారాడలేక । ఱమియింపంగా
మనవి యొనర్చితి, గజమని
ధ్వని నెంచితిఁ జుమ యటంచు । పల్కితి నంతన్. 497

తే. జాలిఁ బుట్టించె నొక వంక । బాలుని గతి
భీతిఁ గలిగించె దుష్కృతి । చేత మిగుల
సాయకము నూడఁ బెఱికిన । సమయు నతఁడు
ఉంచి యుండిన బాధకు । నోర్వ లేఁడు. 498

తే. చేయఁగల దేమియును లేక ♦ చేష్ట లుడిగి
కొంత తడవుండి సాయక ♦ మంతఁ దీసి
ముదుసలుల నెంచి యాశ్రమ ♦ భూమి కేగి
ప్రణతి సల్పుచు వారి కె ♦ ల్లయునుఁ జెప్ప 499

తే. కదలలేని వారు ♦ కనలేని వారలు
సుతుని చావు వినుచు ♦ సోలినారు
వారి దుఃఖ మెంతొ ♦ వారికే తెలియును
జెప్ప నలవి యగునె ♦ చెప్పఁ గలనె. 500

ఉ. కానని వారి కూత నిడి ♦ కానన సీమ శవంబు చెంతకున్
దీనులఁ దెచ్చితిన్, సుతుని ♦ దేహము చేతులఁ దాఁకి తాఁకి సం
తానము గల్గ నేమి ఫలి ♦ తంబని యేడ్చుచు నేడ్చి యేడ్చి ధ
ర్మాను గుణమ్ముగాఁ దుదకు ♦ నగ్నికి నర్పణఁ జేసి రా సుతున్. 501

తే. దిక్కు లేనట్టి మాకింక ♦ దిక్కెవండు
సుతుఁడు మరణింప మేమింక ♦ బ్రతుకఁ గలమె
యనుచు నుభయులు నొక చితి ♦ నగ్నిఁ బడిరి
నాటి పాపమ్మె యీ గతి ♦ నాకుఁ దెచ్చె. 502

శా. ఆనాఁడే శపియించి రా, ముసలి, వా ♦ రార్తిన్ ననున్, బుత్ర శో
కానన్ నేనునుఁ జచ్చువాఁడ ననుచున్, ♦ గాంతా నిజంబయ్యెడిన్
గానంజాలను నిన్ను గూడ గనులన్ ♦ గానం గదా రాఘవున్
సూనుం జూడమి, నేఁడె శాప విధిమై ♦ క్షోభించుచున్ జచ్చెదన్. 503

తే. మువుర జీవంబు లానాఁడు ♦ పుచ్చికొంటి
మువుర కొఱ కేను నేఁడిట్లు ♦ పొక్కుచుంటి
బుద్ధి కర్మానుసారంబె ♦ పుట్టుచుండు
కట్టి కుడుపదె కర్మ భూ ♦ కాంతునై న. 504

దశరథ విలాపము - అనుసంధానము

ఆ. తండ్రి యాన నెవఁడు ♦ తలదాల్చి వని కేగు
రాఘవుండె తక్క, ♦ రాముఁడె తగు
నిట్లొనర్ప పుత్ర ♦ నీ గతి వని కంపఁ
దగదె నాకె పాపి ♦ నగుట వలన. 505

తే. కొడుకు దుష్టుండె యైనను ♦ క్రూరకర్మ
నతని వని కంపు తండ్రి యీ ♦ యవని లేఁడు
పూజ్యుఁడగు పుత్ర ధార్మిక ♦ పురుషసింహు
వనికి నెట్టిన పాపిష్టి ♦ జనకుఁ డితఁడె. 506

తే. వనికిఁ బొమ్మని చెప్పిన ♦ వాని తండ్రి,
గౌరవించెడి పుత్రుండు ♦ కలఁడె భువిని
కోపగించక యటు సేయు ♦ కొడుకుఁ గలఁడె
రాఘవుఁ డొకండె యిటుఁ బుట్టె ♦ ప్రకృతి యందు. 507

ఉ. కంటికి దృష్టి పోయినది ♦ కాలుని దూతలు వచ్చినారు, వెన్
$\frac{65}{76}$ వెంటనె రమ్మటం చదిగొ ♦ పిల్చుచు నుండిరి, శక్తి యార్తి యన్
మంటను గాలె, విస్మృతుఁడ ♦ నాధుని, సత్య పరాక్రమున్ సుతున్
గంటినిఁ గాంచఁజాల నిఁక ♦ కాంతరొ కాలముఁ దీరె నా కిఁకన్.

చ. సురుచిర శారదేందు సమ ♦ సుందరమున్ వికసాబ్జతుల్యమున్
$\frac{64}{75}$ వర మణికుండ లాన్వితము ♦ భాసుర సుందర నాసికా ప్రభా
కర కమనీయ దివ్య ముఖ ♦ కంజము వానిని నాదు నాధునిన్
మరల నయోధ్యలోఁ గనెడి ♦ మానవు లెంతటి పుణ్యవంతులో. 509

తే. ఈ అనాధుఁ డచేతనుఁ ♦ డమిత దుఃఖ
$\frac{64}{75}$ వశమున నశించు చుండెఁ బ్రభ ♦ వాహ గతినిఁ
గట్టు చెడి కూలు రీతిగా, ♦ గాలి వలన
వృక్షమును నేలఁ గూలెడి ♦ విధముఁ గాఁగ. 510

తే. ఓయి! రామ! మహా భుజ! ♦ ఓయి నాధ!
$\frac{65}{76}$ ఓ పితృ ప్రియ! రాఘవ! ♦ ఓయి పుత్ర
ఓయి! ఆయాస నాశన! ♦ ఓ మహాత్మ
ఎచట నుంటివి? నీ వెట ♦ కేగినావు? 511

దశరథ మరణము

తే. అయ్యో! కౌసల్య, అయ్యోయో! ♦ హా సుమిత్ర
ఓసి కుల పాంసనీ కైక! ♦ ఓ అమిత్ర
ఓ నృశంస యిదె నశించు ♦ చుంటి నిపుడె
అనుచుఁ జనిపోయె దశరథుఁ ♦ డంతలోన. 512

తే. రామ సంస్మరణాబ్ధిలో ♦ లయముఁ గాంచె
పుత్ర శోకార్తిఁ గృశియించి ♦ పుడమి జేఁడు
రాఘవుఁ దలంచి యా యర్ధ ♦ రాత్ర మందు
కాల ధర్మముఁ గనె రాముఁ ♦ గనని వ్యథను. 513

తే. పుత్ర విశ్లేష దుఃఖాబ్ధి ♦ పొంగి పొరల
నేడ్చి యేడ్చుచు నిదురించి ♦ రింతు లపుడె
సతులు కౌసల్యయు సుమిత్ర ♦ పతి గతించె
నంచెఱుంగరు రవి యుద ♦ యించు వఱకు. 514

ఉ. దాసజనమ్ము ప్రొద్దుట, య ♦ థావిధి వచ్చిరి మేలుకొల్పులన్
భాసిలె రాజమందిరము ♦ పల్మరుఁ బాడిరి వందిమాగధుల్
కోసలరాజు మేల్కొనఁడు ♦ కూరిమిఁ బౌరులఁ గానరాఁడు వ్య
త్యాసము దోఁచె నిత్యవిధి ♦ నందఱు విభ్రమ మందునట్లుగన్. 515

తే. అంత పరివార జనతతి ♦ యంతిపురముఁ
జొచ్చి నృపుఁ జూచి యాతండు ♦ చచ్చె ననుచు
వివిధరీతుల గ్రహియించి ♦ వేర్మి సతుల
నిదుర లేపిరి, తెల్పిరి ♦ నృపుని చావు. 516

తే. అంత కౌసల్యయు సుమిత్ర ♦ అవనినాథు
తాఁకి మృతి నొందె నంచెంచి ♦ ధరణిఁ బడిరి
కైకయును వచ్చి దుఃఖింప ♦ గడఁగె, నంతి
పురము దుఃఖమయమ్ముగాఁ ♦ బొడమె నపుడు. 517

తే. అగ్ని చెలరేగి పరిసర ♦ మలము రీతి
నంతిపురపు జనుల దుఃఖ ♦ మలమె పురము
స్వీయవంశజు మరణమ్ము ♦ వినుట గనఁగ
నరుగుదెంచెన యన రవి ♦ యపుడె దోఁచె. 518

ఉ. పౌరులు మంత్రులున్ మునులు ♦ బ్రాహ్మణులున్ బరివార వర్గమున్
వారని దుఃఖమున్ గనిరి ♦ పట్టణమంతయు శోకతప్తమే
బారులు దీర్చుచున్ బ్రజలు ♦ ప్రాణము విడిన రాజుఁ జూడగన్
జేరిరి రాజమందిరము ♦ శీఘ్రగతిన్ విలపించుచున్ గడున్. 519

తే. కొంతతడి లేచి కౌసల్య ♦ కోసలేశు
శిరము నొడి నుంచుకొని యేడ్చు ♦ పరమగతిని
కైకఁ గని, యింతకు న్నీవె ♦ గా, కతంబ
వనుచు విలపించుఁ బతినిఁ బు ♦ త్త్రునిఁ దలంచి. 520

చ. నలుగురు పుత్త్రులుండియును ♦ నందనుఁ డొక్కఁడుఁగూడఁ దండ్రికిన్
దలకడలేదు చావుదరి ♦ తన్వులు పత్నులు మువ్వు రుండియున్
గులసతి యొక్కతేని రఘు ♦ కుంజరు పజ్జను చావువేళకున్
నిలువఁగ నోచలేదు కడు ♦ నిద్దురలోఁబడి రాఁడు నేడ్పుమై. 521

చ. కొమరులు లేరటంచుఁ గడుఁ ♦ గుందుదు రేల గృహస్థు లెందఱో
కొమరుల సల్వురన్ గనియుఁ, ♦ గోసలరా జవసానవేళ తా
మమత నశించె, నెవ్వరు కు ♦ మారకు లెవ్వఁడు తండ్రి; జీవుఁ డే
సమయమునన్ శరీరము వి ♦ సర్జన సేయునొ? ఏడ కేగునో! 522

తే. ఎల్లరును శోకతప్తులై ♦ యేడ్చి యేడ్చి
తుదకు నృపుని శరీరమ్ము ♦ పదిల పరుపఁ
దైలమందుంచి రంతట ♦ దశరథుండు
కాలగతి శాంతిఁ బొందెను ♦ తైలమందు. 523

తే. అపరకర్మల నొనరింప ♦ నపుడు సుతులు
లేరు, జ్యేష్ఠులు వని నున్న ♦ వారు, కాక
భరత శత్రుఘ్నులా, లేరు ♦ పట్టణమున
వార లరుదెంచియే పూన ♦ వలయు కర్మ. 524

తే. కైక కతమున నృపునకుఁ ♦ గర్మ సేయ
గూడ జ్యేష్ఠుండు రాముండు ♦ లేఁడు నేఁడు
భరతుఁడును గూడ లేఁడని ♦ పౌరు లెల్ల
దూర సాగిరి కైకను ♦ దోష మెంచి. 525

చ. భరతుఁ డయోధ్య వీడక, నృ ♦ పాలుని కైకను, వీడకున్నచో
బరగునె కైక యీ గతిని, ♦ బాడువరంబులఁ గోరి యుండునే
వరములఁ గోరియుండినను ♦ పార్థివుఁ డిచ్చెడివాఁడె? యిచ్చినన్
భరతుఁడు రామతత్పరుఁడు ♦ వల్లె యటంచని పల్కియుండునా ! 526

చ. భరతుని యం దపోహా ర్యాదిఁ ♦ బల్కె, యయోధ్య నృపాలుఁ డాతనిన్
బురమును వీడఁజేసె రఘు ♦ పుంగవు రాజుగఁ జేయ నెంచుచున్,
శిరమునఁ దెచ్చి పెట్టికొని ♦ చిక్కునుఁ దాన నశించెఁ, గర్మకున్
భరతుఁడు గూడ లేని గతిఁ ♦ బట్టుట, స్వీయకృతాపరాధమే. 527

తే. అనుచు నేమేమొ తలపోసి ♦ జనము పలుకు
మృతుని మది నెంచి రాముని ♦ గతిఁ దలంచి
ఏడదీ కుబ్జ! యెటు దాపు ♦ రించె మనకు
అగ్నిఁ బుట్టించె నిష్వాకు ♦ నన్వయమున. 528

తే. రామచంద్రుండు వనిఁ బల్కె ♦ రాజు మృతుఁడు
కోసలావని విధవయై ♦ క్రుంగుచుండె
ఈ అరాజక రాజ్యంబు ♦ నేలుదురొకొ!
కైకయు సుతుండు వీడి లో ♦ కైక విభుని. 529

భరతుని రాక

చ. మరుసటినాఁడు మౌనులు, స ♦ మాహిత చిత్తులు, గూడి, నిర్ణయిం
చిరి, త్వరితంబుగా భరతుఁ ♦ జీరఁగ, రాజ్యముఁ బూని తండ్రికిన్
జరుప ననంతర క్రియలు; ♦ చయ్యన దూతల మంత్రులంత బం
పిరి, మృత వార్తఁ దెల్పకయె, ♦ వేగమ, తోడ్కొని రాగ, నాతనిన్.

చ. చని చని దూత పంచకము, ♦ సాంద్రవనీ, నద, వాహినీ, గిరుల్
గనుచు,గజేంద్ర సింహములఁ♦గాంచుచు,వ్యాఘ్ర చయంబుఁ జూచుచున్
జనిరి, గిరివ్రజంబు పురి, ♦ సాధు హయంబుల నెక్కి రివ్వునన్;
దినకరుఁ డేగి యర్ధనిశఁ ♦ దెల్పెను కాలము భీకరమ్ముగన్. 531

భరతుని కల - దూతలను క్షేమ మడుగుట

చ. చని యట మేనమామ కడ ♦ సౌఖ్యముగా మను కైక సూనునిన్
గనుచు, వసిష్ఠ మౌని, నినుఁ ♦ గర్మ మొకం, డొనరింప, వెంటఁ, దో
డ్కొని, యరుదేర, పంచె నిట♦కున్, మము; రమ్మిక రాకుమార! యం
చని పలుకాడి దూతలు న ♦ యంబునఁ దెల్పిరి మౌని వాక్కులన్.

ఉ. దూతలు తన్న యోధ్య కటుఁ ♦ దోడ్కొన వచ్చిన రాత్రి వేళనే,
తాత, నగంబునుండి, పడి ♦ ధాత్రిని గోమయమందుఁ, బొర్లుచున్
జేతుల నూనెఁ బూసికొని ♦ చేడ్పడు చందము, తైల మగ్నుఁడై
భీతిలియున్న, దృశ్యమును ♦ బెన్వెతమై, కలఁ గాంచె, నాతఁడున్.

చ. జలనిధు లింకినట్లు, కుల ♦ శైలము లన్నియుఁ గూలినట్లు, భూ
స్థలి, చలియించినట్లు, శశి ♦ తారలు, నేలకు డుల్లినట్లు, వ్యా
కులమున, సర్వ సృష్టియును ♦ గుందగఁ, జీకటి గ్రమ్మినట్లు, కో
సలపతి తేరు, దక్షిణ ది ♦ శన్, ఖరముల్ గడు, లాగినట్లుగాఁ
గలఁ గని కైకనందనుఁడు ♦ గందరగోళముఁ బొందె, నాత్మలోన్.

ఉ. ఈ కల వేకువన్ గనుట ♦ నింటను మృత్యువు చాపరించు నం
చాకుల పాటునన్ భరతుఁ ♦ డత్తరి దూతలఁ బ్రశ్నఁ జేయు సౌ
ఖ్యాకరమౌ అయోధ్య పురి ♦ నందటి క్షేమము, లోఁ దలంచుచున్
లోకము తోడి సాటిగ గ ♦ డున్ భయ మొందుచు దుష్టమౌ కలన్.

ఉ. రాముఁడు క్షేమమే కద! అ ♦ రాజక మేమియు లేదుగా! సుధా
ధాముని బోలు లక్ష్మణుఁడుఁ ♦ దల్లులుఁ దండ్రియు, క్షేమమే కదా!
క్షేమమె ఆత్మకామి యగు ♦ కేకయ పుత్రి మదంబ చండి యం
చా మహనీయుఁ డా భరతుఁ ♦ డప్పుడు దెల్పఁగఁ గోరు దూతలన్.

క. ఎల్లర క్షేమముఁ గననగు
నుల్లము రంజిల్ల, లక్ష్మి ♦ నొందుచుఁ ద్వరలో
సల్లలితాత్మ! అయోధ్యకుఁ
జల్లగఁ జనుదేర నీవె ♦ సంశయమేలా! 587

క. అను దూతల పల్కులు విని
కనకుండియు మోద మంత ♦ కాదనకుండన్
మనవి యొనర్చెను తాతకుఁ
జన నెంచి యయోధ్య కపుడె ♦ శాంతిన్ గనగన్. 588

భరతుని అయోధ్యా ప్రయాణము

ఉ. తాతయు మేనమామయును ♦ చాళరథిం గని ప్రేమ మీర సం
ప్రీతినిఁ గాన్క లిచ్చి జను ♦ మీ యని యాజ్ఞ నొసంగు నంత, నా

దూతల వెంట నంటి, భర ♦ తుండు, సహోదర సంయుతుండు సా
కేత పురోన్ముఖుండు, పరి ♦ కించెడి దుశ్శకునంబు లెన్ని యో. 539

ఉ. పంపెను వెంట, కేకయ నృ♦పాలుఁడు గో, గజముల్ ఘనుల్ కడున్
సొంపగు సొమ్ములున్ ధనము ♦ చొక్కపు, టశ్వములున్, ఖరమ్ములున్
బెంపగు సైన్య వాహినులుఁ ♦ బేర్మి, నయోధ్యను గైక సూనునిన్
దింప, నమాత్య యుక్తముగ, ♦ దేరు లొసంగి, హుటాహుటిన్ జనన్.

ఉ. తాతయు, మేనమామ ప్రమ ♦ దంబున నిచ్చిన కాన్క లేవియున్
ప్రీతినిఁ గొల్వవాయెఁ, గల ♦ భీతిని స్వీయ గృహమ్మునందె ఏ
ఘాతుకమో ఘటిల్లునని, ♦ కారణ మేమియుఁ గానలేక, ఆ
పూత చరిత్రుఁ డా, సుజన ♦ పుంగవుఁ డేగు, నయోధ్య కత్తటిన్.

చ. కల నొక దాని దుష్టముగఁ ♦ గాంచుట, వెంటనె రమ్మటంచు, దూ
తలు పిలువంగ వచ్చుటయుఁ ♦ దానె యొనర్చెడి కర్మ మేదియో
కలదను మౌని మాటయును ♦ గైక స్వభావ మెఱింగి యుంటయున్
కలవర పెట్టు నా భరతుఁ ♦ గంతము నిండ, నశాంతి భావముల్. 542

చ. త్వరిత గతిన్ రథంబు జన ♦ దాశరథుల్ గనినా రయోధ్యకున్
పరిసర సీమ, రాత్రులుఁ బ ♦ వల్ పయనం బొనరించి, వారు వ
చ్చిరి, రవి దోఁచువేళకు, ని ♦ శీథము లేదు చనంగఁ గాంచుచున్
బురిని, విషాదముం గనిరి ♦ పొల్పరియుంట నయోధ్య మిక్కిలిన్.

చ. జలచరముల్ విహంగములు ♦ జంతు చయమ్ము, లతా నికుంజముల్
వెలవెల లాడుచున్న యవి ♦ వీథుల వెంబడి రాకపోకలున్
కలకల, లేదు, ముంగిళుల ♦ కన్యల ప్రుగ్గులు లేవు; వేదఘో
షలు గుడిఁ గూడ లేవు జన ♦ సంతతి స్తబ్ధత గాంచె నెల్లెడన్. 544

మ. ప్రమదం బేమియుఁ బొందఁ డాతఁడు, పురిన్ ♦ రాజ్యంబు పీఱించియున్
సుమనఃపల్లవ శోభితంబులు వనుల్ ♦ చూపట్టెడిన్ బాడుగా,
రమణీయంబగు, పక్షిసంతతుల ఆ ♦ రావమ్ము శూన్యమ్మునై
సుమనోవార మృదూక్తులున్ మధురముల్ ♦ శ్రోతవ్యముల్ లేవుగా.

ఉ. మున్ను తెఱంగునన్ గనక ♦ మోదముఁ గూర్చు విలాసముల్, మహా
పన్నతఁ దెల్పు దృశ్యములు ♦ పార్థివు చావునుఁ జెప్పు సూచనల్

కన్నులఁ గట్టుచుండఁ గని ◆ కైక సుతుండు విషణ్ణచిత్తుఁడై
తిన్నగ రాజమందిరముఁ ◆ దేరునఁ జేరి కనండు తండ్రినిన్. 546

భరతుఁడు తల్లినిఁ జూచుట

ఉ. అంతటఁ దల్లి మందిరము ◆ నందున దండ్రినిఁ జూడవచ్చునం
చెంతయొ యెంచి తల్లిఁ గని ◆ చే మొగిడించి, నమస్కరించి, యా
పొంతను, దండ్రినిన్, గనక ◆ ముద్దులు చిల్కెడి తల్లిఁగాంచి, భూ
కాంతునిఁ జూచి మ్రొక్కు తమ ◆ కంబున వచ్చితి, జేడు లేఁడహో.

ఉ. ఏడఁ గలాఁడు కోసల న ◆ రేశుఁడు జ్యేష్ఠసతీ గృహంబునన్
జూడఁ గలాఁడనా ? జనని ◆ సొంపటియుండిన హేతువేమి? నీ
వాడ నయోధ్యలో జనులు ◆ వాలిన మోముల నుండిరేల? నా
తోడుల కెల్ల సౌఖ్యమొకొ? ◆ తొందరగా వచియింపు మమ్మరో.

శా. నీ వారల్ సుఖు లెల్ల వారు జననీ ◆ నే, ముట్టఁ గట్నంబు లే
వేవో పంపిరి తాత మామయును నే ◆ నిట్లొచ్చితిన్ వీటికిన్
మా వంశోన్నతి నెంచు మౌని పిలువన్ ◆ మారాడకే వెంటనే
ఏ వైరుద్ధ్యము దాపరిల్లె, జనకుం ◆ డెచ్చోట నున్నాఁ డహో ! 549

ద్వి. చెప్పుము సూటిగా ◆ నప్ప గుఱించి
ఇప్పుడే అమ్మరో ◆ యే విందు నంత 550

అనుచున్న పుత్త్రి నా ◆ యంబ కైకేయి
కని విని యాహ్లాద ◆ కరముగా నంత. 551

తండ్రికై భరతుని విలాపము

చ. తనయునిఁ జేర్చి తా నొడిని ◆ తాల్మిని మూర్కొనుచున్ శిరంబు, వా
కొనఁ గడఁగెన్ సుపుత్త్రికున ◆ కున్; భవదీయ గురుండు జీవు లే
మనుగడఁ బొంది తుట్టతుద ◆ మానక చెందెడి కాలధర్మమున్
గనె, సహజంబుగాదె యిది, ◆ కాలము వీడునె యేని నేనియేన్. 552

మ. అను మాటన్ వినునంతనే భరతుఁ డా ◆ త్మాక్రందనన్ గూలె, నే
లను, హా హా యని రోదనంబు సలుపున్ ◆ లావంతయున్, వీడుచున్
జననీ! యే రుజఁ, దండ్రి చేరె దివి? నే ◆ సంస్కారముల్ సేయ, నో
చను, రామాదులు ధన్యులైరి, గురు సం ◆ స్కారక్రియాదతులైరి.

ద్వి. ఆ వసిష్ఠు వార్త ♦ నాలించు నంత
నే వచ్చియుంటిని ♦ నెంచుచున్ శుభము. 554

శ్రీరాము పట్టాభి ♦ షేక మే తలఁచి
మా రాముఁ గనఁగాంచి ♦ మరలితి నిపుడు 555

కాని దైవము వేరు ♦ గాఁ దలపోసె
ఏ నెట్లు భరియింతు ♦ నీ దుఃఖవార్త. 556

క. అనుచున్ నేలను బొరలెడి
తనయునిఁ గని కైక లెమ్ము ♦ తనయా లెమ్మీ
వనటను బొందరు విబుధులు
గన నెంతురు గాదె సుఖము ♦ కష్టము సమతన్. 557

ఆ. అనుచు లేవనెత్తి ♦ ఆత్మజుఁ జూచుచు
నూరడించ గలుగు ♦ సూక్తులనును
కాని, కైక మాటఁ ♦ గాంచక శాంతిని
భరతుఁ డంత మారు ♦ పలుకఁసాగె 558

చ. జనకుఁడు లేఁడు, తండ్రియగు ♦ జానకినాథుఁడు జ్యేష్ఠుఁ డెంచ, వే
చని, కని రాముపాదముల ♦ సాగిలి మ్రొక్కి తరించువాఁడ, నా
యనఁ గనినట్లె, యుండు రఘు ♦ నందనుఁ జూచిన, యంతఁ గొంత శాం
తినిఁ, గన నెంతు, రామునకుఁ ♦ దెల్పము వచ్చితినంచు నంబరో.

ఉ. ఎవ్వఁడు భ్రాతయో, పితరుఁ ♦ డెవ్వఁడొ బాంధవుఁ డెవ్వఁడో హితుం
డెవ్వఁడొ, ధీయుతుం డెవఁడొ ♦ యెవ్వఁడు ధర్మవిదుండొ, సువ్రతుం
$\frac{72}{32\text{-}33}$ డెవ్వఁడొ, సత్యసంధుఁడు న ♦ హీన పరాక్రమ సత్యనిశ్చితుం
డెవ్వఁడొ, వాని దాసుఁడ, మ ♦ హిన్ గతి నా కిక రాఘవేంద్రుఁడే.

తే. సత్యసంధుండు తండ్రి య ♦ శస్వి యతఁడు
తపము దానములన్ గని ♦ తనయులఁ గనె
మరణ కాలానఁ బరిచర్య ♦ జరుపనైతి
ఎంత దురదృష్టవంతుఁడ ♦ నేను జనని. 561

భరతుఁడు రాముఁడు లేని వార్త విని విలపించుట

తే. తండ్రి యేమి చెప్పె ♦ తనయుని నన్నించి
దివికి నేగు వేళ ♦ దేవి చెపుమ
అనెడి పుత్త్రిఁ గాంచి ♦ యాయమ, పలుకాడె
నున్న దున్నరీతి ♦ నొప్పు గాఁగ. 562

శా. హా! రామా యని,హా! భరాసుతా యనుచు హా♦హాలక్ష్మణా యంచు రా
మా రావంబున ప్రాణముల్ విడిచె, స ♦ త్యారాధన ప్రాజ్ఞుఁడై
ఏ రీ యూరునఁ జూతురో, మరల, సీ ♦ తేశున్ భరా పుత్త్రినిన్
ధీరున్ లక్ష్మణు వారె, ధన్యులని, ధా ♦ త్రీ నాథుఁ డాడెన్ దుదిన్.

ద్వి. నీ మాటఁ దలపెట్ట ♦ నే లేదు పుత్త్రి
రామా యటంచునే ♦ ప్రాణముల్ విడిచె. 564

శా. తల్లీ! లేరొకో! ఏడ కేగిరొకో, సీ ♦ తా రామ సౌమిత్రులున్,
గల్లో లాత్ముఁడ, దండ్రి చావు వినుటే ♦ కాకుండ, ఈ వార్త నే
*నెల్లా విందు?, భరింతు దుఃఖ మహా! ఏ ♦ మే మాయనో దెల్పుమీ
తెల్లంబౌ నటు లెవ్వ రీ విధముగాఁ ♦ దేఁ గల్గిరో కష్టముల్. 565

చ. జనకుని యంత్య కాలమున ♦ సర్వ గుణాఢ్యులు రామ లక్ష్మణుల్
తనయులు లేరె! పుత్త్రికుల ♦ ధర్మముఁ దీర్ప నయోధ్య యందుఁ, దా
మనమున నెంత గుందెనొకో ♦ మాన్యుఁడు భూపుఁడు, లేక లేక, గాం
చిన సుతుఁ డొక్కఁడేనియు, వ ♦ సింపమి చెంత సపర్య సల్పఁగా.

కైక భరతునకు సత్యముఁ జెప్పుట

క. అను నా భరతుని మాటలు
వినుచున్ రాము నెడలఁ గలఁ ♦ ప్రేమన్ గనుచున్.
వెనుకాడదు కైకయి తా
నొనరించిన పని సుతునకు ♦ నొప్పుగఁ జెప్పన్. 567

---

*పూర్వకవి ప్రయోగములున్నవి. దశా. 295 పే॥, ఆంధ్రభాషానుశాసనము పే॥ 292

ఉ. ఓయి కుమార ! రాఘవుఁ డ ♦ యోధ్యను వీడి సతీ సమేతుఁడై
పోయె సలక్ష్మణుం డగుచుఁ ♦ బూనుచు నారల చీరెలన్, వనిన్
గాయలఁ గూరలన్ దినుచుఁ ♦ గాలముఁ బుచ్చగ, దండకాటవిన్
†రాయలు రాముఁడుండె, నిఁక ♦ రాజ్యము వీవె కదా యిటన్ సుతా.

భరతుని విలాపము

మ. అను మాటన్ వినునంత నా భరతుఁ డా ♦ హ్లాదంబు చెందండు, మా
తను గాంచున్, గడు దీనుఁడై యడుగు, సీ ♦ తానాథుఁ డే దోషియై
చనె, నా కానన సీమకున్? గన సదా ♦ చారుండు, భూదేవతా
ధనముం గోరఁడుగా; పరాంగనల చిం ♦ తన్ బొందెనా యెప్పుడేన్.

తే. పాప మొనరింప నట్టి యె ♦ వ్వానినైన
హింసకుం బాలు నేనెనా ! ♦ యేల వనికిఁ
బంపఁ బడె భూతుకునివోలె ♦ బర హితుండు
దోష రహితుండు జేసిన ♦ దోష మేమి ? 570

ద్వి. అనునంత భరతుండు ♦ తన తల్లి నెంచి,
వినిపించె కైకమ్మ ♦ వృత్తాంత మెల్ల. 571

కైక తన వాంఛితముఁ దెల్పుట

చ. పరుల ధనంబుఁ గాని పర ♦ స్త్రీమలఁ గాని హరింపఁ బోడు, భూ
వరుని కుమారుఁ డెంచఁ బెర ♦ వారల హింసయుఁ జేయఁ బూనఁ డె
వ్వరి కృతినేని, రాముఁడు నృ ♦ పాలుని శిక్షకుఁ బాలుగాడు, నేఁ
బరచితి రామునిన్ వనికిఁ ♦ బట్టిని నిన్ నృపు సేయు దీక్షతో. 572

చ. జనక సుతాభి రాముఁడు ప్ర ♦ జాహిత దక్షుఁడు, రామచంద్రునిన్
బనుపఁగ దండకాటవికిఁ బట్టముఁ ♦ గట్టఁగ నీకుఁ గోరికిన్
జనపతి, దాని కియ్యకొనె ♦ సత్యవచో నిరతుండు గాన, ము
న్ననిన వర ప్రకారముగ ♦ నంతయుఁ జేసితి నీ, నిమిత్తమై. 573

చ. దశరథ రాజ శేఖరుఁడు ♦ దాశరథిన్ ప్రియ పుత్రి, నా నుడిన్
యశము దలంచి దండక వ ♦ నాంతర సీమ వసింపఁ బంపె నా

---

†రాయలు = రాజు.

వఱుఁడయి పిమ్మటన్ వెతకుఁ । బాల్పడె, రామునిఁ గానలేమిచే
భృశ పరితాప దగ్ధుఁడయి । వే పరలోక నివాసిగాఁ జనెన్. 574

చ. భరతుఁడు నా సుతుండు జన । పాలకుఁడై మన, నిట్లొనర్చితిన్
స్థిరముగ రాజ్య మేలు మిఁక । చింతను ద్రోయుచు సంతసంబునన్
వెఱపు మనంతర క్రియల । నిశ్చిత బుద్ధిని దండ్రి కింక ఏ
యరమరఁ గాని పొందక, మ । దాత్మజ, సౌఖ్యమునన్, మనంగనౌ.

భరతుఁడు తల్లిని దూరుట

చ. కులుకుచునుండి పుత్రకున । కున్, భువి చిక్కినదంచు ప్రేమయే
తొలుకఁగఁ బల్క, తల్లి, భర । తుం డను దుఃఖమహోగ్ని దగ్ధుఁడై
విలపనఁ జేయుచున్ హతుఁడ । వీడితి, దండ్రిని, దండ్రివోలె నా
కిలఁగల యగ్రసోదరు ని । కేల మహా విభవంబు రాజ్యమున్. 576

ఉ. రాజును జంపినావు రఘు । రాముని కాననసీమ, కంపి, కృ
ష్ణాజినమిచ్చినా వహా ! నృ । పాంతమె దుఃఖకర వ్రణమ్ము, న
వ్యాజముఁగా, వనంబునకుఁ । బంపి, రఘూత్తముఁ ద్వద్వ్రణమ్ముపై
యోజన లేక ఱారమిడి । తో యిటు చి చ్చొడిఁగట్టి నట్లుగాన్. 577

చ. కుల మపకీర్తిఁ గాంచ, నిటు । గోత్రము నాశము సెంద, నిన్ను, గౌఁ
గిలిఁగొనె, నాదు తండ్రి, యట । కేకయభూపు యశంబు మాయు, నీ
వలన, మహోపవర్తనివి । భర్తను జంపినదాన వీవ, నే
నిలఁ గొని, రాజ్య మేలుదువె ? । ఎంతటి చారుణ మాచరించితే. 578

ఉ. పుట్టిన మెట్టినట్టి కుల । ముల్, కడు శోక దవాగ్నిఁ గాల్పఁగా
నిట్టుగఁ జేసినావ ! అర । రే ! కులపాంసని ! పాప దర్శనీ !
బిట్టుగఁ నేడ్చి యేడ్చి నృప । వీరుఁడు మృత్యు ముఖంబుఁ జొచ్చెనా
దిట్టరివై తి మోహమున, । దేశము రాజ్యము స్వీకరింతునే. 579

చ. జనకుని ధర్మ వత్సలుని । జంపితి వేల ? జనాళి రామునిన్
వనమున కంపనేల ? రఘు । వర్యుఁడు నిన్ను సతంబు చూడఁడే
తన జననీ విధంబు, నిర । తం బొనరింపఁడె నీదుసేవ, ఆ
తనయుని నారచీరలను । దాల్చఁగఁజేసితి వెట్టి పాపమే. 580

ఉ. పాప మెఱుంగనట్టి, జన ♦ వందితుఁ గానకుఁ బొమ్మటంచు, నో
పాపి వచింప నోరెటుగ ♦ వచ్చె, సుమిత్రయు, రాము మాతయున్
నీ పనికెంత దుఃఖ మది ♦ నింగిని ముట్టగ నేడ్చుచుండిరో
భూపుని వీడి, పుత్త్రికులు ♦ పో వని, నేడ్వరె మిన్ను ముట్టగన్.

ఉ. ఏ నెటు రాజ్యఁ మేలఁగల ♦ నే! వని నుండగ రామలక్ష్మణుల్
ఏ నెటు రాజ్య మానఁగల ♦ నే! రఘురాముని యండలేక, ఏ
బూనిన బూనవచ్చు, నృప ♦ పుత్త్రిఁడ నౌట, స్వకీయ బుద్ధిమై
కాని, త్వదీయ కామ్యము వి ♦ కా వికలం బొనరింపఁ గాఁదగున్.582

ఉ. చేసి వ్రతంబు లెన్నియొ యి ♦ సీ! తుదకున్ గనినాడు బిడ్డలన్
వాసికి వన్నె కెక్కెఁడి, వి ♦ భాసురులన్ ఫలమేమి? పుత్త్రిలన్
గాసిలఁజేసి తానుఁ గడు ♦ గాసిలి చచ్చె నృపుండె! యింతకున్
దోస మదేదో సుకృత ♦ దుష్కృతముల్ వెనుఁదట్టి యుండవే. 583

ఉ. రాముని యందు నాకుఁ గల ♦ రాగము భక్తియు, నీ వెఱుంగవే
ఏమిటు సేసినావు? సుతుఁ ♦ డే యిలనేల దలంచియే, మహా
కామినివై యనర్థకము ♦ గాఁ జరియించిన నీదు కోర్కె, యీ
భూమి, ఫలింపదిక నినుఁ ♦ బోలిన, పుత్త్రిఁడఁ గాను దుర్మతీ. 584

ఉ. రాముఁడు నిన్నుఁగూడ నను ♦ రాగమునన్ గను, స్వీయమాతఁగా
ఏమను వాఁడ రాఘవుఁడె, ♦ ఏఁ ద్యజియించిన నిన్నుఁ గోపియా,
మా మహనీయ వంశమున ♦ మాన్యుఁడు జ్యేష్ఠుఁడె, ఆతఁడే నృపుం
డౌ మరి తమ్ము లెల్లరు, ని ♦ రంతర మాతనిఁ, గొల్చు వారెగా.585

ఉ. నీ కిదె చెల్లు; ధర్మగతి ♦ నీ వెపుడున్ గణియింపవైతి, వి
శ్వాకుల ధర్మ గర్వము నృ ♦ శంస, నశింపఁగఁజేసి, నీవు నా
కాకులపాటుఁ దెచ్చితి వ ♦ హో, నెర వేరదు నీదుకోర్కె దుఃఖా
కరమైతి వంతె, యిదె ♦ అన్నను రామునిఁ దోడి తెచ్చెదన్. 586

ఉ. ఒల్లను, కైక! రాజ్య రమ, ♦ నొల్లను, వీడఁగ రామచంద్రునిన్
7/5 సల్లలితాంగు నాత్మ విభు ♦ సత్య పరాక్రము నా, మహాత్మునిన్
ఫుల్ల నవాంబు జానన వి ♦ భూతి, మహోద్యుతినిన్ సుదర్శనున్
జల్లని రాఘవున్ బురికిఁ ♦ జక్కగఁ దోడ్కొని వత్తు రాజుగా. 587

చ. వరగుణ రామచంద్రు వన ◆ వాసము నుండిదె తోడి తెచ్చి, నే
7/27 బరఁగుదు దాస భూతుఁడుగ ◆ బంధు జనప్రియు దీప్త తేజసున్
కర మనురక్తి గొల్చెద నృ ◆ కాండము మెచ్చఁగ నాత్మశుద్ధితో
బరమ దయాళుఁడైన రఘు ◆ వర్యుఁడు మన్ననసేయుఁగా ననున్. 588

ఉ. పాసితి వీవు ధర్మవిధిఁ ◆ బాయవె కీర్తిని, రాజ్యకాంక్షచే,
బాసెద వీవు రాజ్యమును ◆ బాసెద వింక మదీయ ప్రాణముల్
గాసిలు చుందువీ భువినిఁ ◆ గైక ! సుతున్ దలపోసి, పోసి రా
కాసి ! త్వదీయ జన్మమునఁ ◆ గాల్చవె కేకయ రాజవంశమున్. 589

ఉ. కైకరొ! భ్రూణహత్య నర ◆ కంబు లభింపఁగఁ జేయు, నీకొ, ఆ
లోకమె వచ్చు, భర్త చను ◆ లోకము రాదు, కులంబె ప్రెంచుటన్
నీ కొమరుండనై యశము ◆ నేనును గోల్పడినాడ నెట్టిదో
లోకము, నాకుఁ గల్గు! సక ◆ లున్ వని కంపవె నా నిమిత్తమై. 590

ఉ. తల్లివి కావు నీవు గుణ ◆ ధర్మ విహీనవు, భర్తృఘాతినీ
తల్లివె? తల్లి రూపమున ◆ దయ్యమ వీవహ దుష్టచారిణీ
ఎల్ల జనమ్ములున్ సతము ◆ నెవ్వని సత్య పరాయణుం డనన్
జెల్లునొ వాని నట్టడివిఁ ◆ జేర్పవె రాజ్యముఁ గోరి దుర్మతీ. 591

ఉ. కన్నుల నీరుఁగార ననుఁ ◆ గాంచెడి పౌరులఁ, జూడలేను నీ
తెన్నుఁ, దలంచి, శోక నిధిఁ ◆ దేలఁగఁజాల, మహాపరాధినీ
ఎన్న, మహాగ్నిలోఁ బడియె? ◆ ఏ యురిత్రాడునఁ గంఠ ముంచి
యో తిన్నగఁ, జచ్చుచే సుగతిఁ ◆ తేలికగా వనికైనఁ బొమ్మికన్.

ఉ. ఏ, వని కేగువాఁడ నిపు ◆ డే, రఘురాముని, దోడ్కొనంగ, వే
భూవరుఁ జేసి రాఘవుఁ బ్ర ◆ పూతుఁడ నయ్యెదఁ బిమ్మటన్ వనీ
స్థావర మేనె పొందెద గ ◆ దా మునివాడల సంచరించుచున్,
నా విభుఁడైన రాముఁడు వ ◆ నంబున నుండఁగ, జెల్లునే యిఁకన్.

మ. అనుచున్ రోషకషాయ నేత్రుఁడయి దుఃఖాక్రాంతుఁడై నేలవా
లెను, వస్త్రంబును భూషలున్ జెదర, వే ◆ లీనంబుగా రామ భా
వన లోనన్ భరతుండు, కొంతవడి భా ◆ వస్ఫూర్తియై లేచి చెం
తనుఁ గాంచెన్, నృప మంత్రిశేఖరుల, నం ◆ తన్ వారితో నిట్లనున్,

ఉ. తల్లిని దిట్టి దిట్టి, తన ♦ తండ్రిఁ దలంచుచు దుఃఖితాత్ముఁడై
సల్లలితాంగు రాము మన ♦ సార స్మరించుచు, ధన్యమూ ర్తియై
యెల్లరు నాలకింప నని ♦ యెన్ భరతుం "డిటు నేను దోషిగా
నొల్ల వసించి కేకయుని ♦ యూరను, మీ పిలుపంది, వచ్చితిన్." 595

ఉ. కోరినవాఁడఁ గాను జన ♦ కున్ మరి మాతనుఁగాని, రాజ్య మే
తీరునఁ జేసి న, నెప్పుడు, మ్రొ ♦ దిన్ దలఁపైనఁ జనింపలేదు, నే
గోరను నేఁడుఁగూడ రఘు ♦ కుంజరుఁడున్ సతి లక్ష్మణుండు నె
వ్వారి కతంబునన్ వనిఁ బ్ర ♦ వాసము పోయిరొ? సత్య మేమియో ?

చ. నృపుఁ డభిషేకమున్ సలుప ♦ నెంచెను రాముని కంచెఱుంగఁ, దా
నెపుడు గురుండు; యోజనము ♦ నింతగఁ గైకనుగూడి చేసెనో
రిపుకుల సూదనుం డెటు వ ♦ రించెనొ మృత్యువు దుఃఖితాత్ముఁడై
యిపుడు మదంబ దుష్ట వచి ♦ యించిన వట్టుకు వింటి నంతయే. 597

తే. అనుచు నెలుగెత్తి భరతుండు ♦ తనదు హృదిని
విప్పి చెప్పంగ నెల్లరు ♦ వినెడి రీతి
వినుచుఁ గౌసల్యయు సుమిత్రఁ ♦ గనుచుఁ బలుకు
భరతు స్వరమును గు ర్తించి ♦ బట్ట మహిమి. 598

భరతుఁడు కౌసల్యనుఁ జూచుట

తే. భరతుఁడు రాజ్యకాంక్ష మెయి ♦ భద్రముగా జనుదెంచినా డదే
స్వరము నిజాంబగేహమున ♦ సవ్వడియున్ గడుదీర్ఘ దర్శి యి
ర్వుర మిఁక, నెట్టికష్టములఁ ♦ బొందగ నుంటిమొ రాజమాతయై
వరలెడి కైకఁ బట్ట నికఁ ♦ బగ్గము లుండునె యేరి శక్యమౌ. 599

క. అనుచున్ వెడలిరి భరతునిఁ
గనఁ గౌసల్యయు, సుమిత్ర, ♦ కాంచుచు భరతున్
దన కొమరున్ దలఁచుచు బృ
థ్వినిఁ బడి కౌసల్య యేడ్చు ♦ బిట్టుగ నంతన్. 600

తే. ఆమె రామానుజులఁ గాంచి ♦ యల్లె క్రుంగ
భరత శత్రుఘ్ను లంతటఁ ♦ బరమ భక్తి
ఆమె వెన్కాడి యామె గృ ♦ హంబుఁ జేరి
యశ్రుధారలఁ గడిగిరి ♦ యామె కాళ్ళు. 601

తే. మలిన వస్త్రంబుఁ దాల్చిన ♦ మాతఁ గనుచు
పరమ దుఃఖార్తి రూపజీ ♦ పరగు తల్లిఁ
గౌఁగిలించిరి, కౌసల్య ♦ కౌఁగిలించి
పట్టఁజాలని శోకాన ♦ పలుక దొడఁగె. 602

మ. కృతకృత్యుల్ గద తల్లి బిడ్డఁడును శో ♦ కింపంగనేలా సుతా?
పితరుండో, దివిఁ జేరె, రాముఁడొ వనీ ♦ భీభత్సరాజ్యంబునన్
సతితో లక్ష్మణుతో వసించెడిగదా ♦ సంప్రీతి నీ తల్లి దు
ర్మతి నార్జించెనుగా విరోధి రహితం ♦ బౌ రామ సామ్రాజ్యమున్.

ఉ. నారల చీర లిచ్చి రఘు ♦ నందనుఁ గానకుఁ బంప నేల? నీ
కారయ రాజ్యమున్ గుమతి ♦ నార్జనఁ జేసినఁ జేయుఁగాక, యె
వ్వారలు సేయు వార లిటు ♦ పాపమునై నఁ దలంపకుండ వే
సారి దివంబుఁ జేరెను వి ♦ శాంపతి, చిచ్చొడిఁ గట్టి నా కిటుల్. 604

ఉ. కానకుఁ బంప నేల రఘు ♦ కాంతునిఁ, బంపిన నార చీరలన్
బూనఁగఁ జేయ నేల? యిఁక ♦ బొమ్మనకుండునె, నన్నుఁ గూడ, నీ
వే ననుఁ, జేర్చుమీ కలిసి ♦ యే, మనియందు *హిరణ్య నాభునిన్
దీనినె కోరుదాన సుమ ♦ తిన్ దయఁ బూనుచు నింత సేయవే. 605

తే. ఆది మధ్యాంతములు లేని ♦ యతనిఁ గాంచి
$\frac{7}{1}\frac{5}{8}$ యతని విడిపోయి యిట మన ♦ నగునె నాకు
సుందరాకారు నా ముద్దు ♦ సుతునిఁ గూడి
విపిన తల మందె సుఖయింతు ♦ వేగ పంపు. 606

తే. సవితృ మండల మధ్యస్థు ♦ స్వర్ణదేహు
$\frac{7}{1}\frac{5}{8}$ శంఖ చక్రాన్వితు మహో య ♦ శంబు వాని
హరిని నారాయణునిఁ బుత్తు ♦ నతని వీడి
బ్రతుకలే నిటఁ జేర్చుమీ ♦ రాము కడకు. 607

---

* హిరణ్యనాభుఁడు = విష్ణువు. ("హిరణ్యనాభో యత్రాస్తే సుతోమే సుమహోయశాః") $\frac{7}{1}\frac{5}{8}$ వాల్మీకి యీ శ్లోకమున హిరణ్యనాభుఁడని తలపెట్టి, "హిరణ్మయ వపుః ధృత శంఖ చక్రఃఁ", "హిరణ్య కేశ హిరణ్య శ్మశ్రు" అను వాక్యముల స్మరింపఁ జేసెను. 606, 607 పద్యము లీశ్రుతి వాక్యముల వ్యాఖ్య.

తే. పురుషసింహుండు పుత్త్రుండు ♦ వరలు చోటఁ
దపసుఁ గావించు చుండిన ♦ విపిన మందె
చేర్చుమీ నన్ను భరతుఁడా ♦ చేర్చు మింక
ఈ వియోగంబు సహియింప ♦ నిట్లు ప్రతికి. 608

ఉ. దోస మెఱుంగనట్టి భర ♦ తుండు మహో ర్తిని మాతృ వాక్కులన్
గాసిలి, సూది పుండుపయిఁ ♦ గట్టిగ గ్రుచ్చిన రీతి ఖిన్నుఁడై
దోసిలిఁ బట్టి నిష్ఠురము ♦ తోఁచగ తోఁచగఁ బల్కు పిమ్మటన్
"దాసుఁడ, రామ దాసుఁడ స♦దా" యనె నామె పదంబు లంటుచున్.

భరతుని ఖేదము - శపథములు

చ. నిరతము రాఘవున్ మిగుల ♦ నిశ్చల భ క్తినిఁ గొల్చువాఁడ నం
$\frac{7}{20}$ బరో! యిది నీ వెఱుంగ వొకో!♦ పాపుఁడఁ గానహా ! కాను గర్వ్యుఁడన్
వరగుణ సత్య సంధు, వన ♦ వాసము సేయఁగఁ బంపి యున్నచో
గురుఁ డుపదేశ మిచ్చిన య ♦ కుంఠిత విద్య నశించి పోవదే. 610

సీసమాలిక :

ఇల యందు రవి ముందు ♦ మలమూత్రముల వీడఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
నిదురించు గోమాత ♦ నె త్తినిఁ దన్నుచోఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
గురుఁ డొసంగిన విద్య ♦ గు ప్తంబు సేయమి
ప్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
ప్రేష్యుల దరిఁ జేరి ♦ ప్రీతిమై కొల్వంగఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
పనిఁ గొని భృత్యుని ♦ ధన మీయక యెప పఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
శాస్త్రోపదేశ సూ ♦ క్ష్మార్థంబు మఱిచినఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
క్రొవ్వెక్కి పాదాన ♦ గోవును స్పృశియింపఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
తామస వృత్తిఁ బె ♦ ద్దల నిరసించుచోఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత

గురువర్యు స్వయముగాఁ ♦ బరివాద మొనరింపఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
స్నేహిత కోటికి ♦ ద్రోహ మొనర్పంగఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
హితుని రహస్యమ్ము ♦ నెఱిఁగి వెల్లడి సేయఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
మేలు చేసిన వాని ♦ మేలు నే మఱచినఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
ఉపకార మొనరింప ♦ నపకారముం జేయఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
చెడు పనిఁ జేసియు ♦ సిగ్గెనఁ బొందమిఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
ప్రజలు ద్వేషింపఁగాఁ ♦ బరిగణింపక యుంటఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
సతినిఁ గైకొనకుండ ♦ సంతాన మొందమి
ప్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
ధర్మకార్యంబులఁ ♦ దగ జేయకుండుటఁ
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
భృత్యులఁ ద్యజియించి ♦ వెడలెడి కతమున
బ్రాప్తించు పాపంబె ♦ ప్రాప్త మగుత
పాపల వృద్ధులఁ ♦ బడతుల వధియింప
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
సతి తోడఁ గూడియు ♦ సంతాన మొందమి
ప్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
ప్రొద్దు; పొడుపు, క్రుంకు, ♦ పొద్దుల నిదురింపఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
గృహములఁ గాల్చుట ♦ గురుభార్యఁ బొందుటఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
తల్లి దండ్రుల సేవఁ ♦ దమిఁ జేయకుండుట
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత

మిత్ర విద్రోహియై ♦ మెలగుచు నుండుటఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
జలములలోఁ జొచ్చి ♦ మలమూత్రముల వీడఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
భార్యను విడనాడి ♦ పరభార్యలం గూడఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
వీడఁగా బ్రాణముల్ ♦ విషదాయకుం డౌట
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
దప్పిఁ దేలఁగ నీరుఁ ♦ బ్రదావంగనీయమి
ప్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత
బ్రాహ్మణ సత్కృతి, ♦ వల దన్న వారికిఁ
బ్రాప్తించు పాపమే ♦ ప్రాప్త మగుత

తే. రాఘవుని సత్యసంధు, వి ♦ రాగిఁ జేసి
కాన కేగఁగఁ జేసిన ♦ కారకులకు
వారి కెప్పుడు నఘమె సం ♦ ప్రాప్త మగుత
వారు నరకమ్మె పొందఁ గ ♦ లారు సాధ్వి. 611

తే. పన్ను విధియించి యాఅవ ♦ పాలు రాజు
ప్రజల ఆదాయమున నుండి ♦ పడయుచుండి
వారి రక్షింపఁ జాలని ♦ వాని యఘమె
గలుగు రఘురాము వనవాస ♦ కారకులకు. 612

తే. సమర రంగంబునందుండి, ♦ సమయు భీతి
భీరుఁడై యుద్ధమును వీడి ♦ పాఱుచుండఁ
జంపఁ బడినట్టి పంద; య ♦ శంబు వీడి
యెట్టి యఘమును బొందునో ♦ యట్టి యఘమె
గలుగు రఘురాము వనవాస ♦ కారకులకు. 613

తే. చింపి గుడ్డల ధరియించి ♦ చేత నొక క
పాలముం బూని యున్మత్తుఁ ♦ బోలి పృథివి
బిచ్చమెత్తుచుఁ దిరుగాడు ♦ వెంగలి గతి
గలుగు రఘురాము వనవాస ♦ కారకులకు. 614

తే. కామమును క్రోధమును గల్గి ; కామినులకు
వశుఁ డగుచు మద్యపానంబు ; వదల కెపుడు
సొమ్ము సర్వమ్ము గోల్పోవు ; జూదరి గతి
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 615

తే. కష్టముల కోర్చి గడియింపఁ ; గలుగు ధనము
తస్కరుల పాలె యగుగాత, ; ధర్మ బుద్ధి
నాశనము పొందుగాత, వి ; నాశనమ్ము
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 616

తే. సంతతియు సతియు భృత్యులు ; స్వగృహమందు
నరయుచుండఁ దా నొండె మృ ; ష్టాన్నము దిను
నతఁడు మానక పొందెడి ; యట్టి యఘుమె
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 617

తే. ధర్మము తొలంగు, నపవిత్ర ; దాన మొసఁగి
పాత్రులగు వారిచే నొక ; పైసఁగాని
యిడెడి సద్బుద్ధి పుట్టని ; జడుని చింత
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 618

తే. సజ్జనులు వీడుగావుత, ; సద్యశంబు
తొలఁగి పోయెడిగాత, వి ; కల మనమున
భ్రష్టతను బొంది సత్కర్మ ; భ్రష్టమగుత
ఘనుని రఘురాము వనవాస ; కారకులకు. 619

తే. పెక్కు సంతానముండిన ; పేదవాఁడు,
సతము జ్వరరోగయుతుఁడు, క్లే ; శమ్ము నెపుడు
నెటుగఁ బొందుచు నుండునో ; అటుగ బాధ
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 620

తే. మాతృ భ్రూషఁ జేయని ; మానవుండు
యాచకుల యాశ సతము ని ; రాశ సేయు
నధికుఁడగు వాఁడు పొందెడి ; యట్టి యఘుమె
గలుగు రఘురాము వనవాస ; కారకులకు. 621

తే. మాయయే నిత్యజీవన ♦ మై చెలంగఁ
గఠినుఁడై పాపియై శుచిఁ ♦ గనని వాని
కెట్టి పాపంబు గల్గునో ♦ యట్టి యఘుమె
గలుగు రఘురాము వనవాస ♦ కారకులకు. 622

తే. తగవరుల మధ్యఁ దాఁ జేరి ♦ తగవుఁ దీర్చ
వారిలో నొండె హితుఁడను ♦ భావమూని
వాఁడు జయమొందు గతి జూచు ♦ వాని యఘము
గలుగు రఘురాము వనవాస ♦ కారకులకు. 623

తే. దివ్యమంగళ విగ్రహ ♦ దీప్తి తోడ
ఛత్ర చామర పరివార ♦ సహితుఁ డగుచు
జానకీజాని సాకేత ♦ జనుల మధ్య
రాజ మార్తాండుఁడై తన ♦ రారఁ జూడఁ
దలఁచు వారలె ధన్యులు ♦ ధన్యతములు. 624

క. అనుచున్ శపథము శాపము
వినయంబునఁ బల్కుచున్న ♦ వీరున్ భరతున్
గనుచున్ శాంతిని బొందుచుఁ
ననువుగ నొడిఁ జేర్చు, కోస ♦ లాత్మజ యంతన్. 625

ఉ. పూని యొనర్చు నీ శపథ ♦ ముల్ పెకలించెడి నాదు ప్రాణముల్
నీ నుడి సత్య ధర్మముల ♦ నిశ్చల చిత్తము చాటుచుండె, ఆ
జానకి నాథు లక్ష్మణుఁడు ♦ సన్నిహితుండయి యున్నరీతి, నీ
మానసముం జెలంగెడి, కు ♦ మార, లభించెడి, నీకు సద్గతుల్. 626

కౌసల్య భరతుని విశ్వసించుట

తే. భ్రాతృ వత్సలు భృశ దుఃఖ ♦ భరితు భరతుఁ
గౌఁగిటనుఁ జేర్చి యోదార్చఁ ♦ గడఁగి యామె
మరల మరల దుఃఖాత్మయౌ ♦ మమతఁ జిక్కి
భరతుఁడును నామెతో పాటు ♦ మరల నేడ్చు. 627

తే. రాము సంస్మృతి, రగులుచు ♦ రాము మాత
భరతుఁడును, మోహావళు లొచుఁ ♦ బడుచు ధాత్రి

నేడ్చుచున్నంతలో రాత్రి ◆ యేగె నంతఁ,
ప్రకృతి జవదాఁటఁ గలరె యె ◆ వ్వార లైన. 628

చ. భరతుని రాక, కైకయికిఁ ◆ బల్కిన పల్కులు, కోసలాత్మజన్
గరమనురక్తిఁ గాంచుటయు, ◆ గాఢమతిన్ శపథంబు లెన్ని యో
నెరవుగ నంతఁ జేయుటయు, ◆ నెమ్మి మెయిన్ వినినారు పౌరు లె
ల్లరును, వసిష్ఠుఁడో సచివు ◆ లంగొని యా భరతున్ గనెన్ వెసన్. 629

ఉ. రోదన సేయు రాట్సుతుఁ బు ◆ రోహితుఁ డా గురుఁ డా వసిష్ఠుఁ డ
త్యాదరణోక్తిఁ బల్కుచు, నృ ◆ పాత్మజ! తండ్రికిఁ ప్రేత కర్మలన్
మోదముతోడఁ జేయఁ దగు; ◆ బుత్రుఁడ వీవని చెప్పఁ, గర్మకున్
ఖేదము వీడి పూని కడు ◆ కించ మెయిన్ భరతుండు పల్కెఁడిన్. 630

ఉ. ఏమని యెంచినావు ధర ◆ ణీశ్వర? నే నిట లేక, ధార్మికున్
రాముని లక్ష్మణున్ మృగ వి ◆ రాజితమౌ వని కంపి తేల? శ్రీ
రాముని, లోక రాముని ప ◆ రాత్మలఁ, గుందెడి మమ్ము వీడి, యే
ధామముఁ జేరితే దశర ◆ థా! జనకా! రఘువంశ దీపకా! 631

చ. నృప, దివిఁ జేరితే! పుడమి ◆ నేలఁగ, రాముఁడు లేఁడిటన్! మహా
కృప జన సంతతిన్ గనెడి ◆ యేలిక లేఁడిట, హో! అనాథయై
అపరతి నున్నదీ వసుధ ◆ ఆ, కళిలేని నిశాగతిన్, బురం
ధిపుడు, కళావిహీన యని ◆ ప్రేతఁ గనున్ భరతుండు రోదనన్. 632

ఆ. ఒప్పు గాఁగ నీవె ◆ అప్పగింపఁగ నగు
నన్నఁ గూడ లేఁడె ◆ యెన్న, నెవరు
దిక్కు నాకు, నేఁడు? ◆ దిక్కుమాలిన వానిఁ
జేసి నన్ను దివికిఁ ◆ జేరి నావె! 633

ఆ. ఏక పుత్ర వనికి ◆ నేగఁగాఁ జేసియు
భర్త వయ్యు భార్యఁ ◆ బాసి యిటుగ
గడఁగ నౌనె యెటకొ! ◆ కౌసల్య విడనాడి
జనక, ధర్మవేత్త ◆ సత్య సంధ. 634

తే. అస్తి సంచయనంబున ◆ నమిత దుఃఖ
మొందిరి భరత శత్రుఘ్ను ◆ లందఱు విన,

మూర్ఛలోఁ బడి నేలపైఁ ♦ బొరలినారు
తండ్రి సద్గుణ రాశినిఁ ♦ దలఁచి వారు. 635

శత్రుఘ్నుని విలాపము

తే. కనెను మంథర, మొసలినిఁ ♦ గైకయందు
జలము వరదానమో, దుఃఖ ♦ జలధి మునిఁగి
మునిఁగి క్షోభించుచుంటిమి ♦ మొదలు తుదలుఁ
గానరాదాయె యీ, వెత ♦ కడలిఁ దేల. 636

తే. భరతుఁ బుత్తుర్ని సుకుమారు ♦ బాలు విడిచి
తాత! ఎట కేగినా వహో! ♦ తండ్రిఁ దలఁచి
పడ్చుచున్నాఁడు భరతుం, డ ♦ దే వినవొకొ!
రావ! లాలింపవా? సుతు ♦ రాజరాజ ! 637

ఉ. రాముని, తండ్రివంటి గుణ ♦ రామునిఁ గానకుఁ బంపినావు, నీ
వో, మము వీడిపోయితి వ ♦ హో! యిఁక నెవ్వరు దిక్కు మా కిలన్
మే మెటు జీవముల్ విడక ♦ మేదిని నుండఁగలార మొక్కొ, యీ
భూమి, నయోధ్య, గాలిడఁగఁ ♦ బోదుమె రాముఁడు నీవు లేకయే.

చ. తపమునకై వనంబునకుఁ ♦ దాపసిగాఁ జనుటో, హుతాశనున్
గృపఁ గనుమంచుఁ జొచ్చుటయొ! ♦ కృత్యము నాకని లక్ష్మణానుజుం
డపుడు కృశించి యేడ్చుతరి ♦ నచ్చట నుండినవార లెల్లరున్
అపగతి నేడ్చి రా దశర ♦ థావనిపాలు గుణంబు లెంచుచున్.

ఉ. శైలమునుండి తీసి, చితిఁ ♦ దండ్రినిఁ బెట్టెఁడివేళ, అస్థులన్
గాలినవాని సంచయన ♦ కాలమునందు, దశాహ్నికంబునన్
బేల లనంగ నెంతొ విల ♦ పించిరి దాశరథుల్ వసిష్ఠుఁ డీ
కాలమునందు వారలకుఁ ♦ గర్మల ధైర్యము నెప్పుచుండినన్. 640

తే. శాస్త్ర విహితంబుగాఁ గర్మ ♦ సలిపి భక్తిఁ
తండ్రికిఁ దిలోదకంబుల ♦ ధారవోసి,
భరత శత్రుఘ్నులు, శుచిగఁ ♦ బురికిఁ జనిరి
జనుట తడవుగ నగ్రజుఁ ♦ గనఁగ నెంత్రు. 641

శత్రుఘ్నుఁడు - కుబ్జ

తే. సర్వ భూతాళి దుఃఖమ్ము ♦ సమయఁజేసి
7/8 యుర్వి సుఖదాయకుండుఁగా ♦ నొప్పఁ గలుగు
సత్య సంపన్నుఁడౌ రామ ♦ చంద్రుఁడె యిటు
లడవి కేగెనో! స్త్రీ బుద్ధి ♦ ననుసరించి. 642

ఉ. శ్రీరఘురామ మూర్తి వనిఁ ♦ జేరుట; ధర్మముగాఁ దలంచినన్
వీరుఁడు లక్ష్మణుండు గుణ ♦ విశ్రుత ధీరుఁడు సోదరుండు లేఁ
డే, రిపుసూదనమ్ము నొన ♦ రింపఁగ దండ్రిని నిగ్రహింపఁగా
దారుణమైన కైక నుడి ♦ ధారుణి భర్త సహింపఁ జెల్లునే. 643

క. అనుచున్ గర్మానంతర
మున సౌమిత్రి పలికి కైక ♦ పుత్త్రుని కంతన్,
గనియెన్ భాగ్యోదయము కడ
కనక విభూషణ విలసిత ♦ కాంతన్ గుబ్జన్. 644

చ. కులుకుచు వచ్చు కుబ్జ కడు ♦ గోటున, నెన్నో విభూషణంబులన్
సలలిత రాజవస్త్రముల ♦ జక్కఁగఁ దాల్చి సుగంధ లిప్తయై
వెలవెల రజ్జు బద్ధ కపి ♦ వేషమునన్; భటు లామెఁ దెచ్చి, లో
పలికి సుమిత్ర నందనుని, ♦ ప్రక్కన నిల్పిరి శిక్ష సేయఁగన్. 645

చ. ఇదియ, మహోత్ము రాము వని ♦ కేగగఁ జేసిన పాప, క్రూరయై
యిదియ నృపాలు చావునకు ♦ నెంతయొ కారకురాలు; దుష్టురా
లిదియ మహోగ్రమున్ సలిపె, ♦ నీమె యథామతి శిక్ష జేయుమీ
వదలఁగ రాదటంచు భట ♦ వర్గము దెల్పఁగ నాతఁ డంతటన్. 646

తే. ద్వారపాలకుఁ డాడిన ♦ వచనములను
వినుచు శత్రుఘ్నుఁ డా కుబ్జ ♦ వేగఁ బట్టి
నేలఁ బడవైచి యీడ్చెడి, ♦ నేలఁ బడఁగ
నామె భూషణంబులు, చెలు ♦ లడలి పాఱ. 647

తే. ఈడ్వఁ బడుచున్న కుబ్జను ♦ నేడ్చుచున్న
దాని, విడిపింప కైకయి ♦ పూనె నంత
నడ్డురాకుండ విదలించి ♦ యామెఁ గసరి
పరుషముగఁ బల్కె శత్రుఘ్నుఁ ♦ డురిమినట్లు. 648

ఉ. అన్ననుఁ గాన కంపి గురుఁ ♦ డార్తినిఁ గుంది లయించు రీతిగాఁ
బన్నిన దీమె కుట్ర, యిఁక ♦ పాపఫలం బిదె పొందు నిప్పుడే
మన్ననసేయఁగాఁ దగిన ♦ మానిని కాదిది యంచుఁ గ్రుద్ధుఁడై
మిన్ను గలంగఁ బల్కఁగ సు ♦ మిత్ర తనూజుఁడు కైక భీతిలెన్. 649

క. వడివడి పరువిడి భయపడి
తడయక శరణంబు చొచ్చు ♦ తల్లినిఁ గనుచున్
జడియుచు, వణకుచు ధర పైఁ
బడియుండిన కుబ్జఁ గాంచు ♦ భరతుం డంతన్. 650

ఉ. ఓయి, సుమిత్ర పుత్ర, తగు ♦ నోయి వధింపఁగ నాఁడువాండ్ర, 'రా
మాయ నమో' యటంచు రఘు ♦ మాన్యుఁ దలంచుచు నెట్టి కీడునేన్
జేయఁగ రాదు, వీరలకుఁ ♦ జేసినచో, నను, నిన్ను, నిర్వురన్
బాయును, రామమూర్తి, నర ♦ పాలుఁడు క్రోధము వీడుఁ తగున్.

ఉ. చంపెద, నేనె కైకను నృ ♦ శంసను గ్రూరను దుష్టచారిణిన్
జంపిన మాతృ ఘాతుకుని ♦ చందముగా నను నిందసేయఁడే
తెంపు వహింపలేదని మ ♦ దిన్ దలపెట్టకు, రామచంద్రుఁ డే
పంపునఁ గాని స్త్రీ వధకుఁ ♦ బాల్పడ నొల్లఁడు లక్ష్మణానుజా. 652

తే. అనెడి భరతుని హిత మాత్మ ♦ నంత నెంచి
విడిచె శత్రుఘ్నుఁ డా కుబ్జ; ♦ విడుచు నంతఁ
బ్రాణములు పోవునంచును ♦ భయము వీడి
కరము లెత్తుచు మ్రొక్కుచు ♦ కైకఁ జేరు. 653

తే. బ్రతికి బట్టఁ గట్టితిమని ♦ వార లిర్వు
రపుడు భీతిని విడనాడి ♦ రంతె కాని
ఆత్మగతముగనైన వా ♦ రార్తిఁ గనరు
స్వాటివారలు, వారల ♦ స్వాటి వారె. 654

ఆశ్వాసాంత పద్యములు

క. మాయల మారివి నీవని
ధ్యేయుండవు నయ్యఁ బేరుఁ ♦ దెచ్చికొనంగా
మాయాతీతపరా, రా
మాయణమే హేతువొక్కొ ♦ మా హృదయేశా! 655

తే. అర్థ మారోగ్యముల నిచ్చి ♦ యమలశాంతి
నిచ్చి ననుఁ బ్రోచి యీకావ్య ♦ మింతవట్టు
వ్రాయఁగాఁ జేయవే రామ! ♦ భక్తవరద!
నిన్నె శరణన్న భక్తుఁడు ♦ తెన్నుఁ గనును. 656

ఉ. కోరిక యేల నాకు, నినుఁ ♦ గోరుట దోసమె, అమ్మయేని, యా
హోర మిడంగఁ జాలునొకొ ♦ ఆకలిబాధను జెప్పకున్న, కా
నీ, రఘురామ నీ కెఱుక ♦ యేగద సర్వము, దేని నిచ్చినన్
నే, శిరసావహింతుఁ బద ♦ నీరజముల్ కృపసేయఁ గోరెదన్. 657

సీ. దీపంబు ముట్టించి ♦ దీపించు నిన్ గందుఁ
గందోయి కెదుట సా ♦ ష్టాత్కరింప
అర్ఘ్య మర్పింతురా ♦ ఆగామిఁ దరుమఁగ
నిన్ జేరి తరియించు ♦ నియతిఁగాంచ
పాద్యమ్మిదే కొమ్ము ♦ భక్త సంరక్షకా
సంచితాఘచయమ్ము ♦ సమసిపోవ
కుంకుమబొట్టిదే ♦ కొంకక పెఱ్ఱెద
నీ తత్పరత్వమ్ము ♦ నిలిచియుండ
వికసిత పుష్పంబు ♦ విలసిల్ల శిరముపై
నర్పింతు సకల మీ ♦ వనుచుఁ దలఁచి
చందన మలఁదెద ♦ చల్లని నీ చూడ్కి
భవతాపబాధలు ♦ పరుగు లెత్త
ధూపంబు వేయుదుఁ ♦ దొలగంగ నామేని
సంచితవాసన ♦ సంచయమ్ము

ఇడుదు నై వేద్యమ్ము ♦ హృద యార్పణమ్ముగా
నన్యులఁ దరిఁ బోవ ♦ ననుచుఁ బలికి
పట్టుపుట్టము నిచ్చి ♦ ప్రమదంబుఁ గాంచెద,
సర్వార్థ మిచ్చిన ♦ సరణిఁ గాఁగ
ఘమఘమల్ ప్రసరింపఁ ♦ గమ్మని తాంబూల
మిది సుమా చేఁబూను ♦ మీ హృదీశ

తే. రామ! జానకీరామ! నీ ♦ రాజనమ్ము
గొనుము, సతతమ్ము నిన్నిట్లు ♦ గొలుచువాఁడ
సలిపి పట్టాభిషేకంబు ♦ లలితమూ ర్తి
నిన్నుఁ గాంచుచు ♦ బొందుదుఁ దెరవు సరిగ. 658

ద్వి. అఘ వినాశక రామ! ♦ ఆనందరామ
రఘురామ! వనచరా ♦ రామ! రామ యని 659

పాడుచుఁ గెరలుచు ♦ నాడుదునోయి
జోడించి కరములఁ ♦ గ్రీడింతునోయి 660

వేడుచు నే నిను ♦ వెదకుదు నోయి!
వీడకుఁ బోయిన ♦ వీడను రామా. 661

గోవింద రామాయణము—పాదుకా పట్టాభిషేకము అను కావ్యమున—
చతుర్థాశ్వాసమగు భక్తాశ్వాసము సమాప్తము.

గోవిందరామాయణము

పాదుకా పట్టాభిషేకము

ప్రపన్నాశ్వాసము

క. ఏ మిడఁ గొందువు రామ
స్వామీ, హృదయమ్ము దప్ప । వరదుఁడవై, శ్రీ
"రామ శ్శరణం, మమ" యని
నీ మాటనె పల్క; రావ । నెమ్మిన్ బ్రోవన్. 1

రాజ్యకర్తలు - భరతుఁడు

ఉ. రాముఁడు దండకావని వి । రాగిగ నుండినవాఁడు, రాజు లే
డే, మము నేల? ఋష్యపతి ల । యించె, వసుంధర నేలు మింక, ని
ట్లీ మహియుండ రాదు, ధర । ణీశుఁడు లేక యరాజకంబుగన్
స్వామి! గ్రహింపు మీవ నిజ । సత్త్వము, రాజ్యము తండ్రి నీ కిడెన్. 2

తే. కర్మ ముగియించి పురిఁజేరఁ । గాంచి భరతుఁ
బదియు నాల్గవనాఁటి ప్ర । భాతవేళ
గనుము, పట్టాభిషేక మీ । దినమె యనుచు
రాజ్యకర్తలుఁ గోరిరి । రాజ్య మేల. 3

ద్వి. సకల పదార్థముల్ । సమకూర్పఁ బడియె
సుకరంబుగా రాజ్య । మిఁకఁ బూను మీవ 4

అను రాజ్యకర్తల । కను భరతుండు
వినయంబు ఘటియిల్ల । విశదంబుఁ గాఁగ. 5

భరతుఁడు రాజ్యము నిరాకరించుట

ఉ. రాముఁడుఁ దప్ప కోసలకు । రాజగు వారసు లేరు లేరు, మా
యీ మహనీయవంశమున । నెప్పుడు జ్యేష్ఠుఁడె రాజరాజుగా

నీ మహి నేలఁగా వలయు, ♦ నింతకు మించిన ధర్మ మేదియున్
నా మది కెక్క దింక, రఘు ♦ నందను నా మహితాత్మ నెంచెదన్.

ఉ. రాముని తోడి తేవలయు ♦ రాజ్యమునం దభిషిక్తుఁ జేసి, మా
రాముని దివ్యమంగళ క ♦ రంబగు దేహముఁ జూచి చూచి నీ
తా మహితాత్ముఁ గొల్చుచు స ♦ తంబు మనంగఁ దలంచువాఁడ ఆ
రాముఁడె, రాజ్య మేలఁ దగు ♦ రాముని, రాజ్యము, నే హరింపఁబోన్.

ఉ. వెంటనె పోవువాఁడ, నడ ♦ విన్ సుకరంబుగ రాముఁ జేర, నా
వెంట పదాతినై న్యతతి ♦ విప్రులు మంత్రులు పౌరు లెల్లరున్
బంటులు నశ్వ దంతి రథ ♦ వాహనముల్ చను రీతిగా, వనిన్
గుంటలు మెట్టలున్ సరిగఁ ♦ గూర్పఁ దగున్ గద మంచిదారులన్.

చ. రయమునఁ బోయి యా వనినె ♦ రాము నయోధ్యకు రాజు నేతు, నీ
తయు రఘురాముఁడున్, మరల, ♦ దారుణ కాననసీమ వీడ, ఆ
రయ నొనరించెఁ దల్లి కన ♦ రాని మహోగ్రము, గాన, నే వనిన్
స్వయముగ నుందు నా యగ్నముఁ ♦ జాపికొనన్ బదునాలుగబ్దముల్

మ. అనుచున్ దెల్పఁగ రాజ్యకర్తలకు వా ♦ రామోదముం దెల్పి, తో
డన పంపించిరి శిల్పులన్ బలువురన్ ♦ రాముం గనం బోవఁగా
వనమార్గంబులఁ జక్కఁచేయఁగల స ♦ ద్భక్తావళిన్ గైక పు
త్రుని సద్భావము మెచ్చి రాఘవుని సం ♦ తుష్టిన్ వనిన్ గాంచగన్.

చ. పురజను లెల్లరున్ భరతుఁ ♦ బుణ్యతముండని యెంచి యెంచి, యా
భరతునిఁ గూడిపోయి నిజ ♦ బాంధవు నాత్మవిభున్ గనంగ నా
తురమున నున్నవారు; భర ♦ తుండు, సుమిత్ర తనూభవుండు సు
స్థిరమతి గాఢభక్తి వనిఁ ♦ జేరఁగనుండిరి రాముఁ జూడఁగన్.

ప్రజాపరిషత్తు - భరతుఁడు

చ. కులగురుఁడౌ వసిష్ఠముని ♦ కోవిదుఁ డంత, నృపార్థమై వెసన్
గొలువును, గూర్చె, మంత్రులు న ♦ కుంఠితతేజులు రాజ పుత్రులున్
బలువురు పౌరముఖ్యులు వి ♦ ఖ్యాసుర మౌనులు రాజ్య కర్తలున్
బిలువగ వచ్చి రా సభకుఁ ♦ బేర్మినిఁ గోసలరాజు నెంచఁగన్.

చ. భరతుఁడు లక్ష్మణానుజుఁడు ♦ వంశ గురూత్తము నాన నా సభన్
వరలిరి పూర్వ రాజసభ ♦ భాతి వెలింగెడి యా సభన్ జనుల్
భరతుని వంకఁ బాలకుని ♦ భంగిని జూతురు, చూతు రా, మునిన్
బరమ మునీంద్రుఁ డత్తరి సఁభన్ భరతున్ గని పల్కు సూక్తులన్. 13

ఉ. తాత గతించె, నా దశర ♦ థ క్షితినాథుఁడు ధర్మవేత్త, నీ
భ్రాతయు, జ్యేష్ఠుఁడున్ సుగుణ ♦ వంతుఁడు, సత్యవచోరతుండు సం
ప్రీతినిఁ దండ్రియాన నట ♦ విన్ వసియించెడి రాజపుత్ర ! యీ
భూతలి సర్వసంపదల ♦ మూలము నీయది, రాజ్య మేలుమీ. 14

ఉ. అన్నయుఁ దండ్రి నీ కిడరె ♦ అంతయు రాజ్య మకంటకమ్ము నే
తెన్నున నైనఁగాని సుమ ♦ తిన్ గన రాజ్యము నీదె, వారసుం
డెన్నఁగ నీవె, ధర్మమతి ♦ నేలుము కోసలరాజ్య మింక, నో
సన్నుతశీల ! ధాన్య ధన ♦ సంపదకున్ దులలేని రాజ్యమున్. 15

ఆ. నాల్గు దిశలనుండి ♦ నలుమూల లందుండి
ద్వీపతతులనుండి ♦ దివ్యమణులఁ
గాన్క లెన్నో తెచ్చు ♦ గావుత నృపరాజి,
మెచ్చి నిన్ను, వాని ♦ నిచ్చుగాత. 16

మ. అను నా శిష్ట వసిష్ఠ మౌని నుడు లా ♦ హ్లాదంబుఁ జేకూర్చునే
తన రామున్ తన జ్యేష్ఠునిన్ దలఁచి సం ♦ తాపంబు నందున్న భ
క్తునకున్ ధర్మ మెఱుంగు వానికి, సభన్ ♦ దుఃఖాత్ముఁడై యెంతో రో
దనముం జేసెను గైక సూనుఁడు కడున్ ♦ దప్పించుచున్ మౌనిపై. 17

శా. ఒల్లన్ రాజ్యము; రాఘవుం డడవిలో ♦ నున్నంతకాలంబు, నే
కల్లోలాబ్ధిని మున్గియుందుఁగద లో ♦ కంబెట్లు హర్షించు నన్
ముల్లోకంబుల నేలగాఁ గలుగు రా ♦ మున్ వీడి ధర్మంబు నే
నుల్లంఘింతునె ! రాముఁడే తగుగదా ♦ యుర్విన్ గొనన్ సన్మునీ ! 18

ఉ. రాముని, బ్రహ్మచర్యమున ♦ రాజిలి విద్యల నేర్చియున్న శ్రీ
రాముని, ధార్మికోత్తముని ♦ రాజ్యము, నేనొ హరించువాఁడ వి
ద్యామహిమం బెఱుంగఁ గల ♦ దాసుఁడ నంతటి దుష్టబుద్ధి నీ
వేమని చెప్పుచుంటివొకొ ♦ యెట్లది యొప్పిదమౌ మునీశ్వరా! 19

చ. *దశరథ నందనుండనయి ♦ దాశరథిన్ విడనాడి రాజ్యమున్
కృష్ణ వశ మొనరించుకొందునె? భ ♦ వాదృశులే యహా ర్త యంచనన్,
యశముఁ దలంచి ధర్మ మిది ♦ యందువె, రాజ్యముతోడి పాటుగా
విశదము సేయుచుంటి రఘు ♦ వీరుని వాఁడనె నేను సమ్మనీ. 20

ఉ. రాముఁడు జ్యేష్ఠుఁడే! సుగుణ ♦ రాజిత ధర్మవిదుండు శ్రేష్ఠుఁడే!
ఏమని వాని రాజ్యము హ ♦ రింతును! పాపముగాదె! సత్కులం
బీమెయిఁ బాడుసేయుదునె! ♦ ఏగతి స్వర్గము నాకు లభ్యమో
కామిని తల్లి, ఆమె గతిఁ ♦ గాదనువాఁడ సునిశ్చితం బిదే. 21

చ. నృపవరుఁడై త్రిలోకముల ♦ నేలఁగఁ జాలెడి రాఘవుండు, స
కృష్ణ త్కృపఁ గనఁ జాలువాఁ డతని ♦ కి బ్రణమిల్లుచు నున్నవాఁడ, నే
నెపుడును రాముమార్గమున ♦ నే, చరియించుచు నున్నవాఁడ, నే
నపకృతి నెంతునొక్కొ? విభు ♦ డాతఁడు నాకహ; సర్వమాతఁడే. 22

చ. ప్రియతముఁడైన రాముఁ డడ ♦ విన్ వసియింపఁగ రమ్యహర్మ్య సం
శ్రయమున నే వసింతు నొకొ ♦ సాధుజనావృతమో నివృత్తితో
బ్రియసతిఁ గూడి రాముఁడుఁ జ ♦ రింప, భుజించుచు, కందమూలముల్
హయ రథ దంతి వాహన వి ♦ హారిఁగ నౌదునె రాజ్య మూనుచున్.

ఉ. నే నిదె పోయి రాఘవు, వ ♦ నీగతు వెంటనె తోడితెచ్చి, యీ
జానపదుల్ పురీజనులు ♦ సంభ్రమ మొందగ రాజు నేతు, నా
పూనిక నొల్లఁడేని, రఘు ♦ పుంగవు చెంతనె, నే వసింతు, నా
జానకినాథు, లక్ష్మణుని ♦ చందమునన్ దగ సేవ సేయుచున్. 24

ఉ. కోసల వాసులున్ మును ల ♦ కుంఠితతేజులుఁ బండితుల్ వినన్
బాస నిదే ప్రగహించితి స ♦ భాస్థలి, సర్వవిధాల వేఁడి సిం
హాసన మూనఁ జేసెద మ ♦ దాత్మవిభున్ రఘురామచంద్రునిన్
దాసుఁడనై చరించెద స ♦ దా తిరుపాదము లాశ్రయించుచున్. 25

ఉ. ఎల్లరు రాఁదగున్ గన, న ♦ రేశ్వరు రాముని, శిల్ప లప్పుడే
కొల్లలు గాఁగఁ గార్మికుల ♦ గుంపులతోఁ జనినారు, మార్గ మం
దెల్ల జనుల్ సుఖంబుఁ గనఁ, ♦ దేరులు సైన్యము జంతువుల్ చనన్
బల్లము మెట్ట గుట్టలును ♦ బాగొనరింపఁగ బాటలన్ వెసన్. 26

---

*(రాజ్యం చాహంచ రామస్య).

ద్వి. అని పల్కి తన చెంత ♦ నచటనే యున్న
తన సుమంత్రునిఁ గని ♦ వని కేగు కొఱకు 27

శ్రీరాముఁ గన నెంచు ♦ వారి, నెల్లరను
పౌర ముఖ్యులఁ బిల్వ ♦ భరతుండు గోరె. 28

రథ మొండు సమకూర్చ ♦ సారథిం గోరె
పథ మెల్ల సరిచూచు ♦ బాధ్యతన్ జెప్పి 29

శ్రీరాము సుముఖునిం ♦ జేయఁగాఁ గోరె
సారథిన్ మంత్రిని ♦ సర్వజ్ఞు భక్తు. 30

చ. భరతుని సూక్తు లన్నియు స ♦ భాసదు లాలనఁ జేసి మోద సం
భరిత హృదంతరంగములఁ ♦ బావన రాముని సంస్మరించుచున్
స్థిరతర భక్తుఁ డీకఁడు ప్ర ♦ సిద్ధుఁడు కైక విధంబు వాఁడు గా
డరయఁగ నంచుఁ బల్కిరి మ ♦ హాత్ముని రామునిఁ జూడ నెంచుచున్.

ప్రజల విమర్శ

తే. కొంద రట కైక పతుము ♦ నందు వార
లయ్యయో కైక యత్నంబు ♦ హాత మటంచు
భ్రష్టుఁ డైనాడు తన యంత ♦ భరతుఁ డంచుఁ
దలఁచి దిగులొందు చుండిరి ♦ తమకమునను. 32

తే. 'మాతృ దేవో భవ' యనెడి ♦ మహిత సూక్తి
వీడి భరతుండు తల్లిని ♦ వివిధ గతుల
బిట్టు దిట్టుచు రాముని ♦ పట్టుఁ జేరె
మాతృదేవిని గర్హించి ♦ మనఁగ నౌనె! 33

తే. 'దుష్ట చారిణి' భర్తృ ఘా ♦ తుక యటంచు
'వంశ పాంసన'వు 'నృశంస' ♦ 'పాప' యనుచు
నురినొ, అగ్నినొ, పడి చచ్చు ♦ టొప్పటంచు
అని వినఁగ రాని మాటల ♦ జననిఁ దూఱె. 34

తే. అకట, 'పితృ దేవోభవ' ♦ అనెడి సూక్తిఁ
గూడ విడనాడి రామునిఁ ♦ గూడ నుండె

పురికి రావించి రాజ్యంబు ♦ పొందు మనఁగ
జనకు నాజ్ఞనుఁ దలఁ దన్ను ♦ తనయుఁ డితఁడు. 35

తే. ఇపుడెగా గురు నానతి ♦ నీసడించె
నిండు సభ నా వసిష్ఠుని ♦ నెమ్మిఁ గనఁడు
పాసె 'నాచార్య దేవోభ ♦ వ' యను తలఁపు
గురుని హితమును నిరసించి ♦ పరఁగు వాఁడు. 36

ఉ. అచ్చపు భక్తి మూర్ఖతయు ♦ నన్యుల కొక్క తెఱంగుఁ దోపఁగా
వచ్చు సహోదరున్ గనఁగ ♦ వచ్చునుఁ బెచ్చగు కూర్మి, కాని, రా
లచ్చిని కాలఁదన్న గల ♦ రాకొమరుం డితఁ డొక్కరుండె, ఏ
మచ్చికఁ జేసినాఁడొ రఘు♦మాన్యుఁడు, మంత్రమొ యంత్ర తంత్రమో!

గీతమాలిక :

మాట మాటకు రాముని ♦ మాటఁ దలఁచు
అడవి కేగెడి వాఁడ నే ♦ ననుచుఁ బలుకు
రామ దాసుండ నేనని ♦ రాగ మూను
అతఁడు రాముండు నా వాఁడె ♦ యనునుఁ గూడ

నేనుఁ గూడ నాతని వాఁడ ♦ నే యనుఁ గద
వనమునం దుందునను, రాము ♦ బదులె తాను
సర్వ భూతాళి దుఃఖంబు ♦ సమయఁ జేయు
వాఁడు రాముండె యను, సుఖ ♦ ప్రదుఁడుఁ గూడ

రాముఁడే యనును, ద్రిలోక ♦ రాముఁ డతఁడు
నా మహా నాథుఁ డతఁ డను, ♦ ఆ మహాత్ము
పాదముల చెంత వసియింతు ♦ భక్తి ననును,
భరతుఁ డున్మత్తుఁడా యనఁ ♦ బరఁగుచుండె

ననుచు నెవరైనఁ దన్నెంతు ♦ రనెడి భీతిఁ
గాంచఁడు, భరతుఁ డా రామ ♦ కాంక్షఁ జేసి
ధర్మ మని మాట మాటకు ♦ ధర్మ చింతఁ
బలుకు, సర్వ ధర్ములనుఁ ♦ బాసి యతఁడు
రాజు లేనట్టి రాజ్యంబు ♦ రాజ సుతుఁడు
పూనకుండుట, కుల ధర్మ ♦ మౌనె భరత ! 38

భరతుఁడు - ప్రపన్నుఁడు

తే. అనుచుఁ బలురీతులం దమ ♦ యాత్మ లందు
ధర్మ గతిని శంకింతు ర ♦ ధర్మ వృత్తి
నైహిక సుఖాభిలాషులౌ ♦ మోహపరులు
కైకకై జాలిఁ గనెడి దు ♦ ష్కర్మ రతులు. 39

ఉ. కాముకుఁడై గురుండు నిజ ♦ కాంక్షితు రాఘవుఁ గానకంపఁ దా
నేమని తండ్రియానఁ జరి ♦ యించఁ దలంచు, నకారణమ్ముగా
సోమ నిభాననుండు వని ♦ ప్రుక్కఁగఁ గారకురాలు, మాతకున్
ధీమహితుండు చూపునె, వి ♦ ధేయత! ధర్మవిదుండు వాఁడెగా. 40

తే. సర్వ ధర్మమ్ములను వీడి ♦ శరణు చొచ్చె
రాము రఘురాము శ్రీరాము ♦ లలితరాము
'అన్యథా శరణం నాస్తి', ♦ యనుచు రాము
చరణములఁ గొల్వ వనికేగు ♦ భరతుఁ డపుడు. 41

తే. పరమ ధర్మమ్మునే యెంచు ♦ భరతుఁ డపుడు
రాము పదసేవ సేయు ధ ♦ ర్మమ్ము నొకటె
తలఁపఁ గలవాఁడు వేఱొండు ♦ ధర్మమేది
పరగు నా భక్తునకు, నా ప్ర ♦ పన్ననకును. 42

తే. దాస భూతుండ నని పల్కు ♦ దాస్య భక్తి
సహచరించెదనని యను ♦ సఖ్య భక్తి
రాముఁడే సర్వమని తెల్పు ♦ రాగ భక్తి
రామవిశ్లేష, మోర్వఁడు ♦ ప్రేమ భక్తి
వరలు శ్రీరామ భక్తి, ప్ర ♦ పన్నుఁ డతఁడు. 43

తే. సర్వ జీవరాశి ♦ సంరక్షకుండును
సకలమయుఁడు రాము ♦ చంద్రుఁ డనుచు
అచలభక్తి భరతుఁ ♦ డాత్మార్పణము సేయ
వనికి నేగుచుండెఁ ♦ బరమభక్తి. 44

తే. మధురభావ తన్మయుఁ డగు ♦ మహితుఁ డతఁడు
తమిని మన్మథ మన్మథ ♦ దర్పనాభి

లాష వని కేగుచున్న వి ◆ లక్ష్మణుండు
అన్యభావాక్షితుండుగా ◆ నగుట యెట్లు? 45

తే. సతము శ్రీరామ నామ సం ◆ స్మరణఁ దగులు
చిత్త మేరీతి నితరమ్ముఁ ◆ జేరఁగలదు
పరుల వినవెంచునే రామ ◆ భక్తుఁ డతఁడు
రాజ్య మఖిలషింపండు వి ◆ రాగి యతఁడు. 46

క. ప్రేమ తన స్థాయి భావము
గా, మది భరతుండు రామ ◆ కాంక్షితుఁ డెపుడున్
'రామాయ నమో' యనియెడి
ధీమహితుం డెట్లు వినును ◆ దేశికు హితమున్. 47

మ. అనుచున్ బండిత పామరుల్ భరతు నా ◆ హ్లాదంబునన్ మెచ్చి, యా
తని వెంటన్ జని భక్త భక్తులగుచున్ ◆ ధర్మాత్ము శ్రీరామునిన్
గనఁగాఁ జూతురు వారి వారి సతులున్ ◆ గంజాతునిన్ రాఘవున్
గొని రమ్మందు రయోధ్యకున్ ప్రజల సం ◆ క్షోభాగ్ని చల్లారగన్. 48

ఉ. పావన జాహ్నవీ తటికి ◆ బాటలు వేసిరి శిల్పులంచు, నా
క్రోవులు కోసలేశ్వరు సు ◆ తుల్ చను రీతిగ నున్నవంచు, వేఁ
బోవఁగవచ్చు సైనిక ◆ సమూహములన్ గొని, యంచనన్ భటుల్
భూవరనందనుండు విని ◆ ప్రొద్దుననే చనె రామ యాత్రకున్. 49

భరతుని రామసందర్శన యాత్ర

తే. దాశరథి నాత్మలో క్రొక్కి ◆ దాశరథులు
భరతశత్రుఘ్ను లంతటఁ ◆ బయనమైరి
బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్య ◆ పాదజులును
వేలకొలఁదిగఁ బౌరులు ◆ వెంటరాగ. 50

తే. సచివవర్గము మాతలు ◆ సైనికతతి
ఆ వసిష్ఠాదులు పురోహి ◆ తాళి మరియు
స్వర్ణ రజత మృణ్మయ కర్మ ◆ పరులు శస్త్ర
శాస్త్రజీవులు సాలెలు ◆ చనిరి వెంట. 51

తే. నాగతతులు తొమ్మిదివేలు ♦ నడుచుచుండె
ఆఱువేల రథమ్ములు ♦ నరుగుచుండె
లక్ష తురగంబులును బోవు ♦ లక్షణముగ
వివిధ శస్త్రాస్త్రయుక్తంబు ♦ వీరి సేన. 52

తే. రామ, రఘురామ శ్రీరామ ♦ రామ రవమె
కలకల ధ్వనిఁగూడి యా ♦ కాశమంట
రాఘవుని లోఁ దలంచుచు ♦ రాజపుత్త్ర
లా సుమంత్రుని రథ మెక్కి ♦ యరిగినారు. 53

చ. చెలియలికట్ట దాఁటి వడి ♦ సింధువు వేగము ముంచినట్లుగా
నిలసతి యీనినట్లుగ, మ ♦ హేశ్వర రామునిఁ జూడఁబోవు నా
బలములు తోఁచుచున్నవి, నృ ♦ పాలు డెవండో విభీతయుద్ధమున్
సలుపఁగ బోవుచున్న గతి ♦ సైనికసాగరమో యనన్ వనిన్. 54

ఇంద్రవజ్రావృత్తము :
ఏనాఁడు మారాము మ ♦ హితలేశున్
మానాథుఁ గంజాతు ఱ ♦ మాంతరంగున్
దీనావనున్ రాఘవు ♦ దీప్తతేజున్
కానంగనో మా కవా ♦ కర్మవీరున్. 55

ఇంద్రవజ్రావృత్తము :
నీలాంబుజ శ్యామల ♦ నిర్మలాంగున్
లీలా నరాకార వి ♦ లీలరామున్
హేలావిలోలాత్మ మ ♦ హీసుతాప్తున్
జ్వాలా మహోదీపిత ♦ సత్యసంధున్. 56

తే. సర్వజగముల తిమిరమ్ము ♦ సమయ దొక్కొ
కొ భాస్కరుఁడు, నింగి బహుదూర ♦ వర్తియయ్యె
పొడమునంతనె అటు లార్తి ♦ పోవు మనకు
గనిన, దూరాననైని, రా ♦ ఘవుని, రాము, 57

తే. జగతి శోకమ్ము హరియింపఁ ♦ జాలు రాము
స్థిర దృఢవ్రతు, శుభములఁ ♦ జేయువాని
భక్తవత్సలు జానకీ ♦ వరుని రాము
నేడ, నెప్పుడు మనమింకఁ ♦ జూడఁ గలమె. 58

క. అనుచున్ బలుకుచుఁ గులుకుచు
జన మెల్లయుఁ బోవు రాము ♦ సకలున్ గనఁగన్
వినుతి యొనర్చుచు మ్రొక్కుచు
జననాథుని లోకనాథు ♦ సర్వజ్ఞుసమున్. 59

ద్వి. భరతుని వెనువెంటఁ ♦ బరఁగు పాలితులు
భరతుండు పాలిత ♦ బాంధవుం డగుట. 60

దినకరుఁ డస్తాద్రి ♦ మునిఁగెడి వేళఁ
గనినాఁడు భరతుండు ♦ గంగాతటంబు 61

తన సైన్యముల గూడి ♦ తా రేయి గడుప
మును రాముఁడుండిన ♦ వనమందు విడిసె. 62

తే. రాముని సఖుఁడైన నిషాద ♦ రాజు గుహుఁడు
వీరుఁడు వసించు నా శృంగి ♦ బేరపురము
దరిని, విడిసియుండెను రాత్రి ♦ భరతమూర్తి
వాని చతురంగబలమును ♦ బొరతతియు. 63

ఉ. పావన జాహ్నవీ మహిత ♦ వాహినిఁ దర్పణమిచ్చి తండ్రి, కెం
తో, వనటన్ గనెన్ రఘువ ♦ రోత్తము, రాము, మహాత్ము నెంచి ఎ
ట్లో వని వీడఁ జేసి, పురి ♦ కేగతిఁ, దోడ్కొని పోగలాఁడ, నే
నా విభునంచుఁ గైక సుతుఁ ♦ డాత్మఁ దలంచెడి సద్విధానముల్. 64

భరతుఁడు - గుహుఁడు

ఉ. వచ్చెను గైక యాత్మజుఁ డ ♦ పారముఁగాఁ దనవెంట సైన్యముం
దెచ్చెను, జాహ్నవీ విమల ♦ తీరమునం దిట నాదు రాజ్యముం
జొచ్చెను శృంగిబేర కను ♦ చూపున నున్నది నా నివాసమై
యిచ్చటి కేల రాక యితఁ ♦ డీగతి? ముందుగఁ దెల్పఁ డేలకో. 65

తే. అదిగో కోవిదార ధ్వజ ♦ మ్మదియ గుర్తు
భరతుఁడే వచ్చినట్లు, దా ♦ శరథి తప్ప
అన్యు లెవ్వరు పూనుదు ♦ రా ధ్వజమ్ము
జనకుఁ డిల వీడె, అన్న యో ♦ వనగతుండు. 66

మ. తన రాజ్యంబు త్యజించి యీ వనమునన్ ♦ ధర్మార్థమై యున్న, రా
మునిఁ జంపన్ సమకట్టెనో మరల చేఁ ♦ బూనున్ ప్రవాసాంతమం
దున రాజ్యంబని; కాక యిట్లు బలసం ♦ దోహంబు దేనేల? నా
వని, సాయంసమయాన జొచ్చుటయు స ♦ ద్భావంబుఁగా జెల్లునే. 67

చ. పరమహితుండ నౌట రఘు ♦ వర్యునకున్ ననుఁగూడఁ జంపునో
చెరఁ బడవేయునో! యెటుగఁ ♦ జేసిన చేసెడుగాక, నన్ను; దా
శరథి మదీయభ ర్త, రఘు ♦ చంద్రుఁడు నా సఖుఁ డెంచ; వాని కె
వ్వరు నపకారమున్ సలుప ♦ వచ్చిన, నొడ్డెద నాదు ప్రాణముల్. 68

ఉ. వేచెద, గాక, యీ భరతు ♦ వీర్యముఁ జూడఁగ గంగఁ దాఁటగా
నోచునె! రామ కింకరు న ♦ నున్ దొలుదొ ల్తగఁ గెల్వకుండఁగాఁ,
జూచెద నాదు భ ర్త నెటు ♦ ప్రుక్కగఁ జేయునో! నా బలంబుతోఁ
గాచెద, గంగ తీరములఁ, ♦ గాలిడఁ గల్గునె గంగ కావలన్. 69

ఉ. ప్రోచెడి వాఁడు రాఘవుఁడె ♦ పో, మన నెల్లర, నావ లందునన్
దాఁచుడు తిండికై తగు ప ♦ దార్థములన్ బలునాళ్ళు చాలఁగా
నీచుని భ్రాతృ హత్య మది ♦ నిన్ దలపెట్టిన, పీని డీకొనన్
జూచుట యొండె ధర్మ మగుఁ, ♦ జూడ జయాప జయంబు లి ట్తరిన్. 70

ఉ. లాయఖు రీతిఁ గైక సుతుఁ ♦ డాసి, సుధర్మము సెప్పి వచ్చెదన్
బోయెద నిప్పుడే యతని ♦ పొంతకు, వాని తలం పెఱుంగ, మీ
రో, యిఁక గంగ యొడ్డునకె ♦ యుండుఁడు, నా బలమెల్లఁ గూర్చి, వే
రేయది, యెంచరాదు, మన ♦ మిప్పుడె కావవలెన్ రఘు ప్రభున్. 71

తే. భరతుఁడే రాము హితుఁ డౌచు ♦ వచ్చియున్న
సంతసంబున నాతని ♦ జహ్ను సుతను
మనమె దాఁటింపఁ గలము, రా ♦ మునిఁ గనంగ
రేపటి దినంబె; యంతటి ♦ రీతి యగునె! 72

చ. అని తలపోసి పంపెఁ దన ♦ యాప్తుల స్వీయ బలంబుతోడ, రా
త్రిని, దన యానలేక నదిఁ ♦ దెప్పల నేనిని దాఁటనీయ రా
దని, రఘునందనుండు, నది ♦ కావల నుండుటఁ జేసి, తాను రా
ముని, నిజ నాథు రక్షణముఁ ♦ బూనఁగ నప్పుడె నిశ్చితాత్ముఁడై. 73

తే. సంశయాత్ముండు గుహుఁ డంత ♦ సత్య మరయఁ
జనియె రాజ లాంఛనములఁ ♦ గనఁగ భరతు
ఆ సుమంత్రుండు దూరాన ♦ నరసి గుహుని
భరతునకుఁ జెప్పె, గుహుఁ గూర్చి ♦ పరమ రక్తి. 74

తే. లక్ష కొలఁదిగ బాంధవ ♦ రాజిఁ గలిగి
వృద్ధుఁడై బహు కాలంబు ♦ నెటిఁగి యున్న
మాననీయుఁడు నీ యన్న ♦ మహిత సఖుఁడు
దండకారణ్య కుశలుఁడు ♦ ధర్మవేత్త. 75

తే. ఆ నిషాదనృపాలుఁడే ♦ కానఁజేఁడు
రామ లక్ష్మణు లిప్పుఁ డ ♦ రణ్యమందు
సంచరించెడి తావు ని ♦ స్సంశయముగఁ
జెప్పఁ గలవాఁడు గుహుఁ ♦ డిప్పుఁ డొప్పుగాను. 76

తే. అనుచు భరతునకుఁ దెలిపి ♦ యాజ్ఞఁ బొందె
రాఘవుని వనిఁ డించిన ♦ రథమె, ఆ సు
మంత్రుఁడే రథసారథి ♦ మరల భరతు
వనికిఁ గొనివచ్చియుండె, నీ ♦ వన నృపుండు
నా సుమంత్రుండు, మును హితు ♦ లగుటఁ జేసి. 77

తే. భరతు నాజ్ఞను వనరాజు ♦ బంధుయుతుఁడు
కానుకల నిచ్చి భరతుని ♦ గాంచె నంత
రాజనీతిని మదినుంచి ♦ రాచబిడ్డ
తోడ గౌరవమొప్ప మా ♦ టాడఁ గడఁగె. 78

తే. కైకయీ సూనునెడఁ బ్రేమ ♦ గాంచఁ బోడు
గుహుఁడు సంశయాత్ముఁడు హిత ♦ కోటిఁ గూడి
భరతుఁ గనఁ బోయెఁ దా భయఁ ♦ భ్రాంతినేమొ!
దాన హృది విప్పి చెప్పునే ♦ కానఁజేఁడు. 79

తే. కబురు సేయకుండఁ ♦ గాంతార నృపునకు
తాము వచ్చియుంటఁ ♦ దమకుఁ దగిన
మంచి స్వాగతమ్ము ♦ మర్యాద లన్నియుఁ
జేయఁ జాలనైతి ♦ శీఘ్రగతిని. 80

శా. ఈ రాజ్యంబు త్వదీయ నిష్కృటముఁ గా ♦ దే! ముందుగా నేర్చినన్
ధీరుం డీ భరతుండు వచ్చునని, యెం ♦ తే గొప్పగా స్వాగతం
బౌరా యీయఁగఁ జాలువాఁడనుఁ గదా! ♦ అర్థింతు దాసుండ, మీ
వా రీనాఁ డిటనుండ, నా యతిథులై ; ♦ వాంఛింతు నింతే నృపా. 81

శా. మీ సేనన్ బరితుష్టిఁగాఁ దనిపెదన్ ♦ మి మ్మర్చనం జేసి; యీ
దాసుం డిచ్చెడి విందు గొంచు నిట ని ♦ ద్రం బొందఁగా వచ్చు, నెం
తో సంతుష్టుఁడ నౌదు, రేపు సనఁగా ♦ నొప్పున్, జమూవారముల్
భాసిల్లన్ దమ వెంట, మీ హితగతిన్ ♦ ప్రార్థింతు నే నింతయే. 82

ద్వి. పలుకాడ, గుహుఁ డట్లు ♦ భరతుఁ డాలించి
వెలిబుచ్చె మోదంబు ♦ వినఁగ గుహుండు. 83

ఉ. సంతసమాయె నీ నుడుల ♦ సాదరణమ్మునఁ బల్కితీవు మా
కంతియ చాలు, నీ వొకఁడ ♦ వర్చనఁ జేయఁగ సిద్ధమైతివే
యింతటి సైన్య సంతతి న ♦ దే కడుఁ దృప్తిని, మా కొసంగె, ర
వ్వంతయులేదు భేదము క ♦ దా! యెటులుండు సఖుండ వన్నకున్.

ద్వి. అల భరద్వాజుని ♦ యాశ్రమంబునకుఁ
గల, దారి దెల్పుమీ ♦ గహనాంతరమున 85
గంగానదిన్ దాఁటఁ ♦ గడు దుర్లభంబు
భంగమ్ము కాకుండఁ ♦ బయనమ్ము గుహుఁడ. 86

తే. భరతుఁడు విశుద్ధహృది నన్న ♦ పలుకు వినుచు
భయము విడనాడఁడు గుహుండు ♦ ప్రభునిఁ గూర్చి
తనదు తలఁపులు మదిలోన ♦ దాఁచి దాఁచి
వినతి సల్పుచు భరతున ♦ కనును గుహుఁడు. 87

చ. భరత! మహాయశా! యటవి ♦ శ్రాట తలంపిక యేల నీకు, కిం
కరులు వనీ నివేశనులు ♦ కార్ముకవీరులు, ధర్మపాణులై
పరఁగరొ, నీదువెంట వని ♦ బంధుయుతంబుగ నేను వచ్చెదన్
స్థిరమగు భక్తి నాశ్రమముఁ ♦ జేర్పఁగ నిన్నుఁ జమూ సమేతునిన్.

ఉ. నా కొక శంకఁ దీర్పు సుజ ♦ నా! చతురంగ బలంబుతోడ నీ
రాకకుఁ గారణం బెఱుగ ♦ రామి, భయాస్పద చిత్తవృత్తివై
వ్యాకులితుండ నైతిని, మ ♦ హాత్ముఁడు రామున కెగ్గు సేయఁగా
నీకగు నొక్కొ? నీ వటు వ ♦ నిన్ దలపెట్టెదొ? యేమి చేయుదో!

భరతుఁడు - భక్తియోగము

చ. వనపతి సూటిగాఁ బిడుగు ♦ పైఁ బడినట్లుగఁ బల్క్ కైకయీ
తనయుఁడు దుఃఖితాత్ముఁ డయి ♦ తా నిఁకముం దిటువంటి మాటలన్
వినెడి దురంత పాపమును ♦ వీనులు పొందక నుండుగాక యం
చని గుహుఁ గోరె నమ్ము మని ♦ సత్యమె తా వచియించి నట్లుగాన్.

ఉ. ఎంతటి మాట వింటిని హా ♦ రీ! యిటు తండ్రి సమానుఁ డా ధరా
కాంతుఁడు రాఘవుం డతనిఁ ♦ గాన గతున్ మరలింపఁ జేసి, భూ
కాంతునిఁ జేయఁ బూని యిటు ♦ కాననకు వచ్చితిఁ దోడ్కొనంగ; ఆ
వంత, అసత్కృతిన్ సలుపు ♦ నజ్ఞుఁడఁ గానని నమ్ముమీ గుహా. 91

చ. భరతుఁడు సత్య వాక్య పరి ♦ పాలకుఁ డా గుహు శంకఁ దీర్పఁగా
సరసముగా యథార్థ గతి ♦ సత్యముఁ దెల్పిన యంత నా గుహుం
డరమర వీడి సంతసము ♦ నందుచు నా భరతున్ స్తుతించి, యీ
ధరణిని నిన్నుఁ బోలఁ గల ♦ ధార్మిక వర్యుఁడు లేఁడు లేఁ డనెన్. 92

ఉ. ధన్యతముండ వీవు భర ♦ తా! జననాథ సుతా! యనన్య సా
మాన్యము గాదె! చేఁబడిన ♦ మానిత రాజ్య రమా విభూతి సౌ
జన్యమునం ద్యజించి, రఘు ♦ చంద్రున కిచ్చుట; నిన్నుఁ బోలు, వా
రన్యులు లేరు లేరు భువి ♦ నాత్మ సమర్పణ యోగ సిద్ధిలోన్. 93

తే. ధర్మ ముపదేశ మొనరించు ♦ తరుణ మందు
నెల్ల వారలు పండితు ♦ లీ ధరిత్రి
ధర్మ మాచరింపఁగఁ దగు ♦ తరుణ మందు
మౌనులు నపండితులు గారె ♦ మహిని భరత! 94

తే. మేలు మాణిక్యమే యైన ♦ మేలిమి జత
నభిలషింపదె! భక్తున ♦ కల్లె భరత!
పరమ పావన శ్రీరామ ♦ పాద భక్తి
లేని భక్తుని భక్తి, ఫ ♦ లించు నొక్కొ! 95

తే. ధర్మ నీరధిఁ ద్రచ్చఁగాఁ ♦ దలఁచు నిన్నుఁ
బోలు వారలఁ గనలేము ♦ భూమి యందుఁ
నెవఁడు చేఁ జిక్కు రమ వీడ ♦ నెంచువాఁ డ
దియనుఁ దన దాన వచ్చిన ♦ వదలు నెవఁడు! 96

ఆ. భరతుఁడు గుహుఁ డట్లు ♦ పలుకాడు చుండఁగా
రాత్రి వచ్చెఁ గప్పె ♦ ధాత్రి నెల్ల
వార లంత నిదుర ♦ వాంఛించి నారలు
తనిసి గుహుని వలన ♦ దాశరథులు. 97

తే. కాని నిద్రింపఁ జాలఁడు ♦ కైక బిడ్డ
$\frac{85}{118}$ రాఘవుఁ దలంపు శోకాగ్ని ♦ రగుల హృదిని
భక్తవర్యుండు శ్రీరామ ♦ భావమయుఁడు
మేను తపియింప నిద్దురఁ ♦ బూను నెట్లు? 98

తే. ఆ హిమాచల మందు సూ ♦ ర్యాంశు తతుల
$\frac{86}{118}$ మంచు, కరఁగి వేసవిఁ, ద్రవ ♦ హించు రీతి
రామ విశ్లేష శోకాగ్ని ♦ రగిలి లోనఁ
గైక సుతు మేనఁ *జెమటలు ♦ కారఁ దొడఁగె. 99

(*స్వేదము- భక్త్యావేశ లక్షణము)

సీ. శ్రీనాథు నిజ నాథు ♦ శ్రీరాముఁ గను దీక్ష
"దాస భూతోస్మి" యన్ ♦ ధ్యాన మయుఁడు
$\frac{87}{118}$ వచ్చునో రాడొ భూ ♦ పాలనంబున కని
నిట్టూర్పులం గడు ♦ నెగడు వాఁడు
కళ్యాణ గుణఖని ♦ కానన గతుఁ డాయెఁ
దన తల్లి వలననన్ ♦ దైన్య పరుఁడు
యశము వాయుట గాక ♦ అన్నకుఁ గష్టంబు
సోఁకెగా యని కుందు ♦ శోక యుక్తుఁడు

తన కోర్కె మన్నించి ధాత్రినిఁ బాలింప
వచ్చునో రాడో యన్ శ్వశిత గతుఁడు
ప్రియునిఁ బాయఁగ లేక వే చూచి సంశ్లేష
ముఁ గనంగఁ దపియించు మోహపరుఁడు
ఈ దుర్భ రావస్థ యెన్నఁడు చను నని
ధర్మార్థ మెంచు సం తాప తనుఁడు
త్రైలోక నాథుఁడే దాశరథి, వనీ గ
తుండను సంతత దుఃఖ మయుఁడు

తే. భక్తవర్యుండు శ్రీరామ భావమూ ర్తి
కైక సుతుఁడు కొండంత దుఃఖ మొందు
పొందు పరమాపదఁ బరుని పొందు లేక
వ్యథనుఁ బొందుచు మూర్ఛ నా యాస మొందు. 100

తే. భరతుఁ డటు హృదయ జ్వర బాధితుండు
గుహుఁడు దరి నుండ మిక్కిలి కుందుచుండె
భరతునిం గని గుహుఁడునుఁ బట్టలేని
యార్తిలోఁబడు నిరువురు నార్తమయులు. 101

తే. రాము గాథలఁ దనివారఁ బ్రేమ మీరఁ
నొండొరులతోడఁ జెప్పుచు నున్న వారు
గుహుఁడు రామ లక్ష్మణులను గూర్చి పలుకు
భరతు నాశ్వాసనము సేయుఁ బరమభక్తి. 102

సౌమిత్రి సంగతి గుహుఁడు చెప్పుట

చ. అనుజుఁడు సద్గుణాన్విత మహాత్ముఁడు లక్ష్మణుఁ డెల్లవేళ భ్రా
తను దన జ్యేష్ఠునిన్ గొలుచు ధార్మికుఁడై శరచాప యుక్తుఁడై
వనమున రెప్పపాటునకుఁ బాల్పడకుండగ నప్రమత్తుఁడై
జనకసుతన్ రఘూద్వహు, ని శన్ గడుఁ గాయఁగఁ బూనె భక్తుఁడై.

శా. అన్నా ! లక్ష్మణ నిద్రఁబొంద సుఖ మయ్యన్ దెచ్చితిన్ నీకు, నీ
వెన్నన్ డస్సితి వీ ప్రయాణమున నే నే బంధుయుక్తుండ, రా
మన్నన్ రక్షణసేతు మేల్కొనియె, రా మాన్యుండు ధ్యేయుండు లే
డన్నన్ నా కిల, నమ్ముమీ యనఘ ! సత్యంబేను భాషించితిన్. 104

ఉ. రాముఁడు సర్వలోకనుత ♦ రాముఁడు వాని ప్రసాద మబ్బుచో
నీ మహి సద్యశంబు లభి ♦ యించుచునే సిరి యబ్బుఁగా, పరం
ధామముఁ జేర్చఁగాఁ గలుగు ♦ ధర్మము గూడ లభించు, నా
రాముని జానకీయుతు వి ♦ రాముఁ లేకయె కాతు నీ నిశన్. 105

ఉ. ఊనెదవిల్లు, రాముఁడు ప్రి ♦ యుండు సఖుండు సతీసమేతునిన్
గాననమందు గస్తుమెయిఁ ♦ గాచెద రేల, వనీ రహస్యముల్
నేన యెఱుంగుదున్ రిపుల ♦ నెట్టుదు, గిట్టగఁజేతు శాత్రవున్
సైనికబృంద యుక్తముగ; ♦ స్వామికి, కీ డెవఁడోపుఁ జేయఁగన్.106

ద్వి. అను నాదు మాటను ♦ వినఁడు లక్ష్మణుఁడు
తన ధర్మముం గొని ♦ తాఁ బూనె గస్తు. 107

చ. దశరథ నందనుం డిటుగ ♦ భ్రాతిజఁగూడి పవిత్ర శయ్యపై
నిశి నిలఁ బవ్వళింపఁ, గని ♦ నే ప్రతుకన్ భువి శక్యమొక్కొ ! నా
వశమె సుఖంప, దైత్య సుర ♦ వారముఁ దానె జయింపఁగల్గి దు
ర్దశ నెటుపొందెనో రఘు వ ♦ తంసుఁడు సత్యపరాక్రముం డహో. 108

చ. పదియును నాలుగేండ్లు వన ♦ వాస మొనర్చెడి మేము క్రమ్మఱన్
సదమల వృత్తి మా పురికి ♦ సవ్యముగా నరుదెంచు వారమే;
సుదతినిఁ గూడి రాముఁడు వ ♦ సుంధర నేలునె ! దానిఁ జూచి నా
హృదయము శాంతి నొందునె మ♦ఱెప్పుఁ డయోధ్యను జూడనోతుమో!

ఉ. మించెను మించె కాల మిక ♦ మేరు సమాన సుధీరమూర్తి యే
వంచితుఁడాయె, రామునకుఁ ♦ బట్టముఁగట్టక వ్యర్థుఁడై, నళిం
పెంచుచు నున్న వాఁడు పిత ♦ ప్రేతవిధుల్ నెరవేర్చి ధన్యులౌ
అంచిత పుణ్యకర్ములు సు ♦ మా భరతుండును వాని తమ్ముఁడున్. 110

మ. అనుచున్ విహ్వలుఁడౌచు లక్ష్మణుఁడు శ♦య్యన్ గూర్కఁగాఁ బోడు,రా
ముని కైంకర్యము వీడనొల్లఁడు, సదా ♦ పూజ్యున్ గురున్ దల్లులన్
మనమం దెంచుచు దుఃఖితుండగుచుఁ ప్రే ♦ మ ప్రేరణన్ గస్తుగా
మనె రేలన్ గనురెప్పవేయకయె రా ♦ మస్వామి నీక్షించుచున్. 111

ఉ. నేనును బంధుయుక్తముగ ♦ నిల్చితి, లక్ష్మణు వెన్క గస్తునన్
బూనుచు విల్లు, నాత్మ రఘు ♦ పుంగవునిన్ గడు నిల్పి నిల్పి, రా

మానుజుఁడున్ రఘూద్వహు గు ♦ ణానుభవ మ్మొనరించు నంతలో
భానుఁడు దోఁచెఁ దూర్పుదెస♦ భ్రాతలు దీర్చిరి సాంధ్య సద్విధుల్. 112

ఆ. జటలఁ దాల్చి చనిరి ♦ జాహ్నవీ నదిఁ దాఁటి
వల్కలాజినముల ♦ వార లంత
రాచబిడ్డ లయ్యు ♦ రామ లక్ష్మణు లప్డు
యతులునాఁగఁదోఁచి ♦ రనఘ భరత ! 113

చ. జటల ధరించి మౌని జన ♦ సన్నిభ రూపములన్ వహించి వా
రటనికి నేగిరంచు విని ♦ యా భరతుండు, నిజార్ధ మెంచి, తా
నెటుగఁ గృతార్థతన్ గనఁగ ♦ నేర్తునొ యంచు విపణ్ణ చిత్తుఁడై
దిటవరి యయ్యఁ గూలె నిల, ♦ దీరని దుఃఖము నోర్వజాలమిన్. 114

తే. మూర్ఛపోయిన భరతుని ♦ మోముఁ గాంచి
మూవురమ్మలు సౌమిత్రి ♦ భోరు మనుచు
నేడ్వసాగిరి బిట్టుగా ♦ హేతు వేమొ
ఎఱుగఁజాలరు కోసల ♦ నృపుని సతులు. 115

తే. పరమదుఃఖిత కౌసల్య ♦ భరతుఁ జేరి
కౌగిలించుచు నొడిఁ జేర్చి ♦ కన్నతండ్రి
నిన్నె గాంచుచు, నే మని ♦ యున్నదాన
వత్స! మూర్ఛఁదేలుము భ్రాతృ ♦ వత్సలుండ. 116

చ. భరత! కుమార! మూర్ఛ కిటు ♦ బాల్యడఁ గారణమేమి? రాఘవుం
డరయ సుఖుండె? లక్ష్మణున కా ♦ జనకాత్మజకున్ సుఖంబె, ఎ
వ్వరు చెవివేసి, రే చెడుగు ♦ వార్తను, లేక, రుజార్తిఁ బొందితో
వరగుణ? మాకు దిక్కు, రఘు ♦ వంశపు కీర్తికి, దిక్కు నీవెగా. 117

తే. అనుచు నోదార్చు చుండిన ♦ అమ్మ గనుచు
తెప్పరిలి కొంత తడవునఁ ♦ దేరి చూచి
గుహుని మరలఁ బ్రశ్నించె నా ♦ కోమలుండు
హృద్విదారక రామ వి ♦ శ్లేషబాధ. 118

చ. భరతుఁడు శుద్ధమానసుఁడు ♦ ప్రాజ్ఞుఁడు, కోవిదుఁ డా గుహుండు సా
దరమునఁ బల్కియుండిన యు ♦ దంతము సర్వము నాలకించి, సో

దరుఁడు సతీ సమేతుఁ డెట । ధాత్రిని సుప్తినిఁ బొందియుండె, నే
కరణి భుజించినారొ వినఁ । గా వలతున్ గుహ! చెప్పుమీ యనన్.

ఉ. సాంతము కైక యాత్మజుని । స్వాంతమునన్ గడు విశ్వసించియున్
సుంత అపార్థముం గనని । చొప్పున నా గుహుఁడున్ స్వశక్తి లా
వంతయుఁ జెప్పె లక్ష్మణుని । భక్తియుఁ జెప్పి, యదే విధంబుగాఁ
జెంత వసింపు మన్న కని । చెప్పక చెప్పినరీతిఁ బల్కుచున్. 120

ఉ. సంతస మొందు నా గుహుఁడు । సర్వజనావనదక్షుఁడైన శ్రీ
కాంతుఁడు రామచంద్రు కథ । కర్ణపుటంబుల విందుగాగఁ దా
నంతయుఁ బల్కు భాగ్య మిటు । లబ్బె నటంచు, యథాగతిన్ గడున్
సుంతయు వీడకుండ నను । చుండె వినన్ భరతుండు భక్తిమై. 121

గుహుఁడు - సీతారాముల శయన వృత్తాంతము

తే. విడిద, నేసె, నా జాహ్నవీ । విపులతటిని!
ఆ మహోతరుచ్ఛాయనే । రామ విభుఁడు
జానకీసతిఁ గూడి, వి । శ్రాంతిఁ బొందె
నటనె మరునాఁటి సూర్యోద । యమ్ము వఱకు. 122

తే. అతిథియుఁ బ్రియుండు హితుఁడును । నైన వాని
నెటుగఁ బూజించియుండెనో । అటుగ, వాని;
రాఘవుం డెట్లు త న్నను । రాగమూని
చూచెనో దాని వినిపింపఁ । జొచ్చి గుహుఁడు. 123

ఉ. పావన జాహ్నవీ సలిల । పానమె చేసిరి వారు రేయి, నీ
తావిభుఁ డొల్లలేదు వివి । ధమ్ముగు భక్ష్యము లే వొసంగినన్
భూవరు ధర్మ మిచ్చుటయె; । పొందుట ధర్మవిరుద్ధమంచుఁ, దా
నీ వని కందమూలముల । నే కుడువన్ దన వ్రతం బనెన్. 124

తే. ఆ సుమిత్ర తనూభవుఁ । డమిత భక్తిఁ
దెచ్చి గంగోదకము నన్న । కిచ్చెఁ ద్రావ
అన్న ద్రావిన జలశేష । మా సుమిత్ర
పుత్త్రికుఁడుఁ ద్రావె, నానంద । మూర్తి యగుచు. 125

తే. మూవు రీవిధి నుపవాస ♦ ముండినారు
త్వరితగతి లక్ష్మణుం డేగి ♦ దర్భ లేరి
ధాత్రి శయనంబుఁ గూర్చ నా ♦ దంపతులకు
జానకీ రాము లా దర్భ ♦ శయనులైరి. 126

తే. లక్ష్మణుం డంత, గంగజ ♦ లమ్ముఁ దెచ్చి
జానకీ రాఘవుల యంఘ్రు ♦ లూని, రజము
కడిగి తలఁదాల్చె భక్తిమై ♦ కంకణముల
నహహ 'ధన్యోస్మి' యంచు "దా ♦ సోహ" మంచు. 127

ఉ. ఎంతటి ధన్యుఁడో! భరత! ♦ యీ సుగుణుండు విలక్షణుండు శ్రీ
కాంతను గూడియున్న రఘు ♦ కాంతుని పావన పాదతీర్థ మం
తంతఁగ నబ్బె, రాఘవుఁడు ♦ ద్రావి, విడన్ జలశేషమబ్బె జ
న్మాంతర కర్మ సత్ఫలిత ♦ మా? యిటులేరు పవిత్రు లీ ధరన్. 128

తోవక వృత్తము :
సీతయు రాముఁడుఁ ♦ జేరిరి శయ్యన్
భూతల మందునఁ ♦ బొందిరి నిద్రన్
పూత చరిత్రుఁడు ♦ పూనుచు విల్లున్
రాతిరిఁ గాచును ♦ రాముని సీతన్. 129

శా. సీతా రాములు దివ్య మంగళ తనూ ♦ సేవన్ గటాక్షించుచున్
భూతల్పంబున పవ్వళించు తఱి, నే ♦ పుణ్యంబునన్ జేసియో
చేతో మోదముతోఁ బ్రదక్షిణముగా ♦ సేవించితిన్ గస్తునన్;
చేతన్ వింటిని బూని బంధువులు రా ♦ శ్రీరాముఁ బాలింపఁగా. 130

భరతుఁడు - సీతా రామ శయన ప్రదేశము

చ. ఎట నెట నున్నదోయి గుహ! ♦ యింగుది వృక్షము పుణ్యవంతమై
పటుతర బాహు విక్రముఁడు ♦ భాస్కర తేజుఁడు సత్కులీనుఁ డ
చ్చట నిదురించెనా ? పరమ ♦ సత్కృతిఁ దా విడి చేసె భూజమే!
యట కొక మాఱు పోయి, కన♦ నౌ గద, నా స్థలమున్ మహీజమున్.

ద్వి. అని కోరి భరతుండు ♦ వన రాజు వెంటఁ
జనేఁ జూడ రాఘవు ♦ శయన స్థలంబు. 132

తన వెంట సచివులు ♦ తల్లులున్ రాగఁ
గనుచుండెఁ గన్నీరుఁ ♦ గార్చుచున్ దాని. 133

ఉ. యియ్యదె! యింగుదీ విటపి ♦ యియ్యదె! రాముఁడు సార్వభౌముఁడే
ఒయ్యన పవ్వళించిన మ ♦ హో త్తమ సౌధ సమాన భూతలం
బియ్యదె, సర్వలోక పతి ♦ యే శయినించిన దర్భ శయ్య! అ
య్యయెయో! మహో కులీనుఁడు మ♦హోత్ముఁడు నేల పరుండు వాఁడొకో!

మ. కలయో! విభ్రమమో! రఘూద్వహుఁడె యీ♦కాంతార గంగా తటీ
తల పర్యంకమునన్ బరుండె నొకొ! స ♦ త్యంబే? మహాత్ముండు, కో
మలుఁడున్ వీరుఁడు ధీరుఁడున్ సుజన సం ♦ భావ్యుండు లోకేశుఁ డే
లలి భూమిన్ బవళించె నంట! అహా కా ♦ లం బెంత దుర్వారమో.

ఉ. చారుతర ప్రమోదకర ♦ సౌధ విహార విరాజితుండు, భో
రారి సమూహ దండన మ ♦ హో విధి వర్తన ధార్మికుండు, రా
గారుణ నేత్ర సంభవ ద ♦ యామయ వీక్షణ శోభితుండు, స
త్పౌరుషవంతుఁ డాతఁ డొకొ ♦ పండుట ధాత్రినిఁ గాల దుర్విధిన్.

తే. జనక పుత్రిక దశరథ ♦ చక్రవర్తి
పెద్ద కోడలు రాఘవు ♦ ప్రేయసియును
దివ్య సౌధ నివాసిని ♦ భవ్య చరిత
కర్కశావని శయనింపఁ ♦ గలిగె నొక్కొ. 137

ఉ. ఇయ్యదె జానకీ సతి ధ ♦ రించిన చీర జరీ, తృణాళిపై
వ్రయ్యలు గాఁగఁ జిందినది ♦ బంగరు భూషల మేనఁ దాల్చి, యీ
శయ్యఁ బరుండెనా! యిదిగొ ♦ స్వర్ణ రజంబు తృణాళి నంచె రా
మయ్యకు సీత కెట్టి గతి ♦ హా యిల వారలు పవ్వళించుటా! 138

చ. సకల వినోద సంభరిత ♦ సౌధ విహార విలాస శూన్యమై
సకల కళా ప్రమోదకర ♦ సారస నేత్రల సేవ లేకయే
శుకి పిక శారికా మధుర ♦ సుస్వన గీతము లాలకింపకే
వికలము గాఁగ సర్వ, మట ♦ వీస్థలి, మైథిలి యెట్లు పండితో. 139

క. పుట్టినది రాజ వంశము
మెట్టినదో రాజ గృహము ; మేదిని సుత, చే
పట్టిన దా రఘు రాముని
మట్టిని, శయనించె కాల ; మహిమం బెంతో ! 140

తే. భ్రాతృ తృణ శయ్య మర్దింపఁ ; బడియె నదిగొ
శయ్య నిటు నటు దొర్లిన ; చంద మొప్పుఁ
గాంచునే సుఖ నిద్ర నీ ; కర్క-శతలి
లలిత సుందరమూ ర్తి శ్రీ ; రామ రాజు. 141

తే. కూర్కు నెటు పొందఁ గల దహో ; కోమలాంగి
సీతయునుఁ గూడ సుఖ నిద్రఁ ; జెంద లేదు
శయ్య యెురపిడి రాలిన ; స్వర్ణశకల
ము లవె, తెల్పెడి సుఖ నిద్రఁ ; బొంద నట్లు. 142

చ. అతఁ డతి కోమలాంగుఁడు సు ; ఖార్హుఁడు దుఃఖముఁ బొంద నర్హుఁడే
అతఁడు ప్రియంవదుండుఁ గడు ; నంచిత కర్ముఁడు సర్వలోక స
మ్మతుఁడుఁ బ్రియుండనున్ సుజన ; మాన్యుఁడు, భూమిపతినందనుండు నా
కతమున రాజ్యమున్ విడిచి ; కాననఁ జరించు సతీ సమేతుఁ డై. 143

ఉ. ఎంతటి ఘోరపాపమున ; కే నొడిఁ గట్టితిఁ దల్లిమూలమై,
కాంతనుఁగూడి రాఘవుఁడు ; కాననమందు వసించుచుండ నే
నెంతునె రాజ్యమేల! సుఖ ; యింపఁదలంప నయోధ్యయందు, తా
మెంతయొ ధన్యులై రహ సు ; మిత్ర సుతుండు ధరాతనూజయున్. 144

ఉ. సీత యె ధన్యురాలు పతి ; చెంత వసించెడి మాన్య కాననో
రాతిరి, నాధు పొంత నిదు ; రన్ గననోచిన సుప్రతాఢ్య సం
ప్రీతిగ భర్తృ ధర్మ మొన ; రించి పతివ్రత యై చరించు, మా
సీత యె పూజ్యురాలు పతి ; చెంత వసించుట సర్వ మా మెకున్. 145

ఉ. ఆపద నేహమందు తన ; యన్నను వీడక లక్ష్మణుండు, సీ
తాపతి వెంటనంటె, సతి ; ధాత్రిజ భర్తను వెంబడించె, నే
నో పతితుండ రాఘవు న ; హో యెడఁబాసితి, నాదు కోర్కె మై
భూపకులాగ్ర గణ్యుఁ డిల ; బొందునొ! పొందఁడొ సంశయార్తుఁడన్.

చ. జనకుఁడు స్వర్గమేగె, సతి ♦ జానకితో రఘురామచంద్రుఁడో
వనగతుఁడాయె, రాజ్యము నృ ♦ పాలకు పీడి యనాథయయ్యె, నై
నను నరిలేఁ డయోధ్యఁ గొన ♦ నాథుని రాముని వీర్యమెంచుచున్
బనివడి యే రయోధ్యఁ గొన ♦ వత్తురు, రూపఱియున్న దానికై.

చ. ఇదె యిక నేను గూడ ధరి ♦ యింతు జటల్ ఫలమూలముల్ భుజిం
చెదఁ దృణశయ్యఁ బండెద వ ♦ సించెద నన్నకు మారుగా వనిన్
బృథివి సలక్ష్మణుం డగుచు ♦ నేలెడు గాక రఘూద్వహుండు, స
ద్విధిగ, నయోధ్య రామునకు ♦ విప్రులు పట్టముగట్టు వారికన్. 148

తే. ఇతఁడు కడగొట్టు సోదరుఁ ♦ డెపుడు నన్ను
వీడఁ డరయఁగ వనిలోనఁ ♦ దోఁచుండు
దైవ మాశీస్సు లిడుగాత ♦ తప్పకుండ
వినఁగ రాముండు నా కోర్కె ♦ వీటి కరుగ. 149

ఉ. పావన రామచంద్రు పద ♦ పద్మములన్ బ్రణమిల్లి వేఁడెదన్
దీవనలిచ్చి నా హితముఁ ♦ దీర్చి, వనిన్ విడి, మా యయోధ్యకున్
బోవ ననుగ్రహించి భువిఁ ♦ బూనుచుఁ బాలన సేయుమంచు, నా
భూవరుఁ డొల్లఁడేని రఘు ♦ పుంగవు వెంట వనిన్ వసించెదన్. 150

మ. తన వెంటన్ మనుచుంటకైన వనిలోఁ ♦ దమ్మున్ గృపన్ జూడఁడే
నను దాసుండని వెంటనుంచికొన, నిం ♦ తైనన్ దయన్ జూపఁడే
అనుచున్ శోకపరీతుఁడైన భరతుం ♦ డాత్మన్ విచారించుచున్
గనె సూర్యున్ నిశయెల్ల నిద్రఁ గనఁడా ♦ గంగాతటీ వాసియై. 151

భరతుఁడు - భరద్వాజాశ్రమము

ఆ. తెల్లవారు నంతఁ ♦ దెలివొందె దిక్కులు
అన్న పిలుపు వినిన ♦ యంత లేచె
రామ నామమె హృది ♦ రా పాడుచుండిన
ఆ సుమిత్ర పుత్రుఁ ♦ డమిత భక్తి. 152

తే. అన్నదమ్ములు మాటాడు ♦ చున్న యపుడె
గుహుఁడు భరతునిఁ గనవచ్చెఁ ♦ గూర్మిమీర
గుహుని రామానుజుం డంతఁ ♦ గోరెఁ బనుప
గంగ దాఁటించి యవలికిఁ ♦ గనఁగ మునిని. 153

తే. త్వరితగతి నైదునూళ్ల నా ♦ వలను గూర్చె
గహన విభుఁడంత, భరతుఁడు ♦ గంగఁ దాఁటి
వెడలి యా ప్రయాగ వనిని ♦ విడిది సేసె
స్వీయ చతురంగబలము వె ♦ న్వెంటరాగ. 154

చ. భరతుఁడు, తల్లులన్ మునుల ♦ బాంధవులన్ సచివాళిఁగూడి, సం
తరణ మొనర్చె జాహ్నవిని ♦ నావల నెక్కి, మృగాళి సైన్యముల్
వరలఁగ, వెంటఁ బౌరులు, న ♦ పార ముదంబునఁ గొంద ఱెంచ, నీ
దరి పలురీతులన్ సుర న ♦ దిన్ రఘురాముని జూచు వేడ్కమై. 155

తే. ముప్పు రమ్మల మంత్రుల ♦ ముని వసిష్ఠు
ననుజుఁ గొని వెంట భరతుండు ♦ చనియె, మౌని
వా భరద్వాజుఁ గని మ్రొక్కె ♦ నార్భకమున
సేన విడి క్రోసు దూరాన ♦ కాననమున. 156

భరతుఁడు - భరద్వాజుఁడు

తే. ఆ *భరద్వాజ మౌని మ ♦ హర్షి, కాంచి
యా వసిష్ఠు, నిలబడె న ♦ ర్ఘ్యం బొసంగ
వినతి సల్పెడి భరతునిఁ ♦ గనుచు నతఁడు
కోసలేశ్వరు సుతుఁ డని ♦ గుఱుతు వట్టె. 157

తే. అర్ఘ్య పాద్యంబు లొసఁగి మ ♦ ర్యాద సలిపి
ఫలము లిడి యిర్వురకు భర ♦ ద్వాజుఁ డంత
కుశలమా! మంత్రులకు సై న్య ♦ కోశములకు
మీకు నెల్లర కంచన ♦ వార లపుడు. 158

ఉ. క్షేమమె; ఓ తపస్వి! ప్రియ ♦ శిష్యుల కాశ్రమ వృక్ష పంక్తికిన్
క్షేమమె! పావకత్రయికి ♦ క్షేమమె! పక్షి మృగాళికిన్! సదా
క్షేమమె! యెల్ల వారలకు ♦ క్షేమముగా మనుచున్న వారలే
ఓ ముని యంచుఁ గైక సుతుఁ ♦ డొప్పుగఁ బల్కె నమస్కరించుచున్.

---

*భరద్వాజుఁడు = అస్కలిత బ్రహ్మచారి — చేతస్సును బదిలముగా భరించిన వాఁడు.

చ. ముదుసలి, యా మహా తపసి ♦ పుట్టిన దాదిగ బ్రహ్మచర్యమున్
వదలక యోగ నిష్ఠ భగ ♦ వంతునితోఁ గనె స్నేహ బంధ, మ
య్యది, హృదిఁ బొంగ రాఘవుని♦నాత్మఁ దలంచుచుఁ గైక సూనునిన్
విదితము సేయఁ గోరె నట ♦ వీస్థలి కాయన వచ్చు హేతువున్. 160

చ. భువికి నధీశ్వరుండ వయి ♦ భూప సుతా యిటు వచ్చి తేల! రా
ఘవు వెను వెంటనే వనికిఁ ♦ గాఁదగు కార్య మదేమి! తెల్పెదో
వివరముఁగా మహా యశుఁడు♦బ్రేమ మయుండు సలక్ష్మణుండు మా
ధవి సుత తోడ రా, వనికిఁ ♦ దండ్రియె పంపఁ బ్రవాసి యయ్యెఁగా.

ఉ. ఆతని కెగ్గు సేయ కొఱ ♦ కా వన మార్గముఁ బట్టినావు? నీ
మాత యకంటకం బయిన ♦ ఋ్మాతలి నీ కిడెఁ గాదె, అంతతోఁ
జేతము తృప్తిఁ బొంద దొకొ! ♦ చేయఁ దలంచితొ కీడు నీవు, నీ
భ్రాతల కీ మహా వనిని ♦ పాప మెఱుంగరు రామ లక్ష్మణుల్. 162

చ. అను ముని వాక్యముల్ వినుచు♦నా భరతుండు 'హతోస్మి' యంచు స
న్మునివిఁ, బ్రికాల విన్మణివి ♦ భూరి యశుండవు నీ వెరుంగవే
వని కిపు డేల వచ్చితినొ! ♦ పావన రాఘవ రామ చంద్రునిన్
గని ప్రణమిల్లి రాజ్యరమఁ ♦ గైకొన వేడఁ దలంచినా ననెన్. 163

ఉ. ఎక్కడ నున్నవాఁ డొకొ? మ ♦ హీపతి రాముఁడు, నా విభుండు, నే
నక్కడ కేగి యాతని ప ♦ దాంబుజయుగ్మము నాశ్రయింతు నా
దిక్కయి రాజ్య మేలుమని, ♦ దేవర రాఘవు జూడఁ జెప్పుమీ
అక్కట సంశయింప దగ ♦ వా నను? నే నపరాధిఁ గా నహో. 164

ఉ. తల్లి యొనర్చె ఘోరమగు ♦ తప్పిదమున్ ననుఁ నింద సేతువే
కల్ల యొనర్తు నా జనని ♦ కాంక్ష, మదీప్సిత మద్దికాదు, నే
నొల్లను రాజ్య మేలఁగ, ర ♦ ఘూ త్తము రామునిఁ ద్రోసిపుచ్చి, సం
ఫుల్ల ముఖారవిందు రఘు ♦ పుంగవుఁ జూడ ననుగ్రహింపుమీ. 165

ద్వి. భరతుండు భక్తి మై ♦ పలుకంగ నటుగ
దరినున్న మౌనులు ♦ దశరథహితులు 166

వర వసిష్ఠుండును ♦ వామదేవుండు
భరతునిఁ గృపఁజూడఁ ♦ బ్రార్థించునంత 167

భగవంతుఁ డా భర ♦ ద్వాజుండు పేర్మి
నగు మోముతోఁ గైక ♦ నందనుఁ జూచి. 168

ఉ. మీ రఘువంశ సంభవు ల ♦ మేయ గుణాఢ్యులు, నగ్రజున్ మహో
దారతఁ గొల్చువారలు స ♦ దా, దమమున్ గనువారు, పెద్దలా
వారల దారినే మెలఁగు ♦ వారలు నీవునుఁ బూర్వ సద్గతిన్
గోరుచు నుంటివంచు హృది ♦ గోచర మే యదె వింటి నీ వనన్. 169

చ. ఎరుగుదు నీ మనంబు, ధర ♦ ణీశ్వరుఁగా రఘురాము నేయఁగా
బరగితివంచు, నీ వటుగఁ ♦ బల్క వినన్, విని, సుస్థిరంబుగా
వరలఁగ జేయ నీ మతము ♦ పల్కితి, నే నిను సంశయింప, నీ
ధరణిఁ ద్వదీయ కీర్తి భర ♦ తా! కలకాలము నిల్చి యుండెడిన్. 170

చ. వరగుణ రామమూర్తి వన ♦ వాసము సల్పెడి చిత్రకూట భూ
ధరమున; లక్ష్మణుండు సతి ♦ ధాత్రిజ గొల్చుచు వెంటనుంట; నే
నెఱుగుదు, రేపు నీ వచటి ♦ కేగఁ దలంపుము, నేఁటి రేయి, దత్
పరమతి విందుసేతుఁ గుడు ♦ వందగు సైన్య యుతంబుగా నిటన్. 171

తే. సేన నటు దూరమందుంచఁ ♦ బూనితేల
దాని రావించు మాశ్రమ ♦ స్థలికి నిపుడె
సైన్యమున కెల్ల విందు నే ♦ సలుపువాఁడ
ఱేఁడ యీనాఁటి రేయి నీ ♦ వాడయందె. 172

చ. జలనిధిపోలె పెద్దదగు ♦ సైన్యము మత్త గజాశ్వయూథముల్
గల బలగంబు వచ్చినది ♦ కాననమందె చరింపఁగా దగున్
ఫల సుమ, శోభితంబయిన ♦ వాడ త్వదాశ్రమ మిందు, సేన, నే
నిలిపిన, సర్వముండెడు, ము ♦ నీ భగవంతుఁడ వీ వెఱుంగవే? 173

తే. రాజులును రాజపుత్త్రులు ♦ రాజధాని
వీడి సైన్యయుతంబుగా ♦ వెడలునపుడు
మునుల యాశ్రమముల దారిఁ ♦ బోవఁదగునె
దాన నుంచితి సేన దూ ♦ రాన మౌని. 174

ద్వి. అను భరతునిమాట ♦ లాలించి మౌని
తన విందు సల్పంగఁ బనిఁ బూనెనంత. 175

శా. ఆనాఁడుండిన నవ్యతీతుల, మహో ♦ ద్రోదంబు సంధిల్ల నా
మౌనీంద్రుండు తపోబలంబుమెయి స ♦ న్మానింపఁగా కైకయీ
సూనున్, వేదవిధిన్ సమంత్రకముగా ♦ శుద్ధ స్వరంబూని, ఆ
హ్వానించెన్ వరుణాది దేవతల నా ♦ యా కార్యముల్ తీర్పగన్. 176

ఉ. వృద్ధుఁడు పెద్దకాలము భు ♦ విన్ మను నాతఁడు, జ్ఞానమందునన్
వృద్ధుఁడు, దీర్ఘ కాలము త ♦ పించిన యోగవరిష్ఠుఁడున్ మహా
సిద్ధుఁడు, బ్రహ్మచర్య వివ ♦ శీకృత యోగ సమాధి సిద్ధుఁడున్
సిద్ధుఁడు సర్వమంత్రముల ♦ సిద్ధుఁడు వాఁ డణిమాది భూతులన్. 177

భరద్వాజుని విందు

తే. కంద మూలాదులే యటఁ ♦ గలవు గాని
సర్వ మితరమ్ము శూన్య మా ♦ శ్రమము నందు
కాని ఋణమాత్ర సేయఁగా ♦ బూనె విందు
పిలిచి నంతనె విచ్చేసె ♦ విశ్వకర్మ. 178

చ. వరుణ యములో కుబేరుఁడును ♦ వచ్చిరి, వచ్చెను స్వర్గనాథుఁడున్
తరుణులు గాయకుల్ నటులు ♦ తామరతంపరగాగ వచ్చి ర
త్తరుణమునన్ మహానదులు ♦ తక్షణమే ప్రవహింపసాగె నె
వ్వరు *కొఱలేరు మౌని భగ ♦ వంతుని పిల్పున వచ్చి రెల్లరున్. 179

సీ. పచ్చిక బయలాయె ♦ పరిసర ప్రాంతముల్
మెట్టపల్లము లన్ని ♦ మట్టుగాగ
మట్టగు తావుల ♦ మహనీయగతి నవ్వె
చూడఁగాఁ బుట్టెను ♦ మేడ లెన్నో
మేడలం దెల్లెడ ♦ వాడుక పనిముట్లు
స్నాన భోజన వస్త్ర ♦ శయ్య లమరె
స్నానాది సౌఖ్యముల్ ♦ సమకూర్చ, సుందరాం
గన లుండి రెందఱో ♦ వినయ మొప్ప

తే. సుందరాంగన లా విందు ♦ నందు నాడి
పాడి వీణ వాయించుచు ♦ వరలువారు

---

*కొఱ = కొఱఁత.

మధ్య మొసగుచు నతిథుల ♦ మమతఁ దేల్చు
వారు సమ్మోహనాంగులై ♦ ప్రబలినారు. 180

తే. పాయసపు వాహినులు కొన్ని, ♦ ఫలరసమ్ము
వాహినులు కొన్ని, మధువుల ♦ వాహినులును,
పొంగి ప్రవహించుచుండె ను ♦ ప్పొంగ సేన
అన్నియు సమృద్ధిమెయి విందు ♦ నందు గలవు. 181

తే. పత్ర ఫల పుష్ప భూజముల్ ♦ ప్రభవ మొంద
ఆ నదీ నదంబుల తటి ♦ నంతలోన
శారికా పిక శుక పక్షి ♦ సంతతులును
అడ్డె పుట్టుచుఁ గూయుచు ♦ నలరుచుండె. 182

చ. లలిత లతా నికుంజ తరు ♦ లాలితుఁడై సుమన స్సుగంధ తుం
దిలుఁడయి గంధవాహకుఁ డు ♦ దీర్ణముగా మెయిఁ దాఁకుచుండ నా
అలికుల వేణు లందముగ ♦ నాడుచు వీణల మీటి పాడ, నే
నలు కడు ప్రాపుచున్, సుర వ ♦ నంబుల ద్రిమ్మరు మైక మొందుచున్.

తే. ఋణిక మాత్రాన విందెల్ల ♦ సాగుచుంట
దేవతలె వచ్చి సర్వమ్ము ♦ తీర్చి దిద్దు
చుంట, పిలిచి నంతనె సర్వ ♦ ముద్భవించు
చుంట, భరతుండు గనుచుండె ♦ చోద్యముగను. 184

తే. రామ హిత కాంక్షి యగు మౌని ♦ రాజుఁ గాంచి
యతని *కల్పిత సర్వాన్న ♦ మంతఁ జూచి
సౌధముల జూచి వృక్ష ♦ సంతతులఁ గాంచి
ఆ నటీ నటులను గాంచు ♦ నబ్బురమున. 185

తే. రావి చెట్టులు గొప్ప న ♦ ర్తకులు గాఁగ
తాండ్ర చెట్లూనె సరి యగు ♦ తాళ గతుల
మద్దెలలఁ బూనె మారేళ్ళు, ♦ మహిత మౌని
యాన తిచ్చుట తడవుగ ♦ నబ్బురముగ. 186

---

*ఉప కల్పిత సర్వాన్నం.

తే. ఆ భరద్వాజుఁ డెంతటి ♦ యతులుఁ డొక్కొ
తుణిక మాత్రాన సృష్టించు ♦ శక్తి వాఁడు
అచరములుఁ గూడఁ జరియించి ♦ యాడి పాడె
సకల కళలను నేర్చిన ♦ సరణి నపుడు. 187

భరతుని ప్రపత్తి

తే. సచివ పరివేష్టితుండు దా ♦ శరథి యంత
మౌని కోరుట, గనఁ బోయె, ♦ మహిత రీతిఁ
జూచు చున్నంతఁ, గనుకట్టు ♦ చొప్పుఁ దోప
తమకుఁ దాఁ బుట్టినట్టి ♦ సౌ ♦ ధముల సొరు. 188

ఉ. అందొక సౌధ రాజము మ ♦ హా రమణీయము సౌఖ్యదాయి యా
నందమయమ్ము, దివ్య శయ ♦ నమ్ముల నాసన భోజనాదులన్
బొందగు దాని, రాజు కొలు ♦ వుండగ నొప్పు సభా గృహంబుతో
నందము చిందు దానిఁ గని ♦ యందునఁ జొచ్చెఁ బురోహితాళితోన్.

ఉ. భాసుర సౌధమందున స ♦ భా సదనంబునుఁ జొచ్చి ఛత్ర సిం
హాసన చామర ద్వయము ♦ నాతఁడు గన్గొని మంత్రి యుక్తుఁడై
యాసన మొంటనుండె సచి ♦ వాళి సమేతముగాఁగ; గాని సిం
హాసన మెక్క లేదు హృదయంబున నిల్పుచు రామచంద్రునిన్. 190

ఆ. రాచఠీవి దనర ♦ రాజ్యాధికారులు
చేరి రెల్ల, సభను ♦ శీఘ్రగతిని
రాజొకండె లేడు ♦ రత్న పీఠంబున
విందు వేడ్క లన్ని ♦ వెలయుచుండె. 191

తే. భరతుఁ డుపవిష్టుఁడై యుండ ♦ వరలఁ జేసె
రత్న సింహాసనము, మౌని ♦ రాజు, కాని
సచివులు పురోహితాళియు ♦ సైన్యపతియు
భరతుఁడును నొక్క వరుసనే ♦ వరలినారు. 192

తే. మౌని యంతట రావించె ♦ మహిత, గాయ
కులను, నారద తుంబుర ♦ గోపవరుల
రాల గరగించు గానాన ♦ రహిఁ జెలంగు
నృత్యముల మన్ను మిన్నును ♦ నేకమయ్యె. 193

చ. భరతుఁడొ విందు నందుఁగల ♦ భక్ష్యము లంటడు, గాన నృత్య సం
భరిత వినోదముల్ గనఁడు ♦ ప్రాంజలి రాముఁ దలంచి ఛత్ర చా
మర మహితాసనంబులకు ♦ మాన్యతఁ జూపి, ప్రదక్షిణించి, చా
మరమును బూని కేల, నృప ♦ మంత్రులతో నుపవిష్టుఁడై సభన్. 194

తే. "దాస భూతోస్మి" యనుచు లోఁ ♦ దలఁచువాఁడు
రామ కింకరు గతి చామ ♦ రంబుఁ బూని
రాఘవుఁడు పెద్ద గద్దియ ♦ రాజిలు నటు
లాత్మ భావించి కైంకర్య ♦ మంతఁ బూనె. 195

తే. భరతుని బలంబొ, సంతుష్టిఁ ♦ బరఁగుచుండి
త్రావి, త్రావుచు మత్తిలి ♦ దనరుచుండి
ఆశ్రమమె స్వర్గ మనుచు లో ♦ నలరుచుండి,
రేయి రెయ్యెల్ల గడిపె నా ♦ రీతి గాగ. 196

తే. స్వస్తి 'ఆ రామునకు, స్వస్తి' ♦ భరతునకును
యిటనె యుందుము మేమను ♦ నెల్ల సేన
తెప్పరిలకుండె సైన్యము ♦ తప్ప త్రావి
మౌని పరికల్పితాతిథ్య ♦ మహిమ వలన. 197

ఆ. దిక్కు లెట్టబారెడి తటి ♦ నొక్క త్రుటిని
సర్వమును స్వప్న దృశ్యమై ♦ సమసిపోయె
యక్షిణీరీతి, గారుడి ♦ యనెడి మాడ్కి
యాశ్రమమొ యథాస్థితి నొప్పి ♦ యమల మయ్యె. 198

తే. భరతుఁడు చమూ సమేతుఁడై ♦ వచ్చియుంట
రాఘవ స్నేహ బంధన ♦ రాజితుండు
మౌని, తన శక్తి కై కేయి ♦ సూనున కొక
లీలఁగాఁ జూప విందు క ♦ ల్పించె నేమొ! 199

చ. హయ రథ దంతి పంక్తి చతు ♦ రంగ బలంబుల శక్తికంటె, న
వ్యయము తపోబలంబు, వివి ♦ ధాస్త్ర చయంబుకంటె మిన్న, కై
కయిసుతుఁడా! తపోబలము ♦ కాంతువె చూపెదనన్న మాడ్కి, నా
భయద మహాచమూపతికిఁ ♦ బల్కెనొ! మౌనియు విందు రూపునన్.

తే. భరతుఁ డెప్పుడు శ్రీరామ ♦ భక్తుఁ డనుచు
యోగదృష్టి నెఱింగియు ♦ యోగివరుఁడు
కన్నులారఁ దద్భక్తినిఁ ♦ గాంచ నెంచి
విందు కల్పించెనా కను ♦ విందుగాఁగ. 201

తే. ఆ వసిష్ఠునిఁ గూడి తా ♦ నతిథి పూజ
పొంది గైకొనె ఫలములు ♦ విందు ముందు
అంతియే కాని మఱి యేమి ♦ యంటకుంట
విందు నందునఁ గనిఁ ముని ♦ ప్రేమఁ గనెనో! 202

ఉ. ఆ సభ మంత్రులున్ మునులు ♦ నాశ్రమవాసులుఁ జూచుచుండ, సిం
హాసన ఛత్ర చామరము ♦ లారసి పూజ లొనర్చియుంట, సిం
హాసన మూనకుంట, కర ♦ మందున చామరమూని యుంటయున్
దోసము లేనివాఁడు భర ♦ తుం డని, మౌని దలంపకుండునే. 203

తే. విందు సర్వంబుఁ గాంచి క ♦ న్విందుగాఁగ
ఆ భరద్వాజఁ యోగీంద్రుఁ ♦ డమిత శక్తి
భరితుఁడు మహిమోన్నతుఁ డని ♦ భరతుఁ డెఱిఁగి
తుష్టిఁ గనె, మౌని, రామ హి ♦ తుండె యగుట. 204

తే. గంగ కవల గుహునిఁ ♦ గనె రామ భక్తుని
$\frac{2}{17}$ శక్తిమంతుని వన ♦ సార్వ భౌము,
ప్రథిత యోగి, నివల ♦ భగవంతుఁ డనఁ దగు
వాని రామ హితుని ♦ భరతుఁడు గనె. 205

ఉ. ఎంతటి వారు రాఘవున ♦ కెందఱో మిత్రులు భక్తులై రహో
యింతగఁ, జూచునంతటనె, ♦ యెవ్వరు రామున కీడయోధ్య, భూ
కాంతుఁడు, సర్వ లోకనుత ♦ కర్ముఁడు, సర్వ జగన్నియంత, నా
వంత, దొలంగ దాశరథి ♦ పాద సమాశ్రయ మెప్డు చిక్కునో! 206

చ. అని తలపోయు రాఘవ ప ♦ దాశ్రితుఁ డా భరతుండు, సూ
ర్యుని గను నంత భక్తి మెయి ♦ యోగివరున్ గని, మ్రొక్కి, సంతసం
బును వెలిబుచ్చె విందునకు, ♦ ముందున కేగ ననుజ్ఞ గోరి, రా
మునిఁ గను త్రోవఁ దెల్ప ముని ♦ పుంగవుఁ గోరెను బద్ధహస్తుఁడై.

ఉ. శంక యొకింత లేని ముని ♦ చంద్రుఁడు కైక తనూజుఁ గాంచి, యే
జంకును లేక దెల్పె రఘు ♦ చంద్రు నివాసముఁ జేరు మార్గమున్
గొంకు త్యజించి పల్కి, ముని ♦ కోవిదు వాక్యము లాలకించి యా
వంకనె నిల్చియున్న నృప ♦ పత్నులు మువ్వురు మ్రొక్కి రమ్మునిన్.

తే. ముని పదంబుల నంటుచు ♦ మ్రొక్కి నార
లతుల కౌసల్యయు సుమిత్ర ♦ యమిత భక్తి
కైకయో మ్రొక్కి మునికి, మొ ♦ గంబు వాల్చి
సుతుని ప్రక్కగ నిలఁబడి ♦ చూచు భువిని. 209

తే. సవతులకుఁ బోలె కైకమ్మ ♦ సరణి లేదు
మౌని దరి నిల్వ నోపదు ♦ పూని సిగ్గు
విఫలమయ్యెను గాదె, య ♦ భీష్టితంబు
అపశయమె దక్కె కైకమ్మ ♦ కవని యందు. 210

తే. వారిఁ గని భరద్వాజుండు ♦ భరతు నడిగె
మూవు రమ్మల వివరమ్ము; ♦ బుద్ధిమంతుఁ
డంత భరతుండు భగవంతుఁ ♦ డైన మునికి
పలుక సాగెను కైమోడ్చి ♦ పరమ భక్తి. 211

ఉ. రామునిఁ గన్న తల్లి రఘు ♦ రాముని బెంచిన మాత, ధన్య, (శ్రీ)
రామునికై తపించుచు వి ♦ రామము లేక కృశించుచున్న, యా
రామయె కోసలాత్మజ, ధ ♦ రాపతి రాణి, సుశీల, పూత, గా
రామునఁ గాంచి పెంచిన, ప ♦ రాక్రమ రామునిఁ జూడఁ గోరెడిన్.

తే. ఆమె వామ హస్తముఁ బూని ♦ నట్టి యామె
యే, సుమిత్ర, పతివ్రత ♦ యిర్వురఁ గనె
వారె లక్ష్మణ శత్రుఘ్న ♦ వీరవరులు
అశ్వినీ దేవతలఁ బోలి ♦ యలరు వారు. 213

ఉ. ఈమెయె నాదు తల్లి, యశ ♦ మెల్లఁ ద్యజించిన దుష్టురాలు, (శ్రీ)
రాముని కాన కంపిన దు ♦ రాగత కారకురాలు, భూధవుం
డీమె కతాన, స్వర్గమున ♦ కేగె, నృశంస, యనార్య, దుఃఖమున్
బాముల గూర్చె నా కిటుగఁ ♦ బాప, యనున్ భరతుండు క్రుద్ధుఁడై.

చ. భరతుని గ్రుద్దునిన్ జననిఁ ♦ బల్మరు దిట్టుచు నున్న వాని, నా
1 దరమునఁ గాంచి పల్కు ముని, ♦ తప్పిదమున్ గనఁబోకు కైకలో;
వరగుణ రామమూ ర్తి వన ♦ వాస గతార్థము, భావి కాలమం
దరయగ సౌఖ్య హేతువగు ♦ నయ్యది సత్యము కైక పుత్రకా. 215

చ. మునులును దేవ దానవులు ♦ ముందు గతిన్ గనఁజాలు వారలు
2 న్మనముల సంతసింతురు వ ♦ నంబున కీ గతి రాము రాకకున్
బనివడి *రాఘవుండె వన ♦ వాసముఁ బూనిన వాఁడు, కైక, నీ
జనని తదర్థమై యిటుగ ♦ ల్పిన దంతె, విధి ప్రయు క్తయై. 216

తే. లక్ష్మణున కంటె భక్తి వి ♦ లక్షణుండ
వనుచు నే యోగ దృష్టిమై ♦ నరసినాడ
దాశరథి దైవ కార్యార్థి; ♦ తగదు వంత
వత్స! జానకీ పతి, భక్త ♦ వత్సలుండు. 217

తే. కైక దోషిణి కాదు చి ♦ కాకు పడకు
సర్వము శుభప్రదంబు వి ♦ శ్వము సుఖించు
భరత! రాఘవుఁడు, వన ప్ర ♦ వాసి యగుట
ననుచు గుప్తార్థ యుక్తిని ♦ ముని వచింప 218

తే. విని ప్రశాంతుఁడై కైకేయి ♦ తనయుఁ డపుడు
మౌనికిఁ బ్రదక్షిణించి, న ♦ మస్కరించి
చిత్రకూటాద్రి రాఘవుఁ ♦ జేరఁ జనియె
సపరివారంబుగాఁ గడు ♦ సంతసమున. 219

ద్వి. పల్లకీ యెక్కెను, ♦ భరతుండు త్రోవ
నుల్లంబు చల్లగా ♦ నుర్వీశుఁ గనఁగ 220
హయములు గజములు ♦ అబ్బబ్బ యెన్నో!
పయనంబు సాగించె ♦ వనమార్గమందు 221

---

1. న దోషేణా వ గన్తవ్య కైకేయీ భరత! త్వయా।
రామ ప్రవ్రాజనం, హ్యేత త్సుఖోదర్కం భవిష్యతి ॥
2. దేవానాం దానవానాంచ ఋషీణాం భావితాత్మనామ్।
హేతమేవ భవిష్యద్ధి ప్రవ్రాజనాదివా ॥

* రాఘవుఁడు = సర్వజ్ఞుఁడు.

ఆ సేన భయదమౌ ♦ అట్టహాసముల
పోసాగె వన మార్గ ♦ ముం బట్టి యంత 222

శ్రీరాము దర్శింప ♦ శీఘ్రమే చనెడి
వారాశిఁ బోలెడి ♦ బలగంబు వనిని 223

జేరె సరాసరి ♦ చిత్రకూటాద్రి
ధీరుండు భరతుండు ♦ పారఁజూచుచును 224

ముని భరద్వాజుండు ♦ చనుమన్న రీతిఁ
గనె, తాను వినియున్న ♦ గతియునుఁ గాంచి 225

మ. ఇదె మందాకిని పుణ్య తీర్థతటి, మౌ ♦ నింద్రుండు వాకొన్న చో
టదియే, శ్యామల వర్ణకాననమదే ♦ ఆ చిత్రకూటాద్రి అ
య్యదియే పుష్ప లతా వితా, నిత వనం ♦ బందుండు రాముండు వే
వెదుకం జెల్లు వనాంతరం బనుచుఁ బం♦పెన్ సైనిక వ్రాతమున్. 226

ఆ. వెదకఁ జనిన వారు ♦ విపిన మందొక చోట
ధూమ చిహ్న లరసి ♦ తోడ మరలి
వచ్చి చెప్పునంత ♦ భరతుండు, పొగ తావె
మనుజ వాసమంచు ♦ మదిఁ దలంచి. 227

తే. సేన నట నిల్వగా నాన ♦ సేసి, తానె
ఆ వసిష్ఠ సుమంత్రుల ♦ నండఁ గొనుచుఁ
బొగను జూపట్టు చోటకుఁ ♦ బోవ నెంచి
అచ్చె జూచెడి ధూమ శి ♦ ఖాగ్రములను. 228

తే. రాఘవుం డుండినట్టి యా ♦ రామ సీమఁ
జేరి యుంటిమి శ్రీరాము ♦ శీఘ్రగతిని
గాంచ నోచితిమని సేన ♦ యెంచు చుండి
ధూమ శిఖలనుఁ జూచు సం ♦ తుష్టిఁ గనుచు. 229

తే. ఆ భరద్వాజముని వీడి ♦ అడవి దారిఁ
బట్టి చతురంగ బలములు ♦ వచ్చియుంట
వనినిఁ గల జీవరాశి దు ♦ ర్భర భయమ్ము
పొందుట నశాంతి భువి దివిఁ ♦ బొంగి పొర్లు. 230

సీ. మృగరాజ నికరంబు ♦ మేనుల విదళించి
గంభీరముగ సల్పు ♦ గర్జనములు
అవనీతలంబెల్ల ♦ నద్రువంగఁ బరువెత్తు
వేదండ సంతతి ♦ బృంహితములు
వ్యాఘ్ర భల్లూకాది ♦ బహు జంతు సంతాన
హాహాకృతి విజృంభ ♦ ణార్భటులును
వృక్షాగ్రముల నుండు ♦ విహగ వ్రజంబులు
గగన వీధికిఁ బారు ♦ కలవరములు

తే. ఖర ఖుర వ్రజ పాద సం ♦ ఘట్టనములు
సైన్యతతి గతి జనియించి ♦ చదల నంటె
ప్రబల సైన్య పదోద్ధూత ♦ పాంసు పటలి
గగనమును గప్పె నరుణ మే ♦ ఘంబు పగిది. 281

సీతా రామ విహారము-చిత్రకూటము

చ. భరతుఁడు చిత్రకూట నగ ♦ పార్శ్వమునన్ దన సేన నిల్పెఁ ద
ద్గిరి రఘు రాముఁడున్ వసుమ ♦ తీసుతఁ గూడి చరించుచుండె, సుం
దర నగరాజమున్ గనుచుఁ ♦ దానఁ గలట్టి విచిత్ర దృశ్యముల్
ధరణిజ కెల్లఁ జూపుచు ము ♦ దంబున క్లేశము విస్మరించుచున్. 282

చ. లలిత లతా నికుంజ తరు ♦ లాలితమై సుమనోమనోజ్ఞమై
అలరుల వింటిజోదు సిరి ♦ కాస్పదమై, తలిరాకు గుంపులన్
గలయఁ జరించుచున్ మధుర ♦ గానమునన్ లలి, గాలితో శ్రుతిన్
గలిపి విహారమూను విహ ♦ గంబుల నొప్పెడి కొండఁ జూడుమీ. 283

ఉ. చూచితివే సతీ! శిలల ♦ సొంపు, సితారుణ పీత నీల వ
ర్ణోచిత కాంతిమంతములు, ♦ జూడుము చిత్ర విచిత్ర వర్ణముల్
దాచెనొ, ధాతుసంచయము ♦ ధాత్రి, పునాదులయందు నీ గిరిన్
బూచెనొ సర్వ వర్ణము, ల ♦ పూర్వముగాఁగ శిలల్ మనోజ్ఞముల్.

చ. మలయ సమీర, సత్ఫల సు ♦ మంబులు, కోయిల కూతలున్ నను
న్వల గొనకుండునే, త్రికర ♦ ణంబుల నేక మొనర్పకుండునే
యిలఁ గల స్వర్గమో యిదియ ♦ ఏ నిటనుండి సుఖంప నెంతు, నా
వలె సఖ నీవునున్ దలఁతు ♦ వా? గిరినుండ సుఖప్రదంబుగా. 285

ఉ. చూడు మవే మృగంబు లవి ◆ శుద్ధ హృదిన్ జరియించుచున్న, వే
కీడును సేయకొం డొకటి ◆ కిన్ గడు దుష్టము లయ్యు, మౌను లీ
వాడ వసించుటన్, వివిధ ◆ పక్షి సమూహము లున్న గొండ, నే
జూడను లేదు పెన్రుతము ◆ శ్రావ్య మనోహరముల్ స్వనమ్ములున్.

ఉ. చూడుము కోమలీ ! యెటుగఁ ◆ క్రూర మృగంబులు, నేఁడఁ దేరఁగా
గూడునొ ఒక్క చోట గిరి ◆ గుంపుగఁ, బోవు బరస్పరంబు నే
కీడుఁ దలంపకే, నదికిఁ ◆ గ్రీడగ దప్పికి నీరుఁ ద్రావ; నీ
వాడ, మునీంద్ర సంతతుల ◆ వాడ, రవంత, యశాంతి లే దిటన్. 237

శా. కాలాంభోధర కాంతి కాంతము వనిన్ ◆ గంజాక్షి వీక్షించితే!
హేలన్ బారెడి దివ్య గంగ యదె యం ◆ దే హంసలన్ జూడుమీ
లీలన్ గిన్నర దంపతుల్ మెలఁగు గే ◆ ళిన్, బ్రస్థముల్ గాంచుమీ
శైలం బియ్యది చిత్రకూట మిడదే ◆ సౌఖ్యంబు సీతా సతీ. 238

చ. సరసిజముల్ మరాళములు ◆ చక్కని యీ పులిన ప్రదేశముల్
పరమపవిత్ర యోగి ముని ◆ వర్యులు స్నానము లాడు రేవులున్
పరువడి పిల్ల తెమ్మెరల ◆ పాటునఁ బోయెడి యా తరంగముల్
మురిపెముఁ గొల్పవో, మగువ? ◆ ముచ్చట గావొ, నదీ విలాసముల్!

ఉ. సీతరొ చిత్రకూటము వ ◆ సింప, నయోధ్యగ నెంచు మింక సా
కేత జనంబువోలె తిల ◆ కింపుము వన్య మృగాళి నెల్ల నీ
పూత నభో నదీ సలిల ◆ మున్ సరయూ నదిగాఁ దలంపుమీ
ప్రీతి మదాజ్ఞ నీవును సు ◆ మిత్ర సుతుండును దీర్చు వారెగా. 240

తే. స్నాన మొనరించి యీ నదీ ◆ జలము లందు
మూఁడు కాలంబులను మధు ◆ మూల ఫలము
లారగించుచు నిను గూడి ◆ అతివయుంట
మఱువ నొకొ రాజ్యము, నయోధ్య ◆ పురముఁ గూడ? 241

మ. అనుచున్ రాఘవుఁ డా సతీమణికి నా ◆ హ్లాదంబునన్ జూపు నా
వని, మందాకినిఁ, జిత్రకూటమును, న ◆ వ్వానిన్ మనోజ్ఞంబుగా
గనునో చిత్ర విచిత్రమున్, వివిధ లో ◆ కంబున్, మృగ వ్రాతమున్
మిను దాకం గల వృక్ష రాజముల సం ◆ ప్రీతిన్ సదానందుఁడై. 242

ఉ. రాము విభుండు సీత కను ◆ రాగముతో వచియించు నంతలో
భూమియు నింగి యేకముగ ◆ భోయనె, భీకర దుర్భరార్భటిన్
సామజ సింహముల్ పులులు ◆ సల్పుచు నున్నవి చుట్టుపట్ల, నా
వ్యోమము ధూళికిన్ నిలయ◆ మో యనఁ దోఁచెడి యంత కంతకున్.

తే. చిత్రకూటంబు దరి సేన ◆ చేరి యుంట
వెడలు నా ధ్వని మృగ తతి ◆ భీతిఁ జెందె
పైకి రేగిన యా మహో ◆ పాంసు పటలి
గగనమును గప్పె రాముండు ◆ గాంచి దాని. 244

భరతుని సేన-లక్ష్మణుఁడు

ఉ. ఏమి సుమిత్ర పుత్ర? యిటు ◆ లీ వనమెల్ల భయంకరమ్ముగా
భూమి వడంక జంతుతతి ◆ పొందె మహోర్తిని, వేఁటఁ బూనెనో
భూమిధవుండు, భూపతి స ◆ ముండెవఁ డేని! మహాద్భుతంబుగా
నే మృగమైన వచ్చె నొకో! ◆ యీ వని భీతిల నెల్ల జంతువుల్. 245

తే. అనఁగ రాముండు, రామాజ్ఞ ◆ ననుసరించి
లక్ష్మణుం డెక్కి నొక వృక్ష ◆ రాజ మపుడు
కలయఁ జూచుచు దిశలెల్లఁ ◆ గాంచెఁ గొండ
చేరువ, చతురంగ, బలము ◆ సింధు సమము. 246

తే. *కోవిదార ధ్వజంబును ◆ గుర్తు పట్టి
భరతుఁడే సైన్య యుతుఁడయి ◆ వచ్చె నంచు
సకల రాజ్యంబు గొనియు, ని ◆ ష్కంటకముగ
దాని నొనరింప భరతుఁడే ◆ దాడి వెడలె. 247

శా. కొమ్మి రాఘవ! నీ ధనుస్సు నిక, ఆ ◆ క్రూరుండు రాజ్యంబు స
ర్వమ్ముం జేకొని దండయాత్ర మనపై ◆ వచ్చెన్ జమూయుక్తుఁడై
తమ్ముం డంచుఁ దలంతువా! వలదు నీ ◆ తమ్మున్ గుహున్ జేర్చి యు
ద్దమ్మానందగుఁ గైకయీ సుతునితో ◆ ధర్మార్థ మాత్మార్థమున్.

---

*కోవిదార ధ్వజము=ఎఱ్ఱకాంచనము గుర్తుగాఁ గల భరతుని జెండా.

శా. వీరా! సత్య పరాక్రమా! రఘువరా! ♦ విచ్చేసె సైన్యంబు, లే,
ధీరోదాత్త! ధరింపుమీ కవచమున్ ♦ దీయందగున్ బాణమున్
శూరుం డా భరతుండు రాజ్య రమచే ♦ శోభింప నిష్కంటకం
బౌ రీతిన్, నిను నన్నుఁ జంప నిటకున్ ♦ వచ్చెన్ జమూయుక్తుఁడై.

తే. దశరథుండె మనల చూడఁ ♦ దరలె నంచుఁ
దలఁతువా, రామ? లేదు శ్వే ♦ త ధ్వజమ్ము;
కోవిదార ధ్వజమ్మదె ♦ గుర్తు కాదె
భరతుఁడే యుద్ధమును సల్ప ♦ వచ్చినట్లు. 250

ఉ. చిక్కెను గైకయీ సుతుఁడు ♦ చేతికి నేఁ డిట, వీడ నింక, నే
ర్పుక్కుఁగఁ జేతు; రాముఁడు వ ♦ సుంధర పాలన వీడ హేతువౌ
రక్కసి వాఁడు, వీని రణ ♦ రంగమునన్ దునుమాడు వాఁడ, న
ల్దిక్కుల నేలుమీ పిదప ♦ ధీయుత రాజ్య రమా విభూతులన్. 251

తే. ఇతఁడు పూర్వాపకారి, నే ♦ నితనిఁ జంప
పాప మొదవదు, మఱి ధర్మ ♦ వర్జితుండు
నితనిని సబాంధవమ్ముగ ♦ నిపుడె దునిమి
రాజ్య రమఁ బూనఁ దగు దీవు ♦ రామచంద్ర. 252

తే. కైక రూపాఘు భరము భూ ♦ కాంత విడిచి
సౌఖ్య మొందెడి గాత నే ♦ సహనమూని
యుంటి నెన్నియో నాళ్ళు నే ♦ నూని విల్లు
శత్రు వధ మాచరించి ప్ర ♦ శాంతిఁ గనుదు. 253

తే. పాడు గడ్డివామి ♦ మండెడి గతి నగ్ని
శత్రుసేన నాదు ♦ శరమువలన
దహనమౌను గాదె ♦ దాశరథీ? యిక
విపిన మెల్ల పీన్గు ♦ పెంట గాఁగ. 254

తే. క్రూరమృగముల యాఁకలి ♦ దీరుఁ గాక,
అస్మదీయ శరాళి మ ♦ హా ఋణమ్ముఁ
దీరెడిని గాక, ధను వింక ♦ తృప్తిఁ గనెడి
గాక, రాముండు రాజ్యంబుఁ ♦ గాంచుఁ గాక. 255

రాముఁడు లక్ష్మణుని శాంతింపఁ జేయుట

తే. అనెడి క్రోధాత్ము లక్ష్మణుఁ ♦ గనుచుఁ బలుకు
నూరడింపంగ రాముండు ♦ "వీరవరుఁడు
ప్రాజ్ఞుఁడు మహాబలుండును ♦ భరతుఁ డె"ంచ
తనకుఁ దా నిటు వచ్చుట ♦ తప్పు గాదు. 256

ఆ. తండ్రి యాన భక్తిఁ ♦ దలఁ దాల్చి వచ్చెను
భరతుని యెడ నీర్ష్య ♦ వలదు వలదు
కత్తి విల్లుఁ బూనఁ ♦ గాఁ గల పనియేమి?
ధర్మచింత వలదె ♦ తమ్ముఁ జంప. 257

తే. తమ్మునకుఁ దండ్రి యిడినట్టి ♦ ధాత్రిఁ గొనఁగ
అతనిఁ బరిమార్చె రాఘవుం ♦ డనరె ప్రజలు
సోదరుని జంపి యవ్వాని ♦ సొత్తుఁ గొనఁగ
చేయి వచ్చునె? యద్దానిఁ ♦ జేయఁజాల. 258

ఆ. సఖులు బంధువులును ♦ ఋయమయి లభియించు
ధనము, గొనుట విషముఁ ♦ గొనుటకాదె!
ద్రవ్య మెవరికొఅకు? ♦ తమ్ములకై కాదె
మీ నిమిత్త మరయ ♦ మేదినియును. 259

ఉ. నమ్ముము లక్ష్మణా నిజము ♦ నమ్ముము చెప్పుచునుంటి గాదె, నే
తమ్ముల సౌఖ్యమే తలఁచి ♦ ధర్మము నర్థము కామమున్ సదా
యిమ్మహిఁ గోరువాఁడ, నిత ♦ రేచ్ఛ రవంతయులేదు, రాజ్య స
ర్వమ్మును మీ నిమిత్త మిదె ♦ బాణముపై శపథంబు సేసెదన్. 260

చ. ఎరుగుదు నే సమర్థుఁడ, మ ♦ హీస్థలి సర్వము నొక్క చెట్టునన్
గరమునఁ గైకొనం గలను ♦ గాని, యధర్మము సేయఁబూన, నా
భరతుఁడు మీ సహోదరులు ♦ భద్రముగాఁ, గననట్టి సౌఖ్య మే
నరసి గ్రహింప, నట్టి సుఖ ♦ మగ్ని దహించెడి గాత పొంద బోన్.

భరతుని సుహృద్భావము రాముఁడు తలంచుట

చ. భరతుఁడు భ్రాతృ వత్సలుఁడు, ♦ వైరముఁ బూనఁడు, నిత్య ధర్మ
తత్పరుఁడు, కులానువర్తనుఁడు, ♦ ప్రాణముకంటెఁ బ్రియుండు నాకు, లో

గురునిఁ దలంచి మామ యిడు । కూరిమి వీడి యయోధ్యఁ జేరె నం
చరయగఁ దోఁచు, వచ్చి యట।నంతయుఁ గాంచుచు, దుఃఖితాత్ముఁడై.

చ. విని, మన మీగతిన్ గృహము । వీడి ప్రవాసము సల్ప వచ్చుటన్
వనికి, జటాజినంబులను । వల్కలముల్ ధరియించి యుంటయున్
మనలనుఁ జూడవచ్చె, నను । మానము పొందఁగ రాదు, కైకయీ
తనయుఁడు స్నేహ తత్పరుఁడు। తా నిటు వచ్చెను దుఃఖితాత్ముఁడై.

ఉ. తల్లినిఁ దిట్టి, కోపమునఁ । దండ్రిని మంచిగఁ జేసి కొంచుఁ దా
నొల్లక రాజ్యమున్, వని, క । యోధ్యను వీడుచు వచ్చె, రాజ్యమున్
జల్లగ నా కిడంగనని । స్వాంతము దెల్పెడి, నప్రియంబులన్
గల్లల నాడి యుండె నొకొ । కైక సుతుం డెపుడేని మున్న హో. 264

ఉ. ఏ యపకారమున్ సలుపఁ । డే మనకున్ భరతుండు మున్ను, నే
డే, యపకార మూనె నని । యే గతిఁ జెప్పగ నౌను లక్ష్మణా?
ఈ యశుభంబు చింత మది । కెట్టుగఁ దోఁచె, నొకప్పుడేని, అ
న్యాయము నెంచఁబోడు, మది । యందున శంకకు హేతువేమగున్.

చ. భరతునిఁ గాంచి, యే పరుష । వాక్యము గాని వచింపరాదు, సో
దరుఁగని యప్రియంబు లన । ధర్మము గాదు, వంచించితేని, నే
నెదఁ గనువాఁడ నన్నెయని । తీవని లక్ష్మణ! తండ్రియున్ సహో
దరు లొకవేళఁ జేసినను । దప్పును, వారలఁ జంపు టొప్పునే! 266

ద్వి. అను మాట లాలించి । యా లక్ష్మణుండు
మనమున లజ్జించి । మహిజంబు డిగ్గి 267
శ్రీరాము పార్శ్వనఁ । జే మొగిడించి
చేరెను నమ్రుఁడై । సిగ్గుతో నంత 268
భరతుని సైన్యంబు । గిరి చుట్టు విడిసె
భరతుఁడో రాఘవు । నరయంగ వెడలె. 269

భరతుని రామాన్వేషణము

ఆ. పాదచారి యౌచు । భరతుండు వెడలెను
బంధు యుతుఁడు గుహుఁడు । వనినిఁ దిరుగు

బోయవాండ్ర గూడి ; పోయి శత్రుఘ్నుండు
కలయ వెదకు రాము ; గహన మందు. 270

తే. వెదకఁ జనుచుండి శత్రుఘ్ను ; వీరుఁ గనుచు
వేడి నిట్టూర్పు భరతుండు ; విడిచి విడిచి
ఆత్మ సంక్షోభమును దెల్పు ; నతని కపుడు
భక్త వర్యుండు విశ్లేష ; భారవహుఁడు. 271

చ. కలుగదు దుఃఖ శాంతి రఘు ; కాంతునిఁ గాంచెడి దాఁక, ఆ మహా
బలుఁడు సుమిత్ర నందనుఁడు ; వానిని నేనియుఁ జూచు దాఁక, ఆ
యిలసుత సీత నేనిఁ, గన ; నేనిఁ బ్రశాంతినిఁ బొందఁ జాల, నా
కలవర మెప్డు పాయు నొకొ ; కాంచుట నా రఘు రామచంద్రునిన్.

చ. కలుగునె నాకు శాంతి, రఘు ; కాంతునిఁ బద్మ దళాయతాక్షునిన్
నెలసరి మోము వానిని, పు ; నీత శుభానన దివ్య సుందరున్,
సలలిత దేహునిన్, జనక ; జా హృదయేశు, మదాత్మ నాథునిన్,
గలిసెడి దాఁక, వానిఁ గని ; కై మొగిడించెడి దాఁక, సోదరా. 273

భరతుని యభిమతము

తే. తాత తండ్రుల సొత్తగు ; ధరణి నేల
నర్హుఁడగు రామరాజు ప ; ట్టాభిషేక
జలములఁ దడియు, నందాక ; శాంతి లేదు
వీడునే యార్తి శ్రీరాముఁ ; జూడకుండ 274

తే. *భ్రాతృ మహనీయ పూజిత ; పాద యుగము
పార్థివ వ్యంజ నాన్వీత ; పాదయుగము
శిరసునం దాల్చు నందాక ; స్థిరము గాఁగ
శాంతి లభ్యంబె సోదరా ; శాంతి లేదు. 275

తే. లక్ష్మణుఁడు కృతార్థుండు స ; లక్షణమగు
దాశరథి ముఖచంద్ర సం ; దర్శనమున;
రాము రాజీవనేత్రు ని ; రంతరమ్ము
చూచు సిద్ధార్థ సౌమిత్రి ; శుద్ధుఁ డరయ. 276

---

*(యావన్న చరణౌ భ్రాతుః పార్థివ వ్యక్ష్ణానాన్వితౌ శిరసా ధార యిష్యామి నమే శాంతి ర్భవిష్యతి. — అ. - 98 స. 8. శ్లో.)

తే. జానకి దెవి వై దెహి ◆ సతము భ ర్త
వెంట నంపెడి వనిఁగూడ ◆ వీడ కుండ;
సాగరాంత మహో పృథ్వి ◆ సకల నాథు
ననుసరించుచుఁ గృతకృత్య ◆ అవని జాత. 277

చ. అరయ హిమాద్రి, నందన వ ◆ నాంతరమందుఁ గుబేరుఁ డుంటఁ ద
ద్గిరి ఘనమాయెఁగా; వసుమ ◆ తీతల నాథుఁడు రామచంద్రుఁ డీ
గిరి వసియించు చుంటఁ గడుఁ ◆ గీ ర్తి వహించు హిమాద్రికంపె, నీ
ధర గిరి రాజ మంచు వసు ◆ ధాపతి పాదరజమ్ము సోఁకుటన్. 278

క. అనుచున్ శత్రుఘ్నున కని
తన చారినిఁ దాను బట్టి ◆ తరలెన్ వెదకన్
జనుచుండెనుఁ బుష్పితవనిఁ
గనఁగా రఘు రామచంద్రుఁ ◆ గానన సీమన్. 279

ఆశ్రమపు గుర్తులను గాంచుట

తే. గురువులును, బ్రాహ్మణులు, మంత్రి ◆ వరులు, ప్రజలు
వెంటరా భరతుఁడు వని ◆ వెదకి వెదకి
గిరివరంబెక్కి పుష్పిత ◆ తరువుఁ జేరి
కలయఁ జూచుచు నొక చోటఁ ◆ గాంచె బొగను. 280

ఆ. పొగను జూచి చూచి ◆ పొంగుచు భరతుండు
అదియె ఆశ్రమమని ◆ యనిన యంత
జలధి నడుమ నుండి ◆ వెలికి వచ్చిన యట్లు
భరత బృందమెల్ల ◆ ప్రమదమొందె. 281

తే. సాధకుఁడు గురుని యుపదే ◆ శము గ్రహించి
ఆచరించెడి రీతిగా ◆ ననుసరించె
భరతుఁడును నా భరద్వాజ ◆ గురుని నుడిని;
దాన రామాశ్రమపు దారిఁ ◆ గానఁ గలిగె. 282

తే. ఆ సుమంత్రుండు గుహుఁడును ◆ ననుసరింప
ఆశ్రమపు గుర్తు లెన్నియో ◆ అడవిఁ గనుచు
వెడలు చున్నాడు భరతుండు, ◆ వెనుక కంపె
గురు వసిష్ఠునిఁ దల్లులఁ ◆ గూడి రాగ. 283

సీ. కొంత దవ్వున కేగి ◆ గుర్తించె తపసుల
వాసమా యన ◆ నొప్పు ◆ పర్ణశాల
అటఁ గాంచె నంతట ◆ నతిథి సత్కార్థ
మైయున్న నొక పర్ణ ◆ మంటపమ్ము
ఆ శాల దరిఁ గనె ◆ యర్చనార్థంబుఁగా
గుట్టగాఁ బెట్టిన ◆ కుసుమచయము
వాని పొంతనె చూచు ◆ వాలాయముగ రాత్రి
కాల్చుటకై యున్న ◆ కట్టెల గమి

తే. పీతి హోత్రార్థమై యున్న ◆ పిడకలఁ గను
ఆశ్రమపు దారి గుర్తుగా ◆ నందు నందుఁ
గొమ్మలకుఁ గట్టి నటువంటి ◆ కుశల వల్క
లమ్ములనుఁ జూచి చూపించు ◆ తమ్మునకును. 284

భరతుఁడు రామాశ్రమము చేరుట

ఉ. వాకిటనున్న వానిఁ గని, ◆ వచ్చెడి మార్గముఁ జూచి చూచి, మం
దాకినిఁ గాంచి ధూమము, య ◆ థావిధి నుండిన యాశ్రమంబునున్
గైక సుతుండు పోల్చికొని ◆ గంతునఁ జేరి తదాశ్రమంబు; లో
కైకవిభున్ మహామహునిఁ ◆ గాంచుచు దుఃఖపరీత చిత్తుఁడౌ. 285

తే. అడుగొఁ! గూర్చుండె భువిని, వీ ◆ రాసనమున
విజనవనిలోన నీ జగ ◆ ద్విభుఁడు నేఁడు
వానిఁ గని యిట్లు నేనింక ◆ బ్రతుక నేల
జన్మ మిఁక నేల? యేల యీ ◆ జన్మ మింక. 286

తే. లోకనాథుండు మహితుండు ◆ నా కతమున
వ్యసన మొందంగ వచ్చె నీ ◆ వనమునందు
సర్వకామములను వీడి ◆ జగతి విభుఁడు
రాఘవుఁడు ఘోరవనిలోనఁ ◆ బ్రతుకుచుండె 287

తే. అనెడి నిందకుఁ బాత్రుండ ◆ నవనిలోన
రాఘవ పదాబ్జముల కేను ◆ ప్రణతిసల్పి
జనకజ పదంబులకు లక్ష్మ ◆ ణునకు మ్రొక్కి
రాముఁ గోరెద రమ్మని ◆ రాజ్య మేల, 288

తే. ఆశ్రమ ద్వారముం జేరి ♦ అందు దెసల
ఖడ్గ తూణీర శర చయ ♦ కవచములను
నగ్నిహోత్రంబు నొకచోట ♦ నతఁడు చూచి
చూచుచు, జటాపటలధారి ♦ సోయగంబు. 289

తే. కాంచి పొగఁ దొల్త యాశ్రమ ♦ గతిఁ దలంచి
దూరమునఁ బర్ణశాలను ♦ పార చూచి
దారి నాశ్రమ చిహ్నాల ♦ తీరు నెంచి
దవ్వు దవ్వున చని యందు ♦ దాశరథిని 290

తే. పావకుం డన దీప్తిమై ♦ బరఁగు వాని
ధ్యాన పరతంత్రు బ్రహ్మగా ♦ నలరువాని
విమల పద్మాసనాసీను ♦ వీరవరుని
ఆ జటావల్కలమ్ముల ♦ నలరువాని 291

తే. వేషమున మారి దీప్తిమై ♦ వెల్గు వానిఁ
గనుచు గనుచుండి నొక త్రుటిఁ ♦ జనుచు దరికి
అన్న యే యని గురుతించి ♦ యంత కంత
దుఃఖవార్ధిలోఁ బడుఁ ♦ దోడుఁ జూచి. 292

భరతుఁడు - శ్రీరామ దర్శనము

ఉ. అందము చిందులాడు వద ♦ నాబ్జముపై ముడిగా జటల్, సదా
నందమయుండు దాల్చియు; వ ♦ నంబున వల్కలధారి యయ్యునున్
బొందియు జింక చర్మమును ♦ మూఁపునఁ బావకుఁ బోలియున్న, ఆ
సుందరు, రామచంద్రుఁ గను ♦ చున్, భరతుండు, ప్రహృష్టచిత్తుఁడౌ.

ఉ. అన్నను జూచి, సంతసము ♦ నార్తియు రెండును బొందుచుండె, నా
సన్నుతశీలుఁ డప్పుడు వి ♦ శాంపతి సోదరుఁ జూడఁ గల్గి, యా
పన్నత వీడి సంతసిలెఁ, ♦ భార్థివరాము వనీస్థలీ స్థితిన్
గన్నులఁ జూడఁ జాలమి, వి ♦ కావిక లై హృది శోకతప్తుఁడౌ. 294

తే. సాగరాంత పర్యంత వి ♦ శాల భువికి
భర్తయును ధర్మవర్తియు ♦ బ్రహ్మవోలె
దర్భపీఠి నాసీనుని ♦ దాశరథిని
జనకజా లక్ష్మణాన్వితుఁ ♦ గనుచు నంత. 295

తే. దుఃఖశోక ప్లుతుఁడు భర ♦ తుండు దుఃఖ
మణచుకొనలేక యెలుగెత్తి ♦ అల్లె యేడ్చి
ఆత్మ సంక్షోభ మొందుచు ♦ నంతకంత
కరములను మోడ్చుఁ గన్నీరు ♦ గప్పుచుండ. 296

సీ. పరిషదంతర మహో ♦ పండితోపాసితుం
డా మృగోపాసితుం ♦ డాయె నేఁడు
దివ్య వస్త్రాంచిత ♦ దేహుఁడా ధర్మార్ధ
మై పూనె జింక చ ♦ ర్మంబు నేఁడు
సుమ సమర్చిత దివ్య ♦ సుకుమార రాముఁడా
వహియించె నీ జటా ♦ భరము నేఁడు
క్రతుతతి ధర్మంబుఁ ♦ గాంచెడి భూపుఁడా
మై కృశింపఁ గను ధ ♦ ర్మంబు నేఁడు

తే. చందన సుగంధమున నొప్పు ♦ చారు తనువు
ధూళి పాలాయె నేఁడిట్టి ♦ దుర్గతిఁ గనఁ
గారకుఁడనైతి, ననుచు, దుఃఖ మలముఁ గొన
నరయఁగాలేదు రాఘవ ♦ చరణ యుగము. 297

భరతుఁడు - రామునకు సాష్టాంగ ప్రణామము

తే. రామపాదాబ్జముల ముట్ట ♦ భూమిఁబడియు
భరతుఁ డా రాము పదములఁ ♦ బట్టఁజాలఁ
డాయె సాష్టాంగముగ భూమి ♦ నంటఁ బడియు
'నార్య' 'పూజ్య' యనుచు మాత్ర ♦ మనఁగఁ జాలె. 298

ఆ. ధర్మబుద్ధి రాము ♦ తత్పరత్వమ్మును
కైక సుతుని యందుఁ ♦ గ్రాలు, కాని
తల్లిఁగూడి రాముఁ ♦ దరలించె, వని కను
నింద భీతి, యాత్మ ♦ యందు నిలిచె. 299

ఆ. రాము నాశ్రయించి ♦ రాజుఁగా నొనరింపఁ
దనదు నింద పోవు ♦ ననెడి లక్ష్య
మొండు భరతు మదిని ♦ నుండుటఁ గాఁబోలు
రామ పాదరజము ♦ నోమలేదు. 300

తే. అన్నఁ గనుచు శత్రుఘ్నుండు ♦ నమిత భక్తి
గరములను మోడ్చె ఆ రాము ♦ చరణయుగళి,
దిక్కు నీవే యనెడి రీతి ♦ మ్రొక్కు వారిఁ
దమ్ములను గౌఁగిలించును ♦ దాశరథియు. 301

తే. రామ లక్ష్మణు లంతట ♦ రాగమొప్ప
గుహుని, నా సుమంత్రునిఁ గని ♦ కూడినారు
పరమ దుఃఖితులై యున్న ♦ వారిఁ గనుచు
మౌనితతి స్మరి యించెడి ♦ మాయగతిని. 302

తే. శేషి శేషుండు చక్రమ్ము ♦ శంఖము, రమ
చిత్రకూటంబునందునఁ ♦ జేరిన గతి
దశరథుని సూనులను, సీతఁ ♦ దమినిఁగాంచు
నచటి మౌని బృందమ్ము ల ♦ త్యంత భక్తి. 303

చ. భరతుని, సోదరున్, జటల ♦ వల్కలముల్ ధరియించి దుఃఖియై
కరములఁ జోడుసేసి పద ♦ కంజములన్ బడి మ్రొక్కు వాని, నా
దరమున లేవనెత్తుచు, ము ♦ దంబున మూర్కొనుచున్ శిరంబుపై
ధరణిజ భర్త అంకమునఁ ♦ దమ్మునిఁ జేర్చె సమాహితాత్ముఁడై. 304

రాముఁడు భరతుని కుశల ప్రశ్నలు వేయుట - రాజనీతి ధర్మము

చ. వనమున కేలవచ్చితివి? ♦ భ్రాతరొ తండ్రి సజీవుఁడే కదా?
నినుఁ గని చాలకాలము జ ♦ నెన్, ముదమాయెను నిన్నుఁ జూడ, నీ
తను విటుమారుటన్ గుఱుతుఁ ♦ దఱుగమే కనకైతిఁ దండ్రియే
వనికిటు నిన్నుఁ బంపెనొకొ! ♦ భద్రముగాఁ జనుదెంచి నాడవో. 305

చ. వనమున కేలవచ్చితివి? ♦ పార్థివుఁ డుండిన నిన్ను వీడునే
మనమునఁ గుందుచున్ మరణ ♦ మందకయుండిన వాఁడె? రాజ్య మే
వ్వని వశమాయె? బాలకుఁడ ♦ వై చెయిఁజారితె? భ్రష్టమయ్యెనా?
జనకుని సత్యవిక్రమని ♦ సంతతమున్ దగు సేవసేయుదే? 306

చ. మునివరు నా వసిష్ఠు సత ♦ మున్ గడుఁ బూజలఁ దన్పుచుందువే?
మన కెపు డాతఁడే గురుఁడు♦మాన్యుఁడు బ్రాహ్మణుఁడున్,బుధుండు,నా
జనని, సుమిత్రయున్ సుఖులె ♦ సాధ్వియు, రాణియు నీదు తల్లియున్
మను నొకొ సంతసంబున, న ♦ మాయికులొ ప్రజ కెల్ల జేమమే. 307

చ. గురు సుతుఁడౌ సుయజ్ఞుఁడు న ♦ కుంఠిత తేజుఁడు నీ పురోహితుం
డరయ, సకాలమందు విధు ♦ లన్నియుఁ జెప్పుచు నున్న వాఁడుగా
గురుసమ వృద్ధులన్ ద్విజుల ♦ కోవిదులన్, బహు ధార్మికుండు, సం
గర వివిధాస్త్ర శస్త్ర కర ♦ కార్ముక వేత్త సుధన్వ నెంతువే? 308

ఉ. శూరులు, నీ సమానులు, వి ♦ శుద్ధ చరిత్రులు, సత్కులీనులున్
ధీరులు, రాజభక్తులు, త్వ ♦ దీయ హితైషులు నైన వారలున్
వైరి మనోగతంబుఁ దృటి ♦ వట్టు నెఱింగెడి శక్తి మంతులున్
గౌరవయోగ్యులున్ విబుధ ♦ గణ్యులు గారె యమాత్యశేఖరుల్!

చ. పదుగురఁ గూడి యోజనకుఁ ♦ బాల్పడకుందువె! నీ వొకండవే
అది యిది సర్వమున్ దెలిసి ♦ నట్టుగ యోజనఁ బూనకుందువే?
మది గల యట్టి మంత్రము సు ♦ మంత్రులఁ గూడుచుఁ జర్చ చేయుదే?
అదియు రహస్యమౌ గతి హృ ♦ దంతర మందున దాచియుంతువే?

చ. నిదురకు లోనుగావు కద? ♦ నేర్పున వేళకు మేలుకొందువే?
విదితఫలంబు గల్గునది ♦ వీడక, శీఘ్రముగాఁగఁ జేతువే?
హృదయ గతార్థమున్ విశద ♦ మేరికి నెన్నఁడు సేయకుందువే ?
ముదమునఁ బండితున్ గనుదొ ♦ మూర్ఖ సహస్రముకంటె మేలుగా?

ఉ. వేనకువేలు మూర్ఖతతి ♦ వెంటఁ జరింపగ నే ప్రయోజనం
బౌను? బుధుండు దక్షుఁడు సు ♦ మంత్రి యొకండు విచక్షణాయుతుఁ
బూనినఁ జాలు, శ్రేయ మొద ♦ వుంగద ఱేనికి వానివల్ల నే;
జానపదుల్ పురీజనులు ♦ సౌఖ్యముగా మనువారె యెల్లెడన్? 311

ఉ. వృత్తులపట్ల నర్హతల ♦ నెంచుచు భృత్యుల నిర్ణయించెదో!
యెత్తఱిగాని పెచ్చు కర ♦ మీయఁగఁ గోరవుగా ప్రజావళిన్!
చిత్తమునన్ ప్రజల్ నృపు ని ♦ సీ యను రీతిగ బాధఁ బెట్టుదే
నెత్తిని రుద్దుచున్ గరము ♦ నీతి విహీనముగాఁగ? సోదరా! 312

ఉ. లేడుగదోయి కొండె మవ ♦ లీలగ నేర్పునఁ జెప్పువాఁడు నీ
దోడుగ? మంచివారియెడ ♦ దోషము లెంచి వచించువాఁడు? నే
కీడుఁ దలంపకే నృపుని ♦ కిన్, జరియించుచు భక్తి, శూరుఁడై
నీదరి నుండగా దగిన ♦ నేర్పరి సైనికముఖ్యుఁ డుండెగా! 313

ఉ. సైనిక యోధు లెల్లరు వి ♦ శాంపతినిన్ గురుభక్తిఁ జూతురే?
మానక వారి కెప్డు బహు ♦ మానము లిచ్చుచుఁ దృప్తిఁ గూర్తువే?
సేనకు భృత్యకోటికిని ♦ జీతము బత్తెములన్ సకాలమం
దే, నియమానుసారముగ ♦ నిచ్చుచు నుంటివిగా? సహోదరా! 315

ఉ. దూత యొకండె యేని పరి ♦ తుష్టుఁడు, బుద్ధిబలంబువాఁడు, నీ
చేత మెటింగి వర్తిలుచుఁ ♦ జెప్పిన దానిన చెప్పువాఁడు, నీ
భూతలి జన్మమున్ గనిన ♦ పూజ్యుఁడు దక్షుఁడు లభ్యమాయెనా?
యీతగ నుండువారు విధి ♦ యుక్తులునౌ; ప్రతిహారులుందురా? 316

తే. *పదియు నెనిమిది శాఖల ♦ పాలకులను
చారు లెప్పుడు వెనుకాడు ♦ వారలుగద?
స్వీయ పరివారమందునఁ ♦ జేరు వారి
గుఱుతు పట్టుదురే చారు ♦ లరయ సతము. 317

---

* 18 గురు తీర్థులు = అనగా పరిపాలనా శాఖాధికారులు.

1. మంత్రి. (Minister).
2. పురోహితుఁడు. (Private Secretary).
3. యువరాజు. (Prince).
4. సేనాధిపతి. (Commander-in-Chief).
5. దౌవారికుఁడు = ద్వారపాలకుఁడు (Gate keeper).
6. అంతర్వంశికుఁడు = అంతఃపుర కార్యనిర్వాహకుఁడు.
7. కారాగారాధిపతి = చెఱసాలల కధిపతి. (Inspector General of Prisons).
8. అర్థసంచయకరుఁడు = పన్నులు వసూలు చేయువాఁడు (Revenew Officer; Collector.)
9. కార్యనిరూపకుఁడు = రాజాజ్ఞలను వెల్లడించువాఁడు. (Publicity Officer).
10. ప్రాడ్వివాకుఁడు = న్యాయస్థాన విచారణకర్త. (Judge).
11. సేనా నాయకుఁడు = సైన్యమున కధిపతి.
12. నగరాధ్యక్షుఁడు = గస్తీ తిరుగు రక్షకుల అధిపతి.
13. కర్మాంతికుఁడు = లెక్కల తనిఖీ అధికారి. (Accountant General).
14. సభ్యుఁడు = సభా సంరక్షకుఁడు.
15. ధర్మాధ్యక్షుఁడు = సివిలు విచారణాధికారి. (Munisiff)
16. దండపాలుఁడు = నేరములను విచారించు అధికారి. (Magistrate).
17. దుర్గపాలుఁడు = దుర్గ సంరక్షణోన్నతాధికారి.
18. రాష్ట్రాంతపాలకుఁడు = రాష్ట్ర సరిహద్దులను కాపాడువాఁడు.

రామాయణ కాలమున పరిపాలనా సౌష్ఠవమును పై విషయములు సుబోధక మొనరించుచున్నవి.

తే. తరిమి పంపిన శాత్రవ ♦ తతులు మరలి
కొంత కాలంబునకు రాగ ♦ నెంతు వొక్కొ
దుర్బలు లనుచు, లక్ష్యంబుఁ ♦ ద్రోచి పుచ్చి
వారి యెడల నలక్ష్యంబు ♦ పనికిరాదు. 318

తే. నా స్తికుఁడు బ్రాహ్మణుం డైన ♦ నతని పొత్తు
ధర్మ లోపంబుఁ గలిగించ ♦ దా? అనర్థ
మెంతయో తెచ్చి పెట్టు దా ♦ యిద్ధ శాస్త్ర
మున కపార్థంబె కల్పించు ♦ ననవరతము. 319

ఉ. తాతలు తండ్రులున్ విమల ♦ ధర్మపథంబున నేలియున్న సా
కేతము, వైరు లేరుఁ బురి ♦ కిన్ జొరలేని యయోధ్య, సార్థకం
బై తనరారుచున్న యదె? ♦ పాయరుగా, నిజధర్మమున్ జనుల్?
ప్రీతిగ రక్షసేయుచు య ♦ శంబు గడింప నయోధ్య నేలుదే? 320

ఉ. అంతిపురంబు వారు, సుగు ♦ ణాకర రక్షణ మొందు చుండిరే?
$\frac{100}{49}$ ఇంతులతో రహస్య మెపు ♦ డేనియు చెప్పెదొ? వారిమాట లా
వంతయుఁ బాటి సేయవు గ ♦ దా? సతతంబుఁ బ్రియంవదుండవై
సుంతయు నిష్ఠురోక్తులకుఁ ♦ జో టిడకుందువుగా? సహోదరా. 321

చ. అనుదినమున్ ప్రభాతముల ♦ నందముగాఁగ, విభూషితుండవై
కననగు నార్యులన్ సభను; ♦ గార్మిక వర్గముఁ బ్రీతిఁ గాంచునే
నినుఁ గన, వారి కీయఁదగు ♦ నే యవకాశము సంతతంబు? ద
ర్శన మిడుదే సకృత్తుగ? ప్ర ♦ జల్ భయభక్తులతోఁ జరింతురే? 322

మ. ధన ధాన్యాయుధ యంత్ర శిల్పి భట సం ♦ తానంబుతో నీటితో
దనరారుంగద సర్వ దుర్గములు ని ♦ త్యంబున్ బ్రపూర్ణాంబులై?
ధన మాదాయము నెంచి వెచ్చ పెడుదే ♦ ధాత్రీవరా? కోశము
న్గనుచున్ శాత్రత నెంచుచున్ వ్యయముఁ బూ ♦ నంజెల్లు నంచెంతువా?

తే. దొంగ దొరికిన ధూర్తుండు ♦ దొరికినయెడ
దగిన శిక్షకు ♦ శాత్రులా? ధర్మవిధిని

బీద సాదుల నొకరీతిఁ ♦ బ్రీతి గనెదొ?
పక్షపాతంబు బూనుదే ♦ పాలనమున? 324

తే. వృద్ధ బాల వైద్యతతుల ♦ నెపుడు నీవు
చానమున స్నేహమునఁ ♦ దమిని బలికి
వారి వశ్యులఁ జేయుదో ♦ భరత సతము?
సజ్జనులఁ జూచునెడ నమ ♦ స్కార మిడుదొ? 325

తే. ధర్మము పరిత్యజించి య ♦ ర్థమ్ము గనుదొ?
అర్థ మార్జించుచు సుధర్మ ♦ మసలె కనవొ?
కామ లోభ వశుండవై ♦ కడకు రెంటి
ధర్మ మర్థంబులను, వీడఁ ♦ దలఁచవుగద! 326

తే. ఉదయకాలంబు ధర్మార్థ ♦ మొప్పుఁ గాదె
అవల నపరాహ్ణకాల మ ♦ ర్థార్థముగను
రేయి కామార్థమై యెంతు ♦ వోయి భరత?
కాల విజ్ఞాని! కనుదీవు ♦ కాల మిటుగ? 327

తే. బ్రాహ్మణులు, పౌరులును జాన ♦ పదులు సతము
నీదు జేమంబుఁ గోరరే ♦ నెమ్మి మీర?
భరత *రాజ దోషంబులఁ ♦ బాటి గనవొ?
వాని పదునాలిగింటిని ♦ బాసి నావె? 328

---

*రాజదోషములు 14- వివరములు :-

1. నాస్తికత; 2. అబద్ధమాడుట; 3. మహాకోపము; 4. ఏమఱియుండుట; 5. అలస్యముగాఁ బనిజేయుట; 6. జ్ఞానవంతులను లక్ష్యము సేయకుండుట; 7. మత్తత; 8. ఇంద్రియ పరవశత; 9. మంత్రులతో యోజింపకుండ తానొక్కఁడే ఆలోచన జేయుట; 10. నిశ్చయింపఁబడిన కార్యములను కొనసాగింపకుండ నుండుట; 11 ఏమియు తెలియని వారితో యోజించుచుండుట; 12. ఆలోచితాంశమును వెల్లడి చేయుచుండుట; 13. మంగళప్రద కార్యములయెడ నిర్లక్ష్యము; 14. ఏకకాలమున శత్రువర్గము లన్నింటి తోను యుద్ధమునకు డీకొనుట. ఇవి 14 రాజదోషములు.

ఆ. *పదియు, నైదు, నాల్గు ♦ పదపడి యెనిమిది
మూఁడు వీని నెరుఁగు ♦ వాఁడ వీవు
విడువ దగినవాని ♦ వీడుచు నున్నావె
పట్ట దగినవానిఁ ♦ బట్టుచుంఁబె. 329

ఆ. అమల సంధి విగ్ర ♦ హంబులు యానంబు
దండనీతి నెపుడుఁ ♦ దలఁచు చుంఁబె
రాజ్యపాలనమున ♦ రాజున కివి ముఖ్య
మంచు నెంతువోయి ♦ యమల చరిత? 330

చ. చదివిన సర్వశాస్త్రముల ♦ సారము నీ మది కెక్కియుండె గా
విదితమె పెద్దవారు విని ♦ పించిన ధర్మము లెల్ల మున్ను, నీ
హృది గొని నావె నానుడుల ♦ నిప్పుడు నెప్పినచొప్పు, శర్మ మి
య్యది, పరిశుద్ధ భావమున ♦ నాచరణీయముగాఁ దలంతువే. 331

---

*పది వర్గములు :-

1. వేఁట; 2. జూదము; 3. పగటి నిద్ర; 4. అపవాదము; 5. స్త్రీలు; 6. మదము; 7. నృత్తము; 8. గీతము; 9. మద్యములు; 10. వ్యర్థముగాఁ దిరుగుట.

అయిదు దుర్గములు :-

1. జలదుర్గము; 2. పర్వతదుర్గము; 3. వృక్షదుర్గము; 4. ఎడారిదుర్గము; 5. ధాన్వనదుర్గము.

అయిదు వైరములు :-

1. జ్ఞాతివైరము; 2. ఏకవస్తువునకై పోరాడుట; 3. స్త్రీ నిమిత్తము; 4. వాక్పారుష్యము; 5. అపరాధము.

నాలుగు ధర్మములు :-

సామ దాన భేద దండోపాయములు.

ఎనిమిది వృత్తులు :-

1. కృషి; 2. వాణిజ్యము; 3. దుర్గములు; 4. ఆనకట్టలు; 5. ఏనుగుల కట్టుట; 6. గనులు; 7. పన్ను రాబట్టుట; 8. శూన్య నివేశనము.

మూఁడు వర్గములు:-

1. ధర్మార్థ కామములు; 2. ఉత్సాహ శక్తి, ప్రభుత్వ శక్తి, మంత్ర శక్తి; 3. ఇతరుల క్షయము, స్థానము, వృద్ధి.

చ. దశరథ చక్రవర్తి మన ♦ తండ్రియుఁ, దాతయు, దాత, తాతలున్
యశము గడించి, రేకతమ ♦ యట్టి సువృత్తియె నీవు గొంటివే
దిశలకు కీర్తి వ్యాప్తమగు ♦ దివ్య పదంబది సత్పథంబునున్
వశ మొనరించు స్వర్గము నృ ♦ పాలునకున్, సకలార్థ దాతయై. 332

చ. సకలజన ప్రమోదముగ ♦ సర్వశుభంకర రాజ్యమేలు నే
లిక యిహమున్ బరంబు గను ♦ లీనముగా హృది ధర్మ సంగతిన్
వికలముగాని సత్య గతి ♦ విజ్ఞుఁడు న్యాయ పథానువర్తి ఱే
నికి నెవ రీడు? ముక్తి కవ ♦ నీస్థలియే, తనరున్ వికుంఠమై. 333

భరతుని సమాధానము — దశరథ మరణవార్తఁ దెల్పుట

తే. మర్కట కిశోర గతినున్న ♦ మహిత భరతుఁ
డపుడు ధర్మ తర్క నిమగ్నుఁ ♦ డగునె! రాఘ
వాంఘ్రుల నెద నిల్పి పలికె ♦ నమితభక్తి
సూటిగా నొక్క మాట వి ♦ శుద్ధమతిని. 334

తే. తావకీన సేవారూప ♦ ధర్మహీనుఁ
డ, మటి నేను వేరొండు ధ ♦ ర్మముఁ దలంప
రాజ్య ధర్మంబు నాకేల ♦ రామవిభుఁడు
రాజ్య మేలంగ నుండగా ♦ రామరాజ. 335

మ. వనమున్ వీడి యయోధ్య కింకఁ జనుమా ♦ భ్రాతా! నృపాలోత్తమా
మన వంశంబున జ్యేష్ఠుఁడే నృపుఁడు, ధ ♦ ర్మంబిద్ది నీ వెంచవే?
అనుజుం డెట్లు నృపుండు కాగలఁడు? రా ♦ జ్యంబూనగా, రమ్ము వెం
టనె ధాత్రీ సుతఁ గూడి; పాలితులు గూ ♦ డన్ నిన్నె వాంఛింపరే.

చ. తపమును వీడి రమ్మనుట ♦ ధర్మము కాదని యందువేమొ, భూ
మిపతిగ రాజ్యమూనిన, న ♦ మేయ సుఖాస్పద మార్గగామివై
తపమున బొందు సత్ఫలము ♦ తప్పక పొందెద వీవు, క్లేశమున్
దపనముఁ బొందు మార్గము క ♦ దా యిది దాశరథీ త్యజింపుమా.

తే. తపసు, దేవత్వ సిద్ధికి ♦ దారి, రాజ్య
మెంచి తపసు విడువఁగ శం ♦ కించె దేమొ!
తపసు క్లేశ గతియె కాదె ♦ ధాత్రి నేలు
నృపుఁడు సౌఖ్య గతినిఁ బొందు ♦ తపము ఫలము. 338

చ. జనకుఁడు సత్యసంధుఁడు వి ♦ శాంపతిగా, ధర నేలుచుండ నా
పని యిపుడేమి యందువొ; నృ ♦ పాలక, రామ సలక్ష్మణుండవై
జనకజఁగూడి నీవిటుగ ♦ సాంద్ర వనీస్థలిఁ జేరియుంటఁ దా
విని భువి నస్తమించె పిత ♦ వీర! అయోధ్య అనాథ అయ్యెగా. 339

సీ. కమనీయ సుకుమార ♦ కళ్యాణ తనుకాంతి
$\frac{102}{9}$ సతము మున్ముందు సా ♦ ఙాత్కరింప
మహనీయ పావన ♦ మంజుల చరణ ద్వ
యీసక్త బుద్ధి మా ♦ రెంచలేమి
పాపౌఘ సంహార ♦ భవదీయ మాధుర్య
నామైక సంస్మర ♦ ణమునఁ దగిలి
చిరకాల తపమూని ♦ వరనందనుం గాంచి
సంశ్లేష సౌఖ్యంబు ♦ సతత మొంది

ఆ. కనక, తలపక, వినకుండఁ ♦ గాంచకుండ
రాఘు వేతర మేమియు, ♦ "రామచంద్ర
రామ, శ్రీరామ, రఘురామ ♦ రామ రామ"
యనుచు దివికేగె తండ్రి రా ♦ మన్న తండ్రి. 340

తే. కేకయుని వీడు వీడి, నే ♦ రాక మున్నె
పుత్త్రుఁ డొక్కఁడై నను తన ♦ పొంతలేక
నీదు విశ్లేష దుఃఖాబ్ధి ♦ నీదలేక
నీవు వనిఁ బట్ట దివిఁబట్టె ♦ నీదు తండ్రి. 341

క. జనకుని మరణము విని నం
తనె శోకంబున భువిఁబడె ♦ ధరణీశుండున్
జనకజయును సౌమిత్రియు
విని నారలు రాఘవుండు ♦ వినిపింపంగన్. 342

ద్వి. విలపించి రెల్లరు ♦ బిట్టుగా నంత
చలియింప వనిలోని ♦ జంతువు లెల్ల. 343

రాముఁడు తండ్రికై పరితపించుట

తే. కొలది కాల మేఁడ్చి, కోల్కొని రాముండు
రాను రా నయోధ్య, కేను రాను
విగత శోభయైన, పీటి నయోధ్యను
తండ్రిలేని రాజ, ధానిఁ జూడ. 344

తే. రాజరాజగు నా దశ, రథుఁడు తండ్రి
పలిన సురాజ్య మెవఁ డహో, యేలఁ గలఁడు
ధన్య లహా నీవు మన చిన్ని, తమ్ముఁ డరయ
జనకు కర్మనుఁ జేసితి, రనుచుఁ బలికె. 345

చ. పదియును నాలుగేండ్ల వన, వాసము దీరిన పిమ్మటైన నా
హృది యిక నిచ్చగింపదు సు, మీ చనుదేర నయోధ్యకున్ ననున్
ముదమునఁ బిల్చుచున్ శిరము, మూర్కొనుచున్ విధు లప్పగించుచున్
సదమల వృత్తి ధర్మముల, సర్వముఁ దెల్పెడివాఁడు లేడుగా. 346

తే. అనుచు విలపించు రాము రా, మానుజులను
నా సుమంత్రుఁ డోదార్చుచు, నపర విధులఁ
బూన మందాకినీ తటిఁ, బ్రోత్సహించి
వెంటఁ గొనిపోయె నదికిఁ, బృథ్వీజ తోడ. 347

తే. చేరి మందాకినీ నదీ, తీరమునకు
సలిల తర్పణ మిడె రామ, చంద్రుఁ డపుడు
పిండములు చేసి కానుగు, పిండితోడ
పితను బూజించె శ్రాద్ధంబుఁ, బెట్టి భక్తి. 348

ఉ. కానుగు పిండియున్ బదరి, కా ఫలముల్ గలగల్పి పిండమున్
నే నిడ గల్గితిన్ నృపమ, ణీ త్రిజగత్పితవైన నీకు; నీ
సూనున కేది హారమొ, వి, శుద్ధముగా నదె యిచ్చినాడ, నే
నీ నడికానఁ జేయఁగలఁదేమి? విధిన్ జవదాఁట నౌనొకో. 349

తే. అనుచు విలపించి రాఘవుం, డనుజ యుతుఁడు
చిత్రకూటాశ్రమముఁ జేరి, చేరునంత
పెద్దపెట్టుగ నేడ్చిరి, బిట్టుగాగ
నడవి యదియెల్ల మార్మ్రోగ, నలజడిగను. 350

తే. కైకయీ సూను సైన్యంబు ♦ కానయందు
ధ్వనిని గుఱుతించి రాముని ♦ భరతుఁడు గనె
నంచు ననతికాలంబులో ♦ నతనిఁ గాంతు
మనుచు నిశ్చయాత్మల, ముదమును ♦ గనుచుఁ గనుచు 351

ఎల్లరు రామునిఁ జూచుట - ఎల్లరకు రాముఁడు వాత్సల్యముఁ జూపుట

తే. రామ విశ్లేష మొందిన ♦ ప్రేమ మయులు
స్త్రీలు పురుషులు శ్రీరాముఁ ♦ జేరినారు
రాణులను వెంటఁగొని ముని ♦ రాజరాజు
కులగురుఁడు వసిష్ఠుండును ♦ గూడె రాము. 352

ఉ. ఎల్లరఁ గాంచి రాఘవుఁ డ ♦ హీన ముదావహుఁడౌచు ప్రొక్కుచున్
దల్లులకున్ వసిష్ఠునకు ♦ దక్కిన పెద్దల కెల్ల వారికిన్;
సల్లలితాననుండు జన ♦ సంతతులన్ గడు గౌరవించుచున్
జల్లని జూడ్కులన్ దనుపు ♦ సంతస మొందఁగ వార లెల్లరున్. 353

సీ. తనుఁ జూడవచ్చిన ♦ వనితలన్ గొందఱఁ
$\frac{142}{47}$ దమిఁ గౌఁగిలించెడిఁ ♦ దల్లివోలె
తన్ను డాయఁగవచ్చు ♦ పిన్నలఁ గొందఱ
నాలింగన మొనర్చు ♦ నన్నవోలె
తను నవిరళ దృష్టిఁ ♦ గనుచున్న కొందఱ
తన కౌఁగిలిఁ జేర్చుఁ ♦ దండ్రివోలె
గుండెపై నిడి గుండెఁ ♦ గూర్మిమై కొందఱఁ
జనువుగా బిగిఁబట్టు ♦ సఖునివోలె

తే. పాదముల ప్రాలు వారలఁ ♦ బైకి నెత్తు
ప్రొక్కుచుండెడి వారల ♦ భుజము ముట్టు
విహితు లైనట్టివారల ♦ వెన్నుఁ దట్టు
భక్తభక్తుండు తిరుగాడి ♦ ప్రజల మధ్య. 354

ఉ. కొందఱు రాముఁ గాంచెదరు ♦ కూర్మిని చచ్చిన రాజు దూరుచున్
గొందఱు రాఘవున్ గనుచు ♦ గుందుచు దిట్టెడివారు కైకయిన్
కొందఱు రామ లక్ష్మణులఁ ♦ గొందల మందుచుఁ జూచి ధారుణీ
నందన నెంచి మంథరను ♦ నష్ట చరిత్రను దిట్టు వారలున్. 355

ఉ. అందము చిందు రాఘవ ము ♦ ఖాబ్జముఁ గాంచి జటాజినంబు లు
న్నందునఁ గుంది కైకఁ గని ♦ యంతట గోసలపుత్రిఁ గాంచి ము
న్మందున మౌని వేషమును ♦ బూనిన కైక తనూజుఁ గాంచి, యా
నందమునన్ జనంబు ఱితి ♦ నాథునిగా, రఘునాథు నెంచెడున్. 356

సీ. లభియించెగా నేఁడె ♦ లలిత సుందర రాము
కరుణార్ద్ర దృష్టియం ♦ చరయువారు
మంచి మాటాడెగా ♦ మాతోడ మాపతి
యంచు మిక్కిలి సంత ♦ సించువారు
నా మ్రొక్కుఁ గైకొనె ♦ నా తండ్రి నేఁడని
పరమ సంతుష్టితోఁ ♦ బరఁగువారు
శ్రీపాద సంస్పర్శ ♦ సిద్ధించెగా నేఁడె
'ధన్యాస్మ్మ' యనుచు లోఁ ♦ దలఁచువారు

తే. పౌర తతులను రాముఁడు ♦ వారి వారి
అర్హతలఁబట్టి ఆనంద ♦ మందు నిలిపె
నటకు వచ్చిన ప్రజ యెల్ల ♦ నమిత భక్తిఁ
గనుచు రఘురాము శ్రీరాముఁ, ♦ గాంచె ముదము. 357

తల్లులు - రాముఁడు

తే. అవని సాష్టాంగముగ వ్రాలి ♦ యవని విభుఁడు
అంబలకు మ్రొక్క వీపుపై ♦ నంటియున్న
దుమ్ముఁ దుడిచిరి తల్లులు ♦ మువ్వు రంత
అదియెగా మాతృదేవి ప్రే ♦ మాతిశయము. 358

తే. తమకు మ్రొక్కెడి లక్ష్మణు ♦ ధాత్రిజాతఁ
గాంచి తల్లులు కన్నీరు ♦ గార్చినారు
కొడుకులకుఁ జూపు రీతినిఁ ♦ గోడలికిని
ఆదరంబును జూపిరా ♦ అత్త లపుడు. 359

ఆశ్రమము - దర్బారు

ఉ. అంతటఁ, గోడలిన్ గనుచు ♦ నా ర్తినిఁ గుందెడి తల్లిఁ జూచి, భూ
కాంతుని జ్యేష్ఠ పుత్రికుఁడు ♦ కై మొగిడించి, వసిష్ఠ మౌనికిన్

జెంతగఁ గూరుచుండ, నటఁ ♦ జేరిరి కైక సుతుండు మంత్రి, సా
మంతులు సైన్యనాయకులు, ♦ మాన్యులు, పౌరులు, నెల్లవారలున్.

తే. చిత్రకూటం బయోధ్యగా ♦ చెలఁగెనపుడు
రాజు కొలువున్న రీతిగా ♦ రాముఁడుండె
ఆ అయోధ్యలోఁగల పెద్ద ♦ లంద ఱచటఁ
గూడియుండిరి, మౌనులుఁ ♦ గూడఁ గలరు. 361

తే. తపసి వేషంబునం గాంతిఁ ♦ దనరు రాము,
$\frac{103}{3}$ శ్రీసమేతుని హరితేజు ♦ చెలఁగు రాము
పరమ రూపంబుఁ గనుచుండి ♦ భరతుఁ డపుడు
కేలు మొగిడించుచు *నినీషఁ ♦ గ్రాలుచుండె. 362

భరతుని పిల్పు - రాముఁడు

చ. భరతుని పిల్పు రామ రఘు ♦ వర్యుని మాట వినం గుతూహలుల్
పరమ మునీంద్రులున్ ద్రిజ స ♦ భాస్థలినుండిన యెల్లవారలున్
గరమనురక్తిఁ జూచుచును ♦ గైకసుతున్ గనుచుండి రామునిన్
స్థిరమగు భక్తిమై నభిల ♦ మింతురు, శ్రీరఘురామ రాజ్యమున్. 363

చ. భరతుఁడు రాజ్య మొల్లఁడని ♦ పాలన మూన నిరాకరించి, ధీ
వరుఁడు జటాజినంబులును ♦ వల్కలముల్ ధరియించి యన్నకున్
గురుతర భక్తిఁ జూపఁగ న ♦ కుంఠితమైత్రి, వనంబు జేరె నం
చెరిగియు, రాఘవుండు విన ♦ నెంచె సలక్ష్మణుఁడై సభాస్థలిన్. 364

తే. భరతుని తలంపు సౌమిత్రి ♦ కెఱుక పరుపఁ
$\frac{104}{3}$ దలఁపొ కైకమ్మ పుత్రుని ♦ ధర్మబుద్ధి
లోక మెరుగంగఁ జేసెడి ♦ పోకడగనొ
కొఁగిలించుచు భరతు, రా ♦ ఘవుఁడు పలుకు. 365

చ. భరత! వచింపు మీవె నుడు ♦ వన్ విన నెంతు, జటాజినంబులన్
బరఁగు నిమిత్త మేమిటుగ ♦ వల్కలముల్ ధరియించితేల? నీ
ధరఁ, బురమున్, ద్యజించి వన ♦ ధాత్రికి, వచ్చితివేల? తోడుగా
పురజనమేల? మంత్రులు చ ♦ మూతతియేల? వచింపు సర్వమున్. 366

---

*నినీష = తీసికొని పోవలెనని ఇచ్ఛ.

ద్వి. అను నన్న కను కైక ♦ తనయుండు భక్తి
వినతి సల్పుచుఁ బ్రేమ ♦ వినయంబు లొప్ప. 367

ఉ. చేయఁగ రాని దుష్కృతము ♦ చేసి గురుం డొక స్త్రీ నియంత్రణన్
బాయుచు పుత్త్రికున్ యశము, ♦ పాప ఫలంబుగఁ బుత్త్రిదుఃఖయై
యీ యిల వీడె, గైకకు వ ♦ రించిన రాజ్యము దక్కకుండఁ బా
పాయె వితంతువౌ బ్రతుకు ♦ నార్తియునున్, నరకంబె కెకుఱున్. 368

ఉ. వచ్చినవారు పాలితులు ♦ పౌరులు మంత్రులు సైన్య సంతతుల్
హెచ్చగు కూర్మి నీయెడ వ ♦ హించిన వారలు, రాజ్య మేలఁగాఁ
బొచ్చెము లేక రమ్మనుచుఁ ♦ బూజ్యు నినున్ బిలువంగ, నమ్మలున్
వచ్చిరిగా, వసిష్ఠముని ♦ వచ్చెను, బట్టముఁ గట్ట నీ కిటన్. 369

ఆ. నీకు లేని సుఖము ♦ నాకేల రాఘవ ?
నిన్నుఁబోలి మనఁగ ♦ నెంచినాడ
నీవు లేని వాడ ♦ నిశ్చయమ్ముగ వని,
స్వర్గమె యగు నీవు ♦ వరలు వాడ. 370

ఉ. దాసుఁడఁ గోరుచుంటి నిదె ♦ ధాత్రిని నీవె పరిగ్రహింపుమీ
కోసల రాట్సుతాగ్రజ య ♦ కుంఠిత సత్య పరాక్రమాన్వితా !
వాసియు వన్నె కెక్కె రఘు ♦ వంశము, దాని యశంబు నిల్పుమీ
భూసుత గూడి రాజ్యరమఁ ♦ బొందఁగ నర్హుఁడ వీవె రాఘవా. 371

తే. పిత్ర్యమును శాశ్వతంబును ♦ వీడఁ దగునె ?
సచివులును నేనుఁ బ్రజ, శిర ♦ సా నమస్కరించి యాచింపఁగఁ దిరస్కరింపఁ దగునె ?
మమ్ము మన్నించి రాజ్యమ్ముఁ ♦ గొమ్ము రామ. 372

క. తమ్ముఁడ శిష్యుఁడ, దాసుఁడ
రమ్మీ రాజ్యమ్ము గొనఁగ ♦ రామా! యని ని
న్ను మ్మెయి వేడుచు నుంటిని
వమ్మొనరింతువె మదీయ ♦ వాంఛిత మీవే. 373

చ. అని భరతుండు రాఘవ ప । దాబ్జములం బ్రణమిల్లి యశ్రుధా
$\frac{104}{14}$ రను గడిగెన్ బదంబుల, ని । రంతర భక్తుని శిష్య దాసునిన్
C గని, రఘురామ భూవిభుఁడు । కౌఁగిటఁ జేర్చి ముదంబుగూర్చి ఆ
అనుజున కంత, ధర్మవిధ । మంతయుఁ జెప్పఁ గడంగె నా సభన్. 374

ఉ. నీకు, మహాత్మ! లబ్ధము వ । నీతలవాసమహో! అపాపినౌ
నా కపకీర్తి ప్రాప్తమయె, । నాయనకా మరణంబు మూడె, ఆ
కైకయె ముండమోపి కద । కైక కతాన జనించినట్టి, యీ
వ్యాకులతన్ దొలంచఁగల । వాఁడవు, రాజ్యముఁ బూని రాఘవా.

ఉ. తల్లినిఁ దిట్టగాఁ వలదు । తమ్ముఁడ! పిన్నతనాన నేసి, నీ
D వల్ల దురాకృతమ్ము నప । పాడియుఁ గల్గమి యే నెఱుంగుదున్
గల్ల వచింప వీవు, ఘన । కార్యము లెన్నియొ చేసినాడ వీ
వొల్లవు, రాజ్యమూన, నఘ । మూనినవాఁడవు గావు తెల్ల మే. 376

చ. జనకుఁడు ధర్మశీలుఁడు వి । శాంపతి, భార్యల పుత్రవర్గమున్
దన మది కిచ్చవచ్చిన, వి । ధానము నన్ విధియింప నర్హుఁ డా
యన, వనవాస మిచ్చెను జ । టాజిన వల్కల ధారణమ్ము నా
కనువగునంచు, నీకిడె ను । మా, ధరణీ పరిపాలన క్రియన్. 377

తే. కొడుకులకు స్వత్వమును బంచి । యిడఁగఁ దండ్రి
సకల విధముల నర్హుండు, । జనని యట్లె
తల్లి తండ్రు లొసంగిన । దాని విడువ
రాజ్య మీవును వీడఁగా । రాదు భరత! 378

చ. జనకుని యాన పాలనమె । సర్వ శుభంకరమౌను నాకు, నే
వనమున నుందు, రాజ్య పరి । పాలన మూనఁగ నీకె యొప్పు, నే
గొనగద సర్వలోకముల । కున్ బరిపాలన మబ్బె నేనియున్
వని పదునాలుగేండ్లుఁ గడు । పన్ దగు నా కిదె సర్వ ధర్మమౌ. 379

తే. అంత రవి లోకభాంధవుం । డస్తమించెఁ
గడచె నారేయి, రాముని । కడకు మరలఁ
దెల్లవారుట తడవుగా । నెల్లవారు
భరతునిం గూడి వచ్చిరి । పరమ భక్తి. 380

తే. ధర్మ తర్కంబుఁ బూనిరి • దాశరథులు
జ్ఞాన యోగంబు భరతుఁడు • పూని, తనదు
వాద బలమున నన్న యా • మోద మొందఁ
బ్రాంజలిగఁ బల్కు దాసుఁడై • పరమ భక్తి. 381

ఉ. పాప మొనర్చి తల్లి నినుఁ • బంపె వనంబునకున్ రఘూత్తమా
కోపముఁ బూనవైతి కడు • కూర్మిని నా మెను జూచుచుంటివే
ఈ పృథివిన్, సమస్తమును • నేలెడి దక్షుఁడవయ్య; బుత్రులన్
భూపున కీవు పెద్దవయి • పొందక రాజ్యము నా కొసంగెదే. 382

తే. సకల సాకేతరాజ్యంబు • సంక్రమించె
జ్యేష్ఠుఁడవు, నాకు దత్తత • నేయు కతన
కంటకము లేని రాజ్యంబు • గాన; రామ!
ఏను నీ కిడువాఁడ ప్రగ • హింపు మయ్య. 383

తే. అశ్వగతి గాడిదకు, లక్ష్య • మగునె రామ!
ఆ గరుత్మంతునకు సాటి • యగునె కాకి?
నీదుగతి నాకు వచ్చునే • మేదినీశ?
రాఘవుం డేల! నేనేల! • రాజ్య మేల? 384

చ. వరగుణ రామచంద్ర! రఘు • వంశ మహోత్మ! త్వదర్థమై కదా
గురుఁడు దివంబుచేరె, నినుఁ • గోసలకున్ విభుఁ జేయనెంచడే
చిఱుత తనమ్మునుండి, నృపు • చే మహిం నేలెడి శిక్షఁ బొందవే
పరమనృపాల ధర్మ పరి • పాటియు నేర్పడె నుగ్గుబాలతో. 385

చ. అతఁడు దివంగతుండు ముద • మందెడి, విత్తిన చెట్టు పెద్దదై
హితకరమై ఫలింపఁ గని, • యీ భువి జ్యేష్ఠుఁడు వారసుండుఁ, దా
సతము హృదిన్ దలంచిన ప్ర • శస్తుఁడుఁ, జేకొని రాజ్య మేలినన్
పితృహిత మెంచు వాఁడ! పృథి • విన్ గొను శాంతి లభింప తండ్రికిన్.

చ. భరతుని సాధు వాక్కులకు • భక్తికి, రాముఁ డచంచలుండుగా
స్థిర మతినుండెఁ, బౌరులు హృ • దిన్ గడుమెచ్చిరి కైకయీసుతున్
వరదుఁడు గాక రాఘవుఁడు • పట్టిన పట్టును వీడఁడాయె, నం
చరసి, సభా సదుల్ మిగుల • నార్తిని గుందుచు నుండి రిత్తరిన్. 387

తే. భక్తవత్సలుం డనుజుని ♦ భక్తిఁ గనుచు
సారెసారెకు వేదాంత ♦ సారమపుడు
మునులును వినంగ, నుపదేశ ♦ ము నిడె సఖికు
లచటఁ గలవార లెల్ల వి ♦ హ్వలులు గాఁగ. 388

ఉ. పౌరతతుల్ కులాంగనలు ♦ పట్టపు చేనుగ నెక్కి నీవు రా
వారని దుఃఖమున్ విడుచు ♦ వారలు, తుష్టిని గాంతు రెల్లరున్
ధీర! త్వదీయ భృత్యులము ♦ దేవర, భర్తవు! మమ్ముఁ గావగా
నీ రమ, నీవుఁ గొన్న ధర ♦ ణీ పతి తండ్రి కృతార్థుఁడౌ సుమా. 389

చ. పురుషుఁడు కర్తయంచు దల ♦ పోసెదొ తల్లియుఁ దండ్రిగాని, ఎ
వ్వరు వనవాస మీయఁగల ♦ వారలు, కారకు లెన్న వారు గా
రరయ, స్వతంత్రుఁ డెవ్వఁ డిల? ♦ ఆ పర దేవత నిన్ను నన్నిటుల్
బరగగఁ జేయు సృష్టి విధి ♦ బాధితులే గద సర్వ జీవులున్. 390

తే. జనన మరణంబు లొండొండు ♦ వెనుకఁ జనవె
యుచ్చనీచలు మారుచు ♦ నుండ వొక్కొ
కలియుటయు వీడుటయు సృష్టి ♦ గతియ కాదె
సర్వముమ నాశమైపోవు ♦ సరణిఁ గనవొ. 391

తే. పండిన ఫలంబు భూమిపైఁ ♦ బడక యున్నె
పుట్టినటు వంటి జీవుఁడు ♦ గిట్టకున్నె
కాలగతి సౌధమైనను ♦ గూలిపోదె
జరకు మృతికిని వశులెగా ♦ జనులు పుడమి. 392

ఉ. కాలగతిన్ గణింపు, గత ♦ కాలము వెక్కుకురాదు, సింధువున్
గూలిన వాహినుల్ వెనక ♦ కున్ ప్రవహించునె; నిన్న నేఁడు, కా
జాలదు రోజురోజునకు ♦ జారును నాయువు కొంత గొంత యం
చేల; తలంపరో జనులు ♦ మృత్యువు వెంబడి వచ్చుచుండగన్. 393

ఉ. ఏడకుఁ బోయినన్ విడువ ♦ కెప్పుడు మృత్యువు వెంటనుండు, నె
వ్వాఁడును దాని ద్రోచికొని ♦ పారఁగఁ జాలఁడు, వంగి లేచినన్
గూడ గతించు నాయు వహ ♦ కొంత యటంచు స్వకీయ దుర్గతిన్
జూడక, అన్యులం గనుచు ♦ స్రుక్కుచు నుందురు కొంద ఱీభువిన్.

చ. రవి యుదయించు నంతట, వి ◆ రామము లేక ధనార్జనమ్మునన్
భువి విడి భాస్కరుండు చన ◆ భోగమునన్ బడువాఁడు, లోకభాం-
ధవుఁ డుదయించి పోవుతరి ◆ తగ్గిన యాయువు నెంచ డెన్నఁడున్
జపము నశించుచున్ జరసుఁ ◆ జావకమున్నె హరిం దలంపవొ. 395

చ. తనువు కృశించి మేను ముడ ◆ తల్ బడి వెండ్రుక లెల్ల తెల్లనై
మనుటకు ముందుగానె, పర ◆ మార్థ మెఱుంగగఁ బూనఁగా వలెన్
గనులకుఁ జూపు పోయి కడ ◆ గండ్లకు తావలమైన వృద్ధుఁడౌ
మనుజున కే యుపాయము, స ◆ మంజసమౌ పరతత్త్వ మెంచగాన్.

తే. కడలిలో రెండు కట్టలు ◆ కలియు రీతి
కలసినవి విడివడుచుండు ◆ కరణి గాదె
తల్లి బిడ్డల సంగతి ◆ ధరణియందు!
అది యనిత్య సంబంధమం ◆ చరయలేరు. 397

తే. జీవుఁ డెవ్వఁడు స్వేచ్ఛమై ◆ జెలగఁ గలఁడు
మరణ మొందినవానికై ◆ మమతఁ బడుచు
వగవఁ దగునొక్కొ వారలు ◆ వత్తురొక్కొ
మనల మన మెంచి యోజింప ◆ మంచి దగును. 398

తే. తాత తండ్రుల మార్గమే ◆ తర తరముల
యోగ్యమగు నాచరింపఁగ ◆ నొరుల గతులు
వర్జనీయంబులే యగుఁ, ◆ బరమ ధర్మ
మాచరింపంగ, దుఃఖంబు ◆ నార్తి యేల? 399

చ. నదివలె ముందు కేగెడి న ◆ నారత వాహినియౌ వయస్సునన్
దుది, గనకుండ ముందుగ, య ◆ థోచిత ధర్మము లౌక్య సౌఖ్యమున్
బదిలము సేయు కర్మ, నెర ◆ పం గలవాఁడె మనుష్యుఁ డెంచ న
ద్విధి, గనలేని వాఁడు పశు ◆ వేగద! వాఁడొక వ్యర్థ జీవియే. 400

చ. జనకుఁడు యజ్ఞ యాగముల ◆ సల్పిన ధర్మరతుండు, పాలితుల్
ధనము సుఖమ్ముఁ గాంచ, ధరఁ ◆ దాల్చిన సత్యపరుండు, దాత, స
జ్జన వినుతుండు సర్వ విధ ◆ సౌఖ్య యుతుండు యశస్వి వృద్ధుఁడై
చని దివినుండె నాతఁడు, వి ◆ చారము నొందఁగ నేల తండ్రికై. 401

ఉ. నీవొ సమస్త శాస్త్రముల ♦ నేర్చినవాఁడవు, పండితుండవున్
ధీ విభవుండవున్ వర ♦ విధిన్ గను ప్రాజ్ఞుఁడవయ్యుఁ దండ్రికై
యీ విధి శోక మొంద దగు ♦ నే ! గురుఁ డిచ్చిన యాన చొప్పునన్
బోవు మయోధ్యకున్ సుగతిఁ ♦ బూనుము, నేలుము రాజ్య మీ వికన్.

చ. జనకుఁడు పంచి యిచ్చె నిజ ♦ సత్త్వము నీకును నాకుఁ బ్రేముడిన్
వన ధర రాజ్య మేలఁదగు ♦ భాగము నాది, అయోధ్య భాగమున్
గొనుమని నీ కిడెన్ గురుని ♦ కోరికఁ దీర్చుటయే సుధర్మమౌ
తనయుల కెంచ, నేలు మిక ♦ ధాత్రిని, నే వన ధాత్రి నేలెదన్. 403

భరతుని వేడికోలు

తే. సుఖము దుఃఖమ్ము సమతమై ♦ చూడఁ గలవు
ఎవరు నీ గతిఁ గ్రియలలో ♦ నెంచఁ గలఁడు
లేక, రాజ్యంబు వనియు నొ ♦ క్కటిగ నెంతె,
సకల సద్గుణ సర్వజ్ఞ ♦ సార్వభౌమ. 404

తే. రాఘవుఁ డయోధ్యఁ జేఁబట్టి ♦ రాజ్యమేల
నెంత చెప్పిన వినకుంటఁ ♦ బంత మట్లు
వేడి నిట్టూర్పు భరతుఁడు ♦ విడిచి విడిచి
వేడికొనసాగె రాముని ♦ వివిధరీతి. 405

ఉ. నీవు మహాత్మ! రాఘవ! పునీతుఁ ♦ డవున్ బరతత్త్వవేత్తవున్
దేవసమాన సత్త్వ గుణ ♦ ధీరుఁడవున్ వర సర్వదర్శివి
న్వీవిభవుండవున్ నిరత ♦ నిర్మల సత్యవచోవిదుండవున్
నీవ; వనీ నివాసమె గ ♦ ణించి వరించెదొ! దుస్సహం బహో! 406

ఉ. నైరణ సల్పుమీ జనని ♦ సల్పె మహోగము నా నిమిత్తమై
కోరిన వాఁడఁగా నటుగఁ ♦ గొంపకు నామెయె చిచ్చుఁ బెట్టె; నే
నూరను లేనివేళ, నది ♦ యుం గమనింపవె! ధర్మ మెంచి, యా
క్రూర వధింపనైతిఁ గృపఁగూర్పవె! నాయెడ భ్రాతృవత్సలా. 407

తే. తండ్రి వృద్ధుండు, భూపుండు ♦ దైవసముఁడు
గురుఁడు మరణంబు గనుట నేఁ ♦ బరమభక్తి
నుంటి, సభయందు దూరక ♦ యుంటి, నంతె
కాని యాతండు ధర్మంబుఁ ♦ బూనె నొక్కొ! 408

తే. ధర్మపరుఁ డెవ్వఁ డిట్టి య ♦ ధర్మమూను
స్త్రీ వశుండయి చేయఁడే ♦ చెడుగు పని, న
రే! "వినాశకాలే విప ♦ రీత బుద్ధి"
యనుట రుజువాయె మన తండ్రి ♦ జనుట దివికి. 409

తే. విషము దిని, చత్తునని కైక ♦ ప్రేలు నంత
నింత సేయునె రాజరా ♦ జిదియు ధర్మ
మంచు, ధర్మజ్ఞ? నీ వన ♦ నౌనె! తండ్రి
తప్పె ధర్మంబు, సరిఁజేయఁ ♦ దగుదు వీవు. 410

తే. కైక నుడిఁజేసి, వసియించి ♦ కాననమున
రాజ్యమును వీడి వర్ణ ధ ♦ ర్మంబు వీడి
మునిగ గార్హస్థ్య ధర్మంబుఁ ♦ బోవఁ జేతె
తగదు వర్ణాశ్రమ ద్వయీ ♦ ధర్మ లయము. 411

తే. ఆశ్రమ చతుష్టయమున, గా ♦ ర్హస్థ్య మరయ
శ్రేష్ఠమని మున్ను పెద్దలు ♦ చెప్ప రొక్కొ
అట్టి గార్హస్థ్యమును వీడి ♦ యడవి నుండె
వదలి వర్ణాశ్రమ సుధర్మ ♦ పథము రామ! 412

ఉ. ఇట్టి యకృత్య నిర్వహణ ♦ మే, తగు ధర్మ మటంచుఁ బల్కెదో!
$\frac{106}{15-16}$ గట్టిగ తండ్రి యాన యనఁ ♦ గాఁ దగునే యిది? ధర్మమార్గముం
బట్టుచుఁ దప్పు దిద్దఁగల ♦ వాఁడె సుపుత్రకుఁ డౌను తండ్రికిన్,
నెట్టుచు తండ్రి దుష్కృతి, వనిన్ విడి రాజ్యము నేలుమీ ప్రభూ. 413

చ. జననిని, నన్నుఁ గైకను ప్రజా ♦ సముదాయము బంధు మిత్రులన్
గనుము, త్వదీయ సత్కృతికిఁ ♦ గానిట వేచిన వారినెల్ల ర
ఋణ మొనరింపఁ బూనుము, య ♦ శంబుఁ గడింపుము ధర్మ రక్షణం
జనుము స్వకీయ రాజ్య రమ ♦ సర్వము నేలుము, భక్తవత్సలా. 414

చ. వని నివసించు చేఁడ? యవ ♦ నీ పరిపాలన మేఁడ? శాస్త్రమం
చని యిది చెప్పు చేఁడ? వని ♦ నార్తికిఁ జిక్కి జటాజినంబులన్
మని వలె దాల్చు చేఁడ? రఘు ♦ పుత్ర! పరస్పరమున్ విరుద్ధ క
ర్మను గొను చేఁడ? దన్నఁ బ్రజ ♦ రాజ్యము నేలుట శాస్త్ర ధర్మమౌ.

తే. భువికిఁ బట్టాభిషేకంబుఁ ♦ బొందు టొండె;
ప్రజల హిత మెంచి పాలించి ♦ వరలు టొండె
త్యాగ భోగ ప్రదంబు ప్ర ♦ త్యక్ష ఫలము
ప్రథమ ధర్మంబు క్షత్రియ ♦ వంశజునకు. 416

తే. సంశయాస్పదము పరోక్ష ♦ సంభవంబు
తపసు ఫలితమ్ము; మరి నిశ్చ ♦ తమ్ము గాదు
అస్థిరముగూడ, లక్షణ ♦ మరయ లేదు
ఏ ప్రమాణమ్ము లేని క్ష ♦ యించు తెరువు. 417

ఉ. శాలిమి కష్ట సాధ్యమగు ♦ ధర్మమె పూనఁ దలంచు చున్నచో
నాలుగు వర్ణ ధర్మము ల ♦ నారత సద్గతి నుండ నేలుమీ
పాలన సేయు మాశ్రమ వి ♦ భాగము కాననసీమ వీడి, నీ
వేల పరిత్యజించెదొ? మ ♦ హీస్థలి, నాశ్రమ వర్ణ ధర్మముల్. 418

ఉ. బాలుఁడ జన్మమందు; గడు ♦ బాలుఁడ విద్యల, స్థాయి యందునన్
బాలుఁడ, నన్నిటన్ మిగుల ♦ బాలుఁడ; జ్యేష్ఠుఁడ వుండ నీవు, భూ
పాలనఁ బూనువాఁడనొకొ! ♦ బాలుఁడ మాత్రమె కాను, హీనుఁడన్
జాలఁగ బుద్ధియందు ననుఁ ♦ సైరణ సేయుచు రాజ్యమేలుమీ. 419

శా. నన్నున్ రాజ్యము బంధు సంతతుల న ♦ న్నా యేలుమీ; యేలుమీ
తెన్నుంగాంచ *ఋణత్రయం బుడుగ; ధా ♦ త్రిం బట్టముం గట్టఁగా
నున్నాఁ డిచ్చటనే వసిష్ఠ గురుఁ డెం ♦ తో ప్రీతిమై నేఁడె, రా
జ్యోన్నత్యంబు ఘటిల్లు పొందు మిఁక దే ♦ వా! చిల్కుమీ సత్కృపన్.

మ. అనఘా! భాను కుల ప్రదీప! శిరసా ♦ యాచింతు, మత్పార్థనన్
వినుమీ రాజ్యము నేలుమీ, యిఁక కృపన్ ♦ వీక్షింపుమీ మమ్ము, సృ
ష్టినిఁ బోషించెడి యా మహేశ్వరు గతిన్! ♦ సేవా పరాయత్తతన్
వన మందుండెద నీదు వెంటనె! ధరన్ ♦ బాలింప రాకున్నచో. 421

తే. "అన్యథా శరణం నా స్తి" ♦ అని పలికి "త్వ
మేవ శరణం మమ" యటంచు ♦ నెంచి యెంచి

---

* ఋణత్రయము: 1. దేవఋణము, 2. పితృఋణము, 3. ఋషిఋణము.

యని, యనన్య శరణ్యుఁడై ♦ అతుల భక్తి
దాశరథి సన్నిధిని నిల్చెఁ ♦ దమ్ముఁ డంత. 422

రాముని హితోపదేశము

చ. భరతుని రామ భక్తికిని ♦ భాను కులోత్తమ రామ చంద్రు సు
స్థిరతరమౌ ప్రతిజ్ఞ కట ♦ చేరిన వారలు సంతసించుచున్
ధరఁ గొన నొల్ల కుండుటకు ♦ దాశరథిం గని పొందరే వ్యథన్
పురజనముల్ సదస్యులును ♦ బొక్కిరి మిక్కిలి కర్మ మెంచుచున్. 423

చ. శిరసు పదంబులం దునిచి ♦ చేతుల మోడ్చుచు మ్రొక్కువాని ని
ద్ధరఁ గొని యేలు మంచనెడి ♦ దాసుని, భక్తుని, నీవుగాక ఎ
వ్వరు మరి దిక్కులేరను ప్ర ♦ పన్నుని, సోదరుఁ గాంచుచున్ గృపన్
బరగఁడు రాఘవుండు; తన ♦ పట్టిన పట్టును వీడకుండెడిన్. 424

తే. పౌరులును జానపదులును ♦ బ్రముఖు లెల్ల
కైకసుతుఁ గూడి రాఘవు ♦ కాళ్లఁ బడిరి
రాముఁ బూజించి కోరిరి ♦ రాజ్య మేల
భరతునిం గని రాముండు ♦ పలుకు మరల. 425

ఉ. కూఁతురి నిచ్చు కాలమునఁ ♦ గూఁతు కుమారుని రాజు నేయ నీ
తాతయె కేకయుండు మన ♦ తండ్రినిఁ గోరఁడె; అల్లె నేఁడు సా
కేత విభుండు సల్వె; యిక ♦ కేకయ పుత్రిది దోస మేమి? యీ
భూతలి నీది, నీ కిడక ♦ పోయినఁ దండ్రి, యసత్యవాదియే. 426

చ. మఱియు, సురాసురాళి రణ ♦ మధ్యమునన్, మన తల్లి తండ్రికిన్
గురుతర సేవ సల్ప, సతి ♦ కోరక యే జనకుండు ప్రీతుఁడై,
వరము లొసంగఁడే, యవియ ♦ పార్థివుఁ డిప్పుడు దీర్చె, దత్పలం
బరయుచు, దోషియం చనఁగ ♦ వచ్చునె, సత్యపథానువర్తనున్. 427

చ. జనకుఁడు సత్య సంధుఁడయి ♦ సల్పిన చేతకు, దుఃఖ మొందుచో
మనము కృతార్థతన్ గనము ♦ మానక తండ్రి యనుజ్ఞఁ దీర్చుటే
తనయుల ధర్మమౌగద వ్య ♦ ధన్ విడి, రాజ్యముఁ బూని యేలుమీ
వనమున నే వసింతు పితృ ♦ పాదుల మాటను దప్పు టొప్పునే. 428

తే. మువ్వు రమ్ములు చిన్నత ♦ మ్ముండు నీకు,
ధాత్రిజయు లక్ష్మణుఁడు పహో ♦ దరుఁడు నాకు
భాగముగ వచ్చిరంచని ♦ భరత! తలఁచి
సత్యసంధునిగాఁ దండ్రి, ♦ సలుప వలయు. 429

తే. సత్య సంధుండు దశరథ ♦ చక్రవర్తి
గాఁగ, వని కేగ వచ్చితిఁ ♦ గైక నుడిని
సీతతోఁగూడి సౌమిత్రి ♦ చెంతనుండ
ఎవ్వ రేమన్న వినకుండ ♦ నిచట నుంటి. 430

తే. కైక వరముల ఋణమున ♦ క్ష్మావిభుండు
దశరథుఁడు మన తండ్రి తాఁ ♦ దగిలియుండెఁ
దండ్రి ఋణ విముక్తునిఁ జేయఁ ♦ దలఁతువేని
అతఁడు శాసించినట్లు రా ♦ జ్యంబుఁ గొనుము. 431

చ. భరత! అయోధ్య కేగు మిక ♦ పట్టముఁ గట్టుకొనంగ, రాజుగా
నరతతి నేల; దండక వ ♦ నంబున కేగెడివాఁడ, నే, వనీ
చరముల జంతు సంతతుల ♦ సాఁకెద వానికి రాజునై వనిన్,
నరకముఁ బొందకుండు మన ♦ నాయన దానన, సత్యసంధుఁడై. 432

తే. సితము ఛత్రమ్ము శిరమునై ♦ జెలఁగు చుండ
ఆతపంబును జాయుమీ ♦ అనఘ చరిత?
చల్లగానుండు వన్య వృ ♦ ఋముల నీడ
హాయిగా నుందు నేనును ♦ నడవి యందు. 433

రాముఁడు - జాబాలి ముని

చ. విని విని రాము వాద గతి ♦ వేసరి రెల్ల సదస్యు లచ్చటన్
మునితతి యాత్మలందు కడు♦మోదముఁ బొందియు భావితాత్ములై;
కని సహియింపఁజాల రహ ♦ కార్ముక వీరుని రామ చంద్రునిన్
వనమున జంతు సంతతుల ♦ పాలన మూనిన వాని రాఘవున్. 434

ద్వి. విని విని రాముని ♦ వేదాంత వాక్కు
మునియైన జాబాలి, ♦ మో మోట విడిచి 435

ద్వి. పలుకాడె వేదాంత ♦ పరిణతిఁ గూఱ్చి
విలుకాడు రాముండు ♦ వినఁగ నా సభను 436

సీతా సతీ రామ ♦ స్వీకరింప వొకొ
భూతలిఁ బ్రాకృత ♦ పురుషుండు వోలె 437

ఎవని కెవ్వఁడు బంధు ♦ వెంచంగ రామ?
ఎవని కెవ్వఁడు తండ్రి ♦ యెవ్వఁ తల్లి? 438

పుట్టిన మనవెంటఁ ♦ బుట్ట రెవ్వరును
గిట్టిన వెనువెంట ♦ గిట్ట రెవ్వరును 439

నా తండ్రి నా తల్లి ♦ నా వార లంచు
ప్రీతిమై మనుచుంట ♦ పిచ్చి లక్షణము. 440

విడిది సేయఁగఁ దగు ♦ విశ్రాంతి గృహము
విడువరో పాంథులు ♦ వేళ వేళకును. 441

ధనమును గృహమును ♦ దల్లియు తండ్రి
ఋణగతి వసియించు ♦ స్థలములే జుమ్ము. 442

ఒకనాఁటి చోటు వే ♦ రొకనాఁడు లేదు
ఒకనాఁటి పోక వే ♦ రొకనాఁడు రాదు 443

ఉన్నంత వఱకుండు ♦ నున్నట్టి మమత
వెన్నంటి రాదేమి ♦ వెడలిన పిదప. 444

ప్రాజ్ఞుండ వై నావు ♦ వదలవే మమత
విజ్ఞుండ రాజ్యంబు ♦ వేవేగఁ గొనుము. 445

దశరథుం డొక తండ్రి! ♦ తనయుండ వీవ!
విశదంబు గాదొకో ♦ విపరీత మిద్ది. 446

అతఁడేడ? నీవేడ? ♦ ఆ బంధ మేడ?
జతయేడ ? మీ కింక ♦ సర్వజ్ఞ రామ. 447

ధనము నార్జింపఁగా ♦ బనిఁ బూను వారు
మన ధర్మ మంచని ♦ మన సూను వారు 448

సుఖముల విడు వారు ♦ సుఖయింప రెపుడు
నఖలంబు కన నెద్ది ? ♦ అంతయు ఖలమె. 449

ద్వి. చచ్చిన వారికై ◆ శ్రాద్ధంబు లిడిన
వత్తురే తిండికై ◆ వార లిచ్చటకు. 450

మరియొక్క డెవ్వఁడో ◆ మనసార మెక్క
గురిగాఁగ మృతునకుఁ ◆ గూడునే యదియ? 451

కనువాఁడు నిడువాఁడుఁ ◆ గనఁగ లేడెందు
కనలేని పదమొండు ◆ కనఁగ లే దెందు. 452

పితృ దేవత లెవరు? ◆ పితృలోక మేది?
పితరుల యాళలు ◆ పీడించు నెవరి? 453

భరతుఁడు భక్తియై ◆ ప్రార్థించు చుండె
కరమనురక్తిని ◆ గై కొమ్ము భువిని. 454

మ. ధన మార్జించు తలంపునన్ గుళలుగై ◆ దానంబు ధర్మంబటం
చని శ్రాద్ధంబులు యాగముల్ తపసులున్ ◆ జొప్పించి శాస్త్రంబులన్
మును ధీమంతులు వ్రాసియున్న రచనల్ ◆ మూర్ఖుల్ ప్రమాణంబుగా
గొనుచున్నా రవా! నీవుఁ గూడఁ దలఁతే ◆ గోరంత గొండంతగా. 455

మ. పరలోకంబు హుళక్కి యంచెఱుఁగవే ◆ ప్రత్యక్షమౌ దానినే
స్థిర బుద్ధింగని సౌఖ్య మొందఁదగు గా ◆ సీతాపతీ, రాజ్యమే
తెరవౌ సౌఖ్యముఁ బొందఁ గై కొనుము ధా◆త్రిన్ దానిఁ బాలింపుమీ
సరి వారెవ్వరు లేక సర్వ సుఖముల్ ◆ సంతోషముం బొందుమీ. 456

తే. రక్త శుక్ల సంయోగమై ◆ ప్రాణి పుట్టు
బీజ మాత్రుండె జనకుండు ◆ వేరు లేదు
స్వర్గ నరకమ్ములును లేవు ◆ వట్టి భ్రమయె
బ్రతికి పొందెడి సౌఖ్యమ్మె ◆ రామ నిజము. 457

తే. రాజ్యము త్యజించెదో దుఃఖ ◆ రాశి కొఱకు
కాపథమ్మును విషమును ◆ కంటకమ్ము
నైన త్రోవఁ గై కొందువే? ◆ ఫూను మింక
రాజ్యభోగ మయోధ్యలో ◆ రాజ రాజ. 458

తే. అనెడి నా స్తికవాదంబు ◆ వినఁడు ప్రీతి
వినియు నంగీకరింపఁడు ◆ వేదవిదుఁడు

నా స్తికపు జేడు జాబాలి ♦ తత్త్వ మెల్ల
తృణము రీతిగ గణియించి ♦ త్రోసిపుచ్చె. 459

రాఘవుని సమాధానము

చ. హిత మని పల్కితో, యహిత ♦ మెంచఁగ నాకది, యద్ది యుక్తమౌ
గతి యని యెంచి యుంటివొకొ? ♦ కాని, అయుక్తము, నీవుఁగూడ నీ
మతిఁ దలపోయ వట్లు, ముని ♦ మాన్య, ననున్ నృపుఁగాగఁ జూడ, నీ
మత మని యే నెఱుంగుదు జు♦మా! యదె హేతువు, నీదు మాటకున్.

తే. బ్రాహ్మణుఁడ వీవు నా స్తిక ♦ వాది వౌదె
నమ్మఁగాఁ జాల కోసల ♦ నాటునందు
నా స్తికులు లేరు, నేఁ గాను ♦ నా స్తికుండ
అనఘుఁ డగు రాజు మా తండ్రి ♦ ఆ స్తికుండు. 461

తే. నా స్తికులఁ జేరఁ దీయునే ♦ ఆ స్తికుండు
నిన్ను మా తండ్రి దరిఁ జేర్చి ♦ యున్న కతన
ఆ స్తికుండవె, నన్ను రా ♦ జ్యాభిషిక్తుఁ
జేయు తలఁపునఁ బలికితే ♦ చెడుగు మాట! 462

ఆ. ఎవ్వఁ డెట్టివాఁడొ ♦ యెఱుగంగ నగుఁగాదె
వాని నడతఁబట్టి, ♦ ఱేని నడత
చెడుగుదైన ప్రజలు ♦ చెడరొక్కొ ధర్మంబు,
విడువఁ దగునె రాజు ♦ విహిత విధుల. 463

తే. దయయె మూలంబుగాఁ గల ♦ ధర్మపథము
రాజ వృత్తంబె సత్యంబు, ♦ రాజ్య మరయ
దాన సత్యంబు, లోకముల్ ♦ దాని యందె
సుప్రతిష్ఠిత మగు నదె ♦ శుభము సతము. 464

ఉ. సత్యము వీడి రాజ్యరమ ♦ సాఁకుట దుర్గతికాదె యేరికేన్
సత్యమె సర్వ మూలమగు ♦ సత్యమె సర్వము శాశ్వతంబునున్
సత్యమె యీశ్వరుండు, రమ; ♦ సత్యమునే సత మాశ్రయించెడిన్
సత్యము కంటె యన్యము ప్ర ♦ శస్తము దివ్యపదంబు లేదుగా. 465

ఉ. దానము యజ్ఞ యాగములు ♦ ధర్మము వేదములున్ దపంబునున్
బూనఁగ సత్య మొక్కటియె ♦ మూలము, సత్యమె ఆత్మరూపమున్
దాననఁ జేసి సత్పురుష ♦ ధర్మము సత్యమె, తండ్రితోడనే
గానన మందు నుందునని ♦ కష్టమె నష్టమె చెప్పియుంటిఁగా. 466

ఉ. ఆడిన మాటఁ దప్పి, యిపు ♦ డాయన రాజ్యము స్వీకరింతునే!
తో డడుగన్ సరే యనుచుఁ, ♦ దుష్టినిఁ బుష్టినిఁ గాంచె కైకయున్
నాఁడు, మదీయ నిశ్చయము ♦ నన్ వనవాసముఁ జేతునంచు, నే
దానిని వీడి, సత్యమును ♦ ధర్మము వీడు మటంచు దెల్పెదో. 467

తే. శాస్త్ర ధర్మంబు పాప సం ♦ కలిత మెంచ
శుద్రులును, క్రూరులును దానిఁ ♦ గొనఁగ నెంతు
నేను ద్యజియింపనెంతు న ♦ ద్దాని నెల్ల
కర్మమునఁ గర్మ సూక్ష్ములో ♦ గాంచఁ గలను. 468

తే. సత్యదూరుండఁ గాఁబోను ♦ సత్యనిష్ఠ
విడువఁగాఁ బోను వనమును ♦ విడువఁ బోను
తల్లి దండ్రుల కిడిన వా ♦ గ్దాన మేను
కాదనగఁ బోను నేఁడు లో ♦ కంబు నెంచి. 469

తే. నా స్తికుండవు నిన్నెట్లు ♦ నాదు తండ్రి
చేరఁ దీసెనో! వింతగా ♦ నోర? యెఱుఁగ
డేలనో? త్వదీయ మతము ♦ నింతవఱకు?
మరుగు పుచ్చితో మౌని యీ ♦ మాట లేల? 470

తే. అనుచు జాబాలి కా రాముఁ ♦ డనిన మాట
మునివరులు విని లోలోన ♦ మురిసి మురిసి
నా స్తికత్వంబు వినుటచే ♦ ఆ స్తికుండు
కోపగించె నటం చను ♦ కొనిరి యంత. 471

ద్వి. అని యను శ్రీరాము ♦ నాత్మలో మెచ్చి
మునియైన జాబాలి ♦ యనెడి రామునకు. 472

శా. ఆపద్ధర్మముగా వచించితిని రా ♦ మా నా స్తికత్వంబు, నీ
వో పాలింపఁ దలంపవై తి; భరతుం ♦ డో నిన్నె ప్రార్థించెడిన్

భూపుం డెవ్వఁ డయోధ్య కింక నని నిన్ ♦ బ్రోత్సాహముం జేసితిన్
గోపం బూనెదొ నన్ను నీ వెఱుఁగ వొ ♦ కోర్కి ఆస్తికుండన్ గదా!

వసిష్ఠుఁడు - రాముఁడు

ద్వి. అనునంత జాబాలి, ♦ యా వసిష్ఠుండు
జనకజా భర్తకు ♦ శాంతిఁ జేఁగూర్చ 474

తే. నా స్తికుఁడు గాడు జాబాలి ♦ 'స్వస్తి' రామ
ఆస్తికుఁ డయోధ్య నేలఁగా ♦ నంప నిన్ను
పలికె నీరీతి కోపంబు ♦ వలదటంచు
మహిత రఘురామ వంశ క్ర ♦ మంబుఁ దెలిపె. 475

శా. రామా! మీ మహనీయ వంశమున సా ♦ మ్రాజ్యంబు, జ్యేష్ఠుండెగా
భూమీశుండుగ నేలు నీ అనుజుఁడా ♦ భూపాలనం బూనుటా!
ధీమంతుల్ రఘువంశజుల్ నృప వరా ♦ ధీశుల్ యశోవంతులున్
మీ మర్యాదను నిల్ప రాజ్య మిఁకఁ గొ ♦ మ్మి మీదు ధర్మంబదే. 476

తే. గురువు లగువారు మువ్వురు ♦ పురుషున కిలఁ
దనువు కారకులై యొప్పు ♦ తల్లి దండ్రి
జ్ఞాన కారకుఁడై న యా ♦ చార్యుఁ డరయ
నీకు నీ తండ్రికిం గూడ ♦ నే గురుండ. 477

తే. నీకుఁ బరమ గురుండను ♦ నేనె కాన
నాదు మాటల గుఱియుంచి ♦ నడిచితేని
ప్రథిత సన్మార్గమున్ వీడు ♦ వాఁడ వగుదె?
రామ సద్గుణధామ! ధ ♦ రాభిరామ! 478

తే. బ్రాహ్మణులు క్షత్రియులు వై శ్య ♦ పౌరజనులు
నిన్ను సేవించుచుండిన ♦ నీ జనమ్ము
వారిఁ బాలించు ధర్మంబుఁ ♦ బట్టుదేని
ప్రథిత సన్మార్గమున్ వీడు ♦ వాఁడ వగుదె? 479

తే. ధర్మశీలయు వృద్ధయుఁ ♦ దల్లి; యిటుగ
నామె శుశ్రూష వదలుట ♦ యర్హ మొక్కొ

మాతృవచన ప్రకారంబు ♦ మసలితేని
ప్రథిత సన్మార్గమున్ వీడు ♦ వాఁడ యొక్కొ? 480

తే. యాచకులఁ దృప్తిఁ జేసెడి ♦ యన్వయంబు
సత్య ధర్మ పరాక్రమా! ♦ సతము మీది
మాన్య! యాచించు భరతుని ♦ మాట విన్న
ప్రథిత సన్మార్గమున్ వీడు ♦ వాఁడ వగుదె! 481

తే. మధుర వాక్కులఁ బల్కిన ♦ మహిత గురునిఁ
గాంచి రాముండు చిరునవ్వు ♦ గ్రాల, నుడివె
కనియుఁ బెంచిన వారలు ♦ కన్నవార
లెన్న నాచార్యకంబెను ♦ మిన్నగారె? 482

తే. కన్న వాఁడైన జనకుని ♦ కన్నమాటఁ
గల్ల గావింప ధర్మంబె; ♦ కన్న తల్లి
కెప్పుడు ప్రతిజ్ఞ సేయనే ♦ యేను, దాన
మాత మాటకు జవదాఁటు ♦ మాట లేదు. 483

ద్వి. అను రాఘవుం గని ♦ యంత భరతుండు
మనమున దుఃఖించు ♦ మనలేని యట్టుగ. 484

భరతుఁడు - రాముఁడు

ఉ. పౌరులు మౌనులున్ గురుఁడు ♦ బాంధవులున్ గడు వేడుచున్న నా
ధీరమణుండు రాఘవుఁడు ♦ పూనఁ డొకింతయు సత్కృపామతిన్
ధారుణి నేల నొల్లఁడు స ♦ దా తన ధర్మమె పల్కువాని నా
ధీరుని కైక పుత్త్రికుఁ డ ♦ దే తిలకించుచు నెంచు సద్గతిన్. 485

ఉ. వీడి సమస్త కార్యముల ♦ వీడుచు రాజ్యము కర్మయోగియై
తోడును జేరినాఁడు భర ♦ తుండు, జటాజిన వల్కలంబులన్
గూడి, విరాగియై తన య ♦ కుంఠిత భక్తినిఁ జూపి మ్రొక్కుచున్
వేడెను జ్ఞాన యోగమున ♦ వేయి విధంబుల నిష్ఫలంబుగాన్. 486

చ. భరతుఁడు నిశ్చయించె రఘు ♦ వర్యుని పట్టముఁ గట్ట; రాముఁడో
పరమ కృపాళువయ్యును, ర ♦ వంతయు నొప్పఁడు రాజ్య మేల, సో

దరుని హితమ్ముఁ గైకొనఁడు ♦ దాన, రఘూత్తము పర్ణశాల ముం
దర, నిల, రాముఁ డియ్యకొను ♦ దాఁక పరుండఁగ నిశ్చితాత్ముఁడై.

తే. పూనె సత్యాగ్రహము కైక ♦ పుత్త్రుఁ డపుడు
పండుకొనె దర్భశయ్యను ♦ బఱచి భువిని
అప్పు నెగబెట్టువాని గృ ♦ హమ్ము ముందు
అప్పొసంగిన ద్విజుఁడుండు ♦ చొప్పు దోఁప. 488

ఉ. అప్పు నొసంగు బ్రాహ్మణుఁడె ♦ అప్పును దీర్చనివాని వాకిటన్
దప్పక నడ్డు పండుకొను ♦ ధాత్రిని, నీ కపకార మేమియున్
జెప్పను, జేయలేదు మును, ♦ జేసిన రీతిగ తృప్తియుండవై
యిప్పగిదిన్ పరుండ నగునే ♦ తగునా యిది? లెమ్ము సోదరా. 489

తే. అనుచు రాముండు రాజర్షి ♦ యనిన యంతఁ
బండియుండియె భరతుండు ♦ పౌరుల కను
తనదు విజ్ఞానయోగంబు ♦ తర్క మింక
నిరుపయోగంబుగా నాత్మ ♦ స్థిరము గాఁగ. 490

తే. కంటిరే రాఘవుని మీరు ♦ కన్నులార
వింటిరే రామ ధర్మంబు ♦ వీనులార
పట్టుఁ బట్టరె మీరైన ♦ పౌరులార
రాజ్య మేలంగ రమ్మని ♦ రామచంద్రు. 491

చ. భరతుఁడు రామచంద్రుఁడును ♦ బట్టిన పట్టును వీడరైరి, వీ
రిరువురు ధర్మతత్పరులె ♦ ఱేని కుమారులె, సత్యవాదు, లె
వ్వరి నుడి వారు వీడ రహ! ♦ పాలన మొల్ల రరణ్యవాసులై
బరఁగఁ దలంచు వారలని ♦ పౌరులు నిస్పృహులైరి తోడనే. 492

ఉ. రాముని వాకిటన్ ధరఁ బ ♦ రాగ మయమ్ముగు దర్భశయ్యపై
నీమముతోడఁ బండిన పు ♦ నీతుని కైక తనూజుఁ గాంచి (శ్రీ)
రాముఁ, బ్రతిజ్ఞమై వరలు ♦ రాఘవరాముని గాంచి, కాంచి మే
మా మహనీయు మార్చఁ గల ♦ మా యని పౌరులు నిస్పృహోత్ములై

చ. భరత త్వదీయ ధర్మపథ ♦ వర్తన మెంతయు శ్లాఘనీయమై
వరలు, ప్రతిజ్ఞ నే, తలచి ♦ పాలనమూన, నిరాకరించు (శ్రీ)

వరు పరమార్థమున్ మిగుల ధ్యావ్యము, రాముఁడు రాఁ డయోధ్యకున్
మఱలడు రాజు గాఁగ, నస మానుని, మార్చఁగ, మా తరం బొకో.

చ. పుర జను లిట్లు పల్క విని మోదముఁ గాంచుచు రామచంద్రుఁ డా
భరతునిఁ గాంచి నా నుడిని పౌరుల పల్కుల రెంటిఁ గూడ నీ
వరయఁ దగున్ మదిన్ బుధవ రా, యిఁక లెమ్ము, శఠింప దోషివై
బరగుట; యాచమించి, యిఁక వర్తిల నిట్లని, నన్ను తాఁకుమీ. 495

చ. భరతుఁడు ధర్మ తత్పరుఁడు భ్రాత వచించిన రీతిఁ జేసియున్
గరముల మోడ్చి తత్సభను గాంచుచు దుఃఖ పరీత చిత్తుఁడై
పరిహృత కర్ముఁడై హృదయ భారమునన్ బలుకాడు సభ్యు లె
ల్లరు సచివుల్ మునుల్ నృపకులాన్వయులున్ రఘురాముఁడున్ వినన్.

ఉ. కోరినవాఁడఁ గాను జన కున్ దన రాజ్య మొసంగ నాకు, నే
గోరనుఁ దల్లినేని ధరఁ గొమ్మని పన్నక మూని యెప్పుడేన్,
దారుణ వన్య సీమ నిటు తాత యనుజ్ఞ నెపమ్ముఁ జూపి, యా
శ్రీరఘురామచంద్రుఁడ వసించుట! నే గురు నాజ్ఞఁ దీర్చెదన్.

చ. పదియను నాలుగేండ్లు వన వాసము భ్రాతకు మారు నేనె జే
సెద, గురు నాజ్ఞఁ దీర్చెద, వసించెడి రాముఁ డయోధ్యలో ధరన్
సదమల వృత్తిఁ బాలనము సల్పుచు, మారుగ నాకు, రాముఁడా
సుదతినిఁ గూడి యుంట వని! జూచి సహించి మనంగ నేర్తునే. 498

ఉ. అచ్చెరు వొందె రాముఁడు ప్రి యానుజు వాక్కుల నాలకించి, లో
మెచ్చుచుఁ గైక యాత్మజు, న మేయగుణాన్వితు, దాస భక్తునిన్
పెచ్చిన కూర్మి నా సభ న దే పరికించుచు రాజ్య మేలఁగా
నిచ్చ జనింప దంచు వచి యించె, దృఢాభిమతమ్ము నంతటన్. 499

మ. జనకుం డిచ్చిన దాయభాగముల మా ర్చన్ శక్యమా! తండ్రి య
మ్మిన, వానిన్ గొని యున్న వాని; దనయుల్ మిథ్యాపవాదంబు చే
తను భేదం బొనరింపఁ జాలరు కదా ధర్మంబుఁ బోనాడినన్;
జన వాక్యం బది కాదు, మార నటుగా సామ్రాజ్య సంసిద్ధికై. 500

శా. రాజ్యంబేలుట దోషి గాక మనునే రాజాధి రాజైన, ఆ
రాజ్యంబూనఁ, బ్రతిజ్ఞ వీడ మొదలే ప్రాప్తించు పాపం బహో!

'రాజ్యాంతే నరకం ధ్రువ'మ్మనుట సా ⋄ ర్థంబౌను నా పట్టునన్
రాజ్యంబూనఁ బ్రతిజ్ఞ వీడ, భరతా! ⋄ రాజ్యంబె నీవేలుమా. 501

మ. వనవాసం బొనరింతువేని భరతా? ⋄ ప్రాజ్ఞుండవై తండ్రి యా
నను మీరం దలపోయు దేని, యఘమే ⋄ నన్నున్ నినున్ జేరెడిన్
జన నాధుండొ, యసత్య వాదియగు, వం ⋄ శం బెల్లఁ గోలోవ్వు కీ
ర్తినిఁ బొ మ్మీవిఁక రాజ్యమేల, వనధా⋄త్రిన్ నేనె పాలించెదన్. 502

చ. పదియును నాలు గేండ్లు వన ⋄ వాసిగనై, తదనంతరంబ, యీ
సుదతిని లక్ష్మణుం గొనుచుఁ ⋄ జొచ్చెద నే పురి, నిన్ను గూడెదన్,
బృథివిని నాఁడు గైకొనెద ⋄ నేలెద, నీవిక, శాంతిఁ బొందుమీ
యిది తుదిమాట నా నుడి స⋄హించి వహింపు మయోధ్య రాజ్యమున్.

తే. కైక యాచించుటం జేసి ⋄ కాదె తండ్రి
రాజ్య దానంబుఁ జేసె, నా ⋄ రాజ్య మిపుడు
దానమును రద్దు సేసి నేఁ ⋄ దాల్చ నగునె
తండ్రి మాటను దక్కించు ⋄ ధర్మము గను. 504

లాక్ష్మణీ వృత్తము :
రాముఁడు సభకును భరతునకును మధు⋄రంబుగ నిజ నియతిని దెలుపన్
శ్యామలు రఘువరు గనుదురు ముదమున ⋄ సభ్యులు మరచి యిహము,
మమతన్
రాముని భరతుని గని మునివరు లెద⋄లన్ ముదమును భృశముగ గని రా
ధీమహితుఁడు దశరథనృపుఁడు దివినిఁ⋄దృప్తుఁడు సుతులిరువురగనుచున్.

తే. ధర్మ తత్పరులగు నన్న ⋄ దమ్ములఁ గని
వారి ధర్మ తర్కము విని ⋄ మేర లేని
సంతసంబున మునులు ప్ర ⋄ శంసఁ జేసి
నారు వారల ఋజువ ర్త ⋄ నమ్ము నెంచి. 506

చ. మునివరు లంతటన్ గనిరి ⋄ మోదము రావణుఁ జంపు దీక్షమై
$1\frac{1}{4}\frac{2}{2}$ జననముఁ గన్న రాఘవుఁడు ⋄ జన్మ విధమ్ము, స్మరించుచుండె, నం
చని కృత కృత్యుఁడౌ దనుక ⋄ ఆర్యుల రక్షణ మూను దాఁక, గా
ననమును వీడ డంచు, నయి ⋄ నన్ వచియించిరి ధర్మ సూక్తులన్. 507

చ. భరతుఁడ! పండితో త్తముఁడ ♦ బాహు బలాన్విత సత్కులీనుఁడా
అరయఁగఁ జాలు వాఁడవు మ ♦ హాత్ముల ధర్మవిధంబు, జ్యేష్ఠ సో
దరుని మహార్థ వాక్యముల ♦ ధర్మ పరత్వము సంగ్రహించి, నీ
వరుగఁగఁ జెల్లయోధ్య కిఁక ♦ అన్న నుడిన్ శిరసావహించుచున్. 508

తే. కైక, ఋణ విముక్తుండు స్వ ♦ ర్గంబుఁ గాంచె
నీదు జనకుండు, రాముండు ♦ నీవుఁ గూడఁ
దండ్రి ఋణ విముక్తులు గండు ♦ తాత నుడిని
సత్య మొనరింపుఁ డాతండు ♦ స్వర్గమె గన. 509

ద్వి. భరతున కా రీతిఁ ♦ బలుకాడు మునుల
పరమార్థ మెంచుచు ♦ భాను వంశజుఁడు 510

వారలఁ బూజించి ♦ పంపించె నంత
ధీరుండు భరతుండు ♦ తీరమి కోర్కె 511

కరములఁ జోడించి ♦ కాంచి రాఘవుని
మఱియొక్క మాటను ♦ మాటాడె నంత 512

మ. కుల ధర్మంబును రాజ ధర్మము సహా ♦ గుర్తించి నాతల్లి ని
న్నిలఁ గొమ్మ్మియని యాచనన్ సలిపెడిన్ ♦ నీ వింక, జ్యేష్ఠుండ, భూ
తలిఁ జేబూని ఱుమింపుమీ జననిఁ, బు ♦ త్త్రాయంచు నిన్గోరు, నా
పలుకైనన్ విని పౌర జానపదులన్ ♦ భద్రంబుఁగా నేలుమీ. 513

తే. ఈ మహారాజ్య రక్షణ ♦ మే నొకండఁ
జేయఁ జాలను పాలిత ♦ క్షేమ మరసి
వారి రంజింపఁ జేయ నా ♦ వశము గాదు
రాముఁడవు నీవె గాఁదగు ♦ రాజ్యమేల. 514

తే. ఇదిగో రాజ్యంబుఁ గైకొను ♦ మినకులేంద్ర
$\frac{112}{13}$ లోకముల నెల్లఁ బాలించు ♦ నీకు లెక్క
యొక్కొ కోసలఁ బాలింప, ♦ దిక్కు నీవె
గాదె యని ప్రణమిల్లెఁ గై ♦ కమ్మ సుతుఁడు. 515

తే. రాము పాదము లంట శి ♦ రంబు మోపి
పలు విధంబులఁ బ్రార్థించె ♦ భరతుఁ డంత

రాఘవుని పాద యుగ్మంబె ◆ రక్ష యనెడి
రీతి, నన్యాశ్రయము లేని ◆ రీతి గాఁగ. 516

రాముని కడపటి మాట

ఉ. పాదము లంటు వాని, పద ◆ పద్మములం బ్రణమిల్లు వాని, సూ
ర్యోదయ కాంతి వాని, మహి ◆ తోజ్జ్వల ధర్మము వాని, శుక్ల ప
ఞ్చాది దినంబు నాఁటి శశి ◆ యా యన నొప్పు ప్రవర్ధమాను, నా
సోదరుఁ జేర్చె నంకమున ◆ సొంపుగ రాముఁడు భక్త భక్తుఁడై. 517

ఉ. శ్యామల నీలదేహు నళి ◆ నాతు, మనోహర మాధురీ ప్రసం
గామలు కైకయీ సుతున ◆ కంతటఁ బ్రేముడి జూపి, చూపుచున్
రాముఁడు పల్కఁగాఁ దొడఁగె ◆ రాజ్యము నేలు మటంచు మంత్రుల
న్దీ మహితాత్ములౌ హితుల ◆ నిచ్చలుఁ గూడుచు సల్పి యోజనన్.

తే. సహజ విజ్ఞాన మయమైన ◆ శక్తి నీది
చదివి నేర్చిన విద్యయుఁ ◆ జాలఁ గలదు
బాహు బల దర్ప ధార్మిక ◆ ప్రథిత వీర
శక్తిమంతుండ వీవు రా ◆ జ్యంబు నేల. 519

తే. వినుము, లక్ష్మి సుధాకరు ◆ వీడుఁ గాక
హిమనగంబును మంచు ◆ త్యజించుఁ గాక
కడలి, కట్టను దాఁటెడిఁ ◆ గాక, నేను
తండ్రి కిడిన ప్రతిజ్ఞను ◆ దాఁట లేను. 520

తే. ప్రేమ మీరంగఁ జెప్పు నా ◆ ప్రియము వినుము
శుభమె యగు గాత నిత్యంబు ◆ శుభమె నీకు
మంగళంబు సంతత శుభ ◆ మంగళమ్ము
పొ మ్మయోధ్యకు రాజ్యంబు ◆ పొందు మింక. 521

భరతుఁడు-పాదుకలు

తే. అన్న, తుది మాట వినుచుఁ బ్ర ◆ పన్నుఁ డౌచు
భరతుఁడు స్వయం కృషిని వీడి ◆ పారతంత్ర్య
మూని గురు వసిష్ఠుని వై పుఁ ◆ బూని దృష్టి
నాత్మ దలపోయ సాగె ధ ◆ ర్మార్ద మపుడు. 522

తే. తనదు విజ్ఞాన యోగంబు ; ధర్మ విధము
మధుర మంజుల గాత్ర సం ; ప్రార్థనమ్ము
కర్మయోగ సత్యాగ్రహ ; కార్య దీక్ష
భక్తి యోగమ్ముఁ గూడ ని ; ష్ఫలము లగుట. 523

ఉ. పౌరులు కోరినన్ వినఁడు ; భక్తుని యాచనఁ బాటి సేయఁ డే
తీరున సుప్రసన్నుఁడగు? ; తెల్వి సమస్తముఁ జూపి ధర్మపుం
బోరొనరించితిన్ గృహము ; ముంగలఁ బండితి, మువ్వురమ్ములున్
గోరిరి కాని యొప్పుకొన ; కుండె నటం చెద నెంచుచున్ ధృతిన్. 524

మ. కనుచున్ రాఘవునిన్, సఖున్, ప్రియుని, భ ; క్తత్రాణ దీక్షాపరున్
తన సర్వస్వము రాఘవుం డతని పా ; ద ద్వంద్వమొఁడే, యుపా
యనమం చాత్మ, ననన్య భక్తి శరణం ; బంచున్ విశుద్ధాత్ముఁడై
వినతిన్ సల్పి పదంబులన్, విమలుఁడై ; పృథ్వీశు నర్చించెడిన్. 525

మ. వరదా! దివ్య సువర్ణ పాదుకలపైఁ ; బాదంబులన్ మోపుమీ
భరియించున్ ధర నీకు మాఱుగను ; భూపా! పార్థివవ్యంజనం
బరయన్ దాల్చిన నీదు పాదుక లె; ని ; త్యానందముం బొందుచున్
శిరసా దాల్చెద, వాని యాజ్ఞ లవి, శా ; సింపన్ ననున్ రాజ్యమున్. 526

తే. వరద నే నల్పుఁడను నిన్ను ; శరణ మంటి
పాద పద్మమ్ము లంటి, నీ ; పాద యుగళిఁ
గోరుచుంటి నౌదలఁ దాల్చ ; గోరుచుంటి
"అన్యథా శరణం నా స్తి" ; యంటి రామ. 527

మ. వరణీయుండు గురుండు చెప్ప నిట నీ ; పట్టాభిషేకార్థమై
గురుభక్తిం గొని దెచ్చినాడ నివిగో ; కూర్మిన్ ద్వదంఘ్రి ద్వయిన్
బరగం జేయుము స్వర్ణ పాదుకల, నే ; ప్రార్థించు చున్నాఁడ నీ
వరమైనన్ గృపసేయుమీ రఘు వరా! ; భక్తున్ ననున్ బ్రోవుమీ.

శా. ఈ మాటన్ వినుచున్ వసిష్ఠ ముని యెం ; తే సంతసం బంది, యో
రామా! పాదుక లీయఁగాఁ దగు సుమా ; రాజ్యంబు నేలంగ, నీ
భూమిన్ పాలన సేయ నీ ప్రతినిధిన్ ; బుత్తెంచుఁ ధర్మమౌ
స్వామీ! పాదుక లిమ్ము టంచనె, ప్రియున్ ; భక్తున్ గృపన్ జూచుచున్.

చ. దరహసితాననుం డగుచు ; ధర్మవిదుండు, రఘూద్వహుండు, వే
చరణ యుగమ్ము మోపుచును ; స్వర్ణ విభూషిత పాదుకా ద్వయిన్
గరముల ముట్టుచున్ విడిచి, ; కాంచ సభా సదు లెల్లవారలున్
భరతుని కిచ్చె హృష్టుఁడయి, ; పాదుకలన్ గొని యాతఁ డంతటన్.

తే. పార్థివ వ్యంజనాన్విత ; పాదుకలకు
పరము పదధూళి దాఁకిన ; పాదుకలకు
పావన కరంబు లంటిన ; పాదుకలకు
పతితులనుఁ బావనులఁ జేయు ; పాదుకలకు 531

తే. సర్వలోక యోగక్షేమ ; సద్గతి గను
బ్రహ్మ సుర మౌను లాశించు ; పాదుకలకు
పరమ పావన రఘురాము ; పాదుకలకు
భక్తిఁ బ్రణమిల్లె భరతుండు ; పావనుండు. 532

చ. పదియును నాలుగేండ్లు వన ; వాసము తీరిన తోడనే పురిన్
బదిలము గాఁగఁ జొత్తువని ; భార్యను కూడి సలక్ష్మణుండవై,
హృదిఁ బిగఁబట్టి పాదుకల ; కే నెఱిగించుచు రాజ్య తంత్రమున్
ఎదురయి తెన్నులన్ గనుదు ; నేలఁగ రాజ్యము నీదు పాదుకల్. 533

చ. విదితము సేయుచుంటి నిదె ; వీడెదఁ బ్రాణము లగ్నిఁ జొచ్చి ఆ
పదియును నాలుగేండ్ల వన ; వాసముదీర, మఱొక్కనాఁడె యేన్
సదమల రామచంద్ర! గనఁ ; జాలక పోయిన ని న్న యోధ్య, అం
త దనుక నిన్నుఁ బోలి మనె ; దన్ సుమ, హార వివార రీతులన్. 534

ఉ. వీడి యయోధ్య నీ పురిని, ; వేరొకచోట మదాశ్రమంబునన్
గూడి సుమిత్ర పుత్రకుని ; కూర్మిని వీడక నారచీరలన్
బాడుచు నీదు కీర్తనము, ; పాదుకలన్ దమిఁ బూజసేయుచున్
వేడుచు నాజ్ఞలన్, గడిపి ; వేయుదు కాలము నీదు రాకకై. 535

తే. అనెడి భరతుని గౌఁగిట ; నపుడు చేర్చి
భక్త పరతంత్రుఁడై భక్త ; భక్తుఁ డగుచు
పరమ భక్తుని తమ్ముని ; పలుకు లెల్ల
వినుచు నంగీకరించుచు ; ననుజున కను 536

ఉ. కామమొ లోభమో కలిగి ♦ కైక, త్వదర్థము జేసె, దానినే
నీ మది నెంచరాదు; జన ♦ నిన్ దలపోయుము రక్ష సేయుమీ
ఆమెను, గోపమున్ విడిచి, ♦ యా, జనకాత్మజపైన నా పయిన్
ప్రేమను చూపు రీతిఁ, గను ♦ మీ, యిదె మాపయి నానఁ బెట్టెదన్.

తే. అనుచుఁ జేర్చుచుఁ గౌఁగిట ♦ నములుఁ దమ్ముఁ
గంటఁ దడిఁబెట్టు, వీడుచుఁ ♦ గౌఁగిలించి
ఆశిషంబుల నిడెఁ బురి ♦ కరుగు మనుచు
దాస విశ్లేష దుఃఖ సం ♦ తప్తుఁ డగుచు. 538

తే. పతికి సతికిని విశ్లేష ♦ బాధ సమమె
జగతి, పతికిని సద్భక్త ♦ సతుల కల్లె
రాఘవుని, కైక పుత్రుని, ♦ రాజ సుతుల;
గాంచు వారలు, కన్నీరు ♦ గార్చినారు. 539

ఉ. ధన్యుఁడు కోసలేశుఁడు సు ♦ త ద్వయముం గనె ధర్మమూర్తులన్
ధన్యుఁడు రాఘవుండు నవ ♦ తార సుధర్మము వీడకుండుటన్
ధన్యుఁడు కైక పుత్త్రుఁడు స ♦ దా కను రాఘవ పాదుకా ద్వయిన్
ధన్యులు, పౌరులున్, మునులు ♦ దాశరథిన్ గని ముచ్చటించుటన్.

తే. అనుచు దివి నుండి సురతతి ♦ యమిత భక్తి
సుమ సువర్ణంబునన్ ముంచె ♦ సుసుమ రాము
రావణ వధార్థుఁ డగు వీర ♦ రాముఁ గాంచి
సురలు మునులును, తమలోన ♦ మురిసి నారు. 541

భరతుఁడు పాదుకలను శిరసావహించుట

చ. భరతుఁడు పాదుకల్ గొనుచు ♦ భక్తిని ప్రొక్కి ప్రదక్షిణంబుగన్
దిరిగి, సపర్యలన్ సలిపి ♦ తేజున గ్రాలెడి వానిఁ, దాల్చుచున్
శిరమున, వే ప్రదక్షిణము ♦ సేసి, రఘూద్వహు, లోక నాథునిన్,
పుర కరి మూర్ధ మందునిచె ♦ పొందుగఁ బట్టముఁగట్టు రీతిగన్. 542

ఉ. రాముఁడు రామ రాజు జన ♦ రాముఁ డయోధ్య నృపాలుఁడో సభన్
సోముని తీరునన్ గల విభు ♦ ద్ధ చరిత్రు వసిష్ఠు ప్రొక్కుచున్
ధీ మహితాత్ములైన, రణ ♦ ధీరుల మంత్రుల పౌర భక్తులన్
ప్రేమను గాంచి మీర లిక ♦ వే చననౌ గద యిండ్ల కంచనెన్. 543

ఉ. అమ్మల డాసి వీడ్కొలుప, ♦ నశ్రులు గన్నుల నిండ, వారి పా
దమ్ముల వ్రాలి మ్రొక్కులిడి ♦ తల్లుల రాముఁడు గాంచ లేదు, ఖే
దమ్మున, వారలున్ సుతు ము ♦ దంబునఁ జూడఁగ జాలరై రి; స
ర్వమ్ము నగోచరంబగుట ♦ రాముఁడుఁ జేరెఁ గుటీర మంతటన్. 544

*వసిష్ఠుఁడు సాముద్రిక లక్షణములఁ జెప్పుట

తే. *తల్లులం గని దుఃఖించు ♦ తనయునిఁ గని
తనయునిం గని శోకించు ♦ తల్లులఁ గని
కుల గురుండు వసిష్ఠుండు ♦ కూర్మి మీర
వారి నూఱడించెడి రీతిఁ ♦ బలుకఁ గడఁగె. 545

తే. అమ్మ కౌసల్య! నీకు శు ♦ భమ్మె గలుఁగు
కంటి వీవు నారాయణు ♦ కమల నాథు
లోక సంరక్షణార్థమై ♦ నీకుఁ బుట్టె
వాసుదేవుండె, యెఱుఁగవే ♦ వంత యేల! 546

తే. కర్మ గతిని తప్పింప. గా ♦ గలమె మనము
అడవి వాసంబు సేయఁడే ♦ ఎడ మెడముగ
దంతములు గల్గియున్న నీ ♦ తనయుఁ డరయ;
పాదముల గంటలుండిన ♦ పగిది, నడుచు 547

తే. చిటుకు చిటుకను సౌమిత్రి, ♦ సీత కేళ
భంగము వలన, మువ్వురు ♦ వనము నందు
దీక్షనుంట సాముద్రిక ♦ లక్షణంబు
దాన ప్రాప్తించె వీరికిఁ ♦ గాననంబు. 548

ద్వి. అనెడి వసిష్ఠుని ♦ వెను వెంటఁ గైక
జని రాము నేకాంత ♦ మునఁ జూచి పలుకు 549

*కైక రాముని శరణు చొచ్చుట

చ. మన గురుఁడో వసిష్ఠముని ♦ మాన్యుఁడు నేఁడె వచింప వింటి, నీ
జనన విధమ్ము, నాదిపురు ♦ షా! యవివేకముఁ జేసి నిన్నిటుల్

*శివ రామాయణము నుండి

వనమున కంపితిన్, బతిత ♦ పావన! దుష్టను క్రూరురాల నన్
గనవో కృపన్, దయా పర? య ♦ కార్యముఁ జేసిన దానఁ బాపనై.

శా. మాయా మోహిత చేతనన్ పతితనున్ ♦ మా నాథ! నారాయణా!
మాయా మానుషు రూపమూని జగతిన్ ♦ మాయం బడం ద్రోయుదే
నీ యీ మోహ జలాబ్ధి నీదుటకు ని ♦ న్నే దిక్కుఁగాఁ జూతు నీ
మాయన్ దాఁటగ నాకు శక్యమొకో రా ♦ మా! ఆపదుద్ధారకా.551

క. పొందితి పశ్చాత్తాపము
వందన మిదె కొ మ్మనంత ♦ పాపిష్ఠను, బ్రో
వందగు, నన్ను ఱమింపుము
మంథర నుడి వింటిఁ జెడితి ♦ మాధవ! రామా! 552

తే. అచ్యుతా! జగన్నాథ! యా ♦ ద్యంత రహిత!
విశ్వమయ! భక్తవత్సల ♦ ప్రేమమూర్తి!
అమల! నారాయణా! సత్కృ ♦ పార్ద్ర హృదయ!
పాహిమాం పాహి పాహి తు ♦ భ్యం నమోస్తు. 553

రాముఁడు-భక్త వత్సలుఁడు

తే. అనెడి కైకమ్మ నా రాముఁ ♦ డమిత భక్తిఁ
గాంచి బిడ్డ వోలెనుఁ బల్కెఁ ♦ గనికరమున
అమ్మ! నీ తప్పు లేదమ్మ ♦ అంత విష్ణు
మాయ సుమ్మ! నే నెఱుఁగనే ♦ మాత నిన్ను! 554

తే. వాణి నీ నోటఁ జేరి ప్ర ♦ వాస గాథ
సురల ప్రేరేపణము వల్ల ♦ జరిపె నిటుగ
రావణ వధార్థమై వని ♦ రాముఁ డుంట
వారి సంకల్ప మౌటయే ♦ కారణంబు. 555

తే. తప్పుననొ ఒప్పుననొ హరిఁ ♦ దలఁచువారు
సర్వ సముఁడగు హరి సేవ ♦ సలుపు వారు
కల్ప వృక్షంబు దరిఁ జేరఁ ♦ గల్గు వారి
పగిది నీప్సితార్థంబులఁ ♦ బడయఁ గలరు. 556

తే. అమ్మ మోక్షంబు నీ వెంచ ♦ నందఁ గలవు
సాధు రక్షణ కార్యంబె ♦ సలిపి తీవు
దుష్ట రక్షణ దీక్షకుఁ ♦ దోడ్పడితివి
సర్వ మీ గతి హరి సేవఁ ♦ జేసినావు. 557

ఉ. నీ వొనరించితే యిటుగ! ♦ నీ వెఱుఁగన్ ననుఁ గూర్మిఁ జూడవో!
నీవు, కులీనవున్ సతివి ♦ నే నయికొంటి నరణ్య వాసమున్
దైవ విధంబునన్ బృథివి ♦ ధర్మము శ్రేయము నెంచి, యింతకున్
నీవ నిమిత్తమై జగతి ♦ నింద భరించుచు నుంటి వమ్మరో. 558

తే. అనెడి యా రాము రఘు రాము ♦ నాబిడ గని
రక్కసులఁ జంపి నా తండ్రి ♦ రమ్ము మరల
జేయుమురా రాజ్య మేలంగ ♦ రామచంద్ర
యంచు; 'పాహిమాం పాహిమాం' ♦ అనుచు మరలె. 559

భరతుని గృహ ప్రయాణము

ద్వి. ఎల్ల రయోధ్యకు ♦ నేగఁగాఁ దలఁతు
రుల్లముల్ చల్లఁగ ♦ నుర్వీశు నాజ్ఞ 560
ముని తతి, మంత్రులు ♦ ముందుగా నడువ
తన సైన్య నివహంబు ♦ వెను వెంట రాఁగ 561

చ. కరి తలపైనఁ దా నిడిన ♦ కాంచన భూషిత పాదుకా ద్వయిన్
శిరమున దాల్చి సోదరునిఁ ♦ జేరి రథంబున; జిత్రకూట, భూ
ధరమునకున్ ప్రదక్షిణ వి ♦ ధానముఁ బోయి యయోధ్య కేగెడిన్
భరతుఁడు పాదుకా మహిత ♦ భాగ్య యుతుండు ప్రపత్తి సిద్ధుఁడై.

చ. సలలిత రామచంద్రుఁ గని ♦ సంతస మందుచుఁ తృప్తులైన వా
రలు; తమ వీటి కేగు, చతు ♦ రంగ బలంబులు రామ కీర్తనన్
సలుపుచుఁ బోవుచుండఁగ ది ♦ శల్ గుహలున్ దరు గుల్మ వల్లికల్
చిలుకలు మాఱు వల్క వన ♦ సీమ వినంబడు రామ శబ్దమే. 563

ఉ. రామ! సురాభిరామ! రఘు ♦ రామ! నృపాత్మజ రామ! జానకీ
రామ! మనోజ్ఞ రామ! ముని ♦ రాజి మనోహర రామ! ధర్మ సం

(550 నుండి 559 వరకు- అధ్యాత్మ- భరద్వాజ రామాయణముల నుండి)

ధామ! మహాత్మ రామ! పతి ♦ తద్రుత పావన రామ రామ "ఓం
రామ నమో నమో" యనెడి ♦ రావము ప్రాకె నభోంతరాళముల్.

ఆశ్వాసాంత పద్యములు

క. కగములు రెండై, రెండై
మృగములు, నరషట్కమౌచుఁ ♦ బృథ్వీతలిలో
సుగతిన్ బుట్టిన హరి నీ
వెగ, రామా నినుఁ గొలువఁగఁ ♦ బ్రేమన్ రావా. 565

మ. కలికాలం బిది రాఘవుం గనఁగ నా ♦ కాంక్షించినన్ భక్తిమై
ఫలితంబుండునె యంచు మూఢ మతిమై ♦ భావింపఁగా రాదహో
కలియున్ రాఘవు లీలయే యగుట సా ♦ ఙ్ఞాత్కారముం బొందనౌ
లలితున్ భక్తిని నిత్యముం బిలువ రా ♦ డా వాఁడు నేవింపఁగన్. 566

ఉ. పూర్వ యుగమ్ములందు ముని ♦ పుంగవులై తపమూని గాని నిన్
సర్వమయున్ విలోకనము ♦ సల్ప గలారలె యెవ్వరేని, నేఁ
డుర్వీఁ ప్రబత్తి మాత్రమున ♦ రూప గుణాన్వితు ని న్నిలన్ గనన్
సర్వ జనాళికిన్ సులభ ♦ సాధ్యము గా దొకొ? రామ! రాఘవా! 567

ఉ. ఓరిమి గలువాఁడు హిత ♦ యోగముఁ బూనెడి వాఁడు మున్ను సం
సారము వీడి సర్వ సుఖ ♦ సంచయముల్ విడి యేండ్లు పూండుగా
వారని యోగ దృష్టి నినుఁ ♦ బట్టఁగఁ జూచెడి వాఁడు, నేఁ డహో
కూరిమి తోడఁ బిల్వఁగనె ♦ కోయని వెంటనె రావ! రాఘవా? 568

శా. నీ వాఁడన్ సుమ, కావుమీ యనుచు ని ♦ న్నే పిల్తు మమ్మాటికిఁ
నీవే దప్ప నితఃపరం బెఱుఁగ, ని ♦ న్నే గొల్తు మమ్మాటికిన్
దేవా! రావ? కృపామయుండవయి, యం ♦ తే వానిఁ జూడంగ! నే
నీ వాత్సల్యముఁ గూడఁ గోర నిఁక దేఁనిం గూర్తువో గూర్పుమీ. 569

ద్వి. సకలంబు నా కీవె ♦ సంరక్షకుఁడవు
యిక నాదు యత్నం బ ♦ దేలరా రామ. 570

గోవింద రామాయణము—పాదుకా పట్టాభిషేకము అను కావ్యమున -
అయిదవ ఆశ్వాసమగు ప్రపన్నాశ్వాసము – సమాప్తము.

గోవింద రామాయణము

పాదుకా పట్టాభిషేకము

పాదుకాశ్వాసము

క. త్రికరణ శుద్ధిగ, నీకే
సకలంబు నొసంగఁ, గలుగు ♦ సకలుండే, నీ
నికటముఁ జేరుచు; బొందునె
వికలము గాకుండు దివ్య ♦ విహిత పదంబున్! 1

భరతుఁడు-భరద్వాజ ముని

సీ. వామ దేవుండు జా ♦ బాలి వసిష్ఠుండు
ముందు ధ్యానాత్ములై ♦ పోవు చుండ
రాజ్యాంగ వేత్తలు ♦ రాజ భక్తులు మంత్రు
లెల్ల రా, వెన్కఁగ ♦ నేగు చుండ
'స్వస్తి' వాచకములఁ ♦ జదువుచు బ్రాహ్మణుల్
తేరు మున్ముందుగాఁ ♦ దీర్చి యుండ
"జయ రామ 'శ్రీరామ' ♦ జయ జయ" యను చుండి
తేరు వెన్ వెన్కనె ♦ పౌరులుండ
వీరి నెల్లరఁ జుట్టి ♦ వీర సైనికులుండ
నడచు కోటగఁ దేరు ♦ నడుచు చుండ

తే. గుహలు మృగ పక్షి వృక్ష ని ♦ కుంజతతియు
మారు పల్కఁగ రామ నా ♦ మమ్మె వనిని,
రామ నారాయణుఁడు వన ♦ స్తోమ మందు
తాండవం బాడుచుండ ర ♦ థమ్ము వోవు. 2

తే. తేరు నడువ భరద్వాజు ♦ చారి యందుఁ
గనఁగ దలపోసి భరతుండు ♦ గాంచె మౌనిఁ,
గాంచి ప్రణమిల్లె, ముని యంత ♦ గైక సూను
నడిగెఁ "గృత కృత్యుఁడవ తాత" ♦ యనుచుఁ బేర్మి. 3

ఉ. నేను వసిష్ఠ మౌని యవ ♦ నీతల మేలఁగఁ గోరినాము, శ్రీ
జానకి నాథు రాఘవుని, ♦ సత్యవచో నిరతుండు, తండ్రికై
బూనిన సుప్రతిజ్ఞ విడఁ ♦ బూన నటంపు వచించె, నంత నీ
మౌని, మహార్ధయుక్త మగు ♦ మాటలఁ బల్కె ధరాధినేతతో. 4

చ. పదియును నాలుగేండ్ల వన ♦ వాసము సల్పి ప్రతిజ్ఞ నిల్పి లే
$1\frac{1}{2}$ ముదమగునేని, చేయుమఁట, ♦ మోపుచు బంగరు పాదుకాద్వయిన్
బదముల, వాని బంపు, పరి ♦ పాలనమూనఁగ నీకు మాఱుగా;
విదితముగా స్వరాజ్యము, ని ♦ వే యిఁక నేలు, శుభంకరమ్ముగా. 5

చ. అనెడి వసిష్ఠ మౌని హిత ♦ మారసి రాముఁడు సంతసించి కాం
చనమయ పాదుకాద్వయిని ♦ సత్వరమే పదయుగ్మ ముంచి, యి
చ్చె నివియ, ప్రాజ్ఞుఁ డఖండగుచుఁ ♦ జెచ్చెర నే గొని, వే, యయోధ్యకున్
జనుచుఁ ద్వదీయ దర్శనము ♦ సల్పఁగ వచ్చితి మౌని చంద్రమా. 6

ద్వి. అను మాట విని మౌని ♦ యానంద మొంది
కని పాదుకల రాముఁ ♦ గని నల్లె తలఁచు. 7

భరద్వాజ వాక్యము

మ. భరతా! ధన్యుఁడ వీవు ధన్యుఁడవు నీ ♦ పట్టే జయం బొందె, ని
ద్ధర రాముండు గ్రహించె జ్యేష్ఠుఁ డగుటన్ ♦ ధర్మ ప్రకారంబు, ని
క్కరణిన్ సల్పితె భ్రాతృవత్సలుఁడవై ♦ కళ్యాణముం గూర్పవే
ధరకున్, నీకును మేలె రాఘవుని పా ♦ ద ద్వంద్వముం బొందవే. 8

ఉ. వంశ పరంపరానుగత ♦ భాగ్యము, రాజ్యము చేయి జాఱియున్
సంశయ మేమి లేక పరి ♦ షత్తున దానినిఁ బొందెఁ, బాదుకా
పాంశువు లేల రాజ్యము, ప్ర ♦ వాసముఁ దా వరియింపఁగా, విశే
షాంశ సమన్వయం బిపుడు ♦ సల్పె వసిష్ఠుఁడు మీ గురుం డహో. 9

తే. ప్రతినఁ బాలించుఁ, బాలించు, ♦ రాజ్యరమయు
తండ్రి యానను మీరఁడు ♦ ధాత్రి విడఁడు
ధర్మమును వీడకుండెడి ♦ మర్మగతిని
శరణు చొచ్చిన నిర్వుర ♦ సాఁకు నిపుడు. 10

తే. రావణ వధార్థమై మున్ను ♦ దేవతలకు
వర మొసంగిన ధర్మంబు ♦ వదలలేదు
కానన నివాసియై తీర్చఁ ♦ గలఁడు దాని
అవతరించిన ధర్మంబు ♦ నడవిఁ జేయు. 11

తే. నేఁడు శరణార్థి వగు నిన్ను ♦ వీడలేదు
వాంఛితార్థంబు నీ కిచ్చె ♦ పాదుకలను
నీదు కోర్కెను గైకొనె ♦ వాదు విడిచి
ఒల్ల నటువంటి రాజ్యంబు ♦ నెల్ల మరల. 12

తే. ధర్మమును భక్తులను గూడఁ ♦ దన్పె, నిప్పు
డిహ పరంబుల రెండింటి ♦ నేక గతినిఁ
బూనె, సత్యంబు నెలకొల్పె ♦ పుడమి యందు
నెల్లరకుఁ బ్రేమమూర్తి ర ♦ మేశుఁ డిపుడు. 13

ఉ. పూనినవాఁడు కోసలను ♦ బూనెడి వాఁ డిక వన్యరాజ్యమున్
పూనెను రాజధర్మమును ♦ బూనెడి వాఁ డిక దైవ ధర్మమున్
పూనినవాఁడు భక్తులను, ♦ పూనెడి వాఁ డిక వైరి భక్తులన్
బూనఁగలాడు రాఘవుఁ డ ♦ పూర్వముగా భువి ధర్మమంతయున్. 14

తే. భక్త భక్తుండు నీ యెడ ♦ వరదుఁడయ్యె
యుగయుగంబులుఁ జూచెడి ♦ యోగులైన
గాంచ నేరని పాదుకల్ ♦ గాంచి తీవు
అవ్వె నీ శిరస్త్రాణమై ♦ యలరుఁ గాక. 15

తే. భరత! రాజప్రతినిధిగా ♦ వరలు మింక
పాదుకలఁ దాల్చి శిరమునఁ ♦ బ్రజల నేలు
రాఘవుఁడు దిర్చెఁ గోర్కె న ♦ మోఘముగను
సుప్రసన్నుండు నీకు వి ♦ శుద్ధ చరిత
భక్తులకు రాఘవుం డొక ♦ బంటు గాఁడె. 16

ఉ. శిష్ట వసిష్ఠమౌని యభి ◆ షేక ముహూ ర్తము వెట్ట, నద్దియున్
నష్టమె యౌనె? కోసలకు ◆ నాయకుఁ డాయెఁగదా! యిఁకన్ మహా
కష్ట లతా నికుంజ తరు ◆ కాండము లన్నియు నేలఁగూల్చి సం
తుష్టుఁడు జానకీవిభుఁడు ◆ దోర్బలవంతుఁడు లోకనాథుఁడౌ. 17

తే. ధర్మ విదుఁడునుఁ బ్రత్యక్ష ◆ ధర్మమూ ర్తి
మీ గురుండు వసిష్ఠుఁ డ ◆ మేయగుణుఁడు
అతని తుదిమాట ధర్మంబు ◆ నమలమె యగు
నఖిలము, శుభంకరమ్ము న ◆ త్యమ్ము నగును. 18

తే. రాముఁడే వచ్చి స్వయముగా ◆ రాజ్యమూన
నాఁడు కోరెడి దేమి? యా ◆ నాఁడుఁ గూడ
జానకీనాథు పదసేవఁ ◆ బూను దీవు
అదియ సిద్ధించెఁ గాదె పూ ◆ తాత్మ! నీకు! 19

తే. ధర్మరతిఁ బ్రజ నేలెడి ◆ ద్రఢిమ యబ్బె
శ్రీశు పదముల ఏకాంత ◆ సేవ యబ్బె
ధన్య తముఁడవు నీవెకా ◆ ధర్మ మూ ర్తి
దశరథుఁడు సేఁడు మృత జీవి ◆ ధర్మ జీవి. 20

తే. భరత! కాలజ్ఞుఁడవు, కాక ◆ పాదుకలను
వెంటఁ గొని పోదువే! రమ్ము ◆ వీటి కనుచుఁ
బిలువఁ బోవుచుఁ, గాక నీ ◆ ప్రియుని కంఱెఁ
బ్రియుని పాద యుగ్మంబె కో ◆ రితవ యేమి? 21

తే. ప్రియుఁడు వని నుండి రాడని ◆ ప్రియుని పాద
సేవ లభ్యంబు కాదని ◆ స్థిరుఁడ వగుచు
రాఘవ వ్యంజనాన్విత ◆ రమ్య పాదు
కల వరించి తరింపఁగాఁ ◆ దలఁచి నావొ!
కోర్కె సిద్ధించె భరత! నీ ◆ కోర్కె దీర. 22

తే. ఆదినారాయణుని శంఖ ◆ మనఁగ నీవు
చక్రమన నొప్పు శత్రుఘ్ను ◆ సహితుఁడవయి
శిష్ట రక్షణమును, దుష్ట ◆ శిక్షఁ బూని
రామునకు మారుఁగా నేలు ◆ రాజ్య మింక. 23

తే. అను భరద్వాజు, భగవంతు ♦ నాశిషంబు
లందికొని త్రొక్కి మునికి రా ♦ మానుజుండు
పయనమాయె నయోధ్యకుఁ ♦ బాదుకలను
శిరమునం దాల్చి రథమున ♦ శీఘ్రగతిని. 24

తే. దాఁటి మందాకినీ నది ♦ దాఁటి యమున
దాఁటి భాగీరథి, గుహుని ♦ వీటిఁ జేరి;
శృంగిబేరము విడి తన ♦ సేనఁ గూడి
సచివ సహితుండు భరతుండు ♦ సాగెఁ బురికి. 25

ఉ. తల్లులు మంత్రులున్ ప్రజలు ♦ తమ్ముఁడు సైన్యము బంధువుల్ గురుం
డెల్లరు వెంట రా; భరతుఁ ♦ డేగి యయోధ్యకు, భక్త భక్తు సం
ఫుల్ల సరోరుహాతు రఘు ♦ పుంగవు పాదుకలన్ వహించి, తా
నొల్లఁ డయోధ్యనుండఁ బురి♦యొప్పిదముం జెడియుండఁ జూచుచున్.

అయోధ్య దుస్థితి

తే. పతిని గోల్పోయి, తపియించు ♦ సతి యనంగ
నిండు చంద్రునిఁ గన లేని ♦ నిశ యనంగ
వినుఁడు పొడ చూపనట్టి దు ♦ ర్దిన మనంగ
పాడు వడి రూపు చెడిన, దే ♦ వళమనంగ, 27

తే. జలము లింకి వేసంగిన ♦ కొల ననంగ
ఆకు రాలిన పాదప ♦ మా యనంగ
రత్న పతక విహీన హా ♦ రం బనంగ
కాంతి నశియించి పడిన న ♦ క్షత్ర మనఁగ
రామ విశ్లేష దుఃఖ సం ♦ ప్రా ప్తి వలన
దీనమై యయోధ్యాపురి ♦ కాననయ్యె. 28

తే. అతుల సుస్వన గీత నృ ♦ త్యాదు లేవి?
చంద నాగరు ధూప వా ♦ సన లవేవి?
యాన ఘోషంబు హాయ నిస్వ ♦ నాదు లేవి?
మత్త గజ బృంహితమ్ములు ♦ మాయమాయె! 29

తే. మనుజ సంచార హీనమై ; మలిన మాయె
గుడ్లగూబల కిరవయ్యెఁ ; గోటలన్ని
పగలె దిరుగాడు చున్నవి ; పట్టణమున
అవియె గుడ్లగూబ-ు పిల్లు ; లవిగొ మంత్రి. 30

తే. రామ విశ్లేష దుఃఖాగ్ని ; ధూమ పటలి
అలముకొనె నొక్కొ మా యీ య ; యోధ్యా పురమ్ము
సహజ సౌందర్య హీనమ్ము ; చాటు చుండె
ప్రియుని నెడబాసి యుండిన ; ప్రేయసి వలె. 31

తే. ఎదురు రాదేల యొక కన్య ; యేని నేఁడు!
పుష్పదామ మండితయైన ; పూవుఁబోఁడి
సతి యొక రైయు నెదురౌచు ; సాగి పోదు
మంగళస్వరూపము మాసె ; మాదు పురిని. 32

తే. రామ విశ్లేష దుఃఖ సం ; ప్రాప్తివలన
ననుచు, భరతుండు సారథి ; కపుడు; సొచ్చె
పాడువడి కాంతిహీనమై ; వీడఁ బడిన
దశరథుని సౌధ రాజంబుఁ ; దండ్రిఁ దలఁచి. 33

భరతుఁడు - నంది గ్రామము

తే. తండ్రి సౌధంబుఁ గాంచుచుఁ ; దనయుఁ డంత
పరమ దుఃఖితుఁడై నృప ; పత్నుల నట
విడిచి, కాంచి వసిష్ఠాది ; విప్రవరుల
సచివులఁ దన యభీష్టాను ; సరణిఁ దెలిపె. 34

క. భరతుఁడు నంది గ్రామం
బరుగఁగ నెల్లర హితంబుఁ ; బడయుచు వెడలెన్
వరగుణ శత్రుఘ్ను నితో
ధర నేల వసించుచు నటఁ ; దమ్మునితోడన్. 35

ఉ. ఎన్నఁడు రాఘవుండు భువి ; నేలఁగ వచ్చెడివాఁడు, వాని నే
నెన్నఁడు చూచువాఁడఁ బురి ; యెన్నఁడయోధ్య,అయోధ్యయౌచు ముం
దున్న తెఱంగునన్ వర ల ; హో యిట వాసముఁ జేయఁజాల, ఆ
పన్నుఁడ సర్వలోక విభు ; పాదుకలే శరణంబు నా కిఁకన్. 36

తే. స్వర్ణ పాదుకాద్వయి శిర ♦ సా వహించి
భరతుఁ డనుజునితో గూడ ♦ పయనమాయెఁ
తేరి వై నెక్కి; మిగిలిన ♦ వార లెల్ల
దమకుఁ దాఁ దేరు ముందుగఁ ♦ దరలినారు. 37

తే. భరతు నుడిలేక యే సైన్య ♦ వర్గములును
పౌరు లెల్లరు వెనువెంటఁ ♦ బడుచుఁ జనిరి
సచివులు పురోహితుల్ గూడఁ ♦ జనిరి యపుడె
వీడుచు నయోధ్య నెల్లరు ♦ వెడలి రంత. 38

చ. జనకుఁడు స్వర్గ మేగె, మన ♦ జానకినాథుఁ డరణ్యసీమకున్
జనె, నివె రాచగుర్తు గల ♦ స్వర్ణవిభూషిత పాదుకాద్వయిన్
జనముల నేలఁ బంపె రఘు ♦ చంద్రుఁడు, నేఁ గొని తెచ్చినాఁడ, పా
లన మొనరించుఁ బాదుక లె ♦ రాముఁడు వచ్చెడిదాఁక రాజ్యమున్. 39

ఉ. రాముఁడు పాదుకల్ శుభప ♦ రంపర గూర్పగ నిచ్చె *యోగమున్
క్షేమ మవశ్యమున్ గలుగఁ ♦ జేసెడి వియ్యవి వీని కాచి శ్రీ
రాముని పాదపద్మమున ♦ రాజిలఁ జేసి తరింతు, జానకీ
రామున కిచ్చి కోసల ధ ♦ రన్, మనువాఁడను దాస భక్తితో. 40

తే. వంశ గురుఁడవు, రాఘవు ♦ పాదుక లివె
చేయఁగాఁ దగు బట్టాభి ♦ షేక మిపుడె
రామునకు మారుగా నివె ♦ రాజ్య మేలు,
నేలు ననుఁగూడ నీ దాసు ♦ నేలు నింక. 41

ఉ. పౌరులు మౌనులున్ సచివ ♦ వర్యులు సర్వ చమూపతుల్ వినన్
ధీరుఁడు కైక నందనుఁడు ♦ దెల్పఁ వసిష్ఠుఁడు సంతసించి, సం
భారము లెల్లఁ గూర్చి త్రుటి ♦ మాత్ర సుమంత్ర పురస్సరంబుగన్
శ్రీ రఘురాము పాదుకలఁ ♦ జేర్చెను భక్తిని సింహ పీఠమున్. 42

పాదుకా పట్టాభిషేకము

ఉ. శ్రీయుత రామ నామము వ ♦ చించెద రెల్లరుఁ 'బాహి, పాహి' రా
మాయ, నమో యటంచుఁ బలు ♦ మారుగ మ్రొక్కుచుఁ బాదుకాద్వయిన్

*"యోగ క్షేమ కరే తవ."–వాల్మీకము 118. స. 12 శ్లో.

బాయని భక్తి గొల్చి రహ । పౌరులు పట్టముఁ గట్టుచుండ, నా
ప్యాయముఁగా మహోత్సవము । నందఱు గాంచిరి హృష్టచిత్తులై.

తే. జయ జయ నినాద కీర్తన । సంచయములు
స్వస్తి శ్రీరామ యను 'స్వస్తి' । వాచనములు
మంగళము రామ యని పాడు । మంగళములు
దివిజతతిఁగూడ జని నవి । దివ్యపథము. 44

శా. నందిగ్రామము కైకపుత్త్రినకు నూ।త్నా యోధ్య యయ్యెన్, జమూ
సందోహంబులు మంత్రులున్ ప్రజలు న । శ్రాంతంబు కొల్వన్ సదా
నంద ప్రాపకమై మహోశుభద పు । ణ్యక్షేత్రమై పాదుకా
మంద ప్రాభవరాజ్య మాతఁడు, వహిం । పం బూనె ధర్మార్థమై. 45

శా. ప్రాతఃకాలము నందె లేచి విధులన్ । ప్రారంభముం జేయు, సు
స్నాతుండై వర పాదుకాద్వయికిఁ బూ । జల్ సల్పి రాజ్యార్థమౌ
చేతల్ విన్నప మాచరించెడి, సదా । చేదోయిఁ గీలించుచున్
బూతాంతఃకరణ ప్రవృత్తి విను రా । ముం డిచ్చు సందేశముల్. 46

ఆ. ఎట్టి రాజకార్య । మెవరేమి చెప్పిన
పాదుకలకుఁ జెప్పు । వాఁ డతండు
ఎవ్వ రెట్టి కాన్క । లెప్పు డిచ్చినఁ గాని
పాదుకల కొసంగు । భక్తితోడ. 47

తే. నిండు పేరోలగంబుండు । మండపమున
రత్న సింహాసనంబున । రాజిలంగ
పార్థివ వ్యంజనాన్విత । పాదుకలను
భద్రముగ నుంచి కొలువుండు । భరతుఁ డెపుడు. 48

తే. స్వర్ణ భూషిత పాదుకా । ద్వయికి భక్తి
సలిపి తిరుమంజనమ్ము ప్రతి । సంధ్య లందు
మూఁడు సంధ్యల ముమ్మారు । పూజ సలిపి
రామ శరణార్థి భరతుండు । రాజ్య మూను. 49

సీ. దీపంబు వెలిగించి ∘ దివ్య పాదుకలందు
ధారణన్ శ్యామ సుం ∘ దరునిఁ గాంచు
పావుకోళ్ళకుఁ బట్టి ∘ పరిమళ ధూపంబు
పాపౌఘ వాసనన్ ∘ బాయ నెంచు
గంధంబుఁ బూయుచుఁ ∘ గనక పాదుకలకు
తొలినాఁటి అచ్యుతు ∘ లలితుఁ జూచు
తిలకంబుఁ దిద్ది పూ ∘ వుల నిడి పాదుక
లకు జన్మ కర్మ తె ∘ లుంగుఁ దలఁచు

తే. ఆత్మ నై వేద్య మర్పించి ∘ హారతి నిడి
రామ భావ తన్మయత శి ∘ రంబు నందు
పాదుకలఁ దాల్చి 'ధన్యోస్మి' ∘ 'పాహి పాహి'
యనుచు భరతుండు ప్రణమిల్లు ∘ ననుదినంబు. 50

సీ. పండిత పామరుల్ ∘ పరమ భక్తినిఁ బాడు
రామ గీతావళీ ∘ శ్రవణ మూను
మూఁడు సంధ్యల యందు ∘ పొంగు చుండెడి భక్తి
శ్రీరామ చంద్రుఁ గీ ∘ ర్తించు చుండు
ఆబాల్య వృత్తమౌ ∘ అన్న చరిత్రంబు
హృదిఁ గల దాని స్మ ∘ రించు చుండు
అభిషేక మొనరించి ∘ అర్ఘ్య పాద్యము లిచ్చి
పాదుకార్చన సల్పుఁ ∘ బ్రత్యహంబు
అర్చించి నిరతంబు ∘ నాత్మార్పణముఁ జేసి
ప్రణమిల్లు శ్రీరాము ∘ పాదుకలకు
తప్పానరించితి ∘ దాసుండ ఈమియించి
ప్రోవుమీ రాఘవా ∘ ప్రోవు మనును
సఖ్య భావము వీడి ∘ సంచరింపఁగ లేదు
సఖునిఁగా నన్నెంచి ∘ సాఁకు మనును

అడవిలోఁ దిరుగాడి ♦ యలసితివా యని
విసురు చామరములఁ ♦ బ్రేమ తోడ
భక్తుండ శిష్యుండ ♦ పరమ పావన యంచు
ఛత్రంబుఁ బట్టుచు ♦ సంతసించు

తే. "అన్యథా శరణం నా స్తి" ♦ యంచుఁ బలుకు
పరమ పరతంత్రుఁడౌచుఁ బ్ర ♦ పత్తిఁ బూను
సుఖము దుఃఖమ్ము రెంటిని ♦ జూచి సమత
రాజ్య మూనెడి భరతుండు ♦ రాము కొఱకు. 51

తే. ప్రియుని విశ్లేష మోర్వని ♦ ప్రేయసి వలె
నాథు రాకకుఁ జూచు న ♦ నాథ వోలె
మధుర భావ మయుండగు ♦ మహిత మూర్తి
రాఘవుని రాకకై వేచి ♦ రాజ్య మూను. 52

సీ. పాదుకాద్వయి పైని ♦ పతిత పావన రామ
పాద ద్వయముఁ గాంచు ♦ భరతుఁ డొకట
పాదుకాద్వయి పైని ♦ భక్త వత్సల రామ
వక్షఃస్థలముఁ గాంచు ♦ భరతుఁ డొకట
పాదుకాద్వయి పైని ♦ ప్రకటితోజ్జ్వల రామ
వర కిరీటముఁ గాంచు ♦ భరతుఁ డొకట
పాదుకాద్వయి పైని ♦ పరమ సుందరరామ
వపు రుదగ్రతఁ గాంచు ♦ భరతుఁ డొకట

తే. సకల కల్యాణ గుణమయు ♦ జగదధీశు
త్రిభువనాధిపు నిఖలాది ♦ దివ్యమూర్తిఁ
బాదుకాద్వయి రూపానఁ ♦ బరఁగఁ గనుచు
కెరలి తన్మయుఁ డగుచుండు ♦ భరత యోగి. 53

తే. రామ తారక మంత్రంబు ♦ రాత్రిఁ బవలు
ఆత్మ మననంబు సేయు రా ♦ మానుజుండు
ఎదుటఁ గనుచుండు శ్రీరాము ♦ నెపుడు, మధుర
పరమ భక్తి నతండు ప్ర ♦ పన్నుఁ డగుచు. 54

ఆ. *కాది, హాది, సాది ◆ వేద విద్యల రూపు
రామమూర్తి గాగ ◆ రాత్రి పవలు
పాదుకాద్వయి పయి ◆ భరతుండు గనుచుండు
శాంతమూర్తిగ నౌచు ని ◆ శ్చలుఁడు నౌచు. 55

భరతుఁడు - ప్రపత్తి సిద్ధుఁడు

జయము జయము రామా! సత్య సౌందర్య ధామా
జయము జయము రాజా ◆ సర్వ లోకైక నాథా
జయము జయము దేవా ◆ శాశ్వతానందసీమా
జయము జయ మనంతా ◆ సార్వభౌమా నమస్తే. 56

ద్వి. అనుచును గెరలుచు ◆ నాడుచుఁ బాడు
తన నాథు నెదురుగఁ ◆ గనుచుండి సతము 57

మంగళంబో రామ ◆ మంగళం బనును
మంగళంబో సీత ◆ మంగళం బనును 58

భరతుండు సతత ప్ర ◆ పత్తితో నుండు
స్థిర బుద్ధి రాముండు ◆ చెంత నున్నటుగ. 59

పాదుకా రాజ్యము - ప్రజలు

సీ. వేద మతస్థులై ◆ విలసిల్లు ప్రజ యెప్డు
విహిత కర్మల సల్పు ◆ వేదవిధిని
శ్రీరామచంద్రుఁడే ◆ శ్రీకుండు ప్రజ కెల్ల
నిరతంబు శ్రీరాము ◆ నే తలంత్రు

కాది విద్య :- శ్రీం, హ్రీం, క్లీం, ఐం, సౌః, ఓం, హ్రీం, శ్రీం, కపలహ్రీం, ఓం, హసకలహ్రీం, సకలహ్రీం, సౌః, ఐం, క్లీం, హ్రీం, శ్రీం.

ఇది రాజరాజేశ్వరి + త్రిపుర విద్యః పల్లవములతో శ్రీనివాస విద్య = పంచాయుధములు, ఓంకారము వైకుంఠ చిహ్నము.

హాది విద్య :- శ్రీం, ఐం, క్లీం, హ్రీం, సౌః, ఓం, హ్రీం, సకహల శ్రీం, హస కలహ్రీం, ఓం సకలహ్రీం, సౌః, హ్రీం, క్లీం, ఐం.

సాది విద్య :- శ్రీం, క్లీం, ఐం, హ్రీం, సౌః, ఓం. హ్రీం, శ్రీం సకలహ్రీం, కపఈలహ్రీం, ఓం హసకలహ్రీం, సౌః, హ్రీం, ఐం, క్లీం, శ్రీం.

"అన్నమో రామ చం ; ద్రా" యన రెవ్వారు
పొట్ట కూటికి నెప్డు ; పొక్క రెవరు
పాడి పంటలఁ దృప్తిఁ ; బరగు చుండిరి ప్రజ
స్వీయ రాజ్యము స్వర్గ ; సీమ గాగ

తే. ఐహిక సుఖానువర్తులై ; యలరు ప్రజకు
లేదు, కొఱతేమియును, గాని ; నాథుఁడై న
రాముఁ డడవి నుండుటయె కొ ; అంత సతము
పాదుకా రామ, రాజ్యాన ; పాలితులకు. 60

సీ. పరిపాలనోద్యోగ ; వారంబులో నేరు
లంచగొండులు లేరు ; రాజ్యమందు
పరిపాలనావర్గ ; ప్రథమ కర్తవ్యంబు
పాలిత క్షేమంబె ; పాలనమున
సత్యంబు ధర్మంబు ; సంసర్గ మందెడి
పాలక పాలిత ; ద్వయము నందు
అట నిరీశ్వర వాదు ; లెటలేరు, భక్తిమై
సర్వేశుఁ గొల్చెడి ; సకల జనము

తే. ధాత్రిజా రాఘవులె దేవ ; దంపతులని
సతము వారల స్మరియించు ; జనము ప్రీతి
భక్తిమై పూజలన్ సల్పి ; పాదుకలకు
పాదుకా రామ రాజ్యాన ; ప్రజ చరించు. 61

తే. పాదుకా రామ రాజ్యాన ; ప్రభుని, విభుని,
పరము, రాఘవు, సతతంబు ; భావమందు
నిలిపి, మననంబు సేయుచు ; నెల్ల ప్రజలు
పరిణతిని గాంచు చున్నారు ; ప్రతి దినంబు. 62

తే. అహా, చరచరావళి సర్వ ; మచట, రామ
శబ్దము ధ్వని, ప్రతి ధ్వనుల్ ; సల్పు చుంట
సర్వ కర్మ ఫలంబులు ; సమసి పోయి
పరిణతిని గాంచు చున్నది ; ప్రతి దినంబు. 63

ద్వి. మంగళంబగు గాత ♦ మా రామునకును
మంగళంబగు గాత ♦ మా ధాత్రిజకును 64

మంగళంబగు గాత ♦ మా లక్ష్మణునకు
మంగళంబగు గాత ♦ మా నాథునకును 65

శ్రీరామ జయరామ ♦ శ్రీరస్తు రామ
మా రామ శుభమస్తు ♦ మా రామ యనుచు 66

జయ జయ నాదాల ♦ జనము నిత్యమ్ము
జయ గీతములఁ బాడి ♦ శాంతి వర్ధిల్లు. 67

ఫల శ్రుతి

ఉ. శ్రీ రఘురామ మూర్తి వనిఁ ♦ జేరిన గాథఁ దలంచునంతనే
దీరును కష్ట సంతతులు ♦ తేలియౌ గృహ జీవనమ్ము, సం
సార భయమ్ము వాయు, హరి ♦ సన్నిధికిన్ దుదిఁ జేరు వార లె
వ్వారు పఠించినన్ వినినఁ ♦ బాయని భక్తి నయోధ్య కాండమున్.

ఆశ్వాసాంత పద్యములు

మ. భవ బంధచ్యుత కారణంబగు మహో ♦ భక్తి ప్రసూనాటవిన్
వివిధానేక సువాసన ప్రథితమౌ ♦ వృత్త ప్రసూనంబులన్
భవదీయార్థము గూర్చి కావ్య గతి సం ♦ భావించి, పూజించితిన్
భవదీయాంఘ్రుల; వాడ వీ కుసుమముల్ ♦ భద్రాద్రి రామ ప్రభూ.

చ. భరతుని వోలె రాజ్య మిడఁ, ♦ బ్రాపిల లే దహ రాజ్య మేమియున్
కరమనురక్తి నీ కిడితిఁ ♦ గా హృదయాంతర సీమ యెల్ల, నీ
పర మొనరించినాడ హృది ♦ వాక్కును గర్మయు, సంతతంబు నీ
వరగుణ సంస్తవంబు నెడఁ ♦ బాయను నిర్మల బుద్ధి రాఘవా. 70

మ. జనకుం డిచ్చిన భాగ్యమెల్ల నిజ దే ♦ శ క్షేమ సంరంభినై
ఘనుఁ డా గాంధి మహాత్ము శిష్యుఁడుగఁ గై ♦ంకర్యంబుఁ గావించితిన్
జననీ దత్తము దివ్య విద్య యొకటే ♦ స్వాధీన మందుండె; ధా
నిని నీ యంఘ్రుల చెంత నుంచితి కదా ♦ నేనింక నే మిచ్చెదన్. 71

తే. చంప కోత్పల మాలల ♦ సరస గతిని
నీదు మెడవైచి కొల్చితి ♦ నిర్మలాంగ

గీతముల నీదు నామంబుఁ ♦ గీర్తిఁ జేసి
కందముల నారగింపుగా ♦ విందు నిడితి. 72

తే. క్రూర శార్దూల మత్తేభ ♦ వారములను
జనువుఁ జేసితి నీ పద ♦ సన్నిధి నిడి
ఆ సుగంధి మయూరాళి ♦ నాటవెలఁది
గాగ నృత్యంబుఁ జేయింపఁ ♦ గలిగి నాఁడ. 73

తే. సలిపితి సహస్ర నామార్చ ♦ నల వినూత్న
1 పద్య పుష్పాల నినుమారు ♦ పరమ భక్తి
నీ మహా కావ్య మందున ♦ నీరజాక్ష
తృప్తిఁ గనినావొ లేదొ సం ♦ తృప్తిఁ గనుము. 74

తే. తొంబదియు నాల్గు నిన్నూఱు ♦ తోడఁ గలిపి
2 పద్య, సుమ దక్షిణయుఁ గూడ ♦ వరలు నిందు
యింత కంటెను వేరేమి ♦ యీయఁ గలను ?
ఏను నీ వాఁడ, నా వాఁడ ♦ వీవు రామ. 75

తే. రామ తారక మంత్రాక్ష ♦ రంబు లారు
3 అన్ని పద్యాల కూడిక ♦ యైన సంఖ్య
నమరె, నాశ్వాసములు గూడ ♦ నారు గాగ
నే షడక్షరి శిరసావ ♦ హించి నాడ. 76

క. తలఁచునె సుఖ దుఃఖంబులఁ
గలనైన జయాపజయము ♦ కలిమిన్ లేమిన్
వలగొను భక్తిఁ బ్రపన్నుఁడు
తల పోయును నీదు చెయ్దిఁ ♦ దాల్మిన్ గర్మన్. 77

సీ. పాదుకా ద్వయి నిచ్చి ♦ భక్తునిఁ దమ్ముని
భరతుని సంతృప్తి ♦ పరచి నావు
సత్యసంధాతవై ♦ జనకుని భక్తుని
సేవించి తరియింపఁ ♦ జేసి నావు

---

1 ఇనుమారు సహస్రనామార్చనలు = 2016 } పద్యముల దక్షిణ
2 తొంబదియు నాల్గు నిన్నూఱు గలిపి = 294 }
3 మొత్తము పద్యముల సంఖ్య 2310 = 6-తారక సంఖ్య

ప్రకాంత సేవఁ బ్రా ♦ ప్తించఁగాఁ జేయుచు
సౌమిత్రి భక్తుని ♦ సాఁకి నావు
నిత్య సపర్యల ♦ నెమ్మిమై గైకొని
జనకజా దేవిని ♦ దనిపి నావు

తే. గుహు, భరద్వాజుని, సుమంత్రుఁ ♦ గూడి కూడి
భక్త వర్యుల సంతుష్టి ♦ పఱచి నావు
నీకె చేమోడ్చి శిరమున ♦ నీ పద ద్వ
యమ్ము వహియించు నన్నెటు ♦ లనునయింతు ? 78

శా. దివియో భూమియొ కేక ఆ నరకమో ♦ దేనిం బ్రసాదించినన్
భవదీయేచ్ఛమెఁగాన్ వసించెద నటన్, ♦ "భద్రాద్రి రామా" యటం
చవరోధం బిసుమంత లేక యె. సతం ♦ బాత్మాను సంధానమున్
స్తవముం నల్పెడి దీక్ష మాత్ర మిడుమా ♦ దాసుండ నే రాఘవా. 79

తే. అర్ధ మారోగ్యమును నిచ్చి ♦ అతుల శాంతి
నిచ్చి ననుఁ బ్రోచి యీ కావ్య ♦ మింత వఱకు
వ్రాయఁగాఁ జేయవే రామ ♦ భక్త వరద
నిన్నె శరణన్న భక్తుఁడు ♦ తెన్నుఁ గనఁడొ ! 80

సీ. దీపంబు ముట్టించి ♦ దీపించు నిన్ గందుఁ
గందోయి కెదుట సా ♦ ష్టాత్కరింప
అర్ఘ్య మర్పించెద ♦ ఆగామిఁ దరుమఁగ
నిన్ జేరి తరియించు ♦ నియతిఁ గాంచ
పాద్యమ్మిదే కొమ్ము ♦ భక్త సంరక్షకా
సంచి తాఘచయమ్ము ♦ సమసి పోవ
కుంకుమ బొట్టిదే ♦ కొంకక బెళ్ళెద
నీ తత్పరత్వమ్ము ♦ నిలిచి యుండ
వికసిత పుష్పంబు ♦ ప్రేమతో మూర్ధాన
నర్పింతు సకల మీ ♦ వనుచుఁ దలఁచి
చందన మలఁదుదు ♦ జల్లని చూడ్కుల
భవతాప బాధలు ♦ పారి పోవ

ధూపంబు వేయుదుఁ ♦ దొలగంగ నా మేని
సంచిత వాసనా ♦ సంచయమ్ము
ఇడుదు నై వేద్యమ్ము ♦ హృదయార్పణమ్ముగా
నన్యుల దరిఁబోవ ♦ ననుచుఁ బలికి
ఘమ ఘమల్ ప్రసరింపఁ ♦ గమ్మని తాంబూల
మిడె నీకు కొమ్మింక ♦ హృదయ నాథ

తే. రామ, జానకీ రామ, నీ ♦ రాజనమ్ము
గొనుము నిరతమ్ము నిన్నిట్లుఁ ♦ గొలుచు వాఁడ
సతత పావన పాదుకా ♦ ద్వయికి మ్రొక్కి
వాని శిరసావహింతు స ♦ ద్భక్తి తోడ. 81

తే. స్వర్ణ భూషిత పాదుకా ♦ స్వర్ణ రజము
మూర్ధమునఁ జిందఁ దలఁ దాల్చఁ ♦ బోను వాని
పరమ పావన రాఘవ ♦ పాదరజము
కొఱకు నవ్వానిఁ దలఁదాల్చఁ ♦ గోరువాఁడ. 82

ద్వి. శ్రీ పాద తీర్థంబు ♦ సేవించుచుంటి
ఏ పాప మెఱుఁగక ♦ యినవంశ జాత. 83

సీ. ఆది మహాలక్ష్మి ♦ అనురాగ ముదయింప
భక్తిమై నొత్తెడి ♦ పాదయుగము
మౌని బృందము లెల్ల ♦ మహనీయ, తప మెల్ల
ఫలియింప నర్చించు ♦ పాదయుగము
భక్తరక్షణ దీక్షఁ ♦ బ్రభవించి, యిలనున్న
పతితపావన మృదు ♦ పాదయుగము
పామరుల్ పండితుల్ ♦ పాలితుల్ పాలకుల్
సోదరుల్ తలఁదాల్చు ♦ పాదయుగము

తే. మైథిలీ కన్య హృది నిల్పు ♦ పాదయుగము
పాదుకా న్యాస మూనిన ♦ పాదయుగము
ప్రమదమున నున్న రాము, శ్రీ ♦ పాద యుగముఁ
గడిగి తలదాల్తు నిరతమ్ముఁ ♦ గంకణముల. 84

శా. వేదోద్యాన వనీ విలాస సుమనో ♦ విద్యా ప్రపూర్ణంబులై
వేదంబుల్ శిరసావహించిన మహా ♦ విద్యా ప్రదీప్తంబులై
పాదన్యాస మహాప్రభా విభవముల్ ♦ పాదద్వయీ పాదుకల్
మోదం బీయవె! యీయవే కొలువఁగా ♦ మోక్షంబునున్ రాఘవా.

సీ. సరోవనిషదర్ధ ♦ సకల స్వరూపంబు
శ్రీనివాసంబుఁగాఁ ♦ జెలఁగు దీవ
భక్త శిరస్త్రాణ ♦ పరిధవ శ్రీరాజ
రాజేశ్వరీ మంత్ర ♦ రాజ మీవ
భువనైక మోహన ♦ మూర్తి శివంకర
త్రిపురసుందరి దివ్య ♦ తేజ మీవ
మొదలు తుదయు లేక ♦ చదల కతీతమై
నిత్యమై యఖిలమౌ ♦ సత్య మీవ

తే. పాదుకా రామ భక్త సం ♦ ప్రాప్య రామ
పాదుకా రామ మౌని హృ ♦ ద్వాస రామ
పాదుకా రామ శ్రీరామ ♦ పరమ రామ
పాహి మాం పాహి, పాహి, తు ♦ భ్యం నమోస్తు. 86

ఉ. ఇంతలు కన్నులుండ ఫల ♦ మేమి? కృపార్ద్ర విశేష దృష్టి ర
వ్వంతయు నా పయిన్ బరుప ♦ వాయె సరోజ దళాయ తాక్ష! వ
క్షోంతర సీమ నన్ మనుప ♦ జూడ వదేల మహా స్వపక్ష! కా
సంత ప్రయోజనమ్ము కల ♦ దా? యుర మింతటి పెద్దదయ్యునున్.

ఉ. జానువు లంటు బాహువులు ♦ చాల బలిష్ఠములే, అరిక్షయం
బూనఁగఁ జాలు; వాని ఫల ♦ మున్న దె? నా సహజారిషట్కమే
మేను దహించుచున్న ది సు ♦ మీ! చలియింపవు నీ సుబాహువుల్
కానని యట్లు; చేతులిక ♦ కాయము దాల్చిన సుందరాంగముల్. 88

ఉ. మురియుదు గాక నీదు నగు ♦ మోముఁ దలంచుచు నీకె నీవు నీ
సరసిజ జైత్ర నేత్రము ల ♦ సామ్యము లీ భువి నంచు, సీత లో
మురిసెడు గాక, ఏరి కవి ♦ పూజ్యము లౌ? పతితావనమ్ములై
వరలెడి పాదముల్ పరమ ♦ పావనముల్ స్తవనీయముల్ గదా. 89

చ. సిరి కిటు ప్రక్క నున్న తుల ∘ సీ దళ దామముఁ జూచి చూచి, నే
మురియుచు నుందుఁ, గాని పెడ∘మోమును బెట్టెద దానిఁ జూచి, ఏ
మరను, త్వదీయ పాదయుగ ∘ మంజుల సుందర దివ్య సేవకున్
సరియగు నెద్ది! నీ తనువు ∘ చక్కని యంగము లందు రాఘవా. 90

చ. పరమ మరీచి పుంజము ల ∘ పారముగా ప్రసరించుచున్ దివా
కరునకు పూర్ణచంద్రునకు ∘ కాంతి నొసంగుచు, దీప్తి మంతమై
యరమున వెల్గు నీ మణి న ∘ యోచితరీతిగఁ జూచి చూచుచున్
మఱువఁగఁ జాల నీ మహిత ∘ మానిత సుందర దివ్య పాదముల్. 91

చ. కరముల, శిష్ట రక్షణకుఁ ∘ గ్రాలు మహా గుణ శంఖ చక్రముల్
వరలుచు నుండ, ముందు, కను ∘ పండువుగా గనకుండ నుంట, నా
తరమె? కనుంగవల్ కనియు ∘ దత్క్షణమే శిర మల్లె వంచి, నీ
చరణము లంటి నిల్చి, పద ∘ సారస భృంగము లౌ మదీక్షికల్. 92

మ. పరమున్, వ్యూహము, వైభవంబు వళులన్ ∘ ప్రత్యక్షమౌ చుండె నీ
చిరు బొజ్జన్ త్రిపురంబు లుండెనొకో? ఆ ∘ చిహ్నంబుగా నుండె నా
సరిగా మూఁడు వళుల్ కడున్ మురిపెములే∘సాయించు సేవన్ విడన్
దరమా? కాని, సమంబె నీదు పద సౌం∘దర్యంబుతో రాఘవా. 93

ఉ. ఇంతటి తీపి 'రామ' యన ∘ నెవ్వరు చెప్పగలారు, దేహ మిం
తింతగ సుందరం బనుచు ∘ నెవ్వరు వర్ణనఁ జేయఁ జాలు, వా
రంతకు నంత కెచ్చు చర ∘ ణాబ్జ సుధామధుర ప్రవంతి నే
నెంతటివాఁడఁ దెల్పఁగఁ ద ∘ దేకమతిన్ రుచిజూతు నంతియే. 94

ఉ. సోయగ మింత యింత యని ∘ సుందర నీల తనూ విలాసమున్
వ్రాయఁ గలాఁడనా? పరమ ∘ పావన పాద విలగ్నదృష్టి నే
ఖాయకయుంట, నవ్వి, విభ ∘ వ ప్రతిభాతిశయంబులంచు నే
మో యనఁజాలువాఁడ కృపఁ ∘ బూనుము నా యెడ భక్తవత్సలా.

ఉ. సొమ్ముల నీయ వేఁడ, మరి ∘ సొత్తుల నేమియు గోరలేదు నా
కిమ్మది యంచుఁ గోరను సు ∘ మీ, మరి దేనిని; ఆయు విచ్చినన్
కమ్మని నీ కథా విమల ∘ కాండలఁ దక్కినవానిఁ గూడ, లో
కమ్మున కీయనెంతు మృదు ∘ కావ్యగతిన్ భవ దిచ్ఛయైనచో. 96

ఉ. మెల్లఁగ నీ తనూ విభవ ♦ మే కనుమూసియు విప్పి గాంచుచున్
గొల్లఁగ నీ కటాక్షమునె ♦ కోరుచు నీ పదసన్నిధానమం
దుల్లము నుంచి, జీవిత మె ♦ టో కొనసాఁగఁగ జేయుచుంటి నో
సల్లలితాంగ! నన్నెటుగ ♦ సాఁకెదొ, సాఁకు, త్వదిచ్ఛ చొప్పునన్. 97

చ. స్థిరమతి నీదు పాద సర ♦ సీరుహ సన్నిధి దృష్టి నిల్పి, నే
నరయుదు దివ్యమంగళ మ ♦ హాగుణ పూర్ణ విరాట్స్వరూపమున్
బరమ పదంబు ముక్తజన ♦ వాసము త్వత్పదసీమ, రాఘవా!
వరగుణ జానకీపతి! కృ ♦ పామతి నిమ్ము త్వదంఘ్రి దృష్టినే. 98

క. నీ పాదాంబుజ సేవయు
నీ పాదార్చన సుకృతియు ♦ నెమ్మిన్ సతమున్
భూపకులాగ్రణి పాదుక
ప్రాప్తింపఁగఁ జేయుఁగాక ♦ భక్తుల కెలమిన్. 99

మ. పరమ ప్రేమము రూఢియై దనరు నా ♦ భక్తుండు, తద్రూఢియై
పురుషుం గాంచఁ గలాడు సిద్ధుఁ డమృతం♦బుం బొంది తృప్తుండునై
వరముల్ గోరఁడు ద్వేష దైన్యముల సం ♦ భావింపఁ డెప్పట్టునన్
బరమేశార్థము దప్ప స్వార్థము లయం♦బౌ వానిలో రాఘవా. 100

చ. తన తను వా పరాత్పరు ప ♦ దాబ్జ సమీపమునందు నుంచి ఆ
తని పరమార్థ శాసన వి ♦ ధానము నెప్పుడు దాఁటకుండ ఆ
త్మను సత మా పరేశ్వరుని ♦ ధారణ సేయు చనన్య వృత్తి నుం
డిన మనుజుండె భక్తుఁడు చ♦లింపని సిద్ధుఁడు వాఁడె రాఘవా. 101

చ. పనివడ వాగమోక్తము లు ♦ పాకృత వృత్తులు కావె యవ్వి ని
త్యునిఁ దలపోయు భక్తునకఁ, ♦ దుష్టియుఁ బుష్టియు నిచ్చి దేవ చిం
తన మమృతంబుగాఁ దనరు, ♦ దైన్యము ద్వేషము దూరమౌచు భ
క్తుని కిల సిద్ధి గల్గుచు న ♦ కుంఠిత వాంఛలు వోవు రాఘవా. 102

ఉ. భక్తి జనించునే పరమ ♦ పావన నీ దయ గల్గకుండ? స
ద్భక్తి సుసాధమా? విమల ♦ భక్తియె సాధన మెంచ భక్తికిన్
భక్తి వినా మఱేదియును ♦ భక్తికి మూలముగాదు, భక్తి సం
సక్త మనంబు గాంచెడి, ని ♦ సర్గముగాఁ దుదకున్ ప్రపత్తినిన్. 103

చ. అతులిత భక్తి గల్గునె మ । హాత్ముల సత్కృపయైన లేకయే
పతితుఁడు వీడునే విషయ । వాంఛల, వీడి ముముక్షువౌనె, యీ స
ద్గతి యతఁ డెంచునే? భజన । తత్పరుఁడౌనె? హరి ప్రకీర్తనన్
మతి రహి నొందఁ జేయునె? వి । నం దలపెట్టునె దివ్యనామముల్?

ఉ. ఆరయఁ జేరు పెట్లు సుమ । హాత్ముల సన్నిధి? చేరునంతనే
వారి ప్రసాద మబ్బునొకొ । వారి దయామయ సాధు సంగతిన్
గోరిన మాత్ర లభ్యమొకొ । కూర్మిని నీవ యనుగ్రహింపకే
వారల పొందు ప్రాప్తమయి । భక్తి లభించునె, భక్తవత్సలా! 105

తే. ఎపుడొ అవ్యాజ కృపఁబూని । యీవె రామ
భక్తిబీజంబు నాఁటగా । వలయు వృద్ధిని
అదియ వృక్షంబుగా పెంపు । నందు నట్లు
నీవ యాశీస్సు లిడి జీవిఁ । బ్రోవవలయు. 106

ఉ. నాయన రామచంద్ర! రఘు । నాయక! నిన్నిక! వేడి వేడగా
నాయువు చాలదేమొ! కరు । ణాకర? వేరొక జన్మ మెత్తి, నిన్
బాయఁ దలంచ, నీ పుటుక । *వద్దిక నీదు విరోధి నైనచో
సాయుధపాణి వౌచు నను । సాఁకెదవా? తుదముట్ట పుట్టుకల్. 107

శా. నా మాటన్ మర పొందినన్ సరె! రమా । నాథా! త్వదీ యాశ్రిత
క్షేమంబైన దలంపవా? మునుల ని । క్షేపాద్రి శీతాద్రి నీ
ధామంబే! భవదీయ జన్మ మిట గా । దా? దుష్ట నైనీయ లో
రామా దాడి యొనర్చినారలుగదా? । రక్షింపుమీ భారతిన్. 108

మం గ ళ ము

చ. గురుని యనుజ్ఞ సాఁకు గొని । కొండల గుట్టలఁ బట్టియున్న శ్రీ
వరునకు, జానకీ రమకు, । భక్తి సహోదరు వెంటనున్న సౌ
దరుఁడు సుమిత్రనందనుఁ డు । దారుఁ డనంతునకున్ సదా శుభం
కరమగు గాత సాధు జన । కల్పకమై వనవాస మెల్లడన్. 109

---

*వద్దు. పూర్వకవి ప్రయోగములు. చూ. వే. 801. ఆ. భా.

ఉ. మానవ మాత్రుఁ డీతఁడని ; మానవకోటి తలంచు రీతిగా
జానకిఁ గూడి, తండ్రి నుడి ; సత్య పరాక్రముఁ డౌచుఁ దీర్పగా
మౌని జనాశ్రయుం డగుచు ; మౌని జనాశ్రితుఁ డౌచు ధ్యేయుఁడై
కానన సీమనుండు రఘు ; కాంతున కెప్పుడు మంగళం బగున్. 110

ఉ. మంగళమౌ అనంతునకు ; మంగళమౌ వర దాతకున్ సదా
మంగళమౌ నరాధిప కు ; మారులకున్ జనకాత్మ జాతకున్
మంగళ మౌత భద్రగిరి ; మా కృతి భర్తకు రామమూర్తికిన్
మంగళ మౌత శ్రోతలకు ; మంగళ మయ్యెడి భక్త కోటికిన్. 111

ఇది శ్రీ వసిష్ఠ శక్తి పరాశర త్ర్యార్షేయ పరాశరగోత్ర పవిత్ర సుభద్రా వేంకట కృష్ణమాచార్య పుత్త్రుండును; మహాత్మాగాంధీ చరిత్ర – భారతదేశ ఆర్థిక చరిత్ర – భారతీయ రాజ్యాంగ చరిత్ర – శ్రీ గోవింద రామాయణము– ఉత్తర రామ చరితము, శ్రీ గోవింద రామాయణము – సీతా రాముము యిత్యాది కావ్యకర్త ఆత్మకూరి గోవిందాచార్య విరచిత గోవింద రామాయణ మహాకావ్యమునందు,
గోవిందరామాయణము – పాదుకా పట్టాభిషేకము
అను మూఁడవ కావ్య మయోధ్యా
కాండము సర్వము సమాప్తము.
శ్రీ సీతా రామార్పణమస్తు
శ్రీ శ్రీ శ్రీ

తప్పొప్పుల పట్టిక

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
14	: : foot note		త్వదిషయక	త్వద్విషయక
16	97	1	కట్టి	ఇట్టి
16	103	1	భక	భక్త
18	111	3	బ్రదఱణించి	బ్రదఱిణించి
24	21	1	పుటుక	పుట్టుక
24	21	2	డెచ్చోట	డెచ్చోట
27	48	4	ఱుణమే	యీ ఱుణమే
28	50	1	మొదగ	మొందగ
28	55	4	రాజ్య	రాజ్యమే
29	58	3	ఁదలపోయుటో	ఁదలపోయుటొ
31	73	1	వస్త్రమున	వస్త్రము
31	78	2	విడవకుము	విడువకుము
32	79	1	సహింపప	సహింప
33	88	3	రాజహంస	రాజహంసి
35	101	3	చారుల	చారుని
35	101	3	వారె పీరలొ	వాడె పీడగున్
36	105	3	రజిత	రజత
37	116	1	పద్మహస్త	హస్త పద్మ
38	121	2	పదేశమంత	ప్రదేశమంత
43	153	3	?	అతని
43	154	4	దబ్బరమాడ	దబ్బరయాడ
44	161	1	వో	నో
44	164	4	ధీశ్వరు	దీశ్వరు
45	166	4	నైకరొ	నైకరో
47	179	4	చలింప	త్యజింప
47	180	4	నా బిడ్డకున్	నా పట్టికిన్
51	205	3	డందునా	డందున
52	214	2	వోరెట్లాడెనో	నోరెట్లాడెనొ
53	224	2	కృష్ణాజనమున్	కృష్ణాజినమున్
55	234	1	న్మము	సమ్ము
56	239	3	చైదు	చెద్దు
58	253	1	హృది	హృద్వి
59	261	2	కాముకుండు	కాముకుండును
59	265	4	వరద	వరద నీ
61	3	3	నయోధ్య	యయోధ్య
62	11	3	నెమ్మొము నుంచఁ జింతించువారు	నెమ్మొముపై నెగడువారు
64	19	1	వసిషు	వసిష్ఠు
65	29	3	యతఁడె	నతఁడె
67	42	1	స్వర్ణ	హేమ

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
67	42	2	వర్ణపు	వర్ణ
67	43	4	గేకయీ	గైకయీ
68	45	3	నుడి	నుడిని
69	52	3	ద్యుతునిన్	ద్యుతినిన్
73	79	2	వాడ వెనుక	వాడను వెను
73	82	4	నపుడే	యపుడే
74	90	4	వాక్యను	వాక్పరి
75	94	3	యేగ	యేగు
80	127	2	బడ	బడు
80	127	3	నటుగ	యటుగ
83	156	4	సుమిత్రాంబయున్	సుమిత్రాంబలున్
84	165	2	నడు	యడు
84	166		ధర్మవేద్యుండు	ధర్మవీరుండు
86	175		బూనఁడు నిస్పృహ లేనివాఁడు	బూనఁగ లేనివాఁడు
87	186	2	నాతఁడు	యీతఁడె
88	195	4	రుచిరవిహీనుఁడై	రుచిపరిహీణుఁడై
90	207	3	పూనక	పూన్కి
91	210	2	బొనరింతురు నట్టి	బొనరించెద రట్టి
91	214	4	నెదురంచు	యెదురంచు
91	216	1	సక్తుడున్	సక్తుడన్
93	228	2	నాశిస్సు	యాశీస్సు
95	239	1	చాములున్	చేములున్
96	241	1	శిశ్రూష	శుశ్రూష
100	264	2	పదకరమో	పదకిరవో
100	267	1	కైక యీ	కైక తా
101	271	4	దెప్పట్టునన్	దప్పట్టునన్
102	281	2	వశవర్తినై	వశవర్తితన్
105	295	3	పంకిలమగ్నమో	పంకిలానిలమైన
114	360	4	విమలవృత్తి	నిర్మలమతి
115	362	4	వనికి	వనికి నే
116	371	4	స్వరూప!	స్వరూప! యో
121	412	4	ప్రజలు	ప్రజయు
122	416	1	ఁబెట్టి	నిడిన
123	426	1	మహా	మహో
123	427	1	పోయదో	పోయెదో
124	428	1	పోయదో	పోయెదో
124	429	1	నేర్వ	నేర
124	430	2	ఎప్పుడొ	ఎప్పుడో
124	431	1	మది	విధి
124	431	1	కైవశుండ	కాలవశుండ
124	431	4	నాశిని	నాశని

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
127	449	4	నను	వను
129	469	2	ఋతంబు	రుతంబు
129	472	2	యందెల్లనిండె	చెలగెనందెల్ల
131	480	2	ఁగూడఁబోవు	ఁబోవు వారు
131	482	3	కాననసీమగా	వనసీమగా
131	482	4	విను నాఁమాట	మారు
133	498	4	నత్తకు	యత్తకు
134	500	1	శాంతమై	శాంతిమై
138	530	4	కరము	కేలు
138	530	4	గడుప	గెంట
139	535	2	జన్యుఁడవయ్యుఁ గర్మ	జన్మము గల్గి కర్మ
139	535	4	అసమాన్య	అసమాన
145	36	3	జూతు	జూతుమే
146	40	4	ప్రసన్న	ప్రపన్న
146	41	4	జీవశ్చ	జీవచ్చ
146	43	2	పురజన	ఁబురజన
149	63	2	రంజితు	రంజకు
150	67	3	దృపి	దృష్టి
151	78	4	కనులు	కనుల
152	79	4	గోలి	గోలు
157	116	2	సంతసము	సంతతము

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
158	123	3	కుంమనె	కుండునె
159	125	4	వంశజుండు	సంభవుండు
159	127	3	నిర్వర	యిర్వర
159	129	2	నిశన్	నిశిన్
159	130	1	జాము	జోము
160	132	4	హా	హో
160	133	4	హా	హో
160	134	3	తేరు	ఁదేరు
161	143	2	రతకుండు	దీక్షితుండు
163	154	2	వనిలో	వనిని
164	161	1	సుఖాస్పద	సుఖంబులు
165	167	1	నా శ్రీ	నా
166	172	2	ఖండలసుంద	ఖండమనోహ
167	180	4	సు	సం
167	182	1	ననుచు	అనుచు
167	184	2	దూలి	దూటి
168	184	4	రాగమయులు	రాగమయలు
170	205	3	యాననున్	యానతిన్
175	240	3	కాతుఁడు	కాంతుఁడు
178	260	1	బ్రతుకునా	మనుదుచే
178	262	4	మడగి	మణగి

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
179	284	2	మఱలి	మఱి
184	305	4	న్నేగ	న్నేగు
184	305	foot note	లిప్యభ:	లిప్సుభి:
190	314	4 వ పంక్తి	యద్ధి	యుర్ధి
		foot note		
194	375	3	వాల్మీకుని	వాల్మీకిని
196	386	2	మహాదా	మహితా
196	391	2	రాట్	రాడ్
199	409	1	పవిత్ర	పవిత్రి
203	436	3	డనచు	డనుచు
203	439	2	తత్పరత	తత్పర
203	440	3	తవ్యము	తవ్యత
203	440	4	రుచిరా	సుషమా
204	449	4	యాక్రు	నాక్రు
205	451	2	దు స్తర	దుర్ఘట
205	455	1	గద్గది	గాద్గది
205	455	3	సంక్రమంబును	సంక్రమంబునున్
208	475	2	అందఱి	అందఱు
213	509	1	వికసా	వికచా
216	530	4	మృత	మృతి
219	552	4	యేనినేనియేన్	ఎంతవానినేన్

పుట	పద్య సంఖ్య	పంక్తి	తప్పు	ఒప్పు
221	565	3	మాయనో	మాయెనో
223	576	2	తల్లి	ఁదల్లి
223	577	2	వహా	వహ
224	582	2	మాన	మూన
224	583	4	మదేదొ	మదేరిదో
224	584	4	దిక	దింక
225	588	2	తేజసున్	తేజునిన్
225	589	1	గాల	గాల్ప
226	599	1	తే.	చ.
226	601	3	వెన్కాడి	వెన్నాడి
230 } 232	612 } 623	4	ము	మ
233	635	1	అ స్థి	అస్థి
237	658	7	వాసన	వాసనా
242	22	2	డతనికి	డతనికిం
243	34	4	అని	అన
245	44	4	బరమ క్తి	బరమభ క్తి
246	51	3	మృణ్మయ	మృన్మయ
247	56	2	విలీల	నిలీన
248	60	1	బరఁగు	బడిరి
254	100	1	శ్వశిత	శ్వసిత

శ్రీ గోవింద రామాయణము

అచ్చు వేయించిన దాతలు

శ్రీ గోవింద రామాయణము-ఉత్తర కాండము

ఉత్తర కాండము :- ముడింబి అనహ రాచార్యులు గారు, రామానుజపురము, పోలవరం తాలూకా, ప.గో. జిల్లా; కాగితమునకగు వ్యయమునంతయు భరించిరి.

అచ్చు :- కీ॥ శే॥ ఈదర వెంకయ్యగారు, ఏలూరు-తమ రామా అండుకోలో ఉచితముగా అచ్చువేయించి, బైండు చేయించి యిచ్చిరి.

కృతి సమర్పణము : భద్రాచలంలో శ్రీరామునకు కృతి యిచ్చుటకై అయిన వ్యయము సంతయు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు గారు M. L. C. భరించిరి. (పిప్పర, పశ్చిమ గోదావరి జిల్లా).

గోవింద రామాయణము-సీతారామం (బాలకాండ)

1.	డాక్టర్ శ్రీ శ్రీరంగం సుబ్బారావు గారు, సికింద్రాబాద్.	రు. 200-0-0
2.	శ్రీ శ్రీనివాస సోదరులు, ఆజంతా ప్రెస్సు, సికింద్రాబాద్.	రు. 150-0-0
3.	కీ॥శే॥ శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావు పంతులు గారు	రు. 116-0-0
4.	శ్రీ అక్కినేపల్లి జానకిరామారావు గారు	రు. 100-0-0
5.	శ్రీ బుర్రా వెంకట సుబ్బారాయుడు గారు M.A.B.L.	రు. 100-0-0
6.	శ్రీ కుప్పా వేంకట శేషాచలపతి గారు, బెజవాడ.	రు. 50-0-0
7.	శ్రీ బెల్దె జగదీశ్వరయ్య శ్రేష్ఠిగారు, సికింద్రాబాద్.	రు. 50-0-0
8.	గోల్కొండ పత్రిక వారు ప్రెస్సు బిల్లును జమ కట్టుటకు సొమ్మును అడ్వాన్సు చేసి తోడ్పడిరి.	

సీతారామం ఆవిష్కరణ

ఆంధ్ర సారస్వత పరిషత్తు (బొగ్గులకుంట, హైదరాబాదు) ఆధ్వర్యమున పరిషత్తునందు ఆవిష్కరణ మహోత్సవము గావించిరి. ఈ సభకు, కీ॥ శే॥ అయ్యదేవర కాశేశ్వరరావు పంతులుగారు, అధ్యక్షత వహించిరి. శ్రీయుత ప్రొఫెసరు మామిడిపూడి వెంకట రంగయ్యగారు కావ్యావిష్కరణ మొనరించిరి. శ్రీయుతులు, డాక్టరు దివాకర్ల వేంకటావధానిగారు, డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు, ప్రొఫెసరు ఖండవల్లి లక్ష్మీరంజనంగారు, చెలంచెర్ల రంగాచార్యులుగారు, ముదిగొండ వీరభద్ర మూర్తిగారు, కీ॥ శే॥ మల్లిపూడి పల్లంరాజు గారు (మంత్రి), కొవ్విడి లింగరాజుగారు, కావ్యమును ప్రశంసించిరి. పలువురు పండితులు విద్వాంసులు సభ నలంకరించిరి. ఆవిష్కరణోత్సవమును, జయప్రదముగా పరిషత్తు కార్యదర్శి దేవులపల్లి రామానుజరావుగారు నిర్వహించిరి. వీరందఱకు కృతజ్ఞుడను.

3-911/1 అయిరతాబాదు.
హైదరాబాదు. 4

ఆ. గోవిందాచార్యులు.

నాగేంద్ర ప్రింటింగ్ ప్రెస్, మహంకాళి స్ట్రీట్, సికింద్రాబాదు. ఫోన్ నెం. 72276